వేదములు

# ఆంధ్ర వేదములు-ఋగ్వేదము -1

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఆంధ్ర వేదములు

## [ ఋగ్వేదము ]

ప్రథమ సంపుటము.

అనువాదకులు:

బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

విజయాశ్రమమువారిచే అక్షరవిలాసమునందు ముద్రింపఁబడి

ప్రకటింపఁబడియె.

౧౯౪౦.

మొదటికూర్పు 3000 ప్రతులు.

# ప్రకాశకుల తొలిపలుకు.

—:-o-:—

౧౯౧౪ లో బొంబాయిలో "ఋగ్వేదము"ను ఆంగ్లములోనికిని, మహారాష్ట్రములోనికిని భాషాంతరీకరించి ప్రకటించుచుండిరి. గుంటూరులో నూతనోద్యమ [illegible] మొదలగు స్నేహితులము వేదముల నాల్గింటిని ఆంధ్రభాషలోనికి అనువదింపవలెనని తలంచితిమి. కాని అప్పుడే ఐరోపా మహాసంగ్రామము ప్రారంభమగుటచేతను, బళ్ళారిలోని ప్రముఖులుకొందరు ఆంధ్రానువాదము ఆరంభించిరని తెలియుటచేతను మేము విరమించితిమి. బళ్ళారివారిపని కొంతవరకుజరిగి ఆగిపోయెను. యుద్ధము నాలుగేండ్లు సాగెను. అది ముగిసినపిదప దీనినిసాగింప మరల సంకల్పముకలిగెను. గుంటూరునుండి భావపురికి (బాపట్ల) పోవు న్యాయస్థానముతో పోయి అచట యీ కార్యమును నిర్వహింపవచ్చునని ఆశకలిగెను. ఆ సమయముననే పూజనీయులగు మహాత్మ గాంధీగారు మోహన వేణుగానముపూరించి దేశీయమహాజనసభతో పాటు భారతజాతినంతను స్వాతంత్ర్య సమరరంగమున కాకర్షించెను. అంతటితో రెండవ సంకల్పము వీగిపోయెను. అసహాయోద్యమ తీవ్రప్రచారము సాగుచుండగనే బ్రాహ్మణ, బ్రాహ్మణేతర అసమానత్వమును తొలగించుటకు వేదవేదాంగములను ఆంధ్రీకరించి ఆంధ్రులకెల్లరకు హస్తగతమొనర్చుట భావ్యమని తెలుపుచుంటిమి. కాని ఆసమయమున సహాయమొనర్చుటకు పూనిన ఒకానొక స్నేహితుని పవిత్ర సంకల్పము దురదృష్టవశమున కొనసాగదయ్యె. సాయమొనర్తుమనిన మరియొకరు అకాలమృత్యు వాతబడిరి. స్వాతంత్ర్యోద్యమము నిమ్నోన్నతస్థాయిలలో నడుచుచుండెను. ఇంతలో వినయాశ్రమమును శ్రీముఖ సం॥ మార్గశిర బహుళ సప్తమి స్థిరవాసరమున (౨౩–౧౨–౩౩) మహాత్ములు ప్రారంభించిరి. ఆంధ్ర వేదానువాదము ఆశ్రమోద్దేశములలో నొకటియై వరలుచుండెను. సత్యాగ్రహ సిద్ధాంతములోని సర్వధర్మ సమానత్వమను ముఖ్యసూత్రమునకు సర్వమత గ్రంథములను సమానభక్తి

గౌరవముతో స్వభాషలో సమర్చి సమన్వయమొనర్చి సదాచరణతో ప్రవర్తిల్లజేయుట పరమకర్తవ్యముగా ప్రత్యక్షమయ్యెను. తదుద్దేశ్యముతో ఆర్య, బౌద్ధ, క్రైస్తవ, మహమ్మదీయమతగ్రంథముల నాంధ్రీకరించుటకు పూనితిమి. జారుత్రుష్ణ, కన్ఫ్యూషియస్ ప్రవక్తల ప్రబోధగ్రంథములనుగూడ ఆంధ్రీకరింపదలచితిమి. పశుధర్మమునుండి దైవధర్మమునకు పరిణామమందుచున్న మానవకోటి నుద్ధరింప యుగయుగాంతరముల పరమేశ్వరుడు ప్రసాదించిన మహాప్రబోధములను సర్వజనసులభముగా లభింపజేయుట, విశ్వసందేశమని సూచితమయ్యెను.

మతములలోనికెల్ల ఆది ఆర్యమతము. ఆర్యధర్మమునకు వేదమమూలము. వేదములు షడంగములతోసహా ప్రకటించుట జ్ఞానవిజ్ఞానములకు సాధనమార్గము. "ఆంధ్రావని మోదమున్ బొరయ" ఆంధ్రవాఙ్మయము పరిపూర్ణతనొంద, ఆంధ్రుల జ్ఞానవైరాగ్యములు సర్వతోముఖవ్యాప్తినొంద, లోకోద్భవమునకు కారణభూతుడైన పరమేశ్వరునుండి వెలువడిన ఋగ్యజుస్సామాథర్వవేదంబుల తదంగ సమేతంబుగా సుబోధకమగు శైలిలో యనువదించి ఆంధ్రవేదంబులు"గా ఆంధ్రలోకంబునకు లభింపజేయుట పరమకర్తవ్యము. ఇట్లు మనోవీధిలో తాండవమాడుచున్న భావపరంపరలకు కాలపరిణామముబట్టి కార్యరూపమొందు కాలము సంఘటిల్లెను. ఒకానొక స్నేహితుని వాగ్దత్తము అవలంబనమయ్యెను. చిరకాల స్నేహితులును, సంపన్న గృహస్థులును, అగు శ్రీయుత ఆలపాటి దేవయ్యగారు యజుర్వేద శాఖలలో నొకదానికి పూనుకొని తనకుమారుడు వెంకటకృష్ణయ్యగారిద్వారా ౨౩-౧౨-౩౮ తేదీన జరుపబడిన వార్షికోత్సవమునందు చదివించిన ధనము కార్యోపక్రమణకు తోడ్పడెను. తాతలనాటినుండి మాకుటుంబమునకు పోషకులుగానున్న శ్రీ రాచూరు జమీందారగు శ్రీ రాజా మాణిక్యారావు వెంకటమహాసుగ్రీవరావుబహద్దూరుగారు గత ముక్కోటిఏకాదశినాడు తమతల్లి శ్రీ రాజా రాజలక్ష్మమ్మగారు బహదూరుగారి జ్ఞాపకార్థమై శుక్లయజుర్వేదమునకై యిచ్చిన సహాయమరింత ప్రోత్సాహమొసర్చెను. ఆశ్రమ రాజపోషకుడు శ్రీయుతమద్ది వెంకటరంగయ్యగారు సామవేదమును భరించనుకొట్టుట

సంతోషప్రదమయ్యెను. బాల్యస్నేహితుడు శ్రీయుతమంతెన సుబ్బరాజుగారు తనతండ్రి జ్ఞాపకార్థమై ఋగ్వేదభారమును వహించి కార్యలోపము రాకుండ రక్షించె. అథర్వ వేదమును పూనుకొన్న ఒకానొకస్నేహితుని కృషి ఈ కార్యసమాప్తికి తోడ్పడ నున్నది. అనాదిగా ఈ వేదమంత్రములను పండితవరేణ్యులు భద్రపరచియున్నారు. అందునిగూఢములైన భావపరంపరలు పండితపామరులకెల్ల సులభముగా బోధపడు నట్లు మధురమైనశైలిలో తేలికయైన పదములగూర్చి ఆంధ్రానువాదము జరుగుచున్నది. వేదవిమర్శకుల భావములును, ప్రకాశకుల స్వంతభావములును ప్రత్యేక సంపుటము లలో తెలుపబడును. కరుణామయుని అపారమైన అనుగ్రహముచేతనే సనాతనులైన పండితులు యీ అనువాదమునకు పూనుకొనిరి. ఋగ్వేదమును సుప్రసిద్ధసంస్కృ తాంధ్రపండితులును, సంస్కర్తలును, పురాణవాచస్పతి బిరుదాంకితులును నగు బ్రహ్మశ్రీ బంకుపల్లె మల్లయ్యశాస్త్రిగారు ఆంధ్రీకరించియున్నారు. సామ, అథర్వ వేదములను వారే అనువదింతురు. సాహిత్యశిరోమణి బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణ మూర్తి శాస్త్రిగారు కృష్ణయజుర్వేదమనువదించిరి. శుక్ల యజుర్వేదమును గూడ అనువదింతురు.

ఆంధ్రవేదప్రకటనకు అనివార్యములైన చోటతప్ప స్వదేశవస్తువులనే వాడు చున్నాము. యుద్ధకాలమగుటచేత వస్తువుల ధరలు పెరుగుటయు, వస్తువులు సులభ ముగా లభింపకుండుటయు కొంత ఆటంకమును కల్పించుచున్నవి మూడేండ్లనుండి జరుగుచున్న ప్రకటన అంతరాయములచే అప్పటప్పటికి ఆలస్యమగుచుండెను. కాని పరుచూరు ప్రాంతవాసులు మా ఆలస్యమునకు జంకక, మా వాయిదాలను నిర సింపక, వేలకొలదిగా ధనమిచ్చి ఆదరాభిమానములతో తోడ్పడుటచేతనే ఈపని యిప్పటికి సాధ్యమైనది. ఆంధ్రవేదములు సంపూర్తియగుసరికి కొన్నియేండ్లు పట్టును. ఆంధ్రులందరును, ఆరంభశూరులుగాక సుస్థిరసమగ్రోత్సాహముతో ఈ కార్య క్రమమునకు తోడ్పడుదురుగాక యని ఆశించుచున్నాము.

# ఉపోద్ఘాతము.

—(•)—

ఋగ్వేదము, (శుక్ల - కృష్ణ) యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము నని నాల్గువేదములు. యజుర్వేదము వచనశైలి, తక్కినవి పద్యశైలిలో నున్నవి. ప్రతివేదము సంహిత, బ్రాహ్మణము, అని రెండువిధములు. అన్నిటిలోను బ్రాహ్మణములు వచనశైలులు. సంహితలలో దేవతాప్రార్థనలు, మఱికొన్ని ప్రకృతివైచిత్ర్య వర్ణనములుకలవు. సామవేదము గేయము, తక్కినవి పాఠ్యములు.

బ్రాహ్మణములలో యాగముల విధులు, నిషేధములునుగలవు. అథర్వవేదమున మానవుఁడు తాను ప్రపంచమునఁగోరెడు సమస్తమయిన కోర్కెలను సాధించు జపహోమాదులుగలవు. తదితర వేదములందు స్వర్గాదిపారలౌకికఫలములు విశేషించి కలవు. ఐహికములును గలవు. అందు వ్యవసాయము, గోరక్ష, శత్రువుల నెదిరించుట మొదలగు విషయములు పదేపదే వర్ణింపఁబడినవి.

ప్రస్తుతము మేము తెనిఁగించినవి సంహితలుమాత్రమే. ముందుముందు బ్రాహ్మణములుగూడ దెలిగింతుము.

వేదము ప్రాచీనగీర్వాణభాషలోనున్నది. దాని భాష్యములు సంస్కృతభాషలోనున్నవి. నిరుక్తమను వేదపదనిఘంటువును యాస్కముని సంస్కృతభాషలోనే వ్రాసినాడు. దానింబట్టియే వ్యాఖ్యాతలు వేదమున కర్థము వ్రాసినారు. ఉవ్వటుడు, మహీధరుఁడు, శ్రీ విద్యారణ్యస్వామియు భాష్యములు వ్రాసినారు విద్యారణ్యభాష్యమే యన్నిటిలో విపులము. శుక్లయజుర్వేదమునకు మాత్రమే ఉవ్వటభాష్యము ననుసరించితిమి. తక్కిన యన్నిటియర్థమునకు విద్యారణ్యభాష్యమునే అనుసరించినారము. అందు మాస్వంత యభిప్రాయములు రవ్వంతయును సూచింపనైనలేదు. ఆ యాస్కుఁడొకొక్కపదమున కనేకార్థములు వ్రాసినాఁడు. భాష్యకర్తలుకూడ దానింబట్టి "యద్వా అథవా" ఇత్యాదిగా ననేకములర్థములు వ్రాసినారు. దానింబట్టి వారు వేదార్థమిదే యని నిర్ణయింప శక్యముకానట్టులూహింపవచ్చును. ఒకర్థమునే నిర్ణయించితే వికల్పములు వ్రాసియుండరు. కావున బుద్ధిమంతులు ఇంకొక యర్థమునుగూడఁ జెప్పవీలున్నది. దయానందసరస్వతి, తిలక్

పండితుఁడు, మాక్సుముల్లరు మొదలగు ప్రాచ్యప్రతీచ్య నవీనపండితులు తమతమ యర్థములు భిన్నభిన్నములుగాఁ గొన్ని వ్రాసిరి. వాటిని, మాస్వంతయభిప్రాయ మును, చివరసంపుటమునందే ప్రకటింతుము.

ఋగ్వేదమున విభాగము రెండువిధములు, ఒకటి-పదిమండలములు, మండల ములలో అంతర్భాగములు అనువాకములు, వాటిలో సూక్తములు, అందులో మంత్రములు, మంత్రమునకే ఋక్కనిపేరు.

రెండవది. అష్టకములెనిమిది, అందధ్యాయములు, అందువర్గములు. వర్గము లనుపయోగములని వదలివేసితిమి.

## ఋక్కులకు వరుససంఖ్యనిచ్చితిమి.

( ) ఇందువ్రాసిన గ్రంథముమూలమున లేదనియు సందర్భానుసారము భాష్య కర్తలు సంధించినది యనియు తెలియనగును. మఱియు తాత్పర్యవివరణములునుగలవు. దం॥ ఇది దండాన్వయమని తా. అంటే తాత్పర్యమని యెఱుంగనగును.

పాఠకమహాశయులారా! నిత్యములైన ప్రకృతిచిత్రములు వేదమందుఁగలవు. వేదమనఁగా జ్ఞానము, అపౌరుషేయమును, పదముల ఆనుపూర్విఋషులు రచించి నది కావచ్చును అందలి తాత్పర్యము మాత్రమనాది. కనుకనే యపౌరుషేయము. ప్రకృతిని బలురీతుల వర్ణించును. ఇందు గొన్నిగూఢార్థములు కలవు. అశ్వ = సూర్యుఁడు, గో = మేఘములోని యుదకము, హవిస్సు = ఆవిరి, సోమరసము = పచ్చివస్తువులలోని రసము దేవ = సూర్యకిరణములు, ఆ రసమును అవి గ్రహించుట యజ్ఞము, ఈయర్థములును నిరుక్తముననున్నవే. ఇట్టి యర్థవిశేషములు, చివరసంపుట మందే చూపుదుము. ఇపుడే యేలచూపలేదంటే, ఒకయర్థము సమగ్ర గ్రంథము నకుఁ దెలిసినతర్వాత నర్థాన్తరములాయాప్రకరణాది సామగ్రింబట్టి బుద్ధిమంతులకు విమర్శింప వీలుచిక్కునని.

## వేదార్థము యొక్క యుపయోగము.

మంత్రముల యర్థమును గుర్తించుచునే కర్మలాచరింపవలెను. అపుడే కర్మ ఫలము కలుగును. అని పూర్వులసిద్ధాన్తము. అందుకనే గీర్వాణభాషకు సంస్కృ తార్థము భాష్యకర్తలు వ్రాసిరి- అప్పటికి సంస్కృతము కర్మలుచేయువారికెల్లను

తెలియుచుండెను. రానురాను సంస్కృతము నెఱుగనివారు ఇప్పటికి నూటికిఁ దొంబది మంది కలరు. నూటికి డెబ్బదిమంది కర్మలయందాసక్తి కలవారే, వారికి అర్థమెట్లు తెలియనగును? సంస్కృత గ్రంథములు పాఠములు చెప్పినప్పుడు ప్రారంభ విద్యార్థులకు గురువులు స్వభాషలోనే అర్థము చెప్పుచున్నారుకదా! ఆ సంస్కృత భాష్యములలోని వేదార్థముకూడ దేశభాషలోనే చెప్పవలసియున్నది.

మఱియుఁ గర్మలాచరించితే వచ్చుఫలము ఆమంత్రార్థము నెఱింగినవానికిం గూడ వచ్చునని "యఉచైవ దేవం వేద"= ఎవఁడు దీనినిట్లు తెలిసికొనునో అని శ్రుతియుఁగలదు. ఇది యట్లుండ;

వేదము తెలిగించుట కవసరమేమివచ్చె? అని కొందఱు ప్రశ్నింతురు. ఇది వరకు మీఁదవివరించినదేయవసరమని ఉత్తరము కనఁబడుచున్నను ప్రత్యేకించి మరలఁ జెప్పుచున్నాను.

1. పలుజాతీయములయిన యితర భాషాగ్రంథములు తెలిగించుచున్నట్లే భారతీయుల మతమునకుఁ బ్రధానమయిన వేదమును తెలిగించుట ఆంధ్రుల విజ్ఞానాభివృద్ధి కననగును.

2. తెలుగునఁ బురాణేతిహాసములు చదువువారలకు ఆ కథలమూలములు కల వేదముల యర్థము నెఱుఁగుట అత్యవసరము.

3. ప్రాచీనదేశపరిస్థితి, అప్పటివారి యాచారములు వర్తనములు తెలిసినచో నాచారవర్తనముల పరివర్తనకాలముగు నిపుడు హేయోపాదేయములు గ్రహించుట సులభము.

4. ధర్మనిర్ణయగ్రంథముల ప్రామాణ్య నిర్ణయము. వివిధదేశాచార మతాచార సంఘర్షణకల యీ శతాబ్దమున స్వమత పరిజ్ఞాన సాకల్యము స్వమత క్షేమంకరము.

5. ఆంధ్రలోకమున జిజ్ఞాసయుఁగలదు. ఎట్లన- గతయేబది సంవత్సరములనుండి ఆంధ్రులలో ముగ్గురు నల్వురు వేదమునకు ఆంధ్రానువాద మారంభించి కొన్ని

లోనే విఖ్యాతులైనట్లు వారిగ్రంథములు తెల్పుచున్నవి. గంజాంమండలవాసు లొకరు పద్యరూపమున ఋగ్వేదము తెనిఁగించిరి. అంతకుముందే శ్రీ బసవాచార్యులవారి యాంధ్రగ్రంథమున ననేక శ్రుతుల యర్థములు, వానిచర్చలును గలవు. ముఖ్యముగా వివిధమత సామరస్యమునకైన యేకేశ్వరారాధనమే యీ వేదమునఁ గలదు. కూలంకషముగాఁ జూడక కొందఱు వేదములలో అనేక దేవతలు చెప్పఁబడినవి అని అన్నారు కాని యీ ఋగ్వేద ప్రథమ మండలము నూటయరువదినాల్గవసూక్తమున నలువదియాఱవ మంత్రమున- "ఏకంసద్విప్రాబహుధావదంతి-" వరుణ మిత్ర, వాయు, ఇత్యాది దేవతలంజెప్పి ఒకేవస్తువును విప్రులు పలువిధములుగాఁ బలుకుచున్నారు అని యున్నది. ఇట్టివనేకములు కలవు.

౬. ఇంకొకటిచెప్పి ముగింతును. భూతభవిష్యత్తులంగూడ గోచరించుకొన్న మంత్రద్రష్టల పలుకులలోనుండి దేశకాల పరిస్థితుల గమనించిన బుద్ధిమంతులు, సంస్కృతమురానివారు, ఆంధ్రవేదముచదివి క్రొత్తవిశేషములంగూడఁ గనిపెట్టఁగలరు. కనుక మాయుద్యమము సాధిష్ఠము, సఫలము.

ఇట్లు,

బంకుపల్లె మల్లయ్యశాస్త్రి.

౨౧-౫-౮౦



ఋక్సామాథర్వ వేద అనువాదకర్తలు :

శ్రీ బంకుపల్లె మల్లయ్యశాస్త్రిగారు

ఓమ్.

# ఋగ్వేదములు.

---

ప్రథమాష్టకము
ప్రథమాధ్యాయము

సూక్తము

ప్రథమమండలము
ప్రథమానువాకము

(ఋషి-విశ్వామిత్ర పుత్రుఁడగు మధుచ్ఛన్దసుఁడు; దేవత-అగ్ని, ఛందస్సు-గాయత్రి.)

ఋక్కు- ౧. అగ్నిమీళే పురోహితం । యజ్ఞస్య దేవమృత్విజమ్
హోతారం రత్నధాతమమ్ ॥

పురోహితునివలె యజ్ఞమును నడిపించువాఁడును ( దేవతలను ) పిలుచుకొని వచ్చువాఁడును, ఋత్విజుఁడై (యజ్ఞమును సాధించువాఁడును) రత్నములను (యజ్ఞఫలములను) ధరించువాఁడునగు నగ్ని దేవుని స్తుతించుచున్నాను.

౨. అగ్నిః పూర్వేభి ఋషిభిరీడ్యో నూతనైరుత । స దేవాఁ ఏహవక్షతి ॥

అగ్ని పూర్వఋషులచేతను, మఱియునూతనఋషులచేతను స్తుతింపఁదగినవాఁడు. అతఁడు దేవతలను ఈ యజ్ఞమువద్దకుఁ దీసికొని వచ్చుచున్నాడు.

3. అగ్నినారయి మశ్నవ త్పోషమేవ దివేదివే । యశసం వీరవత్తమమ్ ॥

ఆయగ్నిచేతనే (యజమానుడు) ధనమును బొందుచున్నాఁడు. ప్రతిదినమును తప్పక పుష్టిని బొందుచున్నాఁడు. కీర్తిని, వీరులైన పుత్రభృత్యులను బొందుచున్నాఁడు.

౪. అగ్నేయం యజ్ఞ మధ్వరం విశ్వతః పరిభూరసి । స ఇద్దేవేషు గచ్ఛతి॥

ఓయగ్నీ! ఏయజ్ఞమును నీవు అన్నివిధములను బాధలేనిదానిఁగాఁ బరిపాలించుచున్నావో ఆయజ్ఞమే దేవతలను జెందుచున్నది.

౫. అగ్నిర్హోతా కవిక్రతు స్సత్యశ్చిత్ర శ్రవస్తమః । దేవో దేవేభిరాగమత్ ॥

దం॥ హోమమును సంపాదించువాఁడును, విశేషజ్ఞానవంతుఁడును, సత్యము పలుకువాఁడును, పలువిధములకీర్తి కలవాఁడును అగు అగ్నిదేవుఁడు దేవతలతోఁగూడ (ఈయజ్ఞమునకు) వచ్చుఁగాక!

౬. యదంగదాశుషే త్వమగ్నే భద్రంకరిష్యసి । తవేత్తత్సత్యమంగిరః ॥

దం॥ ఓయగ్నీ! నీవు హవిస్సులనిచ్చు యజమానునకు నేకళ్యాణమును (పశుపుత్రాభివృద్ధిని) కలిగించుచున్నావో అది నీ కళ్యాణమునకే యగును. సత్యము. (అనఁగా యజమానుఁడభివృద్ధిగానున్నచో మరల మరల యజ్ఞము లొనర్చునని తాత్పర్యము.)

౭. ఉపత్వాగ్నే దివేదివే దోషావస్తర్ధియావయమ్ । నమోభరంత ఏమసి ॥

దం॥ ఓయగ్నీ! ప్రతిదినమును రాత్రింబవళ్ళు మనస్సుతో నిన్ను నమస్కరించుచు మేము నీసమీపమునకు వచ్చుచున్నాము.

౮. రాజంతమధ్వరాణాం । గోపామృతస్యదీదివమ్ । వర్ధమానం స్వేదమే ॥

దం॥ ప్రకాశించువాఁడును, హింసారహితములగు యజ్ఞములను గాపాడువాఁడును, సత్యఫలములను మాటిమాటికిఁగనపఱచువాఁడును, తనగృహమందు (యజ్ఞశాలలో) వృద్ధిఁబొందుచున్న నిన్ను నోయగ్నీ! మనస్సుతో సమీపించుచున్నాము.

౯. సనఃపితేవసూనవేఽగ్నేసూపాయనోభవ । సచస్వానస్స్వస్తయే ॥

దం॥ ఓయగ్నీ! కొమారుని కొఱకుఁ దండ్రివలె నీవు మా కొఱకు శుభమునకుఁగాను సులభుఁడవును మాకెల్లకాలము ప్రయత్నించువాఁడవును గమ్ము.

౨ వ సూక్తము.

(ఋషి-మధుచ్ఛందసుఁడు దేవతలు ౧-౩ వాయువు ౪-౬ ఇంద్రవాయువులు. ౭-౯ మిత్రావరుణులు. ఛందస్సు-గాయత్రి.)

౧౦. వాయవాయాహి దర్శతేమేసోమా అరంకృతాః । తేషాంపాహిశ్రుధీహవమ్॥

దం॥ దర్శనీయుఁడవయిన (సొగసయిన) ఓవాయువా! ఈయజ్ఞమునకు దరికిరమ్ము. నీకొఱకీసోమములు అలంకరింపఁబడియున్నవి. వాటిని పానము చేయుము. మాపిలుపు వినుము.

౧౧. వాయ ఉక్థేభిర్జరంతే త్వామచ్ఛాజరితారః । సుతసోమాఅహర్విదః ॥

దం॥ యజ్ఞము నెఱింగి స్తుతించు ఋత్విజులు సోమమును సిద్ధముచేసి చక్కఁగా ఋగ్వేదమంత్రములతో నిన్నుస్తుతించుచున్నారు.

౧౨. వాయోతవప్రపృంచతీధేనాజిగాతిదాశుషే । ఉరూచీసోమపీతయే ॥

దం॥ ఓవాయూ! యజమానులవద్దకుఁ బోవునదియు, సోమగుణమును వర్ణించునదియునగు నీవాక్కు సోమపానము కొఱకు (యజమానుని సమీపమునకు) బోవుచున్నది.

౧౩. ఇంద్రవాయూ ఇమేసుతా ఉపప్రయోభిరాగతమ్ । ఇందవోవాముశంతిహి ॥

దం॥ ఓయింద్రవాయువులారా! (మీకొఱకు) ఈసోమములను సిద్ధపఱచితిమి. (మాకీవలసిన అన్నములతో మీరు మాసమీపమునకు రండు. సోమములు మీరాకను గోరుచున్నవి, (మీరు సోమములఁద్రావుమని తా॥)

౧౪, వాయవింద్రశ్చ చేతథః సుతానాంవాజినీవసూ । తావాయాతముపద్రవత్

దం॥ ఓవాయువా! ఇంద్రుఁడా! మీరిద్దఱును అన్నములతోఁ గూడినవారై సోమములు సిద్ధమయినవని గుర్తెఱుంగుఁడు. అట్టిమీరు శీఘ్రముగా మాసమీపమునకురండు

౧౫. వాయవింద్రశ్చసున్వత ఆయాతముపనిష్కృతమ్ । మక్ష్విత్థాధియానరా ॥

దం॥ వాయూ! ఇంద్రా! సోమముసంపాదించిన (యజమానుని) యొక్క సంస్కరించినట్టి సోమమునద్దకురండు. పురుషరూపములతో మీరిద్దఱు వచ్చినంతలో ఈకర్మచేత సంస్కారము శీఘ్రముగా సంపన్నమగును. (పూర్తియగునని తా॥) సత్యము.

౧౬. మిత్రంహువేపూతదక్షం వరుణంచరిశాదసమ్ । ధియంఘృతాచీంసాధంతా॥

తా॥ పవిత్రమగు బలముకలవాడగు మిత్రుని, శత్రువులను హింసించునట్టివరుణుని, వర్షమునుగురిపించు పనిని సాధించువారిని నేనుబిలచుచున్నాను.

౧౭. ఋతేనమిత్రావరుణావృతావృధావృతస్పృశా । క్రతుంబృహంతమాశాథే॥

తా॥ ఓమిత్రావరుణులారా! వర్షమును గురిపించువారును, ఉదకమును వహించియున్నవారునగు మీరిద్దఱును యజ్ఞఫలముతో (అనగా ఫలములనిచ్చుటకనితా॥) గొప్పదగు నీయజ్ఞమునకు రండు.

౧౮. కవీనోమిత్రావరుణాతువిజాతాఉరుక్షయా । దక్షందధాతేఅపసమ్ ॥

తా॥ మేధావంతులును, బహుమందికుపకారమొనర్చువారును, గొప్పనివాసములుకలవారును అగు మిత్రావరుణులు మాబలమును, కర్మనుపోషింతురుగాక!

3 వ సూక్తము.

(ఋషి-మధుచ్ఛన్దసుడు; ౧-3 అశ్వినీదేవతలు; ౪-౬. ఇంద్రుడు: ౭-౯ విశ్వేదేవతలు; ౧౦-౧౨ సరస్వతిదేవత, ఛందస్సు-గాయత్రి.)

౧౯. అశ్వినాయజ్వరీరిషోద్రవత్పాణీశుభస్పతీ । పురుభుజాచనస్యతమ్ ॥

తా॥ (హవిస్సులనందుకొనుటకు) తత్తరపడు చేతులుకలిగి శుభకర్మలను బరిపాలించువారును, విశాలమైన భుజములుకలవారునగు నోయశ్వినీదేవతలారా! అన్నములను గోరుదురుగాక!

౨౦. అశ్వినాపురుదంససానరాశవీరయాధియా । ధిష్ణ్యావనతంగిరః ॥

తా॥ బహుకర్మలుకలవారును, నాయకులును, బుద్ధిమంతులునగు అశ్వినీదేవతలిద్దఱును, అడ్డులేని యాదరబుద్ధితో మాచేయుస్తుతులను అంగీకరింతురుగాక.

౨౧. దస్రాయువాకవః సుతానాసత్యావృక్తబర్హిషః ॥ ఆయాతంరుద్రవర్తనీ ॥

తా॥ కోసితెచ్చిపరచిన బర్హిస్సులమీదనుంచి మీనిమిత్తముగా మేమభిషవించినసోమరసమును స్వీకరించుటకు సత్యవంతులును, వీరమార్గమనవలంబించిన వారునగు నోయశ్వినులారా! ఈ మాయజ్ఞమునకు రండు.

౨౨. ఇంద్రాయాహిచిత్రభానోసుతాఇమేత్వాయవః ॥ అణ్వీభిస్తనాపూతాసః ॥

దం॥ ఓచిత్రమైనకాంతులుగల యింద్రా! నిత్యపవిత్రములును, నీకొరకై ఋత్విజుల వ్రేళ్లతో గిలకొట్టఁబడినవియు, నగుసోమరసములివిగో! ఇచటికిరమ్ము.

౨౩. ఇంద్రాయాహిధియేషితోవిప్రజూతస్సుతావతః । ఉపబ్రహ్మాణివాఘతః

దం॥ ఓయింద్రా! అభిషవించిన సోమములుఁగల ఋత్విజుఁడొనర్చు మంత్రరూపములగు స్తవములను బొందుటకు మాబుద్ధిచేతఁ బ్రేరేపింపఁబడి నవాఁడవై బ్రాహ్మణులచే స్తుతింపఁబడు వాఁడవునయి యిచటికిరమ్ము.

౨౪. ఇంద్రాయాహితూతుజాన ఉపబ్రహ్మాణిహరివః । సుతే దధిష్వనశ్చనః॥

దం॥ ఇంద్రా! హరియను అశ్వములతోఁగూడిన వాఁడవై త్వరగలిస్తుతులనందుకొనుటకు రమ్ము. యజ్ఞమందభిషవించిన సోమరూపమయిన యన్నమును దీసికొమ్ము.

౨౫. ఓమాసశ్చర్షణీధృతోవిశ్వేదేవాస ఆగత । దాశ్వాంసో దాశుషస్సుతమ్॥

దం॥ రక్షకులును, మనుష్యులఁబోషించువారును, (యజ్ఞ)ఫలమునిచ్చువారును. అగునో యశ్వినులారా! హవిస్సులనిచ్చు యజమానుని సోమములను గూర్చిరండు.

౨౬. విశ్వేదేవాసో అప్తురః సుతమాగంత తూర్ణయః । ఉస్రాఇవస్వసరాణి॥

దం॥ సూర్యకిరణములు పగళ్లనుగూర్చి యెంతత్వరగావచ్చునో యంతత్వరతో నన్నము నొసఁగలిగించు విశ్వేదేవతలు (యజమానుని) సోమమునుగూర్చి వత్తురుగాక.

౨౭. విశ్వేదేవాసో అస్రిధఏహిమాయాసో అద్రుహః । మేధంజుషంత వహ్నయః॥

దం॥ క్షయరహితులును, సర్వవ్యాపకులును, ద్రోహములేనివారును, (ధనాదులను) వహించువారునగు విశ్వేదేవతలు హవిస్సులను బొందుదురుగాక.

౨౮. పావకానస్సరస్వతీ వాజేభిర్వాజినీవతీ । యజ్ఞంవష్టు ధియావసుః॥

దం॥ పవిత్రతనుగలిగించునట్టియు అన్నమును గర్మలను చేయించునదియు, ధనములకునిమిత్తమయినదియు, నగుసరస్వతి హవీరూపమయిన యన్నములతోఁగూడిన మాయజ్ఞమును గోరునుగాక.

౨౯. చోదయిత్రీ సూనృతానాం చేతంతీ సుమతీనామ్ । యజ్ఞం దధే సరస్వతీ॥

వం॥ సత్యప్రియవాక్యములను గలిగించునదియు, శుభకర్మలనుజేయు బుద్ధిని గలిగించు నట్టిసరస్వతి యీయజ్ఞమును ధరించుచున్నది. (ఈరెండునునదీరూపసరస్వతీవర్ణనలుకావు.)

౩౦. మహో అర్ణః సరస్వతీ ప్రచేతయతి కేతునా । ధియో విశ్వా విరాజతి॥

వం॥ (ప్రవాహరూప) కర్మచేతగొప్ప నీటినిగలిగించునదియు, (కర్మలుసేయువారికి) సమస్తబుద్ధులను ప్రకాశింపఁజేయునదియు నగుచుసరస్వతి విరాజిల్లుచున్నది.

(ఇదినదీరూప సరస్వతీవర్ణన) (౧వ అనువాకములో ౩సూక్తములు.)

ఇట్లు ప్రథమమండలమున మొదటియనువాకము ॥ శ్రీ ॥

—:-೦-:—

అనువాకము. ౨.

సూక్తము. ౪.

(ఋషి-మధుచ్ఛందసుఁడు; దేవత-ఇంద్రుఁడు; ఛందస్సు-గాయత్రి)

౩౧. సురూపకృత్నుమూతయే సుదుఘామివ గోదుహే । జుహూమసి ద్యవిద్యవి॥

వం॥ మంచిపాలిచ్చుగోవును బాలుపిదుకుటకు (పాలుదీయువాఁడు) పిలుచునట్లు మంచి రూపముగల కర్మలను జేయునట్టి యింద్రుని మారక్షణకొఱకు మేము ప్రతిదినమును బిలుచుచున్నాము.

౩౨. ఉప నః సవనా గహి సోమస్య సోమపాః పిబ । గోదా ఇద్రేవతో మదః॥

వం॥ సోమపానము చేయు నోయింద్రా! మాయజ్ఞములవద్దకురమ్ము సోమమును ద్రావుము, నీసంతోషము (మాకు) తప్పక గోవుల నిచ్చును.

౩౩. అథా తే అంతమానాం విద్యామ సుమతీనామ్। మా నో అతి ఖ్య ఆ గహి॥

వం॥ సోమపానానంతరము నీవద్దనున్న మంచి బుద్ధులను మేము తెలిసికొందుము. నీకు సమీపమందున్న పురుషులమధ్యను నిన్ను దెలిసికొందుము. నీవుమాకుఁదప్ప నితరులకుఁ దెలియఁబడకుము. మావద్దకేరమ్ము.

౩౪. పరేహివిగ్రమస్తృతమింద్రంపృచ్ఛావిపశ్చితమ్ । యస్తే సఖిభ్యఆవరమ్॥

తా॥ ఓయజమానుఁడా! (హోతపలుకుచున్నాడు) విద్వాంసుఁడును మేధావియు హింసారహితుఁడును అగు నింద్రునివద్దకుఁ బొమ్ము. పోయి యామాహోత నిన్ను జక్కఁగా స్తుతించినాఁడా? లేదా? యని యడుగుము, అట్లడిగినచో నీస్నేహితులకు (మాకు) వరమును బూర్తిగానిచ్చును. (ధనపుత్రాదులఁ గలిగించునని తాత్ప).

౩౫. ఉతబ్రువంతునో నిదోనిరన్యతశ్చిదారత । దధానా ఇంద్ర ఇద్దువః॥

తా॥ ఇంద్రుని పరిచర్యచేయుచున్న మా ఋత్విజులు ఇంద్రునిస్తుతింతురుగాక. మఱియు నిందించు పురుషులీచోటునుండియు, నితరస్థలమునుండియుఁ దొలంగుదురుగాక.

౩౬. ఉతనస్సుభగాఁ అరిర్వోచేయుర్దస్మ కృష్టయః । స్యామేదింద్రస్య శర్మణి.

తా॥ శత్రువులనణఁచునట్టి యోయింద్రా! శత్రువులుకూడ మమ్ములను (నీదయవల్ల) చక్కని ధనవంతులుగాఁ బలుకుదురుగాక. మామిత్రు (లిక చెప్పనేల?) ఇంద్రుఁడిచ్చు శుభసంపదతోనే మేముందుముగాక.

౩౭. ఏమాశుమాశవే భరయజ్ఞశ్రియంనృమాదనమ్ । పతయన్మందయత్సఖమ్॥

తా॥ ఓయజమానుఁడా! సవనత్రయమందు వ్యాపించునదియు; యజ్ఞసంపద్రూపమయినదియు మనుష్యులకు హర్ష (మద)మును గలిగించునదియుఁ గర్మలలోఁ బనిచేయించునదియు నగు నీసోమమును ఇంద్రునికొఱకిమ్ము. ఆసోమము సఖులనుహర్షింపఁజేయును. (ఇంద్రుఁడు సోమమునకు సఖుఁడని తా॥)

౩౮. అస్యపీత్వా శతక్రతో ఘనోవృత్రాణామభవః । ప్రావోవాజేషు వాజినమ్॥

తా॥ ఇంద్రా! ఈ సోమములోని భాగము త్రాగి వృత్రులను (అసురులను) జంపువాఁడవుకమ్ము. యుద్ధముచేయుచున్న నీభక్తుని రణరంగమున రక్షింపుము.

౩౯. తంత్వావాజేషువాజినం వాజయామశ్శతక్రతో । ధనానామింద్రసాతయే॥

తా॥ ఓశతక్రతూ! (బహుకర్మలుచేయు నింద్రా!) ధనముల ప్రాప్తికొఱకు యుద్ధములలో బలవంతుఁడవగు ఆ నిన్ను హవిర్భాగములాహారముగాఁ గొనునట్లు చేయుచున్నాము. (హవిస్సులనిచ్చుచున్నామని తా.)

౪౦. యోరాయో౽వని ర్మహాన్సుపారస్సున్వతస్సఖా ।
తస్మా ఇంద్రాయగాయత॥

ఏయింద్రుఁడు ధనమునకు రక్షకుఁడును, గుణాధికుఁడును, సత్కర్మలను బూర్తి సేయువాఁడును, యజమానునందు స్నేహభావముగలవాఁడును, (అయియున్నాఁడో) ఆ యింద్రుని స్తుతింపుఁడు.

—:-o-:—

## సూక్తము ౫.

(ఋషి - మధుచ్ఛన్దసుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - గాయత్రి)

౪౧. ఆత్వేతానిషీదతేంద్ర మభిప్రగాయత । సఖాయఃస్తోమవాహసః॥

స్తోత్రములను (అనఁగా స్తుతులు) సంపాదించునట్టి ఓమిత్రులయిన ఋత్విజులారా! శీఘ్రముగా నీకర్మమునందుఁ బ్రవేశింపుఁడు. కూర్చొనుఁడు. ఇంద్రునిస్తుతింపుఁడు.

౪౨. పురూతమంపురూణా మీశానం వార్యాణామ్ । ఇంద్రంసోమే సచాసుతే॥

వివిధాంగములను గలిసి యభిషవించిన సోమము సిద్ధమైయుండ, ననేకశత్రువుల నిగ్రహించువాఁడును, కోరఁదగిన బహుధనములకు నీశ్వరుఁడును, నగు నింద్రుని స్తుతించుచు గానము సేయుఁడు.

౪౩. సఘానోయోగ ఆభువత్సరాయే సపురంధ్యామ్ । గమద్వాజేభిరాసనః॥

పూర్వోక్తగుణములుగల యింద్రుఁడే పురుషార్థములను సాధించుఁగాక, అతఁడు ధనమును సంపాదించుఁగాక, స్త్రీని లేక బుద్ధిని సంపాదించుఁగాక, అతఁడే మావద్ద కన్నములతో వచ్చుఁగాక.

౪౪. యస్య సంస్థేనవృణ్వతే హరీ సమత్సు శత్రవః । తస్మా ఇంద్రాయగాయత॥

యుద్ధములలో నెవని రథమునందలి గుఱ్ఱముల జతదగ్గఱకు శత్రువులు రావెఱతురో మీ యింద్రునికొఱకు (ఓఋత్విజులారా!) బిగ్గరగా గానము సేయుఁడు.

౪౫. సుతపావ్నే సుతా ఇమే శుచయోయంతి వీతయే । సోమాసో దధ్యాశిరః॥

పవిత్రముగా నభిషవించినట్టియు; పెరుగుపోసి శోధించినట్టియు; నీసోమములు సోమపానముచేయువారి పానముకొఱకగుచున్నవి.

౪౬. త్వంసు తస్య పీతయే సద్యోవృద్ధో అజాయథాః । ఇంద్ర జ్యైష్ఠ్యాయసుక్రతో

దం॥ శుభమగు కర్మలను జేయునో యింద్రా! అభిషవించిన సోమమును పానము చేయుటకును దేవతలలో నుత్తమత్వము కొఱకును వెంటనే (సంతోషముతో) ఉత్సాహవంతుఁడవుకమ్ము.

౪౭. ఆత్వావిశంత్వాశవః సోమాస ఇంద్ర గిర్వణః । శంతేసంతు ప్రచేతసే

దం॥ స్తోత్రములకు సంతసించునో యింద్రా! (యజ్ఞమంతటను) వ్యాపించియున్న సోమములు అధిక జ్ఞానముగల నీకు సుఖములగుఁగాక.

౪౮. త్వాంస్తోమా అవీవృధన్ త్వా ముక్థాశతక్రతో । త్వాంవర్ధంతు నోగిరః

దం॥ ఓశతక్రతూ! (=అధిక ప్రజ్ఞావంతుఁడనికాని బహు కర్మకారియనికాని యర్థము. ఇంద్రునికే చెల్లును) స్తోమములు (సామవేద స్తోత్రములు) నీకు హర్షము గలిగించెను. ఉక్థలు (ఋగ్వేదస్తుతులు) నిన్ను ఉత్సాహపరిచెను. కనుక మాస్తుతులు నిన్ను హర్షింపఁజేయుగాక.

౪౯. అక్షితోతిస్సనే దిమం వాజమింద్రః సహస్రిణమ్ । యస్మిన్విశ్వాని పౌంస్యా॥

దం॥ ఏదానియందు సమస్త పౌరుషములుకలవో. యజ్ఞమందేది బహుసంఖ్యగాఁ బ్రవర్తించునో, యట్టి సోమరూపమయిన యీ యన్నమును రక్షణానెప్పుడును విడువని యింద్రుఁడు పొందుఁగాక.

౫౦. మానో మర్తా అభిద్రుహంతనూనామింద్రగిర్వణః । ఈశానో యవయావధమ్॥

దం॥ స్తోత్రములకు సంతసిల్లునో యింద్రా! శత్రువులు మా శరీరములకు ద్రోహము చేయకుందురుగాక. ఓసమర్థుఁడా! (వారుమాకుఁజేయు) వధను తొలఁగించుము,

## సూక్తము ౬

(ఋషి-మధుచ్ఛందసుఁడు, దేవత-౧-౩ ఇంద్రుఁడు; ౪-౬-౮-౯ మరుత్తులు; ౫-౭ మరుత్తులు-ఇంద్రుఁడు; ౧౦ ఇంద్రుఁడు; ఛందస్సు-గాయత్రి)

మ౧. యుంజంతి బ్రధ్నమరుషం చరంతం పరితస్థుషః । రోచంతే రోచనా దివి॥

తా॥ సూర్యరూపముగాను, అగ్నిరూపముగాను, ఉన్నట్టియు, వాయురూపముగా సర్వత్ర చరించునట్టియు నింద్రునిచుట్టునున్న (ముల్లోకములు) ప్రాణులను తమ సర్వకర్మలలోను (దేవతగా) వాడుకొనుచున్నారు. ఆ యింద్రుని రూపములే నక్షత్రములు ఆకాశమునందు వెలుంగుచున్నవి.

మ౨. యుంజంత్యస్య కామ్యా హరీ విపక్షసా రథే । శోణా ధృష్ణూ నృవాహసా॥

తా॥ ఎఱ్ఱనివి, ప్రగల్భములు, నరులను మోయునవియు (హరులు=ఇంద్రసారథులు) హరియను పేరుగలవియునగు రెండు గుఱ్ఱములను ఈ యింద్రుని రథమునకు రెండు ప్రక్కలను (సారథులు) కట్టుదురు.

మ౩. కేతుం కృణ్వన్నకేతవే పేశో మర్యా అపేశసే । సముషద్భిరజాయథాః॥

తా॥ ఓ మనుష్యులారా! (ఆదిత్యరూపుఁడైన యింద్రుఁడు) జ్ఞానము లేనివానికి జ్ఞానమునుగలిగించుచు, రూపము లేనిదానికి రూపమును గలిగించుచు, వేఁడి కిరణములతో (ప్రతిదినము) ఉదయించుచున్నాఁడు.

మ౪. ఆదహ స్వధామను పునర్గర్భత్వమేరిరే । దధానా నామ యజ్ఞియమ్॥

తా॥ (మరుత్తులుకూడ నింద్రుని రూపములేనని యిచట మరుత్తులు వర్ణింపఁబడుచున్నారు) యజ్ఞార్హమగు నామమును ధరించినవారై (మరుత్తులు=వాయువులు) వర్షర్తువు గడచినవెంటనే తిరిగి గర్భభావమును గలిగింతురు.

మ౫ వీళు చిదారుజత్నుభిర్గుహా చిదింద్ర వహ్నిభిః । అవింద ఉస్రియా అను॥

తా॥ ఓ యింద్రా! దృఢమగు దుర్గమ స్థానమును గూడఁ బగులఁగొట్టునట్టియు (ఒకచోటినుండి యింకొకచోటికి) మోసికొని పోవునవియు నగు వాయువులతోఁ

గూడుకొని నీవు గుహలో దాఁచఁబడిన గోవులను సంపాదించితివి. (పణులనువారు దేవతల యావులను గుహలో దాఁచినారట! ఇంద్రుఁడు మరుత్తుల సాయముతో పణుల జయించి గోవులం దెచ్చెనట! కథ).

౫౬ దేవయంతో యథామతి మచ్ఛావిదద్వసుం గిరః । మహామనూషత శ్రుతమ్॥

దం॥ బుద్ధిమంతుఁడైన (ఇంద్రుని) స్తుతించునట్లు తమకు దేవతలభిముఖులుగాఁ గోరుచు స్తుతించు ఋత్విజులు ప్రసిద్ధమయిన ధనములు కలిగి విఖ్యాతులై ప్రౌఢులయిన మరుద్గణములను తమదగ్గఱకు వచ్చుటకు స్తుతించిరి.

౫౭ ఇంద్రేణసంహి దృక్షసే సంజగ్మానో అబిభ్యుషా । మందూస మానవర్చసా॥

దం॥ (ఓమరుద్గణమా!) భయరహితుఁడగు నింద్రునితోఁ గూడుకొని సమాన కాంతియు నిత్యసంతోషముగల మీ యిద్దఱును (ఇంద్రమరుత్తులని తా॥) ప్రత్యక్షమగుదురుగాక.

౫౮ అనవద్యైర భిద్యుభిర్మఖస్సహస్వ దర్చతి । గణైరింద్రస్య కామ్యైః॥

దం॥ ఈ యజ్ఞము దోషరహితులైనట్టియు ద్యులోక (ఆకాశ) మందు వ్యాపించునట్టియుఁ గోరఁదగినట్టి మరుద్గణములతోఁ గూడిన యింద్రుని బలవంతుఁడగునట్లు పూజించుచున్నది.

౫౯. అతఃపరిజ్మన్నాగహి దివోవారోచనాదధి । సమస్మిన్నృంజతే గిరః॥

దం॥ సర్వత్ర సంచరించునట్టి మరుద్గణమా! ఈ యజ్ఞకర్మయందు ఋత్విజుల స్తుతులు ప్రవర్తిల్లుచున్నవి కావున ద్యులోకమునుండియో సూర్యమండలము నుండియో దయచేయుఁడు. (ఎక్కడనుంటే అక్కడనుండియే రండని తా॥)

౬౦. ఇతోవాసాతి మీమహే దివోవాపార్థివాదధి । ఇంద్రంమహోవార జసః॥

దం॥ ఈ కనఁబడుచున్న భూలోకమునుండికాని ఆద్యులోకమునుండి కాని మహోరజో లోకము (అంతరిక్షము ధూళివత్తులు ఎగిరేలోకమని తా॥) నుండికాని వచ్చి నింద్రునిధనమిమ్మని కోరుచున్నాము.

—:-0-:—

## సూక్తము ౭.

(ఋషి-మధుచ్ఛందసుఁడు, దేవత-ఇంద్రుఁడు; ఛందస్సు-గాయత్రి.)

౬౧. ఇంద్రమిద్గాథినో బృహదింద్రమర్కేభిరర్కిణః । ఇంద్రం వాణీరనూషత ॥

త౦॥ గాయకులగు ఉద్గాతలు బృహన్నామ సామమంత్రములతోను హోతలు ఋగ్వేద మంత్రములతోను తదితరులు (అధ్వర్యులు) యజుర్వేద మంత్రములతోను ఇంద్రునిస్తుతించిరి.

౬౨. ఇంద్ర ఇద్ధర్యోః సచా సంమిశ్ల ఆవచోయుజా । ఇంద్రో వజ్రీ హిరణ్యయః ॥

త౦॥ వజ్రముకలవాఁడును, బంగారముతో నిండిన కాంతిగలవాఁడును, నగు యింద్రుఁడున్నాఁడు. ఇంద్రుఁడే మాటలను వినిన పరుగెత్తుచుండు గుఱ్ఱములను రథమునకు తగిలించినవాఁడును. (సారథి లేని ఋషి వ్యాసన సరళం తెలిపిన తా॥)

౬౩. ఇంద్రో దీర్ఘాయ చక్షస ఆ సూర్యం రోహయద్దివి । వి గోభిరద్రిమైరయత్ ॥

త౦॥ ఈ యింద్రుఁడు ఎడలేని దర్శనముకొఱకు సూర్యునియాకాశమున నెక్కించెను. కిరణములతో పర్వతాది సర్వవస్తువులను ప్రకాశింపఁజేసెను.

త౦॥ ఇంకొకయర్థము- అద్రి=మేఘము, పర్వతము, గో=నీరు, కిరణము. నీటితో మేఘములను ప్రేరేపించును అని చివరవాక్యమునకర్థము చెప్పవచ్చును. (శంకరస్వామిగారి భాష్యములో వ్రాసినదే.)

౬౪. ఇంద్ర వాజేషు నోఽవ సహస్రప్రధనేషు చ । ఉగ్ర ఉగ్రాభిరూతిభిః ॥

త౦॥ ఓ యింద్రా! నీవుగ్రుఁడవై ఉగ్రమయిన సంరక్షణలతో సామాన్య యుద్ధములందును గొప్పయుద్ధములందును, మమ్ములను కాపాడుము. (రక్షింపదగిన యాయుధములకే రక్షణాలని సర్వత్ర వాడుక.)

౬౫. ఇంద్రం వయం మహాధన ఇంద్రమర్భే హవామహే ।

యుజం వృత్రేషు వజ్రిణమ్ ॥

త౦॥ అల్పధనము కొఱకును మహాధనము కొఱకును గూడ యుద్ధములందు వజ్రము ధరించి సాహాయ్యమొనరించు నింద్రుని బిలుచుచున్నాము.

౬౬. సనోవృషన్నముం చరుం సత్రాదావన్నపావృధి। అస్మభ్యమప్రతిష్కుతః॥

దం॥ మా యభీష్టములనిచ్చునట్టి వర్షముఁగురిపించునట్టి రో (యిందా!!) మాకై యీ మేఘమును ప్రతిధ్వనింపకుండ బ్రద్దలుకొట్టుము. లేక తెరవుము. (చరు=మేఘము).

౬౭. తుంజే తుంజే యఉత్తరే స్తోమా ఇంద్రస్యవజ్రిణః। నవింధే అస్యసుష్టుతిమ్॥

దం॥ ఇతర దేవతల విషయమై యేయే స్తవము లుత్తమములో అవి వజ్రధరుఁ డగుస యింద్రునకుఁ దగిన స్తుతులు కానేరవు. (అతిశయగుణవంతుఁ డింద్రుఁడనికా.)

౬౮. వృషాయూథేవ వంసగః కృష్టీరియర్త్యోజసా। ఈశానో అప్రతిష్కుతః॥

దం॥ ముచ్చటగానడచు వృషభము ఆలమందకుఁ జేసినట్లు సమర్థుఁడును, కాదనని వాఁడును అగు నింద్రుఁడు [క్రొత్తలను] వర్షింపఁగోరి తనబలముతో మనుష్యు లనుజేసెను. (ఇచట వర్షించుట యనునది వృషభపక్షమున రేతస్సేకమునకుఁగూడ వర్తించును).

౬౯. యఏకశ్చర్షణీనాం వసూనామిరజ్యతి। ఇంద్రః పంచక్షితీనామ్॥

దం॥ ఏయింద్రుఁడు ఒక్కఁడే మనుష్యులకు ధనములకు అధికారియో, అతఁడు అయిదు వర్ణములవారికిని ఈశుఁడు. (బ్రహ్మ-క్షత్ర-వైశ్య-శూద్ర-నిషాద).

౭౦. ఇంద్రంవో విశ్వతస్పరి హవామహేజనేభ్యః। అస్మాకమస్తు కేవలః॥

దం॥ ఓ ఋత్విజులారా! జనులందఱి దరిని దిరుగునట్టి యింద్రుని మీకొఱకు బిలుచుచున్నాము. అతఁడు మనకే చెందుగాక.

ఇట్లు ప్రథమమండలమున ద్వితీయానువాకము, శ్రీ శ్రీ శ్రీ

—:o:—

## అనువాకము. ౩.

### సూక్తము, ౮.

(ఋషి-మధుచ్ఛన్దసుఁడు; దేవత-ఇంద్రుఁడు; ఛందస్సు-గాయత్రి.)

౭౧. ఏంద్ర సానసిం రయిం సజిత్వానం సదాసహమ్ । వర్షిష్ఠమూతయే భర॥

దం॥ ఓ యింద్రా! సంపాదించఁదగినది, సమాన శత్రువులను జయించునది, ఎల్లప్పుడు (శత్రువుల) నోడించునది యగు నెక్కుడు ధనమును మా రక్షణకొఱకుఁ దీసికొనిరమ్ము.

౭౨. నియేన ముష్టిహత్యయా ని వృత్రా రుణధామహై । త్వోతాసో న్యర్వతా॥

వం॥ నీచే రక్షితులమగు మేము ఏ ధనముతో (సంపాదించిన భటుల) పిడికిళ్ల పోట్లతోను, అశ్వములతోను శత్రువులను నిరోధించుచున్నామో (ఆ ధనమును మాకిమ్ము. అని పూర్వార్థాన్వయము.)

౭౩. ఇంద్ర త్వోతాస ఆ వయం వజ్రం ఘనా దదీమహి । జయేమ సం యుధి స్పృధః॥

వం॥ ఓ యింద్రా! నీచే రక్షితులమగు మేము ఘనమైన వజ్రమును దీసికొనుచున్నాము. (ఆ వజ్రముతో) యుద్ధములందు శత్రువులను జయింతుము.

౭౪. వయం శూరేభిరస్తృభిరింద్ర త్వయా యుజా వయమ్ ।
సాసహ్యామ పృతన్యతః॥

దం॥ శూరులై యాయుధహస్తులయిన భటులతోను నీతోను గూడినవారమై ఓ యింద్రా! సేనలతోఁగూడిన శత్రువులను మేమోడింతుము.

౭౫. మహాఁ ఇంద్రః పరశ్చ ను మహిత్వమస్తు వజ్రిణే । ద్యౌర్న ప్రథినా శవః॥

దం॥ ఇంద్రుఁడు గొప్పశరీరము గొప్పగుణములు కలవాఁడు, అయినను వజ్రము ధరించిన యింద్రునకు అవి (శరీరము, గుణము) అధికములగుఁగాక, ద్యులోకమెంత విస్తారమో అంతగా బలము విస్తరించుఁగాక.

౬. సమోహేవాయఆశత నరస్తోకస్యసనితౌ । విప్రాసోవాధియాయవః॥

వం- ఏనరులు (ఇంద్రుని స్తుతించి) యుద్ధములందు (సాయమును) సంతానమును గోరుచున్నారో (వారువాటిని బొందుదురు) బుద్ధినిగోరి విప్రులు ప్రార్థింతురు.

౭. యఃకుక్షిస్సోమపాతమః సముద్రఇవపిన్వతే । ఉర్వీరాపోన కాకుదః॥

వం॥ (ఇంద్రుని) యేకడుపు సోమపానముచేసి సముద్రునివలె పొంగినదో యది బహూదకములతో నాలుకను బోలి (ఎల్లపుడును) చెమర్చుచునే యుండును.

౮. ఏవాహ్యస్య సూనృతా విరప్శీగోమతీమహీ । పక్వాశాఖాన దాశుషే॥

వం॥ యుద్ధములలో హెచ్చరించునదియు, గోవులనిచ్చునదియు, గొప్పదియు సత్యప్రియమైనదియునగు నా యింద్రుని వాక్కు యజమానునకుఁ బండ్లతో నిండిన కొమ్మవంటిదగుఁగదా!

౯. ఏవాహితే విభూతయ ఊతయ ఇంద్రమావతే । సద్యశ్చిత్సంతి దాశుషే॥

వం। ఓ యింద్రుఁడా! నీయైశ్వర్యసంపదలు ఈలాంటివికదా! మావలె (హవిస్సులనిచ్చు) యజమానులకు రక్షణలు వెంటనే (కర్మకాలమందని తా॥) కలిగించునవియైయున్నవి.

౧౦. ఏవాహ్యస్య కామ్యాస్తోమ ఉక్థంచశంస్యా । ఇంద్రాయ సోమపీతయే॥

వం। ఈ యింద్రుని స్తుతింపఁదగిన ఉక్థలు (ఋగ్వేదమంత్రములు) స్తోమములు (సామమంత్రములు) అను రెండును ఇంద్రుని సోమపానముకొఱకు ఋత్విక్కులు కోరఁదగినవై యున్నవి.

—:-o-:—

సూక్తము ౯.

(ఋషి-మధుచ్ఛన్దసుఁడు; దేవత-ఇంద్రుఁడు; ఛందస్సు-గాయత్రి.)

౧. ఇంద్రేహిమత్స్యంధసో విశ్వేభిస్సోమపర్వభిః । మహాఁ అభిష్టిరోజసా॥

వం॥ ఇంద్రుఁడా! రమ్ము. సోమరసముతోఁగూడిన సకలాన్నములచేతను సుదించుము. (తరువాత) బలముచే గొప్పవాఁడవయి శత్రువులనోడించుము.

ఋ౨. ఏమేనం సృజతాసుతే మందిమింద్రాయ మందినే। చక్రింవిశ్వాని చక్రయే॥

దం॥ ఓ యధ్వర్యుఋత్విజులారా! ఈయభిషవించి చమస (పాత్ర)లలోఁ బోసినట్టి, మదమునుగలిగించి సమస్తకర్మలను జేయించునట్టి సోమమును సంతోషించి సర్వకర్మలను జేయునట్టి యింద్రునకు ఇంకొకసారియిందు (పాత్రలు సోమమునకు పూటి పూటికింజూపుదురు. ఆపాత్రలపేరు-చమసలు.)

ఋ౩. మత్స్వా సుశిప్రమందిభిః స్తోమేభిర్విశ్వచర్షణే। సచైషుసవనేష్వా॥

దం॥ చక్కనిదవుడలుగల ఓ యింద్రా! హర్షమును గలిగించు స్తోత్రములతో సంతోషించుము. సకలజనులచేఁ బూజనీయుఁడవగు నింద్రా! యీసవనములతో నీమాయజ్ఞమునకు దయచేయుము.

ఋ౪. అసృగ్రమింద్ర తేగిరః ప్రతిత్వాముదహాసత। అజోషా వృషభంపతిమ్॥

దం॥ ఓ యింద్రుఁడా! నీస్తుతులను నేను సృజించితిని. ఆస్తుతులు (స్తోత్రములు) కోర్కెల వర్షించునట్టి రక్షకుఁడవైనట్టి నిన్ను గూర్చి వచ్చినవి. నీవు వానిని గ్రహించితివి.

ఋ౫. సంచోదయ చిత్రమర్వాగ్రాధ ఇంద్రవరేణ్యమ్। అసదిత్తే విభుప్రభు॥

దం॥ ఇంద్రుఁడా! నానారూపమగు ధనమును (మాకు) బంపుము. శ్రేష్ఠమును విభువు, ప్రభువును అంతటి కధికమునగు ధనము నీకేకలదు.

ఋ౬. అస్మాన్సు తత్ర చోదయేంద్ర రాయే రభస్వతః। తువిద్యుమ్న యశస్వతః॥

దం॥ అధికధనముగల యో యింద్రా! ధనము కొఱకు ఆకర్మలో బలయత్నవంతులము కీర్తిమంతులము నగునట్లు చక్కఁగా మమ్ముఁ బ్రేరింపుము.

ఋ౭. సంగోమదింద్ర వాజవదస్మే పృథు శ్రవోబృహత్। విశ్వాయుర్ధేహ్యక్షితమ్॥

దం॥ అధికధనముగల యింద్రా! గోవులు కలదియు అన్నముకలదియు అపరిమితమును అధికగుణవంతమును సంపూర్ణాయుష్కరమును నాశరహితము నగు ధనమును (మాకు) గలిగింపుము.

౮౮. అస్మే ధేహి శ్రవో బృహద్ద్యుమ్నం సహస్రసాతమమ్ । ఇంద్ర తా రథినీరిషః॥

వం॥ ఓ యింద్రా! గొప్ప కీర్తిని వేలకొలంది ధనమును బండ్లతో అన్నమును (ధాన్యమని తా॥) మాకుఁగలిగించుము.

౮౯. వసోరింద్రం వసుపతిం గీర్భిర్గృణంత ఋగ్మియమ్ ।
హోమ గంతార మూతయే॥

వం॥ ధనపాలకుఁడును, ఋక్కులను దెలిసినవాఁడును, యజ్ఞమునకుఁ బోషకుఁడును అగు నింద్రుని మా ధనముల రక్షణకై స్తవములతో స్తుతించుచుఁ బిలుచుచున్నాను.

౯౦. సుతే సుతే న్యోకసే బృహద్బృహత ఏదరిః । ఇంద్రాయ శూషమర్చతి॥

వం॥ యజమానులందఱును నియతస్థానమందు బలవంతుఁడై యున్న యింద్రునికై అభిషవించిన ప్రతి సోమమునందును గల గొప్పబలమును స్తుతింతురు.

—:-o-:—

సూక్తము. ౧౦.

(ఋషి-మధుచ్ఛందసుఁడు, దేవత-ఇంద్రుఁడు, ఛందస్సు-అనుష్టుప్పు.)

౯౧. గాయంతి త్వా గాయత్రిణో ఽర్చంత్యర్కమర్కిణః ।
బ్రహ్మాణస్త్వా శతక్రత ఉద్వంశమివ యేమిరే॥

వం॥ బహుకార్యములొనర్చు నింద్రుఁడా! ఉద్గాతలు (సామమంత్రపాఠకులు) నిన్ను పాడుదురు. పూజకులు పూజనీయుఁడవగు నిన్ను బూజింతురు. (స్తుతియే పూజయని తా॥) బ్రహ్మ (ఋత్విజులలో నొకఁడు) మొదలగువారు వెదురంతటి పొడవుగా నిన్నుఁ బొగడుదురు. (వెదురెంత పొడవుండునో యంత ఉన్నతస్థానమున నుంతురని తా॥)

౯౨. యత్సానోస్సానుమారుహద్భూర్యస్పష్టకర్త్వమ్ ।
తదింద్రో అర్థంచేతతియూథేన వృష్ణిరేజతి॥

దం॥ ఒక కొండచఱియనుండి యింకొక చఱియకు నెప్పుడుపోవునో (సమిధలు—సోమలత తెచ్చుటకని తా॥) అట్లే యెప్పుడు విస్తారమయిన (సోమయాగ) కర్మను ప్రారంభించునో యపుడే యింద్రుడు ప్రయోజనమును దెలిసికొనును. తనచోటి నుండి మరుద్గణములతో (కోర్కెలు) వర్షించుటకు బయలు దేరును.

౯౩. యుక్ష్వాహి కేశినాహరీ వృషణాకక్ష్యప్రా ।
అథానఇంద్ర సోమపాగిరాముపశ్రుతించర॥

దం॥ సోమపానముచేసిన ఓయింద్రా! మూపున వెండ్రుకలుకలిగి నడుమును పట్టెలున్నవై వర్షించు స్వభావముగల హరియను పేరుగల నీరెండు గుఱ్ఱములను రథమునకుంబూన్చి మా స్తోత్రములు వినుటకు నడుపుము. (రమ్ము.)

౯౪. ఏహిస్తోమాఁ అభిస్వరాభిగృణీహ్యారువ ।
బ్రహ్మచనో వసోసచేంద్ర యజ్ఞంచవర్ధయ॥

దం॥ నివాసమునకుం గారణభూతుండవయిన ఓయింద్రా! మాచేయు స్తవములను మెచ్చుకొనుము. పొగడుము. సెబాసని పలుకుము. అన్నముతో మాయజ్ఞమును వృద్ధినొందింపుము.

౯౫. ఉక్థమింద్రాయశంస్యం వర్ధనంపురునిష్షిధే ।
శక్రోయథాసుతేషుణో రారణత్సఖ్యేషుచ॥

దం॥ ఎట్లు ఇంద్రుడు స్నేహితులను పుత్రులను మాకుం గలుగునట్లు మెచ్చు కొనునో అట్లు శత్రుసంహారకుండగు నింద్రుని సంతోషముకొఱకు ఉక్థను (శస్త్ర మంత్రము) చెప్పి స్తుతింపవలెను.

౯౬. తమిత్సఖిత్వ ఈమహే తంరాయే తంసువీర్యే ।

సశక్ర ఉతనశ్శకదింద్రో వసుదయమానః॥

దం॥ స్నేహము కావలసినపుడా యింద్రునే యాశ్రయింతుము. ధనముకావలసినపుడును పరాక్రమింపవలసినపుడు నతనినే యాశ్రయింతుము. మఱియు నాశక్రుండు మాకు ధనమునిచ్చుచు రక్షించును.

౯౭. సువివృతం సునిరజ మింద్రత్వాదాత మిద్యశః ।

గవామపవ్రజం వృధికృణుష్వ రాధో౽ద్రివః॥

దం॥ పర్వతముల భేదించు నో యింద్రా! బాగుగాఁ దెరువఁబడినదిగాను బూర్ణమయినదిగాను నీచేత శోధింపఁబడినదిగాను దొరకునట్లుగాను అన్నము చేయుము. తరువాత ఆలమందను (మాకొఱకు) తెరువుము. ధనమును గలిగింపుము.

౯౮. నహి త్వారోదసీ ఉభే ఋఘాయమాణ మిన్వతః ।

జేషస్స్వర్వతీరపః సంగా అస్మభ్యం ధూనుహి॥

దం॥ ఓ యింద్రా! శత్రువుల జయించుచున్న నిన్ను భూమ్యాకాశములు రెండును భరింపఁజాలవు. అట్టినీవు స్వర్గలోకమందున్న యుదకమును బ్రేరేపించుము. మాకొఱకు గోవులను బ్రసాదింపుము.

౯౯. ఆశ్రుత్కర్ణ శ్రుధీహవం నూచిద్దధిష్వ మేగిరః ।

ఇంద్ర స్తోమమిమం మమ కృష్వాయుజశ్చిదంతరమ్॥

దం॥ అంతటను చెవులుగల ఓ యింద్రా! మాపిలుపును వెంటనే వినుము. (మాస్తోత్రము యొక్క) స్తుతులను గూడ మనసున కెక్కించుకొనుము. నీ స్నేహితుల మాటలనుగూడ దూరముగానుంచి యీ నాస్తుతులను ఆదరింపుము.

౧౦౦. విద్మాహిత్వా వృషంతమం వాజేషు హవనశ్రుతమ్ ।
వృషంతమస్య హూమహ ఊతింసహస్రసాతమామ్॥

వ॥ ఇంద్రా! ఉత్తమముగా వర్షించువాఁడవనియు యుద్ధములలో మాపిలుపులను వినువనియు నిన్ను మేమెఱుంగుదుము. ఉత్తమముగా వర్షించుచు వేలకొలఁదిగా నిచ్చు రక్షణములనుగోరి నిన్ను పిలుచుచున్నాము.

౧౦౧. ఆతూన ఇంద్రకౌశిక మందసాన స్సుతంపిబ ।
నవ్యమాయుః ప్రసూతిర కృధీ సహస్రసామృషిమ్॥

వ॥ ఓ యింద్రా! శీఘ్రముగా మావద్దకురమ్ము. కుశికపుత్రుఁడా! హర్షముగలిగి యభిషవించిన (సోమలతను చినుకగొట్టి పిండిన) సోమరసమును ద్రావుము. మెచ్చు కొనఁదగిన ఆయువును పూర్తిగానిమ్ము. నన్ను వేలకొలఁది లాభములుగల ఋషిని (ఇంద్రియములకు గోచరముగాని విషయములనుగూడఁ దెలియువానిని) చేయుము. (కుశికుఁ డేమో యింద్రునివంటికొడుకు కావలెనని బ్రహ్మచర్య వ్రతముఁ జేయుచుండఁగా నింద్రుఁడు నంశముచే నతనిభార్య గాధయనుపేర పుత్రుఁడుపుట్టెను. దానం జేసి యింద్రుడు కౌశికుఁడయ్యె).

౧౦౨. పరిత్వాగిర్వణోగిర ఇమాభవంతు విశ్వతః ।
వృద్ధాయు మను వృద్ధయో జుష్టాభవన్తు జుష్టయః॥

వ॥ ఈ స్తుతులకుఁ బాత్రుఁడవయిన యో యింద్రా! మా స్తుతులంతటను నిన్నుచుట్టుం బ్రసరించుగాక. అధికాయుర్దాయముగల నిన్ను నరించి వృద్ధిఁ బొందుచున్నట్టియు నీచే సేవింపఁబడుచున్నట్టియు స్తుతులు మాయందు నీప్రీతిగలుగుటకు హేతువులగుఁగాక.

—:-౦-:—

సూక్తము ౧౧.

(ఋషి-మధుచ్ఛందసుఁడను వానికొడుకు జేతయనువాఁడు, దేవత-ఇంద్రుడు; ఛందస్సు-అనుష్టుప్పు)

౧౦౩. ఇంద్రం విశ్వాఅవీవృధన్త్సముద్రవ్యచసం గిరః ।

రథీతమంరథీనాం వాజానాం సత్పతిం పతిమ్॥

దం॥ సముద్రముంబోలి విస్తారమయినవాఁడు రథికులలో నుత్తమరథికుఁడు అన్నములకు నీశ్వరుడు సత్పురుషులకుఁ బాలకుఁడు నగు నింద్రుని (మా) స్తుతులన్నియు వృద్ధిపొందించినవి.

౧౦౪. సఖ్యేత ఇంద్ర వాజినో మాభేమ శవసస్పతే ।

త్వామభిప్రణోనుమో జేతారమపరాజితమ్॥

దం॥ బలమును బరిపాలించు నింద్రుడా! నీసఖ్యమందుఁ బ్రవర్తించిన మేము అన్నవంతులమై (శత్రువులవల్ల) భయపడము. (కనుక) యుద్ధములందు జయశీలుఁడవును పరాజయము లేనివాఁడవును అగునిన్ను అంతటను హెచ్చుగా స్తుతింతుము.

౧౦౫. పూర్వీరింద్రస్య రాతయో నవిదస్యంత్యూతయః ।

యదీ వాజస్యగోమతః స్తోతృభ్యో మంహతేమఘమ్॥

దం॥ ఇంద్రునియొక్క దానములు అనాదిసిద్ధములు. (పూర్వ యజమానులకు ధనాదులు చాలగానిచ్చెనని తా.) ఇట్లు కాఁగా (ఇప్పటి యజమానులుకూడ) ఋత్విజులకు గోవులతోఁగూడిన యన్నమునకు (సరిపడినంత) ధనమును (దక్షిణగా) ఇచ్చినట్లయితే (మనకు ధనాదుల నిచ్చునట్టి) యింద్రుని రక్షణలు ఉపసంతయుం గొరఁతపడవు.

౧౦౬. పురాంభిందుర్యువా కవిరమితౌజా అజాయత ।

ఇంద్రోవిశ్వస్య కర్మణో ధర్తావజ్రీ పురుష్టుతః॥

దం॥ ఇంద్రుఁడు అసురుల పట్టణములను భేదించువాఁడు, పిన్నవయసువాఁడు, మేధావంతుఁడు, అధిక బలవంతుఁడు, సర్వకర్మలను పోషించువాఁడు, వజ్రమును ధరించువాఁడు, బహువిధముల స్తుతింపఁబడినవాఁడునయి యున్నాఁడు.

౧౦౭. త్వం వలస్య గోమతో ఽపావరద్రివో బిలమ్ ।

త్వాం దేవా అబిభ్యుష స్తుజ్యమానాస ఆవిషుః॥

వ॥ వజ్రముధరించిన యింద్రా! గోవులతోఁగూడిన బలాసురుని బిలమును (గుహ) తెరచితివి. అపుడు శత్రువులచే హింసింపఁబడిన దేవతలు నిర్భయులై నిన్నుఁ జేరిరి (దేవతల గోవులను గుహలో బలాసురుడు దాచితే యింద్రుఁడు విడిపించెనట.)

౧౦౮. తవాహం శూర రాతిభిః ప్రత్యాయం సింధుమావదన్ ।

ఉపాతిష్ఠన్త గిర్వణో విదుష్టే తస్య కారవః॥

వ॥ శూరుఁడవగు నో యింద్రా! (ఇదివఱకుఁ జేసిన) నీదానముల చేత సోమరసమును వర్ణించుచు నీవద్దకువచ్చితిని. స్తుతిప్రియుఁడవగు నో యింద్రా! (ఋత్విగ్యజమానులు) నిన్ను (పూర్వము) సమీపించిరి. (అని హోత పలుకుచున్నాఁడు.)

౧౦౯, మాయాభిరింద్రమాయినం త్వం శుష్ణమవాతిరః ।

విదుష్టే తస్య మేధిరాస్తేషాం శ్రవాంస్యుత్తిర॥

వ॥ ఇంద్రా! మాయావంతుఁడయిన శుష్ణాసురుని మాయలతో హింసించితివి. నీ యీపనిని మేధావంతులు తెలుఁగుదురు. వారి యన్నములను వృద్ధిపఱచుము.

౧౧౦. ఇంద్రమీశానమోజసాభిస్తోమా అనూషత ।

సహస్రం యస్య రాతయ ఉతవాసంతిభూయసీః॥

వ॥ బలముచేత నీశుఁడయిన యింద్రుని ఋత్విజులు సర్వత్రా స్తుతించిరి ఏ యింద్రుని (వర) దానములు వేలకొలఁది, అంతకధికముగను, గలవో.

ఇట్లు ప్రథమమండలమున తృతీయానువాకము శ్రీ శ్రీ శ్రీ

——:00:——

## అనువాకము. ౪.

### సూక్తము. ౧౨.

(ఋషి-కణ్వ పుత్రుఁడగు మేధాతిథి; దేవత-అగ్ని; ఛందస్సు-గాయత్రి)

౧౧౧. అగ్నిం దూతం వృణీమహే హోతారం విశ్వవేదసమ్। అస్య యజ్ఞస్య సుక్రతుమ్॥

దం॥ (దేవతలను బిలుచు) దూతయును సర్వధనములు గలవాఁడును జరుగుచున్న యీ యజ్ఞకర్మను జక్కఁగా నడిపించువాఁడును అగు నగ్నిని సేవించుచున్నాము.

౧౧౨. అగ్నిమగ్నిం హవీమభిః సదా హవంత విశ్పతిమ్। హవ్యవాహం పురుప్రియమ్॥

దం॥ ప్రజలను బాలించువాఁడును, యజమానుఁడిచ్చిన హవిస్సును (హోమద్రవ్యము) దేవతలకుఁ గొనిపోవువాఁడును, బహుమందికిఁ బ్రియుఁడగువాఁడును అగు ప్రతియగ్నిని ఆహ్వాన మంత్రములతోఁ బిలుచుచున్నారు.

౧౧౩ అగ్నే దేవాఁ ఇహావహ జజ్ఞానో వృక్తబర్హిషే। అసి హోతా న ఈడ్యః॥

దం॥ ఓ యగ్నీ! (అరణులనుండి) పుట్టిననీవు దర్భలుపరచుకొని కూర్చుండిన (యజమానునికొఱకు) ఈ కర్మయందు దేవతలను బిలచుకొనిరమ్ము. నీవు మాకు మెచ్చఁదగిన హోతవయి యున్నావు.

౧౧౪. తాఁ ఉశతో విబోధయ యదగ్నే యాసి దూత్యమ్। దేవైరా సత్సి బర్హిషి।

దం॥ ఏ కారణముచేత నో యగ్నీ! నీవు దూత్యమునవలంబించితివో ఆ కారణముచేత హవిస్సులఁగోరుచున్న (దేవతలకు) చెప్పి వారితో నీకర్మయందుఁ గూరుచుండుము.

౧౧౫. ఘృతాహవన దీదివః ప్రతి ష్మ రిషతో దహ। అగ్నే త్వం రక్షస్వినః॥

దం॥ నేతితోఁ బిలువఁబడి దీపించు నో యగ్నీ! నీవు రాక్షసులతోఁ గూడిన హింసకులను దహింపుము.

౧౧౬. అగ్నినాగ్నిస్సమిధ్యతే కవిర్గృహపతిర్యువా।
హవ్యవాడ్ జుహ్వాస్యః॥

దం॥ అగ్నిచేత నగ్ని చక్కగామండును. (ఆహవనీయమను నగ్నిలో మథించితీసిన నిర్మంథ్య-అను నగ్నిని జేర్తురు.) ఆయాహవ నీయాగ్ని మేధావియు గృహమును బాలించువాఁడును నిత్యయౌవనుఁడును హవిస్సును మోసికొనిపోవువాఁడును జుహూముఖుఁడును అయియున్నాఁడు. (జుహువు=హోమద్రవ్యము నగ్నిలోవేయు టకు సాధనము. గరిటెవలెనున్న కఱ్ఱవస్తువు).

౧౧౭. కవిమగ్ని ముపస్తుహి సత్యధర్మాణమధ్వరే। దేవమమీవ చాతనమ్॥

దం॥ ఓ స్తుతిపాఠకులారా! కవియు సత్యధర్ముఁడు వెలుఁగుచున్నవాఁడు రోగములను నశింపఁజేయువాఁడు నగు నగ్నిని యజ్ఞమునందు స్తుతింపుఁడు.

౧౧౮. యస్త్వామగ్నే హవిష్పతి ర్దూతం దేవసపర్యతి। తస్యస్మ ప్రావితాభవ॥

దం॥ ఓ యగ్నిదేవా! ఏ యజమానుఁడు నిన్ను దేవదూతగా సేవించునో ఆతని రక్షించువాఁడవుకమ్ము.

౧౧౯. యో అగ్నిం దేవవీతయే హవిష్మాఁ ఆవివాసతి। తస్మై పావక మృళయ॥

దం॥ దేవతలు హవిస్సును భక్షించుటకు నే యజమానుఁడు సమీపమందుండి యగ్నిని సేవించునో యా యజమానుని ఓ పావకుఁడా! సుఖింపఁజేయుము. (అగ్నిలో హోమముచేసిన దే హవిస్సనఁబడును.)

౧౨౦. సనఃపావకదీదివోఽగ్నే దేవాఁ ఇహావహ। ఉపయజ్ఞం హవిశ్చనః॥

దం॥ మండుచున్న యగ్నీ! శుద్ధినిగలిగించువాఁడా! ఈ కర్మస్థలమునకు దేవతలను దీసికొనిరమ్ము. మేమిచ్చిన హవిస్సును యజ్ఞమును దేవతలవద్దకు (శీఘ్రముగ) దీసికొనిపొమ్ము.

౧౨౧. సనః స్తవాన ఆభర గాయత్రేణ నవీయసా । రయిం వీరవతీమిషమ్॥

వం॥ ఓ యగ్నీ! క్రొత్తది గాయత్రీ ఛందస్సుగలది యగు నీ సూక్తముతో స్తుతింపఁబడినవాఁడవై మాకు ధనమును శూరులుగల యన్నమును (కొడుకులు మనుమలునని తా.) సంపాదింపుము.

౧౨౨. అగ్నే శుక్రేణ శోచిషా విశ్వాభి ర్దేవ హూతిభిః । ఇమం స్తోమం జుషస్వనః॥

దం॥ ఓ యగ్నీ! నీ తెల్లనికాంతితోను దేవతలంబిలచు స్తుతులతోను గూడి నీవు మా యీ స్తోత్రమును సేవింపుము.

—:o:—

## సూ క్త ము. ౧౩.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి; దేవత - ప్రతి ఋక్కునందుఁ జెప్పఁబడు నాయాదేవతలు; ఛందస్సు - గాయత్రి.)

౧౨౩. సుసమిద్ధో న ఆవహ దేవాఁ అగ్నే హవిష్మతే । హోతః పావక యక్షిచ॥

నం॥ ఓ సమిద్ధ (=మండిన) నామకాగ్నీ! దేవతలను మా యజమానుని యెదుటికిఁ దీసికొనిరమ్ము. శుద్ధినిగలిగించువాఁడా! హోమమును జరిపించువాఁడా! నీవు యాగమును గావింపుము.

౧౨౪. మధుమంతం తనూనపా ద్యజ్ఞం దేవేషు నఃకవే । అద్యా కృణుహి వీతయే॥

దం॥ ఓ కవీ! తనూనపాన్నామముగలయగ్నీ! ఈనాఁడు మా రసవంతమైన హవిస్సును దేవతలు భక్షించుటకుఁ బట్టుకొనిపొమ్ము.

౧౨౫. నరాశంస మిహ ప్రియ మస్మిన్యజ్ఞ ఉపహ్వయే । మధుజిహ్వం హవిష్కృతమ్

దం॥ (దేవతలకుఁ) బ్రియుఁడును, మధురజిహ్వగలవాఁడును, హవిస్సును గలిగించువాఁడును నగు-నరాశంస-యను పేరుగల యగ్నిని నేను బిలుచుచున్నాను.

౧.౨౬. అగ్నే సుఖతమే రథే దేవా ఈళిత ఆవహ । అసి హోతా మనుర్హితః ॥

వం॥ ఇట్టను పేరుగలయగ్నీ! (ఇడగ్ని) మాచే స్తుతింపఁబడి అతిసుఖమయిన రథము మీఁద దేవతలను దీసికొనిరమ్ము. మంత్రములతో స్థాపింపఁబడిన దేవతలకు పిలుచువాఁడవయి యున్నావు. (మనుష్యులచే స్థాపింపఁబడిన యనియు నర్థము.)

౧.౨౭. స్తృణీత బర్హిరానుష గ్ఘృతపృష్ఠం మనీషిణః । యత్రామృతస్య చక్షణమ్ ॥

వం॥ ఓ తెలివిగల (ఋత్విజులారా!) వేదిమీఁద నుంచిన నేయి పక్కగాఁ గనఁబడునో యట్టి దర్భలను ఒకదానినొకటి యంటునట్లుగా నేతికుండలకై యింపఁ బరువుఁడు.

౧.౨౮. విశ్రయంతామృతావృధో ద్వారో దేవీరసశ్చతః । అద్యానూనంచ యష్టవే ॥

వం॥ యజ్ఞమును లేక సత్యమును వృద్ధిపఱచునట్టి, ప్రకాశించునట్టి, సమ్మర్దము లేనట్టి యజ్ఞశాలాద్వారములను ఈనాఁడును, ఇంకొకనాఁడును అవశ్యము యాగము చేయుటకై తెరతురుగాక.

౧.౨౯. నక్తోషసా సుపేశసాస్మిన్యజ్ఞ ఉపహ్వయే । ఇదంనో బర్హిరాసదే ॥

వం॥ (నక్త=రాత్రి. ఉషస్=ఉదయకాలము అయినను ఇచట నగ్నినామములుగా వాడఁబడెను.) మంచిరూపములుగల నక్తోషసాగ్నులను ఈ యజ్ఞమందు మా (వేదిపైనున్న) దర్భను సమీపించుటకుఁ బిలుచుచున్నాను.

౧౩౦. తా సుజిహ్వా ఉపహ్వయే హోతారా దైవ్యా కవీ ।
యజ్ఞంనో యక్షతామిమమ్ ॥

వం॥ శోభనజిహ్వలు కలిగి హోమమును బ్రవర్తింపఁ జేయువారును, దేవతల సంబంధము కలవారును, మేధాశాలురును, అగు ఆ రెండగ్నులును, మా యజ్ఞము జరుపుదురుగాక.

౧౩౧. ఇళా సరస్వతీ మహీ తిస్రో దేవీ ర్మయోభువః । బర్హిః సీదం త్వస్రిధః॥

దం॥ ఇళ, సరస్వతి, మహీ, యను ముప్పురు దేవతలు సుఖమునిచ్చువారై, నాశరహితలై దర్భలమీఁదఁ గూరుచుందురుగాక. (ఈ మూఁడును అగ్నిమూర్తుల యని గ్రహింపవలె.)

౧౩౨. ఇహ త్వష్టార మగ్రియం విశ్వరూప ముపహ్వయే । అస్మాక మస్తు కేవలః॥

దం॥ శ్రేష్ఠుఁడును బహురూపములు గలవాఁడును అగు త్వష్టయను నగ్నిని యిచటికిఁ బిలుచుచున్నాను. మావద్దనే యుండుఁగాక !

౧౩౩. అవ సృజా వనస్పతే దేవ దేవేభ్యో హవిః । ప్రదాతు రస్తు చేతనమ్॥

దం॥ వనస్పతియను పేరుగల యో యగ్ని ! దేవా ! హవిస్సును దేవతలకు సమర్పింపుము. యజమానునకు విజ్ఞానము (పరలోకజ్ఞానము కలుగునుగాక !)

౧౩౪. స్వాహా యజ్ఞం కృణోతనేంద్రాయ యజ్వనో గృహే । తత్ర దేవాఁ ఉపహ్వయే॥

దం॥ ఓ యాజకులారా ! యాగకర్త గృహమందు స్వాహానామకాగ్నికిఁ యాగ మును ఇంద్రునికొఱకు సమర్పింపుఁడు. ఆ యజ్ఞమునకు దేవతలను బిలుచుచున్నాను.

—(౦)—

సూ క్త ము ౧౪.

(ఋషి - కణ్వపుత్రుఁడు, మేధాతిథిః దేవతా - అగ్నిః ఛందస్సు - గాయత్రి)

౧౩౫. ఐభి రగ్నే దువో గిరో విశ్వేభిః సోమపీతయే । దేవేభి ర్యాహి యక్షి చ॥

దం॥ ఓ యగ్ని ! యీ యజ్ఞమునకు దేవతలందఱితోను నా పరిచర్యను, స్తుతులను గూర్చిరమ్ము. యజ్ఞము గావింపుము.

౧౩౬. ఆ త్వా కణ్వా అహూషత గృణంతి విప్ర తే ధియః । దేవేభి రగ్న ఆగహి॥

దం॥ ఓ మేధావంతుఁడా ! అగ్ని ! మేధావంతులగు (యాజకులు) నిన్నుఁ బిలుచు చున్నారు. నీవుచేయు కార్యములను జెప్పుచున్నారు. దేవతలతోఁ గలిసిరమ్ము.

౧౩౭. ఇంద్ర వాయూ బృహస్పతిం మిత్రాగ్నిం పూషణం భగమ్ ।

ఆదిత్యా న్మారుతం గణమ్॥

తా॥ ఓ యగ్నీ! ఇంద్రవాయువులను, బృహస్పతిని, మిత్రుని, అగ్నిని, పూష దేవుని, భగుని, ఆదిత్యులను, మరుద్గణమును, యజించుము. (ఆవాహనచేసి వీరిని బూజించుము.)

౧౩౮. ప్రవో భ్రియంత ఇందవో మత్సరా మాదయిష్ణవః ।

ద్రప్సా మధ్వ శ్చమూషదః॥

తా॥ (ఓ యింద్రాది దేవతలారా!) మీకొఱకుఁ దృప్తికరమైనవి, హర్షమును గలిగించునవి, (=మాదయిష్ణు) బిందువుల రూపముగా నున్నవి, మధురమగునవి, పాత్రలలోఁ బోయఁబడినవి యగు సోమరసములు సంపాదింపఁబడుచున్నవి.

౧౩౯. ఈళతే త్వా మవస్యవః కణ్వాసో వృక్తబర్హిషః । హవిష్మంతో అరంకృతః॥

తా॥ అగ్నీ! రక్షణమునుగోరి మేధావంతులయి, దర్భలను పరచినవారై, హవిస్సులను గూర్చుకొని అలంకరించి (ఋత్విజులు) నిన్ను స్తుతించుచున్నారు.

౧౪౦. ఘృతపృష్ఠా మనోయుజో యే త్వా వహంతి వహ్నయః

ఆ దేవాన్ సోమపీతయే॥

తా॥ అగ్నీ! నేతిరంగు వీపులుగల్గి, తలఁచినంతలో రథము నెత్తుకొనునట్టి, మోయునట్టి, నిన్ను మోయుచున్న గుఱ్ఱములతో దేవతలను సోమపానము కొఱకుఁ దీసికొనిరమ్ము.

౧౪౧. తాన్యజత్రాఁ ఋతావృధోఽగ్నే పత్నీవత స్కృధి । మధ్వః సుజిహ్వ పాయయ

తా॥ చక్కని నాలుకలుగల యోయగ్నీ! పూజనీయులగు దేవతలను యజ్ఞమును వృద్ధిపఱచునట్టివారిగాను భార్యలతోఁ గూడుకొనునట్టివారినిగాను జేయుము. మధురమగు సోమమును ద్రావించుము.

౧४౨. యే యజత్రా య ఈడ్యా స్తే తే పిబంతు జిహ్వయా। మధో రగ్నే వషట్కృతి॥

దం॥ ఏ దేవతలు యజింపఁదగియున్నారో ఎవరు స్తుతింప నర్హులో, వారందఱును "వషట్" అని పలికినకాలమందు నీజిహ్వతో మధురమగు సోమమును ద్రావుదురు గాక.

౧४౩. ఆకీం సూర్యస్య రోచనా ద్విశ్వా న్దేవాఁ ఉషర్బుధః।
విప్రో హోతేహ వక్షతి॥

దం॥ మేధావియై హోమముగలిగించు నగ్ని తెల్లవాఱఁగానే మేల్కొనియున్న దేవతలను అందఱిని సూర్యలోకమునుండి యీచోటికిఁ దెచ్చును.

౧४४. విశ్వేభి స్సోమ్యం మధ్వగ్న ఇంద్రేణ వాయునా। పిబా మిత్రస్య ధామభిః॥

దం॥ అగ్నీ! సర్వదేవతలతోను, ఇంద్రునితోను, వాయువుతోను, మిత్రుని (=సూర్యుని) కిరణములతోను సోమరసమందలి మాధుర్యమును ద్రావుము.

౧४౫. త్వంహోతా మను ర్హితోఽగ్నే యజ్ఞేషు సీదసి। సేమంనో అధ్వరం యజ॥

దం॥ అగ్నీ! నీవు మంత్రములతో, లేక మనుష్యులచే స్థాపింపఁబడి యజ్ఞములందుఁ గూర్చుందువు. ఆ నీవు మా యజ్ఞమును గావింపుము.

౧४౬. యుక్ష్వా హ్యరుషీ రథే హరితో దేవరోహితః। తాభి ర్దేవాఁ ఇహా వహ॥

దం॥ ఓ అగ్నిదేవా! రోహితములనే పేరుగలవి, వేగముగా నడచునవి, రథము మీఁద నున్నవారిం దీసికొనిపోవునవియగు నీవేసడములను నీరథమునకుఁ బూన్చుము. వాటితో దేవతల నిచటికిఁ దీసికొనిరమ్ము.

—:-౦-:—

## సూక్తము. ౧౫.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి; ఛందస్సు - గాయత్రి; దేవతలు - ఋతువులు. అయినను ప్రతి ఋక్కునందును వేఱ్వేఱుగ నింద్రాదిదేవతలు ప్రతిపాదింపఁబడినారు.)

౧౪౭. ఇంద్ర సోమం పిబ ఋతునా త్వావిశం త్విందవః । మత్సరాస స్తదోకసః

టీ॥ ఓ యింద్రా! ఋతు (దేవత)తోఁగూడ సోమరసము త్రాగుము. తృప్తిని గలిగించునట్టి, ఆ ఋతువునందుండునట్టి సోమములు నిన్నుఁ జెందుఁగాక.

౧౪౮. మరుతః పిబత ఋతునా పోత్రా ద్యజ్ఞం పునీతన ।

యూయం హిష్ఠా సుదానవః॥

టీ॥ మంచిదాతలగు నోమరుత్తులారా! పోతయను పేరుగల యాజకుని పాత్రలో ఋతు (దేవత) తోఁ గలిసి మీరు సోమపానము చేయుఁడు. యజ్ఞమును బవిత్రము సేయుఁడు. ఏమంటే మీరు పవిత్రులు అయి యున్నారు కనుక.

౧౪౯. అభి యజ్ఞం గృణీహినో గ్నావో నేష్టః పిబ ఋతునా। త్వంహి రత్నధా అసి॥

టీ॥ భార్యతోఁగూడిన ఓ త్వష్టా! మాయజ్ఞమును స్తుతింపుము. ఋతువుతోఁ గలిసి సోమము త్రాగుము. ఏమంటే-నీవు రత్నములనిచ్చువాఁడవయి యున్నావు కనుక.

౧౫౦. అగ్నే దేవా ఇహా వహ సాదయా యోనిషు త్రిషు । పరిభూష పిబ ఋతునా॥

టీ॥ ఓ యగ్నీ! దేవతల నిచటికిఁ దీసికొనిరా! మూఁడుయోనులందుఁ (ప్రాతస్సవన-మాధ్యందిన సవన-సాయంసవనములని ఆయాకాలములందుఁ జేయుకర్మలకు పేరు, యోని= స్థానము) (వారిని) కూర్చుండఁ బెట్టుము. అలంకరింపుము. ఋతు దేవతతోఁ గలిసి సోమముం ద్రావుము.

౧౫౧. బ్రాహ్మణా దింద్ర రాధసః పిబా సోమ మృతూరను । తవేద్ధి సఖ్య మస్తృతమ్॥

టీ॥ ఓ యింద్రా! బ్రాహ్మణాచ్ఛంసియను యాజకుని ధనరూపమయిన పాత్రతో ఋతు దేవతలు పానము చేసిన తరువాత నీవుకూడ సోమమును ద్రావుము. ఏమంటే నిన్నేహామే ఋతువులతో నెడఁబెగనిదై యున్నది.

౧౫౬. యువం దక్షం ధృతవ్రత మిత్రావరుణ దూళభమ్ ।
ఋతునా యజ్ఞ మా శాథే॥

వం॥ వ్రతమును ధరించిన మిత్రావరుణులారా! (అనగాఁ గర్మలు చేయుచున్నారని తా॥) మీరిద్దఱును ఋతువుతోఁ గలిసి శత్రువులు హింసింపలేని గొప్పదగు మా యజ్ఞమునందు సంచరింపుడు.

౧౫౭. ద్రవిణోదా ద్రవిణసో గ్రావహస్తాసో అధ్వరే । యజ్ఞేషు దేవ మీళతే॥

వం॥ ధనమును గోరుచున్నవారును చేతిలోఁ రాతిని ధరించిన వారును అగు ఋత్విజులు ధనదాతయగు నగ్నిదేవుని యజ్ఞములలో స్తుతింతురు. (రాతితో సోమ లతను జిదుకఁగొట్టి రసము పిండుదురు.)

౧౫౮. ద్రవిణోదా దదాతునో వసూని యాని శృణ్విరే । దేవేషు తావనామహే॥

వం॥ ఏధనములు దేవతలందుఁగలవని విన్నామో ఆధనములు (హోమసాధన వస్తువులని తా.) ధనదాతలగు దేవతలు మాకిత్తురుగాక. ఆధనములను దేవతల నిమిత్తమే మేము కోరుచున్నాము.

౧౫౯. ద్రవిణోదాః పిపీషతి జుహోత ప్రచతిష్ఠత । నేష్ట్రా దృతుభి రిష్యత॥

వం॥ ధనమునిచ్చు దేవత(అగ్నియే) ఋతువులతోఁగూడ నేష్టయను యాజకుని పాత్రతో సోమము త్రాగఁగోరును. కనుక యాజకులారా! (హోమస్థలమునకు) జేరుఁడు. (చేరి) హోమముచేయుఁడు. (చేసి) నడువుఁడు. (ఇంకొకచోటికని తా.)

౧౫౧౦. యత్త్వా తురీయ మృతుభి ర్ద్రవిణోదో యజామహే । అథస్మానో దదిర్భవ॥

వం॥ ద్రవ్యదాతవగు నో యగ్నీ! ఋతువులతో నాల్గనవాఁడవైన (మూఁడే ఋతువులని తా.) నిన్ను ఏకారణముచేత యజించుచున్నామో ఆ కారణముచేత నీవు ధనమిచ్చువాఁడవుకమ్ము,

౧౪౭. అశ్వినా పిబతం మధు దీద్యగ్నీ శుచివ్రతా । ఋతునా యజ్ఞవాహసా॥

వ॥ మండుచున్న అగ్నులతోఁగూడినవారును పవిత్రకర్మలు కలవారును అగు నశ్వినీ దేవతలారా! యజ్ఞము నిర్వహించు ఋతు దేవతతోఁ గలిసి దివ్యమైన సోమమును పానము సేయుఁడు.

౧౪౮. గార్హపత్యేన సంత్య ఋతునా యజ్ఞనీరసి । దేవాన్ దేవయతే యజ॥

వ॥ ఫలప్రదాతవగు నోయగ్నీ! గార్హపత్య రూపమునందుండి ఋతు దేవతతోఁ గూడ యజ్ఞమును నిర్వహించువాఁడవగుచున్నావు. కనుక కోర్కెలతో నున్న (యజమానుని) కొఱకు దేవతలను యజింపుము. (దక్షిణాగ్ని-గార్హపత్యము-ఆహవనీయము-అని అగ్నులు మూఁడు.)

—:-0-:—

## సూక్తము. ౧౬.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - గాయత్రి.)

౧౪౯. ఆ త్వా వహంతు హరయో వృషణం సోమపీతయే । ఇంద్ర త్వా సూరచక్షసః॥

వ॥ ఓ యింద్రా! వర్షించునిన్ను హరులు (గుఱ్ఱముల పేర్లు) నిన్ను మోసి తెచ్చుఁగాక! సూర్య సమానకాంతిగల నిన్ను (ఋత్విజులు మంత్రములతోఁ ప్రకాశింపఁ జేతురుగాక.

౧౫౦. ఇమా ధానా ఘృతస్నువో హరీ ఇహోప వక్షతః । ఇంద్రం సుఖతమే రథే॥

వ॥ హరియను పేరుగల యింద్రుని రెండుగుఱ్ఱములు నేతినిగారుచున్న ఈ (వేదిపైనున్న) పేలాలను గూర్చి సుఖతమమయిన రథమందింద్రుని నీచోటికి మోసి కొని వచ్చుఁగాక.

౧౫౧. ఇంద్రం ప్రాతర్హవామహ ఇంద్రం ప్రయత్యధ్వరే। ఇంద్రం సోమస్య పీతయే॥

వ॥ ప్రాతఃకాలమందింద్రునిఁ బిలుచుచున్నాము. (ఇది ప్రాతస్సవనము) అధ్వరము జరుగుచుండఁగా (మాధ్యందిన సవనమందు సోమయాగము జరుగు

నపుడని తా॥) ఇంద్రునింబిలుచుచున్నాము. సోమపానమున కింద్రునిం బిలుచుచున్నాము. (సోమపానము సాయంసవనమందు).

౧౬.౨. ఉపనః సుత మాగహి హరిభి రింద్ర కేశిభిః । సుతే హి త్వా హవామహే॥

దం॥ ఓ యింద్రా! (మూపునందు బొచ్చుగల గుఱ్ఱములతో నీవు అభిషవించిన మా సోమసమీపమునకు రమ్ము. అభిషవించిన సోమమునిమిత్తమే సుమా! నిన్నుఁ బిలుచుచున్నాము.

౧౬.౩. సేమంనః స్తోమ మాగ హ్యుపేదం సవనం సుతమ్ । గౌరో న తృషితః పిబ॥

దం॥ ఇంద్రా! ఆ నీవు ఈ మా స్తుతినిఁగూర్చి రమ్ము. ఏమంటే-దేవయజనసమీపమందు సోమము నభిషవించియుంచి యీ చేయుకర్మ (ప్రాతస్సవనాది) జరుగుచున్నది. కనుక దప్పిగొన్న గోవువలెను ఈ సోమమును ద్రావుము.

౧౬.౪. ఇమే సోమాస ఇందవ స్సుతాసో అధిబర్హిషి । తాఁ ఇంద్ర సహసే పిబ॥

దం॥ ఇంద్రా! రసవంతమయిన సోమములివిగో దర్భలమీఁద నభిషవించి యున్నవి! వాటిని బలముకొఱకుఁ ద్రావుము.

౧౬.౫. అయం తే స్తోమో అగ్రియో హృదిస్పృగస్తు శంతమః ।
అథా సోమం సుతం పిబ॥

దం॥ ఈ స్తవము శ్రేష్ఠమయినది, నీమనస్సున కెక్కు-నది, అతి సుఖమయినది, అగుఁగాక! తరువాత (స్తవానన్తరమని తా॥) అభిషవించిన సోమమును ద్రావుము.

౧౬.౬. విశ్వ మిత్సవనం సుత మింద్రో మదాయ గచ్ఛతి । వృత్రహా సోమపీతయే॥

దం॥ శత్రునాశకుఁడగు నింద్రుఁడు అభిషవించిన సోమముగల (ప్రాతస్సవనాది) సవనములన్నిటిని గూర్చి మదము కొఱకు సోమపానము చేయఁబోవుచున్నాఁడు.

౧౬౭. నేమంనః కామ మాపృణ గోభిర_శ్వై శ్శతక్రతో । స్తవామత్వా స్వాధ్యః॥

వం॥ ఓ శతక్రతూ ! (ఇంద్రుడు) ఆయీమాకోరికను గోవులతోను అశ్వముల తోను బూరించుము. సరియైన ధ్యానముతో నిన్ను స్తుతించుచున్నాము.

—:-౦-:—

## సూక్తము. ౧౭.

(ఋషి - కణ్వపుత్రుడగు మేధాతిథి ; దేవత - ఇంద్రావరుణులు ; ఛందస్సు - గాయత్రి.)

౧౬౮. ఇంద్రా వరుణయో రహంసం రాజో౯రవ ఆవృణే। తానో మృళాత ఈదృశే॥

వం॥ నేను (యాగకర్త) మంచి రాజ్యముగల యింద్రావరుణులను రక్షను గోరుచున్నాను. ఈ లాంటివిషయమునవారు మమ్ము సుఖింపజేతురు.

౧౬౯. గంతారా హిస్థోఽవసే హవం విప్రస్య మావతః । ధర్తారా చర్షణీనామ్॥

వం॥ ఇంద్రవరుణులారా ! (యాగకర్తను) రక్షింపగోరి నావంటి యాజకులు పిలుచు పిలుపులను గూర్చి వచ్చెడు స్వభావముగల మీరు మనుష్యుల యోగక్షేమములను సంపాదింతురుగదా !

౧౭౦, అనుకామం తర్పయేథా మింద్రా వరుణ రాయఆ। తావాం నేదిష్ఠ మీమహే॥

వం। ఇంద్రవరుణులారా ! కోర్కెననుసరించి ధనము తృప్తిగానిండు. ఆ మిమ్ము దగ్గఱకు రమ్మని కోరుచున్నాము.

౧౭౧. యువాకుహి శచీనాం యువాకు సుమతీనామ్ । భూయామ వాజదావ్నామ్॥

వం॥ ఏమంటే-కర్మల సంబంధమైన సోమరూప హవిస్సుల మొత్తమును, మంచి బుద్ధులుకల యాజకుల స్తుతుల మొత్తమును, (ఇచట) గలవు. (మీరుకటాక్షించితే) మేముధనదాతలలో (పేరుపొందినవారము) అగుదుముగాక.

౧౭౨. ఇంద్రః సహస్రదావ్నాం వరుణః శంస్యానామ్ । క్రతుర్భవత్యుక్థ్యః॥

దం॥ వేలకొలఁది నిచ్చువారిలో నింద్రుఁడు పనివాఁడు. (శ్రేష్ఠుఁడని తా॥) స్తుతింపఁదగినవారిలో వరుణుఁడు స్తుతింపఁదగినవాఁడు.

౧౭౩. తయోరిదవసా వయం సనేమ నిచధీమహి । స్యాదుత ప్రరేచనమ్॥

దం॥ ఆ యింద్ర వరుణుల యొక్క రక్షణచేతనే మేము (ధనము) పొందుదుము. అది (=తినగా మిగిలి దాఁచుకొన్నది) మిక్కిలి వృద్ధిపొందునుగాక.

౧౩౪. ఇంద్రా వరుణ వామహం హువే చిత్రాయ రాధసే ।

అస్మాన్త్సు జిగ్యుషస్కృతమ్॥

దం॥ ఇంద్రావరుణులారా! నానావిధములయిన ధనములకొఱకు మీయిద్దఱిని బిలుచుచున్నాను. అంతటను మమ్ము జయశీలురం జేయుఁడు.

౧౭౫. ఇంద్రా వరుణ నూనువాం సిషాసంతీషు ధీష్వా । అస్మభ్యం శర్మ యచ్ఛతమ్॥

దం॥ ఇంద్రావరుణులారా! మాబుద్ధులు మిమ్ము సేవింప నిచ్ఛయించుచుండఁగా నన్నిచోట్ల సుఖమును మాకు నిండు.

౧౭౬. ప్రవామశ్నోతు సుష్టుతి రింద్రా వరుణ యాంహువే ।

యామృధాథే సధస్తుతిమ్॥

దం॥ ఇంద్రవరుణులారా! ఏస్తుతి మంత్రముతోఁ బిలుచుచున్నానో, దేనినివిని మీరుపొంగుచున్నారో, ఏది మీయిద్దఱకును జోడుగా స్తుతియయ్యెనో, ఆ మంచి స్తుతి మీ యిద్దఱిని జెందుఁగాక.

ఇట్లు ప్రథమ మండలమునఁ జతుర్థానువాకము. శ్రీ శ్రీ శ్రీ

——:00:——

## అ ను వా క ము. ౫.

## సూ క్త ము ౧౮.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి ; దేవత - ౧ - ౫ బ్రహ్మణస్పతి, ౬ - ౯ సదసస్పతి ;
ఛన్దస్సు - గాయత్రి.)

౧౭౭. సోమానం స్వరణం కృణుహి బ్రహ్మణస్పతే । కక్షీవంతం య ఔశిజః॥

దం॥ ఓ బ్రహ్మణస్పతీ ! (దేవతపేరు) సోమము నభిషవించుచున్న నన్ను ఉశిజ పుత్రుఁడైన కక్షీవంతునివలె దేవతలలో నందఱుఁగునట్లు చేయుము.

౧౭౮. యో రేవాన్యో అమీవహా వసువిత్పుష్టివర్ధనః । స నః సిషక్తు యస్తురః॥

దం॥ ఏ బ్రహ్మణస్పతి ధనవంతుఁడో, ఎవఁడు రోగముల హరించునో, ఎవఁడు ధనములఁ బొందునో, ఎవఁడు పుష్టిని వృద్ధినొందించునో, ఎవఁడు త్వరగలవాఁడో యతఁడు మమ్మనుగ్రహించుఁగాక.

౧౭౯. మా నః శంసో అరరుషో ధూర్తిః ప్రణఙ్మర్త్యస్య । రక్షా ణో బ్రహ్మణస్పతే॥

దం॥ హింసించుటకు వచ్చిన మనుష్యుని పరుషవాక్యము (తిట్టు) మాకుఁ దగులకుండునట్లు బ్రహ్మణస్పతీ ! మమ్ము రక్షింపుము.

౧౮౦. స ఘా వీరో న రిష్యతి యమింద్రో బ్రహ్మణస్పతిః । సోమో హినోతి మర్త్యమ్॥

దం॥ బ్రహ్మణస్పతియు నింద్రుఁడును ఎవనిని (యజమానుని) వృద్ధినొందించునో, సోముఁడెవనిని వృద్ధినొందించునో, ఆతఁడే వీరుఁడై నశింపఁడు.

౧౮౧. త్వం తం బ్రహ్మణస్పతే సోమ ఇంద్రశ్చ మర్త్యమ్ । దక్షిణా పాత్వంహసః॥

దం॥ బ్రహ్మణస్పతీ ! నీవును, ఇంద్రుఁడును, సోముఁడును, దక్షిణయను దేవతయును, ఆమర్త్యునిఁ బాపమునుండి రక్షింపుఁడు.

౧౮.౨. సదసస్పతి మద్భుతం ప్రియ మింద్రస్య కామ్యమ్ ॥ సనిం మేధా మయాసిషమ్

తా॥ ఆశ్చర్యకరుఁడును, ఇంద్రునకుఁ బ్రియుఁడును, అందమైనవాఁడును, ధన దాతయునగు సదసస్పతిని మేధ (బుద్ధి) కొఱకు పొందితిని- (సేవించితినని తా॥; సదస్=సభకు, పతి, అగ్నికేయీపేరు.)

౧౮.3. యస్మా దృతే నసిధ్యతి యజ్ఞో విపశ్చి తశ్చన । సధీనాం యోగ మిన్వతి॥

తా॥ ఎవనిని వినాగా యజ్ఞము విద్వాంసునకు (యజమానుఁడు) గూడ సిద్ధింపదో యాతఁడు (సదసస్పతి) మాబుద్ధుల సంబంధమును బొందియున్నాఁడు.

౧౮ ౪. ఆదృధ్నోతి హవిష్కృతిం ప్రాంచం కృణో త్యధ్వరమ్
హోత్రా దేవేషు గచ్ఛతి॥

తా॥ ఆ తరువాతనే (హవిర్దానానన్తరమని తా॥) హవిస్సును సంపాదించిన యజమానుని వృద్ధిచేయును- (సదసస్పతి కర్త) యజ్ఞమును నిర్విఘ్నముగా సమాప్తి నొందించును. స్తోత్రముకూడ దేవతలవఱకుఁ బోవును.

౧౮.౫. నరాశంసం సుధృష్టమ మపశ్యం సప్రథ స్తమమ్ । దివోన సద్మమఖసమ్॥

తా॥ మిక్కిలి ధార్ష్ట్యముగలవాఁడు, (ధార్ష్ట్యము=పెంకితనము) అతిప్రసిద్ధుఁడు, దేవలోకమువలె మిక్కిలి తేజస్సుకలవాఁడు, నరులచేఁ బొగడువడువాఁడునగు సదసస్పతిని నేను జూచితిని (శాస్త్రదృష్టితోనని తా॥)

—:-o-:—

## సూ క్త ము. ౧౯.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి ; దేవత - అగ్నివాయువులు ; ఛన్దస్సు - గాయత్రి.)

౧౯.౧. ప్రతిత్యం చారు మధ్వరం గోపీథాయ ప్రహూయసే । మరు ద్భిరగ్న ఆగహి॥

తా॥ అగ్నీ ! ప్రీతికరమై ప్రసిద్ధమయిన యజ్ఞమునందు సోమపానము సేయుటకు నీవు పిలువఁబడుచున్నావు. కనుక మరుత్తులతోఁగూడి రమ్ము.

౧౮౭. నహి దేవో నమర్త్యో మహ స్తవ క్రతుం పరః । మరుద్భిరగ్న ఆగహి॥

తా॥ నీసంబంధముగల క్రతువును మించిన దేవుఁడుగాని మానవుఁడుగాని లేడు. కనుక మరుత్తులతోఁ గలిసిరమ్ము.

౧౮౮. యేమహో రజసో విదు ర్విశ్వేదేవాసో అద్రుహః । మరుద్భిరగ్న ఆగహి॥

తా॥ అగ్నీ! ఎవరు ఉదకవర్షణ ప్రకారము నెఱుఁగుదురో, ఎవరు ప్రకాశవంతులై ద్రోహము నెవ్వరికింజేయరో, ఆ గొప్ప మరుత్తులతోఁ (ఏడ్గురుమరుత్తులని) గలిసి రమ్ము.

౧౮౯. యఉగ్రా అర్క మానృచు రనాధృష్టాస ఓజసా । మరుద్భిరగ్న ఆగహి॥

తా॥ తీవ్రమయిన యే మరుత్తులు ఉదకమును సంపాదించిరో, ఎవరు బలముచేత నితరులకు లొంగరో, అట్టి మరుత్తులతోఁగూడి రమ్ము.

౧౯౦. యేశుభ్రా ఘోరవర్పసః సుక్షత్రాసో రిశాదసః । మరుద్భిరగ్న ఆగహి॥

తా॥ ఎవరు శోభనులును, ఉగ్రరూపులును, మంచిధనముగలవారును, హింసకులను (శత్రువులని తా॥) దినువారును, అయియున్నారో, అట్టి మరుత్తులతోఁ గలిసి యో యగ్నీ! రమ్ము.

౧౯౧. యేనాకస్యాధి రోచనే దివి దేవాస ఆసతే । మరుద్భిరగ్న ఆగహి।

తా॥ ఎవరు నాకలోకము మీఁది ప్రకాశముగల ద్యులోకమందు ఉన్నారో, ఆ మరుద్దేవతలతోఁ గలిసి యగ్నీ! రమ్ము.

౧౯౨. యఈఙ్ఖయంతి పర్వతాం తిరః సముద్ర మర్ణవమ్ । మరుద్భిరగ్న ఆగహి॥

తా॥ ఏ వాయువులు పర్వతములను (=మేఘములని యర్థమును గలదు) కదలింతురో, ఉదకముతో నిండిన సముద్రము నెవ్వరు తిరస్కరింతురో, అట్టి మరుత్తులతోఁగూడ నో యగ్నీ! రమ్ము.

౧౯౩. ఆయేతన్వంతి రశ్మిభి స్తిరః సముద్ర మోజసా । మరు ద్భిరగ్న ఆగహి॥

దం॥ ఎవరు సూర్యకిరణములతోఁగూడ నాకసమందంతట వ్యాపింతురో, ఎవరు బలముచేత సముద్రమును దిరస్కరింతురో, అట్టి మరుత్తులతోఁగూడి యగ్నీ ! రమ్ము॥

౧౯౪. అభిత్వా పూర్వపీతయే సృజామి సోమ్యం మధు । మరు ద్భిరగ్న ఆగహి॥

దం॥ మొట్టమొదఁటనే పానముచేయుటకు నీకై మధురమగు సోమరసమును సిద్ధపఱచినాను, కనుక నో యగ్నీ ! మరుత్తులతోఁ గలిసి రమ్మా !

—:-o-:—

## ద్వితీయాధ్యాయము.

---

### సూక్తము. ౨౦.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి ; దేవత - ఋభువులు ; ఛన్దస్సు - గాయత్రి.)

౧౯౫. అయం దేవాయ జన్మనే స్తోమో విప్రేభి రాసయా। అకారి రత్నధాతమః॥

తా॥ జన్మ (కల) దేవతకొఱకు నీ స్తవము విప్రులచేత నోటితోఁ జేయఁబడినది-ఇది అతిశయముగా ధనమును గలిగించును. (ఋభువులను దేవతలు జన్మకలవారట ! వారికై చేసిన స్తవమిది.)

౧౯౬. య ఇంద్రాయ వచోయుజా తతక్షు ర్మనసా హరీ। శమీభి ర్యజ్ఞ మాశత॥

తా॥ ఏ ఋభువులు ఇంద్రుని కొఱకు మాటచెప్పగానే తమంత తాము రథమును బూన్చుకొనునట్టి హరియను పేర్లుగల రెండు గుఱ్ఱములను మనసుతోనే తయారు చేసిరో, వారు పనులలో యజ్ఞమందు వ్యాపించిరి-(యజ్ఞమునకుఁ గావలసిన పనులు చేతురని తా॥)

౧౯౭. తక్ష న్నాసత్యాభ్యాం పరిజ్మానం సుఖం రథమ్। తక్షం ధేనుం సబర్దుఘామ్॥

తా॥ సర్వత్రాగమనముకలది, కూర్చుండుటకు సుఖమైనది, అగు రథమును అశ్వినీ దేవతల కొఱకు ఋభువులు చెక్కి తయారు చేసిరి. బాగుగఁ బాలిచ్చు నావునుగూడఁ దయారుచేసిరి.

౧౯౮. యువానా పితరా పునః సత్యమంత్రా ఋజూయవః। ఋభవో విష్ట్యక్రత॥

తా॥ సత్యమయిన మంత్రసామర్థ్యము కలిగి కపటములేని వారును, సర్వకార్యసిద్ధి కలవారునగు, ఋభువులు తలిదండ్రులను (ముదిసినవారిని) మఱల యౌవనవంతులఁగాఁ జేసిరి.

౧౯౯. సంవో మదాసో అగ్మ తేంద్రేణ చ మరుత్వతా। ఆదిత్యేభిశ్చ రాజభిః॥

తా॥ ఋభువులారా ! మీకు హర్షముగలిగించు సోమము మరుత్తులతోఁగూడిన యింద్రునితోను, ప్రకాశించు నాదిత్యులతోను, గలిసికొన్నది.

౨౦౦. ఉతత్యం చమసం నవం త్వష్టు ర్దేవస్య నిష్కృతమ్ । అకర్త చతురః పునః॥

వం॥ మఱియు త్వష్టతనకొఱకుఁగాఁ జేసికొన్న చమసను (శిష్యులైన) ఋభువులు ఆ ఒక్క పాత్రను నాలుగు పాత్రలుగాఁ జేసిరి. (దేవతల చెక్కడపు పనివాఁడు త్వష్ట చమసః=సోమరసము పానముచేయుటకుఁగాఁ గఱ్ఱతోఁ జేసిన పాత్రికుఁ బేరు.)

౨౦౧. తేనో రత్నాని ధత్తన త్రిరా సాప్తాని సున్వతే । ఏకమేకం సుశస్తిభిః॥

నం॥ ఆ యో ఋభువులారా ! శోభనమయిన మా స్తవములచేత ఒక్కొక్కదానిని (కర్మను) మూఁడు ఏడు నగునట్లు ఉత్తమములను గలుగఁ జేయుఁడు.

• (౧ పాకయజ్ఞములు ఏడువిధములు-ఔపాసనము-వైశ్వదేవము-పార్వణము-అష్టకాశ్రాద్ధము-మాసశ్రాద్ధము-సర్పబలి-ఈశానబలి యని. ౨ సప్తహవిర్యజ్ఞములు- ౧ అగ్నిహోత్రము- ౨ దర్శపూర్ణమాసలు- అగ్న్యాధేయము- ౩ ఆగ్రయణము- ౪ చాతుర్మాస్యలు- ౫ నిరూఢ పశుబంధము- ౬ సౌత్రామణి- ౭ ఆశ్వయుజ శూలగవాదులు. ౩. సప్తసోమయాగములు- ౧ అగ్నిష్టోమ- ౨ అత్యగ్నిష్టోమ- ౩ ఉక్థ్య- ౪ షోడశి- ౫ వాజపేయ- ౬ అతిరాత్ర- ౭ అప్తోర్యామము-అని, మొత్తమిరువది యొకటి)

౨౦౨. అధారయంత వహ్నయోఽభజంత సుకృత్యయా। భాగం దేవేషు యజ్ఞియమ్॥

దం॥ ఋభువులు (తాముమర్త్యులయ్యును) చమసాది పాత్రలు చేయుటవల్ల దేవతలయి దేవతలతోపాటు యజ్ఞభాగమునుగూడఁ బొందిరి,

---

## సూక్తము, ౨౧.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి ; దేవత -ఇంద్రాగ్నులు ; ఛన్దస్సు - గాయత్రి.)

౨౦౩. ఇహేంద్రాగ్నీ ఉపహ్వయే తయోరి త్స్తోమముశ్మసి। తాసోమం సోమపాతమా॥

దం॥ ఈకర్మలో నింద్రాగ్నులను బిలుచుచున్నాను. వారికే సోమమును గోరుచున్నాను. వారు ఉత్తమముగా సోమము త్రాగుదురుగాక.

౨౦౪. తా యజ్ఞేషు ప్రశంసతేంద్రాగ్నీ శుంభతా నరః । తా గాయత్రేషు గాయత॥

దం॥ ఓ ఋత్విజులారా! ఆ యింద్రాగ్నులను యజ్ఞములందు స్తుతింపుఁడు. అలంకరింపుఁడు, గాయత్రీ ఛన్దస్సులో నున్న సామమంత్రములతో వారిని గానము చేయుఁడు.

౨౦౫. తా మిత్రస్య ప్రశస్తయ ఇంద్రాగ్నీ తా హవామహే । సోమపా సోమపీతయే॥

దం॥ స్నేహితుఁడయిన (యజమానుని యొక్క) క్షేమముకొఱకు నింద్రాగ్నుల స్తుతింతుము. సోమపానము సేయఁగల వారిద్దఱిని సోమపానముకొఱకుఁ బిలుచుచున్నాము.

౨౦౬. ఉగ్రా సంతా హవామహ ఉపేదం సవనం సుతమ్ । ఇంద్రాగ్నీ ఏహ గచ్ఛతామ్॥

దం॥ (శత్రువులను వధించుటలో) ఉగ్రులయిన యింద్రాగ్నులను అభిషవించిన సోమముగల యీసవనము వద్దకుఁ బిలుచుచున్నాము. వారు ఇచటికి వత్తురుగాక.

౨౦౭. తా మహాంతా సదస్పతీ ఇంద్రాగ్నీ రక్ష ఉబ్జతమ్ । అప్రజాః సంత్వత్రిణః॥

దం॥ గొప్పవారును సభాపాలకులు నయిన యింద్రాగ్నులు రాక్షసులను క్రౌర్యము విడుచునట్లు చేయుదురుగాక. ఆరాక్షసులు సంతానము లేకుందురుగాక.

౨౦౮. తేన సత్యేన జాగృత మధి ప్రచేతునే పదే । ఇంద్రాగ్నీ శర్మ యచ్ఛతమ్॥

దం॥ ఓ యింద్రాగ్నులారా! మీరు ఫలములననుభవించు లోకములకు వ్యర్థము కాని ఫలము లిచ్చుటకు సిద్ధులై యుందురుగాక! ఇంద్రాగ్నులు సుఖమునిత్తురుగాక!

---

## సూక్తము. ౨౨.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి ; దేవత ౧ - ౪ అశ్వినీదేవతలు, ౫-౮ సూర్యుఁడు, ౯-౧౦ అగ్ని, ౧౧ దేవతలు, ౧౨ ఇంద్రాణి, వరుణాని, అగ్నాయీ, ౧౩-౧౪ భూమ్యంతరిక్షములు, ౧౫ పృథివి, ౧౬-౨౧ విష్ణువు ; ఛన్దస్సు గాయత్రి )

౨౦౯. ప్రాతర్యుజా వి బోధయాశ్వినా వేహ గచ్ఛతామ్ । అస్య సోమస్య పీతయే॥

దం॥ (అధ్వర్యునుద్దేశించి హోత పలుకుచున్నాఁడు) ఓ యీ! ప్రాతస్సవనమునందు కూడుకొన్న యశ్వినీ దేవతలిద్దఱికిని యీ సోమము త్రాగుటకు బోధింపుము. (నిద్ర లేపుమని తా॥) వారు ఈ చోటికి వత్తురుగాక.

౨౧౦. యాసురథా రథీతమోభా దేవా దివిస్పృశా । అశ్వినా తాహవామహే॥

వం॥ ఏ యిద్దఱశ్వినులు మంచిరథముగల వారును, ద్యులోకమందు నివసించు వారును, ప్రకాశించువారు నయి యున్నారో, ఆ యిద్దఱిని నేను బిలుచుచున్నాను-

౨౧౧. యావాం కశా మధుమత్యశ్వినా సూనృతావతీ। తయా యజ్ఞం మిమిక్షతమ్॥

వం॥ ఓ యశ్వినులారా! సత్యమయినదియు, నీటిచే దడిసినదియునగు మీ యిద్దఱి చేతినుండు కొరడా యేదికలదో దానితో యజ్ఞమును నడుపుదురుగాక. (కమ్చాకిఁ గొరడా యని తెలుగు)

౨౧౨. సహి వామస్తి దూరకే యత్రా రథేన గచ్ఛథః। అశ్వినా సోమినో గృహమ్॥

వం॥ ఓ యశ్వినులారా! సోమముతో యాగముచేయు నే (యజమానుని గృహమునకు రథముతో మీరుపోవుదురురో, ఆ గృహము మీకు దూరముగా లేదు. (మీరథము వేగముగలదని తా॥)

౨౧౩. హిరణ్యపాణి మూతయే సవితార ముపహ్వయే । సచేత్తా దేవతా పదమ్॥

వం॥ బంగారము చేతియందుఁగల సవితృదేవతను (యజమానుని) రక్షించుటకుఁ బిలుచుచున్నాము. అతఁడు (యజమానుఁడు) చేరఁదగిన దేవతాస్థానమేదో తెలుపును.

౨౧౪. అపాం నపాత మవసే సవితార ముపస్తుహి । తస్య వ్రతా న్యుశ్మసి॥

వం॥ (హోత సామగ ఋత్విజునితోఁ బల్కుచున్నాఁడు) ఓ యీ! నీటిని యిగిరించువాఁడగు సవితను రక్షణముకొఱకు స్తుతింపుము. అతని వ్రతములను (=సోమ యాగాదులు) గోరుచున్నాము.

౨౧౫. విభక్తారం హవామహే వసో శ్చిత్రస్య రాధసః । సవితారం నృచక్షసమ్॥

వం॥ నివాసమునకుఁ గావలసిన నానావిధ ధనములను (యజమానులకు) బంచి యిచ్చువాఁడగునట్టి, మానవులను ప్రకాశింపఁజేయునట్టి, సవితృదేవతను (=సూర్యుని) బిలుచుచున్నాము.

౨౧౬. సఖాయ ఆనిషీదత సవితా స్తోమ్యోనుసః । దాతా రాధాంసి శుంభతి॥

వం॥ ఓ స్నేహితులారా! ఋత్విజులసంబో) కూర్చుండుడు. మనకీసవిత శీఘ్రముగా స్తుతింపఁదగినవాఁడు. ధనములిచ్చుటకు ఉద్యుక్తుఁడు. ఇతఁడు ప్రకాశించుచున్నాఁడు.

౨౧౭. అగ్నే పత్నీ రిహావహ దేవానా ముశతీ రుప । త్వష్టారం సోమపీతయే॥

వం॥ ఓ యగ్ని! (రావలెనని) కోరుచున్న దేవతల భార్యలను ఇచ్చోటికిఁ దీసికొనిరమ్ము. త్వష్టనుగూడ సోమపానమునకుఁ దీసికొనిరమ్ము.

౨౧౮. ఆగ్నా అగ్న ఇహావసే హోత్రాం యవిష్ఠ భారతీమ్ । వరూత్రీం ధిషణాం వహ॥

వం॥ ఓ యగ్ని! మమ్మురక్షించుటకు దేవపత్నుల నిచటికిఁ దీసికొనిరమ్ము. ఓ చిన్నవాఁడా! (అగ్నికి సంబోధ) హోమమును నెరవేర్చు నీభార్య భారతిని (=భరతుఁడను సూర్యునిభార్య) ప్రార్థింపఁదగిన సరస్వతిని దీసికొనిరమ్ము. (ఇచట సరస్వతి వాగ్దేవతయే)

౨౧౯. అభినో దేవీ రవసా మహః శర్మణా నృపత్నీః । అచ్ఛిన్నపత్రాః సచంతామ్॥

వం॥ మనుష్యులను బరిపాలించునట్టి, రెక్కలు తెగకుండునట్టి (అనఁగా దేవపత్నులు పక్షిరూపమున నుండెదరని వీరి యుద్దేశము) దేవపత్నులు గొప్ప సుఖముతోడను, రక్షణతోడను, మాయందు దయచూపుదురుగాక.

౨౨౦. ఇహేంద్రాణీ ముపహ్వయే వరుణానీం స్వస్తయే । అగ్నాయీం సోమపీతయే॥

వం॥ ఈకర్మయందు మాకు శుభముగలుగుటకు (నాకు) సోమపానముచేయుటకు ఇంద్రుని భార్యను, వరుణుని భార్యను, అగ్నిభార్యను, బిలుచుచున్నాము.

౨౨౧. మహీద్యౌః పృథివీ చన ఇమం యజ్ఞం మిమిక్షతామ్ । పిపృతాంనో భరీమభిః॥

వం॥ గొప్పదగు ద్యులోకదేవతయు భూమియు మా యజ్ఞమును దమరసముతోఁ దడుపుదురుగాక. వారిపోషణలతో మమ్ముఁ బూరింతురుగాక॥

౨౨౨. తయోరిద్ఘృతవత్పయో విప్రా రిహంతి ధీతిభిః । గంధర్వస్య ధ్రువే పదే॥

వ॥ స్థిరమయిన గంధర్వస్థానమందు (అనఁగా నంతరిక్షమని తా॥) ఉన్న వారిద్దఱి యొక్క (భూమ్యంతరిక్షములని తా॥) నేతివంటి ఉదకమును విప్రులు కర్మలతోఁ జవిచూతురుగాక॥ (నాకుదురు=రిహన్తి)

౨౨౩. స్యోనా పృథివి భవానృక్షరా నివేశనీ । యచ్ఛా నః శర్మ సప్రథః॥

వ॥ ఓపృథివీ! విస్తారాది గుణములు కలదానవుకమ్ము. ముండ్లులేనిదానవుకమ్ము. నివసించుటకుపయోగము కలదానవు కమ్ము. విస్తారముకలిగి మాకు సుఖమిమ్ము.

౨౨౪. అతో దేవా అవంతు నో యతో విష్ణుర్విచక్రమే । పృథివ్యాః సప్త ధామభిః॥

వ॥ ఏకారణము చేత విష్ణువు ఏడుసాధనములతోఁ బృథివినుండి అనేక పాదవిన్యాసములు (=నడకలు) చేసెనో, ఆకారణము చేత దేవతలు పృథివినుండి మమ్ము రక్షింతురుగాక॥ (త్రివిక్రమావతారవర్ణనము)

౨౨౫. ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్ । సమూళ్హమస్య పాంసురే॥

వ॥ విష్ణువు జగత్తునందు నడచెను. మూఁడువిధముల నడుగు పెట్టెను. ధూళియుక్తమైన యీతనిపాదమునందు ఈసర్వజగత్తు నిమిడియున్నది.

౨౨౬. త్రీణి పదా విచక్రమే విష్ణుర్గోపా అదాభ్యః । అతో ధర్మాణి ధారయన్॥

వ॥ ఇతరులచేతహింసింపశక్యముకానివాఁడును, సర్వజగత్తునుబాలించువాఁడును, అగు విష్ణువు ధర్మములను (=కర్మలను) పోషించుచు మూఁడులోకములందు మూఁడడుగులు పెట్టెను.

౨౨౭. విష్ణోః కర్మాణి పశ్యత యతో వ్రతాని పస్పశే । ఇంద్రస్య యుజ్యః సఖా॥

వ॥ ఓఋత్విజులారా! విష్ణువుయొక్క కర్మములను చూడుఁడు. ఏకర్మల చేత (ప్రతి యజమానుఁడును) అగ్నిహోత్రాది కర్మలను జేయుచున్నాఁడో, ఆవిష్ణువు ఇంద్రునకు విడువని సఖుఁడు.

౨౨౮. తద్విష్ణోః పరమం పదꣳ సదా పశ్యంతి సూరయః । దివీవ చక్షు రాతతమ్॥

దం॥ ఆకాశమందుఁ బ్రసరించు దృష్టి యెట్లు సర్వమును జూడఁగలదో, అట్లు విద్వాంసులు ఆవిష్ణుని ఉత్కృష్టస్థానమును ఎల్లప్పుడును జూతురు.

౨౨౯. తద్విప్రాసో విపన్యవో జాగృవాంసః సమింధతే । విష్ణో ర్యత్పరమం పదమ్॥

వం॥ పొరపాటులేని స్తుతికర్తలగు విప్రులు (బుద్ధిమంతులు నిష్పూత్పత్కర్షము) ఆవిష్ణునియొక్క పరమస్థానమును చక్కఁగాఁ బ్రకాశింపఁజేతురు.

---

## సూక్తము. ౨౩.

(ఋషి - కణ్వపుత్రుఁడగు మేధాతిథి; దేవత- ౧ - వాయుదేవత, ౨-౩- ఇంద్రవాయువులు, ౪ - ౬ - మిత్రావరుణులు, ౭ - ౯ మరుద్గణవిశిష్టుఁడగు నింద్రుఁడు, ౧౦ - ౧౨ విశ్వేదేవుఁడు, ౧౩ - ౧౫ - పౌష్ణుఁడు, ౧౬ - ౨౨ - ఉదకదేవత, ౨౪ - అగ్ని; ఛందస్సు - ౧-౧౮-౨౧-గాయత్రి, ౧౯- ఉష్ణిక్, ౨౦-౨౨-౨౪- అనుష్టుప్.)

౨౩౦. తీవ్రాః సోమాస ఆగ హ్యాశీర్వంతః సుతా ఇమే । వాయోతాన్ప్రస్థితా న్పిబ॥

వం॥ ఓ వాయువా! ఈసోమములు అభిషవింపఁబడినవి. అవి తీవ్రములగుటవల్ల తృప్తినిగలిగించును. ఆశిరము గలిగియున్నవి. (ఆశిరమని మఱిగించిన పాలు పెరుగుతో జేసినవస్తువు) ఉత్తరవేదికిఁ దేబడిన యీ రసములను పానముసేయుము.

౨౩౧. ఉభా దేవా దివిస్పృశేంద్రవాయూ హవామహే । అస్య సోమస్య పీతయే॥

వం॥ స్వర్గలోకమందున్న ఇంద్రుఁడు వాయువు నను నిద్దఱు దేవతలను యీసోమము త్రాగుటకుఁ బిలుచుచున్నాము.

౨౩౨. ఇంద్రవాయూ మనోజువా విప్రా హవంత ఊతయే । సహస్రాక్షా ధియస్పతీ॥

వం॥ మనోవేగముకలవారును, వేయికన్నులు కలవారును, బుద్ధులకు అధిపతులును, నగు నింద్రవాయువులను రక్షణముకొఱకు నోబుద్విజులారా! పిలుతురు.

౨౩౩. మిత్రం వయం హవామహే వరుణం సోమపీతయే। జజ్ఞానా పూతదక్షసా॥

ద॥ (యజ్ఞస్థలమం) దవతరించిన వారును, పవిత్రమగు బలము కలవారును, అగు మిత్రుని వరుణుని సోమపానమునకై మేము పిలుచుచున్నాము.

౨౩౪. ఋతేనయా వృతావృధా వృతస్య జ్యోతిషస్పతీ। తా మిత్రావరుణా హువే॥

ద॥ ఏమిత్రావరుణులు సత్యము చేత (ఫలమును) వృద్ధిచేయునట్టి ప్రశస్తమయిన తేజస్సును పాలించునట్టి వారో ఆవారిని బిలుచుచున్నాము.

౨౩౫. వరుణః ప్రావితా భువ న్మిత్రో విశ్వాభి రూతిభిః। కరతాంనః సురాధసః॥

ద॥ ఈవరుణుఁడు మమ్ము బాగుగా రక్షించు వాఁడగుఁగాక॥ మిత్రుఁడు సమస్తరక్షణలతో మమ్ము మంచిధనవంతులఁగా జేయునుగాక.

౨౩౬. మరుత్వంతం హవామహ ఇంద్రమా సోమపీతయే। సజూ ర్గణేన తృంపతు॥

ద॥ మరుత్తులతోఁ గూడిన యింద్రుని సోమపానము చేయుటకుఁ బిలుచుచున్నాము. ఇతఁడు మరుద్గణములతో గలిసి తృప్తినందుఁగాక.

౨౩౭. ఇంద్రజ్యేష్ఠా మరుద్గణా దేవాసః పూషరాతయః। విశ్వేమమ శ్రుతాహవమ్॥

ద॥ ఇంద్రుఁడు ముఖ్యుఁడుగాఁ గలవారును, ధనమునిచ్చుపూష దేవతతమలోఁ గలవారును, అగు సోమరుద్గణములారా! మీరందఱును నాపిలుపు వినుఁడు.

౨౩౮. హతవృత్రం సుదానవ ఇంద్రేణసహసాయుజా। మానోదుశ్శంస ఈశత॥

ద॥ మంచి దాతలగు మరుద్గణములారా! బలవంతుఁడు యోగ్యుఁడు నగు నింద్రునితోఁగలసి శత్రువును నశింపఁ జేయుఁడు. దుష్కీర్తిగల వృత్రుఁడు మమ్ము (నెదిరింపఁ) జాలకుండుఁగాక.

౨౩౯. విశ్వాన్దేవాన్హవామహే మరుతః సోమపీతయే। ఉగ్రాహిపృశ్నిమాతరః॥

ద॥ మరుత్తులనెడు దేవతల నందఱిని సోమపానమునకై పిలుచుచున్నాము. వారు ఉగ్రులును పృథివికిఁ బుత్రులును గదా!

౨౪౦. జయతామివ తన్యతుర్మరుతామేతి ధృష్ణుయా।యచ్ఛుభం యాథనానరః॥

వం॥ శూరుల యొక్క-వలె ఎవ్వరి ధ్వని దృఢమైగమనించునో అట్టి నాయకులైన ఓ మరుత్తులారా! ఎల్లపుడు శుభమయిన (దేవయజన స్థానముసకు) రండు.

౨౪౧. హస్కా-రాద్విద్యుతస్పర్యతో జాతా అవంతునః।మరుతో మృళయంతునః॥

వం॥ కాంతిని గలిగించునట్టి, ప్రకాశించునట్టి, ఆకసమునంతటనుండి బయలుదేరి నట్టి మరుత్తులారా! మమ్ము రక్షింపుడు. మమ్ము సుఖింపజేయుడు.

౨౪౨. అపూషన్ చిత్రబర్హిష మాఘృణే ధరుణందివః।ఆజానష్టం యథాపశుమ్॥

వం॥ కాంతులను గలిగియుండి గమనశీలుఁడవగునో పూషా! తప్పిపోయిన పశువును తెచ్చునట్లు విచిత్ర దర్భలు కలిగిన యాగమును బోషించునట్టి సోమమును అంతరిక్షమునుండి తెమ్ము.

౨౪౩. పూషా రాజానమాఘృణిరపగూఌహం గుహాహితమ్।అవిందచ్చిత్రబర్హిషమ్॥

వం॥ గుహలో నుండినదికనుకనే (గుహ=స్వర్గము న్యాలోకమని తా॥) అత్యంత గూఢమయినదియుఁ జిత్రమైన దర్భలుకలదియునగుచు విరాజిల్లుచున్న సోమమును కాంతిగల పూష దేవత పొందెను.

(సంపాదించెనని తా॥) పూష=సూర్యుఁడు.

౨౪౪. ఉతో సమహ్యామిందుభిః షడ్యుక్తాఁ అనుసేషిధత్।గోభిర్యవం నచర్కృషత్॥

వం॥ మఱియుఁ బ్రతియేటను మేము ధాన్యమునకై యెద్దులతోదున్నినట్లు ఆపూషదేవుఁడు నాకొఱకు (యజమానునకు) సోమముగల యాఱుఋతువులను వరుసగాఁ దీసికొని వచ్చును.

౨౪౫. అంబయో యంత్యధ్వభి ర్జామయో అధ్వరీయతామ్ ।
పృంచతీ ర్మధునా పయః॥

తం॥ యజ్ఞము చేయఁగోరిన (మాకు) ఉదకములు దేవయజన స్థానములద్వారా హితవును గలుగఁజేయునవియు, మాధుర్యము గలవియు నగు పాలను (గవాదులందు) గలిగించుఁగాక!

౨౮౬. అమూర్యా ఉప సూర్యే యాభిర్వా సూర్యః సహ । తా నో హిన్వన్త్వధ్వరమ్ ॥

తం॥ ఏయీయాయుదకములు సూర్యుని యందున్నవో ఏయుదకములతో సూర్యుఁడు కూడియుండునో అవి మాయజ్ఞమును దృప్తినొందించుఁగాక.

౨౮౭. అపో దేవీరుప హ్వయే యత్ర గావః పిబన్తి నః । సిన్ధుభ్యః కర్త్వం హవిః ॥

తం॥ మాగోవులే యుదకములను ద్రావునో యాయుదక దేవతలను బిలుచుచున్నాను. ప్రవహించు స్వభావము గలయాయుదకములనుండి హవిస్సు తయారు చేయవలసి యున్నది.

౨౮౮. అప్స్వ౨న్తరమృతమప్సు భేషజమపాముత ప్రశస్తయే ।
దేవా భవత వాజినః ॥

తం॥ ఉదకముల మధ్యను అమృతమున్నది. ఉదకములందు ఔషధమున్నది. మఱియు నుదకముల ప్రాశస్త్యము కొఱకు ఓ ఋత్విజులారా (=దేవాః!) త్వరగలవారగుఁడు.

౨౮౯. అప్సు మే సోమో అబ్రవీదన్తర్విశ్వాని భేషజా ।
అగ్నిం చ విశ్వశంభువమాపశ్చ విశ్వభేషజీః ॥

తం॥ ఉదకముల మధ్యను సమస్తౌషధములును గలవు. వాటియందుఁ బ్రపంచమునకు సుఖకరుఁడగు నగ్నికలదని సోముఁడు నాకుఁ జెప్పెను, ఉదకములు సర్వమునకౌషధములు. (ఔషధులన్నియు నుదకముతోనే బ్రతికెనుగనుక ఉదక మౌషధమే)

౨౯౦. ఆపః పృణీత భేషజం వరూథం తన్వే౩ మమ । జ్యోక్ చ సూర్యం దృశే ॥

తం॥ ఉదకములు నాశరీరమునకు రోగమును బోఁగొట్టు నౌషధమును బూరించుఁగాక. చిరకాలము మేము సూర్యుని జూచునట్లు (చేయుఁగాక).

౨౬౧. ఇదమాపః ప్రవహత యత్కించ దురితం మయి ।

యద్వాహమభిదుద్రోహ యద్వా శేప ఉతానృతమ్॥

తా॥ ఓ ఉదకములారా! నాయందేదైన పాపముండెనో? లేక నేను ఎవరికైన ద్రోహము చేసితినో? తిట్టితినో, అనృతమాడితినో, ఆ పాపమును నా నుండి విడదీసి కడిగి వేయురు గాక.

౨౬౨. ఆపో అద్యాన్వచారిషం రసేన సమగస్మహి ।

పయస్వానగ్న ఆగహి తం మా సంసృజ వర్చసా॥

తా॥ ఈనాడు (అవభృథ స్నానము నాటనిటా) ఉదకములలో స్నానము చేసితిమి. రసముతోఁ గలిసితిమి. అగ్నీ! ఉదకములతోఁ గూడి రమ్ము. అట్లు స్నానము చేసిన నన్ను తేజస్సుతోఁ గూర్పుము.

౨౬౩. సం మాగ్నే వర్చసా సృజ సం ప్రజయా సమాయుషా ।

విద్యుర్మే అస్య దేవా ఇన్ద్రో విద్యాత్సహ ఋషిభిః॥

తా॥ అగ్నీ! వర్చస్సుతో సంతానముతో ఆయుర్దాయముతో నన్ను గూర్పుము. దేవతలు ఈ నాయొక్క కర్మనెఱుంగుదురు గాక. ఇంద్రుఁడుగూడ నా యనుష్ఠానమును తెలియును గాక.

ఇట్లు ప్రథమమండలమున అయిదవ అనువాకము. శ్రీ శ్రీ శ్రీ

---

## అనువాకము. ౬.

### సూక్తము, ౨౪.

(ఋషి - అజీగర్తపుత్రుఁడగు శునశ్శేఫుడు: దేవత - ౧. ప్రజాపతి, ౨. అగ్ని, ౩ - ౫. సవిత, ౬ - ౧౫. వరుణుఁడు; ఛన్దస్సు - ౧, ౨, ౬, ౧౫. త్రిష్టుప్, ౩, ౫. గాయత్రి.)

౨౬౪. కస్య నూనం కతమస్యామృతానాం మనామహే చారు దేవస్య నామ ।

కో నో మహ్యా అదితయే పునర్దాత్పితరం చ దృశేయం మాతరం చ॥

వ॥ మేము దేవతలమధ్యను ఎన్నవవానియొక్క యెవనియొక్క శోభనమయిన నామమును ఉచ్చరింతుము? ఏదేవుఁడు నన్ను గొప్పదియగు పృథివికినిచ్చును? (అట్లయితే) తండ్రినిందల్లినిం జూతును.

(యూపస్తంభమునఁ గట్టబడి శునశ్శేపుఁడు అనుకొనుచున్నాఁడు)

౨౫౨. అగ్నేర్వయం ప్రథమ స్యామృతానాం మనామహే చారుదేవస్యనామ ।
సనో మహ్యా అదితయే పునర్దాత్పితరంచ దృశేయం మాతరంచ॥

వ॥ దేవతలలో మొదటి వాఁడయిన యగ్నిదేవుని యొక్క శోభనమయిన నామమునుచ్చరింతును. అతఁడు మరలనన్ను గొప్పదగు భూమికప్పగించును. తల్లినిఁదండ్రినిఁ జూతును.

౨౫౩. అభిత్వా దేవ సవిత రీశానం వార్యాణామ్ । సదావ న్భాగ మీమహే॥

వ॥ సదారక్షకుఁడవయిన ఓ సవితృదేవా । కోరఁదగిన వాఁటికీశ్వరుఁడ వగునిన్ను ధనమును గోరుచున్నాను.

౨౫౪. యశ్చిద్ధిత ఇత్థా భగః శశమానః పురా నిదః । అద్వేషో హస్తయో ర్దధే॥

వ॥ కోరఁదగినదై యేది నీహస్తమునందు ధరింపఁబడినదో, పూజనీయమగు నేధనము నిందించుటకుఁ బూర్వము ద్వేషము లేనిదై యున్నదో, (శత్రువుల చేతిలోఁ బడిన ధనము నందఱునిందింతురు. అంతకు ముందు తనదైయున్నపుడు ద్వేషించరు అని తా॥) ఆధనమును సవితా! మేము గోరుచున్నాము.

౨౫౫. భగభక్తస్య తేవయ ముదశేమ తవావసా । మూర్ధానం రాయ ఆరభే॥

వ॥ ఓ సవితా! నీ వారమైన మేము ధనముతోఁ గూడిన నీరక్షణచేత ధనము యొక్క వృద్ధిని జేయుటకుఁ బ్రయత్నించుచున్నాము.

౨౫౬. నహితే క్షత్రం నసహో నమన్యుం వయశ్చనా మీపతయంత ఆపుః ।
నేమా ఆపో అనిమిషం చరంతీ ర్నయే వాతస్య ప్రమిన న్త్యభ్వమ్॥

వ॥ ఓ వరుణుడా! ఆకసమందెగురు పక్షులు సూడ నీశరీర బలమును బొందలేదు. (అనఁగా నిరాధారాకాశమందెగురఁ గలవి కూడను అనితా) పరాక్రమమును బొంద లేదు. నీకోపము నోర్వఁజాలవు

ఎల్లప్పుడు గమనించుచున్న యీయుదకములును వాయువు యొక్క వేగములును ఎదురింపఁజాలవు.

౨౯౦. అబుధ్నే రాజా వరుణో వనస్యోర్ధ్వం స్తూపం దదతే పూతదక్షః ।

నీచీనాః స్థు రుపరి బుధ్న ఏషా మస్మే అంతర్నిహితాః కేతవః స్యుః॥

వ॥ శుద్ధమయిన బలముగల రాజైన వరుణ దేవుఁడు మొదలులేని అంతరిక్షమందుండి కోరఁదగిన తేజోరాశిని మీఁదుగా ధరించుచున్నాఁడు. మీఁదనున్న కిరణములు క్రిందికిఁ బ్రసరించినవి. ఈకిరణములకు మూలము మీఁదను గలదు. కనుకఁ బ్రాణములు మాయందు నిలుపఁబడి యున్నవి.

౨౯౧. ఉరుంహి రాజా వరుణ శ్చకార సూర్యాయ పంథా మన్వేతవా ఉ ।

అపదే పాదా ప్రతిధాతవే౽కరుతా పవక్తా హృదయావిధ శ్చిత్॥

వ॥ వరుణ రాజు సూర్యుని మార్గమును విశాలముగాఁ జేసెను గదా! ఎందుకంటే - క్రమముగా నుదయాస్తమయములు పొందుటకు. అడుగు పాదములు లేని (అంతరిక్ష) మందుఁ బాదములుంచుటకు దారిచేసెను. హృదయము నొచ్చించు మా శత్రువును నిరాకరించుఁగాక! (ఇంతటి వరుణుఁడు నాకిట్లనుపిప్పి భూమిమీఁద నన్ను నడిపించుగాకయని శునశ్శేఫుడు కోరుచున్నాఁడు.)

౨౯౨. శతంతే రాజన్భిషజః సహస్రముర్వీగభీరా సుమతిష్టే అస్తు ।

బాధస్వ దూరే నిరృతిం పరాచైః కృతం చిదేనః ప్రముముగ్ధ్యస్మత్॥

వ॥ ఓ రాజయిన వరుణుఁడా! నీవద్ద నూర్లు వేలు ఔషధములుకలవు. నీ మంచి బుద్ధి మిక్కిలి గంభీరమయియుండుగాక. మాకుఁ బాప మొసరించు పాప దేవతను దూరముగాఁ గొనిపోయి పరిమార్చుము. మేముచేయు పాపమునుగూడ మానుండి తొలఁగించుము.

౨౬౩. అమీ యఋక్షా నిహితాస ఉచ్చా నక్తం దదృశ్రే కుహచిద్దివేయుః ।
అదబ్ధాని వరుణస్య వ్రతాని విచాకశ చ్చంద్రమానక్తమేతి॥

వం॥ ఏ నక్షత్రములు రాత్రిభాగమందు పరిభాగమందు స్థాపించఁబడినవై కనఁబడుచున్నవో అవి పగటియందు దెక్కడకో పోవును. వరుణదేవుని యీ పనులెవరును జెరుపలేరు. చంద్రుఁడు రాత్రియందు విశేషకాన్తి గలిగి వచ్చుచున్నాడు.
(ఇవన్నియు వరుణదేవుఁడుచేసిన పనులని తా॥)

౨౬౪. తత్త్వాయామి బ్రహ్మణా వందమాన స్తదాశాస్తే యజమానో హవిర్భిః ।
అహేళమానో వరుణేహ బోధ్యురుశంస మాన ఆయుః ప్రమోషీః॥

వం॥ ఓ వరుణుఁడా! స్తుతులతోఁ బొగడుచు నిన్ను ఆయువును గోరుచున్నాను. యజమానుఁడు హవిస్సులిచ్చి దానినేకోరును. అనాదరణచూపక దీనిం దెలియుము. మిగుల స్తవనీయుఁడా! మా అయువును దొంగిలింపకుము.

౨౬౫. తదిన్నక్తం తద్దివా మహ్యమాహు స్తదయం కేతోహృద ఆవిచష్టే ।
శునశ్శేఫో యమహ్వద్గృభీతః సోఅస్మాన్రాజా వరుణో ముమోక్తు॥

వం॥ ఆవరుణ స్తవమేరాత్రియందు నాకుఁ జెప్పినారు. పగలుకూడఁ జెప్పుదురు. నా మనసులోనే యీప్రజ్ఞ ప్రకాశించినది. పట్టుకొనంబడిన శునశ్శేఫుఁడే వరుణుని బిలిచెనో ఆ వరుణరాజు మమ్ములను విడిపించుగాక.

౨౬౬. శునఃశేఫో హ్యహ్వద్గృభీత స్త్రిష్వాదిత్యం ద్రుపదేషు బద్ధః ।
అవైనం రాజా వరుణః ససృజ్యాద్విద్వాఁ అదబ్ధోవిముమోక్తు పాశాన్॥

వం॥ మూఁడు బొండకొయ్యలలోఁ గట్టబడి శునశ్శేఫుఁడదితిపుత్రుఁడగు వరుణుని స్తుతించెను. కనుక వరుణరాజీతనిని విడిపించుగాక. తెలివిగలవాఁడును (ఒకరికి) లొంగనివాడునగు వరుణుఁడు కట్టుత్రాళ్లను విప్పునుగాక. (కఱ్ఱతోఁ జేసిన సంకెలకు బొండకొయ్య అని పేరు.)

౨౬౭. అవ తే హేళో వరుణ నమోభిరవ యజ్ఞేభిరీమహే హవిర్భిః ।
క్షయన్నస్మభ్యమసుర ప్రచేతా రాజన్నేనాంసి శిశ్రథః కృతాని॥

వం॥ రాజగు వరుణుఁడా! నీకోపమును నమస్కారములతోఁ బోఁగొట్టుకొనుచున్నాము. యజ్ఞములచేతను హవిస్సులచేతను బోఁగొట్టుకొనుచున్నాము. అనిష్టమును దొలఁగించునట్టి అధికప్రజ్ఞ గలిగినట్టి యో వరుణా! మాకొఱకి చట నివసించుచు మేము చేసిన పాపములను వదలించుము.

౨౬౮. ఉదుత్తమం వరుణ పాశమస్మదవాధమం వి మధ్యమం శ్రథాయ ।
అథా వయమాదిత్య వ్రతే తవానాగసో అదితయే స్యామ॥

వం॥ వరుణుఁడా! ఉత్కృష్టమైన పాశమును నానుండి విప్పివేయుము. పాదమూల పాశమును, నాభిదగ్గరనున్న పాశమును, తొలఁగించుము. పిమ్మట నో యదితిపుత్రా! మేము నీవ్రతమందు దండన లేకుండుటకు అపరాధము లేనివారమగుదుము,
(ఈ మంత్రములన్నియు శునశ్శేఫుఁడు స్తుతించినవే.)

—:-౦-:—

సూక్తము. ౨౫.

ఋషి - శునఃశేఫుఁడు; దేవత - వరుణుఁడు; ఛన్దస్సు - గాయత్రి.)

౨౬౯. యచ్చిద్ధి తే విశో యథా ప్ర దేవ వరుణ వ్రతమ్ । మినీమసి ద్యవిద్యవి॥

వం॥ ఓ వరుణుఁడా! ప్రజలు ఏలాగు పొరబడుదురో ఆలాగు మేమును నీవ్రతమందుఁ బ్రతిదినము బొరబడుదుము. (దానిని నీవు నిర్విఘ్నముగాఁ బూర్తిసేయుము.)

౨౭౦. మా నో వధాయ హత్నవే జిహీళానస్య రీరధః । మా హృణానస్య మన్యవే॥

వం॥ ఓ వరుణా! నిన్ను అవమానించిన వానిం జేయు హీనవధకుఁ బాత్రులనుగా మమ్ముఁ జేయకుము. నీకుఁ గోపము గలప్పటి కోపమునకు బాలుగా మమ్ము జేయకుము

౨౭౧. విమృళీకాయ తేమనో రథీ రశ్వం నసందితమ్ । గీర్భిర్వరుణ సీమహి॥

వ॥ అలసిన గుఱ్ఱమును రథికుఁడు సేదదేర్చినట్లు నీమనస్సును మా సుఖము కొఱకు స్తుతులతోఁ బ్రసన్నముసేయుచున్నాము.

౨౭౨. పరా హిమే విమన్యవః పతంతి వస్యఇష్టయే । వయో న వసతీరుప॥

వ॥ వరుణా! నాయొక్క క్రోధరహితమయిన బుద్ధులు జీవనముకొఱకుఁ బరా వృత్తిలేనివై పక్షులు నివాసమునకుఁ బోవునట్లు పోవుచున్నవి.

౨౭౩. కదా క్షత్రశ్రియం నరమావరుణం కరామహే । మృళీకాయోరుచక్షసమ్

వ॥ బహుమందినిజూచునట్టి బలవంతుఁడగునట్టి వరుణుని మా సుఖముకొఱకై యీ కర్మలోనికి వచ్చునట్లు ఎప్పుడుచేయుదుమో?

౨౭౪, తదిత్సమానమాశాతే వేనంతా న ప్రయుచ్ఛతః । ధృతవ్రతాయ దాశుషే॥

వ॥ కర్మచేయుచు హవిస్సునిచ్చుచున్న యజమానునికొఱకు ప్రేమించుచున్న మిత్రావరుణులు హవిస్సును సరిసమానముగాఁ బొందుదురు. విడ్వనిచెప్పరు.

౨౭౫. వేదా యో వీనాం పదమంతరిక్షేణ పతతామ్ । వేద నావః సముద్రియః॥

వ॥ ఆకాశమున నెగురుచున్న పక్షులపాదమును ఏ వరుణుఁడెఱుఁగునో, సముద్రములో నున్నవాఁడయి యెవఁడు నావల గమనము నెఱుఁగునో, అతఁడు మా బంధనము విప్పునుగాక.

౨౭౬. వేద మాసో ధృతవ్రతో ద్వాదశ ప్రజావతః । వేదాయ ఉపజాయతే॥

వ॥ వ్రతమును ధరించిన వరుణుఁడు అపుడపుడు పుట్టుచున్న ప్రజలతోఁగూడిన పండ్రెండు మాసములను, సమీపమునఁ బుట్టుచున్న (పదమూఁడవ) మాసమును గూడ నెఱుంగును. (అధికమాసం)

౨౭౭. వేదవాతస్య వర్తనిమురో ర్ఋష్వస్య బృహతః । వేదా యే అధ్యాసతే॥

తా॥ విస్తీర్ణమై చూడఁదగిన అధికగుణుఁడైన వాయువుయొక్క మార్గమును వరుణుఁడు ఎఱుంగునో! ఆమీఁదనున్న దేవతలమార్గము నెఱుంగునో (ఆ వరుణుఁడు నన్ను బంధనమునుండి విడిపించుఁగాక.

౨౭౮. నిషసాద ధృతవ్రతో వరుణః పస్త్యాస్వా । సామ్రాజ్యాయ సుక్రతుః॥

తా॥ వ్రతమునుధరించిన వరుణుఁడు ప్రజలయొక్క సామ్రాజ్యమునకై పరిపాలనచేయుచున్నవాఁడై ప్రజలయందుఁ బ్రవేశించియున్నాఁడు.

౨౭౯. అతో విశ్వాన్యద్భుతా చికిత్వాఁ అభిపశ్యతి । కృతాని యాచకర్త్వా॥

తా॥ ప్రజ్ఞావంతుఁడు ఈవరుణునివల్ల నిదివరకుఁ జేయఁబడిన కర్మలను, ఇంకముందు చేయఁబోవు నద్భుతములగు పనులను, చక్కఁగాఁ దెలిసి కొనును.

౨౮౦. సనో విశ్వాహా సుక్రతురాదిత్యః సుపథా కరత్ । ప్రణ ఆయూంషి తారిషత్॥

తా॥ శోభన ప్రజ్ఞగలిగి అదితి పుత్రుఁడయిన వరుణుఁడు అన్నిదినములయందును మమ్ములను మంచి మార్గముగల వారిగాఁ జేయుఁగాక. మాయాయువులను పెంచును గాక.

౨౮౧. బిభ్రద్ద్రాపిం హిరణ్యయం వరుణో వస్త నిర్ణిజమ్ । పరిస్పశో నిషేదిరే॥

తా॥ బంగారు కవచమును ధరించుచు వరుణుఁడు పుష్టిగలతన శరీరమును కప్పుకొనెను. కిరణములంతటను వ్యాపించినవి.

౨౮౨. నయం దిప్సంతి దిప్సవో నద్రుహ్వాణో జనానామ్ । న దేవమభిమాతయః॥

తా॥ హింసింపఁ గోరుశత్రువులు ఏవరుణుని హింసింప వెఱతురో, జనులకు ద్రోహము సేయువారు కూడ నెవనికి ద్రోహము చేయలేరో, ఆవరుణదేవుని పాపములు ముట్టలేవు.

౧౫. ఉత యో మానుషేష్వా యశశ్చక్రే అసామ్యా । అస్మాకముదరేష్వా॥

దం॥ మఱియు నే వరుణుండు మనుష్యులలో యశస్సును గల్పించెనో ఆవరుణుండు మాకడుపులలో నెక్కువగా నన్నమును జేసెను.

౧౬. పరా మే యంతి ధీతయో గావో న గవ్యూతీరను । ఇచ్ఛంతీరురుచక్షసమ్॥

దం॥ బహుమంది చూడఁదగిన (వరుణునిగూర్చి) నాబుద్ధులు గోవులు మందలకుం జేరునట్లు వెనుకకు దిరుగక నడచుచున్నవి.

౧౭. సం ను వోచావహై పునర్యతో మే మధ్వాభృతమ్। హోతేవ క్షదసే ప్రియమ్॥

దం॥ ఏకారణముచేత నా జీవనము కొఱకు మధురమైనహవిస్సు సంపాదించఁబడ్డదో, అందువల్ల హోమకర్తవలె నీవును గూడఁ బ్రియమయిన హవిస్సును దినుచున్నావు. తరువాత నీవును, నేనును కులాసాగా మాట్లాడుకొందుము. (బ్రతికిన తరువాత నేనును హవిస్సుతిన్నతరువాత నీవును అని శునశ్శేపునిమాట. అంజస్సవమను కర్మలో వరుణునకుహవిస్సు నిచ్చునపుడు వరుణునితో నన్నమాట)

౧౮. దర్శం ను విశ్వదర్శతం దర్శం రథమధి క్షమి । ఏతా జుషత మే గిరః॥

దం॥ అందఱిచేతఁ జూడఁదగియిక్కడ నావిర్భవించిన వరుణుని నేను జూచితిని. భూమిమీఁద వరుణుని రథముచూచితిని. ఈనాస్తుతులువరుణుఁడాలకించెను.

౧౯. ఇమం మే వరుణ శ్రుధీ హవమద్యా చ మృళయ । త్వామవస్యురా చకే॥

దం॥ వరుణా! నాయొక్క యీయాహ్వానమును వినుము. మఱియు ఈనాఁడు మమ్ము సుఖింపఁజేయుము. రక్షణను గోరినిన్ను బిలుచుచున్నాను.

౨౦. త్వం విశ్వస్య మేధిర దివశ్చ గ్మశ్చ రాజసి । స యామని ప్రతి శ్రుధి॥

దం॥ మేధావంతుఁడవగు నోవరుణా! నీవుద్యులోకముయొక్కయు, భూమియొక్కయు, సర్వజగత్తుయొక్కయు మధ్యను ప్రకాశించుచున్నావు. అనీవు క్షేమముగలిగించు వాగ్దానము సేయుము.

౨౮౯. ఉదుత్తమం ముముగ్ధి నో విపాశం మధ్యమం చృత । అవాధమాని జీవసే॥

తా॥ మాయొక్క శిరస్సునందున్న పాశమును విడిపించుము. నడుమనున్న దానిం ద్రెంచుము. జీవనముకొఱకుఁ బాదమందున్న పాశమునుఁగూడఁ దీసి వేయుము.

—:-O-:—

## సూక్తము. ౨౬.

(ఋషి - శునఃశేపుఁడు, దేవత - అగ్ని, ఛన్దస్సు - గాయత్రి.)

౨౯౦. వసిష్వాహి మియేధ్య వస్త్రాణ్యూర్జాంపతే । సోమం నో అధ్వరం యజ॥

తా॥ యజ్ఞమును నడిపించువాఁడవు అన్నమును బరిపాలించు వాఁడవునగు నో యగ్ని! అంతటిని గప్పి పుచ్చుచున్న తేజస్సులను నీచుట్టును గట్టుకొనుము. ఏవంటే అట్టి తేజస్వివై మాయజ్ఞమును బరిపాలింపుము.

౨౯౧. నినో హోతా వరేణ్యః సదాయవిష్ఠమన్మభిః । అగ్నే దివిత్మతా వచః॥

తా॥ ఎల్లప్పుడును యౌవనవంతుఁడవైన యగ్నీ! వరింపఁదగిననీవు తేజస్సులతోఁ గూడుకొని మాహోమమును గలిగించి దీపించు వాక్కుతో స్తుతింపఁబడినవాఁడవై కూర్చుండుము.

౨౯౨. ఆహిష్మా సూనవే పితాపిర్యజత్యాపయే । సఖా సఖ్యే వరేణ్యః॥

తా॥ తండ్రి కొడుకున కిచ్చునట్లు, బంధువు బంధువున కిచ్చునట్లు, సఖుఁడు సఖున కిచ్చునట్లు, శ్రేష్ఠుఁడవయిన నీవు నాకుఁ గోర్కెల నిమ్ము.

౨౯౩. ఆనో బర్హీరిశాదసో వరుణో మిత్రో అర్యమా । సీదన్తు మనుషో యథా॥

తా॥ అగ్నీ! వరుణుఁడు మిత్రుఁడు అర్యముఁడు అను (నీబంధువుల చేతఁ బ్రేరింపఁబడి) శత్రువుల నోడించుచు ప్రజాపతి యజ్ఞమునకు వలెను మాయజ్ఞమునకు రమ్ము.

౨౯౪. పూర్వ్య హోతరస్య నోమన్దస్వ సఖ్యస్యచ । ఇమా ఉషు శ్రుధీ గిరః॥

వం॥ ఓ పెద్దవాఁడా ! హోమమునుగలిగించు నగ్నీ ! మమ్ము ననుగ్రహింపుటకు మాయీయజ్ఞముతో సంతసింపుము. మా స్తుతులనుగూడఁ జక్కఁగా ఊకొట్టుచు వినుము.

౨౯౩. యచ్చిద్ధి శశ్వతా తనా దేవందేవం యజామహే । త్వే ఇద్ధూయతే హవిః

దం॥ ఆలోచింపఁగా నిత్యమై విస్తారమయిన (హవిస్సుతో) యితర దేవతలను ప్రత్యేకము పూజించుచున్నాము. అయినను ఆహవిస్సంతయు నీయందే హోమమగు చున్నది.

౨౯౪. ప్రియోనో అస్తు విశ్పతిర్హోతా మన్ద్రోవరేణ్యః । ప్రియాః స్వగ్నయో వయమ్

దం॥ ప్రజలకుఁ బాలకుఁడయినట్టియు, హోమమునుసంపాదించునట్టియు, శ్రేష్ఠుఁడైన యగ్ని హర్షముకలిగి మాకుఁబ్రియుఁడగునుగాక. మేమును శోభనమయిన అగ్నికల వారమవుదుముగాక.

౨౯౫. స్వగ్నయో హి వార్యం దేవాసో దధిరే చనః । స్వగ్నయో మనామహే॥

దం॥ మంచి యగ్నులుగలిగి ప్రకాశించు ఋత్విజులు కోరఁదగిన మాహవిస్సును ధరించినందువల్ల మేము శోభనాగ్నులు కలవారమయి నిన్ను యాచించుచున్నాము.

౨౯౬. అథాన ఉభయేషా మమృత మర్త్యానామ్ । మిథః సన్తు ప్రశస్తయః॥

దం॥ మరణములేని యగ్నీ! మనుష్యులమయిన మాకును నీకును హోమానన్తరము అన్యోన్యము పొగడికలు జరుగునుగాక.

౨౯౭. విశ్వేభి రగ్నే అగ్నిభి రిమంయజ్ఞ మిదంవచః । చనోధాః సహసోయహో॥

దం॥ బలమునకుఁ గొడుకవయిన యోయగ్నీ! సమస్తాగ్నులతోఁ (ఆహవనీయ-గార్హపత్య-దక్షిణాగ్ని) గూడి నీవు మాయజ్ఞమును ఈ మాస్తుతిని సేవించుచు మాకు అన్నమునిమ్ము.

——:00:——

సూక్తము. ౨౭.

(ఋషి - శునఃశేపుఁడు, దేవత - ౧-౧౨ అగ్ని, ౧౩ విశ్వేదేవులు; ఛన్దస్సు - ౧-౧౨ గాయత్రి, ౧౩ - త్రిష్టుప్.)

౩౦౧. అశ్వంన త్వా వారవన్తం వన్దధ్యా అగ్నిం నమోభిః ।
సమ్రాజన్తమధ్వరాణామ్॥

వం॥ యజ్ఞములకు రాజైన ఓ యగ్నీ! నిన్ను నమస్కారములతో తోఁకగల గుఱ్ఱమునువలె సేవించుచున్నాము. (తోఁకసాయమువల్ల ఈఁగలు మొదలయినవాటిని దోలుకొన్నట్లు నీ సాయమువల్ల శత్రువులం దోలుకొనుచున్నామని తా॥)

౩౦౨. స ఘా నః సూనుః శవసా పృథుప్రగామా సుశేవః ।
మీఢ్వాఁ అస్మాకం బభూయాత్॥

వం॥ ఆ యగ్నియే మాకు సుఖముగా సేవింపఁబడువాఁడు. ఆతఁడు బలమునకుఁ బుత్రుఁడు. గమనవేగమధికముగాఁ గలవాఁడు. అతఁడు మాకోర్కెలు వర్షించుగాక.

౩౦౩. స నో దూరాచ్చాసాచ్చ ని మర్త్యాదఘాయోః । పాహి సదమి ద్విశ్వాయుః॥

వం॥ సర్వత్రగమనముగల హో యగ్నీ! దూరమునుండియు దగ్గరనుండియు కష్టమును గలిగించు మనుష్యులనుండి యెల్లప్పుడును మమ్ము రక్షింపుము.

౩౦౪. ఇమమూషు త్వమస్మాకం సనిం గాయత్రం నవ్యాంసమ్ ।
అగ్నే దేవేషు ప్రవోచః॥

వం॥ ఓ యగ్నీ! ఈ యెదుట జరుచుగున్న మాహవిర్దానమును, గాయత్రీఛందముగల క్రొత్త స్తుతిని, దేవతల యెదుటఁ జెప్పుము.

౩౦౪. ఆనో భజ పరమేష్వా వాజేషు మధ్యమేషు । శిక్షా వస్వో అంతమస్య॥

దం॥ అగ్నే ! ఉత్కృష్టమయిన (ద్యులోకమందలి) అన్నములను, అంతరిక్షమందున్న యన్నములను, మాకుఁగూర్చుము. భూలోకమందున్న ధనములను గలిగింపుము.

౩౦౫. విభక్తాసి చిత్రభానో సింధోరూర్మా ఉపాక ఆ । సద్యో దాశుషే క్షరసి॥

దం॥ విచిత్రకాంతులుగల ఓ యగ్నీ ! నదీసమీపమునకు చిన్నచిన్నకాల్వలు సాగునట్లు యజమానునకుఁ గోర్కెను వర్షింతువు.

౩౦౬. యమగ్నే పృత్సు మర్త్యమవా వాజేషు యం జునాః । స యంతా శశ్వతీరిషః॥

దం॥ యుద్ధములలో నేయజమానుని రక్షించుచున్నావో, యేమనుష్యుని యుద్ధములందుఁ బ్రేరింతువో, ఆనరుఁడు శాశ్వతమయిన యన్నముల నిచ్చువాఁడగును.

౩౦౭. నకిరస్య సహంత్య పర్యేతా కయస్య చిత్ । వాజో అస్తి శ్రవాయ్యః॥

దం॥ శత్రువులఁ దిరస్కరింపఁగల ఓ యగ్నీ ! యీ నీభక్తుఁడగు యజమానుని ఆక్రమించువాఁడు లేడు. ఈయజమానునకు వినఁదగిన బలముగలదు. (విని మెచ్చుకొనఁదగినయని తా॥)

౩౦౮. స వాజం విశ్వచర్షణి రర్వద్భిరస్తు తరుతా । విప్రేభి రస్తు సనితా॥

దం॥ అందఱి మనుష్యులతోఁ గూడిన ఆయగ్ని గుఱ్ఱములతో యుద్ధమును దరింపఁ జేయుఁగాక. బుద్ధిమంతులయిన ఋత్విక్కులతోఁ దుష్టినందినవాఁడై ఫలదాతయగుఁ గాక.

౩౦౯. జరాబోధ తద్వివిడ్ఢి విశేవిశే యజ్ఞియాయ । స్తోమం రుద్రాయ దృశీకమ్॥

దం॥ స్తవములతో బోధింపఁదగిన అగ్నీ ! ఆయా యజమానుల ననుగ్రహించుటకు యజ్ఞానుష్ఠాన సిద్ధికై ఆ దేవయజనస్థానమును బ్రవేశింపుము. యజమానుఁడుకూడ క్రూరుఁడవయిన నీకొఱకు ఉత్తమమయిన స్తుతిని జేయుచున్నాఁడు.

౩౧౦. సనోమహాఁ అనిమానో ధూమ కేతుః పురుశ్చంద్రః । ధియే వాజాయ హిన్వతు॥

వ॥ గుణాధికుఁడును, నిమానము (కొల) లేనివాఁడును, ధూమముచే గుర్తింపఁ దగినవాఁడును, మిక్కిలి కాంతిగలవాఁడును, అగునగ్ని కర్మకొఱకు నన్నముకొఱకును ప్రీతిగలవారినిగా మమ్ము చేయుఁగాక.

౩౧౧. సరేవా ఇవ విశ్పతి ర్దైవ్యః కేతుః శ్రుణోతు నః। ఉక్థై రగ్ని ర్బృహద్భానుః॥

వ॥ ప్రజలను పాలించు వాఁడును, దేవసంబంధియును, దేవదూతయును, ప్రౌఢమయిన కిరణములుగలవాఁడును, నగు నగ్నిధనవంతునివలె మాస్తుతులను వినుఁగాక.

౩౧౨. నమోమహద్భ్యో నమోఅర్భకేభ్యో నమోయువభ్యో నమఆశినేభ్యః ।
యజామ దేవాన్యదిశక్న వామ మాజ్యాయసః శంస మావృక్షి దేవాః॥

వ॥ దేవతలారా! గుణాధికులకును, గుణహీనులకును, నమస్కారము. వయసు వారికిని వృద్ధులకును నమస్కారము. సమర్థులమయితిమేని దేవతలను యజింతుము. దేవతలారా! శ్రేష్ఠుఁడయినవాని స్తుతిని మేమెప్పుడును చాలపలేము.

---

## సూక్తము ౨౮.

(ఋషి - శునఃశేపుఁడు; దేవత - ౧-౪ ఇంద్రుఁడు, ౫-౬ ఉలూఖలము, ౭-౮ ఉలూఖల ముసలములు, ౯- హరిశ్చంద్ర, అధిషవణ, చర్మసోములలో నెవ్వడైననొకఁడు; ఛన్దస్సు - ౧-౬ అనుష్టుప్, ౭-౯ గాయత్రి.)

౩౧౩. యత్ర గ్రావా పృథుబుధ్న ఊర్ధ్వో భవతి సోతవే
ఉలూఖలసుతానా మవేద్వింద్ర జల్గులః॥

వ॥ ఓ యింద్రా! యేకర్మయందు (అంజనసవమనుకర్మ) దంచుట కుపయోగించుటకైన మొదట గొప్పదిగాను చివరకుఁబొడవయినదిగాను నేఱోలుకలదో, ఆకర్మయందు ఆరోటిలో దంపి పిండిన సోమరసమును నీదేయని తెలిసికొని భక్షింపుము.

౩౧౪. యత్ర ద్వావివ జఘనాధిషవణ్యా కృతా।

ఉలూఖలసుతానామవేద్వింద్రజల్గులః॥

తా॥ ఏకర్మలో (అధిషవణి) అధిషవణఫలకములవలె పిసుకులు రెండును విస్తీర్ణములగునో, అట్టి రోటిలో దంపి పిడిచి సంపాదించిన రసమును నీదేయని యో యింద్రా! త్రాగుము. (రెండు ఱాతిపలకలు విశాలమయినవి యుండును. వాటిమధ్యను సోమలత దంచిన ముద్దనుంచి రసమును బిండుదురు)

౩౧౫. యత్ర నార్యపచ్యవముపచ్యవంచ శిక్షతే।

ఉలూఖలసుతానామవేద్వింద్రజల్గులః॥

తా॥ ఏకర్మలో బత్ని శాలాప్రవేశమును శాలానిర్గమనమును (శాలలోనుండి బయటికి వచ్చుట) నేర్పంబడునో, ఆకర్మలో రోటిలోదంచిన,...... త్రాగుము.

౩౧౬. యత్ర మంథాం విబధ్నతే రశ్మీన్యమితవా ఇవ

ఉలూఖలసుతానామవేద్వింద్రజల్గులః॥

తా॥ ఏకర్మయందు గుఱ్ఱములను గట్టునట్లు కవ్వమునకు త్రాళ్ళను గట్టుదురో, ఆకర్మలో రోటిలో...... త్రాగుము. (సోమరసమును మజ్జిగవలెనిట్లు చిలుకుదురు.)

౩౧౭. యచ్చిద్ధి త్వం గృహేగృహ ఉలూఖలక యుజ్యసే।

ఇహ ద్యుమత్తమం వద జయతామివ దుందుభిః॥

తా॥ ఓరోలా! ఆలోచింపఁగా ధాన్యము దంచుకొనుటకు ప్రతియింటిలోను నుందువు. అయినను ఈవైదికకర్మలో జయశీలుర దుందుభివలె గొప్పధ్వనిని జేయుము.

౩౧౮. ఉత స్మ తే వనస్పతే వాతో వివాత్యగ్రమిత్।

అథో ఇంద్రాయ పాతవే సును సోమములూఖల॥

పం॥ మఱియు ఓ [illegible] లు- [illegible] వనస్పతియనె) నీయెదుటనే గాలివిచుచున్న ౨. ( [illegible] రోకలి [illegible] ఆవేగమువల్లఁ గలిగినగాలియని తా॥) తరువాత ఓరోలా! ఇంద్రునికి [illegible] త్రాప్రుటకుఁగా సోమ రసమును బిందుము.

౩౨౯. ఆయజీవా జసాతమా తాహ్యూనిచ్చా విజర్భృతః ।
హరీ ఇవాంధాంసి బప్సతా॥

పం॥ యజ్ఞమున కంతటికిని సాధనములరై యతిశయముగ నన్నమునిచ్చునో రోలు రోకళ్లలారా! (సెనగలు మొదలగు) నాహారములనుదిను నిందునిని గుఱ్ఱములవలె బాగుగ్గా మీరిద్దఱు విహరించుచున్నారు.

౩౩౦. తానోఅద్య వనస్పతీ ఋష్వా వృష్వేభిః సోతృభిః ।
ఇన్ద్రాయ మధుమత్సుతమ్॥

పం॥ (రోలు రోకలి రూపమయిన) వృక్షభాగములారా! ఈ కర్మలో మీరిద్దఱును [illegible] పిండుటకుఁ దగుసాధనములతోఁ గూడి (యెంతయో) పూజింపదగినవా [illegible] [illegible] సోమలతను ఇంద్రునికొఱకు దంచి రసమును బిండుచుండగా [illegible].

౩౩౧. ఉచ్ఛిష్టంచ్వో ర్భరసోమం పవిత్ర ఆసృజ । నిధేహి గోరధిత్వచి॥

పం॥ ఓయీ! (ఋత్విజులలో నొకఁడయిన-హరిశ్చంద్రుఁడు-వీనిపేరు.) అభిషవ [illegible] ఫలకములలోఁ [illegible] మిగిలిన సోమమును (బండిమీఁద) నుంపుము. [illegible] సోమము [illegible] పవిత్రము [illegible] దెచ్చియుంచుము. మిగిలిన సోమమును ఎద్దు [illegible] బోయుము. (వ [illegible] గూడిన వస్త్రమునకుఁ బవిత్రమని సంజ్ఞ.)

## సూక్తము. ౨౯.

(ఋషి - శునఃశేపుఁడు; ఛన్దస్సు - పఙ్క్తి; దేవత - ఇంద్రుడు)

౩౨౨. యచ్చిద్ధిసత్య సోమపా అనాశస్తా ఇవస్మసి।

ఆతూన ఇంద్రశంసయ గోష్వశ్వేషు శుభ్రిషుసహస్రేషు తువీమఘ॥

దం॥ సోమపానము సేయునట్టి సత్యవాది వయినట్టి యింద్రా! విచారింపఁగా మేము అప్రశస్తులుగా నుంటిమి. అయినను బహుధనములు గలఓ యింద్రా! నీవు గోవులతోను, అశ్వములతోను, శోభనములగు వేలకొలఁది యితర వస్తువులతోను. ప్రశస్తి నొందువారముగా మమ్ముఁ జేయుము.

౩౨౩. శిప్రిన్వాజానాం పతే శచీవ స్తవదంసనా।

ఆతూన ఇంద్రశంసయ గోష్వశ్వేషు శుభ్రిషు సహస్రేషు తువీమఘ॥

దం॥ శక్తిమంతుఁడవై చక్కని దవుడలుగల అన్నపతీ! ఇంద్రా! నీవు గొప్ప పనివాఁడవు. గోవులతో నశ్వములతో నిత్యాది పూర్వవత్.

౩౨౪. నిష్వాపయా మిథూదృశా సస్తామబుధ్యమానే।

ఆతూన ఇంద్రశంసయ గోష్వశ్వేషు శుభ్రిషు సహస్రేషు తువీమఘ॥

దం॥ అన్యోన్యము కలిసియున్నట్లు కనఁబడుచున్న యమదూతలను నిద్రబోవున ట్లు చేయుము. (ఎందుకంటే) వారు తెలివిలేక నిద్రలోనుండి మమ్ముఁ జంపుటకు శక్తి లేని వారగుదురు. మఱియు వేలకొలఁది గుఱ్ఱములతోను ఆవులతోను ఇత్యాది పూర్వవత్.

౩౨౫. ససంతు త్యా అరాతయో బోధంతు శూరరాతయః॥

ఆతూన ఇంద్రశంసయ గోష్వశ్వేషు శుభ్రిషు సహస్రేషు తువీమఘ॥

దం॥ ఆశత్రువులు నిద్రింతురు (చత్తురని) గాక. ఓ శూరుడా! మిత్రులు తెలివి గల్గి యుందురుగాక. వేలకొలది గుఱ్ఱములతోను, గోవులతోను,మమ్ము నిత్యాది పూర్వవత్.

౩౨౬. సమింద్రగర్దభం మృణనువంతం పాపయాముయా ।

ఆతూన ఇంద్రశంసయ గోష్వశ్వేషు శుభ్రిషు సహస్రేషు తువీమఘ॥

వ॥ మాకు వినఁబడుచున్న నింధావచనములతో నపకీర్తిని గలిగించు గాడిదవంటి మాశత్రువులను ఓయింద్రా! సంహరింపుము. వేలకొలఁది గుర్రములతోను గోవులతోను ఇత్యాది పూర్వవత్..

౩౨౭. పతాతికుండృణాచ్యా దూరంవాతో వనాదధి ।

ఆతూన ఇంద్రశంసయ గోష్వశ్వేషు శుభ్రిషు సహస్రేషు తువీమఘ॥

వ॥ వంకర వంకరగా నడచుచు నెదురుగా వీచు ఝంఝూమారుతము మమ్ము విడచి యెక్కడకో అడవులదాఁటి పోవుఁగాక. వేలకొలఁది యశ్వములతో గోవుల ఇత్యాది పూర్వవత్.

౩౨౮. సర్వం పరిక్రోశం జహిజంభయా కృకదాశ్వమ్ ।

ఆతూన ఇంద్రశంసయ గోష్వశ్వేషు శుభ్రిషు సహస్రేషు తువీమఘ॥

వ॥ మామీఁదఁ బగబట్టినవారి నందఱిని యింద్రా! చంపుము. మమ్ముల హింసింపఁ దలచినవానినిం గూడఁ జంపుము. మమ్ము గోవులతోను, అశ్వములతోను, ఇత్యాది పూర్వవత్.

—:-౦-:—

సూక్తము. ౩౦.

(ఋషి – శునశ్శేపుడు; ఛన్దస్సు - ౧౬ త్రిష్టుప్; తక్కినవన్నియు గాయత్రి; దేవత ౧-౧౬ ఇంద్రుఁడు; ౧౭-౧౯ అశ్వినీదేవతలు; ౨౦-౨౨ ఉషస్సులు.)

౩౨౯. ఆవఇన్ద్రంక్రివింయథా వాజయన్తః శతక్రతుమ్ । మంహిష్ఠంసించ ఇన్దుభిః॥

వ॥ ఓ ఋత్విజులారా! అన్నమును గోరుచున్న మేము మీసంబంధియు, గొప్ప వాఁడును, అనేక కర్మలొనర్చువాఁడును, అగు నింద్రుని నీటితో గోతినినింపినట్లు సోమరసములతో అభిషేకింతుము. (అనఁగా దృష్టిగా ద్రావింతుమని తా॥)

౩౩౦. శతంవాయః శుచీనాం సహస్రంవా సమాశిరామ్ । ఏదునిమ్నం నరీయతే॥

దం॥ నూర్లకొలంది వేలకొలంది పవిత్రమయిన ఆశిరముతోఁ (మరగించిన పాలు మొదలగు వస్తువులు సోమములోఁ గల్పుదురు. వానికాశిరమని నామము) గూడిన సోమముల మొత్తము పల్లపునేలను నీరుచేరునట్లు ఏయింద్రునిఁ జేరునో, యా యింద్రుఁడు మమ్ము (అనుగ్రహించుఁగాక).

౩౩౧. సంయన్మదాయ శుష్మిణ ఏనాహ్యస్యోదరే । సముద్రో నవ్యచోదధే॥

దం॥ సముద్రములోనీరుచేరినట్లు పూర్వోక్తమయిన యేశతసహస్ర సోమములు బలవంతుఁడయిన యేయింద్రుని మదముకొఱకగునో, ఆయింద్రుని యుదరమందు ఆరసము వ్యాప్తినొందుఁగాక.

౩౩౨. అయము తే సమతసికపోతఇవ గర్భధిమ్ । వచస్తచ్చిన్న ఓహసే॥

దం॥ గర్భధారణ యోగ్యతకలయాడ పావురముతో మగపావురము చేరునట్లు కొఱకుఁ జేయఁబడిన ఈ కనఁబడుచున్న సోమముకూడ నోయింద్రా! నిన్నుఁ జేరును. కనుకనే మాస్తుతులను నీవు బొందుచున్నావు.

౩౩౩. స్తోత్రంరాధానాం పతేగిర్వాహో వీరయస్య తే । విభూతిరస్తు సూనృతా॥

దం॥ ఇంద్రా! నీవు ధనములకుఁ బతివి. వీరుఁడా! ఏ నీస్తోత్రమును సంపదయు సత్యము-ప్రియము-నగునుగాక,

౩౩౪. ఊర్ధ్వస్తిష్ఠానఊతయే స్మిన్వాజేశతక్రతో । సమన్యేషు బ్రవావహై॥

దం॥ ఓ శతక్రతూ! (=అనేక పనులుచేయువాఁడు) ఈ సంభవించిన యుద్ధమందు మారక్షణకొఱకు ఉత్సుకుఁడవై యుండుము. నీవును నేనును ఇతర కార్యముల విషయమై మాట్లాడుకొందము.

౩౩౫. యోగేయోగేతవ స్తరంవాజే వాజేహవామహే ।

సఖాయ ఇన్ద్రమూతయే॥

స॥ ప్రతికర్మ ప్రారంభమందును ప్రతి యుద్ధమందును మిక్కిలి బలవంతుఁడగు యింద్రుని మారక్షణకొఱకు సఖులవలెఁ బిలుచుచున్నాము.

౩౩౬. ఆఘాగమద్యది శ్రవత్సహస్రిణీభిరూతిభిః । వాజేభిరుపనోహవమ్॥

స॥ ఇంద్రుఁడుగాని మాపిలుపులు వింటే వెంటనే వేలకొలది రక్షణలతోను, అన్నములతోను, మాసమీపమునకు వచ్చును.

౩౩౭. అను ప్రత్నస్యౌకసోహువే తువిప్రతింనరమ్ । యంతే పూర్వంపితాహువే॥

స॥ ఏ నిన్ను మాతండ్రి పూర్వము పిలచెనో ఆనిన్ను పురాతన స్థానమునుండి (అనఁగా స్వర్గము) అందఱి యజమానులవద్దకుఁ బోవునట్టి యింద్రా! పిలుచు చున్నాను. అందఱిచేతఁ గోరఁదగినవాఁడవును బహుమందిచేతఁ బిలువఁబడువాఁడ వును అయి సఖుఁడవయిన యింద్రా! ఆ నిన్ను స్తుతికర్తల కొఱకుఁ బ్రార్థించు చున్నాము.

౩౩౮. తంత్వావయం విశ్వవారాశాస్మహే పురుహూత । సఖేవసోజరితృభ్యః॥

స॥ అందఱిచేతఁ గోరఁదగినవాఁడవును బహుమందిచేతఁ బిలువఁబడువాఁడవును అయి సఖుఁడవయిన యింద్రా! ఆనిన్ను స్తుతికర్తలకొఱకుఁ బ్రార్థించుచున్నాము

౩౩౯. అస్మాకం శిప్రిణీనాం సోమపాః సోమపావ్నామ్ । సఖే వజ్రి న్త్సఖీనామ్॥

స॥ సోమపానము చేయునట్టియు, సఖుఁడవయినట్టియు, వజ్రముతోఁ గూడి నట్టియు, నోయింద్రా! సఖులమయి సోమపానము సేయుమాకు పొడుగాటి ముక్కులుగల వాఁటిని (గవాశ్వములని తా॥) ఇమ్ము.

౩౪౦. తథాతదస్తు సోమపాః సఖేవజ్రి న్తథాకృణు । యథాత ఉశ్మసీష్టయే॥

స॥ సోమపాయివియు, సఖుఁడవును, వజ్రముగల వాఁడవునగు నోయింద్రా! నే నెట్లు కోరుచున్నామో అట్లు, (మా) కావలసిన విషయము అగునుగాక.

౩౮౧. రేవతీర్నః సధమాద ఇన్ద్రే సన్తు తువివాజాః । క్షుమన్తో యాభిర్మదేమ ॥

వం॥ అన్నవంతులమగు మేము ఏగోవులతో ఆనందించుచున్నామో, ఇంద్రుఁడు కూడ మాతో నానందించితే, ఆగోవులు మాకు ధనవంతములై యుండును. (ఇచట ధనము లన్నవి పాలు నేయి మొదలగునవే.)

౩౮౨. ఆ ఘ త్వావాన్ త్మనాప్తః స్తోతృభ్యో ధృష్ణవియానః । ఋణోరక్షం న చక్ర్యోః ॥

వం॥ ప్రగల్భుఁడవయిన ఓ యింద్రా! నీవంటివాఁడు ప్రార్థింపఁబడి తనంతతానే ఆప్తుఁడయి ఈమంత్రముతో స్తుతించినవారికి అవశ్యము (కోరికలు) రథచక్రములకు ఇరుసు (=అక్షము) అమర్చినట్లు తెచ్చియిచ్చునుగాక.

౩౮౩. ఆ యద్దువః శతక్రతవా కామం జరితౄణామ్ । ఋణోరక్షం న శచీభిః ॥

దం॥ స్తుతించువారు ఏధనమును బొందఁదగుదురో, ఆకోర్కెను స్తుతికర్తలకు ఓ శతక్రతూ! (ఇంద్రా!) ఇరుసును ఆపనులతో (బండికిఁ)గూర్చునట్లు కూర్చుదువు.

౩౮౪. శశ్వదిన్ద్రః పోప్రుథద్భిర్జిగాయ నానదద్భిః శాశ్వసద్భిర్ధనాని ।
సనో హిరణ్యరథం దంసనావాన్త్సనః సనితా సనయే స నో దాత్ ॥

దం॥ ప్రూ అని (నోటితో) ధ్వనించుచున్నట్టి, సకిలించుచున్నట్టి, శ్వాసలువదులు చున్నట్టి, గుఱ్ఱములతో సర్వదా ధనములను జయించెను. పనివాఁడును దాతయునగు నాయింద్రుఁడు మేము వాడుకొనుటకై బంగారు రథము నిచ్చెను.

౩౮౫. ఆశ్వినావశ్వావత్యేషా యాతం శవీరయా । గోమద్దస్రా హిరణ్యవత్ ॥

దం॥ ఓ యశ్వినులారా! గుఱ్ఱములనేకములు గలిగిన రథమున ననేకములన్నములు మోయించుకొనుచు రండు. అశ్వినులారా! (మాయిల్లు) గోవులుకలది బంగారము కలది యగునుగాక.

౩౮౬. సమానయోజనో హి వాం రథో దస్రావమర్త్యః । సముద్రే అశ్వినేయతే ॥

సం॥ ఓ యశ్వినుల్లారా! మీయిద్దఱికి నొక్కటే రథము ఏచోటను అడ్డులేని గమనముకలదై కూర్పఁబడినది. అది సముద్రమందును నడచుచున్నది కదా!

౩౮౭. న్యఘ్న్యస్య మూర్ధని చక్రం రథస్య యేమథుః । పరిద్యామన్యదీయతే॥

దం॥ అశ్వినులారా! విరుగఁగొట్టుటకు శక్యముకాని పర్వతశిఖరమున నొకచక్రమును, ద్యులోక మంతట నొకచక్రమును ఉంచి, మీరు తిరుగుచున్నారు.

౩౮౮. కస్త ఉషః కధప్రియే భుజేమర్తో అమర్త్యే । కన్నక్షసే విభావరి॥

దం॥ స్తుతిప్రియవైన మరణములేని ఓ ఉషస్సా! (దేవతగాఁ జెప్పఁబడు) నీ భోగము నకు మనుష్యుఁడెవ్వఁడు? విశేష కాంతిగలదానా! ఏపురుషునిఁ బొందుదువు? (నిన్ను సుఖంపఁజేయఁ జాలిన పురుషుఁడెవ్వఁడు లేనంతటి మహిమనీకుఁ గలదని తా॥)

౩౮౯. వయంహి తే అమన్మహ్యాన్తా దాపరాకాత్ । అశ్వే నచిత్రే అరుషి॥

దం॥ వ్యాపించు స్వభావమును చిత్రమయిన రంగులును గల ఓ ఉషస్సా! దగ్గరగాఁ గాని దూరముగాఁగాని నీస్వరూపముం దెలియలేము.

౩౯౦. త్వం త్యేభి రాగహి వాజేభిర్దుహితర్దివః । అస్మేరయిం నిధారయ॥

దం॥ ద్యులోక దేవతకు కూతురవైన ఉషోదేవీ! ఆయన్నములతోరమ్ము. మాకు ధనముగలుగఁ జేయుము.

దం॥ (శునశ్శేఫుఁడను బూ పితుమారుని యజ్ఞపశువునుగాఁ గట్టినపుడు, అతఁడు వరుణుని మరుత్తులను అగ్నిని అశ్వినులు మొదలగు నాయాదేవతలను స్తుతించినాఁడని కథ. ఆవెనుక నా యాదేవతల మంత్రములన్నియు నాతఁడు దేవతలను స్తుతించినవే యని.)

—:-౦-:—

## అ ను వా క ము. ౭.

---

### సూ క్త ము. ౩౧.

(ఋషి - అంగిరసపుత్రుఁడగు హిరణ్యస్తూపుఁడు; ఛన్దస్సు - ౮-౧౬, ౧౮, త్రిష్టుప్; తక్కినవి జగతీఛన్దస్సు; దేవత - అగ్ని.)

౩౪౩.౧. త్వమగ్నే ప్రథమో అఙ్గిరా ఋషిర్దేవో దేవానామభవః శివః సఖా ।
తవ వ్రతే కవయో విద్మనాపసోఽజాయన్త మరుతో భ్రాజదృష్టయః॥

దం॥ ఓ యగ్నీ! నీవు మొదటి యాంగిరస ఋషివయితివి. నీవు దేవుఁడవయి యితర దేవతలకు సఖుఁడవయితివి. మేధావంతులును జ్ఞానముకలవారును ప్రకాశించు నాయుధములు కలవారునై మరుత్తులు, నీవ్రతమందు (=కర్మలోఁ) బుట్టిరి.

౩౪౩.౨. త్వమగ్నే ప్రథమో అఙ్గిరస్తమః కవిర్దేవానాం పరిభూషసి వ్రతమ్ ।
విభుర్విశ్వస్మై భువనాయ మేధిరో ద్విమాతా శయుః కతిధా చిదాయవే॥

దం॥ ఓ యగ్నీ! నీవు అంగిరసులలో ముఖ్యుఁడవు. మేధావంతుఁడవు. ఇతర దేవతల వ్రతము నలంకరించుచున్నావు. సర్వప్రపంచమునకు బహువిధమయి, యిద్దఱు తల్లులవాఁడవై (భూలోక-ద్యులోకములుగాని-రెండరణులుగాని) మానవులకొఱకు ననేక ప్రకారములుగా నంతట నుందువు.

౩౪౩.౩. త్వమగ్నే ప్రథమో మాతరిశ్వన ఆవిర్భవ సుక్రతూయా వివస్వతే ।
అరేజేతాం రోదసీ హోతృపూర్యే సఘ్నోర్భారమయజో మహో వసో॥

దం॥ ఓ యగ్నీ! నీవు వాయువునకు ముందుండువాఁడవు. సత్కర్మ చేయుచున్న యజమానునికొఱకావిర్భవింపుము. భూమ్యాకాశములు (నీసామర్థ్యముఁజూచి) గడగడ వడఁకుచున్నవి. హోతలలో శ్రేష్ఠుఁడయినవాని కర్మలో భారమును వహించితివి. నివాస హేతువగు నోయగ్నీ! పూజ్యులయిన దేవతలకొఱకు యాగము చేసితివి. దేవతల యజించితివి.

౩౫౪. త్వమగ్నే మనవే ద్యామవాశయః పురూరవసే సుకృతే సుకృత్తరః ।
శ్వాత్రేణ యత్పిత్రోర్ముచ్యసే పర్యా త్వా పూర్వమనయన్నాపరం పునః॥

వ॥ ఓ యగ్నీ! నీవు మనువునకు ద్యులోకము తెలియఁజెప్పితివి. (కర్మలవల్ల ద్యులోకము వచ్చునని చెప్పెనట) సత్కర్మ చేసిన పురూరవునకు శోభనఫలము నిచ్చితివి. గట్టిగా మథింపఁగాఁ దల్లిదండ్రులనుండి (=అరణులనుండి) పుట్టినప్పుడు నిన్ను (వేదికి) తూర్పుదిక్కునకుఁ దెచ్చిరి. (అదే యాహవనీయము) తరువాతఁ బశ్చిమ దిక్కున నిల్పిరి. (అదిగార్హపత్యము)

౩౫౫. త్వమగ్నే వృషభః పుష్టివర్ధన ఉద్యతస్రుచే భవసి శ్రవాయ్యః ।
య ఆహుతిం పరివేదా వషట్కృతి మేకాయురగ్రే విశ ఆవివాససి॥

వ॥ ఓ యగ్నీ! నీవు మాకోర్కెలను వర్షింతువు. పుష్టినివృద్ధిసేతువు. ఎత్తిన సృక్కుగల (యజమానుఁడు) మంత్రములు నీకువినిపించును. వషట్కారముతో నాహుతిని సమర్పించును. ముఖ్యాన్నముగల యో యగ్నీ! నీవుముందుగా యజమానునకుఁ బ్రజలను (సంతతి-నౌకరులు) కలిగింతువు.

౩౫౬. త్వమగ్నే వృజినవర్తనిం నరం సక్మన్పిపర్షి విదథే విచర్షణే ।
యః శూరసాతా పరితక్మ్యే ధనే దభ్రేభిశ్చిత్సమృతా హంసి భూయసః॥

వ॥ విశేషజ్ఞానముగల యగ్నీ! పాపవర్తనముకల నరుని యోగ్యకర్మయందుఁ గూర్తువు. ధనముపొందునిమిత్తము శూరులుచేయఁదగిన యుద్ధము చేయవలసివచ్చినపుడు ప్రౌఢులయిన శత్రువులను నీవు చంపుచున్నావు.

౩౫౭. త్వం తమగ్నే అమృతత్వ ఉత్తమే మర్తం దధాసి శ్రవసే దివే దివే ।
యస్తాతృషాణ ఉభయాయ జన్మనే మయః కృణోషి ప్రయ ఆ చ సూరయే॥

వ॥ ఓ యగ్నీ! నీవు అట్టి మనుష్యుని ప్రతిదినమందును అన్నమునిమిత్తము మరణరహితపదవియందుంతువు. ఏ యజమానుడు ద్విపాదచతుష్పాదజంతువుల కొఱకుఁ గోర్కెగలవాఁడో, వానికి సుఖమును అన్నమును బూర్తిగానిత్తువు.

౩౪౮. త్వంనో అగ్నే సనయే ధనానాం యశసంకారుం కృణుహి స్తవానః ।

ఋధ్యామకర్మా పసానవేన దేవైర్ద్యావాపృథివీ ప్రావతంనః॥

వ॥ ఓ యగ్నీ ! స్తుతింపఁబడి మాకుధనము లిచ్చుటకై కీర్తివంతుఁడును, కర్మల నాచరించువాఁడునగు కొమారునిమ్ము. (కుటుంబములో) క్రొత్తగా వచ్చినవానితోఁ గూడి యాగములాచరింతుము. భూమ్యంతరిక్షములు మమ్ము రక్షించుఁగాక.

౩౪౯. త్వంనో అగ్నే పిత్రోరుపస్థ ఆదేవో దేవేష్వనవద్య జాగృవిః॥

తనూకృద్బోధిప్రమతిశ్చ కారవేత్వం కల్యాణవసువిశ్వ మోపిషే॥

వ॥ దోషరహితాగ్నీ ! దేవతలోత్తముఁడా ! తెలివిగలవాఁడా ! తలిదండ్రుల (ద్యావాభూముల) సమీపమందుండినవాఁడవై మాకుఁ (బుత్రరూప) శరీరమును బుట్టించి యనుగ్రహించుము. కర్మఁజేయువానియందు మంచిమనసుతో నుండుము. మంగళరూపుఁడవగు నగ్నీ ! సర్వధనమును గ్రమ్మరించుము.

౩౫౦. త్వమగ్నే ప్రమతిస్త్వం పితాసిన స్త్వం వయస్కృత్తవ జామయో వయమ్ ।

సంత్వారాయః శతినః సంసహస్రిణః సువీరంయంతి వ్రతపామదాభ్య॥

వ॥ అగ్నీ ! నీవు మంచిబుద్ధిగలవాఁడవు. మాకునీవు పాలకుఁడవు. ఆయుస్సు నిచ్చువాఁడవు. మేము (కర్మకులము) నీకు బంధువులము. ఇతరులకు లొంగనివాఁడా! నూర్లకొలఁది వేలకొలఁది ధనములు; మంచిపురుషులు కలిగి కర్మను బరిపాలించు నిన్నుఁ జెందుచున్నవి.

౩౫౧. త్వామగ్నే ప్రథమమాయు మాయవే దేవా అకృణ్వన్నహుషస్య విశ్పతిమ్ ।

ఇళామకృణ్వ న్మనుషస్య శాసనీంపితుర్యత్పుత్రో మమకస్యజాయతే॥

వ॥ అగ్నీ ! పూర్వము దేవతలు మనుష్యరూపుఁడగు నహుషునకు మనుష్య రూపసేనాపతిగానిన్నుఁ జేసిరి- అట్లే మనుష్యరూపుఁడయినమనుచక్రవర్తికి ఇళ యను పేరుగల కూతునిని ధర్మోపదేశము చేయుదానిని గలిగించిరి. ఎప్పుడు నా

తండ్రి (నావిషయము) ధనరూప సంబంధముగలవాఁడయ్యెనో, యప్పుడు నీవు (నీవే) అతనికిఁ గొమారుఁడవు. (నేను కానని తా॥)

౩౬౨. త్వంనో అగ్నే తవ దేవ పాయుభిర్మఘోనో రక్షతన్వశ్చ వన్ద్య ।
త్రాతా తోకస్య తనయే గవామస్య నిమేషం రక్షమాణ స్తవవ్రతే॥

వ॥ స్తుతింపఁదగిన ఓ యగ్నీ! దేవా! నీరక్షణలచేత ధనవంతులమైన మమ్ముఁ బాలించుము. కొమారులనుగూడ రక్షింపుము. మనుమలు నీవ్రతమందు నిరంతరము రక్షింపఁబడుచుండ వారి గోవులను రక్షించువాఁడవయియుండుము.

౩౬౩. త్వమగ్నే యజ్యవే పాయు రన్తరో ఽనిషఙ్గాయ చతురక్ష ఇధ్యసే ।
యోరాతహవ్యో ఽవృకాయ ధాయసే కీరేశ్చిన్మన్త్రం మనసావనోషితమ్॥

వ॥ ఓ యగ్నీ! యజమానునిఁ బాలించువాఁడవై సమీపమున నుండఁచు విఘ్నములు లేని యజ్ఞమునకు నాలుగింద్రియములతో మండుచున్నావు. ఎవఁడు (నీకు) హవిస్సు నిచ్చునో, ఆస్తుతికర్త (పలికిన మంత్రమును మనసుతో యాచించుచున్నావు).

౩౬౪. త్వమగ్న ఉరుశంసాయ వాఘతే స్పార్హం యద్రేక్ణః పరమం వనోషితత్ ।
ఆధ్రస్య చిత్ప్రమతి రుచ్యసే పితా ప్రపాకం శాస్సి ప్రదిశో విదుష్టరః॥

వ॥ ఓ యగ్నీ! అనేకులు మెచ్చుకొన్న ఋత్విజునికొఱకు ఉత్తమమయి కోరఁదగిన ధనమేదో దానిని (అతనికి దొరుకవలెనని) కోరుచున్నావు. అన్నివిధముల పోషింపఁదగిన (దుర్బల) యజమానునిఁగూడ మద్ధిమంతుఁడగు తండ్రివలె బాలింతువని జెప్పఁబడుచున్నావు. బహుగా దెలిసిన నీవు చిన్నవాఁడయిన యజమానునకు (కర్మలు) నేర్పుచున్నావు. దిక్కులను శాసించుచున్నావు.

౩౬౫. త్వమగ్నే ప్రయతదక్షిణం నరం వర్మేవ స్యూతం పరిపాసి విశ్వతః ।
స్వాదుక్షద్మా యోవసతౌ స్యోనకృజ్జీవయాజం యజతేసోపమాదివః॥

వం॥ అగ్నీ ! దక్షిణలను ఇచ్చిన యజమానుని జక్కఁగాఁ గట్టిన కవచమువలె నంతటను రక్షించుచున్నావు. ఎవఁడు రుచియగు నన్నముగలవాఁడయి తనయింట నతిథులకు సుఖము గలిగించుచు జీవయజ్ఞమును (=జీవయాత్ర) గడపుచున్నాఁడో వాఁడు స్వర్గముతో సమానుఁడు.

౩౬౬. ఇమా మగ్నే శరణిం మీమృషో న ఇమ మధ్వానం యమగామ దూరాత్।

ఆపిః పితా ప్రమతిః సోమ్యానాం భృమి రస్యృషికృ న్మర్త్యానామ్॥

దం॥ ఓ యగ్నీ ! మా వ్రతలోపమును క్షమించుము. (నీ సేవమాని) ఈ దూర మార్గమునకు వచ్చితిమి. దానినిఁగూడ క్షమింపుము. సోమార్హులయిన మనుష్యులాశ్రయింపఁదగిన తండ్రివి. బహుబుద్ధిమంతుఁడవు. కర్మనిర్వాహకుఁడవు. దర్శన మిచ్చువాఁడవును.

౩౬౭. మనుష్వ దగ్నే అఙ్గిరస్వ దఙ్గిరో యయాతివ త్సదనే పూర్వవచ్ఛుచే।

అచ్ఛ యాహ్యావహా దైవ్యం జన మాసాదయ బర్హిషి యక్షిచ ప్రియమ్॥

దం॥ శుచివగు నో యగ్నీ! గమనించు స్వభావముకలవాఁడా! ఎదురుగా మా దేవసదన స్థానమునకు; మనువుయొక్క యయాతియొక్క అంగిరునియొక్క సదనములకుఁ బూర్వము పోయినట్లు; నడువుము. దేవసంఘమును దీసికొనిరమ్ము. దర్భలమీఁద గూర్చుండఁబెట్టుము. ఇష్టమగు హవిస్సులనిమ్ము.

౩౬౮. ఏతేనాగ్నే బ్రహ్మణా వావృధస్వ శక్తీవా యత్తే చకృమా విదావా।

ఉత ప్రణేష్య భివస్యో అస్మాన్త్సం నః సృజ సుమత్యా వాజవత్యా॥

దం॥ ఓ యగ్నీ! మా సామర్థ్యముచేతను జ్ఞానముచేతను నేనిని జేసితిమో ఆయీ మంత్రముచేత వృద్ధినందుము. మఱియు మమ్ములను ధనముగల శ్రేయముగలవారిఁ జేయుము. అన్నముగలిగించు మంచిబుద్ధికలవారినిగాఁ జేయుము.

—:-०-:—

## సూక్తము. ౩౨.

(ఋషి - అంగిరస పుత్రుఁడు హిరణ్యస్తూపుఁడు; ఛన్దస్సు - త్రిష్టుప్; దేవత - ఇంద్రుఁడు)

౩౬౯. ఇన్ద్రస్యను వీర్యాణి ప్రవోచం యాని చకార ప్రథమాని వజ్రీ ।

అహన్నహి మన్వప స్తతర్ద ప్రవక్షణా అభిన త్పర్వతానామ్॥

వ॥ వజ్రమునుగలిగిన యింద్రుఁడు పూర్వమేకార్యములను చేసెనో, ఆముఖ్యములను శీఘ్రముగాఁ జెప్పెదను. అవేవనఁగా- మేఘమును గొట్టినాఁడు. ఉదకములను జీల్చిపడవేసెను. పర్వతములమీఁదనున్న నదులను బయలువఱచెను.

౩౭౦. అహన్నహిం పర్వతే శిశ్రియాణం త్వష్టాస్మై వజ్రం స్వర్యం తతక్ష ।

వాశ్రా ఇవ ధేనవః స్యన్దమానా అఞ్జః సముద్ర మవజగ్ము రాపః॥

వ॥ పర్వతముమీఁదనున్న మేఘమును భేదించెను. బాగుగ విసరదగిన వజ్రమును త్వష్ట యీ యింద్రునికొఱకుఁ దయారుచేసెను. (మేఘమునుండి) స్రవించిన యుదకములు, దూడలనుగూర్చి గోవులునడచునట్లు; సముద్రమునుగూర్చి చక్కఁగా నడచినవి.

౩౭౧. వృషాయమాణో వృణీత సోమం త్రికద్రుకే ష్వపిబ త్సుతస్య ।

ఆసాయకం మఘవా దత్తవజ్ర మహ న్నేనం ప్రథమజా మహీనామ్॥

వ॥ వృషభమువలె నడుచుచు నింద్రుఁడు సోమమును గోరెను. త్రికద్రుకములను యాగములందు (ఇవి మూఁడుయాగములు) అభిషవించి సోమమును బానము చేసెను. ధనవంతుఁడయిన యింద్రుఁడు (శత్రు) బంధకమయిన వజ్రమును జేకొనెను. (దానితో) మేఘములన్నిటిలో మొట్టమొదటపుట్టిన మేఘమును గొట్టెను.

౩౭౨. యదిన్ద్రాహన్ప్రథమజా మహీనామాన్మాయినా మమినాః ప్రోతమాయాః ।

ఆత్సూర్యం జనయ న్ద్యాముషాసం తాదీత్నా శత్రుం నకిలా వివిత్సే॥

వ॥ మఱియు నోయింద్రా! ఎపుడు మేఘములలో మొదటఁబుట్టిన మేఘమును గొట్టితివో, ఆతరువాత మాయావంతులయిన (అసురుల) మాయలను బాగుగాఁ బడఁగొట్టితివి. అనన్తరము సూర్యుని, ఉషస్సును, ఆకాశమును, బుట్టించుచున్నావు. అపుడు నీశత్రువు మఱికనఁబడలేదుకదా!

౩౨౩. అహన్వృత్రం వృత్రతరం వ్యంస మింద్రో వజ్రేణ మహతా వధేన ।

స్కన్ధాంసీవ కులిశేనా వివృక్ణాహిః శయత ఉపపృక్ పృథివ్యాః॥

వ॥ ఈయింద్రుఁడు గొప్పవధనొనరించునట్టి స్వవజ్రముతో నంతట నావరించు వృత్రుని భుజములు తెగినవానిఁగా; బాగుగా ఛేదించు గొడ్డలితోఁ జెట్లస్కంధములు తెగఁగొట్టునట్లు; గొట్టెను. అంతటితో వృత్రుఁడు భూమిమీఁద సమీపమందుఁబడి యుండెను.

౩౨౪. అయోద్ధేవ దుర్మద ఆహి జుహ్వే మహావీరం తువిబాధ మృజీషమ్ ।

నాతారీ దస్యసమృతిం వధానాంసంరుజానాః పిపిష ఇన్ద్రశత్రుః॥

వ॥ దుర్గర్వముగల (వృత్రుఁడు) యుద్ధముచేయువారు లేనివాఁడువలె, మహావీరుఁడును, జాలమంది శత్రువులను సంహరించినవాఁడును, అగునింద్రుని (యుద్ధమునకు)ఁ బిలచెను. ఈ యింద్రుని దెబ్బలబాధను సహింపలేక (చంపఁబడినతరువాత) ఇంద్రశత్రువగు వృత్రుఁడు నదులను నలఁగఁగొట్టెను (అనఁగాఁ జచ్చిపోవునపుడు దొర్లినాఁడని తా॥)

౩౨౫. అపాదహస్తో అపృతన్య దిన్ద్ర మాస్య వజ్ర మధిసానౌ జఘాన ।

వృష్ణో వధ్రిః ప్రతిమానం బుభూషన్పురుత్రా వృత్రో అశయ ద్వ్యస్తః॥

వ॥ వృత్రుఁడు పాదములు హస్తములు లేనివాఁడయ్యును, నపుంసకుఁడు పుంస్త్వముగలవాఁడుగాఁగోరునట్లు; ఇంద్రునిపై యుద్ధమునకుఱికెను. కొండ చఱియవంటి వృత్రుని వక్షస్థలమందు (ఇంద్రుఁడు) వజ్రమును విసరెను. వృత్రుఁడన్ని యవయవములు చెదరి భూమిమీఁదఁ బడెను.

౩౨౬. నదంన భిన్న మముయా శయానం మనోరుహాణా అతియన్త్యాపః ।

యాశ్చి ద్వృత్రో మహినా పర్యతిష్ఠ త్తాసామహిః పత్సుతఃశీ ర్బభూవ॥

దం॥ (బ్రతికియున్నపుడు) వృత్రుఁడు తనమహిమచేత నేయుదకమును చుట్టుకొని (క్రిందఁబడకుండఁ) బట్టియుండెనో, యాయుదకములు మనోహరములగుచు జనులకుఁ (గనఁబడుచు); ఒడ్లువిరిగిన చెఱువుదాటి పాఱునట్లు; ఈభూమియందుఁ బడియున్న వృత్రునిమీఁదనుండి పాఱెనవి. వృత్రుఁడాయుదకముల పాదముల క్రిందఁబడి యుండెనట.

౩౨౭. నీచావయా అభవ ద్వృత్రపుత్రేన్ద్రో అస్యా అవవధ ర్జభార ।

ఉత్తరాసూ రధరః పుత్ర ఆసీ ద్దానుః శయే సహవత్సాన ధేనుః॥

దం॥ వృత్రునితల్లి వానిమీఁదఁ దనయవయవములు కప్పియుండెను. ఇంద్రుఁడు ఆమెక్రిందనున్న వృత్రునిమీఁద వజ్రమును విసరెను. దూడమీఁదనావు పడియుండు నట్లు వానిమీఁదఁ దల్లి చచ్చిపడియుండెను.

౩౨౮. అతిష్ఠన్తీనా మనివేశనానాం కాష్ఠానాం మధ్యే నిహితం శరీరమ్ ।

వృత్రస్య నిణ్యం విచరన్త్యాపో దీర్ఘం తమ ఆశయ దిన్ద్రశత్రుః॥

దం॥ ఒకచోట నిలుకడలేక నడచు స్వభావములుగల యుదకముల మధ్యను మునిఁగియున్నందునఁ బేరులేక (కనఁబడక) యున్నవృత్రుని శరీరము నాక్రమించి యాయుదకములు ప్రవహించినవి. వృత్రుఁడచట దీర్ఘనిద్రను బొందెను. (చచ్చెను అని తా॥)

౩౨౯. దాసపత్నీ రహిగోపా అతిష్ఠన్ని రుద్ధా ఆపఃపణినేవగావః ।

అపాంబిలమపిహితం యదాసీద్వృత్రం జఘన్వాఁ అపతద్వవార॥

వ॥ దాసుఁడు తమకుఁబతిగాఁ గలవియు, వృత్రుని రక్షించినవియు,నగు నుదకములు పణియను రాక్షసునిచేత గుహలో నావులునిరోధింపఁబడినట్లు నిరోధింపఁబడినవి. ఉదకముల ప్రవాహద్వారము మూఁతబడియున్నపుడు వృత్రహంతయగు నింద్రుఁడు ఆద్వారమును తెఱచెను. (దాస=జగత్తును నశింపఁజేయువాఁడు అనివ్యుత్పత్తి).

౩౫౦. అశ్వ్యో వారో అభవస్తదిన్ద్ర సృకే యత్వా ప్రత్యహన్దేవ ఏకః ।

అజయో గా అజయః శూర సోమమవాసృజః సర్తవే సప్తసిన్ధూన్॥

వ॥ అద్వితీయుఁడై దీపించుచున్న వృత్రుఁడెపుడు వజ్రమందు నీకట్టుగాఁగొట్టెనో, అపుడు నీవు గుఱ్ఱముతోకవంటి వాడవయితివి. (అనఁగా గుఱ్ఱముతోఁకతో నీఁగల నెంత సులభముగాఁ దోలుకొనునో, అంత సులభముగా నాదెబ్బను త్రోసివేసితి వని తా॥) ఓశూర! గోవులను (పణిగుహలోదాఁచిన వాటినని తా॥) జయించి తెచ్చితివి. సోమమును పెచ్చితివి. ప్రవహించుటకై యేడునదులను సృజించితివి.

౩౫౧. నాస్మై విద్యున్న తన్యతుః సిషేధ నయాం మిహమకిరద్ధ్రాదునించ ।

ఇన్ద్రశ్చ యద్యుయుధాతే అహిశ్చోతాపరీభ్యో మఘవా విజిగ్యే॥

వ॥ (ఇంద్రవృత్రుల యుద్ధమున వృత్రుఁడు తన మాయతోఁ గల్పించి పంపిన) విద్యుత్తు ఇంద్రునిపైని బనిచేయ లేకపోయెను. (అనఁగా నష్టలేదని తా॥) గర్జన నష్టలేకపోయెను. కురిపించిన వర్షముకూడ నష్టలేకపోయెను మఱియు ధనవంతుఁడైన యింద్రుఁడు (వాఁడువేసిన) యితరములంగూడ జయించెను.

౩౫౨. అహేర్యాతారం కమపశ్య ఇన్ద్ర హృది యత్తే జఘ్నుషో భీరగచ్ఛత్ ।

నవచయన్నవతిం చ స్రవన్తీః శ్యేనో న భీతో అతరో రజాంసి॥

వ॥ ఇంద్రుఁడా! తొంబదితొమ్మిది నదులను డేగవలె దాటితివి. వృత్రునిఁ జంపిన నీమనసునందు భయముకలిగితే వృత్రునిఁజంప దగువాని నితర పురుషునెవని జూచితివి? (ఎవరును లేరుగనుక భయమెట్లు కలిగెనని తా॥) కనుక భయము (వద్దు.)

౧౫౩. ఇన్ద్రో॑ యా॒తో వ॑సితస్య॒ రాజా॒ శమ॑స్య॒ చ శృ॒ఙ్గిణో॒ వజ్ర॑బాహుః ।

సేదు॒ రాజా॑ క్షయతి చర్షణీ॒నామ॒రాన్న॒ నేమిః॒ పరి॒ తా బ॑భూవ ॥

భా॥ వజ్రము బాహువునందుఁగల యింద్రుఁడు నడచునట్టి, నడవలేని, కొమ్ములుగల, కొమ్ములులేని, జంతువులకు రాజయినాడు. బండిచక్రము చువ్వలను కమ్మి చుట్టుకొని యున్నట్లు ఆ జంగమస్థావరాది జంతువులనును ఆవరించియున్నాడు.

ఇది మొదటి అష్టకమున రెండవ యధ్యాయము ముగిసెను.

———:00:———

# తృతీయాధ్యాయము.

—:-o-:—

## సూక్తము. ౩౩.

(ఋషి-ఆంగిరస పుత్రుండగు హిరణ్యస్తూపుండు: దేవత - ఇంద్రుండు: ఛందస్సు - త్రిష్టుప్)

౩౮౩. ఓమ్ ఏతాయామోపగవ్యన్త ఇన్ద్ర మస్మాకం సుప్రమతిం వావృధాతి ।

అనామృణః కువిదా దస్య రాయో గవాం కేతం పర మావర్జతే నః॥

తా॥ ఓ దేవతలారా! గోవులను దెచ్చుటకు రండు. మనమందఱముకలిసి యింద్రుని సన్నిధికిం బోవుదము. ఆయింద్రుండు హింసకులు లేనివాడయి మనకు మనస్సంతోషమును బాగుగ వృద్ధిసేయుచును. అనన్తరము ఆ యింద్రుడు ఈధనముయొక్కయు గోవులయొక్కయు, నుత్కృష్టమైన జ్ఞానమును మనకిచ్చును.

౩౮౪. ఉపేదహం ధనదా మప్రతీతం జుష్టాం న శ్యేనో వసతిం పతామి ।

ఇన్ద్రం నమస్య న్నుపమేభి రర్కైర్యః స్తోతృభ్యో హవ్యో అస్తి యామన్॥

తా॥ స్తుతికర్తలకై నెవండు యుద్ధములందు బిలువంబడునో, ధనమునిచ్చునట్టియు. యెదురులేనట్టియు, నాయింద్రుని; ఉపమానముగల స్తోత్రములతో నమస్కరించుచు నేను (యజమానుడు) తనపూర్వులు గట్టిన గూటిని డేగ చేరునట్లు చేరుదును.

౩౮౫.. నిసర్వసేన ఇషుధీ రసక్త సమర్యో గా అజతి యస్య వష్టి ।

చోష్కూయమాణ ఇన్ద్ర భూరి వామం మా పణిర్భూ రస్మ దధి ప్రవృద్ధ॥

తా॥ సమస్తసేనలతోం గూడినవాండయి ఇంద్రుండు అమ్ములపొదులను వీపున సంధించెను. ఎవరిగోవులను (విడిపించుమని) గోరిన వాటినిం దెచ్చును. వృద్ధినొందునట్టి ఓ యింద్రా! విస్తారమయిన (గో) ధనమునిచ్చుచు మావిషయమై వర్తకుండవు కాకుము. (అనంగాం క్రయమును గోరకుమని తా॥)

౩౮౭. వధీర్హి దస్యుం ధనినం ఘనేన ఏకశ్చర న్నుపశాకేభి రింద్ర ।

ధనోరధి విషుణ క్తేవ్యాయ న్నయజ్వానః సనకాః ప్రేతిమీయుః॥

డం॥ ఇంద్రా! ధనవంతుఁడైన దొంగను (వృత్రుని) కఠినమైన వజ్రముతోఁ జంపితివి. సమీపమందున్న (మరుత్తులతోఁగలసి) ఒకఁడవే తిరుగుచు (అనఁగా మరుత్తులు ప్రేరింతురుగాని యిందునకు యుద్ధములలో సాయము చేయరని తా॥) నుందువు. ధనుస్సుమీఁద నంతటను ఆవృత్రానుచరులు ఆవరించిరి. యజ్ఞములు సడఁగొట్టెడు సనకులు (వృత్రుని బంట్లకు పేర్లు) మరణించిరి.

౩౮౮. పరాచిచ్ఛీర్షా వవృజుస్త ఇన్ద్రాయజ్వానో యజ్వభిః స్పర్ధమానాః ।

ప్రయద్దివో హరివః స్థాత రుగ్ర నిరవ్రతాఁ అధమో రోదస్యోః॥

డం॥ ఇంద్రా! స్వయముగా యాగములుచేయనివారును, యాగముచేయువారితోఁ బోరాడువారునగు ఆవృత్రుని బంట్లు తమశిరస్సులను పరాఙ్ముఖములను జేసికొని పాఱిపోయిరి. ఓస్థిరుఁడా! ఉగ్రుఁడా! హరియను గుఱ్ఱములుగలవాఁడా! వ్రతములు చేయని (వృత్రానుచరులను) భూమ్యాకాశ ద్యులోకములనుండి ఫు:త్ అని యూఁది వేసితివి. (నోటిగాలితోఁ దూలించితివని తా॥)

౩౮౯. అయుయుత్స న్ననవద్యస్య సేనా మయాతయ న్త క్షితయో నవగ్వాః ।

వృషాయుధో నవ్రధయో నిరష్టాః ప్రవద్భి రిన్ద్రా చ్చితయన్త ఆయన్॥

డం॥ దోషరహితుఁడయిన యింద్రునియొక్క సేనతో (వృత్రానుచరులు) యుద్ధము సేయఁగోరిరి. అపుడు స్తవనీయ చరిత్రులుగల మనుష్యులు (మంత్రములతో) ఇంద్రునిఁ బ్రోత్సహించిరి. నపుంసకులు పౌరుషవంతుని చేతనువలె వృత్రానుచరులు ఇంద్రునిచే నిరాకరింపఁబడి చాలలేమని తెలిసికొని పాఱిపోవుటకు సుఖమయిన మార్గముల వెంటను ఇంద్రునకు దూరముగాఁ బాఱిపోయిరి.

౩౯౦. త్వమేతా న్రుదతో జక్షత శ్చాయోధయో రజస ఇంద్రపారే ।

అవాదహో దివ ఆదస్యు ముచ్చా ప్రసున్వతః స్తువతః శంసమావః॥

వం॥ ఏడ్చుచున్నట్టియుఁ దినివేయుటకుఁ బూనినట్టియు నీవృత్రానుచరులను ఓ యింద్రా! నీవు ఆకాశము వెనుకప్రక్కను జంపితివి. వృత్రుని ద్యులోకము నుండి లాగి ఉత్కర్షతో దహించితివి. తరువాత సోమమునభిషవించి స్తుతించు యజమానుని స్తుతిని రక్షించితివి.

3౯౧. చక్రాణాసః పరీణహం పృథివ్యా హిరణ్యేన మణినా శుంభమానాః ।
నహిన్వానాస స్తితిరుస్త ఇన్ద్రం పరిస్పశో అదధాత్సూర్యేణ॥

వం॥ ఏవృత్రుని పరివారము భూమి నాచ్ఛాదించుచు బంగారముతోఁగూడిన మణులతోఁ బ్రకాశించుచు వృద్ధినొందుచున్నవారునై యుండిరో, వారు ఇంద్రుని జయింపలేకపోయిరి. అపుడింద్రుఁడు బాధకులయినవారిని సూర్యునివెనుకకుఁ దూలఁగొట్టెను.

3౯౨. పరియదిన్ద్ర రోదసీ ఉభే అబుభోజీ ర్మహినా విశ్వతః సీమ్ ।
అమన్యమానా అభిమన్యమానై ర్నిర్బ్రహ్మభి రధమో దస్యు మిన్ద్ర॥

వం॥ ఇంద్రుఁడా! నీమహిమచేత భూమ్యాకాశముల రెంటినంతట నెపుడాక్రమించి అనుభవించితివో, యపుడు మంత్రార్థము నెఱుఁగని యజమానులనుగూడ నభిమానించుచున్న మంత్రములతో దొంగయగు (వృత్రుని) మథించితివి.

3౯3. న యే దివః పృథివ్యా అన్తమాపుర్న మాయాభి ర్ధనదాం పర్యభూవన్ ।
యుజం వజ్రం వృషభశ్చక్ర ఇన్ద్రో నిర్జ్యోతిషా తమసో గా అదుక్షత్॥

వం॥ ఏయుదకములు ద్యులోకమునుండి ఎపుడు భూలోకముయొక్క అంతమునకు రాలేకపోయినవో; ధనప్రదయగు భూమిని సస్యోపకార కర్మలచేత వ్యాపింపలేక పోయినవో; అపుడు ఇంద్రుఁడు వజ్రమును (చేతిలో) సంధించెను. ఆయుదకములను వెలుఁగుచున్న వజ్రముతో సంధకారమునుండి (మేఘమునుండియని తా॥) శేషము లేకుండఁ గార్చెను.

౩౩-౧౧. అను స్వధా మక్షరన్నాపో అస్యావర్ధత మధ్య ఆనావ్యానామ్ ।

సధ్రీచీనేన మనసా తమిన్ద్ర ఓజిష్ఠేన హన్మనా హన్నభిద్యూన్ ॥

పం॥ జలములు ఈ యింద్రుని అన్నమునుగుఱించి (మేఘములనుండి) కాఱెను. అప్పుడీవృత్రుఁడు ఓడలతో దాటఁదగిన (లోతగు) ఉదకములమధ్య సంతతమును వృద్ధిఁ పొందెను. తరువాత సడలని మనసుగల ఆవృత్రుని మిక్కిలి దృఢమై సంహరించుటకు సాధనమయిన వజ్రముతో కొన్నిదినములు కనిపెట్టి; మఱియుం జంపెను.

౩౩-౧౨. న్యావిధ్య దిలీబిశస్య దృళ్హా వి శృఙ్గిణ మభినచ్ఛుష్ణమిన్ద్రః ।

యావత్తరో మఘవ న్యావదోజో వజ్రేణ శత్రు మవధీః పృతన్యుమ్ ॥

పం॥ భూబిలమునందు శయనించియున్న వృత్రునిచేత నిరోధింపఁబడిన(ఉదకములను) ఇంద్రుఁడు బాగుగాఁ బొడిచెను. తరువాత జగత్తును శోషింపజేయుచున్న కొమ్ములు గల (కొమ్ములవంటి ఆయుధములని తా॥) వృత్రుని భేదించెను. ధనవంతుఁడవగు నోయింద్రా! నీకెంత బలమును వేగమును గలవో వాటియంతటితోను గూడికొని నీవు యుద్ధముఁ గోరుచున్న శత్రువుని వజ్రముతోఁ జంపితివి.

౩౩-౧౩. అభిసిధ్మో అజిగా దస్య శత్రూ న్వితిగ్మేన వృషభేణా పురోఽభేత్ ।

సం వజ్రే ణాసృజ ద్వృత్రమిన్ద్రః ప్ర స్వాం మతిమతిర చ్ఛాశదానః ॥

పం॥ ఈయింద్రుని సాధనమగు వజ్రము శత్రువులను గుఱిచూచి పడెను. ఆయింద్రుఁడు తీక్ష్ణము; శ్రేష్ఠమునగు నావజ్రముతో శత్రుపట్టణములను చిందర వందర చేసెను. తరువాత నింద్రుఁడు వృత్రునిమీఁద వజ్రమువైచెను. వృత్రుని హింసించుచుఁ దనబుద్ధిని మిక్కిలి వృద్ధిపఱచెను. (అనఁగా సంతసించెనని తా॥)

౩౩-౧౪. ఆవః కుత్స మిన్ద్ర యస్మిఞ్చాకన్ప్రావో యుధ్యన్తం వృషభం దశద్యుమ్ ।

శఫచ్యుతో రేణు ర్నక్షత ద్యాముచ్ఛ్వైత్రేయో నృషాహ్యాయ తస్థౌ ॥

వ॥ ఇంద్రా! ఎవనియందు స్తుతిని గోరితివో; ఆ శ్రేష్ఠుఁడును యుద్ధముచేయు చున్న వాఁడునగు కుత్సుని రక్షించితివి. నీగుఱ్ఱపు డెక్కలనుండి రేఁగిన ధూళి ద్యులోకము నావరించినది. (శత్రుభయమువల్ల నీటిలోదాఁగియున్న) శ్విత్రాపుత్రుఁడు (నీదయవల్ల) బయటికివచ్చి శత్రువుని నోడించెను.

౩౯౮. ఆవః శమం వృషభం తుగ్ర్యాసు క్షేత్రజేషే మఘవ ఞ్ఛ్విత్ర్యంగామ్ ।

జ్యోక్చిదత్ర తస్థివాంసో అక్ర ఞ్ఛత్రూయతా మధరా వేదనాకః॥

వ॥ ధనవంతుఁడవగు నింద్రా! భూమినిమిత్తము శత్రువులతో యుద్ధము చేయునపుడు శాంతుఁడును గుణశ్రేష్ఠుఁడునగు శ్విత్రియుని, నీటిలోమునిఁగినవానిని రక్షించితివి. మాయుద్ధమందుఁ జిరకాలమువఱకు నిలచియున్నవారై పగఁబట్టినవారి హీనమగు దుఃఖమును గలిగించితివి.

—:-౦-:—

## సూ క్త ము. ౩౪.

(ఋషి - హిరణ్యస్తూపుఁడు; దేవత - అశ్వినీదేవతలు. ఛన్దస్సు - ౯, ౧౨ త్రిష్టుప్; తక్కినవి జగతి.)

౩౯౯. త్రిశ్చిన్నో అద్యాభవతం నవేదసా విభుర్వాం యామ ఉతరాతి రశ్వినా ।

యువోర్హియ న్త్రంహిమ్యేవ వాససో భ్యాయంసేన్యాభవతం మనీషిభిః॥

వ॥ మేధావంతులయిన యశ్వినీదేవతలారా! మూఁడుమార్లును (సవనత్రయ మందని తా॥) ఈకర్మలో మాకొఱకురండు. మీగమనమునకు సాధనమయినరథము సర్వత్ర సంచరించును. మీదానముకూడ సర్వవ్యాపియే. మీయిద్దఱి యన్యోన్య సంబధము; (సూర్యకిరణములతోఁ గూడిన) పగటికి, మంచుతోఁగూడినరాత్రికిని, గల సంబంధమువలె విడువనిది. మీరు ఋత్విజులచేత నియమింపఁబడినవారు కండు. (వారియధీనులయి యుండుడని తా॥)

౪౦౦. త్రయః పవయో మధువాహనే రథే సోమస్య వేనామను విశ్వఇద్విదుః ।

త్రయః స్కమ్భాసః స్కభితాస ఆరభే త్రిర్నక్తంయాథ స్త్రి ర్వశ్వినాదివా॥

వం॥ మధురవస్తువులను మోయుచున్న (అశ్వినుల) రథమందు మూఁడుచక్రములు వజ్రమువలె కఠినమైనవి కలవు. సర్వదేవతలును (మీప్రయాణము) సుందరమయిన చంద్రునిభార్య వేనను గుఱించియే యని యనుకొనుచున్నారు. రథముమీఁద బట్టుకొనుటకు మూఁడు స్తంభములు నిలుపఁబడినవి. మూఁడుమార్లు రాత్రియందు, మూఁడుమార్లు పగటియందును, (ఆరథముతోఁ) దిరుగుచున్నారు, (అనగాఁ చంద్రుఁడు వేనను పెండ్లియాడునపుడు ఆపెండ్లి చూచుట కశ్వినులు ప్రయాణమయిరట!)

౪౦౧. సమానే అహన్త్రి రవద్యగోహనా త్రిరద్యయజ్ఞం మధునా మిమిక్షతమ్ ।

త్రిర్వాజవతీరిషో అశ్వినా యువం దోషా అస్మభ్య ముషసశ్చ పిన్వతమ్॥

దం॥ అశ్వినులారా! మీరిద్దఱు ఒక్క దినమందు మూఁడుమార్లు (కర్మలలోని) దోషములను తప్పించువారు కండు. ఈనాఁటి యజ్ఞమందు హవిస్సును మూఁడుమార్లు ఇండు. రాత్రులందును, దివసములందును, మాకు బలమును గలిగించు నన్నములనిండు.

౪౦౨. త్రిర్వర్తి ర్యాతం త్రిరనువ్రతే జనే త్రిఃసుప్రావ్యే త్రేధేవ శిక్షతమ్ ।

త్రిర్నాన్ద్యం వహత మశ్వినా యువం త్రిఃపృక్షో అస్మే అక్షరేవ పిన్వతమ్॥

దం॥ అశ్వినులారా! మాజీవనాధారమగు గృహమునకు మీరిద్దఱును మూఁడుమార్లు రండు. మాస్నేహితునింటికి మూఁడుమార్లు రండు. సంరక్షణీయులమగు మాకు మూఁడువిధముల కర్మలను నేర్పుఁడు. సంతోషకరమయిన కర్మఫలములను మూఁడు మార్లిండు. మేఘముదకమునిచ్చినట్లు మూఁడుమార్లు మాకన్నమునిండు.

౪౦౩. త్రిర్నోరయిం వహత మశ్వినా యువం త్రిర్దేవతాతా త్రిరుతావతంధియః ।

త్రిఃసౌభగత్వం త్రిరుతశ్రవాంసిన స్త్రిష్ఠంవాం సూరేదుహితారుహద్రథమ్॥

దం॥ అశ్వినులారా! మాకుధనమును ముమ్మారిండు. దేవయుక్త కర్మయందు ముమ్మాఱురండు. మఱియు మాబుద్ధులను ముమ్మాఱు రక్షింపుఁడు. సౌభాగ్యము కూఁడ ముమ్మాఱిండు. మాకు నన్నములు ముమ్మాఱిండు. మూఁడుచక్రాలమీఁద నున్న మీరథమును సూర్యుని కూతురు ఎక్కియున్నది.

౪౦౪. త్రిరో్న అశ్వినా దివ్యాని భేషజా త్రిః పార్థివాని త్రిరుదత్తమద్భ్యః ।

ఓమానంశంయోర్మమకాయసూనవే త్రిధాతుశర్మవహతంశుభస్పతీ॥

ద౦॥ అశ్వినులారా! ద్యులోకమందుఁబుట్టిన యౌషధములు, మూఁడు మార్లు పృథివియందుఁ బుట్టినవి, మూఁడుమార్లు ఆకాశమందుఁ బుట్టినవి, మూఁడుమార్లు ఇండు. (బృహస్పతికొడుకయిన) శంయువనువాని కిచ్చిన సుఖమును నాకొడుకునకిండు. శుభమయిన యౌషధములకధికారులారా! మూఁడు ధాతువులకును (వాతపిత్త కఫ) సుఖమును గలిగించుఁడు.

౪౦౫. త్రిరో్న అశ్వినా యజతా దివేదివే పరిత్రిధాతు పృథివీ మశాయతమ్ ।

తిస్రో నాసత్యా రథ్యా పరావత ఆత్మేవ వాతః స్వసరాణి గచ్ఛతమ్॥

ద౦॥ అశ్వినులారా! పూజనీయులగు మీరు ప్రతి దినమును మా (వేది) భూమియందు సంతతమును మూఁడు వరుసలుగాఁ బరువఁ బడిన దర్భలందు శయనింపుఁడు. ఓ రథస్వాములారా! ప్రాణవాయువులు శరీరావయవములను జేరునట్లు మూఁడు వేదులను జేరుదురుగాక. (ఐష్టిక- పాశుక-సౌమిక-అని మూఁడు.)

౪౦౬. త్రిరశ్వినా సింధుభిః సప్తమాతృభి స్త్రయ ఆహావా స్త్రేధా హవిష్కృతమ్ ।

తిస్రః పృథివీ రుపరిప్రవా దివో నాకం రక్షేథే ద్యుభి రక్తుభి ర్హితమ్॥

ద౦॥ ఏడుచోట్ల పుట్టిస్రవించు నీటితో (అభిషవము చేయఁబడెను.) మూఁడు ఆహావములలో (=సోమముంచుకొను పాత్రలు-ద్రోణకలశ- ఆధవనీయ-పూతభృతు-) మూఁడువిధములుగా హవిస్సు చేయఁబడెను. పృథివ్యాది మూఁడులోకములమీఁదను నడచుచున్న మీరు ద్యులోకమందున్నటువంటియు, పగళ్లచేతను రాత్రులచేతను స్థాపింపఁబడినట్టియు, నాదిత్యుని రక్షించుచున్నారు.

౪౦౭. క్వ౩ త్రీ చక్రా త్రివృతో రథస్య క్వ౩ త్రయో వన్ధురో యే సనీళాః ।

కదా యోగో వాజినో రాసభస్య యేన యజ్ఞం నాసత్యోపయాథః॥

ద౦॥ ఏరథముతో మాయజ్ఞసమీపమునకు వచ్చుచున్నారో; ఆమీరథమున ఓ యశ్వినులారా! మూఁడుచుట్లుగాఁజుట్టి ముక్కోణమైన నొగలు ఎక్కడనున్నదో,

మూఁడు చక్రములు మీరథమునకెక్కడనున్నవో; కూర్చుండుతావులలో నాధారముగా మూఁడు దండెలెక్కడఁగలవో; బలిష్ఠమయిన గాడిదె మీరథమునకెప్పుడు కూర్పఁబడెనో; ఇట్లుమాకెఱుఁగఁబడని రథముతో మాయజ్ఞసమీపమునకు రండు. (త్రిసికిలు= పిల్లవాళ్లు ప్రతిచోట వాడుకొనుచున్న మూఁడు చక్రాలబండివంటిదే అశ్వినులరథమట! దానికి గాడిదను పూన్తురట!)

౧౦. ఆ నాసత్యా గచ్ఛతం హూయతే హవిర్మధ్వః పిబతం మధుపేభిరాసభిః।
యువోర్హి పూర్వం సవితోషసో రథమృతాయ చిత్రం ఘృతవన్తమిష్యతి॥

తా॥ ఓ యశ్వినులారా! (ఈకర్మనిష్ఠకు) రండు. మేమిచటికిఁ బిలుచుచున్నాము. [illegible] మధురమైన హవిస్సులను [illegible] చిత్రమైన నేయిపూసిన మీరథమును సూర్యుఁడు ఉషఃకాలమునకు [illegible] ముందుకుఁ దోలునుగదా! (చక్రము తిరుగువోట ఇరుసునకు [illegible] అశ్వినులరథమునకు నేయిపూసిరని తా॥)

౧౧. ఆ నాసత్యా త్రిభిరేకాదశైరిహ దేవేభిర్యాతం మధుపేయమశ్వినా।
ప్రాయుస్తారిష్టం నీరపాంసి మృక్షతం సేధతం ద్వేషో భవతం సచాభువా॥

తా॥ ఓ యశ్వినులారా! ముప్పదిమువ్వురు దేవతలతోడను మధురమయిన సోమ[illegible] [illegible] ఈదేవయజనస్థానమునకు రండు. మాయాయుస్సును వృద్ధిసేయుఁడు. [illegible] నిర్మూలించుఁడు. మాపైనాఁడు ద్వేషించినవానిని నశింపఁజేయుఁడు. [illegible] యుండుఁడు.

౧౨. ఆనో అశ్వినా త్రివృతారథేనార్వాఞ్చంరయిం వహతం సువీరమ్।
శృణ్వన్తా వామవసే జోహవీమి వృధే చనో భవతం వాజసాతౌ॥

తా॥ అశ్వినీదేవతలారా! త్రివృతరథముతో (మూఁడేకలుగాఁ గూర్చిన నొగలుకల) మాకభిముఖులై మంచివీరులుగల (పుత్ర-భృత్య) ధనమును గలుగఁజేయుఁడు. మేము చేయుస్తుతిని వినుచు, మారక్షణమునకై (రండని) మిమ్ముఁ బిలుచుచున్నాను. మాయుద్ధమందు జయమునకు మీరు కండు. (సాయపడుఁడని తా॥)

—:-o-:—

## సూక్తము. ౩౫.

(ఋషి-హిరణ్యస్తూపుఁడు; ఛన్దస్సు - ౧. ౯: జగతీఛన్దస్సు; తక్కినవి త్రిష్టుప్; దేవత - సవితృఁడు)

౪౧౧. హ్వయామ్యగ్నిం ప్రథమం స్వస్తయే హ్వయామి మిత్రావరుణా విహావసే ।
హ్వయామి రాత్రీం జగతో నివేశనీం హ్వయామి దేవం సవితారమూతయే॥

వ॥ మాకు నాశము లేకుండుటకు మొట్టమొదట నగ్నిని బిలుచుచున్నాను. తరువాత మా రక్షణకొఱకు మిత్రావరుణులఁ బిలుచుచున్నాను. నడచు జంతువులను స్వస్థానమున నుంచునట్టి రాత్రినిఁ బిలుచుచున్నాను. రక్షణకొఱకు సవితృ (సూర్య) దేవతను బిలుచుచున్నాను.

౪౧౨. ఆకృష్ణేన రజసా వర్తమానో నివేశయన్నమృతం మర్త్యంచ ।
హిరణ్యయేన సవితా రథేనా దేవో యాతి భువనాని పశ్యన్॥

వ॥ నల్లని లోకమునుండి మాటిమాటికి వచ్చుచు దేవతలను మనుష్యులను వారివారి చోట్లనుంచుచు; లేక, ప్రాణమును, శరీరమును, వాటివాటి చోట్ల నుంచుచు, ఆసవితృదేవుఁడు సర్వలోకములను జూచుచు సువర్ణనిర్మిత రథముతో (మావద్దకు) వచ్చుచున్నాఁడు.

౪౧౩. యాతి దేవః ప్రవతా యాత్యుద్వతా యాతి శుభ్రాభ్యాం యజతో హరిభ్యామ్ ।
ఆ దేవో యాతు సవితా పరావతోఽప విశ్వా దురితా బాధమానః॥

వ॥ ప్రకాశించుచున్న సూర్యుఁడు ఆకసము దిగుడుమార్గమున నడచుచున్నాఁడు. ఎక్కుడు దారినిగూడ నడచుచున్నాఁడు. తెల్లని రెండు గుఱ్ఱములతోఁ బూజనీయుఁడగు నాదేవుఁడు దేవయజనస్థానమునకు వచ్చును. సవితృదేవుఁడు సర్వపాపముల నశింపఁజేయుచు దూరదేశమునుండి (ద్యులోకమునుండి) వచ్చుచున్నాఁడు. (ఉదయమున ఎక్కుదారి-సాయము దిగుడుదారియని తా॥)

౪౧౪. అభీవృతం కృశనైర్విశ్వరూపం హిరణ్యశమ్యం యజతో బృహన్తమ్ ।
ఆస్థాద్రథం సవితా చిత్రభానుః కృష్ణా రజాంసి తవిషీం దధానః॥

తా॥ అంతటను దిరుగునదియు, బంగారువస్తువులతో నిండినదియు, బంగారుశమ్యలు గలదియు, గొప్పదియు, నగురథమును బూజనీయుఁడును, జిత్రకిరణములు కలవాఁడును, నల్లని (చీకటికల) లోకములంగూర్చి స్వప్రకాశమును బంపునట్టి సవితృదేవుఁడు నెక్కెను. (బంగారు ఏనుగులు, గుఱ్ఱములు, బొమ్మలు రథమున నున్నవట. గుఱ్ఱము మెడకివతల నవతలను ఉండు కొయ్యలకు "శమ్యల"ని పేరు.)

ఋ. ౫. విజనాఞ్ఛ్యావాః శితిపాదో అఖ్యన్రథం హిరణ్యప్రఉగం వహన్తః ।

శశ్వద్విశః సవితు ర్దైవ్య స్యోపస్థే విశ్వా భువనాని తస్థుః॥

తా॥ శ్యావములను పేర్లుగల సూర్యాశ్వములు తెల్లని పాదములుకలవియు, బంగారు నొగలుగల రథమును మోయుచు జనులను బ్రకాశింపఁజేయుచున్నవియు, దేవతలతోఁ గూడి సూర్యుని యొక్క సమీపస్థానమునందున్నవియునై లోకములన్నింటిని బ్రకాశింపఁ జేసినవి. (శ్యావ=నల్లని.)

ఋ౧౬. తిస్రో ద్యావః సవితుర్ద్వా ఉపస్థా ఏకా యమస్య భువనే విరాషాట్ ।

ఆణిం న రథ్య మమృతాధితస్థు రిహ బ్రవీతు య ఉ తచ్చికేతత్॥

తా॥ మూఁడులోకములు గలవు. రెండు సూర్యసమీపముననున్నవి. (భూలోక స్వర్లోకములని తా॥) ఒకటి యమలోకమునకుఁ బోవువారు నడచునది (అంతరిక్షమని తా॥) రథచక్రము శీలపై నాధారపడినట్లు చంద్రనక్షత్రాదులు సూర్యునియం దాధారపడి యున్నవి. ఏమనుష్యుఁడు సూర్యస్వరూపమును దెలియునో అతఁడు విషయమును జెప్పఁగలఁడు.

ఋ౧౭. వి సుపర్ణో అంతరిక్షాణ్యఖ్య ద్గభీరవేపా అసురః సునీథః ।

క్వేదానీం సూర్యః కశ్చికేత కతమాం ద్యాం రశ్మి రస్యా తతాన॥

తా॥ యోగ్యప్రసారముగల సుపర్ణయను సూర్యరశ్మి (పదియేని టీకా నానాపాని పేరు) గంభీరమయిన కపలిశగలది, అన్నిటికిఁ బ్రాణము నిచ్చునది. చక్కని దారిని జూపించునది యై మూఁడులోకములను వ్యాపించెను. ఆసూర్యుఁడిప్పుడు (=రాత్రి) ఎక్కడనున్నాఁడో? ఇతనికిరణమెచట వ్యాపించెనో? ఎవఁడెఱుంగును?

౨౮. అష్టౌ వ్యఖ్యత్కకుభః పృథివ్యాస్త్రీధన్వ యోజనా సప్తసింధూన్ ।

హిరణ్యాక్షః సవితా దేవ ఆగా ద్దధద్రత్నా దాశుషే వార్యాణి॥

వ॥ భూమికి సంబంధించిన యెనిమిది దిక్కులను సవితృదేవుఁడు ప్రకాశింపఁ జేసెను. ప్రాణులనెచట నుంచవలసిన-వాని నచటనుంచునట్టి మూఁడులోకములను, ఏడుసముద్రములను, లేక, నదులను; ప్రకాశింపఁజేసెను. బంగారుకన్నులుగల సవితృదేవుఁడు యజమానునికొఱకు కోరిన రత్నములను బట్టుకొనుచు వచ్చుఁగాక.

౨౯. హిరణ్యపాణిః సవితా విచర్షణి రుభే ద్యావాపృథివీ అన్తరీయతే ।

అపామీవాం బాధతే వేతి సూర్య మభి కృష్ణేన రజసా ద్యామృణోతి॥

వ॥ బంగారుచేతులుగల, లేక, బంగారముచేతఁబట్టిన, బహువిధదర్శనముగల సమస్తమును జూచుచున్న సవితృదేవుఁడు ద్యావాపృథివీలోకముల రెంటిమధ్యను నడచుచున్నాఁడు. రోగాదిబాధలను జక్కఁగా శమింపఁజేయును. సూర్యుని సమీపించును. చీకటిని నశింపఁజేయునట్టి తేజస్సుతో ఆకాశమంతటను వ్యాపించెను. (ఇచట సూర్యుని వేఱుగాను సవితను వేఱుగాను జెప్పినాఁడు.)

౩౦. హిరణ్యహస్తో అసురః సునీథః సుమృళీకః స్వవాఁయా త్వర్వాఙ్ ।

అపసేధ న్రక్షసో యాతుధానా నస్థాద్దేవః ప్రతిదోషం గృణానః॥

వ॥ బంగారము హస్తమందుఁగల ప్రాణదాతయుఁ జక్కఁగా నడిపించునట్టియు, బాగుగసుఖింపఁజేయునట్టియు, ధనవంతుఁడగునట్టి సవితృదేవుఁడు ప్రతిరాత్రియు స్తుతింపఁబడిన వాఁడయి రాక్షసులను యాతుధానులను నిరాకరించుచు కర్మస్థలమున కభిముఖుఁడై వచ్చునుగాక.

౩౧. యే తే పంథాః సవితః పూర్వ్యాసో రేణవః సుకృతా అన్తరిక్షే ।

తేభిర్నో అద్య పథిభిః సుగేభీ రక్షా చనో అధిచ బ్రూహి దేవ॥

వం॥ ఓ సవితా! నీమార్గములు పూర్వసిద్ధములు, ధూళిలేనివి, అంతరిక్షమందుఁ జక్కఁగాఁ జేయఁబడినవి. సుఖముగానడవఁదగిన ఆమార్గములవెంబడి యీదినమందు వచ్చి మమ్ము రక్షింపుము. ఓ దేవా! మమ్మును (దేవతలతో) అధికులనుగాఁ జెప్పుము.

ఇట్లు ప్రథమమండలమున సప్తమానువాకము పూర్తి. శ్రీ శ్రీ శ్రీ

—:-O-:—

అనువాకము. ౮.

సూక్తము. ౩౬.

(ఋషి. ఘోరపుత్రుఁడగు కణ్వుఁడు; ఛన్దస్సు - బృహతి. దేవత - అగ్ని.)

౪౨౨. ప్రవో యహ్వం పురూణాం విశాం దేవయతీనామ్ ।

అగ్నిం సూక్తేభి ర్వచోభిరీ మహే యంసీమిదన్య ఈళతే॥

వం॥ ఇతరఋషులు ఏయగ్నిని స్తుతించిరో, (ఆగొప్పవాఁడగు నగ్నిని దేవతలను గోరు బహుమంది మనుష్యులగు మీయందనుగ్రహించుటకై నో ఋత్విగ్యజమానులారా! సూక్తిరూపములైన వాక్యములతో నధికముగాఁ బ్రార్థించుచున్నాము.

౪౨౩. జనాసో అగ్నిం దధిరే సహోవృధం హవిష్మన్తో విధేమ తే ।

సత్వంనో అద్య సుమనా ఇహావితా భవా వాజేషు సన్త్య॥

వం॥ (అనుష్ఠాతలయిన) జనులారా! బలమును వృద్ధిసేయునట్టి యగ్నినిధరించినారు. (ధరించుటయనగా నగ్నిని నిలువచేసికొనుట) హవిస్సులతోఁగూడిన మేము ఓయగ్నీ! నీకుఁ బరిచర్యచేతుము. అన్నములనిచ్చుదాతా! అగ్నీ! ఈదినమున నీకర్మయందు మమ్ముఁజూచి మంచిమనసుకలిగి రక్షించువాఁడవుకమ్ము.

౪౨౪. ప్రత్వా దూతం వృణీమహే హోతారం విశ్వవేదసమ్ ।

మహస్తే సతో విచర న్త్యర్చయో దివిస్పృశన్తి భానవః॥

వ॥ ఓ యగ్నీ! హోమముకలిగించువాఁడవు, సర్వజ్ఞుఁడవు, దేవదూతవునగునిన్నున్ విస్తరగాఁ బ్రార్థించుచున్నాము. గొప్పవాఁడవయి ప్రవర్తించు నీవెలుఁగులు వివిధముగాఁబ్రసరించుచున్నవి. నీకిరణములు ద్యులోకమునంటుచున్నవి.

౪౨౫. దేవాసస్త్వా వరుణో మిత్రో అర్యమా సందూతం ప్రత్నమింధతే!

విశ్వంసో అగ్నే జయతి త్వయా ధనం యస్తే దదాశ మర్త్యః॥

వం ఓ యగ్నీ! వరుణుఁడు, మిత్రుఁడు, అర్యముఁడు (అనుముగ్గురు) దేవతలుపురాతనుఁడగు దూతను జక్కఁగా వెలిఁగించుచున్నారు. ఏయజమానుఁడు నీకై హవిస్సులిచ్చెనో, యతఁడు నీసాహాయ్యముకల్గి సమస్తధనమును సంపాదించును.

౪౨౬. మంద్రో హోతా గృహపతి రగ్నే దూతో విశామసి।

త్వేవిశ్వా సంగతాని వ్రతా ధ్రువాయాని దేవా అకృణ్వత॥

వం॥ అగ్నీ! నీవుహర్షమునకుఁగారణమవు. దేవతలంబిలుచువాఁడవు. యజమానులగు (అనఁగా యజ్ఞములుచేయువారు) ప్రజలకుఁ బతివి, సర్వకర్మలును నీయందున్నవి. (పృథివ్యాది) దేవతలేకర్మలను జేసిరో, యవి నీయందున్నవి.

౪౨౭. త్వేఇదగ్నే సుభగే యవిష్ఠ్య విశ్వ మాహూయతే హవిః।

సత్వంనో అద్య సుమనా ఉతాపరం యక్షి దేవాన్త్సువీర్యా॥

వం॥ యౌవనవంతుఁడవగునగ్నీ! సౌభాగ్యవంతుఁడవయిన నీయందే సమస్తహవిస్సులు హోమముచేయఁబడుచున్నవి. ఆ నీవుమాయందు మంచిమనసుకలిగి యీనాఁడును అటుతర్వాతను మంచివీర్యవంతులయిన దేవతలకొఱకు యాగమొనర్పుము.

౪౨౮. తంఘేమిత్థా నమస్విన ఉపస్వరాజ మాసతే।

హోత్రాభి రగ్నిం మనుషః సమింధతే తితిర్వాంసో అతిస్రిధః॥

వ॥ ఓ యగ్నీ! నమస్కరించుచున్న (యజమానులు) స్వప్రకాశుఁడవగు అనిన్నే యీవిధముగా నుపాసించుచున్నారు. శత్రువుల జయింప యజమానులు హోత్ర లేస్తురితోఁగూడి నిన్నుదీపింపఁజేతురు.

౪౨౯. ఘ్నన్తో వృత్ర మతర న్రోదసీ అప ఉరుక్షయాయ చక్రిరే ।
భువత్కణ్వే వృషా ద్యుమ్న్యాహుతః క్రన్దదశ్వో గవిష్టిషు॥

వ॥ ఓ యగ్నీ! శత్రువులను బాధించెడు దేవతలు తమశత్రువును గెల్చిరి. స్వర్లోకభూలోకములను అంతరిక్షమును ప్రాణుల నివాసమునకు విశాలముగునట్లు చేసిరి. కణ్వుఁడనుఋషికిఁ గోర్కెలనొసంగితివి. ధనముగలవాఁడవు. హోమము కలవాఁడవు. గోవిషయమైన యుద్ధములందు ధ్వనించునట్టి గుఱ్ఱమువలెఁ గోర్కెల నొసంగుము.

౪౩౦. సంసీదస్వ మహాఁ అసి శోచస్వ దేవవీతమః ।
విధూమమగ్నే అరుషం మియేధ్యసృజ ప్రశస్త దర్శతమ్॥

వ॥ ఓ యగ్నీ! దర్భలమీఁదఁ గూర్చుండుము. గుణాధికుఁడవు. మిక్కిలిగా దేవతలం గోరుచు వెలుంగుము. ఓ మేధాశాలీ! మహాత్మా! చూడఁదగి ప్రసరించు ధూమము విడువుము.

౪౩౧. యంత్వా దేవాసోమ నవేదధురిహయజిష్ఠంహవ్యవాహన ॥
యంకణ్వో మేధ్యాతిథి ర్ధనస్పృతంయం వృషాయ ముపస్తుతః॥

వ॥ హవిస్సును మోయునట్టి ఓ యగ్నీ! మనుచక్రవర్తిననుగ్రహించుటకు దేవతలు మిక్కిలిపూజ్యుఁడవయిన యేనిన్ను ఈదేవయజనస్థానమున ధరించిరో, పవిత్రమయిన యతిథులతోఁగూడ కణ్వుఁడేనిన్ను ధనమిచ్చువానింగాఁ జేసి ధరించెనో, ఇంద్రుఁడే నిన్ను ధరించెనో, ఇతర స్తవకర్తలును ధరించిరో ఆ నీవు దర్భలమీఁదఁ గూర్చుండుమని పూర్వాన్వయము (ధరించు=సంగ్రహించు).

౪౩౨. యమగ్నిం మేధ్యాతిథిః కణ్వ ఈధ ఋతాదధి ।

తస్య ప్రేషో దీదియు స్తమిమా ఋచ స్తమగ్నిం వర్ధయామసి॥

దం॥ ఏయగ్నిని మేధ్యాతిథినాఁగు కణ్వుఁడు సూర్యునిలోనుండి తెచ్చిమండించెనో; ఆయగ్నికిరణములు మిక్కిలి ప్రకాశించుచున్నవి. ఆయగ్నిని యీ మా ఋక్కులు వృద్ధిపఱచుచున్నవి. మేమును వృద్ధిపొందుచున్నాము.

౪౩౩. రాయస్పూర్ధి స్వధావో స్తిహి తేగ్నే దేవే ష్వాప్యమ్ ।

త్వం వాజస్య శ్రుత్యస్య రాజసి సనో మృళ మహాం అసి॥

దం॥ అన్నవంతుఁడవగునగ్నీ! ధనములిమ్ము. అగ్నీ! దేవతలందరికొనిరాఁగలంత స్నేహము (వారితో) నీకుఁగలదుకదా! మెచ్చుకొనఁదగిన యన్నమునకీశ్వరుఁడవు. గుణములచేత నధికుఁడవు. మమ్ములను సుఖింపఁజేయుము.

౪౩౪. ఊర్ధ్వఊషుణ ఊతయే తిష్ఠా దేవోన సవితా ।

ఊర్ధ్వోవాజస్య సనితా యదంజిభి ర్వాఘద్భి ర్విహ్వయామహే॥

దం॥ ఓ యూపస్తంభమా! మారక్షణకొఱకు సూర్యుఁడెంతయున్నతుఁడో, యట్లే యున్నతమవుకమ్ము. అన్నమిచ్చువాఁడవుకాఁగలవు. యూపమునకు నేయి పూయుచున్న ఋత్విజులతోఁగూడ నిన్నుఁ బిలుచుచున్నాము. (యూపము=యజ్ఞపశువునుఁ గట్టుస్తంభము.)

౪౩౫. ఊర్ధ్వోనః పాహ్యంహసో నికేతునా విశ్వం సమత్రిణం దహ ।

కృధీన ఊర్ధ్వా న్చరథాయ జీవసే విదా దేవేషు నో దువః ।

దం॥ ఓ యూపస్తంభమా! ఉన్నతమైనదానవై మమ్ములను జ్ఞానమిచ్చి పాపమునుండి తొలఁగించిరక్షించుము. సమస్తమును దినివేయునట్టి (రాక్షసుని) దహించుము. లోకములోఁ దిరుగుటకు జీవించుటకు మమ్మునున్నతులఁజేయుము. హవీరూపధనమును దేవతలకుఁ బొందించుము.

౨౩౬. పాహినో అగ్నే రక్షసః పాహి ధూర్తే రరావ్ణః

పాహి రీషత ఉతవా జిఘాంసతో బృహద్భానో యవిష్ఠ్య॥

వం॥ పడుచువాఁడవగునగ్నీ! గొప్పకిరణములవాఁడా! ఇవ్వవలసిన ధనమివ్వక మమ్ము బాధించు వారలనుండియు; రాక్షసులనుండియు; క్రూరజంతువులనుండియు, శత్రువులనుండియు, రక్షింపుము.

౨౩౭. ఘనేవ విష్వగ్విజ హ్యరావ్ణ స్తపుర్జంభ యో అస్మధ్రుక్ ।

యో మర్త్యః శిశీతే అత్యక్తుభి ర్మానః సరిపు రీశత॥

వం॥ తపింపఁజేయు కిరణములుకలయగ్నీ! ఇవ్వవలసిన ధనమివ్వక బాధపెట్టు వారిని, రాళ్లతోఁ గట్టెలతోఁ గుండలు బ్రద్దలుకొట్టినట్లు; కొట్టి చంపుము. మాకు ద్రోహముచేయునట్టి యాయుధములతోఁ గొట్టవచ్చినట్టి యితర మనుష్యశత్రువులు మాతోఁ జాలకుందురుగాక.

౨౩౮. అగ్నిర్వవ్నే సువీర్య మగ్నిః కణ్వాయ సౌభగమ్ ।

అగ్నిః ప్రావన్మిత్రోత మేధ్యాతిథి మగ్నిః సాతా ఉపస్తుతమ్॥

వం॥ అగ్నిదేవుఁడు మంచివీర్యవంతమైనయిన ధనము కొఱకు యాచింపఁబడెను. కణ్వమహర్షికతఁడు మంచిభాగ్యమునిచ్చెను. మామిత్రులను రక్షించెను. ఆతఁడు మేధాతిథిని స్తుతింప నితరయజమానుని ధనాదులనిచ్చి రక్షించెను.

౨౩౯. అగ్నినా తుర్వశం యదుం పరావత ఉగ్రాదేవం హవామహే ।

అగ్నిర్నయన్న వవాస్త్వం బృహద్రథంతుర్వీతిం దస్యవే సహః॥

వం॥ అగ్నితోఁ గలిసియున్న తుర్వశుని, యదువును, ఉగ్రదేవుని (వీరురాజస్థులు) దూరదేశమునుండి పిలుచుచున్నాము. శత్రువుల నోడించునట్టి ఆయగ్ని నవవాస్త్వుని, బృహద్రథుని, తుర్వీతిని (రాజస్థలను) ఇచటికిఁ దనికొనివచ్చుగాక.

౪౪౦. నిత్వామగ్నే మనుర్దధే జ్యోతిర్జనాయ శశ్వతే ।

దీదేథ కణ్వ ఋతజాత ఉక్షితో యం నమస్యంతి కృష్టయః॥

వ॥ ఓయగ్నీ! నిన్ను బహుజనులకొఱకు (ప్రజాపతియగు) మనువుస్థాపించెను. యజ్ఞములకొఱకుఁ బుట్టినవాఁడవయి హవిస్సులతోఁ దృప్తినొందింపఁబడి కణ్వుని దగ్గఱఁ బ్రకాశించితివి. మనుష్యులునీకు నమస్కరింతురు.

౪౪౧. త్వేషాసో అగ్నే రమవంతో అర్చయో భీమాసో న ప్రతీతయే ।

రక్షస్వినః సదమి ద్యాతుమావతో విశ్వం సమత్రిణం దహ॥

వ॥ అగ్నిజ్వాలలు ప్రకాశించుచు బలవంతములై భయంకరములై తెలిసికొన శక్యములుకాకయున్నవి. అగ్నీ! బలవంతులయిన యసురులను ఎల్లప్పుడును బాగుగ భస్మముచేయుము. మమ్ముఁ బాధించు శత్రువులనందఱిని రూపుమాపుము.

---

## సూక్తము. ౩౭.

(ఋషి - ఘోరపుత్రుఁడగు కణ్వుఁడు; ఛన్దస్సు - గాయత్రి, దేవత - మరుత్తు)

౪౪౨. క్రీళం వః శర్ధో మారుత మనర్వాణం రథేశుభమ్ । కణ్వా అభి ప్రగాయత॥

వ॥ ఓ కణ్వవంశీయులారా! లేక, ఋత్విజులారా! విహరించు స్వభావముగల్గి శత్రువులు లేక రథముమీఁదఁ బ్రకాశించునట్టి బలముమీకుఁగల్గుటకై మరుద్గణమును బాగుగ స్తుతింపుడు.

౪౪౩. యే పృషతీభి రృష్టిభిః సాకం వాశీభి రంజిభిః । అజాయన్త స్వభానవః॥

వ॥ ఏమరుత్తులు పొడలుగల దుప్పులమీఁద ఆయుధములతో సింహనాదములు సేయుచు నలంకారవంతులై తమకాంతులతోఁగూడి ఉద్భవించిరో ఆమరుత్తుల స్తుతింపుడని పూర్వాన్వయము.

౪౨౪. ఇహేవ శ్రుణ్వ ఏషాం కశా హస్తేషు యద్వదాన్ । నియామఞ్చిత్ర మృంజతే॥

దం॥ ఈ మరుత్తుల చేతులలోనున్న కొరడాలు ఏధ్వనిని జేయుచున్నవో ఆధ్వని నిచ్చటనుండియే వినుచున్నాను. ఆధ్వని యుద్ధములలో ననేకవిధముల శౌర్యము నలంకరించును.

౪౪౫. ప్రవః శర్ధాయ ఘృష్వయే త్వేషద్యుమ్నాయ శుష్మిణే ।

దేవత్తం బ్రహ్మగాయత॥

దం॥ ఋత్విజులారా! మీకు సంబంధించినవారును నణ్వఁజాలని స్వభావముకల వారును, శత్రువులను రాసివేయువారును, బలవంతులునగు మరుత్తులను దేవతలచేత నివ్వఁబడునన్నముఁగోరి స్తుతింపుఁడు.

౪౪౬. ప్రశంసా గోష్వఘ్న్యం క్రీళం యచ్ఛర్ధో మారుతమ్ । జంభే రసస్య వావృధే॥

దం॥ గోవులయందున్నట్టి (పృశ్ని మొదలగు గోవులు మరుత్తుల తల్లులట!) ఎదుటి వారికి లొంగనట్టి, విహారముగలట్టి, శత్రువులఁ దిరస్కరించునట్టి మరుత్సంబంధమయిన తేజస్సును ఓ ఋత్విగ్బృందమా! స్తుతింపుము. (గోక్షీరాది) రసముయొక్క తేజస్సు ఉదరమందు వృద్ధినందినది.

౪౪౭. కోవో వర్షిష్ఠ ఆనరో దివశ్చగ్మశ్చ ధూతయః । యత్సీమన్తం నధూనుథ॥

దం॥ ద్యులోక భూలోకములంగూడఁ గదలించుచుఁ గానిపోవునట్టి యో మరుత్తులారా! వృక్షాగ్రమునుంబోలె సర్వమును గదలించుచున్నారుగదా! మీలో బలవంతు లెవరు?

౪౪౮. నివో యామాయ మానుషో దధ్ర ఉగ్రాయ మన్యవే । జిహీత పర్వతో గిరిః॥

దం॥ మరుత్తులారా! తీవ్రమయిన పట్టుదలగలిగిన మీ వేగమునకు గృహస్థుఁడు దృఢమగు స్తంభములను నిలుపుకొన్నెను. ఏమంటే అనేక శిఖరములుగల కొండ కూడఁ గదలిపోవుచున్నది.

౪౪౯. యేషామజ్మేషు పృథివీ జుజుర్వాఁ ఇవ విశ్పతిః । భియా యామేషు రేజతే॥

వం॥ ఏ మీ గమనములు గవలించుచుండఁగా భూమి భయముతో; యుద్ధము లలో ముసలిరాజువలె; వణంకును.

౪౫౦. స్థిరంహి జానమేషాం వయో మాతుర్నిరేతవే । యత్సీమను ద్వితాశవః॥

వం॥ మరుత్తులారా! మీబలము ఎందుచేత భూమ్యాకాశముల విభజించుకొని నిండియున్నదో, అందుచేత మీ జన్మస్థానమగు నాకాశము స్థిరమయినది. మీ తల్లి యగు నాకాశమునఁ బక్షులెగురుచున్నవి.

౪౫౧. ఉదు త్యే సూనవో గిరః కాష్ఠా అజ్మేష్వత్నత । వాశ్రా అభిజ్ఞు యాతవే॥

వం॥ మాటలను బుట్టించు వాయువులు వీఁచునపుడు ఉదకములను మిక్కిలి చెదర గొట్టెను. హంభాధ్వనులుచేయు గోవులను కాళ్లెగురవేసుకొని పరుగెత్తునట్లుచేసెను.

౪౫౨. త్యంచిద్ఘా దీర్ఘం పృథుంమిహోనపాతమమృధ్రమ్। ప్రచ్యావయన్తి యామభిః॥

వం॥ పొడవై విశాలమయిన జలమును గ్రిందఁబడకుండఁ బట్టి యితరులకు లొంగని మేఘమును మరుత్తులు స్వకీయగమనముచేతఁ బరుగెత్తించుచున్నారు.

౪౫౩. మరుతో యద్ధవోబలం జనాఁ అచుచ్యవీతన । గిరీఁరచుచ్యవీతన॥

వం॥ ఓ మరుత్తులారా! మీకుబలమున్నది కనుక జనులను దమతమవ్యాపారము లలోఁ బ్రేరించుడు. అట్లేమేఘములను బ్రేరించుడు.

౪౫౪. యద్ధయాన్తి మరుతః సంహ బ్రువతే ధ్వన్నా । శృణోతికశ్చిదేషామ్॥

వం॥ ఎపుడు వాయువులు వీఁచుచుండునో అపుడు మార్గమంతటను గలిసిధ్వనించు చున్నవి. వీఁటిధ్వని నెవరోవిందురు.

౪౫౫. ప్రయాతశీభమాశుభిః సన్తికణ్వేషు వోదువః । తత్రోషు మాదయాధ్వై॥

వం॥ మరుత్తులారా! వేగముగల్గిన (రథముమీఁద) శీఘ్రము బయలుదేరుఁడు. మేధావంతులగు (యజమానులందు) మీపరిచర్యలుకలవు. ఆసేవకులను దృప్తి నొందించుఁడు.

౪౫౬. అస్తిహిష్మా మదాయవః స్మసిష్మావయమేషామ్ । విశ్వంచిదాయుర్జీవసే॥

వం॥ ఓ మరుత్తులారా! మీతృప్తికి (మేమిచ్చిన హవిస్సు) ఉన్నదికదా! మీకు మేము భృత్యులమయితిమికదా! జీవించుటకు సంపూర్ణాయువును ఇండు.

—:-o-:—

సూక్తము. ౩౮.

(ఋషి - ఘోరపుత్రుఁడగు కణ్వుఁడు; ఛన్దస్సు - గాయత్రి; దేవత - మరుత్తులు.)

౪౫౭. కద్ధనూనంకధప్రియః పితాపుత్రంనహస్తయోః । దధిధ్వేవృక్తబర్హిషః॥

వం॥ ఓ మరుత్తులారా! స్తుతిప్రియులును వర్భలను (గూండ) గోయువారునగుమీరు నిశ్చితముగా మమ్ము మీచేతులలో నెపుడు; తండ్రికొమారుని ధరించినట్లు; ధరింతురో?

౪౫౮. క్వనూనంకద్వో అర్థంగన్తాదివోనపృథివ్యాః । క్వవోగావోనరణ్యన్తి॥

వం॥ ఓ మరుత్తులారా! నిశ్చితముగా మీరెక్కడనున్నారు? మీరెపుడువత్తురు? ద్యులోకమునుండిరండు. భూలోకమునుండి రావద్దు. యజమానులు స్తుతులను గోవులు ధ్వనించునట్లు ధ్వనించుచున్నారు.

౪౫౯. క్వవః సుమ్నా నవ్యాంసి మరుతః క్వసువితా । క్వోవిశ్వాని సౌభగా॥

వం॥ మరుత్తులారా! మీయొక్క సరిక్రొత్తలగు సుమ్నములు (ప్రజా పశురూప ధనములని తా॥) ఎచటనున్నవి? సంపాదింపఁదగిన సువితలు (మణి ముక్తాదులు) ఎక్కడనున్నవి? సమస్త సౌభగములు (గజాశ్వాదులు) ఎచటగలవు? వాటిఅన్నింటి తోనురండు.

౪౯౦. యద్యూయం పృశ్ని మాతరో మర్తాసః స్యాతన ! స్తోతావో అమృతః స్యాత్॥

వ॥ పృశ్నిపుత్రులారా! విచారింపఁగా మీరు మర్త్యులే (చావుగలవారని తా॥) అయినను మిమ్ము స్తుతించినవాఁడమృతుఁడగును.

౪౯౧. మావో మృగోనయ వసే జరితా భూదజోష్యః । పథాయ మస్యగాదుప॥

వ॥ మరుత్తులారా! మిమ్ము స్తుతించువాఁడు గడ్డిని మృగము వదలలేనట్లు మిమ్ము వదలలేకుండ నుండునుగాక. వాఁడు యమునిత్రోవను బోకుండుఁగాక,

౪౯౨. మోషుణః పరాపరానిరృతిర్దుర్హణా వధీత్ । పదీష్ట తృష్ణయా సహ॥

వ॥ మరుత్తులారా! గొప్పదియు నెవ్వరు నెదిరింపఁజాలనిది యగు నిర్‌ృతి యను రాక్షసి మమ్ము బాధించునాశతో నశించుఁగాక. మమ్ములను జంపకుండుఁగాక.

౪౯౩. సత్యం త్వేషా అమవన్తో ధన్వఞ్చి దారుద్రియాసః । మిహం కృణ్వన్త్యవాతామ్

వ॥ ప్రకాశించువారును, బలవంతులును, రుద్రునిచేఁ బాలింపఁబడినవారునగు మరుత్తులు ఎడారిలోఁగూడ సర్వత్రవాయువులేని వర్షమును గలిగించుచున్నారు. ఇది సత్యము.

౪౯౪. వాశ్రేవ విద్యున్మిమాతివత్సం నమాతాసిషక్తి । యదేషాం వృష్టిరసర్జి॥

వ॥ పాలుచేపుచు నఱచునట్టి గోవువలె విద్యుత్తు ధ్వనిచేయుచున్నది. తల్లి దూడను తడిపినట్లు తడుపుచున్నది. ఈ మరుత్తులవర్షము గర్జనతోఁగూడి మెఱుపు మెఱయునపుడే కురియును.

౪౯౫. దివాచిత్తమః కృణ్వన్తి పర్జన్యేనో దవాహేన । యత్పృథివీం వ్యున్దన్తి॥

వ॥ మరుత్తులారా! ఉదకమును మోయుచున్న మేఘముచేత మీరు పగలుఁ గూడఁ జీఁకటిని గలిగించుచున్నారు. అపుడు భూమిని దడుపుచున్నారు.

౪౯౬. అధస్వనాన్మరుతాం విశ్వమాసద్మ పార్థివమ్ । అరేజన్త ప్రమానుషాః॥

వ॥ మరుత్తుల ధ్వనితరువాత (గర్జనానంతరమని) పృథివిలోనున్న గృహములన్నియుఁ గదలును. మనుష్యులుకూడ మిగులవణంకుదురు.

౪౬౭. మరుతో వీళుపాణిభిశ్చిత్రా రోధస్వతీరను। యాతేమఖిద్రయామభిః॥

వ॥ మరుత్తులారా! మీరు దృఢహస్తములతో ఒడ్డుగల నానావిధములగు నదులంగూర్చి, యెడతెగని గమనములతోఁ దప్పక చేరుదురుగాక.

౪౬౮. స్థిరావః సన్తునేమయోరథా అశ్వాసఏషామ్। సుసంస్కృతా అభీశవః॥

వ॥ మరుత్తులారా! మీరథచక్రములయంచులు దృఢములై యుండుఁగాక. రథములు అశ్వములంగూడి స్థిరములై యుండుంగాక. కళ్లెములు సరిగా సవరింపఁబడుఁగాక.

౪౬౯. అచ్ఛావదాత నాగిరాజరాయై బ్రహ్మణస్పతిమ్। అగ్నిం మిత్రం నదర్శతమ్॥

వ॥ ఋత్విజులారా! విస్తరించిన వాక్కుచేత రక్షితమయిన మరుద్గణమును, అగ్నిని, దర్శనీయుఁడగు మిత్రుని, స్తుతింపుఁడు.

౪౭౦. మిమీహిశ్లోకమాస్యే పర్జన్యఇవతతనః। గాయగాయత్రముక్థ్యమ్॥

వ॥ ఋత్విక్సమూహమా! మీనోట స్తుతిని నిర్మింపుఁడు. ఆశ్లోకమును మేఘుఁడు వర్షమును విస్తరించునట్లు మాకు విస్తరింపుఁడు. శస్త్రములకు (సోమమంత్రముల) పనికివచ్చిన గాయత్రి ఛందస్సును గానము సేయుఁడు.

౪౭౧. వన్దస్వ మారుతం గణం త్వేషం పనస్యుమర్కిణమ్। అస్మేవృద్ధా అసన్నిహ॥

వ॥ ఋత్విక్సమూహమా! దీపించుచున్నదియు, స్తవనీయమయినదియుఁ, బూజనీయమయినదియు, నగు మరుద్గణమును నమస్కరించుఁడు. మా యీ కర్మయందు మరుత్తులును వృద్ధినొందుదురుగాక.

—:-o-:—

## సూక్తము ౩౯.

(ఋషి - ఘోరపుత్రుఁడగు కణ్వుఁడు : దేవత - మరుత్తులు : ఛందస్సు - బృహతి)

౪౨౨. ప్రయదిత్థా పరావతః శోచిర్న మానమస్యథ ।
కస్య క్రత్వా మరుతః కస్య వర్పసా కం యాథ కం హ ధూతయః ॥

దం॥ (అన్నిటిని) కదలించు స్వభావముగల మరుత్తులారా! తలంచుకొందగిన మీ బలమును దూరమగు నీ యంతరిక్షమునుండి సూర్య తేజస్సువలె నెప్పుడు పడవేయుదురో? అపుడు మీరే యజమానుని క్రతువులోనుందురో? ఏ యజమానుని స్తవమును విందురో? ఎవని దేవయజనస్థానమునకుం బోవుదురో!

౪౨౩. స్థిరా వః సన్త్వాయుధా పరాణుదే వీళూ ఉత ప్రతిష్కభే ।
యుష్మాకమస్తు తవిషీ పనీయసీ మా మర్త్యస్య మాయినః ॥

దం॥ ఓ మరుత్తులారా! మీ యాయుధములు శత్రువుల సంహరించుటకు స్థిరములగుఁగాక. మఱియు శత్రువుల ప్రతిబంధించుటకు దృఢములగుఁగాక. మీ బలము మిక్కిలి స్తవనీయమగుఁగాక. మాయందుఁ గపటముఁ జూపిన మనుష్యునకు బలము లేకుండుఁ గాక.

౪౨౪. పరా హ యత్స్థిరం హథ నరో వర్తయథా గురు ।
వి యాథన వనినః పృథివ్యా వ్యాశాః పర్వతానామ్ ॥

దం॥ (ప్రతివస్తువును) మోసికొనిపోవు స్వభావముగల మరుత్తులారా! ఎప్పుడు స్థిరమయిన (చెట్లు మొదలగువాటిని) విరచివేయుదురో; భారమయిన వాటిని విసరివేతురో; అపుడు భూమిమీఁదనున్న వృక్షములను పర్వతపార్శ్వ భాగములను సందుచేసుకొని మధ్యనుండి గమనించుఁడు. (అనఁగాఁ ద్రోసివేయవద్దని తా॥)

౪౨౫. నహి వః శత్రుర్వివిదే అధి ద్యవి న భూమ్యాం రిశాదసః ।
యుష్మాకమస్తు తవిషీ తనా యుజా రుద్రాసో నూ చిదాధృషే ॥

దం॥ శత్రుహింసకులగు ఓ మరుత్తులారా! ద్యులోకముమీఁదనుగాని భూమిమీఁదనుగాని మీకు శత్రువుండుట తెలియరాదు. రుద్రపుత్రులారా! మీయైకమత్యము చేత మీబలము విస్తరించునదై యుండుఁగాక. మీబలము శీఘ్రముగా శత్రువుల నణంచుటకగుఁగాక.

౪౭౬. ప్రవేపయన్తి పర్వతాన్వివించన్తి వనస్పతీన్ ।
ప్రో ఆరత మరుతో దుర్మదా ఇవ దేవాసః సర్వయా విశా॥

దం॥ పర్వతములను మరుత్తులు బాగుగఁ గదలింతురు. వనస్పతులను (పుష్పములేకనే కాచునట్టి మఱ్ఱి, మేడి, జువ్విరావి, మొ॥) ఒకదాని నొకటికలియకుండఁ జేయుదురు. మరుద్దేవతలారా! సర్వమనుష్యులతోఁగూడి మీరు గర్వపోతులవలె సర్వత్ర ఘుష్టమువచ్చినట్లు తిరుగుఁడు.

౪౭౭. ఉపో రథేషు పృషతీరయుగ్ధ్వం ప్రష్టిర్వహతి రోహితః ।
ఆ వో యామాయ పృథివీ చిదశ్రోద బీభయన్త మానుషాః॥

దం॥ మరుత్తులారా! రథములందు ఆడదుప్పులను గూర్చినారు. మీఁడుగుఱ్ఱముల కుపయోగించు వాఁడియు ఎఱ్ఱని మగదుప్పియు (రథము) నీడ్చును. అంతరిక్షము మీగమనము నంగీకరించుచున్నది. మనుష్యులు (తాముభయపుంది) మనోసులను భయపెట్టుచున్నారు.

౪౭౮. ఆ వో మక్షూ తనాయ కం రుద్రా అవో వృణీమహే ।
గన్తా నూనం నోఽవసా యథా పురేత్థా కణ్వాయ బిభ్యుషే॥

దం॥ రుద్రపుత్రులారా! మాపుత్రులకొఱకు మీరక్షసంతతను శీఘ్రముగాఁ గోరుచున్నాము. పూర్వకాలమందు మారక్షణకొఱకు నెట్లువచ్చితిరో, భయపడిన యజమానుని కొఱకు నట్లేరండు. (కణ్వ=బుద్ధిశాలి.)

౪౭౯. యుష్మేషితో మరుతో మర్త్యేషిత ఆయోనో అభ్వ ఈషతే ।
విత్తంయుయోతశవసా వ్యోజసావియుష్మాకాభిరూతిభిః॥

దం॥ మరుత్తులారా! మీచేతనో మారకులగు నితరులచేతనో ప్రేరింపఁబడి యేశత్రువు మామీఁదఁబడుచున్నాఁడో వానికన్నములేకుండఁ జేయుఁడు. బలము లేకుండఁ జేయుఁడు. మీరక్షణలువానికి లేకుండఁ జేయుఁడు.

౪౮౦. అసామిహిప్రయజ్యవః కణ్వందద ప్రచేతసః ।
అసామిభిర్మరుతఆన ఊతిభిర్గంతా వృష్టింనవిద్యుతః॥

దం॥ పూర్తిగా సంపూర్ణముగా యజింపదగినవారును, అధిక జ్ఞానముగలవారునగు నో మరుత్తులారా! యజమానుని బోషించుచున్నారుకదా! మెఱుపులు వర్షమున కభిముఖములయినట్లు సంపూర్ణ రక్షణలతో మా కభిముఖులుకండు.

౪౮౧. అసామ్యోజోబిభృథా సుదానవో సామిధూతయః శవః ।
ఋషిద్విషే మరుతః పరిమన్యవ ఇషుం నసృజతద్విషమ్॥

దం॥ మంచిదాతలగు మరుత్తులారా! సంపూర్ణబలము ధరించుచున్నారు. కదలించు వారలారా! సంపూర్ణబలమును గోపమునుగల్గి ఋషులద్వేషించువానిమీదః బాణమువలెఁ జంపునట్టి యాయుధమును విసరుఁడు.

—:-o-:—

## సూక్తము. ౪౦.

(ఋషి - కణ్వుఁడు. దేవత - బ్రాహ్మణస్పతి ఛందస్సు - బృహతి.)

౪౮౨. ఉత్తిష్ఠబ్రహ్మణస్పతే దేవయన్తస్త్వేమహే ।
ఉపప్రయంతు మరుతః సుదానవ ఇంద్రప్రాశూర్భవాసచా॥

దం॥ బ్రహ్మణస్పతీ! లెమ్ము. దేవతలను గోరుచున్న మేము పిలుచుచున్నాము. మంచిదాతలగు మరుత్తులారా! సమీపమునకురండు. ఇంద్రా! నీవు బ్రహ్మణస్పతితో సోమపానము సేయుము.

౮౧౩. త్వామిద్ధి సహసస్పుత్ర మర్త్య ఉపబ్రూతే ధనేహితే ।

సువీర్యం మరుత ఆ స్వశ్వ్యం దధీత యోవ ఆచకే॥

వం॥ బలమును వృద్ధిసేయు బ్రహ్మణస్పతీ! శత్రువులందున్న ధనమునిమిత్తము మనుష్యుఁడు సమీపమున నిన్నే స్తుతించుచున్నాఁడుగదా! మరుత్తులారా! ఎవఁడు మిమ్ములను స్తుతించుచున్నాఁడో, వాఁడు మంచిగుఱ్ఱములుగల, మంచిపరాక్రమము గలధనమును ధరించును.

౮౧౪. ప్రైతు బ్రహ్మణస్పతిః ప్రదేవ్యేతు సూనృతా ।

అచ్ఛా వీరం నర్యం పఙ్క్తిరాధసం దేవా యజ్ఞం నయంతునః

వం॥ బ్రహ్మణస్పతి మమ్ము సమీపించుఁగాక. సత్యప్రియుఁయగు వాగ్దేవి మమ్ముఁ బొందునుగాక. వీర్యవంతమును, నరులకు హితమును, పంక్తికి (భోజనములకు) సమృద్ధము, నగు యజ్ఞమున కభిముఖముగా దేవతలు మమ్ముఁ గొనిపోవుదురుగాక.

౮౧౫. యో వాఘతే దదాతి సూనరం వసు సధత్తే అక్షితి శ్రవః ।

తస్మా ఇళాం సువీరా మాయజామహే సుప్రతూర్తి మనేహసమ్॥

వం॥ ఏ యజమానుఁడు ఋత్విజునికొఱకుఁ జక్కఁగా నివ్వఁదగిన ధనమునిచ్చునో ఆయజమానుఁడక్షయమైన యన్నమును బొందును. మంచివీరులనిచ్చునది, శత్రువుల బాగుగహింసించునది, ఇతరులకు లొంగనిది యగు నిళాదేవి (మనుపుత్రి)ని ఆ యజమానునికొఱకుఁ బూజించుచున్నాము (ఋత్విజులమని తా॥)

౮౧౬. ప్రనూనం బ్రహ్మణస్పతి ర్మంత్రం వదత్యుక్థ్యమ్ ।

యస్మిన్నింద్రో వరుణో మిత్రో అర్యమా దేవా ఓకాంసిచక్రిరే॥

వం॥ ఏమన్త్రమందు ఇంద్ర, వరుణ, మిత్ర, అర్యమ దేవతలు నివాసమొనరించిరో ఆ శస్త్రయోగ్యమగు ఉక్థ్య (సామవేద) మంత్రమును బ్రహ్మణస్పతి (హోతవాక్కున నిల్చి) అవశ్యము ఉచ్చరించుఁగాక.

౪౮౭. తమిద్వోచేమా విదథేషు శంభువం మంత్రం దేవా అనేహసమ్।

ఇమాంచ వాచం ప్రతిహర్యథా నరో విశ్వేద్వామా వో అశ్నవత్॥

దం॥ బ్రహ్మణస్పత్యాది దేవతలారా! సుఖము నుగలిగించునది నిర్దుష్టమును అగు నామంత్రమును యజ్ఞములందుఁ బఠింతుము. నాయకులగు దేవతలారా! మీరు కోరితిరేని కోరఁదగిన యీసమస్త మంత్రములును మిమ్ముఁ జేరును.

౪౮౮. కో దేవయన్తమశ్నవజ్జనం కో వృక్తబర్హిషమ్।

ప్రప్ర దాశ్వాన్పస్త్యాభిరస్థితాన్తర్వావత్క్షయం దధే॥

దం॥ దేవతలను గోరుచున్నజనుని (బ్రహ్మణస్పతికంటె నితరుఁడు) ఎవఁడు పొందఁ గలఁడు ? అట్లే, దర్భలనుకోసియున్న యజమానుని ఏయితరదేవుఁడు పొందఁగలఁడు? హవిర్దాతయగువాఁడు మనుష్యులతో (ఋత్విజులతో) దేవయజనస్థానమునకు బయలు దేరెను. అతఁడు పుత్రపౌత్రాదులుగల యంతర్గృహము కలవాఁడగును.

౪౮౯. ఉప క్షత్రం పృఞ్చీత హన్తి రాజభిర్భయే చిత్సుక్షితిం దధే।

నాస్య వర్తా న తరుతా మహాధనే నార్భే అస్తి వజ్రిణః॥

దం॥ (బ్రహ్మణస్పతి) బలమును దనయందు ధరించి వరుణాది దేవతలతోఁగూడి శత్రువులఁజంపును. భయముగలిగినపుడునుంచి ధైర్యమునిచ్చును. వజ్రాద్యాయుధములు గల యతఁడుతప్ప నితరులెవ్వరు యుద్ధములందుఁ బ్రవర్తింపఁజేయువారుగలరు? గొప్పయుద్ధమందుగాని స్వల్పయుద్ధమందుఁగాని నతని నతిక్రమించువాఁడెవ్వఁడును లేఁడు.

—:-o-:—

## సూక్తము. ౪౧.

(ఋషి - ఘోరపుత్రుఁడగు కణ్వుఁడు; దేవత - ౧, ౨, ౩-కి వరుణుఁడు, అర్యముఁడు మిత్రుడు; ౪, ౫, ౬ ద్వాదశాదిత్యులు; ౭, ౮, ౯, వరుణుఁడు, అర్యముఁడు, మిత్రుఁడు; ఛందస్సు - గాయత్రి)

౪౯౦. యం రక్షన్తి ప్రచేతసో వరుణో మిత్రో అర్యమా। నూచిత్స దభ్యతే జనః॥

వం॥ అధిక జ్ఞానవంతులైన వరుణమిత్రార్యములు ఎవనిని రక్షించుచున్నారో యతఁడు శీఘ్రముగానే శత్రువుల నోడించును.

౮౯౧. యం బాహుతేవ పిప్రతి పాంతి మర్త్యం రిషః। అరిష్టః సర్వ ఏధతే॥

వం॥ వరుణాదులు తమ బాహులవలె ఏయజమానునకు ధనములను ఇత్తురో (తనచేతిలోని ధనము ఒకరి అపేక్షలేకుండ నుపయోగించుకొన్నట్లని తా॥) ఏయజమానుని శత్రువులనుండి కాపాడుదురో ఆయజమానులందరును ఎవరిచేతను హింసింపఁబడక వృద్ధినందుదురు.

౮౯౨. వి దుర్గా విద్విషః పురో ఘ్నంతి రాజాన ఏషామ్। నయంతి దురితా తిరః॥

వం॥ వరుణాదులు ఈయజమానులయెదటఁ జొరరాని (శత్రునగరమున) నశింపఁజేతురు. శత్రువులంగూడ నశింపఁజేతురు. పాపములను నశింపఁజేతురు.

౮౯౩. సుగః పంథా అనృక్షర ఆదిత్యాస ఋతం యతే। నాత్రావఖాదో అస్తివః॥

వం॥ ఆదిత్యులారా! యజ్ఞమునకు వచ్చుచున్న మీమార్గము సుఖముగా నడువఁదగినది, ముళ్లుమొదలగునవి లేనిదియగును. ఈకర్మయందు మీకు అసహ్యమయిన (తినరాని) హవిస్సులేదు.

౮౯౪. యం యజ్ఞం నయథా నర ఆదిత్యా ఋజునా పథా। ప్రవః స ధీతయే నశత్॥

వం॥ నాయకులైన యాదిత్యులారా! ఏయజ్ఞమును తిన్ననిదారిని మీరు పూర్తిగా నడిపింతురో యాయజ్ఞము మీపానముకొఱకగునుగాక.

౮౯౫. స రత్నం మర్త్యో వసు విశ్వం తోకముత త్మనా। అచ్ఛా గచ్ఛత్యస్తృతః

వం॥ ఆదిత్యులారా! అట్టి (యజ్ఞకర్త) మనుష్యుఁడు ఎవరిచేతను హింసింపఁబడక రమణీయమయిన సర్వధనమును, తనతోసమానమైన సంతానమును బొందును.

౮౯౬. కథా రాధామ సఖాయః స్తోమం మిత్రస్యార్యమ్ణః। మహి ప్సరో వరుణస్య॥

దం॥ ఓ స్నేహితులారా! (ఋత్విజులారా!) మిత్రవరుణార్యములయొక్క గొప్ప రూపమునకుఁదగిన స్తోత్రమును ఎట్లునాథింతుము?

౪౯౮. మావోఘ్నంతం మాశపంతం ప్రతివోచే దేవయంతమ్। సుమ్నైరిద్వ ఆవివాసే॥

దం॥ ఓ మిత్రాది దేవతలారా! దేవతలఁగోరుచున్న యజమానునెవఁడు హింసించునో ఆహింసకుని పేరు నేను జెప్పను. యజమానునెవఁడుతిట్టునో వానినిగూడఁ జెప్పను. (మీరే తెలిసికొని దండింపుఁడని తా॥) నేను ధనములతోనే మిమ్ములను సర్వత్రా సేవింతును. (ధనములంటే హవిస్సులని తా॥)

౪౯౯. చతురశ్చిద్దద మానాద్బిభీయదానిధాతోః । నదురుక్తాయ స్పృహయేత్॥

దం॥ ఏమంటే దుష్టవాక్యములకొఱకుఁ గోరరాదు. నాలుగుగవ్వలు పందెము పడవలెనను అట్టి కోర్కెకలవాఁడు బయటికిఁ జెప్పుటకు భయపడునట్లు దుర్వాక్కుల నుండి భయపడవలెను. (వెల్లకిందుగా నాలుగుగవ్వలుపడితే తనకు గెలుపువస్తుందని ఆశించుచున్నను, పడుతుందో లేదోయని పైకి అనుటకు భయపడెదరు. ఇది జూదములో వ్యవహారము. ఉపమానముగాఁ జెప్పఁబడెను.)

---

## సూక్తము. ౪౨.

(ఋషి - ఘోరపుత్రుఁడగు కణ్వుఁడు, దేవత - పూషః ఛందస్సు - గాయత్రి)

౫౦౦. సంపూషన్న ధ్వనస్తిరవ్యం హోవిముచోనపాత్ । సక్ష్వాదేవ ప్రణస్పురః॥

దం॥ ఓ పూషా! (=సూర్యుఁడు, జగత్పోషకుఁడనివ్యుత్పత్తి॥ పృథివికభిమానదేవత నీటినివిడుచునట్టి మేఘమునకుఁ బుత్రుఁడా! మార్గమునుండి (మేముగోరినస్థలమునకు కొనిపొమ్ము. పాపమును దొలఁగింపుము. మాముందు నడువుము.

౫౦౧. యోనఃపూషన్న ఘోవృకోదుఃశేవ ఆదిదేశతి । అపస్మతంపథోజహి ॥

దం॥ పూషా! హింసించువాఁడును మాధనమును, దీసికొనువాఁడును, మేము ఓర్వశక్యముకానివాఁడు నగు శత్రువుమమ్ము (ఈదారినడువవద్దని) యాజ్ఞాపించునో వానిని మార్గమునుండి తొలఁగింపుము.

౫౦౨. అపత్యం పరిపంథినం ముషీవాణం హురశ్చితమ్ । దూరమధిస్రుతేరజ॥

వం॥ మార్గప్రతిబంధముచేయునట్టి దొంగయు, కుతంత్రముగలిగినట్టి మాశత్రువును మార్గమునుండి దూరముగాఁ దొలఁగింపుము.

౫౦౩. త్వంతస్య ద్వయావినోఽఘశంసస్య కస్యచిత్ । పదాభితిష్ఠ తపుషిమ్॥

వం॥ ఓ పూషా! తెలియునట్లును, తెలియకుండఁగను, దొంగిలించువాఁడును, మా కనిష్టములు కోరువాఁడును, ఫలానావాఁడని చెప్పవీలుగానివాఁడును అగువానియొక్క పరులకు సంతాపము గలిగించు దేహమును నీవు కాలితో మెట్టిపెట్టి అణఁచివేయుము.

౫౦౪. ఆతత్తే దస్రమంతుమః పూషన్నవో వృణీమహే । యేనపితౄనచోదయః॥

వం॥ జ్ఞానవంతుఁడవగు నో పూషా! ఏ రక్షణలతో మాపితరులను నడిపించితివో ఆ శత్రుసంహారకారివగు నీరక్షణను అంతటను గోరుచున్నాము.

౫౦౫. అధానో విశ్వసౌభగ హిరణ్యవాశీమత్తమ । ధనాని సుషణాకృధి॥

వం॥ సర్వసౌభాగ్యములుకలవాఁడా! సువర్ణమయాయుధములవాఁడా! పూషా! (పూర్వోక్తమగు) మాప్రార్థన నెఱవేర్చి యోగ్యమైనదానములతో ధనములను గలుగఁజేయుము.

౫౦౬. అతినః సశ్చతో నయసుగానః సుపథాకృణు । పూషన్నిహ క్రతుం విదః॥

వం॥ మమ్ము బాధింపవచ్చిన శత్రువులను మాకుదూరముగాఁ దీసికొనిపొమ్ము. మమ్ము మంచిదారిని నడిపింపుము. ఈదారిలో మమ్ము నెట్లు సంరక్షింపవలెనో తెలిసికొనుము.

౫౦౭. అభిసూయవసంనయనవజ్వారో అధ్వనే । పూషన్నిహ క్రతుం విదః॥

వం॥ ఓ పూషా! మంచి సస్యముగల ప్రదేశమునకు మమ్ము గొనిపొమ్ము. దారికై క్రొత్తసంతాపము లేకుండుఁగాక. ఈదారిలో మమ్ము నెట్లురక్షింపవలెనో తెలిసికొమ్ము.

౫౦౮. శగ్ధిపూర్ధి ప్రయంసిచ శిశీహి ప్రాస్యుదరమ్ । పూషన్నిహ క్రతుం విదః॥

ద॥ పూషా! మమ్ములననుగ్రహింపసమర్థుఁడవగుకమ్ము. (మాగృహమును) ధనముతోఁ బూరింపుము. అంపటిలో మమ్ము తేజోవంతులం జేయుము. మా కడుపునన్నముతో నింపుము. తక్కినది పూర్వవత్.

౫౦౯. నపూషణం మేథామసి సూక్తైరభి గృణీమసి । వసూనిదస్మమీమహే॥

ద॥ పూషదేవుని మేము నిందింపము. వేదములోని సూక్తములతో స్తుతింతుము. దర్శనీయుఁడగు పూషదేవుని ధనములను గోరుచున్నాము.

---

సూక్తము, ౪౩.

(ఋషి - ఘోరపుత్రుఁడగు కణ్వుఁడు; దేవత - ౧, ౨, ౪, ౫, ౬, రుద్రుఁడు; ౩, మిత్రావరుణులు; ౭, ౮, ౯, సోముఁడు; ఛందస్సు - గాయత్రీ. ౯, అనుష్టుప్.)

౫౧౦. కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్యసే । వోచేమశంతమం హృదే॥

ద॥ మిక్కిలి జ్ఞానముకలవాఁడును, (కోర్కెల) వర్షించువాఁడును, బాగుగవృద్ధిఁ బొందినవాఁడును, మామనస్సులో నిల్చినవాఁడునగు రుద్రునికొఱకు మిక్కిలి సుఖకరమగు స్తోత్రము నెపుడు ఉచ్చరింతుమో?

౫౧౧. యథానో అదితిః కరత్పశ్వే నృభ్యో యథాగవే । యథా తోకాయరుద్రియమ్॥

ద॥ భూమి మాకు రుద్రసంబంధమయిన యౌషధములను గలుగఁజేయుఁగాక. మాబంట్లకుఁ, బశువులకును, మాసంతానమునకును, రుద్రియమగు నౌషధములు సిద్ధించుఁగాక.

౫౧౨. యథానో మిత్రోవరుణో యథారుద్రశ్చికేతతి । యథావిశ్వే సజోషసః॥

ద॥ మిత్రుఁడు, వరుణుఁడు, రుద్రుఁడు, సమానప్రీతిగల సర్వదేవతలు మమ్ము ననుగ్రహించుట యెట్లో తెలిసికొందురుగాక.

౫౧౩. గాథపతిం మేధపతిం రుద్రం జలాషభేషజమ్ । తచ్ఛంయోః సుమ్నమీమహే॥

వం॥ స్తుతులను పాలించువాఁడును, యజ్ఞపాలకుఁడును, సుఖరూపములగు నౌషధములుకలవాఁడునగు, లేక, జలరూపౌషధముకలవాఁడునగు రుద్రుని ఉద్దేశించి (బృహస్పతికొడుకు) శంయువనువాఁడు పొందినసుఖమును మాకుఁ గోరుచున్నాము.

౫౧౪. యఃశుక్ర ఇవసూర్యోహిరణ్యమివ రోచతే । శ్రేష్ఠోదేవానాం వసుః॥

వం॥ ఏరుద్రుఁడు సూర్యునివలె దీపించుచు బంగారువలెఁ బ్రియమయినవాఁడును, నివాసహేతువై దేవతలలో శ్రేష్ఠుఁడై యున్నాఁడో?

౫౧౫. శంనః కరత్యర్వతే సుగం మేషాయమేష్యే । నృభ్యోనారిభ్యోగవే॥

వం॥ మాయొక్క గుఱ్ఱములకు, మగగొఱ్ఱెలకు, ఆడగొఱ్ఱెలకు, మగవారికి, స్త్రీలకు, గోవులకును, సులభమగు సుఖమును గలుగఁజేయునుగాక. (రుద్రుఁడనితా॥)

౫౧౬. అస్మే సోమశ్రియమధిని ధేహిశతస్యనృణామ్ । మహిశ్రవస్తువినృమ్ణమ్॥

వం॥ ఓ సోమదేవా! నూఱుగురు మనుష్యులకు సరిపడినంత సంపద మాకిమ్ము. అధికబలముతోఁగూడినయన్నమునిమ్ము.

౬౧౭. మానః సోమపరిబాధో మారాతయో జుహురంత । ఆన ఇందోవాజే భజ॥

వం॥ ఓ సోముఁడా! యజ్ఞముచెఱుపువారు మమ్ము హింసింపకుందురుగాక. శత్రువులును మమ్ము హింసింపకుందురుగాక. మాయన్నమునకు బలమునకు మమ్ము సంతత సేవింపుము.

౫౧౮. యాస్తేప్రజా అమృతస్య పరస్మిన్ధామన్నృతస్య ।
మూర్ధానాభాసోమవేన ఆభూషంతీః సోమవేదః॥

వం॥ ఓ సోముఁడా! అమరణధర్మముకలవాఁడవును ఉత్తమస్థానమందున్నవాఁడవు నగు నిన్ను, నీప్రజలను, సర్వసన్నాహములుగల యజ్ఞగృహమందు ముఖ్యుఁడవయిన నిన్ను అన్నివిధముల నలంకరించుచున్నవారినిగాఁ దెలిసికొనుము.

ఇట్లు ప్రథమమండలమున అష్టమానువాకము. శ్రీ శ్రీ శ్రీ

—:o:—

## అనువాకము. ౯.

## సూక్తము ౪౪.

(ఋషి - కణ్వపుత్రుఁడగు ప్రస్కణ్వుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - బృహతి.)

౫౧౯. అగ్నే వివస్వ దుషస శ్చిత్రం రాధో అమర్త్య ।

ఆదాశుషే జాతవేదో వహా త్వమద్యా దేవాఁ ఉషర్బుధః॥

ద॥ ఓయగ్నీ! ఉషస్సునుండి నానావిధమయిన నివాసయోగ్యమయిన యన్నమును యజమానునకుఁ దెచ్చియిమ్ము. మరణములేనివాఁడా! జంతువులన్నిటినిం దెలిసినవాఁడా! తెల్లవాఱువఱకు మేల్కొనియున్న దేవతలను ఈదినమందుఁదీసికొనిరమ్ము.

౫౨౦. జుష్టో హిదూతో అసి హవ్యవాహనోఽగ్నే రథీ రధ్వరాణామ్ ।

సజూ రశ్విభ్యా ముషసా సువీర్య మస్మే ధేహి శ్రవో బృహత్॥

ద॥ ఓయగ్నీ! నీవుసేవింపఁబడువాఁడవు. దేవదూతవు. హవిస్సును మోసికొనిపోవువాఁడవు. యజ్ఞమునకు రథమునంటివాఁడవు. అశ్వినీదేవతలతోను ఉషస్సుతోను గూడుకొని మంచివీర్యముగల గొప్పయన్నమును మాకొఱకునిమ్ము.

౫౨౧. అద్యా దూతం వృణీమహే వసు మగ్నిం పురుప్రియమ్ ।

ధూమకేతుం భాఋజీకం వ్యుష్టిషు యజ్ఞానా మధ్వరశ్రియమ్॥

ద॥ దూతయు, నివాసహేతువును, బహుమందికిఁ బ్రియుఁడును, పొగధ్వజముఁగాఁగలవాఁడును, ప్రసిద్ధకాంతిగలవాఁడును, ఉషఃకాలములందు యజమానుని యాగమును సేవించువాఁడును అగు నగ్నినిపుడు ప్రార్థించుచున్నాము.

౫౨౨. శ్రేష్ఠం యవిష్ఠ మతిథిం స్వాహుతం జుష్టం జనాయ దాశుషే ।

దేవాఁ అచ్ఛా యాతవే జాతవేదసమగ్ని మీళే వ్యుష్టిషు॥

దం॥ శ్రేష్ఠుఁడును, వయసులోనున్నవాఁడును, ఎల్లపుడు నడచువాఁడును, హోమమునకు సర్వత్ర ఆధారమయినవాఁడును, యజమానునకుఁ బ్రియుఁడును, సర్వవస్తుజ్ఞానముకలవాఁడును, అగునగ్నిని అందఱిదేవతలను, ఉదయకాలమున నభిముఖులం జేయుటకుఁ బ్రార్థించుచున్నాను.

ఋ.౨౩. స్తవిష్యామి త్వామహం విశ్వస్యామృతభోజన ।
అగ్నే త్రాతార మమృతం మియేధ్య యజిష్ఠం హవ్యవాహన॥

దం॥ మరణములేనివాఁడా! సమస్తమునుదినువాఁడా! హవిస్సును మోసికొనిపోవువాఁడా! యజ్ఞమునకర్హుఁడా! అగ్నీ! సర్వజగద్రక్షకుఁడవును, మరణధర్మములేనివాఁడవునయి యజ్ఞమును బాగుజేయునిన్ను నేను స్తుతించుచున్నాను.

ఋ.౨౪. సుశంసో బోధి గృణతే యవిష్ఠ్యమధుజిహ్వః స్వాహుతః ।
ప్రస్కణ్వస్య ప్రతిరన్నాయు ర్జీవసే నమస్యా దైవ్యం జనమ్॥

దం॥ పూర్ణవయసువాఁడవగు నగ్నీ! స్తుతికర్తయగు యజమానునకు బాగుగ స్తుతింపఁదగినవాఁడవును హర్షమునుగల్గించు జిహ్వలుగలిగి అభిముఖముగా హోమము చేయంబడువాఁడవునై మాయభిప్రాయమును దెలిసికొనుము. ప్రస్కణ్వుని (కణ్వపుత్త్రుఁడు) జీవనముకొఱకు నాయుర్దాయమును వృద్ధిసేయుచు దేవసంబంధిజనమును బూజింపుము.

ఋ.౨౫. హోతారం విశ్వవేదసం సంహిత్వా విశ ఇన్ధతే ।
స ఆవహ పురుహూత ప్రచేతసోఽగ్నే దేవా ఇహ ద్రవత్॥

దం॥ హోమమును గలిగించువాఁడును సర్వజ్ఞుఁడునగు నిన్ను బ్రజలు చక్కఁగా వెలిఁగింతురుగదా! బహుమందిచేఁ బిలువఁబడువాఁడా! అగ్నీ! మిక్కిలి జ్ఞానముకల దేవతలను ఈకర్మయందు శీఘ్రము అభిముఖులగునట్లు నీవురప్పింపుము.

ఋ.౨౬. సవితార ముషస మశ్వినా భగ మగ్నిం వ్యుష్టిషు క్షపః ।
కణ్వాసస్త్వా సుతసోమాస ఇన్ధతే హవ్యవాహం స్వధ్వర॥

వం॥ శుభముగు యాగముకలవాఁడా! అగ్నీ! (ఆహవనీయ) ఉషఃకాలమందు ఆహుతిరూపమయిన యన్నమునుగూర్చి సవితను, ఉషస్సును, అశ్వినులను, భగుని, అగ్నిని, రాత్రి దేవతను, దీసికొనిరమ్ము. మేధావంతులయి సోమమునభిషవించిన ఋత్విజులు హవిస్సును మోసికొనిపోవు నిన్ను మండించుచున్నారు.

౫౨౭. పతి ర్హ్యధ్వరాణా మగ్నే దూతో విశామసి।
ఉషర్బుధ ఆవహ సోమపీతయే దేవాఅద్య స్వర్దృశః॥

వం॥ ఓ యగ్నీ! ప్రజల సంబంధమయిన యాగములఁ బరిపాలించు నీవు దేవదూతవుగదా! ఉషఃకాలమున మేల్కొని సూర్యునివలె గనంబడు దేవతలను సోమపానమున కీదినమందు నెదురుగాఁ దీసికొనిరమ్ము.

౫౨౮. అగ్నే పూర్వా అనూషసో విభావసో దీదేథ విశ్వదర్శతః।
అసి గ్రామేష్వవితా పురోహితోఽసి యజ్ఞేషు మానుషః॥

వం॥ విశేషకాన్తి ధనముగాఁగల యగ్నీ! అందఱిచేతఁ జూడఁదగిననీవు జరిగిపోయిన ఉషఃకాలములనుగూర్చి చక్కగా మండినవాఁడవయితివి. అట్టినీవు గ్రామములందు రక్షకుఁడవగుచున్నావు. చేయవలసిన కర్మలలో వేదికయొక్క పూర్వభాగమందున్నవాఁడవయి మనుష్యులకు మేలుచేయువాఁడవగుచున్నావు.

౫౨౯. ని త్వా యజ్ఞస్య సాధన మగ్నే హోతార మృత్విజమ్।
మనుష్వ ద్దేవ ధీమహి ప్రచేతసం జీరం దూతమమర్త్యమ్॥

వం॥ ఓయగ్ని దేవా! యజ్ఞమును గలిగించునట్టి, ఋత్విజుఁడవగునట్టి, అధికజ్ఞానము గలిగినట్టి, శత్రువుల వయసునకు హానిగలిగించునట్టి, మరణములేనట్టి, దేవదూతవగు నిన్ను మనువునిలిపినట్లు మేము (వేదిపై) నిలుపుచున్నాము.

౫౩౦. యద్దేవానాం మిత్రమహః పురోహితోఽన్తరో యాసి దూత్యమ్।
సిన్ధోరివ ప్రస్వనితాస ఊర్మయోఽగ్నే ర్భ్రాజన్తే అర్చయః॥

దం॥ మిత్రులమన్నించువాఁడవును. (వేది) పూర్వభాగమున నుంచఁబడినవాఁడవును, దేవయజనస్థానమధ్యమున నున్నవాఁడవును అయి యో యగ్నీ! నీవు దేవతలకు దూతకార్యము సేయుచున్నావు. అపుడు నీకాంతులు మిక్కిలి ధ్వనించు సముద్రతరంగములవలెఁ బ్రకాశించుచున్నవి.

౫౩౧. శ్రుధి శ్రుత్కర్ణ వహ్నిభిర్దేవై రగ్నే సయావభిః ।
ఆసీదంతు బర్హిషి మిత్రో అర్యమా ప్రాతర్యావాణో అధ్వరమ్॥

దం॥ వినుచున్నచెవులుగల యగ్నీ! మామాటలువినుము. నీతోసమానముగా నడచు మిత్ర-అర్యమ దేవతలును ఫలమును, బట్టుకొని ప్రాతఃకాలమున దేవయజనస్థానమునకువచ్చు నితరదేవతలును, నీవునుంగూడి యజ్ఞమునకుంగాను దర్భలమీఁద గూర్చుండుడు.

౫౩౨. శృణ్వంతు స్తోమం మరుతః సుదానవోఽగ్ని జిహ్వా ఋతావృధః ।
పిబతు సోమం వరుణో ధృతవ్రతోఽశ్విభ్యాముషసా సజూః॥

దం॥ చక్కఁగా ఫలమునిచ్చువారును, అగ్నియే నాలుకగాఁగలవారును, యజ్ఞమునువృద్ధిసేయువారును నగు మరుత్తులు మాస్తోత్రమును వినుదురుగాక. కర్మచేయఁబూనిన వరుణదేవుఁడు అశ్వినీదేవతలతోను ఉషస్సుతోను గూడుకొని సోమమును ద్రావుగాక.

—:-౦-:—

సూక్తము. ౪౫.

(ఋషి - ప్రస్కణ్వుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - అనుష్టుప్.)

౫౩౩. త్వమగ్నే వసూ రిహ రుద్రా ఆదిత్యా ఉత ।
యజా స్వధ్వరం జనం మనుజాతం ఘృతప్రుషమ్॥

దం॥ అగ్నీ! ఉదకమును వర్షించునట్టి, శుభమయిన యాగమును చేయునట్టి, మనువను ప్రజాపతిచే సృజింపఁబడినట్టి యితరదేవతలను, వసువులను, రుద్రులను, ఆదిత్యులను, ఈకర్మవద్దకుఁ (దెచ్చి) నీవు యజింపుము.

౫౩౪. శ్రుష్టీవానో హి దాశుషే దేవా అగ్నే విచేతసః ।

తాన్రోహిదశ్వ గిర్వణ స్త్రయస్త్రింశత మావహ॥

వ౦॥ రోహితములను నశ్వములుగలవాఁడా! స్తుతులను మెచ్చువాఁడా! అగ్నీ! విశేషజ్ఞానవంతులై యజమానునకు ఫలమునిచ్చు దేవతలను, ముప్పదిముగ్గురిని యీ చోటికిఁ దీసికొనిరమ్ము.

౫౩౫. ప్రియమేధవ దత్రివజ్జాత వేదో విరూపవత్ ।

అఙ్గిరస్వన్మహివ్రత ప్రస్కణ్వస్య శ్రుధీ హవమ్॥

వ౦॥ బహువిధ కర్మలుగల జాతవేదా! కణ్వపుత్రుని యాహ్వానమును, ప్రియమేధునియొక్కయు, అత్రియొక్కయు, విరూపునియొక్కయు, అంగిరునియొక్కయు, ఆహ్వానములు వినినట్లు వినుము.

౫౩౬. మహికేరవ ఊతయే ప్రియమేధా అహూషత ।

రాజంత మధ్వరాణా మగ్నిం శుక్రేణ శోచిషా॥

వ౦॥ ప్రౌఢమయిన కర్మలుగలవారై యజ్ఞమందుః ప్రీతికలఋషులు యజ్ఞముల మధ్యను శుద్ధమయిన ప్రకాశముతో దీపించు నగ్నిని రక్షణకొఱకుఁ బిలిచిరి.

౫౩౭. ఘృతాహవన సంత్యే మా ఉషు శ్రుధీ గిరః ।

యాభిః కణ్వస్య సూనవో హవంతే వసేత్వా॥

వ౦॥ నేతితోఁ బిలువఁబడువాఁడా! సత్యఫలదాతా! అగ్నీ! రక్షణకొఱకుఁ గణ్వపుత్రులు యేస్తుతులతో నిన్నుఁబిలిచిరో, యా యీ స్తుతుల బాగుగ వినుము.

౫౩౮. త్వాం చిత్రశ్రవ స్తమ హవంతే విక్షు జంతవః ।

శోచిష్కేశం పురుప్రియాగ్నే హవ్యాయ వోఢవే॥

వ॥ వివిధమయిన యన్నములతోఁగూడినవాఁడా! బహుమందికిఁ బ్రియుఁడా! అగ్నీ! హవిస్సును మోసికొనిపోవు యజమానులు ప్రకాశించు తేజములుగల నిన్నుఁ బిలుచుచున్నారు.

౫౩౯. నిత్వా హోతార మృత్విజం దధిరే వసువిత్తమమ్॥

శ్రుత్కర్ణం సప్రథస్తమం విప్రా అగ్నే దివిష్టిషు॥

వ॥ ఓ యగ్నీ! దేవతలంబిలుచువాఁడవు, ఋతువులతో యాగమొనర్చువాఁడవు, అధికధనము గల్గించువాఁడవు, వినదగిన చెవ్రులుగలవాఁడవు, ప్రఖ్యాతిగలవాఁడవు నగు నిన్ను మేధావంతులు యాగములందు స్థాపించిరి.

౫౪౦. ఆత్వా విప్రా అచుచ్యవుః సుతసోమా అభిప్రయః।

బృహద్భా బిభ్రతో హవి రగ్నే మర్తాయ దాశుషే॥

వ॥ గొప్పవాఁడవు, ప్రకాశించువాఁడవు నగు నగ్నీ! యజమానుని హవిస్సును ధరించినవారును, అభిషవించినసోమముకలవారును, మేధావంతులునగు (ఋత్విజులు) హవిస్సురూపమయిన యన్నములకై నిన్నుఁ దీసికొనివచ్చుచున్నారు.

౫౪౧. ప్రాతర్యావ్ణః సహస్కృత సోమపేయాయ సంత్య।

ఇహాద్య దైవ్యం జనం బర్హి రాసాదయావసో॥

వ॥ బలముతో మథించి చేయఁబడి ఫలదాతవై నివాసమునకు హేతుభూతుఁడవగు నో యగ్నీ! ఈ దేవయజనస్థానమున నీదినమందు సోమపానముకొఱకుఁ బ్రాతఃకాలమున వచ్చునట్టి దేవతలను, ఇతర దేవతలను, యజ్ఞమునకుఁ దీసికొనిరమ్ము.

౫౪౨. అర్వాంచం దైవ్యం జనమగ్నే యక్ష్వ సహూతిభిః।

అయం సోమః సుదానవ స్తం పాత తిరోఅహ్న్యమ్॥

వ॥ ఓ యగ్నీ! అభిముఖుఁడవై ఆహ్వానముతో వచ్చు దేవతలతోఁ గూడవచ్చు నితర దేవతలనుగూడ యజింపుము. బాగుగఫలమునిచ్చు దేవతలారా! ఇదిగో సోమము. తిరోఅహ్న్యమను (నిన్నఁ నభిషవించి యీదినము హోమము చేయఁబడునది) ఈసోమమును బానముచేయుఁడు.

—:-o-:—

## సూక్తము, ౪౬.

(ఋషి - ప్రస్కణ్వుఁడు: దేవత - అశ్వినీదేవతలు: ఛందస్సు - గాయత్రి.)

౫౪౩. ఏషో ఉషా అపూర్వ్యా వ్యుచ్ఛతి ప్రియా దివః ।
స్తుషే వామశ్వినా బృహత్ ॥

అం॥ మాకుఁ గనిపించుచున్నదియుఁ బ్రియమగునదియు నగు నీక్రొత్తయుషస్సు ద్యులోకమునుండి వచ్చి చీఁకటిని బోఁగొట్టుచున్నది. ఓయశ్వినీదేవతలారా! మిమ్ముల నధికముగా స్తుతించుచున్నాను.

౫౪౪. యా దస్రా సింధుమాతరా మనోతరా రయీణామ్ । ధియా దేవా వసువిదా ॥

అం॥ దర్శనీయులును సముద్రమునందుఁ బుట్టినవారును, (కొందఱిమతమున సూర్యచంద్రులే యశ్వినీదేవతలట) ధనములను మనసుతోనే యిచ్చువారును, కర్మచేత నివాసస్థానమును బొందించువారునగు నశ్వినుల నిద్దఱిని స్తుతించుచున్నానని పూర్వాన్వయము.

౫౪౫. వచ్యంతే వాం కకుహాసో జూర్ణాయామధి విష్టపి । యద్వాం రథో విభిష్పతాత్ ॥

అం॥ ఓయశ్వినులారా! మీరథము సకలశాస్త్రములచేత స్తుతింపఁబడిన స్వర్గలోకమందు అశ్వములతో నడచునపుడు మీయొక్క స్తుతులు మాచే నుచ్చరింపఁబడుచున్నవి.

౫౪౬. హవిషా జారో అపాం పిపర్తి పపురిర్నరా । పితా కుటస్య చర్షణిః ॥

అం॥ ఓయశ్వినులారా! ఉదకములగార్చువాఁడును, నీటిని బూరించువాఁడును, పాలకుఁడును, కర్మద్రష్టయునగు సూర్యుఁడు మేమిచ్చు హవిస్సులతో దేవతలను దృప్తిపఱచును.

౫౪౭. ఆదారో వాం మతీనాం నాసత్యా మతవచసా । పాతం సోమస్య ధృష్ణుయా ॥

అం॥ స్తోత్రమందిష్టముకలవారగు నశ్వినులారా! మీ బుద్ధులను బ్రేరించుచు, మదమునుగలిగించు సోమమును మీరిద్దఱును బానము సేయుఁడు.

౫౨౮. యానః పీపర దశ్వినాజ్యోతిష్మతీ తమస్తిరః । తామస్మే రాసాథా మిషమ్॥

టీ॥ అశ్వినులారా! ఏది (దారిద్ర్యా)ంధకారమును నశింపఁజేసి మమ్ముఁ దృప్తిపఱచునో, (రసవీర్యాదిరూపమగు) తేజస్సుగల యా యన్నము మమ్ముఁ దృప్తి నొందించుఁగాక.

౫౨౯. ఆ నో నావా మతీనాం యాతం పారాయ గంతవే । యుంజాథా మశ్వినారథమ్

టీ॥ అశ్వినులారా! స్తుతులయుక్క అవతలియొడ్డునకుఁ జేరుటకు నోడతో మమ్ముఁ జేరుఁడు. మీ రథమునకు గుఱ్ఱములఁబూన్పుఁడు. (అనఁగా స్తుతుల సాకల్యముగా నాలకింపనని)

౫౩౦. అరిత్రం వాం దివస్పృథు తీర్థే సింధూనాం రథః । ధియా యుయుజ్ర ఇన్దవః॥

టీ॥ సముద్రముల రేవునందు ద్యులోకముకంటెఁ బెద్దదగు ఓడఁగడుపు తెడ్డును రథమును మీరాయిద్దఱకుంగలవు. సోమములు మిమ్ముఁదలఁచుచుండెను,

౫౩౧. దివస్కణ్వాస ఇన్దవో వసు సిన్ధూనాం పదే । స్వం వవ్రిం కుహ ధిత్సథః॥

టీ॥ ద్యులోకమునుండి సూర్యకిరణములు (పుట్టినవి.) మా నివాసములకు సేతువగు నుషఃకాలతేజస్సు అంతరిక్షమందు (పుట్టినది.) ఓ ఋత్విజులారా! (ఈసమయమున) మీ స్వరూపము నెక్కడనుంచదలచిరి? (అని యశ్వినుల నడుగుఁడు.)

౫౩౨. అభూదు భాఉ అంశవే హిరణ్యం ప్రతి సూర్యః । వ్యఖ్యజ్జిహ్వయా సితః॥

టీ॥ ఉషఃకాలకిరణస్థితికి సూర్యకాంతియయ్యెను. బంగారముకొఱకు బుట్టినందున సూర్యుఁడు బంగారుకాంతి వాఁడయ్యెను. (అగ్ని) తనకాంతితో సూర్యునిలోఁ ప్రవేశించినందున జ్వాలతో నల్లనివాఁడయి వెలింగెను.

౫౩౩. అభూదుపార మేతవే పంథాఋతస్య సాధుయా । అదర్శి విస్రుతిర్దివః॥

టీ॥ (రాత్రియంతమగు నుదయాద్రిని) పొందుటకు సూర్యునియొక్క మార్గము చక్కనిదియేయయ్యెను. సూర్యునియొక్కకాన్తి విశేషముగాఁగనబడెను. (కనుక యశ్వినులారా! మీరురావలసినకాలమిదియని తా॥)

౫౫౪. తత్తదిదశ్వినో రవో జరితా ప్రతి భూషతి । మదే సోమస్య పిప్రతోః॥

వం॥ అశ్వినులుమాటిమాటికిఁ జేయుచున్నరక్షణ లన్నిటిలో నాక్కాకదానిని, సోమముత్రాగుచున్న యశ్వినుల హర్షముకొఱకు స్తుతిపాఠకుఁడు ప్రశంసించుచున్నాడు. (పాడుచున్నాడని తా॥)

౫౫౫. వావసానా వివస్వతి సోమస్య పీత్యాగిరా । మనుష్వచ్ఛంభూ ఆగతమ్॥

వం॥ సుఖమునుగలిగించు నశ్వినులారా! పరిచరించు యజమానునందు మనువునందు వలె నివసించువారై, మీరు సోమపానముకొఱకును, స్తుతికొఱకును, రండు.

౫౫౬. యువో రుషా అనుశ్రియం పరిజ్మనో రుపాచరత్ । ఋతా వనథో అక్తుభిః॥

వం॥ అశ్వినులారా! అంతటనుదిరుగు మీయుభయులయొక్కశోకను ఉనుసరించి ఉషయిచ్చటికి నచ్చుఁగాక. మీరిద్దఱును రాత్రులతోఁగలిసి యజ్ఞమండలి హవిస్సులను గోరుకొనుఁడు.

౫౫౭. ఉభాపిబత మశ్వినోభానః శర్మయచ్ఛతమ్ । అవిద్రియాభి రూతిభిః॥

దం॥ ఓయశ్వినులారా! ప్రశస్తమయిన రక్షణలతో మీరిద్దఱు సోమపానము చేయుఁడు. మాకు సుఖమిండు.

ఇట్లు తృతీయాధ్యాయము సమాప్తము శ్రీ శ్రీ శ్రీ

—:-O-:—

# చతుర్థాధ్యాయము.

—:-०-:—

## అనువాకము. ౯.

### సూక్తము. ౪౭.

(ఋషి - కణ్వపుత్రుఁడు ప్రస్కణ్వుఁడు; దేవత - అశ్వినీదేవతలు; ఛందస్సు - బృహతి)

౫౪౮. ఓం అయం వాం మధుమత్తమః సుతః సోమ ఋతావృధా ।
తమశ్వినా పిబతం తిరోఅహ్న్యం ధత్తం రత్నాని దాశుషే॥

వం॥ యజ్ఞమునువృద్ధిసేయు నశ్విసులారా! మిగుల తియ్యని తిరోఅహ్న్యమును (నిన్నఅభిషవించి యీనాఁడు తయారుచేసినది) సోమము ఇదిగో. మీ యుద్దేశమునకై యున్నది. దానిని మీరు త్రావుఁడు. యజమానునకు రమణీయ ధనములిండు.

౫౪౯. త్రివన్ధురేణ త్రివృతా సుపేశసా రథేనా యాతమశ్వినా ।
కణ్వాసో వాం బ్రహ్మకృణ్వన్త్యధ్వరే తేషాం సుశృణుతం హవమ్॥

వం॥ అశ్వినులారా! ఎత్తుపల్లములుగా మూఁడు కూర్చునుచోట్లుగలిగి, మూఁడు లోకములందు సంచారమును గల్గిన చక్కని బంగారముకల రథముతో రండు. జ్ఞానవంతులయిన ఋత్విజులు మీస్తుతిమంత్రములఁజదువుచున్నారు. యజ్ఞములోని వారి యాహ్వానము వినుఁడు.

౫౫౦. అశ్వినా మధుమత్తమం పాతం సోమమృతావృధా ।
అథాద్య దస్రా వసు బిభ్రతా రథే దాశ్వాంసముపగచ్ఛతమ్॥

వం॥ క్రతువు వృద్ధిసేయు నశ్వినులారా! అతిమధురమగు సోమమును త్రావుఁడు. ఆహ్వానము విన్నతరువాత నశ్వినులారా! ధనమునునింపిన రథముతో యజమానుని దగ్గఱకురండు.

౫౬౧ త్రిమధ్యస్థే బర్హిషి విశ్వవేదసా మధ్వా యజ్ఞం మిమిక్షతమ్ ।

కణ్వాసో వాం సుతసోమా అభిద్యవో యువాం హవన్తే అశ్వినా॥

వం॥ సర్వజ్ఞులగు నశ్వినులారా! మూఁడు వరుసలుగాఁ బఱవఁబడిన దర్భల యందుఁగూర్చొని మధురరసముతో యజ్ఞమును దడిపివేయుఁడు. అశ్వినులారా! మీకొఱకభిషవించిన సోమము కలవారును, కాంతిమంతులునగు ఋత్విజులు మిమ్ముఁ బిలుచుచున్నారు.

౫౬౨. యాభిః కణ్వమభిష్టిభిః ప్రావతం యువమశ్వినా ।

తాభిః ష్వ౩స్మాఁ అవతం శుభస్పతీ పాతం సోమమృతావృధా॥

వం॥ అశ్వినులారా! ఏస్తుతులచేత మీరు కణ్వర్షిని రక్షించితిరో, ఆస్తుతుల చేతనే మమ్ముఁ బాగుగా రక్షింపుఁడు. శుభకర్మలను బాలించునట్టి, యజ్ఞమును వృద్ధిసేయునట్టివారై సోమపానముసేయుఁడు.

౫౬౩. సుదాసే దస్రావసు బిభ్రతా రథే పృక్షో వహతమశ్వినా ।

రయిం సముద్రాదుత వా దివస్పర్యస్మే ధత్తం పురుస్పృహమ్॥

వం॥ సొగసయిన యశ్వినులారా! సుదాసుఁడను రాజునకు ధనవంతమగు రథమం దన్నమును గొనియిచ్చితిరి. అంతరిక్షమునుండియో, స్వర్గమునుండియో బహుమంది కోరఁదగినయన్నమును మాకిండు.

౫౬౪. యన్నాసత్యా పరావతి యద్వా స్థో అధితుర్వశే ।

అతో రథేన సువృతాన ఆగతం సాకం సూర్యస్య రశ్మిభిః॥

వం॥ అశ్వినులారా! మీరు దూరస్థలమందుండిగాని మిగుల దగ్గఱచోటినుండిగాని ఈచోట్లనుండి చక్కగానడచునట్టి రథముతో సూర్యకిరణములతోఁగూడ (తెల్లవారఁగానే అని తా॥) మావద్దకురండు.

౪౬౫. అర్వాఞ్చా వాం సప్తయోఽధ్వరశ్రియో వహన్తు సవనేదుప ।
ఇషం పృఞ్చన్తా సుకృతే సుదానవ ఆ బర్హిః సీదతం నరా॥

దం॥ అశ్వినులారా! యాగమును సేవించునట్టి యశ్వములు మేముచేయు మూఁడుసవనములందు అభిముఖముగా నిమ్ముఁ దెచ్చుగాక. ఓనాయకులారా! బాగుగఁగర్మచేయుచున్న (యజమానునకు) అన్నమునుగూర్చువారై మీరు దర్భల పైని గూర్చుండుడు.

౪౬౬. తేన నాసత్యాగతం రథేన సూర్యత్వచా ।
యేన శశ్వదూహథుర్దాశుషే వసు మధ్వః సోమస్య పీతయే॥

దం॥ ఓసత్యవంతులారా! హవిర్దాతకు ధనమునెల్లపుడును ఏరథముతోఁ బొందింతురో సూర్యరశ్ములతోఁగప్పిన యారథముతో మధురమగు సోమమును ద్రావుటకురండు.

౪౬౭. ఉక్థేభిరర్వాగవసే పురూవసూ అర్కైశ్చ ని హ్వయామహే ।
శశ్వత్కణ్వానాం సదసి ప్రియే హి కం సోమం పపథురశ్వినా॥

దం॥ విశేషధనవంతులగు నశ్వినులారా! మమ్ము రక్షించుటకు స్తుతిమంత్రములతోను, పూజార్హమంత్రములతోను, మాకభిముఖముగా మిక్కిలిపిలుచుచున్నాము. అశ్వినులారా! మేధావంతులకుఁ (ఋత్విజు) ప్రియమైన యజ్ఞస్థలమందు నెల్లపుడు సోమమును ద్రావుదురుగాక. ఏసోమముత్రాగుదురు?

—:o:—

## సూక్తము. ౪౮.

(ఋషి - ప్రస్కణ్వుఁడు; దేవత - ఉష; ఛందస్సు - బృహతి.)

౪౬౮. సహ వామేన న ఉషో వ్యుచ్ఛా దుహితర్దివః ।
సహ ద్యుమ్నేన బృహతా విభావరి రాయా దేవి దాస్వతీ॥

దం॥ ద్యుదేవతకూతురగు నోఉషా! మాకొఱకు ధనముతోఁగూడఁ బ్రభాతము కావింపుము. ఓఉషర్దేవతా! విస్తారమయిన అన్నముతోఁగూడఁ బ్రభాతము కావింపుము. ఓదేవి! నీవుదానముకలదానవై ధనముతోఁగూడఁ బ్రభాతము కావింపుము. (ప్రభాతము=ఉదయకాలము.)

౫౬౯. అశ్వావతీ ర్గోమతీ ర్విశ్వసువిదో భూరి చ్యవన్త వస్తవే।
ఉదీరయ ప్రతి మా సూనృతా ఉష శ్చోద రాధో మఘోనామ్॥

దం॥ అశ్వములుగల్గి, గోవులుగల్గి, ధనమును గలిగించునో ఉషోదేవతలారా! నివాసము విస్తారమగునట్లు దయచేయుఁడు. ఓఉషోదేవతా! నన్నుగూర్చి ప్రియహితవాక్యంబులు బల్కుము. ధనవంతులధనము (మా) కిమ్ము.

౫౭౦. ఉవాసోషా ఉచ్ఛాచ్చను దేవీ జీరా రథానామ్।
యే అస్యా ఆచరణేషు దధ్రిరే సముద్రే న శ్రవస్యవః॥

దం॥ ధనముఁగోరినవారు సముద్రమందు (నావలను) నడిపించునట్లు ఉషఃకాలము వచ్చినపు డేరథమును నడిపింతురో ఆరథమును నడిపించు ఉషోదేవి పూర్వమందుండెను. ఇప్పటికిని ప్రభాతముసేయుచు నున్నది.

౫౭౧. ఉషో యే తే ప్రయామేషు యుఞ్జతే మనో దానాయ సూరయః।
అత్రాహ తత్కణ్వ ఏషాం కణ్వతమో నామ గృణాతి నృణామ్॥

దం॥ ఉషోదేవతా! నీవు నడచునపుడు ఏవిద్వాంసులు దానముకొఱకు మనస్సు ప్రేరింతురో ఆనరులయొక్క ఆపేరు కణ్వతముఁడని పిలుతురు. కణ్వమహర్షి యిట్లు చెప్పెను.

౫౭౨. ఆఘా యోషేవ సూనర్యుషా యాతి ప్రభుఞ్జతీ।
జరయన్తీ వృజనం పద్వదీయత ఉత్పాతయతి పక్షిణః॥

పం॥ నశింపనట్టి, ప్రాణులవయస్సును హరించునట్టి, ఉషాదేవి బాగుగ సర్వమును పాలించుచు గృహకృత్యములు నిర్వహించు స్త్రీవలె వచ్చుచునేయున్నదికదా! పాద ములుకల జంతువులు ఉషఃకాలమందు నడచును. ఈయుషస్సు పక్షుల నెగిరించును.

౫౭౩. వియాస్సృజతి సమనం వ్యర్థినః పదం నవేత్యోదతీ ।

వయోనకిష్టే పప్తివాంస ఆసతే వ్యుష్టౌ వాజినీవతి॥

పం॥ ఏదేవత మంచినడవడికల వానిని (పనులలో) ప్రేరించునో, యాచకులను (దాతలయింటికిఁబోవున్నని) ప్రేరించునో; ఒకచోట నిలుకడలేనట్టి, ఓఉషస్సా! అన్నముగలదానా! నీప్రభాతమందుఁ బక్షులు నివాసమందుండవు. (ఉషఃకాల మొదలుకొనిపక్షిసమూహము నిలుకడలేదని తా॥)

౫౭౪. ఏషాయుక్త పరావతః సూర్యస్యోదయనాదధి ।

శతంరథేభిః సుభగోషా ఇయంవియాత్యభిమానుషాన్॥

పం॥ ఈఉషాదేవత (తన) నూఱురథములను బూన్చినది. సౌభాగ్యవతియగు నీయు షస్సు దూరమందున్న సూర్యుని ఉదయస్థానమునకు మీఁదనుండి మనుష్యులనుగూర్చి (నూఱు) రథములతో విశేషముగా నడచును.

౫౭౫. విశ్వమస్యా నానామ చక్షసే జగ జ్జ్యోతిష్కృణోతి సూనరీ ॥

అప ద్వేషో మఘోనీ దుహితాదివ ఉషా ఉచ్ఛదప స్రిధః॥

పం॥ ఈయుషస్సుయొక్క ప్రకాశమునకు సర్వజగత్తును నమస్కరించును. (ఏమంటే) ఈయుషస్సు (కార్యములందు) చక్కఁగాఁ బ్రేరించును. సర్వముఁగనఁ జేయును. ధనవంతురాలును, ద్యుదేవతకుఁగూతురునగు నుషస్సు శత్రువులం దోలి వేయుచున్నది. (చీకటినణఁచు) బాధకులంగూడఁ (దొంగలని) దోలివేయుచున్నది.

౫౭౬. ఉష ఆభాహి భానునా చంద్రేణ దుహితర్దివః ।

ఆవహంతీ భూ ర్యస్మభ్యం సౌభగం వ్యుచ్ఛంతీ దివిష్టిషు॥

వ౦॥ దినసములందు మాకు విస్తారముగా సౌభాగ్యమును గూర్చుము ఓ స్వర్గదేవతా పుత్రికా! చంద్రునిచేతను, సూర్యునిచేతను, ప్రకాశించుము.

౫౭౭. విశ్వస్య హి ప్రాణనం జీవనం త్వే వియ దుచ్ఛసి సూనరి।

సానో రథేన బృహతా విభావరి శ్రుధి చిత్రామఘే హవమ్॥

వ౦॥ ఓ ఉషా! నీవు ఏ కారణమున ప్రకాశమునొస్గి ప్రభాతమునిచ్చుచున్నావో అందుచేత సర్వప్రాణులకొరకు చలనము జీవనము నీయందేకలవు. అట్టినీవు మమ్ములను గూర్చి ప్రౌఢమయిన రథముతో (రమ్ము.) నానావిధ ధనములుగలదానా! మా ఆహ్వానములను వినుము.

౫౭౮. ఉషో వాజం హి వంస్వ యశ్చిత్రో మానుషే జనే।

తే నావహ సుకృతో అధ్వరాఁ ఉప యే త్వా గృణన్తి వహ్నయః॥

వ౦॥ ఓ ఉషస్సా! ఏయన్నము మనుష్యులందుండగలదో; యాయన్నమును స్వీకరించుము. అందుచేత నేయజమానులు యజ్ఞనిర్వాహకులై నిన్ను స్తుతింతురో, ఆసత్కర్మలుగల (యజమానుల) అధ్వరముల నిర్వహింపుము (అధ్వర=హింసా రహితము. యాగమని తా॥)

౫౭౯. విశ్వాన్దేవాఁ ఆవహ సోమపీతయే ఽన్తరిక్షా దుష స్త్వమ్।

సాస్మాసు ధా గోమ దశ్వావ దుక్థ్య ముషో వాజంసువీర్యమ్॥

వ౦॥ ఓఉషా! సోమపానముకొఱకు సర్వదేవతలను అంతరిక్షమునుండి నీవు తీసికొనిరమ్ము. ఓఉషా! గోవులుగలదియు, నశ్వములుగలదియు, ప్రశస్తము శోభనము నైన వీర్యముగలదియునైన యన్నమును మాయందుఁ గలుగఁజేయుము.

౫౮౦. యస్యా రుశన్తో అర్చయః ప్రతి భద్రా అదృక్షత।

సా నో రయిం విశ్వవారం సుపేశస ముషా దదాతు సుగ్మ్యమ్॥

వ॥ ఏయుషయొక్క ప్రకాశములు శత్రువులహింసించుచుఁగళ్యాణములై కనఁబడుచున్నవో, ఆఉష మాకు మంచిరూపముగల, అందఱుకోరఁదగిన, సులభముగాఁ బొందఁదగిన ధనమునిచ్చుఁగాక.

ఋ౧. యేచిద్ధి త్వా మృషయః పూర్వ ఊతయే జుహూరేవసే మహి।
సా నః స్తోమాఁ అభి గృణీహి రాధ సోషః శుక్రేణ శోచిషా॥

వ॥ పూజ్యురాలయిన యుషోదేవతా! ఎవరైతే పూర్వర్షులు రక్షణకొఱకు, అన్నముకొఱకు నిన్ను స్తుతింతురో, అట్టినీవు (హవీరూపమయిన) అన్నముతో వెలుంగుచున్న తేజముతోఁగూడినదానవై మాస్తుతులను మెచ్చుకొనుము.

ఋ౨. ఉషో యదద్య భానునా విద్వారా వృణవో దివః।
ప్రనో యచ్ఛతాదవృకం పృథు చ్ఛర్దిః ప్రదేవి గోమతీ రిషః॥

వ॥ ఓఉషా! నీవు ఈయుదయకాలమునఁ బ్రకాశముచే నంతరిక్షద్వారములయిన (పూర్వపశ్చిమదిగ్గ్రస్తములను) ఏకారణముచేత వేఱువేఱుగాఁ బొందుచున్నావో, ఆకారణముచేత విశాలమును, హింసారహితమునుఁ దేజోవంతమును అగు గృహమును, అనేకగోవ్రులుకల యన్నములను ఓదేవీ! మాకిమ్ము.

ఋ౩. సంనోరాయా బృహతా విశ్వపేశసా మిమిక్ష్వా సమిళాభిరా।
సంద్యుమ్నేన విశ్వతురోషో మహి సం వాజై ర్వాజినీవతి॥

వ॥ ఓఉషస్సా! బహువిధమయిన గొప్పధనముతో మమ్ము ముంచివేయుము. అట్లే గోవులతోఁగూర్చుము. ఓమహనీయురాలా! సర్వశత్రువులను హింసించు కీర్తితోఁ గూర్చుము. అన్నసాధనమగు పనులుకలదానా! అన్నముతో (మమ్ముఁ) గూర్చుము.

## సూక్తము. ౪౯.

(ఋషి - కణ్వపుత్రుండగు ప్రస్కణ్వుండు. ఛందస్సు - అనుష్టుప్: దేవత - ఉషస్సు.)

౫౦౩. ఉషో భద్రేభి రాగహి దివశ్చిద్రోచనా దధి ।
వహం త్వరుణప్సవ ఉప త్వా సోమినో గృహమ్॥

దం॥ ఉషాదేవతా! శోభనమార్గములద్వారా ప్రకాశించుచు వెలుఁగుచున్నట్టి అంతరిక్షమునుండిరమ్ము. ఎఱ్ఱనిగోవులు యజమానుని దేవయజన గృహమునకు నిన్ను బొందించును.

౫౦౪. సుపేశసం సుఖం రథం యమధ్యస్థా ఉషస్త్వమ్ ।
తేనా సుశ్రవసం జనం ప్రావాద్య దుహితర్దివః॥

దం॥ ద్యుదేవతాపుత్రివగు నోఉషా! శోభనావయవములుగల్గి సుఖమైన యేరథమును నీ వెక్కితివో ఆరథముతో శోభనహవిస్సులుగల జనుని యిప్పుడు సమీపించుము.

౫౦౫. వయ శ్చిత్తే పతత్రిణో ద్విప చ్చతుష్ప దర్జుని ।
ఉషః ప్రారన్నృతూ రను దివో అన్తేభ్య స్పరి॥

దం॥ తెల్లనికాన్తిగల ఉషోదేవీ! నిన్ననుసరించి నడుచుటకు ద్విపాదచతుష్పాద జంతువులును, అంతరిక్షము చివరల మీఁదినుండి ఱెక్కలుగల పక్షులును బాగుగ నడచుచున్నవి.

౫౦౬. వ్యుచ్ఛన్తీ హి రశ్మిభి ర్విశ్వమాభాసి రోచనమ్ ।
తాం త్వాముష ర్వసూయవో గీర్భిః కణ్వా అహూషత॥

దం॥ ఓఉషస్సా! చీకటిని బోఁగొట్టుచు నీవు నీతేజస్సులతో సకల ప్రపంచమును ప్రకాశించునట్లు వెలుంగుటచేత నిన్ను ధనకాములగు మేధావులు (ఋత్విజులు) వాక్కులతో స్తుతించుచున్నారు.

## సూక్తము. ౫౦.

(ఋషి - ప్రస్కణ్వుఁడు; ఛందస్సు - ౧, ౯, గాయత్రి; ౧౦, ౧౩, అనుష్టుప్; దేవత - సూర్యుఁడు)

౫౮౭. ఉదుత్యం జాతవేదసం దేవం వహన్తి కేతవః । దృశే విశ్వాయ సూర్యమ్॥

దం॥ తెలివినిగలిగించు సూర్యాశ్వములు-లేక-సూర్యకిరణములు జంతువులకు జ్ఞానమిచ్చుటకై ఆ సూర్యదేవుని అందఱును జూచుటకు మీఁదుగా వహించుచున్నవి.

౫౮౮. అప త్యే తాయవో యథా నక్షత్రా యన్త్యక్తుభిః । సూరాయ విశ్వచక్షసే॥

దం॥ ప్రసిద్ధమయిన దొంగవలె నక్షత్రములు రాత్రులతోఁగూడ విశ్వప్రకాశకుఁడగు సూర్యుని (రాకచూచి) పాఱిపోవుచున్నవి.

౫౮౯. అదృశ్ర మస్య కేతవో విరశ్మయో జనాఁ అను । భ్రాజన్తో అగ్నయో యథా॥

దం॥ సూర్యుని జండాలనందగిన కిరణములు ప్రకాశించు నగ్నులవలె జనులనందఱిని వరుసగాఁ జూచుచున్నవి.

౫౯౦. తరణి ర్విశ్వదర్శతో జ్యోతిష్కృదసి సూర్య । విశ్వమాభాసి రోచనమ్॥

దం॥ ఓ సూర్యుఁడా! నీవు తరణివి. (ఎవరుగమనింపలేని మార్గమునడుచు) (లేక-ఓడవు.) అయితివి. అందఱిచేతను జూడఁదగినవాఁడవు. వెలుఁగును గలిగింతువు. చంద్ర నక్షత్రాదులను గలిగించువాఁడవు. కనుకనే ప్రపంచమునంతను బ్రకాశించుచున్నావు. లేక, ఆకాశమునంతటను బ్రకాశించుచున్నావు. (రాత్రి సూర్యకాన్తి పడినందుననే చంద్ర నక్షత్రాదులు వెలుగుచున్నవి.

౫౯౧. ప్రత్యఙ్ దేవానాం విశః ప్రత్యఙ్ఙుదేషి మానుషాన్ । ప్రత్యఙ్ విశ్వం స్వర్దృశే॥

దం॥ ఓ సూర్యుఁడా! దేవవిశులకు (మరుత్తులకు) అభిముఖముగాను, మనుష్యులకు అభిముఖముగాను, స్వర్గమునకు నభిముఖముగాను, గనఁబడుచు నుదయింతువు. (అందఱికిని సూర్యుఁడభిముఖముగానే యుండును.)

౫౦-౬. యేనా పావక చక్షసా భురణ్యన్తం జనా అను। త్వం వరుణ పశ్యసి॥

దం॥ అన్నిటిని పవిత్రముచేయునట్టి, అనిష్టములనివారించునట్టివాఁడా! (సూర్యా! జనులను బోషించుచున్న ఏప్రకాశముతోఁ జూచుచున్నావో దానిని (స్తుతింతుము. అని ముందుకన్వయము.)

౫౦-౭. విద్యామేషి రజస్పృథ్వహా మిమానో అక్తుభిః। పశ్యఞ్జన్మాని సూర్య॥

దం॥ ఓసూర్య! రాత్రులతోఁగూడఁ బగళ్లను జేయుచు జన్మించినవారినెల్లఁ జూచుచు విశాలమయిన అంతరిక్షలోకమును విశేషముగా గమనించుచున్నావు. (సూర్య=ప్రేరించువాఁడని వ్యు.)

౫౦-౮. సప్త త్వా హరితో రథే వహన్తి దేవ సూర్య। శోచిష్కేశం విచక్షణ॥

దం॥ ఓ సూర్యదేవ! ప్రకాశించువాఁడా! కాంతులే కేశములుగాఁగలవాఁడా! ఏడుగుఱ్ఱములు (లేకకిరణములు) నిన్నుఁ నడిపించుచున్నవి. లేక కొనిపోవుచున్నవి.

౫౦-౯. అయుక్త సప్త శున్ధ్యువః సూరో రథస్య నప్త్యః। తాభిర్యాతి స్వయుక్తిభిః॥

దం॥ రథమును బడకుండనిలిపిన యేడు ఆడుగుఱ్ఱములను రథమునఁ బూన్చెను. ఆరథము తమంతామే పూన్చుకొన్న ఆగుఱ్ఱములతోఁ నడచుచున్నది.

౫౦-౧౦. ఉద్వయం తమసస్పరి జ్యోతిష్పశ్యన్త ఉత్తరమ్।
దేవం దేవత్రా సూర్యమగన్మ జ్యోతిరుత్తమమ్॥

దం॥ చీఁకటితరువాతనుండు-లేక-పాపములవెలుపలను ఉండునట్టి తేజోవంతుఁడును, ఉత్కృష్టదేవతలలోఁ దానశీలుఁడునైన సూర్యునిఁజూచుచున్నవారమై మేము ఉత్కృష్టతమమయిన తేజస్సును బొందుచున్నాము.

౫౦-౧౧. ఉద్యన్నద్య మిత్రమహ ఆరోహన్నుత్తరాం దివమ్।
హృద్రోగం మమ సూర్య హరిమాణం చ నాశయ॥

వ॥ అందఱకునను కూలమగు దీప్తికల సూర్య! ఇపుడుదయించుచు నెత్తయి యంతరిక్షమం దెక్కుచు నీవు నాహృదయరోగమును; కాంతినిదగ్గించునట్టి, పచ్చని కాన్తికలిగించునట్టి, కామెలపాండు- మొదలగు (బాహ్యరోగములను) నశింపఁ జేయుము.

౫౯౮. శుకేషు మే హరిమాణం రోపణాకాసు దధ్మసి ।

అథో హారిద్రవేషు మే హరిమాణం నిదధ్మసి॥

వ॥ నాపచ్చఁదనమును చిలుకలందు గోరువంకలందును ఉంచుచున్నాము. మఱియు. హారిదళము చెట్లయందుఁ బచ్చదనము నుంచుచున్నాము.

౫౯౯. ఉదగాదయ మాదిత్యో విశ్వేన సహసాసహ ।

ద్విషన్తం మహ్యం రన్ధయన్మో అహంద్విషతే రధమ్॥

వ॥ ఈయెదుటఁ గనఁబడుచున్న సూర్యుఁడు నాతో విరోధించినవారిని, లేక, నన్ను బాధించురోగములను, హింసించుచు సమస్తబలముతో నుదయించుచున్నాఁడు. నన్ను బాధించువారిని, లేక. బాధించువాటిని నేను హింసింపను. (సూర్యుఁడేహింసించుఁ గాకని తా॥)

ఇట్లు ప్రథమమండలమునఁ దొమ్మిదవ అనువాకము. శ్రీ శ్రీ శ్రీ

—:-O-:—

## అనువాకము. ౧౦.

### సూక్తము ౫౧.

(ఋషి - అంగిరసుని కొమారుఁడు సవ్యుఁడు; ఛందస్సు - ౧ - ౧౩ జగతి; ౧౪, ౧౫ త్రిష్టుప్; దేవత - ఇంద్రుఁడు.)

౬౦౦. అభీత్యం మేషం పురుహూతమృగ్మియ మిన్ద్రంగీర్భిర్మదతావస్వో అర్ణవమ్ ।

యస్యద్యావో నవిచరన్తి మానుషాభుజే మంహిష్ఠ మభివిప్ర మర్చత॥

తా॥ శత్రువులతో యుద్ధము చేయుచున్న బహుమందిచే బిలువఁబడుచున్న ఋక్కుల చేత స్తుతింపఁదగిన ధనముకకుఁ బోటయిన యింద్రుని వాక్కులతో స్తుతింపుఁడు. (ఋత్విక్కులారా! అని సంబోధన) మఱియు ఎవని కార్యములందు సూర్యకిరణము లందువలె మనుష్యుల సకల హితములు గలవో, భోగములకెవఁడు మహాశీయుఁడో, బుద్ధిశాలియగు నాయింద్రుని బూజింపుఁడు.

౬౦౧. అభీమవన్వన్త్స్వభిష్టి మూతయో న్తరిక్షప్రాంతవిషీభి రావృతమ్ ।

ఇన్ద్రందక్షాస ఋభవో మదచ్యుతం శతక్రతుంజవనీ సూనృతారుహత్ ॥

తా॥ రక్షించువారును, వృద్ధిపఱచువారును, అగు ఋభవులు (మరుత్తులు) శుభమయిన రాకగలవాఁడును, తన తేజస్సుతో ద్యులోకమును బ్రకాశింపఁజేయువాఁడును, బలముతోఁగూడినవాఁడును, గర్వమునణంచువాఁడును, బహువిధకర్మలాచరింపఁజేయువాఁడును, అగు నింద్రునకభిముఖులై యనుసరించిరి. (దేవతలందఱు ఇంద్రుని విడిచి యుద్ధములోఁ బాఱిపోవఁగా మరుత్తులు మాత్రమే నిలిచి సహాయులయిరని తా॥) సత్యప్రియమైన హెచ్చరికవాక్కు బయలువెడలినది. (వృత్రవధ సందర్భములోనే హెచ్చరించిరని తా॥)

౬౦౨. త్వం గోత్ర మఙ్గిరోభ్యో వృణో రపోతా త్రయే శతదురేషు గాతువిత్ ।

ససేన చిద్విమదాయా వహో వస్వాజా వద్రిం వావసానస్య నర్తయన్ ॥

తా॥ ఇంద్రా! నీవు అంగిరులకు గోత్రమును (=మేఘమును) తెఱచితివి. మఱియు శతద్వారయన్త్రములలో (బడవేయఁబడిన) అత్త్రికిమార్గమును జెప్పితివి. విమదుఁడను ఋషికి అన్నమును గలుగఁజేసితివి. యుద్ధములలో నున్న (ఇతరర్థులకు) వజ్రము నాడించుచు ధనమిచ్చితివి.

౬౦౩. త్వమపా మపిధానా వృణో రపాధారయః పర్వతే దానుమద్వసు ।

వృత్రం యదిన్ద్ర శవసా వధీరహి మాదిత్సూర్యం దివ్యారోహయో దృశే ॥

దం॥ ఇంద్రా! ఉదకముల నాచ్ఛాదించియున్న (మేఘములను) విడఁదీసితివి. పర్వతమందుండి హింసచేయుచున్న (శత్రువుల) ధనములను దీసికొని యుంటివి. (మూఁడులోకములావరించియున్న) వృత్రుని అన్నిఁటిని బాధచేయుచున్న వానిని నీవెపుడు చంపితివో, ఆతరువాతనే కనఁబడుటకు సూర్యుని ద్యులోక మెక్కించితివి. (వృత్రుఁడనఁగా మేఘమే అని తా॥)

౬౦౪. త్వం మాయాభిరపమాయినో ధమః స్వధాభి ర్యేఅధి శుప్తావజుహ్వత ।

త్వంపిప్రోర్నృమణః ప్రారుజః పురః ప్రఋజిశ్వానం దస్యుహత్యేష్వావిథ॥

దం॥ ఎవరు హవిస్సులతోఁ దమచక్కని నోరులయందు హోమము చేసికొనిరో, (అనఁగా నగ్నియందుఁ గాదని) అమాయావంతులగు నసురులను నీవు మాయలతో (వధోపాయములతో నని తా॥) మర్దించితివి. నరులను రక్షించువాఁడా! పిప్రువను వానియొక్క గృహములను బ్రద్దలుకొట్టితివి. ఋజిశ్వానుఁడనెడువానిని శత్రువుల యుద్ధములలో రక్షించితివి.

౬౦౫. త్వం కుత్సం శుష్ణహత్యేష్వావిథారన్ధయోఽతిథిగ్వాయ శమ్బరమ్ ।

మహాన్తం చిదర్బుదం నిక్రమీః పదాసనాదేవ దస్యుహత్యాయజజ్ఞిషే॥

పద॥ ఇంద్రా! శుష్ణుఁడనువాని యుద్ధమందు కుత్సుఁడనువానిని రక్షించితివి. అతిథిగ్వుఁడనువానికై శంబరుని నిరోధించితివి. ఎంతగొప్పవాఁడయ్యును అర్బుదుని నీపాదముచే నణఁచివేసితివి. కావున దస్యులఁ జంపుటకే చాలకాలమునుండి అవతరించితివి. (దస్యు=క్షయింపఁజేయువాఁడు అని తా॥)

౬౦౬. త్వే విశ్వా తవిషీ సధ్ర్యగ్ఘితా తవ రాధః సోమపీథాయ హర్షతే ।

తవ వజ్రశ్చికితే బాహ్వోర్హితో వృశ్చా శత్రోరవ విశ్వాని వృష్ణ్యా॥

దం॥ ఓ యింద్రా! నీయందు బలమంతయు నభిముఖముగా నుంచఁబడినది. నీ మనస్సు సోమపానమునకు త్వరపడుచున్నది. నీబాహువుల రెంటియందు వజ్రము ఉంచఁబడి కనఁబడుచున్నది. కనుక శత్రువుయొక్క సర్వవీర్యమును ఛేదించితివి.

౬౦౭. విజానీహ్యార్యాన్యేచ దస్యవో బర్హిష్మతే రంధయా శాసదవ్రతాన్ ।

శాకీభవ యజమానస్య చోదితా విశ్వేత్తా తే సధమాదేషు చాకన॥

దం॥ ఇంద్రా! ఆర్యులెవరో తెలిసికొనుము. ఎవరు దస్యులో దెలిసికొనుము. యజమానుని కర్మలను భగ్నముచేయువారిని శాసించుచు యజమానునకుఁ గర్మ యందుత్సాహము గలిగించుము. నీయాపనులన్నిఁటిని స్తుతింపఁగోరుచున్నాను. (ఆర్య=కర్మలుచేయువాఁడు.)

౬౦౮. అనువ్రతాయ రంధయన్నపవ్రతా నాభూభి రింద్రః శ్నథయన్ననాభువః ।

వృద్ధస్య చిద్వర్ధతో ద్యామినక్షతః స్తవానో వమ్రో విజఘాన సందిహః॥

దం॥ వ్రతములొనరించు యజ్ఞకర్తలకొఱకుఁ గర్మలుచేయనివారిని లోఁగఁదీయుచు, స్తుతిచేయువారికై స్తుతిచేయనివారిని హింసించుచు నింద్రుఁడు ఉన్నాఁడు. అది వఱకు వృద్ధినొందినవాఁడయ్యును మరల వృద్ధినొందుచు నంతరిక్షమునందున్న యింద్రునియొక్క స్తుతిని జేయు వమ్రఋషి బాగుగఁబెఱిగిన వల్మీకవపను (అదొక యజ్ఞసంభారమట) తెచ్చెను.

౬౦౯. తక్షద్యత్త ఉశనా సహసా సహో విరోదసీ మజ్మనా బాధతే శవః ।

ఆత్వావాతస్య నృమణో మనోయుజ ఆపూర్యమాణమవహన్నభిశ్రవః॥

దం॥ ఇంద్రా! శుక్రుఁడు తనబలముచేత నిన్నెపుడు సానఁబట్టెనో. అపుడు నీబలము తీక్ష్ణమై భూమ్యంతరిక్షముల రెంటిని బాధించెను. నరులను పాలించువాఁడా! తలఁచినమాత్రాన రథమును బూన్చుకొను వాయువుయొక్క గుఱ్ఱములు హవిస్సుల కొఱకు నిన్నభిముఖముగాఁదెచ్చెను.

౬౧౦. మన్దిష్ట యదుశనే కావ్యే సచా ఇన్ద్రో వఙ్కూ వఙ్కుతరాధితిష్ఠతి ।

ఉగ్రో యయిం నిరపః స్రోతసాసృజద్విశుష్ణస్య దృంహితా ఐరయత్పురః॥

వ॥ ఎప్పుడు శుక్రుఁడు స్తుతించుచుఁ గోరెనో, అపుడు ఇంద్రుఁడు పారిత్రప్పించి వంకరగానడచు గుఱ్ఱములను (బూన్చిన) రథమెక్కి—ను పరువెత్తుచున్న (మేఘముల నుండి) ఉగ్రుఁడై యుదకములను బయలువఱచెను. శుష్ణాసురుని గొప్పపట్టణములను నానావిధములఁ జెదరఁగొట్టెను. (ఇచట శుక్రుఁడు అనఁగా యజమానుఁడని భాష్యం)

౬౧౧. ఆస్మారథం వృషపాణేషు తిష్ఠసి శార్యాతస్య ప్రభృతా యేషు మన్దసే ।
ఇన్ద్ర యథా సుతసోమేషు చాకనో నర్వాణం శ్లోకమారోహసే దివి॥

వ॥ ఇంద్రా! సోమపానముల నిమిత్తము రథము నెక్కితివి. వేటినిమిత్తము నీవు హర్షించితివో, యాసోమములు శర్యాతునిచేత సంపాదింపఁబడినవి. ఎట్లు అభిషవించిన సోమములుగల యజ్ఞములందుఁ గోరికగల్గితివో! అట్లు స్థిరమైన స్తుతిని బొందుచు ద్యులోకమందు నిలిచితివి.

౬౧౨. అదదా అర్భాం మహతే వచస్యవే కక్షీవతే వృచయామిన్ద్ర సున్వతే ।
మేనా భవో వృషణశ్వస్య సుక్రతో విశ్వేత్తా తే సవనేషు ప్రవాచ్యా॥

వ॥ గొప్పవాఁడును స్తుతించువాఁడును, యజ్ఞము చేయఁదలఁచినవాఁడును, అగు కక్షీవంతునికొఱకు ఇంద్రా! వృచయయను చిన్నదానిని యిచ్చితివి. శుభకర్మ లొనరించువాఁడా! వృషణశ్వుని కూతురయిన మేనయను కన్యను కామించితివి. అట్టి నీ పనులన్నియు యజ్ఞములందుఁ జెప్పఁదగియున్నవి. (ముసలివాఁడై పని యేమియుఁ జేయలేని దీర్ఘతముఁడను ఋషిని భార్యాపుత్రులేటిలో కట్టెలకుఁ గట్టి పాఱవేసిరట, అదియేటఁగొట్టుకొని వచ్చుచుండెను. అపుడంగరాజుభార్యలతో జలక్రీడ లాడుచుండెను. అతనిని విప్పి తనయింటికిఁ గొంపోయి అతని మహిమ దెలిసికొని తన భార్యయందొక కొమారుని గనుమని కోరెనట! భార్య అప్పటికంగీకరించి ఆసమయమున దాసిని బంపెనట! అతఁడామెను నీళ్లుచల్లి మంత్రించి యామెతో భోగించెనట! ఆమెకి కక్షీవంతుఁడు పుట్టెను. కక్షీవంతుఁడు యజ్ఞము చేయఁదలచినపుడు ఇంద్రుఁడు వృచయ యనుదాని నిచ్చెనట!

౬౧౩. ఇన్ద్రో అశ్రాయి సుధ్యో నిరేకే పజ్రేషు స్తోమో దుర్యో న యూపః ।
అశ్వయుర్గవ్యూ రథయుర్వసూయురిన్ద్ర ఇద్రాయః క్షయతి ప్రయన్తా॥

దం॥ ఇంద్రుఁడు శోభనకర్మలుచేయు యజమానుల లేమిఁ (బోఁగొట్టు) నిమిత్తము వారి నాశ్రయించెను. ప్రజల (=అంగిరసులు) యందు స్తంభమువలె స్తవము పాదుకొని యున్నది. (ఇవ్వఁదలఁచిన) ధనమిచ్చువాఁడై యింద్రుఁడే అశ్వములఁగోరుచు గోవులఁగోరుచుఁ వర్తించుచున్నాఁడు.

౬౧౫ ఇదం నమో వృషభాయ స్వరాజే సత్యశుష్మాయ తవసే వాచి ।

అస్మిన్నింద్ర వృజనే సర్వవీరా స్మత్సూరిభి స్తవ శర్మన్త్స్యామ॥

దం॥ వర్షించుస్వభావముకల్గి నీయంత నీవు విరాజిల్లునట్టియు, సత్యమయిన బలము గలిగినట్టియు, మిక్కిలివృద్ధినొందినట్టి, నీకొఱకు ఈనమస్కారమంత్రము ఉచ్చరింపఁబడెను. ఈయుద్ధమందలి వీరులతోఁగూడి మేము నీవిచ్చిన శుభమయిన యజ్ఞగృహమందు విద్వాంసులతో (ఋత్విజులతోఁ)గూడియున్నాము.

---

## సూక్తము. ౫౨.

(ఋషి - సవ్యుఁడు. దేవత - ఇంద్రుఁడు ఛందస్సు - ౧౩ ౧౫ త్రిష్టుప్: తక్కినవి జగతి)

౬౧౬. త్యం సుమేషం మహయా స్వర్విదం శతం యస్య సుభ్వః సాకమీరతే ।

అత్యం న వాజం హవనస్యదం రథమేంద్రం వవృత్యామవసే సువృక్తిభిః॥

దం॥ స్తుతికర్తలు నూర్గురు నొక్కమాఱే యెవనినిస్తుతించుచున్నారో లేక ఎవనిని నూరుగుఱ్ఱములు లాగుచున్నవో, అట్టి శత్రువులతోఁ బోట్లాడుచున్నవాఁడును స్వర్గమందున్నవాఁడును అగు నింద్రుని మనరక్షణకొఱకుఁ జక్కని స్తవముతో స్తుతించుచున్నాను. వేగముగల గుఱ్ఱమువలె యాగమునకై పోవుచున్న యాతని రథమునుగూడ స్తుతించుచున్నాము.

౬౧౭. స పర్వతో న ధరుణే ష్వచ్యుతః సహస్రమూతి స్తవిషీషు వావృధే ।

ఇన్ద్రో యద్వృత్రమవధీ న్నదీవృత ముబ్జన్నర్ణాంసి జర్హృషాణో అన్ధసా॥

దం॥ హవిస్సుగానిచ్చిన యన్నములతో హర్షించుచు; నదుల నరికట్టియున్న వృత్రు నెప్పుడువధించెనో అపుడాయింద్రుఁడు ఉదకములను వర్షించుచు జలములలోఁ బర్వతమువలెఁగదలక నిలచి అనేక రక్షణలుకలవాఁడయి బలమున హెచ్చెను.

౬౧౭. సహి ద్వరో ద్వరిషు వవ్ర ఊధని చన్ద్రబుధ్నో మదవృద్ధో మనీషిభిః।
ఇన్ద్రం తమహ్వే స్వపస్యయా ధియా మంహిష్ఠరాతిం సహిపప్రి రన్ధసః॥

దం॥ యుద్ధములలోఁ దనకెదురుగా నావరించినవారిపై ఇంద్రుఁడు ఉరుకును. నీరు లేని యాకసమున వ్యాపించును. కనుకనే సర్వప్రజలకు సంతోషమూలమై (సోమములచేత) మదించియుండును ఎక్కుడు ధనములుగల యాయింద్రుని ఋత్విజులతోఁ గలిసి నేను మంచికర్మల కుపయోగించు బుద్ధితోఁ బిలుచుచున్నాను. అతఁడుగదా! అన్నమునుబూరించువాఁడు.

౬౧౮. ఆ యం పృణన్తి దివి సద్మబర్హిషః సముద్రంనసుభ్వస్స్వా అభిష్టయః।
తం వృత్రహత్యే అను తస్థు రూతయశ్శుష్మా ఇన్ద్రమవాతా అహ్రుతప్సవః॥

దం॥ చక్కగా జన్మించిన తన నదులు సముద్రునింబూరించునట్లు యజ్ఞస్థానమం దున్న సోమములు స్వర్గమందున్న యింద్రుని బూరించుచున్నవి. శత్రువులను శోషింపఁజేయునట్టియు, ఎదురు తగులువారు లేనట్టియు, నిష్కపట రూపములు గలట్టియు, మరుత్తులు వృత్రులతోటి యుద్ధములలో అభిముఖులగుచు, రక్షకులగుచు ఆయింద్రు ననుసరించిరి.

౬౧౯. అభి స్వవృష్టిం మదే అస్య యుధ్యతో రఘ్వీరివ ప్రవణే సస్రు రూతయః।
ఇన్ద్రో యద్వజ్రీ ధృషమాణో అన్ధసా భినద్వలస్య పరిధీరివ త్రితః॥

దం॥ మరుత్తులు (సోమపాన) మత్తులైయుండి (వృత్రునితో యుద్ధముచేయుచున్న యింద్రు నెదుట; ఉదకములు పల్లపునేలకుఁబోవునట్లు; వర్షమునకు స్థానమయియున్న (వృత్రున)కెదురుగా నడిచిరి. ఇంద్రుఁడు సోమపానముచేతఁ బ్రగల్భుఁడయియున్నందున త్రితుఁడు (పూర్వము) మూఁడు పరిధులను భేదించినట్లు; బలుడను వానిని భేదించెను. (హోమాగ్ని కణములను అగ్ని ముమ్మాఱు నీటవేయఁగా. ఏకత, ద్వైత త్రితులను వారు పుట్టిరట! అందు త్రితుని రాక్షసులు నూతఁద్రోసివేసి మూఁతబెట్టిరట మూఁడుమూఁతలట! ఆమూఁటిని బ్రద్దలుచేసుకొని త్రితుడు బయటఁబడెనట.)

౬-౨౦. పరీం ఘృణా చరతి తిత్విషే శవోపో వృత్వీ రజసో బుధ్నమాశయత్ ।

వృత్రస్య యత్ప్రవణే దుర్గృభిశ్వనో నిజఘన్థ హన్వోరింద్ర తన్యతుమ్॥

దం॥ ఉదకములనావరించిన వృత్రుఁడు అంతరిక్షమునుపరిభాగమందాశ్రయించి యుండెను. ఆకాశము నొరయుచు నితరులకుఁ దెలియకయున్న యా వృత్రుని దవుడలు ఇంద్రా! ధ్వనించుచున్న వజ్రాయుధముతోఁ గొట్టితివి. అప్పుడు నిన్ను సర్వత్రా జయలక్ష్మీవల్లగల్గిన దీప్తివ్యాపించెను. నీబలముకూడఁ బ్రకీపించెను.

౬-౨౧. హ్రదంన హిత్వా న్యృషన్త్యూర్మయో బ్రహ్మాణీంద్ర తవయాని వర్ధనా ।

త్వష్టాచిత్తేయుజ్యం వావృధే శవ స్తతక్ష వజ్ర మభిభూత్యోజసమ్॥

దం॥ ఇంద్రా! ఏ స్తుతిమంత్రములు నిన్ను వృద్ధిపఱచునో అవి; ప్రవాహములు మడుగునుజేరినట్లు; నిన్ను జేరుచున్నవి. త్వష్టృదేవతయే నీయోగ్యమయిన బలమును వృద్ధిపఱచెను. శత్రువులఁ దిరస్కరించు వజ్రమును నతఁడే సానఁబట్టెను.

౬ ౨౨. జఘన్వాఁ ఉ హరిభిః సంభృతక్రతవింద్ర వృత్రం మనుషే గాతుయన్నపః ।

అయచ్ఛథా బాహ్వో ర్వజ్రమాయసమ ధారయో దివ్యాసూర్యం దృశే॥

దం॥ కర్మలను సంపాదించునట్టి యింద్రా! మనుష్యులకై మార్గమును వెదకుచు గుఱ్ఱములందుఁ గూర్చొని వృత్రుని సంహరించితివిగదా! తరువాత వర్షోదకములను (గారించితివి.) నీరెండుచేతులందు నినుముతోఁ దయారుచేసిన వజ్రమును ధరించితివి. అందఱికిని గనంబడుటకై అంతరిక్షమున సూర్యుని నిల్పితివి

౬-౨౩. బృహత్స్వ శ్చంద్రమమ వద్యదుక్థ్య౩ మకృణ్వతభియ సారోహణం దివః ।

యన్మానుష ప్రధనా ఇంద్రమూతయఃస్వర్నృషాచో మరుతో మదన్ననుః॥

దం॥ ఆహ్లాదకములును, బలముగలవియు, స్వర్గము నెక్కింపఁదగినవియు నగు బృహత్సామ మంత్రములు పఠించుచు (యజమానులు) వృత్రభయముచేత ఉక్థ్యము లను వేయగల స్తుతిమంత్రములను ఒసర్చిరి. మనుష్యులకు మేలుగూర్చు యుద్ధములు చేయువారును, రక్షకులును, మనుష్యులను (ప్రాణరూపమున) సేవించువారును అగు మరుత్తులు ఇంద్రునిగూడ మదింపఁజేసిరి.

౩౨౪. ద్యావ్శ్చి దస్యామవా అహేః స్వనాదయోయవీ ద్భియసాప్రజ ఇన్ద్ర తే।
వృత్రస్య యద్బ్రద్బధానస్య రోదసీమదే సుతస్య శవసాభిన చ్ఛిరః॥

దం॥ దృఢమయిన ద్యులోకముకూడ నీవృత్రుని ధ్వనివల్ల భయపడి కంపించెను. ఓ యింద్రా! అభిషవించిన సోమమునముగల నీయొక్క వజ్రాయుధము భూమ్యంతరిక్షములు బాధించునట్టి వృత్రుని శిరస్సును బలముతో భేదించునపుడు (ద్యులోకము నిశ్చలముగా నుండెను.)

౩౨౫. యది న్విన్ద్ర పృథివీ దశభుజి రహాని విశ్వా తతనన్త కృష్టయః।
అత్రాహ తే మఘవ న్విశ్రుతం సహో ద్యామను శవసా బర్హణా భువత్॥

దం॥ ఎపుడు భూమి పదిరెట్లు వృద్ధిపొందెనో, ఎపుడు మనుష్యులందఱు దినములను విస్తరింపజేసిరో అపుడు ధనవంతుఁడవగు నింద్రా! ఇక్కడనే ప్రసిద్ధముగు నీ బలమున్ను ఆ నీ బలముచేఁగల్గిన వృత్రాదివధయును ప్రఖ్యాతినందినవి. ద్యులోకమునందు నీవనుభవించితివి,

౩౨౬. త్వమస్య పారే రజసో వ్యోమనః స్వభూత్యోజా అవసే ధృషన్మనః।
చకృషే భూమిం ప్రతిమానమోజసోపః స్వః పరిభూరేష్యా దివమ్॥

దం॥ శత్రువులఁదిరస్కరించు మనసుగల యింద్రా! ఈ కనబఁడు నంతరిక్షలోకమున కవతలనున్నవాఁడవై బలమే ధనముగాగలనీవు మమ్మురక్షించుటకు భూలోకమును జేసితివి. బలవంతుల బలమునకు సాటిచెప్పఁబడిన బలముగలవాఁడవయితివి. (ఇంద్రునివంటిబలము అని) శుభముగా నడువఁదగిన అంతరిక్షలోకమును స్వాధీనపఱచుకొనియుంటివి.

౩౨౭. త్వంభువః ప్రతిమానం పృథివ్యా ఋష్వవీరస్య బృహతః పతిర్భూః।
విశ్వమాప్రా అంతరిక్షం మహిత్వా సత్యమద్ధా నకి రన్యస్త్వావాన్॥

వం॥ ఇంద్రా! నీవు పృథివితోసాటియగు విస్తీర్ణత కలవాఁడవు. దర్శనీయులగు నీరులుగల గొప్పదగు ద్యులోకమునకు అధిపతివైతివి. మహిమచేత నంతరిక్షము నంతటను నిండియున్నావు. కనుక నీవంటివాఁడు ఇతరుఁడెవఁడును లేఁడు అన్నమాట సత్యమేయగును.

౬౧౮. నయస్యద్యావా పృథివీ అనువ్యచో న సింధవో రజసో అంతమానశుః ।

నోతస్వ వృష్టింమదే అస్య యుధ్యత ఏకో అన్యచ్చ కృషే విశ్వమానుషక్॥

వం॥ ఏ ఇంద్రుని వ్యాప్తిని భూమ్యంతరిక్షములు పొంద సమర్థములు కాలేక పోయెనో, ఏయింద్రుని తేజస్సునంతము అంతరిక్షలోకమునఁ బ్రవహించునుదకములు పొందలేకపోయెనో అట్టి యింద్రా! సోమపానమదమెక్కి యుద్ధముచేయునపుడు నీబలమును వర్షమునాపిన వృత్రాదులు (కూడ) సహింపలేకపోయిరి. కనుక నీవొక్కడవే యితర సర్వలోకమును ఆక్రమించుకొనియుంటివి.

౬౧౯. ఆర్చన్నత్ర మరుతః సస్మిన్నాజౌ విశ్వే దేవాసో అమద న్ననుత్వా ।

వృత్రస్య యద్భృష్టి మతా వధేన నిత్వమింద్ర ప్రత్యానం జఘన్థ॥

వం॥ ఓ యింద్రా! మరుత్తులు నిన్ను ఈ యుద్ధమందు హెచ్చరించిరి. అన్ని యుద్ధములందును దేవతలందఱును నిన్ననుసరించి మదించిరి. అపుడింద్రుఁడా! అంచులుకల వజ్రముతో వృత్రుని ముఖమందుఁగొట్టితివి.

—(;-o-;)—

సూక్తము. ౫౩.

(ఋషి - సవ్యుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - ౧౦, ౧౧ త్రిష్టుప్; ౧, - ౯, జగతి)

౬౨౦. న్యూషుమువాచం ప్రమహే భరామహే గిర ఇంద్రాయ సదనే వివస్వతః।

నూచిద్ధి రత్నం ససతా మివావి దన్న దుష్టుతి ర్ద్రవిణోదేషు శస్యతే॥

వం॥ నిదురపోయినవాని ధనము నపహరించినట్లు ఇంద్రుఁడసురుల ధనముల నపహరించును గావునఁ బరిచర్యచేయు యజమానుని యజ్ఞగృహమందు గొప్ప

వాఁడగు నింద్రునికై స్తుతులు చేయఁబడుచున్నవి కావుననే, మేమింద్రుని జక్కఁగా స్తుతింతుము. దాతలయెడల చెడుస్తుతి చేయరాదు. (అనఁగా అవతివత స్తోత్ర పాఠాలు చేయరాదని తా॥)

౬౩౧. దురో అశ్వస్య దుర ఇంద్ర గోరసి దురో యవస్య వసున ఇనస్పతిః।

శిక్షానరః ప్రదివో అకామకర్శనః సఖా సఖిభ్య స్తమిదం గృణీమసి॥

దం॥ ఓ యింద్రా! నీవు అశ్వదాతవు, గోదాతవు, ధాన్యదాతవు, ధనమున కధిపతివి. అందఱినిపాలింతువు. దాతృత్వము నడుపువాఁడవు. పురాతనుఁడవు. కోరిన కోరికలు త్రోసివేయనివాఁడవు. నీసఖులగు (యజమానులకు) ప్రియుఁడవు. కనుక నిన్నుగూర్చి యీవాక్యను బలుకుచున్నాము.

౬౩౨. శచీవ ఇంద్ర పురుకృ ద్ద్యుమ త్తమ తవేదిద మభిత శ్చేకితే వసు।

అతః సంగృ భ్యాభిభూత ఆభర మాత్వాయతో జరితుః కామమూనయీః॥

దం॥ ప్రజ్ఞాశాలివగు నోయింద్రా! గొప్పకార్యములుచేసినవాఁడవు. అతికాన్తి మంతుఁడవు. సర్వత్రాఉండు ధనమంతయు నీదేయని తెలియఁబడుచున్నది. కనుక శత్రువులఁ దిరస్కరించి ధనమును స్వీకరించి మాకిమ్ము. నిన్ను దనవానిగాఁగోరు యజమానుని కోరికను దగ్గింపకుము.

౬౩౩. ఏభిర్ద్యుభిః సుమనా ఏభిరిన్దుభి ర్నిరుంధానో అమతిం గోభిరశ్వినా।

ఇన్ద్రేణ దస్యుం దరయంత ఇందుభి ర్యుతద్వేషసః సమిషారభేమహి॥

దం॥ ఓ యింద్రా! ఈ ప్రకాశించు హవిస్సులచేతను, ఈ సోమములచేతను (ప్రీతినొంది) గోవుతోను, అశ్వములతోను, గూడిన ధనముచేత దారిద్ర్యమును బోఁగొట్టుచు మంచిమనస్సు కలిగియుండుము. సోమములచేతఁ బ్రీతుఁడయిన ఇంద్రునిచేత శత్రువులను హింసించుచు శత్రువులకు దూరులమై యన్నముతో గూడికొందుము. (హాయిగా నన్నముతిందుమని తా॥)

౩౪. సమింద్ర రాయా సమిషారభేమహి సంవాజేభిః పురుశ్చంద్రై రభిద్యుభిః ।
సం దేవ్యా ప్రమత్యా వీరశుష్మయా గోఅగ్రయాశ్వావత్యారభేమహి॥

ప॥ ఇంద్రా! ధనముతోఁ గూడుకొందుము. అనేకుల నానందింపజేయునట్టియు దీపించునట్టియు, నన్నములతోఁ గూడియుందుము. ప్రకాశించునట్టి గోవులముందిడుకొనునట్టి, అశ్వములుగలిగినట్టి, నీయుత్కృష్టబుద్ధితో గూడియుందుము. (అనఁగా నూకీయన్నిటిని యిచ్చుబుద్ధి నీకుండుగాకని తా॥)

౩౫. తేత్వా మదా అమదన్తాని వృష్ణ్యా తేసోమాసో వృత్రహత్యేషు సత్పతే ।
యత్కారవే దశవృత్రాణ్యప్రతి బర్హిష్మతే నిసహస్రాణి బర్హయః॥

దం॥ సత్పురుషులఁ బాలించువాఁడా! వృత్రునిఁ జంపునిమిత్తము ఆ మరుత్తులపుడు నన్ను హెచ్చరించిరి. వర్షణస్వభావముగల ఆ చరుపురోడాశాదులు నిన్ను మదింపఁజేసినవి. ఆ సోమములుగూడ నిన్ను హెచ్చరించినవి. (ఎప్పుడంటే) యజ్ఞకర్తకు పదివేల శత్రువులబాధలు ఎదురులేక నీవు తొలఁగించినపుడు.

౩౬. యుధాయుధ ముపఘేదేషి ధృష్ణుయా పురాపురం సమిదం హంస్యోజసా।
నమ్యాయదిన్ద్ర సఖ్యా పరావతి నిబర్హయో నముచిం నామ మాయినమ్॥

దం॥ ఓ యింద్రా! శత్రువులను జయించునీవు యుద్ధముతరువాత యుద్ధమును జేయుచుంటివి. (అసురుల) పురములతోఁ బాటు ఈ శత్రుపురములనుగూడ బలముచేత బాగుగ నశింపఁజేసితివి ఇంద్రా! శత్రువుల వంచునట్టి వజ్రముచేత దూరదేశమందు నముచియను మాయాశీలుని నీవు హింసించినందున (నింతగా స్తవనీయుఁడ వయితివని తా॥)

౩౭. త్వంకరంజ ముతపర్ణయం వధీ స్తేజిష్ఠయా తిథిగ్వస్య వర్తనీ ।
త్వంశతా వంగృద స్యాభినత్పురో నానుదః పరిషూతా ఋజిశ్వనా॥

దం॥ ఇంద్రా! నీవు అతిథిగ్వుఁడను రాజుకొఱకై కరంజుఁడనువానిని పర్ణయుఁడనువానిని మిక్కిలి తేజస్సుగల వర్తని (ఆయుధము)తో వధించితివి. ఋజిశ్వుఁడనురాజు ఎదిరించునపుడు నూర్లకొలఁది వంగృదునిపట్టణములను భేదించితివి.

౬౩౮. త్వమేతాం జనరాజ్ఞో ద్విర్దశా బంధునా సుశ్రవ సోపజగ్ముషః ।

షష్టిమ్‌సహస్రా నవతిం నవశ్రుతో నిచక్రేణ రథ్యా దుష్పదా వృణక్॥

ద॥ ప్రసిద్ధుఁడవగు నింద్రా! సహాయము లేని సుశ్రవుఁడను రాజుతో యుద్ధమున కెదిరించినవారిని యిరువదిమంది రాజులను అరువదివేల తొంబది తొమ్మండుగురి భటులను రథము మీఁదనున్నట్టియు, శత్రువులకు లొంగనిదియు నగు చక్రముతో ఛేదించితివి. (సుశ్రవసునకు సాయపడితివని తా॥)

౬౩౯. త్వమావిథ సుశ్రవసం తవోతిభి స్తవ త్రామభి రింద్ర తూర్వయాణమ్ ।

త్వమస్మై కుత్స మతిథిగ్వ మాయుం మహే రాజ్ఞే యూనే అరంధనాయః ।

ద॥ ఇంద్రా! నీరక్షణలతో సుశ్రవసరాజును రక్షించితివి. తుర్వయాణుఁడను వానినపుడు నీ భటులచేత రక్షింపించితివి. గొప్ప యువకుఁడయిన కుత్సుని అతిథిగ్వుని ఆయువును వశవర్తులఁ జేసితివి.

౬౪౦. యఉదృచీంద్ర దేవగోపాః సఖాయస్తే శివతమా అసామ ।

త్వాంస్తోషామ త్వయా సువీరా ద్రాఘీయ ఆయుః ప్రతరం దధానాః॥

ద॥ ఓ యింద్రా! ఏ మేము యజ్ఞసమాప్తిలో నుండి దేవతలచేఁ బాలింపఁబడు నీకు సఖులమై అత్యంత సుఖవంతులమగుచున్నాము. నిన్ను స్తుతించుచున్నాము. నీచేత శోభనపుత్రవంతులమై దీర్ఘాయువు నుత్కృష్టముగాఁ బొందియుంటిమి.

---

## సూక్తము. ౫౪.

(ఋషి - సవ్యుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - ౬. ౮. ౯. ౧౧. త్రిష్టుప్; తక్కినవి జగతి).

౬౪౧. మానో అస్మిన్ మఘవన్పృత్స్వంహసి నహి తేఅంతః శవసః పరీణశే।

అక్రందయో నద్యో౩రోరువద్వనా కథా న క్షోణీ ర్భియసా సమారత॥

దం॥ ఇంద్రా! యీపాపములందును యుద్ధములందును మమ్ముఁజడవేయకుము. ఏమంటే, నీబలమున కంతము నెవ్వరును బొందలేరు. నీవు ధ్వనించుచు నదులనువాటి యుదకములను ధ్వనింప జేయుచున్నావు. నీభయముచేత మూఁడులోకములును ఎట్లు భయపడకుండఁగలవు;

౬౪౨. అర్చా॑ శ॒క్రాయ॑ శా॒కినే॒ శచీ॑వతే శృ॒ణ్వన్త॒మిన్ద్రం॑ మ॒హయ॑న్న॒భి ష్టు॑హి।
యో ధృ॒ష్ణునా॒ శవ॑సా॒ రోద॑సీ ఉ॒భే వృషా॑ వృష॒త్వా వృ॑ష॒భో న్యృ॒ఞ్జతే॑॥

దం॥ ఓయధ్వర్యుఁడా! శక్తిమంతుఁడు ప్రజ్ఞావంతుఁడునగు నింద్రునిఁబూజింపుము. స్తుతులను వినుచున్న యింద్రునిఁ బూజించుచు నభిముఖముగా స్తుతించుము. శత్రువులనోడించు బలముచేత నతఁడు భూమ్యాకాశముల నలంకరించును. వర్షమును గురిపించును. కోర్కెలను వర్షించును.

౬౪౩. అర్చా॑ ది॒వే బృ॑హ॒తే శూ॒ష్యం॑ వచః॒ స్వక్ష॑త్రం॒ యస్య॑ ధృష॒తో ధృ॒షన్మనః॑।
బృ॒హచ్ఛ్ర॑వా॒ అసు॑రో బ॒ర్హణా॑ కృ॒తః పు॒రో హరి॑భ్యాం వృష॒భో రథో॒ హి షః॥

దం॥ ఓ స్తోతా! దీప్తిమంతుఁడును గొప్పవాఁడును అగు నింద్రునికొఱకు సుఖము నిచ్చునట్టి వాక్కును ఉచ్చరింపుము. అతఁడు యుద్ధముసేయునపుడు తన బలముగల మనసు కఠినమగును. ఆయింద్రుఁడేకదా! గొప్పకీర్తి గలవాఁడు, అసురుఁడు (=బలముగలవాఁడని వ్యుత్పత్తి) శత్రువుల నోడించువాఁడు, రెండుగుఱ్ఱములచేత నున్నింపఁబడువాఁడు, కోర్కెల వర్షించువాఁడు, పరుగెత్తువాఁడును అయియున్నాఁడు.

౬౪౪. త్వం ది॒వో బృ॑హ॒తః సాను॑ కోప॒యోఽవ॒ త్మనా॑ ధృష॒తా శమ్బ॑రం భినత్।
యన్మా॒యినో॑ వ్ర॒న్దినో॑ మ॒న్దినా॑ ధృ॒షచ్ఛి॒తాం గభ॑స్తి॒మశ॑నిం పృత॒న్యసి॑॥

దం॥ ఇంద్రా! నీవుఎపుడు రాక్షససేనలుకల మాయావంతులగు రాక్షసులమీఁదను సంతోషప్రాగల్భ్యములుగలమనసుతో వాడికిరణములుగలవజ్రాయుధమునువిసరితివో, అపుడు గొప్పదగు ద్యులోకము నుపరిభాగమును గంపింపఁజేసితివి. శత్రుభయంకరుఁడ వైన నీయంత నీవే శంబరుని సంహరించితివి.

౭౮౫. నియద్వృణక్షి శ్వసనస్య మూర్ధని శుష్ణస్య చిద్ద్రవిణో రోరువద్వనా ।
ప్రాచీనేన మనసా బర్హణావతా యదద్యాచిత్కృణవః కస్త్వాపరి ॥

దం॥ ఓ యింద్రా! నీవు మేఘములచేత ధ్వనించుచు వాయువుయొక్కయు, ఫలములఁ బాకమునకుఁ దెచ్చునట్టి సర్వరసములను ఎండింపజేయునట్టి సూర్యుని యొక్కయు, నుపరిప్రదేశమందు నుదకములను నిలుపుచున్నావు. అడ్డులేక నడచు చున్న శత్రువుల హింసించునట్టి మనస్సుతో వర్షింపఁజేయుచున్నావు. కనుక నిన్ను మించియెవఁడున్నాఁడు?

౭౮౬. త్వమావిథ నర్యం తుర్వశం యదుం త్వం తుర్వీతిం వయ్యం శతక్రతో ।
త్వం రథమేతశం కృత్వ్యే ధనే త్వం పురో నవతిం దమ్భయో నవ ॥

దం॥ ఇంద్రా! నీవు నర్యుని, తుర్వశుని, యదుని (రాజులు) రక్షించితివి. ఓ శత క్రతూ! వయ్యకులమందుఁబుట్టిన తుర్వీతుని రక్షించితివి. రథుఁడు, ఏతశుఁడు అను (ఋషులను) ధననిమిత్తము యుద్ధమందు రక్షించితివి. శంబరుని తొంబదితొమ్మిది పురములను వినాశమొనరించితివి.

౭౮౭. స ఘా రాజా సత్పతిః శూశువజ్జనో రాతహవ్యః ప్రతి యః శాసమిన్వతి ।
ఉక్థా వా యో అభిగృణాతి రాధసా దానురస్మా ఉపరా పిన్వతే దివః ॥

దం॥ ఎవఁడు ఇంద్రునిగూర్చి హవిస్సునిచ్చుచు స్తుతినిబల్కునో, ఉక్థలను బఠించునో, హవీరూపమగు నన్నముతో నతని నభిముఖముగాఁ జేయునో, ఆజనుఁడుగదా సత్పురుషులఁబాలించువాఁడు! తన్ను వృద్ధిపఱచుకొన్నవాఁడగును. అట్టివానికి ఫలదాతయగు నింద్రుఁడు ద్యులోకమునుండి మేఘములను వర్షింపఁజేయును.

౭౮౮. అసమం క్షత్రమసమా మనీషా ప్ర సోమపా అపసా సన్తు నేమే ।
యే త ఇన్ద్ర దదుషో వర్ధయన్తి మహి క్షత్రం స్థవిరం వృష్ణ్యం చ ॥

వ॥ ఇంద్రునిబలము అసమానము. బుద్ధియు నసమానము. ఈ సోమపానము చేయువారు కర్మలచేత వృద్ధినొందుదురుగాక. ఓ యింద్రా! నీవు హవిస్సుల నిచ్చువారు మహాత్త్వమును, బలమును స్థిరమయిన పుంస్త్వమును, వృద్ధినొందింతువు.

ఋ౯. తుభ్యేదేతే బహులా అద్రిదుగ్ధాశ్చమూషదశ్చమసా ఇన్ద్రపానాః ।
వ్యశ్నుహి తర్పయా కామమేషా మథా మనో వసుదేయాయ కృష్వ॥

వ॥ ఇంద్రా! ఱాతితో విస్తారముగాఁ బిండి చమస(=పాత్రకొఱ్ఱ)లలోఁ బోయఁబడి నట్టి సోమములు (ఇంద్రుని) పానమునకై యివిగో, నీకొఱకే, తీసికొనుము. వీటితోఁ దృప్తిపఱచుకొమ్ము. (తరువాత) ధనము నిచ్చుటకుఁ దలంపుము.

ఋ౧౦. అపామతిష్ఠ ద్ధరుణహ్వరం తమో ఽన్తర్వృత్రస్య జఠరేషు పర్వతః ।
అభీమిన్ద్రో నద్యో వవ్రిణా హితా విశ్వా అనుష్ఠాః ప్రవణేషు జిఘ్నతే॥

వ॥ వర్షోదకములను, నిరోధించిన యొకతమస్సు కలదు. ఆతమస్సే వృత్రుడు. ఆ వృత్రుని కడుపులో మేఘమున్నది. ఈనదులు (=వర్షజలములు) ఆవరించిన వృత్రుని చేత మూయఁబడినవి. వరుసలు తీర్చియున్న సర్వోదకములును ఇంద్రుఁడు పల్లపునేలలందుఁ బడవేయుచున్నాఁడు (అనఁగా వర్షము కురిపించుచున్నాఁడని తా॥)

ఋ౧౧. స శేవృధ మధిధా ద్యుమ్న మస్మే మహి క్షత్రం జనాషాళిన్ద్ర తవ్యమ్ ।
రక్షా చ నో మఘోనః పాహి సూరీన్రాయే చ నః స్వపత్యా ఇషే ధాః॥

వ॥ ఇంద్రా! ఆ నీవు మాకు సుఖకరమయినది, గొప్పకీర్తిని గల్గించునది, శత్రువులఁ దిరస్కరించునది యగు గొప్పబలమును గలుగఁజేయుము. ఇంద్రా! మఱియు మమ్ములను ధనవంతులుగాఁజేసి పాలించుము. విద్వాంసులను బాలింపుము. ధనమును, అన్నమును, మంచి సంతానమును, మాకు నిమ్ము.

—:-o-:—

## సూక్తము. ౫౫.

(ఋషి - సవ్యుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - జగతి.)

ౘ౫౨. దివశ్చిదస్య వరిమా విపప్రథ ఇన్ద్రం నమహ్నా పృథివీ చన ప్రతి ।

భీమ స్తువిష్మాఞ్ చర్షణిభ్య ఆతపః శిశీతే వజ్రం తేజసే నవంసగః॥

దం॥ ఈ యింద్రుని ప్రభావము ద్యులోకమునకంటెను విస్తారమైయున్నది. పృథివి కూడ మహత్త్వముచేత నింద్రుని మించలేదు. శత్రుభయంకరుఁడై బలవంతుఁడై మనుష్యులకై శత్రువులను దపింపఁజేయును. ఆఁబోతు తనకొమ్ములను వాడిపెట్టునట్లు; ఇంద్రుఁడు తనవజ్రమును వాడిపెట్టుటకై సానఁబట్టుచున్నాఁడు.

ౘ౫౩. సోఽర్ణవో ననద్యః సముద్రియః ప్రతిగృభ్ణాతి విశ్రితా వరీమభిః ।

ఇన్ద్రః సోమస్య పీతయే వృషాయతే సనాత్సయుధ్మ ఓజసా పనస్యతే॥

దం॥ ఆ యింద్రుఁడు అంతరిక్షమున నున్నవాఁడయి తమమూఁతలతో విస్తరించిన యుదకములను సముద్రుఁడువలెఁ దీసికొనుచున్నాఁడు. ఆతఁడు సోమపానముకొఱకు నుత్సహించుచున్నాఁడు. యోధుఁడయిన ఆయింద్రుఁడు చిరగాలమునుండి బలము నందుఁబేరువడెను.

ౘ౫౪. త్వంతమిన్ద్ర పర్వతం సభోజసే మహోన్నృమ్ణస్య ధర్మణా మిరజ్యసి ।

ప్రవీర్యేణ దేవతాతి చేకితే విశ్వస్మా ఉగ్రః కర్మణే పురోహితః॥

దం॥ ఇంద్రుఁడా! నీవు నీభోజనముకొఱకు మేఘములను జేయలేదు. (లోకోపకారార్థమని తా॥) గొప్ప ధనవంతులను ఏలుచున్నావు. ఇంద్రుఁడు వీర్యముచేత నతిశయించినవాఁడుగాఁ దెలియఁబడుచున్నాడు. ఉగ్రుఁడైన యింద్రుడు అన్ని కార్యములకును ముందుంచఁబడెను. (దేవతలచేతనని తా॥)

ౘ౫౫. సఇద్వనే నమస్యుభి ర్వచస్యతే చారు జనేషు ప్రబ్రువాణ ఇన్ద్రియమ్ ।

వృషాచ్ఛన్దు ర్భవతి హర్యతో వృషా క్షేమేణ ధేనాం మఘవా యదిన్వతి॥

దం॥ ఆ యింద్రుఁడే అరణ్యమందు నమస్కరించువారిచేత స్తుతింపబడెను. అతఁడు జనులందుఁ దనవీర్యమును బ్రకటించుచుఁ జక్కఁగా వర్తించుచున్నాఁడు. హవిస్సులను సమర్పించునట్టి ధనవంతుఁడగు యజమానుఁడు (ఇంద్రుని) రక్షణగలిగి స్తుతివాక్కు నెప్పుడుపల్కునో, అప్పుడు కోర్కెలు వర్షించువాడును యాగకర్తలకు హెచ్చుటక ల్గించువాఁడును అగును.

౬౫౬. సఇన్మహాని సమిథాని మజ్మనా కృణోతి యుధ్మ ఓజసా జనేభ్యః ।

అధాచన శ్రద్దధతి త్విషీమత ఇన్ద్రాయ వజ్రం నిఘనిఘ్నతే వధమ్॥

దం॥ ఏయింద్రుఁడు జనులకొఱకు వధసాధనమయిన వజ్రమును (మేఘములమీఁద) గొట్టుచున్నాఁడో, అతఁడే యోధుఁడు. అంతటినికోధించు తేజముతో గొప్పయుద్ధములను జేయుచున్నాఁడు. తరువాతనే దీప్తిమంతుఁడైన యింద్రునందు జనులు నమ్మకముగలవారగుదురు. (అనఁగా గొప్పవాఁడన్న నమ్మకము.)

౬౫౭. సహి శ్రవస్యుః సదనాని కృత్రిమా క్ష్మయా వృధాన ఓజసావినాశయన్ ।

జ్యోతీంషి కృణ్వ న్నవృకాణి యజ్యవేఽవ సుక్రతుః సర్తవా అపః సృజత్॥

దం॥ యశస్సును గోరుచున్నవాఁడై కృత్రిమములయిన శత్రుపురములను బలముచేత నశింపఁజేయుచు భూమితోఁగూడఁ బెఱుగుచు జ్యోతిస్సులను (సూర్య చంద్ర నక్షత్రములని) ఆవరణము లేనివానిగాఁజేయుచు శోభనకర్మలను జేయువాఁడై యాగకర్తకొఱకు రక్షకమగునని తలఁచి ఉదకములను విడచెను. (వర్షించెను.)

౬౫౮. దానాయ మనః సోమపావన్నస్తు తేర్వాఞ్చా హరీ వన్దన శ్రుదాకృధి ।

యమిష్ఠాసః సారథయో య ఇన్ద్ర తే న త్వా కేతా ఆదభ్నువన్తి భూర్ణయః॥

దం॥ సోమపానముచేయు నింద్రా! నీమనసు (మాయిష్టముల) నిచ్చుటకగుఁగాక. స్తుతులను వినునట్టివాఁడా! నీరెండు గుఱ్ఱములు మాకు నభిముఖములగునట్లు చేయుము. నీసారథులు చక్కఁగా నడిపించువారును ప్రమాదములు కాచుకోఁదగినవారును అయియున్నారు. ఇంద్రా! నిన్ను శత్రువులు హింసింపలేరు.

౬౫౯. అప్రక్షితం వసుబిభర్షి హస్తయో రషాళ్హం సహస్తన్వి శ్రుతో దధే।
ఆవృతాసోవతాసో నకర్తృభిస్తనూషు తే క్రతవ ఇన్ద్ర భూరయః॥

దం॥ ఇంద్రుఁడా! నశించనిధనమును చేతిలోఁబట్టుకొన్నావు. ప్రసిద్ధుఁడవగు నీవు (నీ) శరీరమందు శత్రువులకు లొంగని బలమును ధరించియున్నావు. నూతిత్రోడుకొను వారు నూతిచుట్టు మూఁగినట్లు; బలముచేతఁ జేయఁబడినపనులు నీశరీరములచుట్టును ఆవరించియున్నవి. కనుకనే నీశరీరములం దనేకకర్మలు కలవు.

---

## సూక్తము, ౫౬.

(ఋషి - సవ్యుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - జగతి.)

౬౬౦. ఏష ప్రపూర్వీరవతస్య చమ్రిషోత్యోన యోషాముదయంస్త భుర్వణిః।
దక్షంమహే పాయయతే హిరణ్యయం రథమావృత్యా హరియోగమృభ్వసమ్॥

దం॥ ఈయింద్రుఁడాయజమానునివద్ద చమసలలోఁబోసిన విస్తారమయిన సోమరూపాన్నములను; మగగుఱ్ఱమాఁడుగుఱ్ఱమును జేరఁదీసికొన్నట్లు; దీసికొన్నాఁడు. సువర్ణమయాశ్వముల రథమునెక్కి సర్వకార్య సాధకమగు సోమమును ద్రావుచున్నాఁడు.

౬౬౧. తంగూర్తయో నేమన్నిషః పరీణసః సముద్రంన సంచరణే సనిష్యవః।
పతిం దక్షస్య విదథస్య నూసహో గిరిం నవేనా అధిరోహ తేజసా।

దం॥ ధనమును గోరినవర్తకులు ప్రయాణము చేయవలసివచ్చినపుడు (ఓడతో) సముద్రము నాశ్రయించినట్లు; స్తుతికర్తలు నమస్కరించుచునడుచుచు అంతటను వ్యాపించుచు, నింద్రునాశ్రయించుచున్నారు. ఓ స్తోతా! వృద్ధిపొందినట్టి యజ్ఞమునకుఁ బతియయినట్టి వానిని సహించుము. స్త్రీలు పర్వతమునధిరోహించినట్లు; (పూవులు పండ్లు కోసికొనుటకని తా॥) ఆయింద్రుని నీస్తుతులచేత నాశ్రయింపుము.

౬౬౨. స తుర్వణి ర్మహాఁ అరేణు పౌంస్యే గిరే ర్భృష్టిర్న భ్రాజతే తుజా శవః ।
యేన శుష్ణం మాయిన మాయసో మదే దుధ్ర ఆభూషు రామయన్ని దామని॥

దం॥ ఆయింద్రుఁడు శత్రువులను హింసించువాఁడయి స్తుతింపఁదగుచున్నాఁడు. ఇనుప కవచమును దొడిగినవాఁడును, మహత్కార్యములను సాధించువాఁడును, అగుచు (సోమపాన) మదమెక్కి; యేబలముచేత సర్వులను శోషింపఁజేయు మాయావియగు (అసురుని); సంకెళ్లలోఁ బడవేసెనో ఆయింద్రుని బలము యుద్ధమందు దోషము లేనిదియు, శత్రువుల హింసించునదియునయి పర్వతశిఖరమువలెఁ బ్రకాశించుచున్నది.

౬౬౩. దేవీ యదితవిషీ త్వావృధోతయ ఇన్ద్రంసి షక్త్యుషసం న సూర్యః ।
యోధృష్ణునా శవసా బాధతే తమ ఇయర్తి రేణుం బృహదర్హరిష్వణిః॥

దం॥ ఏయింద్రుఁడు ఎదురులేని బలముచేత చీకటిరూపుఁడయిన (వృత్రుని) బాధించెనో: రక్షించుమని నీచేసినస్తుతిచే వృద్ధిఁబొందిన యా యింద్రుని దివ్యమయిన బలము; సూర్యుఁడుషస్సును బొందినట్లు; ఎప్పుడుపొందెనో; అప్పుడు శత్రుబాధకుఁడగు నింద్రుఁడు శత్రువులకు గొప్ప హింసను గలిగించెను.

౬౬౪. వియత్తిరో ధరుణ మచ్యుతం రజోతిష్ఠిపో దివ ఆతాసు బర్హణా ।
స్వర్మీళ్హే యన్మద ఇన్ద్ర హర్ష్యాహన్వృత్రం నిరపామౌబ్జో అర్ణవమ్॥

దం॥ వృత్రునిచే మూఁతవేయఁబడిన, అందఱకుఁ బ్రాణాధారమైన, నాశరహితమయిన ఉదకమును బద్దలకొట్టి నీవు ఎప్పుడు ద్యులోకమునుండి విశాలమయిన దిక్కులందు నిలిపితివో; ఎప్పుడు ధనార్థమయిన యుద్ధమందు (సోమపాన) మదమెక్కి హర్షముగల శక్తితో వృత్రుసంగొట్టితివో అప్పుడు ఉదకములతోనిండిన మేఘమును గ్రిందికభిముఖమగునట్లు చేసితివి. (అనఁగా వర్షాభిముఖమొనర్చితివని తా॥)

౬౬౫. త్వం దివో ధరుణం ధిష ఓజసా పృథివ్యా ఇన్ద్ర సదనేషు మాహినః ।
త్వం సుతస్య మదే అరిణా అపో వివృత్రస్య సమయా పాష్యా రుజః॥

దం॥ వృద్ధినొందిననీవో యింద్రా! బలముచేత ద్యులోకమునుండి భూమియందు (జగత్తున) కాధారమయిన జలమును ధరించుచున్నావు; కనుకనే అభిషవించిన సోమము యొక్క మదమెక్కి మేఘములనుండి ఉదకములను బయలు వెడలిచితివి. వృత్రునిం గట్టి శిలతోఁబ్రద్దలుకొట్టితివి.

—:-౦-:—

## సూక్తము ౫౬.

(ఋషి - సవ్యుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - జగతి.)

౬౬౬. ప్రమంహిష్ఠాయ బృహతే బృహద్రయే సత్యశుష్మాయ తవసే మతిం భరే।
అపామివ ప్రవణే యస్య దుర్ధరం రాధో విశ్వాయు శవసే అపావృతమ్॥

వం॥ ఉత్తమదాతయు గుణములచే గొప్పవాఁడును, మహాధనవంతుఁడును, సత్యమగు బలముకలవాఁడును, గొప్పఆకారముగలవాడును, అగు నెవనిబలమును, పల్లపునేలకుఁబోవు జలము నాపలేనట్లు ఆపలేరో, మఱియు నేయింద్రునిచేత సర్వత్రానిండిన ధనముబలముకొఱకు తెరవబడెనో ఆయింద్రునికై యుత్తమస్తుతిని సంపాదించితిని.

౬౬౭. అధ తే విశ్వమను హాసదిష్టయ ఆపో నిమ్నేవ సవనా హవిష్మతః।
యత్పర్వతే న సమశీత హర్యత ఇన్ద్రస్య వజ్రః శ్నథితా హిరణ్యయః॥

దం॥ ఎపుడు శత్రువులఁజంపఁదలచిన యింద్రునియొక్క బంగారువజ్రము శత్రుసంహారకమై వృత్రుని విషయమై జాగ్రతగానుండెనో ఆ తరువాతనే ఇంద్రా! జగత్తంతయు నీయిష్టికొఱకయ్యెను. యజమానుని సవనములు పల్లపునేలకుదకములు చేరునట్లు నన్ను జెందినవి.

౬౬౮. అస్మై భీమాయ నమసా సమధ్వర ఉషో న శుభ్ర ఆభరా పనీయసే।
యస్య ధామ శ్రవసే నామేన్ద్రియం జ్యోతి రకారి హరితో నాయసే॥

దం॥ ఓ ఉషాదేవతా! శోభనయగు నీవు భయంకరమైనట్టి, కొనియాడఁదగినట్టి, యీ యింద్రునికై చేయుయాగమందు హవిస్సు రూపాన్నముల నిపుడు చక్కగా

సంపాదించుము ఇంద్రా! ప్రాణాధారకమగు నీ జ్యోతిస్సును సారథి గుఱ్ఱముల నడిపించునట్లు అన్నముకొఱకు నిటునటు వ్యాపించుటకు నడిపించుము.

౬౬౯. ఇమే త ఇన్ద్ర తే వయం పురుష్టుత యే త్వారభ్య చరామసి ప్రభూవసో ।

సహి త్వదన్యో గిర్వణో గిరః సఘత్ క్షోణీరివ ప్రతి నో హర్య తద్వచః॥

దం॥ అమితధనముకల యింద్రా! బహుయజమానులచేత స్తుతింపఁబడినవాఁడా! ఏ మేము నిన్నాధారముగాఁ జేసికొని (యాగమందు)ఁ బ్రవర్తించుచున్నామో, ఆ యీ మేము నీవారము. స్తుతులతోఁ బ్రార్థింపదగినవాఁడా! నీకంటె నితరుఁడు స్తుతులఁబొందలేడు. కనుక ఆ మా వాక్కును భూమికోరినట్లు కోరుము.

౬౭౦. భూరిత ఇన్ద్ర వీర్యం౩ తవ స్మస్యస్య స్తోతుర్మఘవ న్కామమాపృణ ।

అను తే ద్యౌర్బృహతీ వీర్యం మమ ఇయంచ తే పృథివీ నేమ ఓజసే॥

దం॥ ఇంద్రా! నీవీర్యము విస్తారము. అట్టి నీవారముమేము. ఓ మఘవా! (=ధనవంతుఁడా.) ఈస్తుతిపాఠకుని కోర్కెనుబూరింపుము. గొప్ప ద్యులోకముగూడ నీవీర్యమును గొనియాడుచున్నది. ఈ పృథివికూడ నీబలమునకు వంగిపోయినది.

౬౭౧. త్వం తమిన్ద్ర పర్వతం మహాముదుం వజ్రేణ వజ్రిన్పర్వశ శ్చకర్తిథ ।

అవాసృజో నివృతాః సర్తవా అపః సత్రా విశ్వం దధిషే కేవలం సహః॥

దం॥ వజ్రాయుధముగల యింద్రా! నీవు విశాలము పొడవునగు మేఘమును ప్రతి పర్వమందును (అనఁగా-కణుపులందు) కణుపునకొకొక్కముక్క యగునట్లు ఛేదించితివి. ఆమేఘముచే నావరింపఁబడిన యుదకములును ప్రవహించుటకుఁ గ్రిందుగాఁగార్చితివి. కనుకఁ బ్రపంచమంతటను వ్యాపించిన బలమును నీవే ధరించితివి. ఇదిసత్యము.

ఇట్లు ప్రథమమండలమునఁ బదియవ యనువాకము సమాప్తము. శ్రీ శ్రీ శ్రీ

## అనువాకము. ౧౧

### సూక్తము. ౫౮.

(ఋషి - నోధస్సు; దేవత - అగ్ని; ఛందస్సు - ౧-౫ జగతి; ౬-౯ త్రిష్టుప్.)

౬౭౨. నూచిత్సహోజా అమృతో నితున్దతే హోతాయద్దూతో అభవద్వివస్వతః ।
విసాధిష్ఠేభిః పథిభీ రజో మమ ఆదేవతాతా హవిషా వివాసతి॥

దం॥ బలముచేతఁబుట్టినవాఁడును (అనఁగా అరణులుబలముతో మథించి నిప్పు తీయుదురు.) మరణములేనివాఁడును అగునగ్ని శీఘ్రముగానే కాలుచున్నది. హోత యెప్పుడు యజమానుని దూతయయ్యెనో, యపుడు యోగ్యమయిన మార్గములవెంట అంతరిక్షలోకమును నిర్మించెను. యజమానుడు దేవతలను యజ్ఞమందు సేవించెను.

౬౭౩. ఆ స్వమద్మ యువమానో అజర స్తృష్వవిష్యన్న తసేషు తిష్ఠతి ।
అత్యో నపృష్ఠం ప్రుషితస్య రోచతే దివోనసాను స్తనయన్నచిక్రదత్ ।

దం॥ ముదిమిలేని యగ్ని తానుదినవలసినదానిని దనలోఁగలుపుకొని తరువాతఁ దినబోవు ననేక కఱ్ఱలలో శీఘ్రముగాఁగలియుచున్నాడు. కాల్చుటకిటునటు తిరుగునగ్ని మీఁదిమంటలు గుఱ్ఱమువలె నిటునటు పరిగెత్తుచుఁ బ్రకాశించును. అపుడు ద్యులోకముయొక్క ఎత్తైన యాకాశమును ధ్వనింపఁజేయుచున్నది.

౬౭౪. క్రాణారుద్రేభిర్వసుభిః పురోహితో హోతా నిషత్తో రయిషాళమర్త్యః ।
రథో నవిక్ష్వృఞ్జసాన ఆయుషువ్యానుషగ్వార్యా దేవ ఋణ్వతి ॥

దం॥ హవిస్సును మోసికొనుచు రుద్రులచేతను, వసువులచేతను ముందుంచుకొనఁబడినవాఁడు, దేవతలను బిలుచుకొనివచ్చువాఁడు, శత్రుధనములను దీసికొనివచ్చువాడు, మరణములేనివాఁడు, ప్రకాశవంతుఁడునగు నగ్ని యజమానులచేత స్తుతింపబడుచు వారికిఁగావలసిన ధనములను; లౌకిక జనులకు రథము (కావలసిన వస్తువులను దెచ్చిపెట్టు) రీతిని దెచ్చిపెట్టును.

౬౭౫. వి వాతజూతో అతసేషు తిష్ఠతే వృథా జుహూభిః సృణ్యా తువిష్వణిః ।
తృషు యదగ్నే వనినో వృషాయసే కృష్ణంత ఏమ రుశదూర్మే అజర॥

దం॥ వాయువుచేఁ బ్రేరింపఁబడి మహాధ్వనికల్గి అగ్ని తన జిహ్వలతో బ్రసరించునట్టి తేజస్సులవెుత్తముతో ఆనాయాసముగ నున్నత వృక్షములందు విశేషించియుండును. తీక్ష్ణజ్వాలలుగల ఓ యగ్నీ! అడవిలోని చెట్లను నీవు దహించునప్పుడు వృషభమువలె గమనింతువు. ముదిమిలేనివాఁడా! నీ నడచుదారి నల్లనగును.

౬౭౬. తపుర్జమ్భో వన ఆవాతచోదితో యూథేన సాహ్వాఁ అవవాతి వంసగః ।
అభివ్రజన్నక్షితం పాజసా రజః స్థాతుశ్చరథం భయతే పతత్రిణః॥

దం॥ జ్వాలలే ఆయుధములుగాఁ గలవాఁడును వాయువుచేతఁ బ్రేరేపింపఁబడిన వాఁడునగు అగ్ని మంటలసముదాయముగలిగి యతిశయించి (పచ్చిచెట్లలోని) రసము నకై తేజోబలముచేత నభిముఖముగాఁబోవుచు నరణ్యమందు సర్వమును దిరస్కరించుచు; ఇతరుల దిరస్కరించుచు నాలమందనుగూర్చి వృషభము నడచునట్లు నడచుచున్నది. కనుక నెగిరిపడుచున్న యగ్నినుండి స్థావరములును జరములును భయపడుచున్నవి.

౬౭౭. దధుష్ట్వా భృగవో మానుషేష్వా రయిం న చారుం సుహవం జనేభ్యః ।
హోతార మగ్నే అతిథిం వరేణ్యం మిత్రం న శేవం దివ్యాయ జన్మనే॥

దం॥ ఓ యగ్నీ! యజమానునికొఱకుఁ బిలువఁదగిన దేవతలంబిలుచునట్టివాఁడవు. యజ్ఞముచేయుచోట నెల్లపుడు నుండువాఁడవు. కోరఁదగినవాడవు. స్నేహితునింబోలి మిక్కిలి సుఖమునిచ్చువాఁడవు. నిన్ను మనుష్యులలో భృగువంశఋషులు తమకు దేవజన్మకోరి శుభమయిన ధనమునుంబోలె స్థాపించిరి.

౬౭౮. హోతారం సప్త జుహ్వో యజిష్ఠం యం వాఘతో వృణతే అధ్వరేషు ।
అగ్నిం విశ్వేషా మరతిం వసూనాం సపర్యామి ప్రయసా యామిరత్నమ్॥

దం॥ హోమముచేయు నేడుగురు ఋత్విజులు యాగములందు; యజ్ఞకర్తలలో శ్రేష్ఠుడును, దేవతలను బిలుచువాఁడును, అగు, యగ్నినినే సేవించుచున్నారో సమస్త ధనములు దొరికింపఁజేయునట్టి ఆయగ్నిని హవిస్సులచేత సేవింతును. రమణీయమగు కర్మఫలములను బొందుదును.

౬౬౯. అచ్ఛిద్రాసూనో సహసో నో అద్యస్తో తృభ్యో మిత్రమహః శర్మయచ్ఛ ।

అగ్నే గృణన్త మంహస ఉరుష్యోర్జో నపాత్పూర్భి రాయసీభిః॥

దం॥ బలపుత్రుఁడవయి యనుకూలకాంతులుగల ఓయగ్నీ! (బలముతో నరణి మథించితే పుట్టినందున బలపుత్రుఁడని తా॥) మాకు నెడతెగని సుఖములనిమ్ము. ఓఅన్నపుత్రుఁడా! (అన్నము జఠరాగ్నిని బెంచునుకనుక అన్నము తండ్రియని తా॥) నిన్ను స్తుతించువానిని యినుమువలె దృఢమయిన రక్షణలతో పాపమునుండి రక్షింపుము.

౬౭౦. భవావరూథం గృణతేవిభావో భవామఘవ న్మఘవద్భ్యః శర్మ ।

ఉరుష్యాగ్నే అంహసో గృణన్తం ప్రాతర్మక్షూధి యావసు ర్జగమ్యాత్॥

దం॥ విశేష ప్రకాశముగల యగ్నీ! నిన్ను స్తుతించినవానికి గృహమవుకమ్ము. ఓ ధనవన్తుడా! యజమానునకు సుఖకరుండవుకమ్ము. పాపాత్ములనుండి నిన్ను స్తుతించు వానిని రక్షింపుము. కర్మలచేత ధనముల నార్జించునగ్ని ప్రాతఃకాలమున వచ్చుఁగాక.

---

సూక్తము. ౫౯.

(ఋషి - నోధసుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - త్రిష్టుప్)

౬౭౧. వయా ఇదగ్నే అగ్న యస్తే అన్యే త్వే విశ్వే అమృతా మాదయన్తే ।

వైశ్వానర నాభి రసి క్షితీనాం స్థూణేవ జనా ఉపమిద్యయన్థ॥

దం॥ ఓ యగ్నీ! ఇతరాగ్నులు నీశాఖలే, నీవున్నపుడే సర్వదేవతలును హర్షింతురు. సకలజంతువుల జఠరములందుండు నగ్నీ! జనులకు నాభివై స్థాపింపఁబడితివి. జనులకు నీవు గృహములకు స్తంభమువంటివాఁడవై యాధారమగుచున్నావు.

ఋ౨. మూర్ధా దివో నాభి రగ్నిః పృథివ్యా అథాభవదరతీ రోదస్యోః ।
తం త్వా దేవాసో జయన్త దేవం వైశ్వానర జ్యోతిరిదార్యాయ॥

దం॥ ఈయగ్ని ద్యులోకమునకు శిరస్సువంటిది, భూమికి నాభివంటిది, (ఆధారమని తా॥) ఆపిమ్మట భూమ్యాకాశములకు అధిపతియయ్యెను. ఓవైశ్వానరుడా! (జఠరాగ్ని పేరు వైశ్వానరుడని తా॥) ఆ నిన్ను సర్వదేవతలును ఆర్యునికొఱకు (=విద్వాంసుడు) సర్వదేవతలును తేజోరూపునిగానే పుట్టించిరిః (ఆర్య శబ్దమునకు మనుష్యుడనికూడ నర్థముగలదు.)

ఋ౩. ఆసూర్యే నరశ్మయో ధ్రువాసో వైశ్వానరే దధిరేగ్నా వసూని ।
యాపర్వతే ష్వోషధీ ష్వప్సుయా మానుషే ష్వసితస్య రాజా॥

దం॥ సూర్యునియందు నిశ్చలమయిన కిరణములు నిల్చినట్లు అగ్నియందు ధనములు నిల్పియున్నారు. కనుక నీవు పర్వతములందు నున్న ధనములకు రాజువు. అట్లే ఓషధులందు, ఉదకములందు, మనుష్యులందు, ఉన్న ధనములకురాజువయితివి.

ఋ౪. బృహతీఇవ సూనవే రోదసీ గిరోహోతా మనుష్యోనదక్షః ।
స్వర్వతే సత్యశుష్మాయ పూర్వీ ర్వైశ్వానరాయ నృతమాయ యహ్వీః॥

దం॥ భూమ్యంతరిక్షములు తన కొడుకైన వైశ్వానరునికై మఱింతపెఱిగినవివలె నున్నవి. (కొడుకు గుణములంజూచి తలిదండ్రు లుప్పొంగుచునుగాన) (బందిఖానాలో వేయబడిన) మనుష్యుడు రాజును స్తుతించునట్లు; సత్యమయిన బలముగలవాడును శోభనగమనుడునగు నగ్నిని యీ హోత (ఋత్విజులలో నొకనిపేరు) బహువిధము లయిన గొప్ప స్తుతులను జేసెను.

ఋ౫. దివశ్చిత్తే బృహతో జాతవేదో వైశ్వానర ప్రరిచే మహిత్వమ్ ।
రాజా కృష్టీనా మసి మానుషీణాం యుధా దేవేభ్యో వరివ శ్చకర్థ॥

దం॥ జాతవేద! వైశ్వానర! నీమాహాత్మ్యము గొప్పదగుట ద్యులోకముకంటెను పెరిగెను. మనువువల్లఁబుట్టిన జనులయొక్క రాజువయితివి. అసురులచేత హరింపబడిన ధనమును దేవతలకొఱకుఁ దెచ్చియిచ్చితివి. (జాత=పుట్టినవారిని-జాత= తెలిసినవాఁడు)

౬౬. ప్ర నూ మహిత్వంవృషభస్య వోచంయం పూరవో వృత్రహణం సచన్తే।
వైశ్వానరో దస్యు మగ్నిర్జఘన్వాఁ అధూనో త్కాష్ఠా అవ శంబరం భేత్॥

దం॥ వృత్రుని (=మేఘమును) సంహరించిన యే వైశ్వానరుని మనుష్యులు సేవించుచున్నారో ఆవర్షమును గురిపించు వైశ్వానరుని మాహాత్మ్యమును శీఘ్రముగాఁ జెప్పుచున్నాను. ఈవైశ్వానరాగ్ని దస్యునిఁ (=రసమును హరించునట్టి) జంపెను. శంబరుని (ఉదకములను నిరోధించినవాఁడని)భేదించెను. ఉదకములను గ్రిందఁబడునట్లుచేసెను. (ఇచట వైశ్వానర శబ్దమునకు వైద్యుతాగ్ని యర్థము చేయవలెను. జఠరాగ్నియని చెప్పరాదు.)

—(;-o-;)—

## సూక్తము. ౬౦.

(ఋషి - నోధస్సుఁడు; దేవత - అగ్ని. ఛందస్సు - త్రిష్టుప్.)

౬౭. వైశ్వానరో మహిమ్నా విశ్వకృష్టి ర్భరద్వాజేషు యజతో విభావా।
శాతవనేయే శతినీభి రగ్నిః పురుణీథే జరతే సూనృతావాన్॥

దం॥ వైశ్వానరాగ్ని మహిమచేత ప్రజలందఱు తనవారుగాఁ జేసికొన్నాఁడు. పుష్టికరమైన యాగములందు యజింపఁదగినవాఁడు, విశేషముగాఁ బ్రకాశించువాఁడు, ప్రియసత్యవాక్కులుకలవాఁడు, శతవనునికొడుకయిన పురునీథుని యందనేక స్తుతులచేత స్తుతింపఁబడినవాఁడునయ్యెను.

౬౮. వహ్నిం యశసం విదథస్య కేతుం సుప్రావ్యం దూతం సద్యోఅర్థమ్।
ద్విజన్మానం రయిమివ ప్రశస్తం రాతిం భరద్భృగవే మాతరిశ్వా॥

దం॥ హవిస్సులు మోయునట్టి, యజ్ఞమును ప్రకాశింపఁజేయునట్టి, యశస్సుగలట్టి, ఉత్తమముగా రక్షించునట్టి, వెంటనే (దేవతలవద్దకు) నడచునట్టి, రెండింటివల్లఁబుట్టినట్టి, (అరణులుగాని ద్యావాపృథువ్యులుగాని రెండు) ధనముంబోలి శ్రేష్ఠమయినట్టి, యగ్నిని వాయువు, భృగుమహర్షికి మిత్రునిగాఁజేసెను.

౬౮౯. అస్య శాసు రుభయాసః సచన్తే హవిష్మన్త ఉశిజో యే చ మర్తాః ।

దివశ్చిత్పూర్వో న్యసాది హోతా పృచ్ఛ్యో విశ్పతిర్విక్షు వేధాః ॥

దం॥ యజమాన ఋత్విక్కులయిన రెండు తెగల మనుష్యులు స్తోత్రకర్తలు హవిస్సుతోఁగూడిన యజమానులును, అనునట్టిమనుష్యులును, శాసకుఁడగు నగ్నిని సేవింతురు. (అగ్ని) సూర్యునికంటెఁ బూర్వుఁడు. ప్రజలందు హోమమునిమిత్తముంచఁబడెను. అతఁడు హోతయు, పూజ్యుఁడు, ప్రజలకుఁబతి, కోరికలనిచ్చు వాఁడును, (అగును.)

౬౯౦. తం నవ్యసీ హృద ఆజాయమాన మస్మత్సుకీర్తి ర్మధుజిహ్వ మశ్యాః ।

యమృత్విజో వృజనే మానుషాసః ప్రయస్వన్త ఆయవో జీజనన్త ॥

దం॥ ఋత్విజులును, మనువంశ్యులును, హవిరన్నములు గలవారగు జనులు యుద్ధము తటస్థించినపుడు, ఏయగ్నిని బుట్టించిరో? అట్టి; మాహృదయములనుండి పుట్టినదై మదింపఁజేయు జ్వాలలుకల యగ్నిని క్రొత్తదగు చక్కని మాస్తుతి అభిముఖమయి వ్యాపించుఁగాక.

౬౯౧. ఉశిక్పావకో వసు ర్మానుషేషు వరేణ్యో హోతాధాయి విక్షు ।

దమూనా గృహపతి ర్దమ ఆ అగ్ని ర్భువద్రయిపతీ రయీణామ్ ॥

దం॥ (ఆహుతులను) కోరుచున్నవాఁడు, పవిత్రతనుగలిగించువాఁడు, కాపురమున కాధారమయినవాఁడు, కోరఁదగినవాఁడు నగు నగ్నిమనుష్యులవద్ద నుంచఁబడెను. ఆయగ్ని శత్రుహింసాకరమగు మనసుతో గృహపాలకుఁడగుచు యజ్ఞగృహమందు ధనములలో నుత్తమధనమును బాలించువాఁడయ్యెను.

౬౫-౨. తం త్వావయం పతిమగ్నే రయీణాం ప్రశంసామో మతిభిర్గోతమాసః ।
ఆశుంనవాజమ్భరం మర్జయన్తః ప్రాతర్మక్షూ ధియావసు ర్జగమ్యాత్॥

దం॥ గోతమగోత్రమందుఁబుట్టిన మేము స్తుతించుచున్నవారమై యోయగ్నీ! అన్నమును భరించిన ధనములకుఁ బతివగు నిన్ను దలంపఁదగిన స్తుతులతో; గుఱ్ఱమును దుడుచునట్లు తుడుచుచున్నాము. (అగ్నిచుట్టును శుభ్రపఱచియుంతుమని, గుఱ్ఱమును జక్కఁగా శరీరము తుడచిలాలించునట్లని ఉపమానము) బుద్ధిచే ధనమును సంపాదించు నగ్నిప్రాతఃకాలమందు శీఘ్రముగా వచ్చుఁగాక.

—:-o-:—

## సూక్తము. ౬౧.

(ఋషి - నోధసుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - త్రిష్టుప్.)

౬౫౩. అస్మా ఇదు ప్రతవసే తురాయ ప్రయోన హర్మి స్తోమం మాహినాయ ।
ఋచీషమా యాధ్రిగవ ఓహ మిన్ద్రాయ బ్రహ్మాణి రాతతమా॥

దం॥ వృద్ధినొందినవాఁడును, త్వరగలవాఁడును, గుణాధికుఁడును, ఋక్కులలోఁ జెప్పినట్లున్నవాఁడును, అడ్డులేని గమనముకలవాఁడును, అగు నీయింద్రునకై; ఆకలి గొన్నవానికన్నమును నిర్మించునట్లు ఉత్తమమయిన స్తుతులను పూర్వులతిశయముగా నిచ్చిన హవిస్సులను నేను సిద్ధముచేయుచున్నాను.

౬౫౪. అస్మాఇదు ప్రయఇవ ప్రయంసి భరామ్యాంగూషం బాధే సువృక్తి ।
ఇన్ద్రాయ హృదా మనసా మనీషా ప్రత్నాయ పత్యే ధియో మర్జయన్త॥

దం॥ ఈయింద్రునకు అన్నమునువలె స్తుతిని సమర్పించుచున్నాను. శత్రువులను బాధింపఁదగి చక్కఁగా మనస్సునాకర్షించు స్తోత్రధ్వనిని సమకూర్చుచున్నాను. పురాతనుండును స్వామియునగు నింద్రునికొఱకు మనస్సుతో బుద్ధితో స్తుతులను సంస్కరించుచున్నారు. (ఇతర స్తోతలుకర్త.)

౬౧౫. అస్మా ఇదు త్యముపమం స్వర్షాం భరా మ్యాఙ్గూష మాస్యేన ।
మంహిష్ఠ మచ్ఛోక్తిభి ర్మతీనాం సువృక్తిభిః సూరిం వావృధధ్యై॥

దం॥ ప్రసిద్ధుఁడును, ఉపమింప హేతువయినవాఁడును, మంచి ధనదాతయు, పండి తుఁడునగు నింద్రునికొఱకై అతని వృద్ధికోరి మంచియర్థముగల్గి స్వచ్ఛమైన మాట లతో గొప్పదగు ధ్వనిని నోటితోఁ జేయుచున్నాను.

౬౧౬. అస్మా ఇదు స్తోమం సంహినోమి రథం న తష్టేవ తత్సినాయ ।
గిరశ్చ గిర్వాహసే సువృక్తీంద్రాయ విశ్వమిన్వం మేధిరాయ॥

దం॥ ఈ యింద్రునికొఱకే; చెక్కడపుపనివాఁడు రథమును జేయునట్లు శత్రు నాశమయిన స్తుతిని జేయుచున్నాను. స్తుతులను వహించువాఁడును, మేధావంతుఁడును అగు నింద్రునికొఱకుఁ జక్కగా మనసు నాకర్షించుటకై ఋక్కులను గూర్చు చున్నాను. ఉత్కృష్టమైన హవిస్సునుగూడఁ గూర్చుచున్నాను.

౬౧౭. అస్మా ఇదు సప్తిమివ శ్రవస్యేన్ద్రా యార్కం జుహ్వా౽సమఞ్జే ।
వీరం దానౌకసం వన్దధ్యై పురాం గూర్తశ్రవసం దర్మాణమ్॥

దం॥ ఈ యింద్రునికొఱకే స్తుతిసంత్రమును అన్నలాభమునకుఁ గుఱ్ఱమును దీనిను నకుఁ గూర్చునట్లు; నాలుకతోఁ గూర్చుచున్నాను. శత్రువులఁ దిరస్కరించునట్టి, దానమునకుఁ జోటయినట్టి, శత్రుపురములను భ్రష్టలుచేసి ప్రకాశాన్నమును గొనునట్టి యింద్రుని స్తుతికై పూనితిని.

౬౧౮. అస్మా ఇదుత్వష్టా తక్షద్వజ్రంస్వ పస్తమం స్వర్యంరణాయ ।
వృత్రస్య చిద్విదద్యేన మర్మతుజన్నీ శానస్తుజ తాకియేధాః॥

దం॥ శత్రుహింసకుడును, నైశ్వర్యవంతుడును, బలవంతుడును అగు నింద్రుఁడు వృత్రునియొక్క ఆయువుపట్టును నొప్పించునట్లు యే వజ్రాయుధముతోఁ గొట్టెనో ఆ శుభకర్మల నుత్తమముగాఁ జేయునట్టి, శత్రుసంహారకమయినట్టి, వజ్రాయుధమును విశ్వకర్మ యీ యింద్రునికొఱకే చేసి సానబట్టెను.

౧౯౯. అస్యేదుమాతుః సవనేషుసద్యో మహఃపితుం పపివాఞ్చార్వన్నా ।

ముషాయద్విష్ణుః పచతం సహీయా న్విధ్యద్వరాహం తిరో అద్రిమస్తా॥

దం॥ (వర్షముతో సకలజగత్తును) నిర్మించునట్టి గొప్పదగు నీయజ్ఞముయొక్క సవనములందు సోమమును (ఇంద్రుఁడు) పానముచేసెను. వెంటనే హవిస్సులను భక్షించెను. సర్వజగత్తును వ్యాపించినవాఁడై అసుర ధనముల నపహరించెను. శత్రువుల నోడించు వజ్రాయుధమును అష్టగానడచుచు విసరి మేఘమునుగొట్టెను.

౨౦౦. అస్మాఇదుగ్నా శ్చిద్దేవపత్నీ రిన్ద్రాయార్క మహిహత్యఊవుః ।

పరిద్యావా పృథివీ జభ్ర ఉర్వీనాస్య తే మహిమానంపరిష్టః॥

దం॥ ఈ యింద్రునికొఱకే దేవతలను బాలించునట్టి, నడిచే స్వభావముగలట్టి (ఛందోదేవతలు) వృత్రవధసమయమందు స్తోత్రమంత్రమును అల్లిరి (రచించిరని తా॥) ఆబుక్కు భూమ్యంతరిక్షముల నతిక్రమించినది. విస్తారములగు ఆ భూమ్యంతరిక్షములు ఈ యింద్రుని మహిమను అతిక్రమింపలేక పోయినవి.

౨౦౧. అస్యేదేవప్రరిరిచే మహిత్వం దివస్పృథివ్యాః పర్యన్తరిక్షాత్ ।

స్వరాళిన్ద్రో దమ ఆవిశ్వగూర్తః స్వరిరమత్రో వవక్షే రణాయ॥

సం॥ ఈ యింద్రునియొక్క మహిమయే ద్యులోకముకంటెను, భూమికంటెను, అంతరిక్షముకంటెను, (భూమి, ద్యులోకమధ్య సంతరిక్షము) అతిక్రమించెను. ఇంద్రుఁడు శత్రువుల మర్దించువిషయమున తన తేజస్సుతోనే విరాజిల్లువాఁడును సర్వసమర్థుఁడును, శోభనశత్రువులు కలవాడును, కొలలేనివాఁడును అయి యుద్ధమును గలుగఁజేసెను. (అనఁగా మేఘముతో మేఘమును దెబ్బలాడించెననికాని, తనబటులం బురికొల్పెననికాని తా॥)

౨౦౨. అస్యేదేవశవసా శుషన్తం వివృశ్చ ద్వజ్రేణ వృత్రమిన్ద్రః ।

గానవ్రాణా అవనీరముఞ్చ దభిశ్రవోదా వనేసచేతాః॥

వం॥ ఈ యింద్రునిబలముచేత నెండిపోవుచున్న వృత్రుని ఇంద్రుఁడు వజ్రముచేత; దొంగలు ఆవులను ఛేదించునట్లు చేదించెను. వృత్రుకు దాగుకొనుటకుఁ జోటుగా నుండిన యుదకములను విడఁగొట్టెను, ఆయింద్రుఁడు హవిస్సుయిచ్చిన యజమానునకు సమానబుద్ధితో నన్నమును అభిముఖముగా నిచ్చెను.

౨౦౩. అస్యేదు త్వేషసా రన్త సిన్ధవః పరియద్వజ్రేణ సీమయచ్ఛత్ ।
ఈశానకృద్దాశుషే దశస్యం తుర్వీతయే గాధం తుర్వణిః కః॥

వం॥ ఈ యింద్రుని ప్రకాశించుబలముచేత సముద్రములు విలాసముగా నున్నవి. ఏమంటే ఇంద్రుఁడు వజ్రముచేత నీ సముద్రములను అంతటను నియమించెను. (ఏదెక్కడ నుండవలెనో అట్లు) మఱియు ఐశ్వర్యము గలుగఁజేసికొనుచు నింద్రుఁడు యజమానునకిచ్చుచు శత్రువుల హింసించువాఁడై తుర్వీతునికొఱకు నివాసమును ఇచ్చెను.

౨౦౪. అస్మా ఇదు ప్రభరా తూతుజానో వృత్రాయ వజ్రమీశానః కియేధాః ।
గోర్న పర్వవిరదాతి రశ్చేష్యన్నర్ణాంస్య పాంచరధ్యై॥

వం॥ త్వరకలవాఁడును, ఈశ్వరుఁడును, అమిత బలవంతుఁడును అగు నోయింద్రా! యీ వృత్రునికొఱకు వజ్రమును ప్రహరించుము. ఉదకములను దీసికొనఁగోరుచు ఆయుదకములు ప్రవహించుటకు అడ్డుగానుంచిన వజ్రాయుధముతో; పశువులను ఛేదించునట్లు, మేఘముల యవయవసంధుల ఛేదించుము.

౨౦౫. అస్యేదు ప్రబ్రూహి పూర్వ్యాణి తురస్య కర్మాణినవ్య ఉక్థైః ।
యుధేయదిష్ణాన ఆయుధా న్యృఘాయమాణో నిరిణాతి శత్రూన్॥

వం॥ ఎపుడు యుద్ధమునకై యాయుధములను విసరుచు, శత్రువుల హింసించుచు నింద్రుఁడెదురుగా నడచునో అపుడు ఉక్థ (=స్తుతిచేయు సామమంత్రము)లతో స్తుతింపఁదగిన యుద్ధమునకుఁ ద్వరపడుచున్న (యీ యింద్రుని) వీరకృత్యమును ఓ ఋత్విజుఁడా ! స్తుతింపుము.

౨౦౬. అస్యేదు భియా గిరయశ్చ ద్రుహ్లా ద్యావాచ భూమా జనుష స్తుజేతే।

ఉపో వేనస్య జోగువాన ఓణిం సద్యో భువద్వీర్యాయ నోధాః॥

దం॥ ఈ యింద్రుని భయముచేత పర్వతములుకూడ నిశ్చలములై యున్నవి. ఇంద్రుని యవతరించుటచేత ద్యులోకభూలోకములు కంపించుచున్నవి. ప్రకాశించుచున్న యితని రక్షణను మాటిమాటికిఁ గీర్తించుచు నోధర్షి అపుడే వీర్యవంతుఁడయ్యెను.

౨౦౭. అస్మాఇదు త్యదను దాయ్యేషా మేకో యద్వవ్నే భూరేరీ శానః।

ప్రైతశం సూర్యే పస్పృధానం సౌవశ్వ్యే సుష్విమావ దిన్ద్రః॥

దం॥ సమర్థుఁడును, బహువిధధనములకు స్వామియునగు నింద్రుఁడు దేనిని గోరునో వీరి ఆస్తోత్రము ఈ యింద్రునికొఱకుఁ జేయఁబడెను. ఈ యింద్రుఁడు సువశ్వపుత్రుడగు సూర్యుని విషయమున స్పర్ధనొందినట్టి; సోమములను అభిషవించినట్టి ఏతశుఁడను ఋషిని రక్షించెను. (శుశ్వసరాజు తపసుచేసి సూర్యాంశతోఁ గొడుకునుగనెను. ఆకొడుకు ఏతశునితో యుద్ధముచేసెను. అతనిని యింద్రుఁడు రక్షించెనట.)

౨౦౮. ఏవా తే హారియోజనా సువృక్తీన్ద్ర బ్రహ్మాణి గోతమాసో అక్రన్।

ఏషువిశ్వపేశసం ధియంధాః ప్రాతర్మక్షూ ధియావసుర్జగమ్యాత్॥

దం॥ గుఱ్ఱములంబూన్చిన రథముల యో యింద్రా! గోతమవంశీయులగు ఋషులు చక్కగా నభిముఖముగాఁజేయు స్తుతిమంత్రములను నీకై చేసినారు. ఈ స్తుతికర్తకు బహువిధరూపములుగల ధనమునిమ్ము. ప్రాతఃకాలమున (నేఁడువచ్చినట్లు) రేపును వచ్చుఁగాక.

—:-౦-:—

# పంచమాధ్యాయము.

---

## సూక్తము. ౬౨.

(ఋషి - నోధసుఁడు ; దేవత - ఇంద్రుఁడు ; ఛందస్సు - త్రిష్టుప్.)

౨౦౯. ఓమ్ । ప్రమన్మహే శవసానాయ శూషమాఙ్గూషం గిర్వణసే అఙ్గిరస్వత్ ।
సువృక్తిభిః స్తువత ఋగ్మియాయార్చామార్కం నరే విశ్రుతాయ॥

దం॥ బలముతో శత్రువులసంహారించునట్టి, స్తుతులతో సేవింపదగినట్టి, యింద్రుని కొఱకు సుఖహేతువయిన స్తోత్రమును అంగిరస ఋషివలెఁ దెలిసికొనుచున్నాము. చక్కని స్తుతులతో స్తుతించు ఋషికొఱకు నే యింద్రుఁడు పూజింపఁదగినవాఁడో అందఱిని నడిపించు ప్రసిద్ధుఁడగు నాయింద్రుని స్తుతిమంత్రము నుచ్చరింతుము.

౨౧౦. ప్రవో మహే మహినమో భరధ్వమాఙ్గూష్యం శవసానాయ సామ ।
యేనా నః పూర్వే పితరః పదజ్ఞా అర్చన్తో అఙ్గిరసో గా అవిన్దన్॥

దం॥ మనతండ్రులు, పూర్వర్షులు, అంగిరసులు మార్గములను గుర్తెఱిఁగి తమగోవులను ఏ యింద్రునిచేతఁ బొందిరో గొప్పవాఁడును, అతిబలుడును అగు ఆ యింద్రునికై పోషకమై పాడఁదగిన స్తోత్రముచు ఓ ఋత్విజులారా! బాగుగ సంపాదించుడు.

౨౧౧. ఇన్ద్రస్యాఙ్గిరసాం చేష్టౌ విదత్సరమా తనయాయ ధాసిమ్ ।
బృహస్పతి ర్భినదద్రిం విదద్గాః సముస్రియాభి ర్వావశన్త నరః॥

దం॥ ఇంద్రునకై యంగిరసులొనరించు నిష్టిలో (యాగము) దేవతల కుక్క (ఆడుది) తనకొడుకునకు అన్నమును బొందెను. తరువాత దేవతలపతియగు నింద్రుఁడు అసురుని భేదించెను. గోవులను దెలిసికొనెను. వాటిని దోలుకొనుపోవు దేవతలు గోవులతోఁగూడ సంతోషధ్వనులుచేసిరి. (పణియనువాఁడు దేవతల గోవులంగుహలో దాచెను దేవతలు కనుక్కొనలేకపోయిరి. ఇంద్రుఁడు తనవద్ద నున్న ఆఁడుకుక్కను గోవుల వెదకిరమ్మనెను. అది తన కొడుకున కన్నముపెట్టితే వెదకెదననెను. అట్లు అన్నముపెట్టఁగా కుక్కవెళ్లి పసిపట్టి గోవులందెలిసికొని వచ్చెననికథ ;)

౭౧౨. సనుష్టుభా సస్తుభా స ప్తవిప్రైః స్వరేణాద్రిం స్వర్యో౩ నవగ్వైః ।
సరణ్యుభిః ఫలిగమింద్ర శక్రవలంరవేణ దరయో దశగ్వైః॥

దం॥ శోభనగతిని గోరుచున్న యేస్తరు మేఘానంతులై నవగ్వులు, దశగ్వులు అను అంగిరసులచేత సస్వరమై శోభనస్తుతిగల స్తుతిమంత్రమును బొందఁదగినవాఁడవును, శక్తిమంతుఁడవునగు నింద్రా! ఛేదింపఁదగిన స్వచ్ఛమగు నుదకముగల మేఘమును నీధ్వనితో భయపెట్టితివి. (అంగిరసులు రెండుతెగలవారు. తొమ్మిదినెలలు యజ్ఞమొనర్చినవారు నవగ్వులు. పదినెలలుచేసినవారు దశగ్వులట)

౭౧౩. గృణానో అఙ్గిరోభి ర్దస్మ వివరుషసా సూర్యేణ గోభిరన్ధః ।
విభూమ్యా అప్రథయ ఇన్ద్ర సాను దివోరజ ఉపర మస్తభాయః॥

దం॥ శత్రుమర్దనుఁడవగు నో యింద్రా! అంగిరసస్సులచేత స్తుతింపఁబడినవాఁడవై ఉషస్సుతోను, సూర్యునితోడనుగూడి కిరణములచేత నంధకారమును బోనడఁచితివి. మఱియు నీవు భూమియొక్క యున్నతప్రదేశమును విశాలమొనర్చితివి. అంతరిక్షమూలమును దృఢపఱచితివి.

౭౧౪. తదు ప్రయక్షత మమస్య కర్మ దస్మస్య చారుతమ మస్తిదంసః ।
ఉపహ్వరే యదుపరా అపిన్వ న్మధ్వర్ణసో నద్య శ్చతస్రః॥

దం॥ ఈ యింద్రుఁడు భూమియొక్క సమీపస్థలమందు స్థాపింపబడి మధురోదకముగల నాలుగునదులను బ్రవహింపజేసెను. అత్యంతప్రత్యక్షమై సొగసయిన యీ కర్మనొనర్చిన యింద్రునిపని మెన్నఁదగినది.

౭౧౫. ద్వితా వివవ్రే సనజా సనీళే అయాస్యః స్తవమానే భిరర్కైః ।
భగోన మేనే పరమే వ్యోమ న్నధారయ ద్రోదసీ సుదంసాః॥

దం॥ దగ్గఱుటకు శక్యముకాని యింద్రుఁడు స్తుతిమంత్రములతో స్తుతికర్తలు పొందఁదగువాఁడగును. నిత్యజాతములై యొకేచోటనున్న ద్యావాపృథువులరెంటిని

విడదీసెను. జ్ఞాపకముంచుకొనదగిన ఉత్కృష్టమయిన యంతరిక్షమండలి సూర్యునిం బోలి శోభనకర్మలుసేయు నింద్రుఁడు ద్యావాపృథువుల ధరించెను.

౭౧౬. సనాద్దివం పరిభూమా విరూపే పునర్భువా యువతీ స్వేభిరేవైః :

కృష్ణేభిరక్తోషా రుశద్భిర్వపుర్భిరాచరతో అన్యాన్యా॥

దం॥ వేర్వేఱు రూపములుగలిగి ప్రతిదినమును బుట్టుచున్నట్టి పడుచులైన (రాత్రి-ఉషస్సులు) ద్యులోకమును, భూలోకమును చిరకాలమునుండి తమ గమన ములచేత మరల తిరిగివచ్చుచున్నవి. రాత్రిచీకట్లచేతను, ఉషప్రకాశ శరీరము చేతను, ఒకరులేనపు డింకొకరుగామాఱి తిరుగుచున్నారు. (ఇదంతయు నింద్రా! నీమహాత్మ్యమని తా॥)

౭౧౭. సనేమిసఖ్యం స్వపస్యమానః సూనుర్దాధార శవసా సుదంసాః :

ఆమాసుచిద్దధిషే పక్వమన్తః పయః కృష్ణాసురుశద్రోహిణీషు॥

దం॥ చక్కఁగాఁ గంటితోఁ జూతశక్యముగానట్టివాఁడవును, యోగ్యకర్మల నాచ రించునట్టివాఁడవును, బలమునకుఁ బుత్రుఁడవును, శోభనమైన కర్మలను జేయు వాఁడవునగు నింద్రా! యజమానుల సఖ్యమును జిరకాలమునుండి పోషించుచున్నావు. అపక్వమయిన గోవులలోపలను పక్వమయిన పాలను పోషించుచున్నావు. నల్లనె, యెఱ్ఱని, గోవులలోఁ గూడఁ దెల్లనిపాలను, చక్కనిపాలను, గలిగించుచున్నావు.

౭౧౮. సనాత్సనీళా అవనీరవాతా వ్రతారక్షన్తే అమృతాః సహోభిః ।

పురూ సహస్రా జనయోనపత్నీర్దువస్యన్తిస్వసారో అహ్రయాణమ్॥

దం॥ చిరకాలమునుండి సమాన నివాసములు కలవియు, గమనములేనట్టి ఇంద్రుని చేతివ్రేళ్లు (=అంగుళులు) అనేకవేల కర్మలను ఆలస్యములేక తమతమబలములచేతను, బరిపాలించుచున్నవి. తమంతతామే ప్రసరించుచు వ్రేళ్లు (కర్మలను బరిపాలించుచు) ప్రౌఢుఁడగు నింద్రుని దేవభార్యలవలె సేవించుచున్నవి.

౨౧౯. సనాయువో నమసా నవ్యో అర్కైర్వసూయవో మతయో దస్మదద్రుః ।
పతింన పత్నీ రుశతీ రుశన్తం స్పృశన్తి త్వా శవసావ న్మనీషాః॥

దం॥ చూడఁదగినవారిలో నుత్తముఁడవగు నింద్రా! స్తుతిమంత్రములచేతను, నమస్కారములచేతను, ఏ నీవు స్తుతింపఁబడుచున్నావో; నిత్యకర్మలను (అగ్నిహోత్రాదులని తా॥) కోరుచున్న ధనకాముకులయిన మేధావతులు (యజమానులని తా॥) ఆ నిన్ను; బహుప్రయాసముతో నాశ్రయించుచున్నారు. ఓబలవంతుఁడా! వారిచే ప్రయోగింపఁబడిన స్తుతులు; కాముకలయిన భార్యలు కాముకులగు భర్తలనువలె; నిన్ను సేవించుచున్నవి.

౨౨౦. సనాదేవ తవరాయో గభస్తౌ నక్షీయన్తే నోపదస్యన్తిదస్మ ।
ద్యుమాఁ అసిక్రతుమాఁ ఇన్ద్ర ధీరః శిక్షాశచీవ స్తవనః శచీభిః

దం॥ అత్యంతము చూడఁదగినవాఁడా! (సుందరుఁడని తా॥) ఇంద్రా! నీహస్తమందుఁ జిరకాలమునుండియు (నన్ను) ధనములు నశింపలేదు. స్తుతించువారికిచ్చినను తరుగలేదు. పెరుగుచునేయున్నదని తా॥) యింద్రా! బుద్ధిమంతుఁడవగు నీవు దీప్తిమంతుఁడవైతివి. (లోకరక్షార్థ) కర్మలకు హేతువగుచున్నావు. కర్మవంతుఁడా! నీ పనులవల్ల మాకుధనముఁగలుగజేయుము.

౨౨౧. సనాయతే గోతమ ఇన్ద్ర నవ్యమతక్షద్బ్రహ్మ హరియోజనాయ ।
సునీథాయ నః శవసాన నోధాః ప్రాతర్మక్షూ ధియావసుర్జగమ్యాత్॥

దం॥ ఆ యింద్రుఁడందఱకును మొదటివాఁడు అగును ఓ బలవంతుడగు నింద్రా! గుఱ్ఱములను (రథమునకుఁ) బూన్చి చక్కఁగా నడిపించు నీకొఱకు గోతమఋషి పుత్రుఁడగు నోధయనువాఁడు నూతనమయిన, సూక్తిరూపమయిన స్తోత్రమును మాకొఱకుఁజేసెను. తలచినంతలో ధనముకలిగించుకొనువాఁడా! ప్రాతఃకాలమందు శీఘ్రముగారమ్ము.

—:-o-:—

సూ క్త ము, ౬౩.

(ఋషి - నోధస్సు ; దేవత - ఇంద్రుఁడు ; ఛందస్సు - త్రిష్టుప్.)

౭౨౨. త్వంమహాఁ ఇన్ద్ర యోహ శుష్మైర్ద్యావా జజ్ఞానః పృథివీ అమేధాః ।
యద్ధతే విశ్వాగిరయశ్చిదభ్వా భియాదృళ్హాసః కిరణా నైజన్॥

దం॥ ఓ యింద్రా! నీవు గుణములచే నధికుఁడవు. ఏ నీవు (అసురుల) భయము కలిగిన వెంటనే పుట్టినవాఁడవై (శత్రువులను) శోషింపఁజేయు నీబలముచేత ద్యులోక భూలోకములను ధరించుచున్నావు. ఏనీయొక్క భయముచేతఁ బ్రపంచమునందున్న భూతములన్నియుఁ బర్వతములును, ఇతర గొప్పవస్తువులును, దృఢములయ్యును, సూర్యకిరణములవలెఁ గంపించెను.

౭౨౩. ఆ యద్ధరీ ఇన్ద్ర వివ్రతా వేరా తే వజ్రంజరితా బాహ్వోర్ధాత్ ।
యేనా విహర్యతక్రతో అమిత్రాన్ పురఇష్ణాసి పురుహూత పూర్వీః॥

దం॥ ఓ యింద్రా! వివిధకర్మలొనరించు నీగుఱ్ఱములను (రథమునకు) గూర్చుచున్నావో, అపుడు నీ రెండుబాహువులందు స్తోత (స్తుతిచేయువాఁడు) వజ్రమును ధరింపఁజేయుచున్నాఁడు. (స్తుతించుసరికి చేతిలో వచ్చిపడుననిి తా॥) కర్మలను గోరునట్టి యింద్రా! శత్రువులనుగూర్చి ఏవజ్రముతో గమనించుచున్నావో, అపుడు ఓ పురుహూతా! నీవనేకములగు (అసుర) పురములను (భేదింపఁ) బోవుచున్నావు.

౭౨౪. త్వంసత్య ఇన్ద్ర ధృష్ణురేతాన్ త్వమృభుక్షా నర్యస్త్వంషాట్ ।
త్వంశుష్ణం వృజనే పృక్ష ఆణౌ యూనేకుత్సాయ ద్యుమతే సచాహన్॥

దం॥ ఓ యింద్రా! సర్వోత్కృష్టుఁడవయిన నీవు ఋభువుల కధిపతివి. నరులకు హితకారివి. శత్రువుల సంహారింతువు. నిర్లక్ష్యస్వభావుఁడవు. హింసాకరమైన వీరులు పోఁదగిన యుద్ధమందు దీప్తిమంతుఁడయి పిన్నవయసువాఁడగు కుత్సునకు సహాయుఁడవు అయి శుష్ణుఁడనువానిని వధించితివి.

౭౩౫. త్వంహత్య దింద్రచోదః సఖావృత్రం యద్వజ్రిన్ వృషకర్మన్నుభ్నాః ।
యద్ధశూర వృషమణః పరాచైర్విదస్యూర్యోనావకృతో వృథాషాట్ ॥

దం॥ ఇంద్రా! నీవు (కుత్సునకు) సహాయుఁడవై ఆ ప్రసిద్ధమయిన ధనమును ఇచ్చితివి. వర్షమును గురిపించువాఁడా! వజ్రాయుధముకలవాఁడా! అనాయాసముగా శత్రువుల నణంచునట్టి నీవు ఎప్పుడు యుద్ధమందు దస్యులను వెనుకకు విరిగి పాఱిపోవు నట్లు చేసితివో? (అపుడు కుత్సుఁడు కీర్తినందెనని తా॥)

౭౩౬. త్వంహత్య దిన్ద్ర రిషణ్యాన్ దృళ్హాస్య చిన్మర్తానా మజుష్టౌ ।
వ్యస్మ దాకాష్ఠా అర్వతేవర్ఘనేవ వజ్రిఞ్ఛ్నథి హ్యమిత్రాన్ ॥

దం॥ ఇంద్రా! నీవు ఆ దృఢమయిన దేనికైన హింసకోరకనే యుందువు. స్తుతించు మాకష్టములందు మాగుఱ్ఱమునకు దిక్కులనన్నిటను దెరువుము. (అడ్డులేనిగమనము కనితా॥) ఓ వజ్రాయుధధారీ! పర్వతమును వలె నీవజ్రాయుధము చేత శత్రువులను ధ్వంస మొనర్పుము.

౭౩౭. త్వాంహత్య దిన్ద్రార్ణసాతౌ స్వర్మీళ్హే నరఆజాహవన్తే ।
తవ స్వధావఇయమాసమర్య ఊతి ర్వాజేష్వత సాయ్యాభూత్ ॥

దం॥ ఓ యింద్రా! యుద్ధపురుషుల ప్రాప్తికలట్టి, ఉదకములను సంపాదించుట కయినట్టి, యుద్ధమందుఁ బ్రసిద్ధుఁడవయిన నిన్నే యుద్ధముగోరువారు (సహాయార్థము) పిలుతురు. కనుక ఓ అన్నవంతుఁడా! యుద్ధమందు నీసంరక్షణము మాకభిముఖముగా నగుఁగాక. యుద్ధములందు సంపాదించినదిరక్షయే.

౭౩౮. త్వంహత్య దిన్ద్ర సప్తయుధ్యన్ పురోవజ్రిన్ పురుకుత్సాయదర్దః ।
బర్హిర్నరయత్సు దాసే వృథావర్గంహోరా జ న్వరివః పూరవేకః ॥

దం॥ వజ్రాయుధము కలవాఁడా! ఇంద్రుఁడా! పురుకుత్సు ఋషికై యుద్ధము సేయుచు ఆ ఏడు పట్టణములను భేదించితివి. మఱియు సుదాసుఁడను రాజునిమిత్తము

అంహుండనువాని ధనమును అనాయాసముగా వర్బకోసినట్లు కోసి తెచ్చితివి. ఓ స్వామీ ? పూరువంశీయుండగు (సుదాసునకు) ధనమును గలుగఁజేసితివి.

౭౨౯. త్వంత్యాంన ఇన్ద్రదేవ చిత్రామిషమాపోన పీపయః పరిజ్మన్ ।
యయాశూర ప్రత్యస్మభ్యం యంసి త్మనమూర్జంన విశ్వధక్షరధ్యై॥

దం॥ ఓ యింద్రదేవ ! నీవు మాకు సంపాదింపఁదగిన నానావిధమయిన యన్నమును భూమియంతటను; ఉదకములు వర్షించి వృద్ధిపఱుచునట్లు; వృద్ధిపఱుపుము. ఓశూరుండా! ఏయన్నముతో మాజీవమును; అంతటను బ్రవహింపుటకు నుదకము నిచ్చినట్లు; ఇమ్ము.

౭౩౦. అకారితే ఇన్ద్ర గోతమేభిర్బ్రహ్మాణ్యోక్తానమసా హరిభ్యామ్ ।
సుపేశసం వాజ మాభరా నః ప్రాతర్మక్షూధియావసు ర్జగమ్యాత్॥

దం॥ ఓ యింద్రా ! గోతమ వంశస్థులు నీస్తుతులు రచించిరి. హవిస్సులరూపమయిన అన్నముతో, గుఱ్ఱములతోఁగూడిన నీ కొఱకు అభిముఖముగా మంత్రములు పలుకఁ బడినవి. నీవు బహువిధములగు నన్నములను మాకిమ్ము. తలఁచినంతలో ధనముగల యింద్రుఁడు ప్రాతఃకాలమందు (మారక్షకు) వచ్చుఁగాక.

---

## సూ క్త ము. ౬౮.

(ఋషి - నోధస్సు ; దేవత - వాయువు ; ఛందస్సు - ౧-౧౪, జగతి ; ౧౫, త్రిష్టుప్.)

౭౩౧. వృష్ణే శర్ధాయ సుమఖాయ వేధసే నోధః సువృక్తిం ప్రభరా మరుద్భ్యః ।
అపోన ధీరో మనసా సుహస్త్యో గిరః సమఞ్జేవిదథే ష్వాభువః॥

దం॥ ఓ నోధస్సీ ! వర్షించునట్టి, శుభమయిన యజ్ఞముగల సృష్టినొనర్చునట్టి వాయువుల సమూహమును జక్కఁగా నాకర్షించు స్తుతిని బ్రయోగింపుము. (పుష్ప ఫలాదులను సృష్టిచేయుపని వాయువులదని తా॥) (ఓ మహుత్తులారా !) ధీమంతుఁడను జోడించిన చేతులు కలవాఁడనగు నేను స్తుతివాక్కులను మనసుతోఁ జక్కఁగా ప్ర

పఱతురు. యజ్ఞములందు: మేఘుడుదకముల వర్షించునట్లు; స్తుతులను చేయుదురు. (ఇందు మొదటివాక్యము మరుత్తులుపల్కిరి. తరువాత వాక్యములు నోధర్షివి. వర్ష ధారలెన్నియో యన్ని స్తుతులని యతిశయోక్తి.)

౭౩౨. తేజజ్ఞిరే దివ ఋష్వాస ఉక్షణో రుద్రస్యమర్యా అసురా అరేపసః

పావకాసః శుచయః సూర్యాఇవ సత్వానోన ద్రప్సినో ఘోరవర్పసః॥

దం॥ చూడందగినట్టి, యౌవనవంతులయినట్టి, రుద్రపుత్రులయినట్టి, శత్రువుల నిరసించునట్టి, పాపరహితులయినట్టి, పవిత్రతను గలిగించునట్టి, సూర్యునివలెఁ బ్రకాశించునట్టి, భూతగణములవలె భయంకరులగునట్టి, వర్షించునట్టి, ఆ మరుత్తులు (అనఁగా వాయువులని తా॥) పుట్టినవి.

౭౩౩. యువానో రుద్రా అజరా అభోగ్ఘనో వవక్షురధ్రిగావః పర్వతా ఇవ।

దృళ్హాచిద్విశ్వా భువనాని పార్థివా ప్రచ్యావయన్తి దివ్యాని మజ్మనా॥

దం॥ యౌవనవంతులు రుద్రపుత్రులు, ముదిమిలేనివారు, హవిస్సులఁదిననీకుండఁజేయు (అసురులను) సంహరించువారు, వారింపరాని గమనముకలవారు, పర్వతమువలె దృఢ గాత్రులు నగు మరుత్తులు స్తుతిచేయువారి కోర్కెలు సమకూర్తురు. సమస్తభువనము లను పృథివియందును, ద్యులోకమందును, దృఢమయిన వస్తువులను తమబలముచేతఁ గదలింతురు.

౭౩౪. చిత్రైరఞ్జిభిర్వపుషే వ్యంజతే వక్షఃసురుక్మాఁ అధియేతిరే శుభే।

అంసేష్వేషాం నిమిమృక్షు రృష్టయః సాకంజజ్ఞిరే స్వధయా దివోనరః॥

దం॥ శోభకొఱకు (మరుత్తులు) నానావిధములయిన యలంకారములతో నలంక రించుకొనిరి. వక్షస్థలములందు మెఱయుచున్న (హారాదులను) శోభార్థము ధరించు కొనిరి. వీరి మూఁపులందు నాయుధములుగలవు. వాటితోఁగూడి మరుత్తులు నాయ కులై యంతరిక్షమునుండి తమబలముతోఁ బుట్టిరి.

౭౩౫. ఈశానకృతో ధునయో రిశాదసో వాతాన్విద్యుత స్తవిషీభి రక్రత ।
దుహన్త్యూధ ర్దివ్యాని ధూతయో భూమిం పిన్వన్తి పయసా పరిజ్రయః ॥

దం॥ (స్తుతించువారిని) ధనపతులగాఁజేయునట్టి, (అన్యులని) గదలించునట్టి, హింసకులం దినివేయునట్టి, మరుత్తులు తమబలముతో గాలులను, మెఱుపులను, బుట్టించుచున్నారు. సర్వత్రాగమనించునట్టి, కదలించునట్టి, (మరుత్తులు) అంతరిక్షమందలి పొదుగులను (బోలిన మేఘములను) పిదుకుచున్నారు. తరువాత, ఉదకములతో భూమినిం దడుపుచున్నారు.

౭౩౬. పిన్వన్త్యపో మరుతః సుదానవః పయో ఘృతవ ద్విదథేష్వాభువః ।
అత్యం న మిహే వినయన్తి వాజినముత్సం దుహంతి స్తనయన్త మక్షితమ్ ॥

దం॥ చక్కని దాతృత్వముకల మరుత్తులు పాలవలె సారమయిన ఉదకములను; యజ్ఞములందు ఋత్విజులు నేతినివర్షించునట్లు; వర్షింతురు. అశ్వమును (సాదులు) లోఁగఁదీయునట్లు; వేగవంతమయిన మేఘమును లోఁగఁదీసి వర్షింపఁజేతురు. గర్జించుచున్న అక్షయమయిన మేఘమును పిదుకుచున్నారు.

౭౩౭. మహిషాసో మాయినశ్చిత్రభానవో గిరయో న స్వతవసో రఘుష్యదః ।
మృగాఇవ హస్తినః ఖాదథా వనా యదారుణీషు తవిషీ రయుగ్ధ్వమ్ ॥

దం॥ గొప్పవారును, జ్ఞానులును, మంచికాంతులు గలవారును, పర్వతములవలె స్వంత బలముతోఁగూడినవారును, శీఘ్రగమనులును, అగు నోమరుత్తులారా! తుండములుగల మృగములవలె (ఏనుగులవలె ॥) వనములను విరచుకొని తినుచున్నారు. ఏ మంటే ఎఱ్ఱనిరంగుగల ఆడగుఱ్ఱములందు మీవేగమును గూర్చినారు గనుక (వారివాహనములు ఆడ గుఱ్ఱములట!)

౭౩౮. సింహా ఇవ నానదతి ప్రచేతసః పిశా ఇవ సుపిశో విశ్వవేదసః ।
క్షపోజిన్వన్తః పృషతీభి ర్ఋష్టిభిః సమిత్సబాధః శవసా హిమన్యవః ॥

వ॥ ఉత్కృష్టజ్ఞానముగల (మరుత్తులారా!) సింహములవలె మిక్కిలి ధ్వనించుచున్నారు. మగలేడి శరీరమందు తెల్లని పొడలలంకరించినట్లు; మీ శరీరములు కాంతులచేత నలంకరింపఁబడినవి. సర్వజ్ఞులై స్తుతికర్తలను రక్షించుచున్నవారును, తమ్మును గోపగింపఁజేసినవారిని జంపువారును, అగు మరుత్తులు తెల్లనిపొడల యాఁడు లేండ్ల కాంతులు తనుమీఁదఁ బ్రసరించు (అని విద్యారణ్యవ్యాఖ్య, నానావిధ మేఘ కాంతులని యాస్కవ్యాఖ్యానము.) వారును, ఆయుధములుగలవారును, అగుచు శత్రులబాధకలిగిన యజమానుల నొక్కమాఱుగా రక్షింతురు.

౨౩౯. రోదసీ ఆవదతా గణశ్రియో నృషాచః శూరాః శవసాహి మన్యవః ।

ఆవన్ధురేష్వమతి ర్నదర్శతా విద్యున్నతస్థౌ మరుతో రథేషువః ॥

వ॥ (ఏమగురేసిగా) గణమై యొకరినొకరాశ్రయించుకొన్నవారును, యజమానుల నాశ్రయించుకొన్నవారును, శౌర్యవంతులును, అగు మరుత్తులారా! బలముచేతఁ జంపఁదగినంత కోపముగలవారై ద్యులోకభూలోకములనంతటను ధ్వనించుఁడు. స్వచ్ఛకాంతిగల వస్తువునువలెను మెఱుపునువలెను, నొగలతోఁగూడిన రథములందు కూర్చున్న మిమ్ము సర్వజనులును, జూచుచున్నారు.

౨౪౦. విశ్వవేదసో రయిభిః సమోకసః సమ్మిశ్లాసః స్తవిషీభిర్విరప్శినః ॥

అస్తార ఇషుం దధిరే గభస్త్యో రనన్తశుష్మా వృషఖాదయో నరః ॥

వ॥ సర్వజ్ఞులును, ధనము నివాసమందుఁ గలవారును, (నిధిపతులని తా॥) బలవంతులును, గొప్పవారును, శత్రులందూలించువారును, ఎడతెగనిబలముకలవారును, సోమమునుభక్షించువారును, (ప్రతివస్తువును,) నడిపించువారును అగు మరుత్తులు బాహువులందు బాణధనుస్సులను ధరించిరి.

౨౪౧. హిరణ్యయేభిః పవిభిః పయోవృధ ఉజ్జిఘ్నన్త ఆపథ్యో౽నపర్వతాన్ ।

మఖా అయాసః స్వసృతో ధ్రువచ్యుతో దుధ్రకృతో మరుతో భ్రాజదృష్టయః ॥

వ॥ వర్షోదకమును వృద్ధినొందించుచున్నవారును, యజ్ఞముకలవారును, యజ్ఞస్థలమునకు నడచువారును, స్వయముగానే (శత్రువులపై) నడఁచువారు అచలములను గూడఁ గదలించువారలు, తమ్మితరులు మోయశక్యముగాని వారును, కీడించు

చూపులుకలవారును, అగు మరుత్తులు; మార్గమందు రథచక్రము (తృణాదుల) నెగురఁగొట్టునట్లు సువర్ణమయ రథచక్రములతో మేఘములను, ఎగురఁగొట్టుచున్నారు.

౭౪౨. ఘృషుం పావకం వనినం విచర్షణిం రుద్రస్యసూనుం హవసా గృణీమసి।

రజస్తురం తవసం మారుతం గణ మృజీషిణం వృషణం సశ్చతశ్రియే॥

వ॥ శత్రువులనణఁచునట్టి, పవిత్రతఁగలిగించునట్టి, వర్షోదకముగలట్టి, సమస్తమును పర్శించునట్టి, రుద్రుని కొమారులగు మరుద్గణములను, హవస్సు (=పిలుపులను) సాధనములగు స్తుతిమంత్రములతో ఓ ఋత్విగ్యజమానులారా! ధూళినెగురఁగొట్టునట్టి, బలసియున్నట్టి, ఋజీషముగలట్టి, వర్షించునట్టి, మరుత్తులను ధనముకొఱకు స్తుతింతుము. (ఋజీషము=బూాడైమూరకు. తృతీయసవనములో మూఁటిలో వంట జరుగును.)

౭౪౩. ప్రనూసమర్తః శవసా జనా అతితస్థౌవ ఊతీ మరుతో యమావత।

అర్వద్భిర్వాజం భరతే ధనా నృభి రాపృచ్ఛ్యం క్రతు మాక్షేతి పుష్యతి॥

వ॥ ఓ మరుత్తులారా! ఎవ్వఁడు మీరక్షణలచేత రక్షింపఁబడునో, గుఱ్ఱములతో నన్నమును, పురుషులతో ధనమును, సంపాదించునో, శుభప్రశ్నచేయఁదగిన క్రతువును జేయునో, పుష్టినివహించునో, ఆ మర్త్యుఁడు బలముచేత నితరుల నతిక్రమించియుండును.

౭౪౪. చర్కృత్యం మరుతః పృత్సు దుష్టరం ద్యుమన్తం శుష్మంమఘవత్సు ధత్తన।

ధనస్పృతముక్థ్యం విశ్వచర్షణింతోకం పుష్యేమతనయం శతంహిమాః॥

వ॥ ఓ మరుత్తులారా! సర్వకర్మ కుశలుఁడును, యుద్ధమందు జయింపశక్యముగానివాఁడును, కాంతిమంతుఁడును, శత్రువుల మాడుచువాఁడును, ధనవంతుఁడును, స్తుతింపఁదగినవాఁడును, సర్వజ్ఞుఁడును, అగు పుత్రునిఁ, పౌత్రుని నూఱు హేమంత ఋతువులు (నూఱుపంటకాలములని తా॥) మేము పోషించుకొన్నట్లు దయసేయుఁడు.

౭౪౫. నూష్ఠిరం మరుతో వీరవన్త మృతీషాహం రయి మస్మాసుధత్త।

సహస్రిణం శతినం శూశువాంసం ప్రాతర్మక్షూ ధియావసుర్జగమ్యాత్॥

దం॥ ఓ మరుత్తులారా! స్థిరమైన వీర్యవంతమైన శత్రువులను దిరస్కరించునట్టి, (పుత్రరూప) ధనమును నూర్లకొలఁది వేలకొలది ధనములుకలిగి వర్ధిల్లునట్లు మా యందుఁగలుగఁజేయుఁడు. తలంచినంతలో ధనముకల (మరుత్తులు) ప్రాతఃకాల మందు శీఘ్రముగా వత్తురుగాక.

—:-౦-:—

## అనువాకము. ౧౨.

## సూక్తము. ౬౫.

(ఋషి - పరాశరుఁడు ; దేవత - అగ్ని ; ఛందస్సు - విరాట్టు.)

౭౪౬. పశ్వానతాయుం గుహాచతన్తమ్ నమో యుజానం నమో వహన్తమ్ ।
సజోషా ధీరాః పదైరనుగ్మ న్నుపత్వాసీదన్ విశ్వేయజత్రాః ॥

దం॥ (ఉదకరూపమగు) గుహతోఁ బ్రవేశించినట్టి, అన్నముతోఁ గూడినట్టి, హావిస్సుల వహించునట్టి, నిన్ను; ఓయగ్నీ! మేధావంతులగు (దేవతలు) నీయడుగు జాడలనుబట్టి, (దొంగిలించిన) పశువులతోఁ గూడినదొంగ ననుసరించినట్లు; అనుస రించిరి. యజింపఁదగిన సర్వదేవతలును నిన్ను సమీపించిరి.

౭౪౭. ఋతస్య దేవా అనువ్రతా గుర్భువత్పరిష్టిర్ద్యౌర్నభూమ ।
వర్ధన్తీమాపః పన్వాసుశిశ్విం మృతస్యయోనాగర్భే సుజాతమ్ ॥

దం॥ పాఱిపోయిన యగ్నియొక్క జాడలను దేవతలనుసరించుచుఁ బోయిరి. అంత టను, వెదకుటయయ్యెను. భూమికూడ స్వర్గమువలెనయ్యెను. స్తుతులచేఁ బెరిగినట్టి, యజ్ఞమునకుఁగారణమయినట్టి, జలమధ్యమున చక్కగా నిలిచియున్నట్టి, యీ యగ్నిని ఉదకములు దాఁచినవి.

౭౪౮. పుష్టిర్నరణ్వా క్షితిర్నపృథ్వీ గిరిర్నభుజ్మక్షోదోనశమ్భు ।
అత్యోనాజ్మ న్త్సర్గప్రతక్తః సిన్ధుర్నక్షోదఃక ఈం వరాతే ॥

దం॥ రమణీయమయిన పుష్టివలెను, విస్తీర్ణమైన భూమివలెను, పర్వతమువలెను, అందఱకును భోజనము సమకూర్చునట్టి; ఉదకమువలె సుఖకరమయినట్టి; యుద్ధమందలి గుఱ్ఱమువలె నెల్లపుడు గమనించునట్టి; నీటివలెఁ బరువెత్తు స్వభావముగలట్టి; యీయగ్ని నెవఁడు వారింపగలడు?

౭౭౯. జామిస్సింధూనాం భ్రాతేవ స్వస్రా మిభ్యాన్న రాజా వనా న్యత్తి ।

యద్వాతజూతో వనా వ్యస్థా దగ్నిర్హ దాతిరోమా పృథివ్యాః॥

దం॥ అక్కసెల్లెండ్ర కన్నదమ్ముఁడువలె నగ్ని యుదకములకు బంధువు. రాజు ధనవంతులను బీడించునట్లు వనముల నగ్ని తినును. వాయువుచేతఁ బ్రేరింపబడి యెపుడు వనములను జికాకుపఱచునో యపుడు అగ్నియే పృథివియొక్క రోమములను (అనగాఁ జెట్లు చేమలని తా॥) ఛేదించును.

౭౮౦. శ్వసిత్యప్సు హంసోన సీదన్ క్రత్వా చేతిష్ఠో విశాముషర్భుత్ ।

సోమోనవేధా ఋతప్రజాతః పశుర్న శిశ్వా విభుర్దూరేభాః॥

దం॥ దూరమునకుగూడఁ బ్రకాశముగలిగించునట్టి, సర్వవ్యాపకుఁడగునట్టి, యీయగ్ని (దేవతలనుండి పారిపోయి) ఉదకములందు హంసవలె నణఁగియున్నది. రాజు ధనవంతులను బీడించునట్లు అగ్ని వనములను దినును. వాయువుచేతఁ బ్రేరింపఁబడిన వాఁడై యెపుడు వనములను జీకాకుపఱచునో యపుడు అగ్నియే పృథివియొక్క రోమములను (చెట్లు చేమలని తా॥) ఛేదించును.

---

## సూ క్త ము. ౬౬.

(ఋషి - పరాశరుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - విరాట్టు)

౭౮౧. రయిర్నచిత్రా సూరోన సందృగా యుర్నప్రాణో నిత్యోన సూనుః ।

తక్వాన భూర్ణి ర్వనా సిషక్తి పయోన ధేనుః శుచి ర్విభావా॥

దం॥ ఈయగ్ని ధనమువలె సంపాదింపదగినది. సూర్యునివలె సర్వవస్తువులఁ జూపించునది. ఆయుర్దాయమువలె జీవనాధారము. కొమారునివలె నిత్యము (ప్రీతికరుఁడని తా॥) గుఱ్ఱమువలె రక్షకము, పాలవలెఁ బ్రీతికరము, విశేష ప్రకాశముకలదై వనముల నంటుకొనుచున్నది.

౭౫౨. దాధారక్షేమ మోకోన రణ్వో యవోనపక్వో జేతా జనానామ్ ।
ఋషిర్నస్తుభ్వా విక్షు ప్రశస్తో వాజీన ప్రీతో వయో దధాతి॥

దం॥ ఈయగ్ని క్షేమమును ధరించుచున్నాడు. (ఉన్నవస్తువును గాపాడుట క్షేమము) నివాసస్థానమువలె ఆశ్రయింపదగినది. ధాన్యమువలెఁ బాకమునుబొంది యుండునది. శత్రుల జయించును. ఋషివలె దేవతల స్తుతించును. యజమానులందఱిచేతను ఎన్నంబడును. (మంచి) గుఱ్ఱమువలె హర్షమును గలిగించును. అట్టియగ్ని (మాకు) అన్నము నిచ్చుఁగాక.

౭౫౩. దురోకశోచిః క్రతుర్ననిత్యో జాయేవయోనా వరం విశ్వస్మై ।
చిత్రోయదభ్రాట్ శ్వేతోన విక్షు రథోనరుక్మీ త్వేషః సమత్సు॥

దం॥ ఇతరులుపొంద శక్యముగాని తేజస్సుగలవాఁడు, యజ్ఞకర్తవలెనే నిత్యుఁడు (=జాగ్రతగలవాఁడని తా॥) గృహమందు భార్యవలె జనులందఱకును అలంకారమగుఁను. చిత్రదీప్తికలవాఁడై ప్రకాశించునపుడు తెల్లకాంతిగల సూర్యునివలనగును. ప్రజలవద్ద రథమువలె బంగారుకాంతితో మెఱయును. యుద్ధములలో దీపించువాఁడును (అయియున్నాఁడు).

౭౫౪. సేనేవ సృష్టామం దధాత్యస్తు ర్నదిద్యు త్వేషప్రతీకా ।
యమోహజాతో యమో జనిత్వం జారః కనీనాంపతిర్జనీనామ్॥

దం॥ ప్రభువుపంపించిన సేనవలె, విలుకానియొక్క వాఁడిబాణమువలెను, అగ్ని భయముం గలిగించును. పుట్టినది యగ్నియే, పుట్టఁబోవునది యగ్నియే (సర్వజంతువులు నగ్నిరూపములని తా॥) కన్యలకుఁ గన్యాత్వమును బోఁగొట్టును. భార్యలయిన వారికి రక్షకుఁడు.

౭౫౫. తం న స్త్వరాథా వయం వసత్యా స్తం నగావో నక్షన్త ఇద్ధమ్ ।

సిన్ధు ర్న క్షోదః ప్రనీచీ రైనో న్నవన్తగావః స్వ ర్దృశీకే ॥

దం॥ చరజంతువుల హవిస్సులచేతను, స్థిరజంతువుల (చెట్లు మొదలగు) హవిస్సులచేత (అనఁగా ధాన్యమనియు తా॥) దీపించిన యీయగ్నిని మేము ఆవులు ఇల్లుసేరునట్లు చేరుదుము. ప్రవహించు నుదకమువలె నీయగ్ని ఇటునటుపరుగిడుచు జ్వాలలను బ్రేరించును. స్వర్గమందుఁగనిపించు నగ్నియందుఁ (అనఁగా సూర్యునందు) గిరణములు కూడియున్నవి.

—:-o-:—

సూ క్త ము. ౬౭.

(ఋ షి - పరాశరుఁడు ; దేవత - అగ్ని; ఛందస్సు - విరాట్టు.)

౭౫౬. వనేషుజాయు ర్మర్తేషు మిత్రో వృణీతే శ్రుష్టిం రాజేవా జుర్యమ్ ।

క్షేమోనసాధుః క్రతుర్నభద్రో భువత్స్వాధీర్హోతా హవ్యవాట్ ॥

దం॥ వనమందుబుట్టి మనుష్యులకుఁ బ్రియుఁడయిన యగ్ని హవిస్సులనిచ్చు యజమానుని; రాజు దృఢకాయుని గోరునట్లు కోరును. అగ్ని రక్షకునియట్లు (కార్యములు) సాధించువాఁడు. కర్మలఁజేయువానివలెఁ గల్యాణము గూర్చువాఁడు. దేవతలం బిలుచువాడు. హవిస్సుల మోసికొనిపోవువాఁడు.

౭౫౭. హస్తే దధానో నృమ్ణా విశ్వాన్యమే దేవా న్ధాద్గుహా నిషీదన్ ।

విదన్తీ మత్ర నరో ధియంధా హృదా యత్తష్టాన్ మన్త్రాఁ అశంసన్ ॥

దం॥ సకల (హవీరూపమగు) నన్నములను దనహస్తమందు ధరించువగ్ని గుహయందు (అనఁగా నుదకమందు) ఉన్నవాఁడై దేవతలను భయమునందుంచెను. (హవిస్సుల నగ్నిపట్టుకొని పాఱిపోయినందున దేవతలకు భయముకలిగెనని తా॥) నడిపించువారును, కర్మల బోషించువారును అగు దేవతలు ఈకాలమందు నీయగ్నిని దెలియుచున్నారు. అపుడు హృదయమందున్న బుద్ధితో నిర్మింపఁబడిన (స్తుతి) మంత్రములను స్తుతించిరి.

౭౫౭. అజోన క్షాందాధార పృథివీం తస్తమ్భద్యాం మంత్రేభిః సత్యైః ।
ప్రియా పదాని పశ్వో నిపాహి విశ్వాయు రగ్నే గుహా గుహంగాః॥

వ॥ భూమిని, అంతరిక్షములను సూర్యుడు ధరించినట్లే అగ్ని ధరించెను. ద్యులోకమును సత్యమయిన మంత్రములతో నిలిపెను. ఓయగ్నీ! సర్వభక్షకుడా! పశువులకు ప్రియమయినచోట్లను (గడ్డి, నీరుగలయని తా॥) పాలించుము. గుహలోని గుహను ప్రవేశించియుండుము. (గోవులు సంచరించని అంతర్గుహలోనే యుండుము అని తా॥)

౭౫౮. య ఈం చికేత గుహా భవన్త మాయః ససాదధారా మృతస్య ।
వియే చృత న్త్యృతా సపన్త ఆదిద్వసూని ప్రవవాచాస్మై॥

వ॥ ఎవడీయగ్నిని గుహయందున్నవానిగా దెలిసికొనునో, యజ్ఞమును ధరించువానిగా నుపాసించునో (సేవించునో యని తా॥) ఎవరు యజ్ఞముల నాచరింతురో వారు అగ్నినిగూర్చి స్తుతులు కావింతురు. అగ్ని స్తుతికర్తలందఱకు ధనము (గలచోటు) దెల్పెను.

౭౬౦. వియో వీరుత్సు రోధ న్మహిత్వోత ప్రజాఉత ప్రసూష్వన్తః ।
చిత్తి రపాందమే విశ్వాయుః సద్మేవ ధీరాః సమ్మాయ చక్రుః॥

వ॥ ఏయగ్ని చెట్లచేమలలో గొప్పవాటినన్నిటి ఆవరించును. వాటి ఫలాధికముల మధ్యనున్న బీజములనుకూడ మిగల్పదు. కదలికను గలిగించునదై జలమందున్న గృహమందు సర్వభక్షకమగు నగ్నిని మేధావంతులు పూజించి (కర్మను) చేయుదురు.

—:-o-:—

## సూక్తము, ౭౦.

(ఋషి - పరాశరుడు; దేవత - అగ్ని; ఛందస్సు - విరాట్టు.)

౭౬౧. శ్రీణ న్నుపస్థా ద్దివం భురణ్యుః స్థాతు శ్చరథమక్తూ న్వ్యూర్ణోత్ ।
పరియ దేషా మేకో విశ్వేషాం భువద్దేవో దేవానాంమహిత్వా॥

దం॥ హవిస్సులను భరించుచు వాటితోఁగలియుచుఁ బ్రాప్తించును సర్వదేవతలలోను బ్రకాశించుచు నీయగ్నియొక్కఁడే (స్థిరచర) జంతువుల మహాత్తులను ఆక్రమించును గనుకనే అగ్నిరాత్రులందు స్థిరచరజగత్తును బ్రకాశింపఁజేయును.

౭౬౨. ఆదిత్తే విశ్వే క్రతుం జుషన్త శుష్కా ద్యద్దేవ జీవో జనిష్ఠాః।
భజన్త విశ్వే దేవత్వ న్నామ ఋతం సపన్తో అమృత మేవైః॥

దం॥ ఓ యగ్నిదేవా! జ్వలించుచు నెండినకఱ్ఱనుండి యెపుడు పుట్టితివో ఆవెంటనే యజమానులందఱును నీకొఱకుఁ గ్రతువులను చేయుచున్నారు. మరణములేని నిన్ను జెందిన (స్తుతులచేత) సేవించుచు నందఱును బ్రసిద్ధమగు దేవత్వమును బొందుచున్నారు.

౭౬౩. ఋతస్య ప్రేషా ఋతస్య ధీతి ర్విశ్వాయు ర్విశ్వే అపాంసి చక్రుః।
యస్తుభ్యం దాశా ద్యోవా తే శిక్షా త్తస్మై చికిత్వా న్రయిం దయస్వ॥

దం॥ యజ్ఞస్థలమునకు వచ్చిన యగ్నికి స్తుతులొనర్పఁబడుచున్నవి. యాగముకూడఁ జేయఁబడుచున్నది. అగ్ని సర్వభక్షకుఁడు. అందఱు యజమానులును గర్మలు సేతురు. ఓ యగ్నీ! నీకెవఁడు హవిస్సులనిచ్చునో, యెవఁడు కర్మసేయఁగోరునో అట్టివారి నెఱిఁగి ధనమునిమ్ము.

౭౬౪. హోతా నిషత్తో మనోరపత్యే సచిన్న్వాసాం పతీరయీణాం।
ఇచ్ఛన్త రేతో మిథ స్తనూషు సంజానత స్వైర్దక్షై రమూరాః॥

దం॥ అగ్నీ! దేవతలంబిలుచువాఁడవై నీవు మానవుల నాశ్రయింతువు. అనీవే యీప్రజల ధనములఁ బాలింతువు. ఆప్రజలు రేతస్సుగూపమునఁ దమశరీరములలోఁ గలిసియున్నట్లుగా నిన్నుగోరుదురు. వారు మూఢత్వము లేనివారై సమర్థులైన తమ పుత్రులతోఁగూడఁ జిరముగా నిన్ను దెలియుచుందురు.

౭౬౫. పితుర్న పుత్రాః క్రతుం జుషంత శ్రోషన్యే అస్యశాసం తురాసః।

విరాయ ఔర్ణోద్దురః పురుక్షుః పిపేశనాకం స్తృభిర్దమూనాః॥

ద॥ ఏయజమానులు ఈయగ్ని శాసనమును; త్వరతోఁ దండ్రిశాసనమునువలె; సేవించుచున్నారో; బహ్వన్నములు గల యగ్ని (ఈ యజమానుల యజ్ఞమునకు) సాధనములగు ధనములను గనఁబఱచును. యజ్ఞగృహమందు మనస్సుగల యగ్ని నక్షత్రములతో ద్యులోకమును అమర్చెను. (పుత్ర=బహుకర్మలలో సహాయుఁడు అని యాస్క-)

---

## సూక్తము. ౬౯.

(ఋషి - పరాశరుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - విరాట్టు)

౭౬౬. శుక్రః శుశుక్వాఁ ఉషోన జారః పప్రా సమీచీ దివోన జ్యోతిః।

పరిప్రజాతః క్రత్వా బభూథ భువో దేవానాం పితా పుత్రః సన్॥

దం॥ శుభ్రవర్ణముగల యీ యగ్ని ఉషస్సును దొలఁగించు సూర్యునివలె సర్వప్రకాశకుఁడయి యున్నాఁడు. కలిసియున్న ద్యులోక భూలోకములందు ప్రకాశించు సూర్యకాంతివలె నిండియున్నది. ఓ యగ్నీ! నీవు పుట్టినవాఁడవయి కర్మచేతను జగత్తంతను వ్యాపించితివి. ఋత్విజులకు పుత్రుఁడవయి పాలించుచున్నావు.

౭౬౭. వేధా అదృప్తో అగ్నిర్విజానన్నూధర్న గోనాం స్వాద్మాపితూనామ్।

జనే న శేవ ఆహూర్యః సన్మధ్యే నిషత్తో రణ్వో దురోణే॥

దం॥ సర్వకర్తవై, గర్వములేనివాఁడవై మంచిచెడ్డలను దెలియునట్టి ఓ యగ్నీ! ఆవులయొక్క పొదుగువలె నన్నములకు రుచిగలిగింతువు. (పొదుగెట్లు పాలిచ్చి రుచి గలిగించునో యట్లు పాకమిచ్చు అన్నమును రుచిపుట్టించునని తా॥) గ్రామములలో నుపకారియగు పురుషునివలె నందఱచేతఁ బిలువఁబడినవాఁడవై యజ్ఞగృహమందుండి స్తుతింపబడుచున్నావు.

౨౧౮. పుత్రో న జాతో రణ్వో దురోణే వాజీ న ప్రీతో విశో వితారీత్ ।

విశో యదహ్వే నృభిః సనీళా అగ్ని ర్దేవత్వా విశ్వాన్యశ్యాః॥

భా॥ కౌమారునివలె గృహమందుఁబుట్టిన (పత్నీ యజమానులు మథించి పుట్టిన యగ్నిని జీవితాంతము ఇంటఁగాపాడుచుండుటచేత) యగ్ని సంతోషము గలిగించు చున్నాఁడు. గుఱ్ఱమువలెఁ బ్రజలను దరింపఁజేయును. (సహాయుఁడని తా॥) ఋత్విజులతోఁగూడి యొక్కచోట నివసించుప్రజలను (దేవసంబంధులను) నే నెప్పుడు పిలుతునో అప్పుడీయగ్ని సర్వదేవతారూపము నొందుచున్నాఁడు.

౨౧౯. నకిష్ట ఏతా వ్రతా మినన్తి నృభ్యో యదేభ్యః శ్రుష్టిం చకర్థ ।

తత్తు తేదంసో యదహ న్త్సమానై ర్నృభిర్యద్యుక్తో వివే రపాంసి॥

భా॥ ఏకారణముచేత నీవు యజ్ఞమును నడిపించు నీమనుష్యులకొఱకు సుఖమును గలిగించుచున్నావో, మఱియేకారణముచేత ఓ యగ్నీ! ఆ నీ కర్మలను (రాక్షసాదులు) హరించుచునపుడు నీతో సమానులైన మరుత్తులతోఁగూడి బాధకులను వోలుచున్నావో; ఆ కారణముచేత నీ కర్మలన్నియు (దర్శపూర్ణ మాసాదులని తా॥) బాధకులు బాధింపకుండ జరుగును,

౨౨౦. ఉషో న జారో విభావోస్రః సంజ్ఞాతరూప శ్చికేతదస్మై ।

త్మనా వహన్తో దురో వ్యృణ్వన్నవన్త విశ్వే స్వర్దృశీకే॥

భా॥ ఉషస్సులదొలఁగించు సూర్యునింబోలి విశేషప్రకాశముగల్గి నివాసభూతుఁడై యజమానునకుఁ దెలియబడుచున్నాఁడు. ఇతని కిరణములు హవిస్సులను మోయుచు (యజ్ఞ గృహద్వారములను వ్యాపించెను. తరువాతఁ జూడదగిన యంతరిక్షమందు ఆరశ్మలన్నియు (కిరణములు) వ్యాపించెను.

—:-o-:—

## సూక్తము. ౭౦.

(ఋషి -పరాశరుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - విరాట్టు)

౭౭౧. వనేమ పూర్వీరర్యో మనీషా అగ్నిః సుశోకో విశ్వా న్యశ్యాః ।
ఆదైవ్యాని వ్రతా చికిత్వా నామానుషస్య జనస్య జన్మ॥

దం॥ విస్తారమయిన యన్నములను బొందుదుముగాక. బుద్ధిచేతఁ బొందఁదగిన వాఁడును, (ముట్టుటకు వీలులేదని తా॥) శోభన కాంతిమంతుఁడును అగు నగ్ని దేవతల కర్మలన్నిటిని దెలియఁజేయుచు మనుష్యుల పుట్టుకరూపమయిన కర్మలను దెలియుచు నన్నికర్మలలోఁ దానేయున్నాఁడు.

౭౭౨. గర్భోయో అపాం గర్భో వనానాం గర్భశ్చ స్థాతాం గర్భశ్చరథామ్ ।
అద్రౌ చిదస్మా అన్తర్దు రోణే విశాంన విశ్వో అమృతః స్వాధీః॥

దం॥ ఉదకములగర్భము, అరణ్యముల గర్భము, స్థావరముల గర్భము, చరజంతువుల గర్భము నయి గృహమందుఁ బర్వతమందును లోపల నేయగ్ని యణఁగియున్నదో యీ యగ్నికే (హవిస్సుల నిత్తురు) ఈయగ్ని రాజు ప్రజలకువలె అమృతుఁడు, శోభనకర్మకారియు నగుచున్నాఁడు.

౭౭౩. సహిక్షపావా అగ్నీ రయీణాం దాశద్యో అస్మా అరం సూక్తైః ।
ఏతా చికిత్వో భూమా నిపాహి దేవానాం జన్మ మర్తాశ్చ విద్వాన్॥

దం॥ ఆయగ్ని యేరాత్రియున్నాఁడు. ఏయజమానుఁడు యోగ్యమయిన స్తుతిమంత్రములతో నగ్నిని స్తుతించునో అతనికి ధనములిచ్చును. చైతన్యము గలిగించు నో యగ్నీ! (ఇంద్రాది) దేవతలను జన్మచేత మనుష్యులను దెలియుచు నీభూమియందలి జంతువులను బాగుగ రక్షించుము.

౭౭౪. వర్ధాన్యం పూర్వీః క్షపో విరూపాః స్థాతు శ్చరథ మృత ప్రవీతమ్ ।
అరాధి హోతా స్వర్నిషత్తః కృణ్వ న్విశ్వా న్యపాంసి సత్యా॥

దం॥ అనేకములగు నుషస్సులును, రాత్రులును వివిధరూపములు గలవి. ఏవి స్థిరరూపమై, చరరూపమై ఉదకముచేత నావరించియున్న యగ్నిని వృద్ధినొందించు చున్నవో యీయగ్ని సత్యఫలముగల సర్వకర్మలనుజేయుచు సుఖముగా గమ్యమైన దేవయజన స్థానమందుండి యారాధింపఁ బడుచున్నాఁడు.

౭౭౫. గోషు ప్రశ॑స్తిం వనే॑షు ధిషే భర॑న్త విశ్వే॑ బలిం స్వ॑ర్ణః ।
వి॑త్వానరః పు॑రుత్రా స॑పర్యన్ పితుర్న జివ్రే॑ర్వి వేదో॑ భరన్త ॥

దం॥ ఓ యగ్నీ! కోరదగిన మాపశువులకు శుభమును గలిగించుచున్నావు. సమస్తజనులు మాకు మంచి కానుకగాఁ బొందఁదగు ధనమును దెచ్చియిత్తురుగాక. ఓ యగ్నీ! నిన్ను మనుష్యులు అనేక దేవయజనస్థానములందుఁ బూజింతురు. ముసలి వాఁడయిన తండ్రినుండి కొడుకులు తీసికొనునట్లు; నీనుండి మనుష్యులు ధనమును దీసికొనుచున్నారు.

౭౭౬. సా॒ధుర్న గృ॒ధ్నురస్తే॑వ శూరో॑ యాతే॑వ భీమస్త్వే॑షః సమత్సు ॥

దం॥ ఈయగ్ని సాధకుఁడవలెను, (సాధ్యఫలమును) దీసికొనును. బాణములను జిమ్ము శూరుఁడువలెను (శత్రువులనుగొట్టును) హింసకుఁడువలె భయంకరుఁడగు నగ్ని యుద్ధమందు వెలుఁగుచు (మమ్మురక్షించుఁగాక)

—:-o-:—

సూక్తము. ౭౧.

(ఋషి - శక్తిపుత్రుఁడగు పరాశరుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - త్రిష్టుప్)

౭౭౭. ఉ॒ప ప్రజి॑న్వన్నుశతీ రుశ॒న్తం పతిం న నిత్యం॑ జన॑యః సనీ॑ళాః ।
స్వసా॑రః శ్యావీ॒ మరు॑షీ మజుఌ్రం చి॒త్ర ము॒చ్ఛన్తీ॑ ము॒షసం న గావః॑ ॥

దం॥ (అన్యోన్యము) కామించుచున్నట్టి (అక్క-సెల్లెండ్రవలె) ఒకేచోటనున్నట్టి చేతివ్రేళ్ళు కామించుచున్న యగ్నిని; భార్యలు నిత్యుఁడయిన పతినివలెను (ఏకపత్నీ వ్రతుఁడని తా॥) పూజనీయుఁడయిన యగ్నిని నల్లనైన చీకటినిబోగొట్టుచుఁ బ్రకాశముగల స్వచ్ఛరూపముగు ఉషస్సును. గిరణములువలెను సేవించుచున్నవి.

౭౭౮. వీళుచిద్దృళ్హా పితరోన ఉక్థైరద్రిం రుజన్నంగిరసో రవేణ ।
చక్రుర్దివో బృహతో గాతు మస్మే అహః స్వర్వివిదుః కేతు ముస్రాః॥

దం॥ మా పితరులగు నాంగిరసర్షులు ఉక్థలతో (నగ్నిని స్తుతించి) బలవంతుఁడు దృఢగాత్రుఁడు నగు అద్రిని (=అన్నిటిం దినువాఁడు - పణియను రాక్షసుఁడు) స్తుతి ధ్వనితోనే భంజించిరి. (పిఁగఁగొట్టిరి) గొప్ప ద్యులోకమార్గమును మాకుఁగలిగించిరి. సుఖముగాఁ బొందఁదగిన పగటిని తెలిసికొనిరి. పగళ్ళను దెలియఁజేయునట్టి సూర్యుని యొక్క (పణిదాఁచిన) గోవులనుగూడఁ దెలిసికొనిరి.

౭౭౯. దధన్నృతం ధనయన్నస్య ధీతి మాదిదర్యో దిధిష్వో౩ విభృత్రాః ॥
అతృష్యన్తీ రపసో యన్త్యచ్ఛా దేవా ఞ్జన్మ ప్రయసా వర్ధయన్తీః॥

దం॥ (దేవయజనస్థానమును) బొందినయగ్నిని (అంగిరసర్షులు) ధరించిరి. (అనగా నిలువఁజేసిరని తా॥) ఈ యగ్నియొక్క కర్మను సంపాదించిరి. తరువాతనే ధనమున కధిపతులయి అగ్న్యాధానముచేసి (ఆయగ్నుల) విహరించుచు (విహరించుటయన జ్వాలఁచేసి యని పరిభాష) ఇతరాశలులేనివార్తె, కర్మలుచేయువార్తె, హవీరూప మైన యన్నముతో దేవతలను, మనుష్యులను వృద్ధినందించు చున్నవారయి (అగ్నిని) అభిముఖముగా సేవించుచున్నారు.

౭౮౦. మథీద్యదీం విభృతో మాతరిశ్వా గృహేంగృహే శ్యేతో జేన్యోభూత్ ।
ఆదీంరాజ్ఞేన సహీయసే సచాసన్నా దూత్యం౧ భృగవాణో వివాయ॥

దం॥ (అయిదు విధములుగా) విభజింపఁబడిన ప్రాణవాయువు ఈయగ్ని నెపుడు మథించెనో; ఎపుడీ తెల్లనియగ్ని ప్రతిగృహమందుఁ బుట్టునో; ఆతరువాత; ఇతర రాజుచేతఁ బరాభవింపఁబడిన తన మిత్రుఁడగు నొకరాజు నద్దకునువలెను; భృగు మహర్షివంటి యజమానుఁడీ యగ్నిని దూత్యమునకుఁ బంపెను (దూత్యము= రాయబారము)

౭౮౧. మహేయత్పిత్ర ఈంరసందివే కరవత్సరత్పృ శన్యశ్చికిత్వాన్ ।
సృజదస్తాధృషతా దిద్యుమస్మై స్వాయాందేవోదుహితరి త్విషింధాత్॥

దం॥ గొప్పవారును, పాలకులును అగు దేవగణముకొఱకు (ఈ పృథివీసారమగు) రసమును (అనఁగా హవిస్సును) యజమానుఁడు ఇప్పుడిచ్చునో అప్పుడు కనిపెట్టి నేర్పును తెలివిగల (రాక్షసుఁడు) పాఱిపోవుచున్నాడు. బాణమును బ్రయోగింపఁగలట్టి యగ్ని పాఱిపోవుచున్న వీనిమీఁద దీపించుబాణమును విడిచెను. దీపించుచున్న యీ యగ్ని తన కూతురగు (ఉషస్సునందు)తనకాంతి నుంచెను.

౭౮౨. స్వ ఆయస్తుభ్యం దమ ఆవిభాతి నమోవా దాశా దుశతో అనుద్యూన్ ।

వర్ధో అగ్నే వయోఅస్యద్విబర్హాయాసద్రాయా సరథం యంజునాసి॥

దం॥ ఓ యగ్నీ! నిన్ను దన యజ్ఞగృహమందు ఏయజమానుఁడు యథాశాస్త్రముగాఁ బ్రజ్వలింపజేయునో, ఎవఁడు ప్రతిదినమును కోరుచున్న నీకు నమస్కారము గాని చేయునో; అట్టివానికిని రెండుచోట్ల వర్ధిల్లునీవు (అనఁగాఁ జివరను మధ్యను మంట ఉండును.) అన్నమును వృద్ధిసేయుము. (యుద్ధార్థియై) రథముతోఁగూడిన యెవనిం బ్రేరింతువో వాఁడు ధనవంతుఁడగును.

౭౮౩. అగ్నిం విశ్వా అభిపృక్షః సచన్తే సముద్రం న స్రవతః సప్తయహ్వీః ।

నజామిభిర్విచికితే వయోనో విదా దేవేషు ప్రమతిం చికిత్వాన్॥

దం॥ (చరుపురోడాశాది) సర్వాన్నములు అగ్నిని; ఏడు గొప్పనదులు సముద్రునిం బలె; అభిముఖములై పొందుచున్నవి. (ఓ యగ్నీ!) జ్ఞాతులతోఁగూడ (జామి=ఏకపాత్రలో భుజించువారని వ్యుత్పత్తి) తినుటకు మాయన్నము చాలదుకనుక ధనవంతుల నెఱిఁగి నీవు వారిధనమును (మాకుఁ) దెచ్చియిమ్ము.

౭౮౪. ఆయదిషే నృపతిం తేజ ఆనట్ శుచిరేతో నిషిక్తం ద్యౌరభీకే ।

అగ్నిః శర్ధ మనవద్యం యువానం స్వాధ్యంజనయ త్సూదయచ్చ॥

దం॥ అగ్నీ! శుద్ధమయిన, దీపించుచున్న యే నీతేజస్సు యజమానుని యన్నము కొఱకు వ్యాపించుచున్నదో (జఠరాగ్ని యని తా॥) ఆ యన్నరసరూపమును నీ తేజోరూపమును అగు నతని వీర్యము గర్భమందు (నిషిక్తము) తడుపఁబడినదై (పుత్రుని) బుట్టించును. (కనుకనే అగ్నియే పుత్రరూపుఁడని తా॥) బలవంతుఁడు,

దోషరహితుండు, పిన్నవయసువాండు, మంచికర్మలు సేయువాండు నగు పుత్రుని కర్మలలో బ్రేరించుము. వర్షోదకము సస్యములం బెంపెంగించి యన్నముగలిగించునని యింకొక అర్థముగలదు.

౭౮౫. మనో నయోధ్వనః సద్య ఏత్యేకః సత్రా సూరోవస్వ ఈశే ।

రాజానా మిత్రావరుణా సుపాణీ గోషు ప్రియ మమృతం రక్షమాణా॥

దం॥ ఏసూర్యుండొక్కండే (దివ్య) మార్గములను శీఘ్రముగా ననసువలెను గమనించును. కనుకనే ఆసూర్యుండు ధనమునంతయు నొక్కమారే తీసికొనును. ప్రకాశించునట్టి, శోభన బాహువులుకలట్టి, మిత్రావరుణులు (మా) గోవులందు బ్రియమై యమృతమువంటి పాలను రక్షించువారై యున్నారు.

౭౮౬. మానో అగ్నే సఖ్యా పిత్ర్యాణి ప్రమర్షిష్ఠా అభి విదుష్కవిః సన్ ।

నభో నరూపం జరిమా మినాతి పురా తస్యా అభిశస్తే రధీహి॥

దం॥ ఓ యగ్ని ! పిత్ర్యమయిన మా సఖ్యములు పాడుచేయకుము. ఏమంటె నీవు కవివై నీకభిముఖముగా సర్వమును దెలియుదువు. అంతరిక్షమును సూర్యకిరణములు ఆవరించినట్లు ముదిమి నన్నావరించి బాధించుచున్నది. హింసాహేతువయిన యా ముదిమిని నీవు ముందుగానే తెలిసికొనుము. (అమృతత్వమునిమ్మని తా॥)

——:00:——

## సూక్తము. ౭౨.

(ఋషి - శక్తిపుత్రుండగు పరాశరుండు; దేవత - అగ్ని; ఛందస్సు - త్రిష్టుప్)

౭౮౭. నికావ్యా వేధసః శశ్వత స్కర్హస్తే దధానో నర్యాపురూణి ।

అగ్నిర్భువ ద్రయిపతీ రయీణాం సత్రా చక్రాణో అమృతానివిశ్వా॥

దం॥ శాశ్వతమయిన బ్రహ్మయొక్క కార్యములను (అనంగా మంత్రములను) ఈయగ్ని మనుష్యులకుం బనికివచ్చిన బహుధనములను హస్తమందు ధరించుచున్నవాఁడై; అభిముఖ

ముగాఁ జేసికొనుచున్నది, ఈయగ్ని సమస్తధనములను ఒక్కమాఱుగానే చేయుచు నుత్తమధనముల కధికారియై యున్నాఁడు.

౭౮. అస్మే వత్సం పరిషన్తం నవిన్దన్నిచ్ఛన్తో విశ్వే అమృతా అమూరాః ।
శ్రమయువః పదవ్యో ధియంధాస్తస్థుః పదేపరమే చార్వగ్నేః ॥

టీ॥ మాకుఁ బుత్రునివలెఁ బ్రియమైనట్టి; అంతటను వర్తించునట్టి; అగ్నిని దేవతలందఱును మూఢులుకాని (మరుత్తులు) పట్టుకొనలేకపోయిరి. వారు అలసినవారై కాలినడకతో నగ్నిజాడలు కనుకొ్ానుచు సుందరమైన, యుత్తమమయిన యగ్ని యున్నచోట నుండిరి.

౭౯. తిస్రో యదగ్నే శరదస్త్వామిచ్ఛుచిం ఘృతేన శుచయః సపర్యాన్ ।
నామాని చిద్దధిరే యజ్ఞియాన్యసూదయన్త తన్వః సుజాతాః ॥

టీ॥ పవిత్రతగల (మరుత్తులు) ఓయగ్నీ! పవిత్రుఁడవైన నిన్నుగూర్చియే మూఁడుసంవత్సరములు నేతితో నెపుడు పూజించిరో యపుడు (నీవుపుట్టితివి.) వారు యజ్ఞార్హమైన నామములనుగూడ ధరించిరి. తరువాతఁ బ్రొత్తగాఁ బుట్టినవారై (నిన్నుకలిసిన తరువాత తమరూపము మారినవారని తా॥) తమశరీరములను స్వర్గముఁబొందించిరి.

౮౦. ఆరోదసీ బృహతీ వేవిదానాః ప్రరుద్రియా జభ్రిరే యజ్ఞియాసః ।
విదన్మర్తో నేమధితా చికిత్వానగ్నిం పదే పరమేతస్థివాంసమ్ ॥

టీ॥ విశాలమయిన ద్యావాపృథువులకు నొకరితో నొకరికిఁ జెప్పుచు యజ్ఞార్హులయిన దేవతలు రుద్రమన కర్హములయిన (స్తుతులు) చేసిరి. (రుద్రపదమిచట నగ్నికే చెల్లును.) సగభాగమును దీసికొనునట్టి (యింద్రునితోఁ గలిసి మరుత్తులగణము ఉత్తమస్థానమందు (అనఁగా నశ్వత్థవృక్షమందని తా॥) ఉన్నటువంటి యాయగ్నిని తెలిసికొని చేరెను. (ఆహుతిలో సగమింద్రుఁడు తీసికొనును. తక్కిన దేవతలు కలిసిసగము పంచుకొందురట.)

౨౯౧. సంజానానా ఉపసీద నభిజ్ఞు పత్నీవన్తో నమస్యం నమస్యన్ ।
రిరిక్వాంస స్తన్వః కృణ్వతస్వాః సఖా సఖ్యుర్నిమిషి రక్షమాణాః॥

దం॥ ఓ యగ్నీ! నిన్ను జక్కగాఁ దెలిసికొన్న దేవతలు సమీపించుచున్నారు. (సమీపించి) భార్యలతోఁగూడినవారై నమస్కారార్హుఁడును, ఎదురుగాఁ గాళ్ళు ముడిచికొని కూర్చున్నవాఁడును అగు నిన్ను అభిముఖముగా బూజించిరి. (పూజించి) సఖుఁడవయిన (నీ) దర్శనముఃలిగినందున (నీచే) రక్షింపబడినవారై నీనేస్తులు (అనగా దేవతలు) తమశరీరములను (వ్రతదీక్షతో) ఎండింపఁజేయుచు యాగమునేసిరి.

౨౯౨. త్రిస్సప్త యద్గుహ్యాని త్వే ఇత్పదా విదన్నిహితా యజ్ఞియాసః ।
తేభిరక్షన్తే అమృతం సజోషాః పశూంశ్చ స్థాతౄంచరథంచపాహి॥

దం॥ ఇరువదియొక్క రహస్యములు ఏవిగలవో యా యజ్ఞమును (పాకయజ్ఞయు లేదు, హవిర్యాగము లేదు, సోమయాగము లేదు మొత్తము ఇరువదియొకటి యని తా॥) ఓ యగ్నీ! నీయందే యుంచఁబడినవి. యజమానులు ఆయాగములనుబొందిరి. (పొంది) ఆయజ్ఞములతో అమృతుఁడవయిన నిన్ను రక్షించుకొనుచున్నారు. యజమానులతో సమానప్రీతిగల నీవు వారిపశువులను స్థిర (=చెట్లు, సస్యములు) జాతులను తదితరచరములను (బిడ్డలు, నౌకరులు) రక్షింపుము.

౨౯౩. విద్వాఁ అగ్నేవయునాని క్షితీనాం వ్యానుషక్ శురుధో జీవసేధాః ।
అన్తర్విద్వాఁ అధ్వనో దేవయానా నతన్ద్రో దూతో అభవో హవిర్వాట్॥

దం॥ ఓ యగ్నీ! తెలియవలసినవన్నియుఁ దెలిసికొనుచు నీవు జనులజీవనముకొరకు నన్నములను ఎడఁదెగకుండునట్లు చేయుము. యజమానులిచ్చిన హవిస్సులను మోయుచు దూతవయితివి. నీవు ద్యావాపృథివీ మధ్యభాగమునందలి యన్ని దేవ మార్గములను తెలిసినవాఁడవు. అలసత లేనివాఁడవును.

౨౯౪. స్వాధ్యోదివ ఆసప్తయహ్వీ రాయోదురో వ్యృతజ్ఞా అజానన్ ।
విదద్గవ్యం సరమా దృళ్హ మూర్వం యేనానుకం మానుషీభోజతే విట్॥

వ॥ మంచికార్యములు సేయునట్టి, యేడు గొప్పనదులు ద్యులోకమునుండి వచ్చి (భూమియందుఁ) బ్రవహించుచున్నవి. యజ్ఞమెఱింగిన (అంగిరసులు) ధనమువచ్చు మార్గములను నీవల్ల దెలిసికొనిరి. ఏ పాలతో మానవులు భుజింతురో ఆ గోవులవల్ల బుట్టిన అధికమయిన పాలను దేవశుని (దేవతలు పెంచిన ఆడుకుక్క) పొందెను.

౭౯౫. ఆయేవిశ్వా స్వపత్యాని తస్థుః కృణ్వానాసో అమృతత్వాయ గాతుమ్ ।

మహ్నామహద్భిః పృథివీ వితస్థే మాతాపుత్రైరదితిర్ధాయసే వేః ॥

వ॥ ఏ యాదిత్యు లమృతత్వముకొఱకు నుపాయములు చేయుచున్నవారై పతనము లేని (అనఁగా విఘ్నము లేని) సకల కర్మలను జేసిరో ఆ గొప్ప కుమారులచేత నుత్సాహించుచున్న వారితల్లియగు పృథివి సర్వజగత్తులు ధరించుటకు దనమహిమచే సమర్థురాలయ్యెను. (దేవతలందఱు పృథివి పుత్రులట!) ఓయగ్నీ! నీవు (ఆదిత్యులిచ్చిన చరుపురోడాశములను) భక్షించితివి. (అందుచేతనే యిది కలిగెనని తా॥)

౭౯౬. అధిశ్రియం నిదధు శ్చారుమస్మిన్ దివోయదక్షీ అమృతా అకృణ్వన్ ।

అధక్షరన్తి సిన్ధవో నసృష్టాః ప్రనీచీ రగ్నే అరుషీరజానన్ ॥

వ॥ ఈ యగ్నియందు శోభనమగు యజ్ఞసంపదను (దర్భలు పరచుట మొదలగు పరిచర్య) యజమానులొనర్చిరి. (ఎపుడు) రెండు నేత్రములను యాగమున నిర్మించిరో (రెండు ఆజ్యాహుతులు అగ్నిలో వేతురు. అవి అగ్ని రెండు నేత్రములను భావించి వేతురు) అపుడు దేవతలు ద్యులోకమునుండి వెంటనే వత్తురు. ఆతరువాతనే అగ్ని జ్వాలలు నదులవలె శీఘ్రగమనము కలిగినవై యన్నిదిక్కుల వ్యాపించుచున్నవై వెలుంగుచు సంచలించును. దానిని దేవతలు తెలిసికొనుచున్నారు.

## సూక్తము ౭౩.

(ఋషి - పరాశరుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - త్రిష్టుప్.)

౭౯౭. రయిర్నయః పితృవిత్తో వయోధాః సుప్రణీతి శ్చికితుషో నశాసుః ।

స్యోనశీ రతిథిర్న ప్రీణానో హోతేవసద్మ విధతో వితారీత్ ॥

దం॥ పిత్ర్యమయిన ధనమువలెను ఏయగ్ని అన్నమునిచ్చును. విద్వాంసుని శాసనము వలె సుఖముగాఁ బ్రణయింపఁదగినవాఁడు. (ప్రణయించుట=మండించుట) అతిథివలె శాలలో సుఖముగా శయనించును. ప్రీతిచెందిన యగ్ని యజమానగృహమును హోత (పురోహితుఁడు) వలె వృద్ధినొందించును.

౧౯౮. దేవో నయః సవితా సత్యమన్మా క్రత్వాని పాతి వృజనాని విశ్వా।

పురుప్రశస్తో అమతిర్నసత్య ఆత్మేవ శేవో దిధిషాయ్యో భూత్॥

దం॥ సూర్యునివలె నెవఁడు ప్రకాశించుచు యథార్థమును గుర్తెఱింగిన ఏయగ్నితన కర్మచేత సకలయుద్ధములను (పగజలకు) దాటించును. బహుగా స్తుతింపబడిన యగ్ని (పృథివ్యాదుల) స్వరూపమువలె నిత్యుఁడై (ఆకారములు మాఱినను పృథివీత్వ జలత్వాది స్వరూపమొక్కటే యని తా॥ ఉ॥ నూయి, నది, చెఱువు, సముద్రము, సర్వము జలరూపమే, ఆకారము వేఱు) ఆత్మవలె సుఖకరుఁడై ధరింపదగిన వాఁడయ్యెను. (ధరించుట=నిలువచేసుకొని యుంచుటని తా॥)

౧౯౯. దేవో నయః పృథివీం విశ్వధాయా ఉపక్షేతి హితమిత్రో న రాజా।

పురః సదః శర్మసదో న వీరా అనవద్యా పతిజుష్టేవ నారీ॥

దం॥ సూర్యునివలెనే యగ్ని సర్వమును ధరించును. మేలుకూర్చు మిత్రులుగల రాజువలెఁ బ్రీతినిగలిగించుచు (దేవగృహమందు) ఉండును. ఏ యగ్ని యెదుటఁ గూర్చొన్న యజమాన ఋత్విజులు తండ్రియింటనున్న కొమారులవలె నుందురో యాయగ్ని పెనిమిటితోఁగూడిన శుద్ధురాలయిన స్త్రీలవలెఁ బవిత్రుఁడగును.

౨౦౦. తంత్వా నరో దమ ఆ నిత్యమిద్ధమగ్నే సచన్త క్షితిషు ధ్రువాసు।

అధిద్యుమ్నం నిదధుర్భూర్యస్మిన్భవా విశ్వాయుర్ధరుణో రయీణామ్॥

దం॥ ఓయగ్నీ! ఆనిన్ను యజమానులు గ్రామములందు, యజ్ఞగృహములందును, ప్రజ్వలింపఁజేయుచు నభిముఖముగా సేవింతురు. ఈయగ్నియందు బహువిధానములను (హవిస్సులని తా॥) ఉంచుదురు. అట్టి యగ్నీ! సర్వాన్నములుకలవాఁడవై ధనముల ధరించువాఁడవుకమ్ము.

౮౦౧. విపృక్షో అగ్నే మఘవానో అశ్యుర్విసూరయో దదతో విశ్వమాయుః ।

సనేమవాజం సమిథేష్వర్యో భాగం దేవేషు శ్రవసే దధానాః ॥

తా॥ ఓ యగ్నీ! యజమానులందఱును అన్నములు బొందుదురుగాక. విద్వాం సులు నిన్ను స్తుతింతురో, ఎవరు హవిస్సులిత్తురో వారందఱు సంపూర్ణాయువును బొందుదురు. శత్రువుల యన్నములను యుద్ధములందు మేము పొందుదుముగాక. కీర్తికొఱకు దేవతలకు హవిర్భాగముల [illegible] కీర్తి [illegible] మగుదుముగాకని తా॥)

౮౦౨. ఋతస్యహి ధేనవో వావశానాః స్మదూధ్నీః పీపయన్త ద్యుభక్తాః ।

పరావతః సుమతిం భిక్షమాణా విసింధవః సమయా సస్రురద్రిమ్ ॥

తా॥ దేవయజనస్థానమందున్న యగ్నినే [illegible] మంచి తేజస్సుకలిగి ధేనువులు పాలను [illegible]. నదులు [illegible] పర్వతములనుండి ప్రవహించుచున్నవి.

౮౦౩. త్వే అగ్నే సుమతిం భిక్షమాణా దివిశ్రవో దధిరే యజ్ఞియాసః ।

నక్తాచ చక్రురుషసా విరూపే కృష్ణంచ వర్ణమరుణంచ సంధుః ॥

తా॥ ఓ యగ్నీ! నీ యనుగ్రహమును గోరుచున్న యజ్ఞార్హులయిన సర్వ దేవత లును ద్యులోకమందున్న నీయందు (హవీరూపమగు) అన్నములనుంచిరి. వేఱువేఱు రూపములుగల రాత్రిని ఉషస్సును జేసిరి. (వాటికి) నలుపు ఎఱుపు రంగులు కలిగించిరి.

౮౦౪. యాన్రాయే మర్తాన్సుషూదో అగ్నే తే స్యామమఘవానో వయంచ ।

ఛాయేవ విశ్వం భువనంసి సక్ష్యాపప్రివాన్రోదసీ అన్తరిక్షమ్॥

తా॥ ఓ యగ్నీ! మనుష్యులమైన యేమమ్ము ధనముకొఱకు ప్రేరించుచున్నావో యా మేము ధనవంతులమగుదుముగాక. ద్యులోక భూలోకాంతరిక్షలోకములనుంచిన నీవు జగత్తునంతను నీడవలె సేవించుచున్నావు.

౮౦౫. అర్వద్భిరగ్నే అర్వతో నృభిర్నౄన్వీరైర్వీరాన్వనుయామా త్వోతాః ।

ఈశానాసః పితృవిత్తస్య రాయో విసూరయః శతహిమా నో అశ్యుః ॥

దం॥ ఓ యగ్నీ! నీచేత రక్షింపబడినవారమై మేము మా గుఱ్ఱములతో (శత్రువుల) గుఱ్ఱములను మా భటులచేత (శత్రు) భటులను మా వీరులచేతను (వీర్యముచే బుట్టిన వాడు=కొడుకని తా॥) శత్రువీరులను జంపుదుము. మా కొడుకులు పిత్ర్యధనముల కధిపతులగుచు విద్యావంతులయి నూరేండ్లు జీవింతురుగాక.

౮౦౬. ఏతా తే అగ్న ఉచథాని వేధో జుష్టాని సన్తు మనసే హృదే చ ।

శకేమ రాయః సుధురో యమం తేఽధి శ్రవో దేవభక్తం దధానాః ॥

దం॥ మేధావంతుడవగు నో యగ్నీ! ఇపుడు మేము చేసిన స్తుతులు నీ మనసునకు హృదయమునకు ప్రియములగుగాక. నీలోని ఆజ్యాది హవిస్సులను దేవతలకిచ్చుచు నీ సంబంధమయిన మంచి యుపయోగకరమైన ధనములను నియమించుటకు శక్తుల మగుదుముగాక. (నీ ధనము మా యాధీనములోనుండుగాకని తా॥)

ఇట్లు పండ్రెండవ యనువాకము శ్రీ శ్రీ శ్రీ

—:-o-:—

## అనువాకము. ౧౩.

### సూక్తము. ౭౪.

(ఋషి - రహూగణపుత్రుడగు గౌతముడు; దేవత - అగ్ని; ఛందస్సు - గాయత్రి)

౮౦౭. ఉపప్రయన్తో అధ్వరం మన్త్రం వోచేమాగ్నయే । ఆరే అస్మే చ శృణ్వతే ॥

దం॥ హింసాదోషములేని యజ్ఞములను (అధ్వర=హింసలేని) చేయుచున్న మేము దూరమునుండి వినుచున్న అగ్నిదేవునికొఱకు (స్తుతి) మంత్రములను పఠించుచున్నాము.

౮౦౮. యః స్నీహితీషు పూర్వ్యః సంజగ్మానాసు కృష్టిషు । అరక్షద్దాశుషే గయమ్ ॥

దం॥ చాలకాలమునాటి యేయగ్ని చంపవలచి కుట్రలువన్ను శత్రువులుండఁగాఁ గూడ యజమానునకు ధనము వర్షించునో యట్టి మంత్రమును బఠింతుము. (అని ఋత్విజుల మాట)

౫౦౯. ఉత బ్రువన్తు జన్తవ ఉదగ్నిర్వృత్రహాజని । ధనంజయో రణేరణే॥

దం॥ (నీటి నావరించి మూఁతవేసిన) వృత్రుని సంహరించునట్టి, ప్రతియుద్ధమందు ధనములను సంపాదించునట్టి అగ్ని పుట్టినది. ఆతరువాతఁ బుట్టినజంతువులు అగ్నిని స్తుతించుచున్నారు.

౫౧౦. యస్య దూతో అసి క్షయే వేషి హవ్యాని వీతయే। దస్మత్కృణోష్యధ్వరమ్॥

దం॥ ఓ యగ్నీ! ఏ యజమానునింట నీవు దేవతల దూతవయితివో ఎవని హవ్యములను (చరుపురోడాశాది హవిస్సులు) భక్షించుటకై (దేవతలకుఁ) గొనిపోవుచున్నావో ఎవని యధ్వరమును (హింసలేనియాగము) చూడఁదగినవానిగాఁ జేయుచున్నావో.

౫౧౧. తమిత్సుహవ్య మఙ్గిరః సుదేవం సహసో యహో। జనా ఆహుః సుబర్హిషమ్॥

దం॥ బలమువల్లఁ బుట్టినవాఁడా! (మథించుటచేఁ బుట్టెనని తా॥) అంగిరుఁడా! (=రమ్యకాంతిగలవాఁడు) (మీఁద వివరించిన) ఆయజమానుని శోభన హవిస్సులు కలవానిగాను, శోభనదేవతలు కలవానిగాను, శోభనయజ్ఞము కలవానిఁగాను జనులు చెప్పుచున్నారు.

౫౧౨. ఆ చ వహాసి తాఁ ఇహ దేవాఁ ఉప ప్రశస్తయే । హవ్యా సుశ్చన్ద్ర వీతయే॥

దం॥ మంచి యాహ్లాదమును గలిగించు నగ్నీ! ఆ దేవతల నీయజ్ఞముచోటికి మేము స్తుతించుటకుఁగాఁ దీసికొనిరమ్ము. (వారి) భక్షణముకొఱకు హవ్యములను ఇమ్ము.

౫౧౩. న యోరుపబ్దిరశ్వ్యః శృణ్వే రథస్య కచ్చన । యదగ్నే యాసి దూత్యమ్॥

దం॥ ఓ యగ్నీ! ఏ ప్రకారముగ నీ యశ్వములనుండి నిరంతరో ఆకాశమునందెన్నడును నడచుచున్న నీ రథము యొక్క గమనమువలన పుట్టిన వినఁదగిన (ధ్వని) వినఁబడలేదు. (గమనము శీఘ్రమగుటచే ధ్వని పుట్టలేదని తా॥)

౮౧౮. త్వోతో వాజ్యహ్రయోఽభి పూర్వస్మాదపరః । ప్రదాశ్వాఁ అగ్నే అస్థాత్॥

దం॥ ఏ ప్రకారముగ నీవు నీచే రక్షింపఁబడినవాఁడై నెవఁడో అతఁడు ఓ యగ్నీ! యిపుడు నీకు హవిస్సులనిచ్చుచు నీచే సంరక్షింపఁబడి అన్నముకలిగి లజ్జలేనివాఁడై (ఐశ్వర్యములు లేనివాని కన్న) ప్రతిష్ఠావంతుఁడుగా నున్నాఁడు.

౮౧౯. ఉత ద్యుమత్సువీర్యం బృహదగ్నే వివాససి । దేవేభ్యో దేవ దాశుషే॥

దం॥ మఱియు నో యగ్నిదేవ! దేవతలకొఱకు (హవిస్సులనిచ్చువానికి ప్రశస్తవీర్యము గల్గి దీప్తిమంతమగు గొప్పధనమును ఇచ్చుచున్నావు.

—:-o-:—

సూక్తము. ౭౫.

(ఋషి - రహూగణపుత్రుఁడగు గోతముఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - గాయత్రి)

౮౨౦. జుషస్వ సప్రథస్తమం వచో దేవప్సరస్తమమ్ । హవ్యా జుహ్వాన ఆసని॥

దం॥ నీ నోటియందు హవిస్సులను హోమముసేయుచున్న నో యగ్నీ! బహువిస్తారమయిన వాక్కులను, దేవతలను ప్రీతిఁబొందించునట్టి దానిని సేవింపుము.

౮౨౧. అథా తే అఙ్గిరస్తమాగ్నే వేధస్తమ ప్రియమ్ । వోచేమ బ్రహ్మ సానసి॥

దం॥ మిక్కిలి ప్రకాశించువాఁడా! అగ్నీ! మేధాశాలీ! తరువాత నీ కొఱకుఁ బొందఁదగిన ప్రీతికరమయిన స్తోత్రమును మేము పఠింతుము.

౮౨౨. కస్తే జామిర్జనానామగ్నే కో దాశ్వధ్వరః । కో హ కస్మిన్నసి శ్రితః॥

దం॥ ఓ యగ్నీ! జనులలో నెవరు నీబంధువు? నీకెవఁడు యాగమునిచ్చును? నీవెవఁడవు? ఏ చోటు నాశ్రయించియుంటివి? (అనఁగా నీ సమానుఁడులేఁడు. నీకు తగిన యజ్ఞముచేయలేదు. నీవెచటనుండువో యెఱుఁగరని తా॥)

౮౧౯. త్వం జామిర్జనానా మగ్నే మిత్రో అసి ప్రియః । సఖా సఖిభ్య ఈడ్యః ।

తా॥ ఓ యగ్నీ! నీవు జనులకు బంధుడవు, ప్రియమైన మిత్రుడవు, స్తుతింపదగిన వాడవు. సఖులయిన (ఋత్విజులకు) సఖుడవగుచున్నావు (ఋత్విజుల పేర్లును, అగ్ని పేర్లు సమానములు గనుక మిత్రులని తా॥)

౮౨౦. యజా నో మిత్రావరుణా యజా దేవాఁ ఋతం బృహత్ । అగ్నే యక్షి స్వం దమమ్ ।

తా॥ ఓ యగ్నీ! మిత్రావరుణులను మా నిమిత్తము యజింపుము. అగ్ని దేవతలను యజింపుము. యజ్ఞము నొనరింపుము. గొప్పదగు నీ స్వగృహమునందు ఉండుము.

---

## సూక్తము. ౭౬.

(ఋషి - రహూగణపుత్రుఁడగు గౌతముఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - త్రిష్టుప్.)

౮౨౧. కా త ఉపేతి ర్మనసో వరాయ భువదగ్నే శంతమా కా మనీషా ।
కో వా యజ్ఞైః పరిదక్షం త ఆప కేన వా తే మనసా దాశేమ ।

తా॥ ఓ యగ్నీ! నీమనస్సు మాయందు నిలుపుకొనుటకు మాకేమి యుపాయము కలదు? నీమనస్సును సంతోషపెట్టు స్తుతి యెట్టిది? యజ్ఞములతో నెవడు శక్తి పొందదగును? ఏ బుద్ధితో నీకు హవిస్సుల నిత్తుము? (ఇవేవియు మాకు శక్యములు కావని తా॥)

౮౨౨. ఏహ్యగ్న ఇహ హోతా నిషీ దాదబ్ధః సుపుర ఏతా భవా నః ।
అవతాం త్వా రోదసీ విశ్వమిన్వే యజా మహే సౌమనసాయ దేవాన్ ॥

తా॥ ఓ యగ్నీ! రమ్ము ఈయజ్ఞమందు దేవతలంబిలుచువాఁడవై కూర్చుండుము. మాయందు నడుచువాఁడవుకమ్ము. నీవు (రాక్షసులకు) లొంగవు కనుక అట్టినిన్ను సర్వవ్యాపులగు ద్యావాపృథువులు రక్షించునుగాక. తరువాత (మామీఁద) మంచి యభిప్రాయము కలుగుటకు దేవతలను బూజింపుము.

౮-౨౩. ప్రసు విశ్వాన్రక్షసో ధక్ష్యగ్నే భవాయ జ్ఞానామభి శస్తిపావా।

అథావహసోమ పతిం హరిభ్యామాతిథ్య మస్మైచక్రుమాసుదావ్నే॥

ద॥ ఓ యగ్నీ! సర్వరాక్షసులను గట్టిగాదహించుము. మేముచేయు యాగముల నుపద్రవములనుండి రక్షించువాడవు కమ్ము. తరువాత సోమముల బాలించునతని (అనఁగా నింద్రుని) రెండుగుఱ్ఱములతోఁ దీసికొనిరమ్ము. శోభనఫలమునిచ్చు నా యింద్రునకు అతిథిసత్కారము చేయుదుము.

౮-౨౪. ప్రజావతా వచసా వహ్నిరాసా చహువే నిచసత్సీహ దేవైః।

వేషి హోత్ర ముత పోత్రం యజత్ర బోధిప్రయన్తర్జనితర్వసూనామ్॥

ద॥ సంతానమును గలుగఁజేయు స్తుతిమంత్రముతో (స్తుతింపబడిన) యే యగ్ని తన నోరుగానున్న మంటతో దేవతలకు హవిస్సులం గొనిపోవునో ఆ యగ్నిని యాహ్వానించుచున్నాను. ఈ కర్మమందగ్నీ! నీవు దేవతలతోఁగూడి కూర్చుండుము. పూజ్యుఁడవయిన యగ్నీ! హోతచేయు కర్మను మఱియు పోత (ఋత్విజులలోనొకడు) చేయు కర్మను గోరుము. ధనములనిచ్చుచు సర్వమును గలుగజేయు నగ్నీ! మమ్ము బోధించుము

౮-౨౫. యథా విప్రస్య మనుషో హవిర్భిర్దేవా అయజః కవిర్భిః కవిఃసన్।

ఏవాహోతః సత్యతరత్వమద్యాగ్నే మన్ద్రయా జుహ్వా యజస్వ॥

ద॥ కవివై (గతించినదాని నెఱిఁగినవాడని వ్యు॥) మేధావంతులగు ఋత్విజులతో గూడ మేధావియయిన మనువుయొక్క హవిస్సులతో నెట్లు దేవతలను యజించితివో అట్లే హోమకర్తవును మిగుల సత్యవంతుడవును అగు నగ్నీ! నీవీయజ్ఞమందు హర్షమును గలిగించు జుహువుతో (హోమసాధనము, గరిటెవంటిది) దేవతలను యజింపుము.

—:-౦-:—

## సూక్తము, ౭౭.

(ఋషి - రహూగణపుత్రుఁడగు గౌతముఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - త్రిష్టుప్.)

౮౨౬. కథా దాశేమాగ్నయే కాస్మై దేవజుష్టోచ్యతే భామినే గీః ।
యో మర్త్యేష్వమృత ఋతావా హోతా యజిష్ఠ ఇత్కృణోతి దేవాన్ ॥

దం॥ ఈయగ్నికి (హవిస్సు) నెట్లిత్తుము? తేజోవంతుఁడయినయగ్నికొఱకు దేవతలు సేవింపఁదగిన మంత్రమెట్టిది పఠింపవలెనో? మరణరహితుఁడును, సత్యవంతుఁడును, దేవదూతయు, యజ్ఞకర్తయు నగు నగ్నియే మరణధర్మముగల మానవులయందుండి దేవతలకు హవిస్సులనిచ్చును.

౮౨౭. యో అధ్వరేషు శంతమ ఋతావా హోతా తమూ నమోభిరా కృణుధ్వమ్ ।
అగ్నిర్యద్వేర్మర్తాయ దేవాన్త్సచా బోధాతి మనసా యజాతి ॥

దం॥ ఏ యగ్ని యజ్ఞములందు మిక్కిలి సుఖము గలిగించునో యథార్థము నెఱిఁగినవాఁడు, దేవతల నాహ్వానించువాఁడు నెవ్వఁడగుచున్నాఁడో యా యగ్నినే (ఓ ఋత్విగ్యజమానులారా) మీరు స్తుతులచేత నభిముఖునిగాఁ జేయుఁడు. ఈ యగ్ని యజమానునినిమిత్తము దేవతలవద్దకుఁ బోవునపుడు, అతఁడే దేవతలను బోధించును.

౮౨౮. స హి క్రతుః స మర్యః స సాధు ర్మిత్రో న భూదద్భుతస్య రథీః ।
తం మేధేషు ప్రథమం దేవయన్తీర్విశ ఉప బ్రువతే దస్మమారీః ॥

దం॥ ఆయగ్నియే కర్మలుచేయువాఁడు, అతఁడే (ప్రపంచము) నాశమొందించువాఁడు, అతఁడే పుట్టించువాఁడు, లేనిధనమును, మిత్రుఁడు దెచ్చియిచ్చునట్లు తెచ్చియిచ్చును. యాగములందు దేవతలను గోరుచున్న ప్రజలు దర్శనీయుఁడయిన యాయగ్నిని సేవించుచు నతనినే ప్రధానునిగాఁ జెప్పుదురు.

౮౨౯. స నో నృణాం నృతమో రిశాదా అగ్నిర్గిరోఽవసా వేతు ధీతిమ్ ।
తనా చ యే మఘవానః శవిష్ఠా వాజప్రసూతా ఇషయన్త మన్మ ॥

తా॥ యజ్ఞమునడుపువారిలో నాయకశ్రేష్ఠుఁడును, శత్రువులఁ దిగుచువాఁడును అగు నాయగ్ని మా స్తవములను, (హవీరూపములగు) అన్నములతోఁ గూడిన కర్మలను, గోరుఁగాక. ఏయజమానులు విస్తారమగు ధనముతో ధనికులగుచున్నారో, బలవంతులు నగుచున్నారో, హవిస్సులనిచ్చువారో, వారు స్తుతులఁ జేయుచున్నారు. (ఋత్విజులచేతనని తా॥)

ఋ౩౦. ఏవాగ్నిర్గోతమేభి ర్ఋతావా విప్రేభి రస్తోష్ట జాతవేదాః ।
సఏషు ద్యుమ్నం పీపయత్సవాజం సపుష్టిం యాతి జోషమాచికిత్వాన్ ॥

తా॥ యజ్ఞముగల జాతవేదుఁడు (=అగ్ని, ధనము, లేక, కలవాఁడని వ్యాఖ్యాత్రి) మేధావంతులయిన గోతము ఋషులచే స్తుతింపఁబడెను. ఆయగ్ని యీ గోతమునకుల యందున్న చక్కని (సోమమును) పానముచేసెను. అన్నములను (=హవిస్సులను) భక్షించెను. మాసేవనెఱిఁగి యీ యగ్ని పుష్టినొందెను.

---

## సూక్తము. ౭౮.

(ఋషి - రహూగణపుత్రుఁడగు గోతముఁడు; దేవత - అగ్ని; ఛందస్సు - గాయత్రి.)

ఋ౩౧. అభి త్వా గోతమా గిరా జాతవేదో విచర్షణే । ద్యుమ్నైరభి ప్రణోనుమః ॥

తా॥ ఓ యగ్నీ! సర్వమునెఱిఁగినవాఁడా! గోతములు స్తుతిరూపమైన వాక్కులతో నిన్ను అభిముఖమగునట్లు స్తుతించిరి. మేమునుఁ గూడ నీగుణములఁ బ్రకటించు మంత్రములతో స్తుతింతుము.

ఋ౩౨. తము త్వా గోతమో గిరా రాయస్కామో దువస్యతి । ద్యుమ్నైరభి ప్రణోనుమః ॥

తా॥ ధనకాముఁడైన గోతముఁడు స్తుతివాక్కులతో సేవించిన యగ్నినే స్తుతి మంత్రములతో మేము స్తుతింతుము.

ఋ౩౩. తము త్వా వాజసాతమ మంగిరస్వద్ధవామహే । ద్యుమ్నైరభి ప్రణోనుమః ॥

దం॥ అగ్నీ! అన్నముల విశేషముగానిచ్చు నిన్ను అంగిరస్సివలె స్తోత్రమంత్రములతోఁ బిలుతుము. స్తుతింతుముగూడను.

౯౩౪. తముత్వా వృత్రహన్తమం యోదస్యూరవధూనుషే । ద్యుమ్నైరభిప్రణోనుమః ॥

దం॥ ఓయగ్నీ! దస్యులను (=నాశకులని భావము) నీవు కూలఁగొట్టుచున్నావు. వృత్రహంతవగు నిన్ను స్తోత్రమంత్రములతో నుతింతుము. (వృత్రశబ్దమునకిచట పాపమని సాయనార్థము.)

౯౩౫. అవోచామ రహూగణా అగ్నయే మధుమద్వచః । ద్యుమ్నైరభిప్రణోనుమః ॥

దం॥ రహూగణుని కొమారులమయిన మేము (=గౌతములే) అగ్నిదేవునికొఱకు మధురమైన స్తుతులను బఠించితిమి. స్తోత్రమంత్రములతో నగ్నిని మాటిమాటికి స్తుతించుచున్నాము.

---

## సూక్తము. ౭౯.

(ఋషి - రహూగణ పుత్రుఁడగు గౌతముఁడు: దేవత - ౧, ౨, ౩, మాధ్యమాగ్నిః ౪-౧౨. కేవలాగ్నిః: ఛందస్సు ౧-౩. త్రిష్టుప్, ౪, ౫, ౬, ఉష్ణిక్, శిష్టమవి. గాయత్రి)

౯౩౬. హిరణ్యకేశో రజసో విసారేఽహిర్ధునిర్వాత ఇవ ధ్రజీమాన్ ।

శుచిభ్రాజా ఉషసో నవేదా యశస్వతీరపస్యువో న సత్యాః ॥

దం॥ బంగారువంటి (జ్వాలారూప) కేశములుగలవాఁడు, సమీపించితే బాధించువాఁడు, మేఘములను గదలించువాఁడు, వాయువువలె శీఘ్రగమనముగలవాఁడు, నగు నగ్నిని (అనఁగా మెఱుపు) ఉదకములను వర్షించుటకు తళుకున్న మెఱయుచు నన్నములతో సఫలకర్మలు చేయఁగోరిన ప్రజలెఱింగినట్లు ఉషస్సులెఱుఁగవు.

౯౩౭. ఆతే సుపర్ణా అమినన్త ఏవైః కృష్ణో నోనావ వృషభో యదీదమ్ ।

శివాభిర్నస్మయమానాభిరాగాత్ పతన్తి మిహః స్తనయన్త్యభ్రా ॥

వం॥ ఓ యగ్నీ! మంచిపరిసారముగల మీకిరణములు గమనస్వభావముగల మరుత్తులతోఁగూడ (మేఘమును) గొట్టును కొట్టగానే కృష్ణమేఘము ధ్వనించును. ఈ లాఁటిపని జరిగినపుడు శుభ్రమయిన నవ్వుకాంతులవలె మెఱయు మెఱుపులతోఁగూడ వర్షమేఘము బయలుదేరును. ఉదకములు కురియును. నీటిమేఘము ధ్వనించును.

౧౩౮. యదీమృతస్య పయసా పియానో నయన్నృతస్య పథిభీ రజిష్ఠైః।

అర్యమా మిత్రో వరుణః పరిజ్మా త్వచంపృఞ్చ న్త్యుపరస్య యోనౌ॥

వం॥ ఎపుడు ఈయగ్ని ఉదకముయొక్క పాలవంటి సారమగు రసముతో (జగత్తును) తృప్తిపఱచునో, ఎపుడు తిన్ననిదారిని వర్షముకురిపించునో యపుడు అర్యముఁడు మిత్రుఁడు, వరుణుఁడును, మరుత్తులును, మేఘముయొక్క ఉత్పత్తి స్థానమందున చర్మమును జీల్చుదురు.

౧౩౯. అగ్నే వాజస్య గోమత ఈశానః సహసో యహో।

అస్మే ధేహి జాతవేదో మహిశ్రవః॥

వం॥ బలముయొక్క పుత్రుఁడవయిన యోయగ్నీ! బహుగోవులతోఁగూడిన యన్నమునకు నీ వీశ్వరుఁడవయియున్నావు. కనుక మాయందు ఓ జాతవేదా! (=పుట్టిన సర్వము నెఱింగిన) విశేషధనమును గలుగఁజేయుమా.

౧౪౦. సఇధానో వసుష్కవి రగ్ని రీళేన్యోగిరా। రేవ దస్మభ్యం పుర్వణీక దీదిహి॥

వం॥ ఆ యగ్ని ప్రకాశించువాఁడును, నివాసమునకు హేతువును (అగ్ని లేకుండఁగా కాపురమే చేయలేరని తా॥) బుద్ధిమంతుఁడునుఅయి స్తుతిమంత్రముతోఁగొనియాడఁదగి యున్నాడు. జ్వాలారూపమగు బహుముఖములవాఁడా! ధనముతోఁగూడిన యన్నము మాకుఁగలుగునట్లు ప్రకాశించుము.

౧౪౧. క్షపో రాజన్నుత త్మనాగ్నే వస్తో రుతోషసః। సతిగ్మ జమ్భ రక్షసో దహప్రతి॥

వం॥ అన్నిదినములందు నన్నిరాత్రులందు నోయగ్నీ! రాక్షసులను స్వయముగా సంహరింపుము. తీక్ష్ణముఖముగలవాఁడా! ఒకరినైన వదలకుండ రక్షస్సులను దహింపుము.

౭౮౨. అవానో౽గ్న ఊతిభి ర్గాయత్రస్య ప్రభర్మణి । విశ్వాసుధీషు వన్ద్య॥

తా॥ సర్వకర్మలందును, స్తుతింపదగినయగ్నీ! గాయత్రీఛందముగల సామమంత్ర పాఠము గలుగునప్పుడు నీరక్షలతో మమ్ముఁ గాపాడుము.

౭౮౩. ఆనో అగ్నే రయింభర సత్రాసాహం వరేణ్యమ్ । విశ్వాసు పృత్సు దుష్టరమ్॥

తా॥ ఓ యగ్నీ! ఒక్కసారిగా దారిద్ర్యమునణఁచునట్టి, ఉత్తమమైన కోరఁదగి నట్టి, సర్వయుద్ధములందును శత్రువులకు లొంగని ధనము నిమ్ము.

౭౮౪. ఆనో౽అగ్నే సుచేతునా రయిం విశ్వాయుపోషసమ్ । మార్డీకం ధేహి జీవసే॥

తా॥ ఓ యగ్నీ! సుఖమును కలిగించునట్టి, బ్రతికియున్నవారికి దేహములను పోషించునట్టి, మంచిజ్ఞానముతోఁ గూడిన ధనమును మాజీవనముకొఱకు నిమ్ము.

౭౮౫. ప్రపూతా స్తిగ్మశోచిషే వాచో గోతమాగ్నయే । భరస్వ సుమ్నయు ర్గిరః॥

తా॥ ఓ గోతమఋషీ! ధనముకావలెనని కోరుచున్నీవు తీక్ష్ణజ్వాలలుగల అగ్నికి నిర్మలమై పవిత్రమైనపలుకుల స్తుతులను సమర్పింపుము.

౭౮౬. యోనో౽అగ్నే౽భిదాసత్యన్తి దూరే పదీష్టసః । అస్మాకమిద్వృధే భవ॥

తా॥ ఓ గోతమఋషీ! మమ్ము సమీపమునందును దూరమునందును ఉండి యేశత్రువు బాధించునో ఆతఁడు నశించుగాక!

౭౮౭. సహస్రాక్షో విచర్షణి రగ్నీ రక్షాంసి సేధతి । హోతా గృణీత ఉక్థ్యః॥

తా॥ అసంఖ్యాక జ్వాలలనెడు కన్నులు గలవాఁడై సర్వమునుఁజూచునట్టి హో యగ్ని రక్షస్సులను (యాగస్థలమునందుండి తోలివేయునో) ఆయగ్ని సామమంత్రములతో స్తుతింపబడినవాఁడై దేవతలందఱిలోను హోతయగు (వానిని) స్తుతించుము.

—:-O-:—

## సూక్తము ౮౦.

(ఋషి - గౌతముఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - పఙ్క్తి.)

౮౪౮. ఇత్థాహిసోమ ఇన్మదే బ్రహ్మా చకారవర్ధనమ్ ।
శవిష్ఠవజ్రి న్నోజసా పృథివ్యా నిఃశశా అహిమర్చన్నను స్వరాజ్యమ్॥

దం॥ మిక్కిలి బలవంతుఁడవగు వజ్రహస్తుఁడా! (ఇంద్రా) ఈవిధముగా మదముఁ గలిగించు సోమమును (నీవు త్రాగగా) నీకు వృద్ధిని గలిగించు స్తుతిని బ్రహ్మయును ఋత్విజుఁడును సేయుచున్నారు. కనుకనే నీరాజ్యమును బ్రకటించుకొనుచు బలము చేత భూమినుండి వృత్రునిఁ బూర్తిగా శాసించితివి.

౮౪౯. సత్వా మదద్వృషా మదఃసోమః శ్యేనాభృతః సుతః ।
యేనా వృత్రం నిరదోభ్య జఘన్థ వజ్రి న్నోజసార్చన్నను స్వరాజ్యమ్॥

దం॥ వజ్రముధరించినవాఁడా! ఏసోమము పానము చేసినందున గలిగిన బలముతో వృత్రుని సంహరించితివో ఆ మదముగలిగించునట్టి, చల్లఁదనమునిచ్చునట్టి, డేగ రూపముం బొందిన గాయత్రిచేత ద్యులోకమునుండి తేఁబడి యభిషవించిన; సోమము నిన్ను మదింపఁజేసెను.

౮౫౦. ప్రేహ్యభీహి ధృష్ణుహి నతే వజ్రో నియంసతే ।
ఇన్ద్ర నృమ్ణంహి తే శవోహనో వృత్రంజయా అపోఽర్చన్నను స్వరాజ్యమ్।

దం॥ ఇంద్రా! హెచ్చుగాగమనింపుము. (శత్రుల) కభిముఖముకమ్ము. వారిందిర స్కరింపుము. నీవజ్రము శత్రువులకసాధ్యము. నీబలము పురుషులను లొంగఁదీయును. కనుక మేఘమును గొట్టుము. ఉదకముల గెల్చుకొమ్ము. నీవే సర్వాధికారివని ప్రకటన యగునట్లుచేసి స్వరాజ్యము సాగింపుము.

౮౫౧. నిరిన్ద్రభూమ్యా అధివృత్రం జఘన్థ నిర్దివః ।
సృజా మరుత్వతీ రవ జీవధన్యా ఇమా అపోర్చన్నను స్వరాజ్యమ్॥

ద౦॥ ఇంద్రుఁడా! భూమిమీఁద మేఘమును నిశ్శేషముగాఁ గొట్టితివి. ద్యులోకము నుండి వెడలఁగొట్టితివి. ప్రాణులందు వ్యాపించునట్టి, గాలితోఁగూడినట్టి, యీ వర్షోదకమును క్రిందికిఁ బడవేయుము. నీదే స్వారాజ్యమను నట్లు ఇత్యాది పూర్వవతు.

౮౫౨. ఇన్ద్రో వృత్రస్య దోధతః సానుం వజ్రేణ హీళితః ।
అభిక్రమ్యావ జిఘ్నతేఽపః సర్మాయ చోదయన్నర్చన్ననుస్వరాజ్యమ్॥

ద౦॥ కోపముగల యింద్రుఁడెదురునడిచి గడగడ వడకించుచున్న వృత్రుని దవుడను (అనఁగా మేఘముమీఁదిభాగమును) ఉదకములం బ్రవహించుటకై; కొట్టెను. తనదే స్వారాజ్యమిత్యాదిపూర్వవతు.

౮౫౩. అధి సానౌ నిజిఘ్నతే వజ్రేణ శతపర్వణా ।
మన్దాన ఇన్ద్రో అన్ధసః సఖిభ్యో గాతుమిచ్ఛత్యర్చన్ననుస్వరాజ్యమ్॥

ద౦॥ ఇంద్రుఁడు నూరంచులవజ్రముతో (వృత్రుని) దవుడలమీఁద గట్టిగాఁ గొట్టెను ఆ యింద్రుఁడు స్తుతింపఁబడి తనమిత్రులకు (అనఁగా ఋత్విగ్యజమానులకని తా॥) అన్నముగలుగు నుపాయమును గోరుచున్నాఁడు. తనదే స్వారాజ్యమను కొన్నట్లు ఇత్యాదిపూర్వవతు.

౮౫౪. ఇన్ద్ర తుభ్యమిదద్రివోఽనుత్తం వజ్రిన్వీర్యమ్ ।
యద్ధత్యం మాయినం మృగం తము త్వం మాయయావధీరర్చన్ననుస్వరాజ్యమ్॥

ద౦॥ ఓ మేఘవాహనా! వజ్రధారీ! ఇంద్ర! నీసామర్థ్యము శత్రువులకులొంగదు. కనుకనే ఆ సామర్థ్యముతో మాయావియయిన, మృగరూపము బొందిన ఆ వృత్రుని నీవుఁగూడ మాయతోనే వధించితివి. (మాయ=జయోపాయము) నీదే స్వారాజ్యమను కొనునట్లు ఇత్యాదియథా పూర్వము.

౮౫౫. వి తే వజ్రాసో అస్థిరన్నవతిం నావ్యా౩ అను ।
మహత్త ఇన్ద్ర వీర్యం బాహ్వోస్తే బలం హితమర్చన్ననుస్వరాజ్యమ్॥

వ॥ నీపద్దనుండి బయలుదేరిన వజ్రాయుధములు; ఓడలతో దాటఁదగిన తొంబది తొమ్మిది నదులను గుఱిచూచి (వృత్రుడు వాటిని బయటికి రాకుండఁ బట్టుకొని యున్నాఁడు అని తెలిసి) వివిధరూపములం జెదరి (సంహరించినవి.) ఇంద్రా! నీ వీర్యము గొప్పది. నీ బాహువులందు బలము చేఁబడినది. నీదే స్వరాజ్యమనుకొను నిత్యాది పూర్వవతు.

౭౫౬. సహస్రం సాకమర్చత పరిష్టోభత వింశతిః ।

శతైనమన్వనోనవు రిన్ద్రాయ బ్రహ్మోద్యత మర్చన్నను స్వరాజ్యమ్॥

వ॥ వేయిమంది కలిసి యింద్రుని బూజించిరి. ఇరువదిమంది (పదాఱుగురు ఋత్విజులు, యజమాన, పత్ని, సదస్య, శమితలు) స్తుతించిరి. నూఱుమంది (ఋషులు) యింద్రుని మాటిమాటికి స్తుతించిరి. ఈ యింద్రునికొఱకు (హవిస్సురూపమున) నిచ్చుటకు అన్నము మీఁదికెత్తి పట్టుకొనంబడెను. తనదే స్వరాజ్య మిత్యాది పూర్వవతు.

౭౫౭. ఇన్ద్రో వృత్రస్య తవిషీం నిరహన్ సహసా సహః ।

మహత్తదస్య పౌంస్యం వృత్రంజఘన్వా అసృజ దర్చన్నను స్వరాజ్యమ్॥

వ॥ ఇంద్రుఁడు వృత్రుని బలమును (తన) బలముతోఁ గొట్టివేసెను. ఆయుధము తో నాయుధమును గొట్టివేసెను. ఆ యింద్రుని బలము గొప్పది, కనుకనే వృత్రుని గొట్టెను. ఉదకములఁ గార్చెను. తనదే స్వరాజ్యమనునట్లు ఇత్యాదిపూర్వవతు.

౭౫౮. ఇమేచిత్తవమన్యవే వేపేతే భియసామహీ ।

యదిన్ద్ర వజ్రిన్నోజసా వృత్రం మరుత్వాఁ అవధీ రర్చన్నను స్వరాజ్యమ్॥

వ॥ ఓ యింద్రా! మరుత్తులతోఁ గూడి నీవు బలముచేత వృత్రుని నెప్పుడు చంపితివో అప్పుడు గొప్పవియగు నీ స్వర్లోక భూలోకములు నీ కోపమునకు భయముచేఁ వణఁకుచుండెను. నీదే స్వరాజ్యమనుకొనునట్లు ఇత్యాది పూర్వవతు.

౧౨. నవేపసా నతన్యతేన్ద్రం వృత్రో విబీభయత్ ।

అభ్యేనం వజ్ర ఆయసః సహస్రభృష్టి రాయతా ర్చన్నను స్వరాజ్యమ్॥

వ॥ వృత్రుండు తనకు వణకించుటచేతను, తనగర్జనధ్వనిచేతను, వృత్రుండింద్రుని భయపెట్ట లేక పోయెను. ఇనుముతో చేసిన వేయంచుల వజ్రాయుధము వృత్రునిం గొట్టెను. తనదే స్వరాజ్య మిత్యాదిపూర్వవతు.

౧౩. యద్వృత్రం తవచాశనిం వజ్రేణ సమయోధయః ।

అహిమిన్ద్ర జిఘాంసతో దివి తేబద్బదే శవోర్చన్నను స్వరాజ్యమ్॥

వ॥ ఇంద్రా! వృత్రుని వజ్రాయుధమును నీవజ్రాయుధముతో నెపుడుకొట్టితివో యప్పుడు వృత్రునిం జంపం దలంచిన నీబలము ద్యులోకమును వ్యాపించెను. నీదే స్వరాజ్యమనునట్లు ఇత్యాదిపూర్వవతు.

౧౪. అభిష్టనే తే అద్రివో యత్థా జగచ్చ రేజతే ।

త్వష్టాచిత్తవమన్యవ ఇన్ద్ర వేవిజ్యతే భియార్చన్నను స్వరాజ్యమ్॥

వ॥ ఓ వజ్రధారీ! నీవు సింహనాదము చేయంగానే స్థిరచరములన్నియుం గంపిం చెను. త్వష్టకూడ (=వజ్రాయుధము చేసినపనివాండు) నీకోపమునకు భయపడి కంపిం చెను. నీదే స్వరాజ్యమనునట్లు ఇత్యాది పూర్వవతు.

౧౫. నహినుయాదధీమ సీన్ద్రం కోవీర్యాపరః ।

తస్మిన్నృమ్ణ ముతక్రతుం దేవా ఓజాంసి సందధు రర్చన్నను స్వరాజ్యమ్॥

వ॥ సర్వతోవ్యాపించియున్న యింద్రుని మేము తెలియలేకున్నాము. నీర్య వంతుండై యొవరికిని దెలియనిచోట నున్న యింద్రుని మనుష్యుండెవండు గుర్తింపం గలండు? (ఏమంటే=) ఆ యింద్రునందు దేవతలు ధనమును, కర్మను, మఱియు బలమును, నిల్పియున్నారు. తనదే స్వరాజ్య మిత్యాది పూర్వవతు.

౮౬౩. యామథర్వా మనుష్పితా దధ్యఙ్ ధియ మత్నత ।
తస్మిన్ బ్రహ్మాణి పూర్వథేన్ద్ర ఉక్థా సమగ్మతార్చన్నను స్వరాజ్యమ్॥

ద౦॥ అధర్వర్షియుఁ బ్రజలందఱి తండ్రియగు మనువును దధ్యఙ్ఙుషియు (=అథర్వపుత్రుఁడు) ఏకర్మ నొనర్చిరో ఆకర్మయందు (హవిస్సురూపమయిన) అన్నములు ఉక్థలు (సామమంత్రాలు) పూర్వులయజ్ఞములందువలె ఇంద్రునికే చెందియున్నవి.

---

## షష్ఠమాధ్యాయము.

—:-o-:—

### సూక్తము ౮౧.

(ఋషి - రహూగణపుత్రుఁడైన గౌతముఁడు. దేవత - ఇంద్రుఁడు. ఛందస్సు - పఙ్క్తి.)

౮౬౪. ఓమ్ ఇన్ద్రో మదాయ వావృధే శవసే వృత్రహా నృభిః ।
తమిన్మహత్స్వాజిషూతేమర్భే హవామహే స వాజేషు ప్ర నో౽విషత్ ॥

వం॥ వృత్రుని జంపిన యింద్రుఁడు ఉత్సాహముకొఱకు బలముకొఱకు ఋత్విజుల చేత (స్తోత్రములతో) హెచ్చరింపఁబడెను. గొప్పయుద్ధములందా యింద్రునే పిలుచుచున్నాము. (మఱియు) ఇతనిని చిన్నయుద్ధములందును, గొప్పయుద్ధములందును, పిలుచుచున్నాము. ఆతఁడు యుద్ధములందు మమ్ము రక్షించుచుగాక.

౮౬౫. అసిహి వీర సేన్యో౽సి భూరి పరాదదిః ।
అసి దభ్రస్య చిద్వృధో యజమానాయ శిక్షసి సున్వతే భూరి తే వసు ॥

వం॥ వీరుఁడవగు నో యింద్రా! సేనయంతటి బలవంతుఁడవు. విస్తారమైన ధనమును శత్రువులం బరాభవించి తెత్తువు. నిన్ను స్తుతించినవాఁ డల్పుఁడయ్యును వానిని వృద్ధిఁబొందింతువు. యాగము చేసినవానికిని, సోమమునభిషవించినవానికిని, విస్తారముగా ధనమిత్తువు.

౮౬౬. యదుదీరత ఆజయో ధృష్ణవే ధీయతే ధనా ।
యుక్ష్వా మదచ్యుతా హరీ కం హనః కం వసౌ దధో౽స్మాఁ ఇన్ద్ర వసౌ దధః ॥

వం॥ యుద్ధములు తటస్థించినపుడు జయించినవానికి ధనములు లభించును. శత్రువుల మదమణఁగించు నీరెండు గుఱ్ఱములును ఇంద్రా! పూన్చుము, ఒకనిజంపుదువు, ఒకనికి ధనమిత్తువు, మాకును ధనమిమ్ము (అని గౌతముఁడు సృంజయదేశరాజు పురోహితుఁడై యీ యింద్ర సూక్తము జపించెను.)

౧౬౭. క్రత్వా మహాఁ అనుష్వధం భీమ ఆ వావృధే శవః ।

శ్రియ ఋష్వ ఉపాకయో ర్ని శిప్రీ హరివాం దధే హస్తయోర్వజ్ర మాయసమ్॥

స॥ కర్మచేత గొప్పవాఁడు, భయంకరుఁడునగు నింద్రుఁడు (సోమరూప) అన్నము-పానముచేసి బలమును వృద్ధిపఱచుకొనెను. గొప్పదవుడలు కలవాఁడును దర్శనీయుఁడు నై యింద్రుఁడు హరియనెడు గుఱ్ఱములతోఁగూడి యినుముతోఁ జేయఁబడినవజ్రమును చేతులందు సంపదనిమిత్తము ధరించెను.

౧౬౮. ఆ పప్రౌ పార్థివం రజో బద్బధే రోచనా దివి ।

న త్వావాఁ ఇన్ద్ర కశ్చన న జాతో న జనిష్యతేతి విశ్వం వవక్షిథ॥

స॥ ఇంద్రుఁడు పృథివిలోని వస్తువులను అంతరిక్షమును ఆవరించియుండెను. ద్యులోకసంస్థనక్షత్రాదులనిల్పెను. (మేఘములదారి అంతరిక్షము) ఇంద్రా! నీవంటివాఁడిది వఱకు నెవ్వఁడు పుట్టలేదు, పుట్టఁబోఁడు. నీవు జగత్తునంతటిని బాగుగ వహింపఁ గలుగుదువు.

౧౬౯. యో అర్యో మర్తభోజనం పరాదదాతి దాశుషే ।

ఇన్ద్రో అస్మభ్యం శిక్షతు వి భజా భూరి తే వసు భక్షీయ తవ రాధసః॥

స॥ పాలకుఁడైన యింద్రుఁడు మనుష్యులకైన నన్నమును హవిస్సులనిచ్చు (యజమానునకు) నిచ్చును. మాకిచ్చుటకు ధనము నింద్రా! వంతులు వేయుము. (పంచుము) నీకు విస్తారము ధనమున్నది. నీధనములోని భాగమునే ననుభవింతును.

౧౭౦. మదేమదే హి నో దది ర్యూథా గవా మృజుక్రతుః ।

సం గృభాయ పురూ శతో భయాహస్త్యా వసు శిశీహి రాయ ఆ భర॥

స॥ సోమపానమదము గల్గినప్పుడెల్లఁ జక్కనిపనులుచేయు నింద్రుఁడు మాకు ఆలమందల నిచ్చువాఁడగును. ఇంద్రా! నీవు విస్తారమైన నూర్లకొలంది ధనములను రెండు చేతులతోను (మాకిచ్చుటకై) ధరింపుము. మమ్ములను జరుకుగలవారినిగాఁ జేయుము. ధనములనిమ్ము.

౯౨౧. మాదయస్వ సుతే సచా శవసే శూర రాధసే ।
విద్మా హి త్వా పురూవసుముప కామాన్ ససృజ్మహేఽథా నోఽవితా భవ॥

వం॥ ఓ శూరా! సోమమభిషవించగానే (మా) ధనముకొఱకు, బలముకొఱకును. నేస్తుతా! తృప్తిగా త్రాగుము. నీవెక్కుడుధనము కలవాఁడవని మేమెఱుంగుదుము మాకోరికలను నీతోఁ దెలియఁజేతుము (సంప్రదించుట) మమ్ము రక్షించువాఁడవు కమ్ము.

౯౨౨. ఏతేత ఇన్ద్ర జన్తవో విశ్వం పుష్యన్తి వార్యమ్ ।
అన్తర్హి ఖ్యో జనానామర్యో వేదో అదాశుషాం తేషాం నో వేద ఆభర॥

వం॥ ఓ యింద్రా! నీవారైన యీ యజమానులు కోరఁదగిన హవిస్సునంతయు వృద్ధిచేయుచున్నారు. హవిస్సుల నివ్వనివారిదగ్గఱనున్న ధనమును స్వామివైన నీవు చూచుచున్నావుకదా! ఆజనుల ధనమును దెచ్చి మాకిమ్ము.

---

## సూక్తము. ౮౨.

(ఋషి - గౌతముఁడు; దేవత - ఇంద్రుఁడు: ఛందస్సు ౧, ౫, పఙ్క్తి; ౬, జగతి.)

౯౨౩. ఉపో షు శృణుహీ గిరో మఘవన్మాతథా ఇవ ।
యదా నః సూనృతావతః కర ఆదర్థయాస ఇద్యోజా న్విన్ద్ర తే హరీ॥

వం॥ ధనవంతుఁడవగు నింద్రా! మాస్తుతులను సమీపమునకువచ్చి వినుము ఇదివఱకు మాయెడల నీవు ప్రవర్తించినదానికి వ్యతిరేకముగా నుండకుము. మమ్ము నెప్పుడు సత్యవచనులనుగాఁ జేయుదువో ఆవెంటనే యాచింపఁజేసుకొందువు; కనుక నోయింద్రా! నీరెండు గుఱ్ఱములును (రథమునకు) బూన్చుము.

౯౨౪. అక్షన్నమీమదన్త హ్యవ ప్రియా అధూషత ।
అస్తోషత స్వభానవో విప్రా నవిష్ఠయా మతీ యోజా న్విన్ద్ర తే హరీ॥

పం॥ ఇంద్రా! (నీవిచ్చిన) యన్నములను (యజమానులు) భక్షించిరి. తృప్తిని బొందిరి. శరీరములు కదల్చుకొనిరి. స్వాధీనబుద్ధులుగల విప్రులు అత్యంతనూతనములగు స్తుతులతో స్తుతించిరి. కనుక నిందా! నీరెండు గుఱ్ఱములను రథమునకుఁ బూన్చుము.

౯౭౫. సుసందృశం త్వావయం మఘవ న్వందిషీమహి ।
ప్రనూనం పూర్ణవంధురః స్తుతో యాహి వశాఁ అను యోజా న్విన్ద్ర తే హరీ॥

పం॥ ఇంద్రా! అందమును బాగుగఁజూచునట్టి నిన్ను మేముస్తుతింతుముగాక. నిండురథముతోనుండినవాఁడవై యాకోరుచున్న వారిఁగూర్చి తప్పక బయలుదేరుము. రెండుగుఱ్ఱాలు ఇత్యాదిపూర్వవతు.

౯౭౬. స ఘా తం వృషణం రథ మధితిష్ఠాతి గోవిదమ్ ।
యఃపాత్రం హారియోజనం పూర్ణమింద్ర చికేతతి యోజా న్విన్ద్ర తే హరీ॥

పం॥ ఏయింద్రుఁడు హారియోజనమను పేరుగల్గి సోమరసముతో నిండిన పాత్రముగానున్న రథము జ్ఞాపకముంచుకొనుచున్నాఁడో ఆయింద్రుఁడా! వర్షమును గురియునట్టి గోవులనిచ్చునట్టి ఆరథము నెక్కుము. రెండు గుఱ్ఱముల నీరథమునకుఁ బూన్చుము.

౯౭౭. యుక్తస్తే అస్తు దక్షిణ ఉత సవ్యః శతక్రతో ।
తేన జాయా ముప ప్రియాం మన్దానో యాహ్యన్ధసో యోజా న్విన్ద్ర తే హరీ॥

పం॥ ఓ శతక్రతూ! (=అనేక కార్యములు సేయువాఁడా!) నీరథమందుఁ గుడి ప్రక్కననున్నదియు, నెడమప్రక్కననున్నదియు, గుఱ్ఱములు పూన్పఁబడుఁగాక. ఆ రథముతో (వచ్చి) సోమరూపాన్నమును బానముసేసి మదించినవాఁడవై ప్రియురాలగు భార్యను సమీపించుము. నీరెండు గుఱ్ఱము లిత్యాదిపూర్వవతు.

౯౭౮. యునజ్మి తే బ్రహ్మణా కేశినా హరీ ఉప ప్రయాహి దధిషే గభస్త్యోః ।
ఉత్త్వాసుతాసో రభసా అమన్దిషుః పూషణ్వాన్వజ్రి న్త్సము పత్న్యామదః

వం॥ ఓ యింద్రా! బాహువుగల నీరెండు గుఱ్ఱములు స్తోత్రమంత్రములతోఁ బూన్తును. దానితో నీ యింటికి బొమ్ము. చేతిలోఁ బాత్రముఁబట్టుకొనుము. అభిషవించిన సోమములు వేగముగలవైన నిన్ను ఎక్కువమత్తుగలవానిఁ జేసినవి. వజ్రీ! పుష్టిగల్గి నీభార్యతోఁ దృప్తినందుము.

—:-౦-:—

## సూక్తము, ౮౩.

(ఋషి - గోతముఁడు; ఛందస్సు - జగతి; దేవత - ఇంద్రుఁడు.)

౫౭౯. అశ్వావతి ప్రథమో గోషు గచ్ఛతి సుప్రావీరిన్ద్ర మర్త్యస్తవోతిభిః।
తమిత్పృణక్షి వసునా భవీయసా సిన్ధుమాపో యథాభితో విచేతసః॥

దం॥ ఇంద్రా! మనుష్యుఁడు నీరక్షణలచేతఁ బక్కాగా రక్షింపఁబడినవాఁడును, అనేకమయిన గుఱ్ఱములుగల (యింటిలోనుండి) గోవులవిషయమున మొదటివాఁడై నడచును (గోవులను బుచ్చుకొనువారిలో ముందునడచుననియు, గుఱ్ఱములదివఱకే కలిగియున్నాఁడనియు తా॥) నీవతనినే విస్తారధనముతోను; విశేషజ్ఞానమును గలిగించు నుదకములు సర్వత్రా సముద్రుని బూరించునట్లు; పూరింతువు.

౫౮౦. ఆపో న దేవీరుప యన్తి హోత్రియమవః పశ్యన్తి వితతం యథా రజః।
ప్రాచైర్దేవాసః ప్రణయన్తి దేవయుం బ్రహ్మప్రియం జోషయన్తే వరా ఇవ॥

దం॥ హోతయొక్క పాత్రను ప్రకాశించు నుదకములు చేరునట్లు; విస్తీర్ణమయిన సూర్యకాంతి క్రిందికిఁబడునట్లు; దేవతలందఱు చుట్టుమూగి తమదృష్టులను సారింతురు. దేవతలందఱును గోరుకొను నీపాత్రను బ్రహ్మప్రియమను పేరి దానిని సిద్ధపఱతురు. దేవతలందఱు దానిని (కన్యను) వరులు కామించునట్లు కామింతురు.

౫౮౧. అధి ద్వయోరదధా ఉక్థ్యం౧ వచో యతస్రుచా మిథునా యా సపర్యతః।
అసంయత్తో వ్రతే తే క్షేతి పుష్యతి భద్రా శక్తిర్యజమానాయ సున్వతే॥

వ॥ ప్రాంచములు నిష్పాదించి శోభనగానున్న యేరెండు హవిర్ధానములు నిన్ను బూజించు చున్నవో ఆరెంటియందును నింద్రా! నీవు "యుక్తేవాం" అను సూక్తమంత్రము నుంచి తివి. యజమానుడు శత్రువులయెదుటి యుద్ధమునకుబోవక నిర్వ్రతముండుడును. పుష్టిగానుండును. నీకై సోమమునభిషవించిన యజమానునకు గళ్యాణప్రదమయిన శక్తి కలుగును.

౮౩-౪. ఆదఙ్గిరాః ప్రథమం దధిరే వయ ఇద్ధాగ్నయః శమ్యా యే సుకృత్యయా।
సర్వం పణేః సమవిన్దన్త భోజన మశ్వావన్తం గోమన్త మాపశుం నరః॥

వ॥ (పణి గోవులనపహరించిన) తరువాత నంగిరో ఋషులు ముందుగా హవిస్సును నర్పించిరి. వారు ప్రజ్వలించిన యగ్నులు కలవారై చక్కని సాధనములుగల శోభన కర్మములచేత నింద్రుని బూజించిరి. వారు పణియొక్క గుఱ్ఱములను, గోవులను, ఇతరపశువులను ధనమునుం దీసికొనిరి

౮౩-౫. యజ్ఞైరథర్వా ప్రథమః పథస్తతే తతః సూర్యో వ్రతపా వేన ఆజని।
ఆగా ఆజదుశనా కావ్యః సచా యమస్య జాతమమృతం యజామహే॥

వ॥ (గోవులపణిహరించిన తరువాత) అథర్వర్షి యింద్రయాగమొనర్చి గోవుల మార్గములను ముందుగా జక్కపఱచెను. అథర్వుడాగోవుల నభిముఖముగాం బొందెను. కవిపుత్రుండగు నుశనుడు (శుక్రాచార్యులు) ఆ యింద్రునకు సహాయుం డయ్యెను. వ్రతములను బాలించుచుం బ్రకాశించు సూర్యుండావిర్భవించెను. రాక్షసుల నణఁపనావిర్భవించినవాఁడును, మరణధర్మములేనివాఁడునగు నింద్రుని మేము బూజింతుము.

౮౩-౬. బర్హిర్వా యత్స్వపత్యాయ వృజ్యతేऽర్కో వా శ్లోక మాఘోషతే దివి।
గ్రావా యత్ర వదతి కారురుక్థ్య స్తస్యేదిన్ద్రో అభిపిత్వేషు రణ్యతి॥

వ॥ విఘ్నము లేని సత్కర్మకొఱకు దర్భయెప్పుడు కోయఁబడినదో; స్తుతినొనరించు హోత యజ్ఞమందు స్తుతిమంత్ర మెప్పుడు పఠించెనో; ఉక్థముజేసిన స్తోత్ర ధ్వనించు నట్లు; అభిషవశిల యెప్పుడు ధ్వనించెనో; యీయన్నికాలములందును ఇంద్రుండు సంతసించును.

## సూక్తము. ౮౪.

(ఋషి - గోతముఁడు: దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - ౧-౬ అనుష్టుప్, ౭-౧౦ ఉష్ణిక్కు-
౧౧-౧౫ పఙ్క్తి, ౧౬-౧౮ గాయత్రి, ౧౯-౨౦ త్రిష్టుప్, ౨౧-౨౦ బృహతి)

౯౮౫. అసావి సోమ ఇన్ద్ర తే శవిష్ఠ ధృష్ణవా గహి ।
ఆ త్వా పృణక్త్విన్ద్రియం రజః సూర్యో న రశ్మిభిః

తం॥ ఇంద్రా! నీకొఱకు సోమమభిషవింపఁబడినది. అనేకబలవంతుఁడా! శత్రుజయా! రమ్ము. సోమపానమువల్లఁ గలిగిన సామర్థ్యము; కిరణములచేత సూర్యుఁ డంతరిక్షమును బూరించునట్లు; నిన్ను బూరించుఁగాక.

౯౮౬. ఇన్ద్రమిద్ధరీ వహతో ప్రతిధృష్టశవసమ్ ।
ఋషీణాంచ స్తుతీ రుప యజ్ఞంచ మానుషాణామ్.

తం॥ ఎవనిచేతను అణఁపరాని బలముగల యింద్రునే, ఋషులయొక్కయు, ఇతర మనుష్యులయొక్కయు, స్తుతుల సమీపమునకు హరియనుపేర్లుగల రెండు గుఱ్ఱములు తెచ్చును.

౯౮౭. ఆతిష్ఠ వృత్రహన్ రథం యుక్తా తే బ్రహ్మణా హరీ ।
అర్వాచీనం సు తే మనో గ్రావా కృణోతు వగ్నునా॥

తం॥ వృత్రుని సంహరించిన యింద్రా! నీగుఱ్ఱములు స్తుతిమంత్రములతోఁ బూన్పఁబడినవి. కనుక రథమెక్కుము. అభిషవశిల సోమమును అభిషవించినప్పటి ధ్వనిచేత మాకభిముఖుండవునట్లు చేయుఁగాక,

౯౮౮. ఇమ మిన్ద్ర సుతం పిబ జ్యేష్ఠ మమర్త్యం మదమ్ ।
శుక్రస్య త్వాభ్యక్షరన్ ధారా ఋతస్య సాదనే॥

దం॥ ఇంద్రా! మిక్కిలి ప్రశస్తమై మదమును గలిగించునట్టి, చావులేకుండఁ జేయునట్టి, సోమము ద్రావుము. యజ్ఞగృహమందు తీవ్రమగు (ఎక్కుడు మదము చేయుదానికి తీవ్రవిశేషణము) సోమరసధారలు నీకభిముఖముగాఁ బ్రసరించుచున్నవి.

౭౨౯. ఇన్ద్రాయ నూనమర్చతోక్థాని చ బ్రవీతన ।

సుతా అమత్సు రిన్దవో జ్యేష్ఠం నమస్యతా సహః॥

దం॥ ఋత్విజులారా! శీఘ్రముగా నింద్రుని బూజింపుఁడు. ఉక్థను బఠింపుడు. అభిషవించిన సోమములు (ఇంద్రుని) మదింపఁజేయుఁత. ప్రశస్తమయిన బలవంతుఁడయిన యింద్రుని నమస్కరింపుడు.

౭౩౦. నకిష్ట్వద్రథీతరో హరీ యదిన్ద్ర యచ్ఛసే ।

నకిష్ట్వాను మజ్మనా నకిః స్వశ్వ ఆనశే॥

దం॥ ఇంద్రా! హరియనుపేరి రెండు గుఱ్ఱములను రథమందుఁ బూన్చితివికనుక నీకంటె నెక్కుడు రథికుఁడు మఱిలేడు. నీవంటి బలవంతుఁడునులేడు. మంచిగుఱ్ఱములు గల యన్యుఁడు నిన్ను సమీపింపఁజాలఁడు.

౭౩౧. య ఏక ఇద్విదయతే వసు మర్తాయ దాశుషే ।

ఈశానో అప్రతిష్కుత ఇన్ద్రో అఙ్గ॥

దం॥ ఏయింద్రుఁడొక్కఁడే హవిస్సులనిచ్చు మనుష్యునకు ధనమిచ్చునో (అతఁడు) ఎదురాడ శక్యముగాని వాఁడై సర్వజగమునకు నీశ్వరుఁడు.

౭౩౨. కదా మర్తమరాధసం పదా క్షుమ్పమివ స్ఫురత్ ।

కదా నః శుశ్రవద్గిర ఇన్ద్రో అఙ్గ॥

దం॥ యజ్ఞముచేయని మనుష్యుని యింద్రుఁడెపుడు పుట్టగొడుగు (పుట్టకొక్కుని కూడ వాడుకకలదు) నుంబలె నొక్కివేయునో? కదా! మాస్తుతుల నింద్రుఁడెపుడు శీఘ్రముగ వినునో? కదా!

ఋ॥ ౯. యశ్చిద్ధి త్వా బహుభ్య ఆ సుతావాఀ ఆవివాసతి ।
ఉగ్రం తత్పత్యతే శవ ఇన్ద్రో అఙ్గ॥

వ్యా॥ అనేక మనుష్యులలో నేయజమానుఁడు సోమమునభిషవించి నిన్ను సేవించునో యాతనికి ఉగ్రమయిన బలము నింద్రుఁడు శీఘ్రముగానిచ్చును.

ఋ॥ ౧౦. స్వాదోరిత్థా విషూవతో మధ్వః పిబన్తి గౌర్యః ।
యా ఇన్ద్రేణ సయావరీర్వృష్ణా మదన్తి శోభసే వస్వీరను స్వరాజ్యమ్॥

వ్యా॥ ఏగోవులు వర్షించువాఁడగు నింద్రునితోఁగూడి శోభార్థ సంచరించునో ఆగోవులు రుచియయిన సోమరసమును సర్వయజ్ఞములలో నిల్చె ఇంద్రుఁడు త్రావగా మిగిలినదానిని త్రావి మదించుచున్నవి. నివాసమునకు ముఖ్యోపయోగమగు పాల నిచ్చుచున్నవై యింద్రరాజ్యము తమదేయని భావించుచున్నవి.

ఋ॥ ౧౧. తా అస్య పృశనాయువః సోమం శ్రీణన్తి పృశ్నయః ।
ప్రియా ఇన్ద్రస్య ధేనవో వజ్రం హిన్వన్తి సాయకం వస్వీరను స్వరాజ్యమ్॥

వ్యా॥ ఇంద్రుని స్పర్శనుగోరిన నానావర్ణగోవులు సోమరసమును తమపాలతోఁ గలుపుచున్నవి. ఇంద్రునకు ప్రియములగు నాధేనువులు శత్రువులఁ జంపునట్టి వజ్రమును (శత్రులమీఁద) విసరుచున్నవి. నివాసమునకు ముఖ్యాధారమయిన గోవు లింద్రరాజ్యము తమరాజ్య మిత్యాదిపూర్వవతు.

ఋ॥ ౧౨. తా అస్య నమసా సహః సపర్యన్తి ప్రచేతసః ।
వ్రతాన్యస్య సశ్చిరే పురూణి పూర్వచిత్తయే వస్వీరను స్వరాజ్యమ్॥

వ్యా॥ ఆగోవులుత్కృష్టజ్ఞానముకలవై ఇంద్రుని బలమును (తమపాల) ఆహారముతో బోషించుచున్నవి. ఇంద్రుని బహువిధ కార్యములను తెలియుటకై యొతికి చేయును. ప్రజల నివాసహేతువులైన గోవులిత్యాది పూర్వవతు,

ఋ॥ ౧౩. ఇన్ద్రో దధీచో అస్థభిర్వృత్రాణ్యప్రతిష్కుతః । జఘాన నవతీర్నవ॥

వ॥ [illegible] శైర్యణావతి [illegible] యనుపనుతో
[illegible] వృత్రులను జంపెను. (అభిప్రాయము — మూడు
లోకముల [illegible] మూడకమ్మెను. అందొక్క
[illegible] భూతభవిష్యత్ప్రమాణ [illegible] మూడేసి యయ్యెను.
మొత్తము తొమ్మిది. అందొక్కొక్కటి [illegible] మంత్రశక్తుల నాశ్రయించి
మూడేసి కాగా మొత్త మిరువదియేడు. [illegible] జస్తమో భేదమున ఎన భై
యొక్కటి యయ్యె. ఇట్టివి పదిదిక్కులనుండి [illegible] వృత్రునితో సాలలేక
దధీచి స్వర్గమునకు వెళ్ళగానే యతని దేహ [illegible] ప్రశ్నింప నతని యుప
దేశమున కురుక్షేత్రమునకుంబోయి [illegible] అచటి నదీసమీపమున
నతని గుఱ్ఱముతలకాయ కనంబడెనట! [illegible] ముక్కలతో వృత్రాసురు
లను (౮౧౦) ఎనిమిదివందల పదిమందిని యింద్రుడు చంపెనట—ఇది పురాణములో
దానికి భిన్నముగానున్నది.)

౧౯౮. ఇచ్ఛన్నశ్వస్య యచ్ఛిరః పర్వతే ష్వపశ్రితమ్। తద్విదచ్ఛర్యణావతి॥

వ॥ పర్వతములందు నశ్వశిరస్సు జారిపడినది. (అదే దధీచిది) దానినింద్రుడు
కోరంగా శర్యణావతి యను నదిలో ఆతల దొరకెను.

౧౯౯. అత్రాహ గోరమన్వత నామ త్వష్టు రపీచ్యమ్। ఇత్థా చన్ద్రమసో గృహే॥

వ॥ గమనించునట్టి చంద్రునియొక్క యీ గృహమందే (అంటే మండలము)
రాత్రి కనంబడనట్టి త్వష్టయొక్క (=సూర్యుండే. దీపించువాడనివ్యు) తేజస్సు తెలిసి
కొనిరి. (చంద్రుని మండలమందు సూర్యమండలములోకాన్తి రాత్రి ప్రవేశించు
నని తా॥)

౨౦౦. కో అద్య యుఙ్క్తే ధురి గా ఋతస్య శిమీవతో భామినో దుర్హృణాయూన్।
ఆసన్నిషూన్హృత్స్వసో మయోభూన్య ఏషాం భృత్యామృణధత్స జీవాత్॥

వ॥ ఈ కర్మదగ్గరకు వచ్చిన ఇంద్రరథము నొగలందు గమనశీలములును, వీర్య
వంతులు, తేజోవంతులు, శత్రులకు సాధ్యముకాని కోపముకలవియు, నోటిలోనే
బాణములుకలవియు, (శత్రువుల) గుండెలమీద బాణము వేయునవియు నగు
నింద్రుని గుఱ్ఱములను నెవడు పూన్చగలడు? (శక్యముకాదనితా) ఈ వాక్యను
బోషించువాడు బ్రతుకునుగాత.

౯౦౧. కఈషతే తుజ్యతే కోబిభాయ కోమంసతే సన్తమిన్ద్రం కో అన్తి ।

కస్తోకాయ కఇభాయోత రాయేఽధిబ్రవత్తన్వే కోజనాయ॥

వం॥ (ఇంద్రుఁడు హింసింప వచ్చినప్పుడు) ఎవఁడు శత్రువునకు భయపడి పారి పోవును? ఎవఁడు హింసింపఁబడును? ఎవఁడు భయపడును? మాసమీప మందున్న యింద్రుని నెవఁడు తెలిసికొనఁగలఁడు? ఏ యజమానుఁడు సంతానము కొఱకును ఏనుఁగులకొఱకును, ధనముకొఱకును, తనశరీరముకొఱకును, పరివారముకొఱకును వేఁడుకొనును? (కోరకుండనే యింద్రుఁడిచ్చునని తా॥)

౯౦౨. కో అగ్నిమీట్టే హవిషా ఘృతేన స్రుచా యజాతా ఋతుభిర్ధ్రువేభిః ।

కస్మై దేవా ఆవహానాశు హోమ కో మంసతే వీతిహోత్రః సుదేవః॥

వం॥ అగ్నినెవఁడు స్తుతింపఁగలఁడు? స్రుక్కులో నేయిపోసి యేయజమానుఁడు నిత్యములగు వసంతాది ఋతువులతో నగ్నిని యజించును? ఏయజమానునకు దేవతలు శీఘ్రముగా హోమద్రవ్యములను సమకూర్పఁగలరు? యజ్ఞమారంభించి శోభనదేవతలు గలయేయజమానుఁడు తెలిసికొనఁగలఁడు? (ఎవరికిని శక్యముకాదని తా॥) ఇచట నగ్నియను మాటకు ఇంద్రుఁడనియే నాయభిప్రాయము. ఇంద్రసూక్తము నడచుచున్నదికనుక

౯౦౩. త్వమఙ్గ ప్రశంసిషో దేవః శవిష్ఠ మర్త్యమ్ ।

నత్వదన్యో మఘవన్నస్తి మర్డితేన్ద్ర బ్రవీమి తేవచః॥

వం॥ ఓయీ! గొప్పబలవంతుఁడా! ప్రకాశించుచున్న నీవు మర్త్యుని మెచ్చుకొనుము. ఓధనవంతుఁడవగు నింద్రా! నీకంటె నితరుఁడు సుఖింపఁజేయువాఁడులేఁడు. కనుక నీస్తుతిమంత్రముఁ జపించుచున్నాము.

౯౦౪. మాతే రాధాంసి మాత ఊతయో వసోఽస్మాన్కదాచనా దభన్ ।

విశ్వాచన ఉపమిమీహి మానుష వసూని చర్షణిభ్య ఆ॥

వ॥ నివాసహేతువగు నోయింద్రా! నీయన్నములు, నీరక్షణములు మమ్ము బాధలు చెందకుండ రక్షించుఁగాక. మనుజులకు మేలుకూర్చువాఁడా! సమస్తధనములను మంత్రద్రష్టలమగు మాకుఁ దెచ్చిపెట్టుము.

ఇట్లు ప్రథమమండలమున బదుమూఁడవ యనువాకము. శ్రీ శ్రీ శ్రీ

---

అనువాకము. ౧౪.

సూక్తము. ౮౫.

(ఋషి - గోతముఁడు: దేవత - మరుత్తులు; ఛందస్సు - ౫, ౧౨, త్రిష్టుప్; తక్కినవి జగతి.)

౯౨౫. ప్రయేశుమ్భన్తే జనయోన సప్తయో యామన్రుద్రస్య సూనవః సుదంసనః

రోదసీ హిమరుతశ్చక్రిరే వృధే మదన్తి వీరా విదథేషు ఘృష్వయః॥

వ॥ ప్రకాశవస్త్రస్వభావముఁగలిగి, శోభనకర్మలుకలిగి రుద్రపుత్రులగు మరుత్తులు ప్రయాణము చేయవలసి వచ్చినప్పుడు ఆఁడువారివలె నలంకరించుకొందురు. (స్త్రీలలంకారప్రియులని పూర్వమునుండి సహజము) ద్యావాపృథువులను మరుత్తులు వృద్ధిచేసిరి. వీరలును శత్రువులను తిరస్కరించువారునై యజ్ఞములందు (సోమపానముచేత) మదించుచున్నారు.

౯౨౬. త ఉక్షితాసో మహిమాన మాశత దివిరుద్రాసో అధిచక్రిరే సదః।

అర్చన్తో అర్కం జనయన్త ఇన్ద్రియ మధిశ్రియో దధిరే పృశ్నిమాతరః॥

వ॥ ఆమరుత్తులు దేవతలచేత నభిషేకింపఁబడినవారై మహత్త్వనొందిరి. రుద్రుని పుత్రులయి ద్యులోకము నెక్కుపగా నివాసము చేసికొనిరి. పూజనీయుఁడయిన యింద్రుని బూజించుచు సామర్థ్యమును గలిగించుచు భూమిపుత్రులయి సంపదల నధికముగాఁబొందిరి.

౯౦౭. గోమాతరో యచ్ఛుభయన్తే అఞ్జిభి స్తనూషు శుభ్రా దధిరే విరుక్మతః॥

బాధన్తే విశ్వ మభిమాతిన మపవర్త్మా న్యేషామనురీయతే ఘృతమ్॥

తం॥ గోరూపమయినభూమి తల్లిగాఁగల మరుత్తులు ఆభరణములతో నెపుడలంకరించుకొందురో యపుడు కాంతిగలవారై శరీరమునందలంకారములతో శోభిల్లుదురు. ప్రపంచమునంతటిని బాధించు శత్రువుని హింసింతురు. ఈమరుత్తుల మార్గమును అనుసరించి యుదకములు కారును. (ఘృత=ఉదకము.)

౯౦౮. వియేభ్రాజన్తే సుమఖాసఋష్టిభిః ప్రచ్యావయన్తో అచ్యుతా చిదోజసా।

మనోజువో యన్మరుతో రథేష్వావృషవ్రాతాసః పృషతీర యుగ్ధ్వమ్॥

తం॥ మంచియజ్ఞములుకల మరుత్తులు ఆయుధములతో మిక్కిలి ప్రకాశించుచున్నారు. మనసువంటి వేగముగల్గి వర్షించుచేపనిగాఁగల మరుత్తులారా! మీరు రథములందు బలముగల బాహువులతో అపుడు గదలింప శక్యముగాని వస్తువులను గదలించుచున్నారు.

౯౦౯. ప్రయద్రథేషు పృషతీరయుగ్ధ్వం వాజే అద్రింమరుతో రంహయన్తః

ఉతారుషస్య విష్యన్తి ధారాశ్చర్మే వోదభిర్వ్యున్దన్తి భూమ॥

తం॥ మరుత్తులారా! అన్నమునిమిత్తము మేఘమును వర్షమునకుఁ బ్రేరించుచు రథములందు దాడలను బూన్చినపుడు మిక్కిలి ప్రకాశించు సూర్యునియొక్క (అనఁగా వైద్యుతాగ్నియని తా॥) సమీపమునుండి వర్షోదకధారలను విడచుచున్నారు. నీటితోఁ జర్మము తడుపునట్లు; ఆధారలు భూమిని దడుపుచున్నవి.

౯౧౦. ఆవోవహన్తు సప్తయో రఘుష్యదో రఘుపత్వానః ప్రజిగాత బాహుభిః।

సీదతా బర్హిరురువః సదస్కృతం మాదయధ్వంమరుతో మధ్వోఅన్ధసః॥

తం॥ మరుత్తులారా! మిమ్మును శీఘ్రగమనముగల్గి చులకనగా నెగురునట్టి గుఱ్ఱములు తోడుకొనివచ్చునుగాక. మీబాహువులందు ధనముపట్టుకొని రండు. మీరు కూర్చుండుచోటు (వేదిమీఁదనని తా॥) విశాలముచేయఁబడెను. అచటి దర్భలపైఁ గూర్చుండుడు. మధురమగు సోమరూపాహారముతో మదించుడు.

౯౧౧. తేఽవర్ధన్త స్వతవసో మహిత్వనా నాకం తస్థురురు చక్రిరే సదః।

విష్ణుర్యద్ధావద్వృషణం మదచ్యుతం వయో న సీదన్నధి బర్హిషి ప్రియే॥

వ్యా॥ స్వంతబలముగల మరుత్తులు వృద్ధిఁబొందిరి. మహిమచే స్వర్గము నెక్కిరి. తమ నివాసము (ఆకాశమని తా॥) విశాలముచేసిరి. వర్షము కురిపించునట్టి మదమునుగలిగించు విష్ణువే యెప్పుడొకప్పుడువచ్చి రక్షించునో ఆ మరుత్తులు పక్షులవలె శీఘ్రమువచ్చి ప్రియమయిన మా యజ్ఞమందుఁ గూర్చుండుదురు.

౯౧౨. శూరా ఇవేద్యుయుధయో న జగ్మయః శ్రవస్యవో న పృతనాసు యేతిరే।

భయన్తే విశ్వా భువనా మరుద్భ్యో రాజాన ఇవ త్వేషసందృశో నరః॥

వ్యా॥ శూరులవలెను, యుద్ధము గోరువారివలెను త్వరగానడచు మరుత్తులు అన్నము గోరువారివలె యుద్ధములలో నియమముగా తిరుగుదురు. మరుత్తులు రాజులవలె దీప్తవర్ణులు. కనుకనే యట్టివారికి సమస్తభూతములును భయపడుదురు.

౯౧౩. త్వష్టా యద్వజ్రం సుకృతం హిరణ్యయం సహస్రభృష్టిం స్వపా అవర్తయత్।

ధత్త ఇన్ద్రో నర్యపాంసి కర్తవేఽహన్వృత్రం నిరపామౌబ్జదర్ణవమ్॥

వ్యా॥ మంచిపనివాఁడగుత్వష్టచక్కఁగాఁ జేసినదియు, సువర్ణమయము, వేయియంచులు గలదియు నగు వజ్రాయుధము నింద్రునకిచ్చెను. దానినింద్రుఁడు యుద్ధములందుఁ బనిచేయుటకై ధరించెను. దానితో వృత్రుని వధించెను. ఉదకరాశిని గార్చెను. (వర్షించెనని తా॥)

౯౧౪. ఊర్ధ్వం నునుద్రేఽవతం త ఓజసా దాదృహాణం చిద్బిభిదుర్వి పర్వతమ్।

ధమన్తో వాణం మరుతః సుదానవో మదే సోమస్య రణ్యాని చక్రిరే॥

వ్యా॥ మరుత్తులు తమబలము మీఁదికెత్తిరి. తమకడ్డువచ్చిన పర్వతములనుగూడ ముక్కలుచేసిరి. మంచిదానముచేయు మరుత్తులు వాణమును (నూరుతీగల వీణ) వాయించుచు సోమపాన మదముగల్గి మెచ్చుకొనఁదగిన ధనములను (స్తుతికర్తలకు(

తెచ్చిరి. (గోతముని దాహమునకై యిచ్చుటకు నొకనూతిని మీఁదికెత్తి తెచ్చుచుండ నొకకొండ యడ్డముగా నుండఁగ దానిఁ బెకలించి వచ్చి గోతముఁడున్న చోట నూతినిదించి యాశ్రమమును జిమ్మఁగోతినివేసి దానితో నూతినొంపి దానితో గోతముని తృప్తి పఱచిరని కథ.)

౯౧౫. జిహ్మం నునుద్రేవతం తయా దిశాసించన్నుత్సం గోతమాయ తృష్ణజే ।
ఆగచ్ఛన్తీ మవసా చిత్రభానవః కామం విప్రస్య తర్పయన్త ధామభిః॥

దం॥ మరుత్తులు (గోతమునకై) యున్నచోటికి వంకరగానున్న నూతిని తెచ్చుకొని పోయిరి. దాహముతోనున్న గోతమునకు జలప్రవాహమును జొనిరి. నానావిధ కాంతులగు మరుత్తులే ఋషిసమీపమునకు సర్వరక్షలతో వచ్చిరి. మేధావియగు గోతముని కోర్కెలనుదకములతోఁ దృప్తిపఱచిరి. (వెనుక కథచూడుఁడు.)

౯౧౬. యా వః శర్మ శశమానాయ సన్తి త్రిధాతూని దాశుషే యచ్ఛతాధి ।
అస్మభ్యం తాని మరుతో వియన్త రయిం నో ధత్త వృషణః సువీరమ్॥

దం॥ మూఁడులోకములందు నివసించియున్న మరుత్తులారా! మిమ్ము స్తుతించువానికిన్నిఁదగినవి, మీకు హవిస్సులనిచ్చువానికివ్వఁదగినవి, యగు గృహములు మాకునిండు. వర్షించు స్వభావముగల మరుత్తులారా! మాకు మంచి పుత్రపౌత్రులతోఁగూడిన ధనమును ఇండు.

## సూక్తము ౮౬.

(ఋషి - గోతముఁడు ; దేవత - మరుత్తులు ; ఛందస్సు - గాయత్రి)

౯౧౭. మరుతో యస్యహి క్షయే పాథా దివో విమహసః। ససు గోపాతమో జనః॥

దం॥ విశేషప్రకాశముగల యో మరుత్తులారా! ద్యులోకమునుండి వచ్చి యే యజమానుని గృహమందు సోమము పానముసేతురో యా యజమానుఁడు మంచి రక్షకులు కలవాఁడగును.

౯౧౮. యజ్ఞైర్వా యజ్ఞవాహసో విప్రస్య వా మతీనామ్ । మరుతః శృణుతా హవమ్॥

దం॥ యజ్ఞమును జరిపించు నో మరుత్తులారా! యజమానులయొక్కయు, స్తుతికర్తలయొక్కయు, స్తుతిమంత్రములతోఁటి పిలుపులవినుఁడు.

౯౧౯. ఉతవా యస్య వాజినో నువిప్ర మతక్షత । సగన్తా గోమతి వ్రజే॥

దం॥ మఱియు నేయజమానుని హవిర్యుక్తాన్నములతోఁ బుత్విజులారా! మేధావంతులయిన మరుత్తులను ఉత్సాహపఱతురో యాతఁడు గోవులనేకములుగల మందగలవాఁడగును.

౯౨౦. అస్య వీరస్య బర్హిషి సుతః సోమో దివిష్టిషు । ఉక్థం మదశ్చ శస్యతే॥

దం॥ యజ్ఞదినములలో యజ్ఞవీరులగు మరుద్గణముల (యాగమునకు) సోమమభిషవింపఁబడెను. స్తుతులును, సోమమదమును మెచ్చుకొనంబడెను.

౯౨౧. అస్య శ్రోషంత్వా భువో విశ్వాయశ్చర్షణీరభి సూరంచిత్స్రసుషీరిషః॥

దం॥ ఏమరుద్గణము సమస్తశత్రువులఁ దిరస్కరింతురో యామరుద్గణము ఈ యజమానుని స్తుతివాక్కును విందురుగాక. స్తుతికర్తకు నన్నములు చేయునుగాక.

౯౨౨. పూర్వీభిర్హి దదాశిమ శరద్భిర్మరుతో వయమ్ । అవోభిశ్చర్షణీనామ్॥

దం॥ మరుత్తులారా! గతించిన బహుసంవత్సరములనుండి సర్వదర్శకులయిన మీ రక్షణములతో మేము హవిస్సుల నిచ్చుచున్నాము.

౯౨౩. సుభగః సప్రయజ్యవో మరుతో అస్తుమర్త్యః । యస్య ప్రయాంసి పర్షథ॥

దం॥ బాగుగ యజింపఁదగిన మరుత్తులారా! యేయజమానుని హవిస్సులను మీరు స్వీకరించుచున్నారో యతఁడు మంచి ధనవంతుఁడగుఁగాక.

౯౨౪. శశమానస్య వా నరః స్వేదస్య సత్యశవసః । విదా కామస్య వేనతః॥

దం॥ నిజమయిన బలముగల్గి నాయకులగు మరుత్తులారా! మిమ్ము స్తుతించుచు నలసి చెమర్చినవాఁడై ప్రకాశించు స్తుతిపాఠకునకు కోర్కెను ఇండు.

౯౨౫. యూయం తత్సత్యశవస ఆవిష్కర్త మహిత్వనా। విధ్యతా విద్యుతా రక్షః॥

తా॥ సత్యమయిన బలముగల మరుత్తులారా! ఆ మీమాహాత్మ్యమును ప్రకటింపుఁడు. దీపించు మహిమతో రక్షస్సులనణంచుఁడు.

౯౨౬. గూహతా గుహ్యం తమో వియాత విశ్వ మత్రిణమ్।

జ్యోతిష్కర్తా యదుశ్మసి॥

తా॥ మరుత్తులారా! గుహలోనున్న యీచీఁకటిని (మాకుఁగనఁబడకుండ) దాఁచివేయుఁడు. ప్రపంచమును దినివేయు (రాక్షసాదులను) జెదరఁగొట్టుఁడు. మేమే తేజస్సును గోరితిమో దానిని (అనఁగా సూర్యుని) జేయుఁడు,

---

సూక్తము. ౮౭.

(ఋషి - గోతముఁడు. దేవత - మరుత్తులు: ఛందస్సు - జగతి)

౯౨౭. ప్రత్వక్షసః ప్రతవసో విరప్శినో నానతా అవిథురా ఋజీషిణః।

జుష్టతమాసో నృతమాసో అఞ్జిభి ర్వ్యానజ్రే కేచి దుస్రా ఇవ స్తృభిః॥

తా॥ శత్రువులను జెక్కివేయునట్టి, మిక్కిలి బలముకలట్టి, ధ్వనించుచున్నట్టి, యితరులకు లొంగనట్టి, ఒకరినొకరు విడువనట్టి, మూకుడుకెదుగుచూచుచున్నట్టి, (అనఁగా తృతీయ సవనములోఁ బిండివంటలు వండునపుడు మరుత్తులనే స్తుతింతురు.) లేదా-రసములనుగూడఁబెట్టునట్టి, (యజమానులచే) మిగుల సేవింపఁబడునట్టి, (మేఘాదికము) నడిపించునట్టి, మరుత్తులు తమశరీరములను గప్పియున్న యలంకారములతోఁ గొన్ని సూర్యకిరణములువలెఁ ప్రకాశించుచున్నారు.

౯౨౮. ఉపహ్వరేషు యదచిధ్వం యయిం వయ ఇవ మరుతః కేనచిత్పథా।

శ్చోతన్తి కోశా ఉప వో రథేష్వా ఘృత ముక్షతా మధువర్ణ మర్చతే॥

తా॥ మరుత్తులారా! మఱియు మీరు వారి నాకాశమునకు నడచునట్లు మీ గమనమును పొందుచున్న యాకాశస్థలమందు నడచుచున్న మేఘము నెవ్వడు వృద్ధిపొందించుచున్నాఁడో యెవ్వడు మేఘములు మీ రథములందుఁ జిక్కుకొన్నవై వర్షోదకమును ప్రవహింపఁజేయుచున్నవి. మిమ్ములను బూజించిన యజమానునకుఁ దేనెవంటి రసవంతమగు సేవకమును గలదు.

౧౩౦. ప్రైషామజ్మేషు విథురేవ రేజతే భూమిర్యామేషు యద్ధ యుఞ్జతే శుభే।
తే క్రీళయో ధునయో భ్రాజదృష్టయః స్వయం మహిత్వం పనయన్త ధూతయః॥

తా॥ శుభమయిన వర్షోదకమునకొఱకు నెప్పుడు ఈ మరుత్తులు (మేఘములను) సిద్ధపఱచుచున్నారో యెప్పుడు ఎగురుకొట్టు నీ మరుత్తులు మేఘములను నడిపించు సమయమున భూమి విధవ వణంకినట్లు మిక్కిలి వణఁకుచున్నది. అట్టి విహారశీలురై సంచరించువారును మెఱయు నాయుధములుగల మరుత్తులు (పర్వతములను) గదలించు మహిమను దామే ప్రకటించుకొనుచున్నారు.

౧౩౧. స హి స్వసృత్పృషదశ్వో యువా గణో౩ఽయా ఈశానస్తవిషీభిరావృతః।
అసి సత్య ఋణయావాఽనేద్యో అస్యా ధియః ప్రావితాథా వృషా గణః॥

తా॥ తనంతటతానే ప్రవర్తించునట్టి, తెల్లని వాహనములుగలట్టి, నిత్యయౌవనవంతమైనట్టి, యీ మరుద్గణము గొప్పబలముతోఁ గూడి యీ సర్వజగంబునకు నీశ్వరుఁడై యున్నది. సత్యమైనట్టిది; (భక్తుల) ఋణములు తీర్చునట్టి, మరుద్గణము మా యీ కర్మను రక్షించునదై యున్నది.

౧౩౨. పితుః ప్రత్నస్య జన్మనా వదామసి సోమస్య జిహ్వా ప్రజిగాతి చక్షసా।
యదీమిన్ద్రం శమ్యృక్వాణ ఆశతాదిన్నామాని యజ్ఞియాని దధిరే॥

తా॥ పురాతనుండైన మాతండ్రివల్లఁ బుట్టినందున మేము పల్కుచున్నాము. (అంటే మాతండ్రిచేవిన్న వృత్తాంతమని తా॥) ఏకారణమువల్ల మరుత్తులు (ఆతని) పనులలో నింద్రుని హెచ్చరించుచున్నవై వదలక అంటిపెట్టుకొని తరువాత యజ్ఞార్హనామములు ధరించిరో ఆకారణముచేత ప్రకాశించునట్టి సోమాహుతితో నాలుక మరుద్గణమును జేయుచున్నది. (అనఁగా స్తుతించుచున్నదని తా॥)

౯౩౨. శ్రియసేకం భానుభిః సమ్మిమిక్షిరే తేరశ్మిభిస్త ఋక్వభిః సుఖాదయః ।

తేవాశీమన్త ఇష్మిణో అభీరవో విద్రే ప్రియస్య మారుతస్య ధామ్నః॥

దం॥ ఆమరుత్తులు ప్రకాశించునట్టి, సూర్యకిరణములతోఁగూడ వర్షోదకమును (ప్రాణుల) యుపయోగార్థము బాగుగా మోయఁగోరుదురు. మరుత్తులు ఋత్విక్కులతోఁగలసి చక్కని హవిస్సును భక్షించుచున్నారు మంచిస్తుతివాక్కులుగలవారై గమన స్వభావముగలవారయి, భయరహితులైన మరుత్తులు అందఱకుఁ బ్రియమైన మరుత్స్థానమును బొందిరి.

---

## సూక్తము, ౮౮.

(ఋషి - గోతముఁడు : దేవత - మరుత్తులు ; ఛందస్సు - ౧ - ౬ ప్రస్తారపఙ్క్తి ; ౨ - ౪ జగతి ; ౫ - విరాట్టు.)

౯౩౩. ఆవిద్యున్మద్భి ర్మరుతః స్వర్కై రథేభిర్యాత ఋష్టిమద్భి రశ్వపర్ణైః ।

ఆవర్షిష్ఠయా న ఇషా వయో న పప్తతా సుమాయాః॥

దం॥ మరుత్తులారా! విద్యుత్కాంతిగలవియుఁ, జక్కఁగాఁ బోవుచున్నవియు, ఆయుధములతో నిండినవియు, అశ్వములు పూన్చఁబడినవియు, నగు రథములతో రండు. (లేక, గమనస్వభావముగల మేఘములనెడు రథములమీఁదరండు. అనికాని) శోభనకర్మవంతులారా! శ్రేష్ఠమయిన యన్నములతో మావద్దకు శీఘ్రముగా పక్షులవలె నెగిరిరండు.

౯౩౪. తేఽరుణేభి ర్వరమా పిశఙ్గైః శుభే కంయాన్తి రథతూర్భి రశ్వైః ।

రుక్మో న చిత్రః స్వధితీవా న్పవ్యా రథస్య జఙ్ఘనన్త భూమ॥

దం॥ ఆమరుత్తులు పసుపు, ఎరుపు, కలిసిన రంగుగలిగి రథమును మోయు గుఱ్ఱములతో దేవతలంగోరుచు స్తుతించుచున్న యజమానునిగూర్చి శుభముంగూర్చుటకు వత్తురు. ఆమరుద్గణములు బంగారువలె మెఱయుచు వజ్రాయుధముగలవారై రథచక్రములయంచుతో భూమిని నలుగఁగొట్టుచున్నారు.

౩౫. శ్రియే కం వో అధి తనూషు వాశీర్మేధా వనా న కృణవన్త ఊర్ధ్వాః ।
యుష్మభ్యం కం మరుతః సుజాతా స్తువిద్యుమ్నాసో ధనయన్తే అద్రిమ్॥

వం॥ ఓ మరుత్తులారా! మీభుజములందు బాడిసలు (ఆయుధవిశేషము) ఉన్నవి కదా! అడవులవలె యజ్ఞములను బెళిగించుచున్నారు. ఓ శోభనకర్మకలవారలారా! మీకు సుఖముగలిగించు నభిషవశిలను ధనవంతులయిన యజమానులు స్వాధీన పఱచుకొనుచున్నారు.

౩౬. అహాని గృధ్రాః పర్యా వ ఆగురిమాం ధియం వార్కార్యాం చ దేవీమ్ ।
బ్రహ్మ కృణ్వన్తో గోతమాసో అర్కైరూర్ధ్వం నునుద్ర ఉత్సధిం పిబధ్యై ।

వం॥ ఓ గౌతములారా! జలముగోరుచున్న మీకు మంచిరోజులు వచ్చినవి. ఉదకనే ఉదకములతోఁ జేయవలసిన కర్మలను జక్కగాఁ జేయఁగలిగినారు. ఆరోజు లలో మనస్తుతికై దివ్యమయిన స్తుతిమంత్రములఁ బలుకుచున్న గౌతములు తాము త్రాగుటకు నూతిని లేవనెత్తి తీసికొనిపోయిరి.

౩౭. ఏతత్త్యన్న యోజనమచేతి సస్వర్హ యన్మరుతో గోతమో వః ।
పశ్యన్హిరణ్యచక్రానయోదంష్ట్రాన్విధావతో వరాహూన్॥

వం॥ ఓ మరుత్తులారా! యీ స్తుతిమంత్రము ప్రసిద్ధమయిన స్తుతిగా నందఱెఱుగు దున్నారు. బంగారురథమెక్కి ఇనుపచక్రధారలుగల్గి బహుధా యిటునటు తిరుగు చున్న వారినిగాను, శత్రువుల సంహరించువారినిగాను, లేక, వర్షోదకము తెచ్చువారిని గాను, మిమ్ము నెఱింగియే గౌతమర్షి మీకొఱకీ సూక్తము ఉచ్చరించెను.

౩౮. ఏషా స్యా వో మరుతోఽనుభర్త్రీ ప్రతిష్టోభతి వాఘతో న వాణీ ।
అస్తోభయద్వృథాసామను స్వధాం గభస్త్యోః॥

వం॥ ఓ మరుత్తులారా! ఆ యీ మేము చేయు స్తుతి మీ గుణములను ప్రత్యేకము వర్ణించుచున్నది. మాచేతిలో మరుత్తులన్నము పెట్టునపుడు ఋత్విక్కుల స్తుతివాక్కు కూడ మిమ్ములను సొబుక్కులతో స్తుతించును.

## సూక్తము ౮౯.

(ఋషి - గౌతముఁడు ; దేవత - విశ్వేదేవతలు : ఛందస్సు - ౧, ౫, ౭; జగతి; ౬ విరాట్టు; ౮, ౯, ౧౦, త్రిష్టుప్.)

౬౩౯. ఆనో భద్రాః క్రతవో యన్తు విశ్వతో దబ్ధాసో అపరీతాస ఉద్భిదః ।
దేవానో యథా సదమిద్వృధే అసన్నప్రాయువో రక్షితారో దివేదివే ॥

టీ॥ కల్యాణప్రదములు, (నితరులచే) హింసింపఁబడనివి, శత్రువులచే నిరోధింపఁబడనవి, శత్రువులను జయించి దాఁటునవి, యగు క్రతువులు మమ్ము నాశ్రయించుఁగాక. అట్లే తాము రక్షింపవలసినదానిని విడువనట్టియుఁ బ్రతిదినమును (యజమానుల) రక్షించునట్టియు, దేవతలుకూడ మాయభివృద్ధికొఱకగుదురు గాక.

౬౪౦. దేవానాంభద్రా సుమతి ఋజూయతాం దేవానాం రాతి రభినోనివర్తతామ్ ॥
దేవానాం సఖ్యముపసేదిమా వయం దేవాన ఆయుః ప్రతిరన్తు జీవసే ।

టీ॥ మంగళకరమైన యజమానులందనురాగముకల దేవతల యనుగ్రహబుద్ధి మాయందుఁ గలుగుఁగాక, దేవతలదానము మాకభిముఖమై ప్రవర్తిల్లుఁగాక, మేము కూడ దేవతల సఖ్యమును బొందుదుముగాక, ఆ దేవతలు మాజీవనమునకాయువు నిత్తురుగాక.

౬౪౧. తాన్పూర్వయా నివిదా హూమహే వయంభగం మిత్రమదితిందక్షమస్రిధమ్ ।
అర్యమణం వరుణం సోమ మశ్వినా సరస్వతీ నఃసుభగా మయస్కరత్ ॥

టీ॥ సనాతన కాలమునుండి వచ్చుచున్న నిత్యమయిన వేదవాక్కుతో, భగుని, మిత్రుని, అదితిని, దక్షుని, మరుద్గణమును, అర్యముని, వరుణుని, సోముని, అశ్వినులను, యీ సర్వదేవతలను మేము బిలుచుచున్నాము. శోభన ధనముగల సరస్వతి మాకు సుఖముగలిగించుఁగాక.

౬౪౨. తన్నోవాతో మయోభువాతు భేషజం తన్మాతాపృథివీ తత్పితాద్యౌః ।
తద్గ్రావాణః సోమసుతో మయోభువస్తదశ్వినా శృణుతం ధిష్ణ్యాయువమ్ ॥

తా॥ సుఖముగలిగించు నా యౌషధమును వాయువు మాకుఁ దెచ్చియిచ్చునుగాక. అందఱికిని తల్లియగు పృథివికూడ నా యౌషధమును తండ్రియైన ద్యులోకముకూడ దానినే తెచ్చియిచ్చుఁగాక. సోమమునభిషవించి సుఖముకలిగించు శిలలుకూడ నా యౌషధము నిచ్చుఁగాక. బుద్ధిమంతులగు నశ్వినులారా! ఆయౌషధమును మీరును వినుఁడు (వినియుంచని తా॥)

౧౮౬౩. తమీశానం జగత స్తస్థుషస్పతింధియం జిన్వమవసే హూమహే వయమ్ ।

పూషా నో యథా వేదసా మసద్వృధే రక్షితా పాయు రదబ్ధః స్వస్తయే॥

తా॥ ఐశ్వర్యవంతుఁడు, స్థావరజంగమములకు అధిపతియు, కర్మలందుఁ బ్రీతికలవాఁడు నగు నా యింద్రుని మా రక్షకై పిలుచుచున్నాము. పూష దేవత యెట్లు మా ధనములు వృద్ధియగునో యట్లే శత్రువులచే బాధింపఁబడనివాఁడును మమ్ము రక్షించువాఁడునై మా సుఖమును రక్షించుఁగాక.

౧౮౬౪. స్వస్తిన ఇన్ద్రో వృద్ధశ్రవాః స్వస్తినః పూషా విశ్వవేదాః ।

స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తినో బృహస్పతి ర్దధాతు॥

తా॥ అధికస్తుతులుగల యింద్రుఁడు మాకు సుఖముకలిగించుఁగాక. సర్వజ్ఞుఁడగు పూష మాకు సుఖమునిచ్చుఁగాక. నరులు హింసింపశక్యముకాని యాయుధములుకల గరుత్మంతుఁడు మాకు సుఖముకలిగించుఁగాక. దేవపతి మాకు సుఖముకలిగించుఁగాక.

౧౮౬౫. పృషదశ్వా మరుతః పృశ్నిమాతరః శుభంయావానో విదథేషు జగ్మయః॥

అగ్నిజిహ్వా మనవః సూరచక్షసో విశ్వేనో దేవా అవసాగమ న్నిహ॥

తా॥ ఆడలేళ్లు వాహనములుగాఁగలిగి నానావిధవర్ణములుగల గోవులు తల్లిగాఁగలవారు, యజ్ఞములకు నడచువారు, అగ్నిజిహ్వయందుఁగలవారు, సర్వజ్ఞులు, సూర్యునివంటి ప్రకాశముకలవారు నగు మరుత్తులను పేరుగల సర్వదేవతలును మావద్దకు సర్వరక్షలతో వత్తురుగాక.

౯౪౬. భ॒ద్రం కర్ణే॑భిః శృణుయామ దేవా భ॒ద్రం ప॑శ్యేమా॒క్షభి॒ ర్యజత్రాః ।
స్థి॒రై రఙ్గై॑ స్తుష్టు॒వాంస॑ స్త॒నూభి॒ ర్వ్య॑శేమ దే॒వహి॑తం॒ యదాయుః॥

ప॥ దేవతలారా! మాచెవులతో శుభవచనమును వింటుముగాక. యాగమందు పూజ్యులగు వారలారా! మాకన్నులతో శుభకార్యములు చూతుముగాక. దృఢము లగు అవయవములతోను శరీరములతోను మేము మిమ్ము స్తుతించుచు దేవత లిచ్చిన యే మాయువును బొందుదుముగాక.

౯౪౭. శ॒తమిన్ను శ॒రదో॒ అన్తి॑ దేవా॒ యత్రా॑ న శ్చ॒క్రా జ॒రసం॑ త॒నూనా॑మ్ ।
పు॒త్రాసో॒ యత్ర॑ పి॒తరో॒ భవ॑న్తి॒ మా నో॑ మ॒ధ్యా రీ॑రిష॒తాయు॒ర్గన్తోః॑॥

ప॥ దేవతలారా! మనుష్యులకు సులభముగనే నూరుసంవత్సరములు కాల మాయువిచ్చియుంటిరి! శరీరములకు ముదిమొప్పుడు గల్గును, మొప్పుడు కొడుకులు తండ్రులై మమ్ము రక్షింతురో యాయువునకు మునుపు మధ్యను మమ్ము హింసింపకుడు.

౯౪౮. అది॑తి॒ ర్ద్యౌ రది॑తి ర॒న్తరి॑క్ష॒ మది॑తి ర్మా॒తా స పి॒తా స పు॒త్రః ।
విశ్వే॑ దే॒వా అది॑తిః॒ పఞ్చ॒ జనా॒ అది॑తి ర్జా॒త మది॑తి॒ ర్జని॑త్వమ్॥

ప॥ (అదితి=దీనురాలుకానిది అని వ్యు॥) భూమియే స్వర్గలోకము, అదే యంతరిక్షము, అదేతల్లి, అదేతండ్రి, అదేపుత్రుడు, అదేయంతయు దేవతలు, అదే నానా విధములు మనుష్యులు (బ్రాహ్మ, క్షత్ర, వైశ్య, శూద్ర, నిషాదగాని గంధర్వ, పితృ, దేవ, అసుర, రక్షసులుకాని) అదేజన్మము, అదేపుట్టినవస్తువు. (సర్వమును భూమియే యని తా॥)

—:-o-:—

సూక్తము. ౯౦.

(ఋషి - గౌతముడు; దేవత - విశ్వేదేవతలు; ఛందస్సు - ౧ ౬ గాయత్రి; ౯ అనుష్టుప్)

౯౪౯. ఋ॒జు॒నీ॒తీ నో॒ వరు॑ణో మి॒త్రో న॑యతు వి॒ద్వాన్ । అ॒ర్య॒మా దే॒వైః స॒జోషాః॑॥

దం॥ మిత్రుఁడు (పగటి కభిమాన దేవత) వరుణుఁడు (రాత్ర్యభిమాన దేవత) తిన్ననిదారిలో మమ్ములను దెలిసినవారై నడిపింతురుగాక. దేవతలందఱితో సమాన ప్రీతిగల అర్యముఁడు (సూర్యుఁడే) మమ్ము నడిపించుఁగాక.

ఋ౯౦. తేహి వస్వో వసవానాస్తే అప్రమూరా మహోభిః। వ్రతా రక్షన్తే విశ్వాహా॥

దం॥ ఆమిత్రవరుణార్యములు ధనమును అంతటను బరుచునట్టివారు, ప్రాజ్ఞులు అగుచు కాంతులచేత నన్నిదినములును వ్రతములఁ బాలింతురు. (వ్రతము=జగన్నిర్వాహక కర్మయని తా॥)

ఋ౯౧. తే అస్మభ్యం శర్మయంస న్నమృతా మర్త్యేభ్యః। బాధమానా అపద్విషః॥

దం॥ మరణములేని యీదేవతలు మరణధర్మముగల (మాకు) సుఖమును గలిగింతురుగాక. మా శత్రువులను బాధించుచు మాకు సుఖము కలుగఁజేతురుగాక.

ఋ౯౨. వినః పథః సువితాయ చియం త్విన్ద్రో మరుతః। పూషా భగో వన్ద్యాసః॥

దం॥ అందఱిచేత నమస్కరింపఁబడిన యింద్రుఁడు, మరుత్తులు పూష, భగుఁడును ను దేవతలు మా మార్గములను మంచిచోటికి (బోవునట్లు) కలిగింతురుగాక.

ఋ౯౩. ఉతనోధియో గోఅగ్రాః పూషన్ విష్ణవేవయావః। కర్తానః స్వస్తిమతః॥

దం॥ ఓ పూష దేవ! ఓ విష్ణుదేవ! మరుత్తులారా! మీరందఱును మా సమస్త కర్మలను, పశువులు మొదలగు సొత్తును సుఖముగల దానిఁగాఁజేయుఁడు.

ఋ౯౪. మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సిన్ధవః। మాధ్వీర్నః సన్త్వోషధీః॥

దం॥ యజమానునికొఱకు వాయువులు మధురమయిన (కర్మ) ఫలములను వర్షించుచున్నవి. నదులు మధురరసమును వర్షించుచున్నవి. ఓషధులు మాకు మధురరసముగల వగునుగాక.

ఋ౯౫. మధునక్త ముతోషసో మధుమత్పార్థివం రజః। మధు ద్యౌరస్తునః పితా॥

దం॥ రాత్రిమాకు సుఖమయినదగుఁగాక. ఉషస్సులు (అనఁగాఁ బగళ్లు సుఖకరము)లగుఁగాక. భూలోకము సుఖకరమగుఁగాక. మాతండ్రియగు ద్యులోకము సుఖకరమగుఁగాక.

౯౫౬. మధుమాన్నో వనస్పతి ర్మధుమాఁ అస్తు సూర్యః। మాధ్వీర్గావో భవన్తునః॥

దం॥ వనస్పతి దేవత మాకు మధురఫలదాతయగుఁగాక. (వనస్పతియనఁగాఁ జెట్టు) సూర్యుఁడు సత్ఫలదాతయగుఁగాక. గోవులుమాకు మధురరసమునిచ్చునవగుఁగాక.

౯౫౭. శన్నో మిత్రః శంవరుణః శంనో భవత్వర్యమా।

శంన ఇన్ద్రో బృహస్పతిః శంనోవిష్ణు రురుక్రమః॥

దం॥ మిత్రుఁడు సుఖకరుఁడగుఁగాక. వరుణుఁడు సుఖకరుండగుఁగాక. అర్యముఁడు సుఖకరుఁడగుఁగాక. దేవతలఁ బాలించునట్టి యింద్రుఁడు మాకు సుఖమునిచ్చువాఁడగుఁగాక. విస్తారముగఁ బాదన్యాసముచేయు (అనఁగా దూరముగానడుగులుఁ జాపువాఁడని) విష్ణుఁడు మాకు సుఖమునిచ్చుఁగాక.

—:-o-:—

## సూక్తము. ౯౧.

(ఋషి - గౌతముఁడు. దేవత - సోముఁడు. ఛందస్సు - ౫ - ౧౬ గాయత్రి ; ౧౭ ఉష్ణిక్కు ; తక్కినవి త్రిష్టుప్.)

౯౫౮. త్వంసోమ ప్రచికితో మనీషా త్వంరజిష్ఠ మనునేషి పన్థామ్।

తవప్రణీతీ పితరో నఇన్దో దేవేషు రత్న మభజన్త ధీరాః॥

దం॥ ఓసోముఁడా! లేక సోమమా! నీవు మాబుద్ధిచేత బాగుగాఁదెలియఁబడితివి, మిక్కిలి తిన్నని మార్గమున మమ్ము క్రమముగా నీవు చేర్చుచున్నావు. చెమ్మగలిగించువాఁడా! నీవు సరియైనదారిలో నడిపించుటచేతనే మాపితరులు బుద్ధిమంతులై దేవతలలోనున్న ధనమును బొందిరి.

౯౫౯. త్వంసోమ క్రతుభిః సుక్రతు ర్భూ స్త్వం దక్షైః సుదక్షో విశ్వవేదాః ।

త్వంవృషా వృషత్వేభి ర్మహిత్వా ద్యుమ్నేభి ర్ద్యుమ్న్యభవో నృచక్షాః॥

దం॥ ఓ సోమ ! నీవు క్రతువులచేత (=కర్మల) సుక్రతుఁడవగుచున్నావు. బలముచేత మంచి బలవంతుఁడవు అగుచుంటివి. సర్వధనములుగల నీవు (కోర్కెల) వర్షించుటచేత మాహాత్మ్యముచేతను, (కామ) వర్షివియగుచున్నావు నరులకు (ఫలములను) జూపించుచు హవిస్సులతో నన్నవంతుఁడవగుచున్నావు.

౯౬౦. రాజ్ఞోనుతే వరుణస్య వ్రతాని బృహద్గభీరం తవసోమ ధామ ।

శుచిష్ట్వమసి ప్రియోనమిత్రో దక్షాయ్యో అర్యమేవాసి సోమ॥

దం॥ ఓ సోమమా ! (బ్రాహ్మణులకు) రాజవయినట్టి, (గుణ్డలో) మూఁతవేయఁబడినట్టి, నీవే సర్వవ్రతములునుఁ, అగుచున్నావు. (సోమమే కర్మలన్నిటికిం బ్రధానమని తా॥) నీతేజస్సు గొప్పది, గంభీరము. సూర్యునివలె (మిత్ర) పవిత్రుఁడవై యందఱకనుకూలుఁడవగుచున్నావు. సోమ ! సూర్యుని (అర్యమ) వలె సకలమును, వృద్ధిసేయుచున్నావు. (రెండవయర్థము) ఓ సోముఁడా ! (చంద్రుడని తా॥) నీవ్రతములు రాజగు వరుణునివి. సోముడన, దేవతకొకర్థము, సోమమునకు, రెండో అర్థము.

౯౬౧. యాతే ధామానిదివియా పృథివ్యాం యాపర్వతే ష్వోషధీ ష్వప్సు ।

తేభిర్నో విశ్వైః సుమనా అహేళన్రాజ న్సోమ ప్రతిహవ్యా గృభాయ॥

దం॥ ఓ సోమా ! నీకు ద్యులోకమందే కాంతులున్నవో, పృథివిలోనెన్నికలవో, పర్వతములందు, నోషధులందు నెన్నో, ఉదకములలో నెన్నో, ఆ యన్నికాంతులతోను, మంచిమనస్సుకలిగి, కోపములేకుండ నో సోమరాజా ! మా హవిస్సుల స్వీకరింపుము.

౯౬౨. త్వంసోమాసి సత్పతి స్త్వంరాజో తవృత్రహా । త్వంభద్రో అసిక్రతుః॥

దం॥ ఓ సోమమా ! నీవు సత్కర్మలుచేయువారికి అధిపతివి. మఱియు నీవు ప్రకాశించుచున్నవాఁడవై వృత్రుని జంపుచున్నావు. నీవు శుభమయిన క్రతురూపుఁడవగుచున్నావు.

౯౬౩. త్వంచసోమనో వశో జీవాతుం నమరామహే । ప్రియస్తోత్రో వనస్పతిః॥

దం॥ ఓ సోమ! నీవు మాకు జీవనౌషధము. స్తోత్రమును ప్రేమించువనముల కధికారివయిన నీవు మాకు వశమైతే మేము మరణముచెందము.

౯౬౪. త్వంసోమ మహే భగం త్వంయూన ఋతాయతే । దక్షం దధాసి జీవసే॥

దం॥ ఓ సోమ! వృద్ధుండైన యజ్ఞకర్తకును, జీవనమునకు సరిపడినంత ధనమునిచ్చు చున్నావు. పిన్నవయసు యజ్ఞకర్తకునుంగూడ ధనమునిచ్చుచున్నావు.

౯౬౫. త్వంనః సోమ విశ్వతో రక్షారాజ న్నఘాయతః । నరిష్యే త్త్వావతః సఖా॥

దం॥ ఓ సోమరాజా! పాపాత్ములు మాకువలచిన సర్వబాధలనుండి కాపాడుము. నీవంటివానికి స్నేహితుండైనవాండు నశింపండు.

౯౬౬. సోమ యాస్తే మయోభువ ఊతయఃసన్తి దాశుషే । తాభిర్నో వితాభవ॥

దం॥ ఓ సోమ! యజమానునకు సుఖముకలిగించు నీరక్షణలు ఏవికలవో వానితో మమ్ము రక్షించుము.

౯౬౭. ఇమం యజ్ఞమిదం వచోజుజుషాణ ఉపాగహి । సోమత్వం నోవృధేభవ॥

దం॥ సోమ! యీ చేయుచున్న యజ్ఞమునుం స్తుతిని నీవు సేవించుచు సమీపమునకు రమ్ము. మావృద్ధికొఱకుంగమ్ము.

౯౬౮. సోమ గీర్భిష్ట్వా వయం వర్ధయామో వచోవిదః । సుమృళీకోన ఆవిశ॥

దం॥ స్తుతివాక్కునెఱింగిన మేము సోమా! మావాక్కులతో నిన్ను వృద్ధిపఱచు చున్నాము. మంచిసుఖముంగలిగించుచు మమ్మునంజేరుము.

౯౬౯. గయస్ఫానో అమీవహా వసువిత్పుష్టివర్ధనః । సుమిత్రః సోమనోభవ॥

దం॥ సోమ! నీవు ధనమును వృద్ధిపఱచునట్టి, రోగముల నణంచునట్టి, ధనమును తెలియంజేయునట్టి, పుష్టినిగలిగించునట్టి, మంచిమిత్రులుగలట్టి, వాండవుగమ్ము.

౯౨౦. స్తోమ రారన్ధినో హృది గావోన యవసేష్వా। మర్యఇవ స్వఓక్యే॥

వం॥ గోవులు మంచితృణమునందుఁ బ్రీతినొందునట్లు మనుష్యుఁడు తనయింటిలో ప్రీతిచెందునట్లు; ఓ సోమా! మాహృదయమందు ప్రీతిచెందియుండుము.

౯౨౧. యః సోమ సఖ్యే తవరారణ ద్దేవ మర్త్యః। తందక్షః సచతే కవిః॥

వం॥ ప్రకాశించునట్టి, ఓ సోమ! నీసఖ్యమునకై యేనరుఁడు స్తుతించునో అతనిని తెలివికలవాఁడవును సమర్థుఁడవును అగు నీవనుగ్రహింతువు.

౯౨౨. ఉరుష్యాణో అభిశస్తేః సోమ నిపాహ్యంహసః। సఖాసుశేవ ఏధినః॥

వం॥ ఓ సోమ! నీవు మమ్ములను నిందనుండిరక్షింపుము పాపమునుండి చక్కఁగా రక్షింపుము. సుఖవంతుఁడవై మాకు హితమును గలుగఁజేయుము.

౯౨౩. ఆప్యాయస్వ సమేతు తే విశ్వతః సోమ వృష్ణ్యమ్। భవా వాజస్యసఙ్గథే॥

వం॥ సోమ! నీవు వృద్ధిపఒుము. అన్నిచోట్లనుండి సామర్థ్యము నిన్ను జెందుఁగాక. నీవు అన్నముగల్గజేయువాఁడవుకమ్ము.

౯౨౪. ఆప్యాయస్వ మదిన్తమ సోమ విశ్వేభి రంశుభిః।

భవానః సుశ్రవస్తమః సఖావృధే॥

వం॥ మిక్కిలిమదించిన సోమ! సమస్తలతావయవములతో బాగుగవృద్ధినొందుము. నీవు మంచియన్నవిశేషముకలిగి మావృద్ధికై సఖుఁడవుకమ్ము.

౯౨౫. సంతేపయాంసి సముయన్తువాజాః సంవృష్ణ్యా న్యభిమాతిషాహః।

ఆప్యాయమానో అమృతాయ సోమ దివిశ్రవాంస్యుత్తమాని ధిష్వ॥

వం॥ సోమా! కాఁచుటకుఁదెచ్చినపాలు శత్రుసంహారకుఁడవయిన నిన్ను జేరుఁగాక. హవిర్లక్షణాన్నములుకూడ నిన్ను జేరుఁగాక. సామర్థ్యముకూడ నిన్ను జెందుఁ

గాక. మరణము లేకుండుటకు వృష్టినందుచు ద్యులోకమందు తత్కృష్టములైన యన్నములను ధరింపుము.

౯౭౬. యా తే ధామాని హవిషా యజన్తి తా తే విశ్వా పరిభూరస్తు యజ్ఞమ్ ।

గయస్ఫానః ప్రతరణః సువీరో వీరహా ప్రచరా సోమ దుర్యాన్॥

తా॥ సోమ! (యజమానులు) నీ తేజస్సులను బూజింతురు. ఆనీ యన్ని తేజస్సులును మా యజ్ఞమునంతటను వ్యాపించుఁగాక. తరతరాల గృహములను వృద్ధిసేయువాఁడవును, బాపములనుండి తొలఁగించువాఁడవును, వీరపురుషులతోఁగూడినవాఁడు పుత్రులను జంపనివాఁడవును, అగుచు మా యజ్ఞగృహముఁజేరుము.

౯౭౭. సోమో ధేనుం సోమో అర్వన్తమాశుం సోమో వీరం కర్మణ్యం దదాతి ।

సాదన్యం విదథ్యం సభేయం పితృశ్రవణం యో దదాశదస్మై॥

తా॥ ఏ యజమానుఁడు సోమునకు హవిస్సులనిచ్చునో వానికి సోముఁడు పాలావు నిచ్చును. శీఘ్రమైన గుఱ్ఱమునిచ్చును. కర్మలలో నేర్పరియు, ఇంటి కుపయోగించువాఁడును, యజ్ఞార్హుఁడును, సభకెక్కువాఁడును, తండ్రికిఁగీర్తితెచ్చువాఁడును, అగు కొమారు నిచ్చును.

౯౭౮. అషాఢం యుత్సు పృతనాసు పప్రిం స్వర్షామప్సాం వృజనస్య గోపామ్ ।

భరేషుజాం సుక్షితిం సుశ్రవసం జయన్తం త్వామను మదేమ సోమ॥

తా॥ యుద్ధములందుఁ దిరస్కరింపఁబడనివాఁడును, సేనలలో జయముకూర్చువాఁడును, స్వర్గమునిచ్చువాఁడును, వర్షోదకములిచ్చువాఁడును, బలమును రక్షించువాఁడును, యజ్ఞములందుఁ బుట్టినవాఁడును, మంచి నివాసముకలవాఁడును, సత్కీర్తి కలవాఁడును, శత్రువుల జయించువాఁడును, అగు నిన్ను జూచి సోమా! గర్వించుచున్నాము.

౯౭౯. త్వమిమా ఓషధీః సోమ విశ్వాస్త్వమపో అజనయస్త్వం గాః ।

త్వమా తతన్థోర్వన్తరిక్షం త్వం జ్యోతిషా వి తమో వవర్థ॥

దం॥ ఓ సోమ! నీవు ఈ యోషధులన్నిఁటిని బుట్టించితివి. వర్షోదకములను సమస్త గోవులను బుట్టించితివి, అంతరిక్షమును విస్తరింపఁజేసితివి, చీఁకటిని ప్రకాశముతోఁ బోఁగొట్టితివి.

౯౮౦. దేవేన సోమనసా దేవ సోమ రాయో భాగమ్ సహసావ న్నభియుధ్య।

మా త్వాతన దీశిషే వీర్య స్యోభయేభ్యః ప్రచికిత్సా గవిష్టౌ॥

దం॥ ప్రకాశముగల్గి బలవంతుఁడవైన సోమ! ప్రకాశించునట్టి, నీబుద్ధితో ధనము యొక్క భాగమును మమ్ముఁగూర్చి ప్రేరింపుము. నిన్ను ఏ శత్రువును గష్టపెట్టలేడు. ఇద్దఱియొక్క, (నీయొక్క, శత్రువుయొక్క,) వీర్యమునకు నీశ్వరుఁడవు నీవు. ఆ నీవు యుద్ధమందు (ఉపద్రవమును) పరిహరింపుము.

—:-o-:—

సూక్తము. ౯౨.

(ఋషి - గోతముఁడు; దేవత - ఉషస్సు, అశ్వినులు, ఛందస్సు - ౧-౪ జగతి; ౫-౧౨ త్రిష్టుప్; ౧౩-౧౮ ఉష్ణిక్కు)

౯౮ ౧. ఏతా ఉత్యా ఉషసః కేతు మక్రత పూర్వే అర్ధే రజసో భాను మఞ్జతే।

నిష్కృణ్వానా ఆయుధానీవ ధృష్ణవః ప్రతిగావో రుషీర్యన్తి మాతరః॥

దం॥ ఆ యీ యుషస్సులు ప్రకాశమును గలిగించెను. (కనుకనే) అంతరిక్షపూర్వార్ధమందు సూర్యునిం బయలుపఱిచినవి. యుద్ధముచేయువారు తమయాయుధముల వలెను, గమనశీలములు, తళతళ మెఱయుచున్నట్టి, సూర్యకాన్తిని గలుగఁజేయునట్టి, యుషస్సులు ప్రతిదినమునను (జగత్తును) సంస్కరించుచున్నవి.

౯౮ ౨. ఉద పప్త న్నరుణా భానవో వృథా స్వాయుజో అరుషీర్గా అయుక్షత।

అక్రన్నుషాసో వయునాని పూర్వథా రుశన్తం భానుమరుషీ రశిశ్రయుః॥

దం॥ అత్యంతము ప్రకాశించుచున్న కిరణములు తమంతతామే యుత్ప[illegible]
నవి. ఉషస్సులు సులభముగాఁ బూన్పదగిన శుభ్రవర్ణములయిన మొ[illegible]

లను రథమందుఁ బూన్చినవి, (ఇట్లురథమెక్కిన) ఉషస్సులు పూర్వదినము లందువలె (సర్వప్రాణులకు) జ్ఞానమును గలిగించినవి. తరువాత బాగుగఁ బ్రకాశించునట్టి, యుషస్సులు శుభ్రవర్ణముగల సూర్యుని సేవించినవి. (ఉషస్సుల మొదటి కిరణములు గుఱ్ఱములని, తరువాతి కిరణములు రథమని వర్ణింపఁబడెను.)

౯౨౩. అర్చన్తి నారీ రపసో న విష్టిభిః సమానేన యోజనే నాపరావతః ।

ఇషం వహన్తీః సుకృతే సుదానవే విశ్వేదహ యజమానాయ సున్వతే॥

వం॥ శోభనకర్మలు చేయునట్టి, ఋత్విక్కులకు దక్షిణారూపమయిన ధనమునిచ్చునట్టి, సోమాభిషవమును జేయునట్టి, యజమానునకు సర్వవిధములగు నన్నమును దీసికొని వచ్చుచున్నవై నడిపించునట్టి, యుషస్సులు; యోధులు తమయాయుధముల ధాటితో జగత్తు నంతటిని యొకేమారు వ్యాపించినట్లు; తమ తేజస్సులతో (తూర్పు నుండి) పశ్చిమదిక్కునఱకును అంతరిక్షమునందు వ్యాపించినవి.

౯౨౪. అధి పేశాంసి వపతే నృతూరి వాపోర్ణుతే వక్ష ఉస్రేవ బర్జహమ్ ।

జ్యోతి ర్విశ్వస్మై భువనాయ కృణ్వతీ గావో న వ్రజం వ్యుషా ఆవ ర్తమః॥

జం॥ మంగలి వెండ్రుకలు గోయునట్లు; ఉషచీకటులను గోయుచున్నవి. (పాలు పిదుకునపుడు) ఆవుపొదుగును దెఱచునట్లు; తనవక్షస్థలము మీఁది ముసుఁగును దెఱచుచున్నది. గోవులు తమమందను బొందినట్లు తూర్పుదిక్కునుబొంది యుష సమస్త ప్రపంచమునకును దేజస్సును గలిగించుచుఁ జీకటిని దొలంగించుచున్నది.

౯౨౫. ప్రత్యర్చీ రుశదస్యా అదర్శి వితిష్ఠతే బాధతే కృష్ణ మభ్వమ్ ।

స్వరుం న పేశో విదథే ష్వఞ్జ చ్చిత్రం దివో దుహితా భానుమశ్రేత్॥

దం॥ ఈయుషస్సు యొక్క ప్రకాశించుచున్న తేజస్సు (మొదటఁ దూర్పున) గనఁబడెను. (తరువాత) అంతటను వ్యాపించెను. అధికమగు చీఁకటిని నశింపఁజేయుచున్నది. యజ్ఞములందు స్వరువను పేరుగ యూపమునందున్న చిన్న శకలమును (=ముక్క) ఋత్విజులు నేతితోఁబూయునట్లు ఉష తన కాంతి సంతతను బూయుచున్నది.

౯౨౬. అతారిష్మ తమసస్పార మస్యోషా ఉచ్ఛన్తీ వయునా కృణోతి ।

శ్రియే ఛన్దోన స్మయతే విభాతీ సుప్రతీకా సౌమనసా యాజీగః॥

దం॥ ఈరాత్రి సంబంధి చీఁకటి చివరను ఉషస్సు పుట్టెను. చీఁకటిని బోఁగొట్టుచు ప్రాణులన్నిటికిని విజ్ఞానమును గలిగించెను. సంపద కోరి యాచకుఁడు ధనవంతుని వద్దకుఁబోయి నవ్వునట్లు ఉష తేవకాంతితో నవ్వుచున్నట్లుండెను. ఇట్లు చక్కని శోభకలదై యందరి యానందము కొఱకుఁ జీఁకటిని భక్షించెను

౯౨౭. భాస్వతీ నేత్రీ సూనృతానాం దివస్తవే దుహితా గోతమేభిః ।

ప్రజావతో నృవతో అశ్వబుధ్యా నుషోగోఅగ్రాఉపమాసి వాజాన్॥

దం॥ తేజోవతియై సత్యప్రియ వచనము గలిగించునట్టి ద్యులోక పుత్రికయైన యుష గోతమఋషులచేత స్తుతింపఁబడుచున్నది. ఓ యుషా! పుత్ర పౌత్రులు గలిగి, నౌకరులు గలిగి, గుఱ్ఱములు, గోవులు మొదలగు పశుసంతతి గలిగిన యన్నములను (మాకు) యిమ్ము.

౯౨౮. ఉషస్తమశ్యాం యశసం సువీరం దాసప్రవర్గం రయిమశ్వ బుధ్యమ్ ।

సుదంససా శ్రవసా యావిభాసి వాజప్రసూతా సుభగే బృహన్తమ్॥

దం॥ ఓ యుషోదేవీ! కీర్తితోఁగలిసిన యోగ్య పుత్రులుగల, మంచి నౌకరులుగల గుఱ్ఱములు మొదలగునవికల యాధనములను మేము పొందుదుముగాక. మంచిధనము గలదానా ! శుభకర్మలతోఁగూడిన స్తుతిచేత నన్నములను గలిగించుచు గొప్పదగు నేధనమును (మాకుఁ) జూపింతువో ఆధనమును మేము పొందుదుముగాకయని పూర్వవాక్యాన్వయము.

౯౨౯. విశ్వాని దేవీ భువనాభి చక్ష్యా ప్రతీచీ చక్షు రుర్వియా విభాతి ।

విశ్వం జీవం చరసే బోధయన్తీ విశ్వస్యవాచ మవిదన్మనాయోః॥

టీ॥ ప్రకాశమానయగు నుష సర్వలోకమును బ్రకాశింపఁజేసి పశ్చిమాభిముఖయై దృష్టినిగలిగించువెలుగు నధికముచేయుచున్నదై విరాజిల్లెను. సర్వప్రాణులను ఇటు నటు తిరుగుటకుఁ బ్రేరించుచు ఉష ప్రాణులయొక్క మనస్సుతోఁగూడిన వాక్కును బొందును.

౯౯౦. పునః పునర్జాయమానా పురాణీ సమానంవర్ణ మభిశుమ్భమానా ।
శ్వఘ్నీవ కృత్నుర్విజ ఆమినానా మర్తస్య దేవీ జరయన్త్యాయుః॥

టీ॥ (ప్రతిదినమును ఉదయమందు) మరలమరలఁబుట్టుచున్నదియు, చాలకాలము నాఁటిదియు, ఒక్కరంగుతోనే ప్రకాశించునదియు నయివెలుంగు నుష; హింసాశీల యగు ఎఱుకత (=వ్యాధస్త్రీ) పక్షుల యాయువునువలె; మర్త్యుల యాయువును తగ్గించుచున్నది. (ఇచట మర్త్యులనఁగా మరణధర్మముగల ప్రాణులన్నిటి యని తా॥)

౯౯౧. వ్యూర్ణ్వతీ దివో అన్తా అబోధ్యప స్వసారం సనుతర్యుయోతి ।
ప్రమినతీ మనుష్యాయుగాని యోషా జారస్య చక్షసా విభాతి॥

టీ॥ అంతరిక్షముయొక్క అంతమునుండి చీఁకటిని నివారించుచు ఉష తెలియఁబడినది. (తరువాత) తనంతతానే జారిపోవుచున్న (రాత్రిని) యెక్కడనో త్రోసివేసెను. మనుష్యుల సంబంధమైన (కృతాది) యుగములను దగ్గించుచున్నదై సూర్యుభార్యయగు నుష తనకాంతితో వెలుఁగుచున్నది.

౯౯౨. పశూన్న చిత్రా సుభగా ప్రథానా సిన్ధుర్నక్షోద ఉర్వియా వ్యశ్వైత్ ।
అమినతీ దైవ్యాని వ్రతాని సూర్యస్య చేతి రశ్మిభిర్దృశానా॥

టీ॥ చక్కని ధనముగలిగి పూజనీయురాలగు నుష పశువులను గోపాలురడవిలోఁ బ్రసరింపఁజేయునట్లు (తన తేజస్సులను) విస్తరింపఁజేయుచుఁ దాను వృష్టినుండి ఉదకము పల్లపు నేలకుఁజేరి వ్యాపించునట్లు జగత్తంతటను తనకాంతులను వ్యాపింపఁజేసెను. ఆయుష దేవసంబంధ కర్మలను జక్కఁబఱచుచు సూర్యకిరణములతోఁ గలిసి కనంబడెను.

౯౯౩. ఉప స్తచ్చిత్ర మాభరా స్మభ్యం వాజినీవతి ।

యేన తోకంచ తనయంచ ధామహే॥

దం॥ హవిరాద్యన్నక్రియలుగల యుషాదేవతా! దేనితో మేము పుత్రపౌత్రులను భరింతుమో యట్టి యోగ్యమయిన ధనమునిమ్ము.

౯౯౪. ఉషో అద్యేహ గోమత్యశ్వావతి విభావరి ।

రేవ దస్మే వ్యుచ్ఛ సూనృతావతి॥

దం॥ గోవులతోఁ గూడినట్టి, యశ్వములుగలట్టి, విశేషకాంతి గలట్టి, సత్యప్రియ వాక్యములుగలట్టి యోయుషా! ఈచోట నుదయకాలమందుమాకు ధనవంతమగు కర్మ సాగునట్లు చీఁకటిఁ దొలఁగింపుము. (తెల్లవారించుమని తా.)

౯౯౫. యుక్ష్వాహి వాజినీవత్యశ్వా అద్యారుణా ఉషః ।

అథానో విశ్వా సౌభగా న్యావహ॥

దం॥ హవిస్సు మొదలగు నన్నక్రియలు జరుపు నుషోదేవతా! ఎఱ్ఱరంగుగల గుఱ్ఱములను ఈకాలమందుఁ దప్పక (రథమునకు) పూనించుము. సమస్త సౌభాగ్యములు మాకుఁగలుగఁజేయుము.

౯౯౬. అశ్వినావ ర్తి రస్మ దాగోమ ద్దస్రా హిరణ్యవత్ ।

అర్వాగ్రథం సమనసా నియచ్ఛతమ్॥

దం॥ అశ్వినీదేవతలారా! శత్రువుల నణంచుచున్నవారై మీరు (మాకు) జీవనాధారమయిన గృహమును జాలగోవులు గలదిగాను, బంగారు కలదిగాను అగునట్లు ఏకమనస్సుగలమీరు, మీరథమును మాయింటి కభిముఖముగాఁ దోలుకొనిరండు.

౯౯౭. యావిత్థా శ్లోకమాదివో జ్యోతిర్జనాయ చక్రథుః ।

ఆన ఊర్జం వహత మశ్వినా యువమ్॥

తం॥ ఓయశ్వినులారా! మే మీయుద్దములు ద్యులోకమునుండి స్తుతింపఁదగిన తేజస్సును యిట్లు జనులకొఱకుఁ గలిగించితిరో యట్టిమీయుమాకు బలమునిచ్చు నన్నమునిండు. (సూర్య చంద్రులకే యశ్వినులని పేరు కొందఱిమతము)

౯౯౫. ఏహ దేవా మయోభువా దస్రా హిరణ్యవ ర్తనీ।

ఉషర్బుధో వహన్తు సోమపీతయే॥

తం॥ తెల్లవారఁగానే మేల్కొనిన (గుఱ్ఱములు) ఈయాగమందు సోమపానము కొఱకు సుఖమును గలిగించునట్టి, శత్రువుల నణంచునట్టి సువర్ణమయమయిన మార్గములుగల యశ్వినీదేవతలను దోడ్కొనివచ్చుఁగాక!

---

సూ క్త ము ౯౩.

(ఋషి - గౌతముఁడు ; దేవత - అగ్నీషోములు ; ఛందస్సు - ౧-౩ అనుష్టుప్ ;
౯-౧౧ గాయత్రి ; ౮ జగతి ; ౪, ౫, ౬, ౭, ౧౨ త్రిష్టుప్.)

౯౯౯. అగ్నీషోమా విమం సుమేశ్రుణుతం వృషణా హవమ్ ।

ప్రతిసూక్తాని హర్యతం భవతం దాశుషే మయః॥

తం॥ వర్షించునట్టి అగ్నిషోములారా! యిప్పటి మాపిలుపును జక్కఁగా వినుఁడు. మేముజక్కఁగా నుచ్చరించిన స్తుతులను ఒక్కొక్కరు కోరుకొనుఁడు- యజమానునకు సుఖమునిచ్చువారుకండు.

౧౦౦౦. అగ్నీషోమా యో అద్యవా మిదంవచః సపర్యతి।

తస్మై ధత్తం సువీర్యం గవాం పోషం స్వశ్వ్యమ్॥

తం॥ ఏ యజమానుఁడు ఈ కర్మయందు నీస్తుతిరూపవాక్కును మీకుఁ బూజగా నిచ్చెనో వానికి మంచిసామర్థ్యము, చక్కని గుఱ్ఱములు గల్గిన గోవుల యభివృద్ధిని గలుగ జేయుఁడు.

౯౯౩. ఉష స్తచ్చిత్ర మాభరా స్మభ్యం వాజినీవతి ।
యేనతోకంచ తనయంచ ధామహే॥

దం॥ హవిరా ద్యన్నక్రియలుగల యుషాదేవతా! దేనితో మేము పుత్రపౌత్రులను భరింతుమో యట్టి యోగ్యమయిన ధనమునిమ్ము.

౯౯౪. ఉషో అద్యేహ గోమత్యశ్వావతి విభావరి ।
రేవ దస్మే వ్యుచ్ఛ సూనృతావతి॥

దం॥ గోవులతోఁ గూడినట్టి, యశ్వములుగలట్టి, విశేషకాంతి గలట్టి, సత్యప్రియవాక్యములుగలట్టి యోయుషా! ఈచోట నుదయకాలమందుమాకు ధనవంతమగు కర్మ సాగునట్లు చీఁకటిఁ దొలఁగింపుము. (తెల్లవారించుమని తా.)

౯౯౫. యుక్ష్వాహి వాజినీవత్యశ్వా అద్యారుణా ఉషః ।
అథానో విశ్వా సౌభగా న్యావహ॥

దం॥ హవిస్సు మొదలగు నన్నక్రియలు జరుపు నుషోదేవతా! ఎఱ్ఱరంగుగల గుఱ్ఱములను ఈకాలమందుఁ దప్పక (రథమునకు) పూనించుము. సమస్త సౌభాగ్యములు మాకుఁగలుగఁజేయుము.

౯౯౬. అశ్వినావ ర్తి రస్మ దాగోమ ద్దస్రా హిరణ్యవత్ ।
అర్వాగ్రథం సమనసా నియచ్ఛతమ్॥

దం॥ అశ్వినీదేవతలారా! శత్రువుల నణంచుచున్నవారై మీరు (మాకు) జీవనాధారమయిన గృహమును జాలగోవులు గలదిగాను, బంగారు కలదిగాను అగునట్లు ఏకమనస్సుగఁ మీరు, మీరథమును మాయింటి కభిముఖముగాఁ దోలుకొనిరండు.

౯౯౭. యావిత్థా శ్లోకమాదివో జ్యోతిర్జనాయ చక్రథుః ।
ఆన ఊర్జం వహత మశ్వినా యువమ్॥

వ॥ ఓయశ్వినులారా! యే మీయిద్దఱు న ద్యులోకమునుండి స్తుతింపఁదగిన తేజస్సును యిట్లు జనులకొఱకుఁ గలిగించితిరో యట్టిమీరుమాకు బలమునిచ్చు నన్నమునిండు. (సూర్య చంద్రులకే యశ్వినులని పేరు కొందఱిమతమున)

౯౯౮. ఏహ దేవా మయోభువా దస్రా హిరణ్యవర్తనీ ।

ఉషర్బుధో వహన్తు సోమపీతయే॥

వ॥ తెల్లవారఁగానే మేల్కొనిన (గుఱ్ఱములు) ఈయాగమందు సోమపానము కొఱకు సుఖమును గలిగించునట్టి, శత్రువుల నణంచునట్టి సువర్ణమయముయిన మార్గములుగల యశ్వినీదేవతలను దోడ్కొనివచ్చుఁగాక!

---

## సూక్తము ౯౩.

(ఋషి - గౌతముఁడు; దేవత - అగ్నిషోములు; ఛందస్సు - ౧-౩ అనుష్టుప్;
౯-౧౧ గాయత్రి; ౮ జగతి; ౪, ౫, ౬, ౭, ౧౨ త్రిష్టుప్.)

౯౯౯. అగ్నీషోమావిమం సుమే శ్రుణుతం వృషణా హవమ్ ।

ప్రతిసూక్తాని హర్యతం భవతం దాశుషే మయః॥

వ॥ వర్షించునట్టి అగ్నిషోములారా! యిప్పటి మాపిలుపును జక్కఁగా వినుఁడు మేముజక్కఁగా నుచ్చరించిన స్తుతులను ఒక్కొక్కరు కోరుకొనుఁడు- యజమానునకు సుఖమునిచ్చువారుకండు.

౧౦౦౦. అగ్నీషోమా యో అద్య వామిదం వచః సపర్యతి ।

తస్మై ధత్తం సువీర్యం గవాం పోషం స్వశ్వ్యమ్॥

వ॥ ఏ యజమానుఁడు ఈ కర్మయందు నీస్తుతిరూపవాక్కును మీకుఁ బూజగా నిచ్చెనో వానికి మంచిసామర్థ్యము, చక్కని గుఱ్ఱములు గల్గిన గోవుల యభివృద్ధిని గలుగ జేయుఁడు.

౧౦౦౧. అగ్నీషోమాయ ఆహుతిం యో వాం దాశాద్ధవిష్కృతిమ్ ।
స ప్రజయా సువీర్యం విశ్వమాయు ర్వ్యశ్నవత్ ॥

సం॥ అగ్నీషోములారా! ఏయజమానుఁడు ఆజ్యాహుతిని మీయిరువురకు నిచ్చునో అట్లుగాక (చరు-పురోడాశాది) పురోడాశాదులుగల యాహుతిని గానియిచ్చునో యాతఁడు సంతతితోఁ గూడిన మంచివీర్యముగల సంపూర్ణాయువును బొందును.

౧౦౦౨. అగ్నీషోమా చేతి తద్వీర్యం వాం యదముష్ణీత మవసం పణిం గాః ।
అవాతిరతం బృసయస్య శేషోఽవిన్దతం జ్యోతిరేకం బహుభ్యః ॥

సం॥ ఏవీర్యముచేత గోరూపమగు సన్నమును పణియను వానినుండి మీరపహరించితిరో యగ్నీషోములారా! ఆమీయిద్దఱి సామర్థ్యము (మాకుఁ దెలిసెను) బృసయుఁడను అసురుని సంతానమును (అనఁగా బృసయుఁడని త్వష్టకు నామాంతరము- ఆతని కొడుకు వృత్రుఁడు) సంహరించితిరి. తరువాతఁ బ్రకాశించుచున్న సూర్యునొకని బహుజనులకొఱకు సంపాదించితిరి.

౧౦౦౩. యువమేతాని దివి రోచనా న్యగ్నిశ్చ సోమ సక్రతూ అధత్తమ్ ।
యువం సిన్ధూఁ రభిశస్తే రవద్యా దగ్నీషోమా వముఞ్చతం గృభీతాన్ ॥

సం॥ ఓ సోమా! నీవును, అగ్నియు సమాన కర్మలు గలవారై యగుచు (ఏవి రాత్రి ప్రకాశించుచున్న) నక్షత్రాది జ్యోతిస్సులను ద్యులోకమందు నిలిపితిరి- అగ్నీషోములారా! నదులకు సర్వత్రా ప్రకటితమయిన పాపమును దొలఁగించితిరి (ఇంద్రుఁడు వృత్రాసురుని చంపినందున వచ్చినబ్రహ్మహత్యను నదులకును, స్త్రీలకును, వృక్షములకును, భూభాగములకును బంచిపెట్టి తాను శుద్ధుఁడయినాఁడట. ఆనదులపాపము నీయగ్నీషోములు పాపినారట!)

౧౦౦౪. ఆన్యం దివో మాతరిశ్వా జభారా మథ్నా దన్యం పరి శ్యేనో అద్రేః ।
అగ్నీషోమా బ్రహ్మణా వావృధా నోరుం యజ్ఞాయ చక్రథు రులోకమ్ ॥

వం॥ అగ్నీషోములారా! మీరియిద్దఱిలో నొకఁడగు నగ్నిని వాయువు ద్యులోకము నుండి (భృగువు కొఱకు) తెచ్చెను. రెండవవాఁడగు సోముని డేగరూపముగు (గాయత్రి) మేరుపర్వతము మీఁదనుండి తీసికొనివచ్చెను. మీరు మంత్రముచేత వృద్ధిఁ పొందినవారై మీరిద్దఱును యజ్ఞమునకునై లోకమును విస్తీర్ణము చేసితిరి. (అగ్నిలో రెండుభాగములుచేసి రెండుచివరలను అగ్నీషోమములకు హోమము సేతురు. ఆమధ్యనితర దేవతలకు హోమము సేతురు. వీరిద్దఱు యితర దేవతల యజ్ఞమునకు చోటు చేసిరను తాత్పర్యముతో నిట్లు వర్ణించినాడు.)

౧౦౦౫. అగ్నీషోమా హవిషః ప్రస్థితస్య వీతం హర్యంతం వృషణా జుషేథామ్ ।
సుశర్మాణా స్వవసా హి భూత మథాధత్తం యజమానాయ శంయోః॥

వం॥ అగ్నీషోములారా! (హోమార్థమై యాహవనీయ స్థానమునకు) తేఁబడిన హవిస్సును భక్షించుఁడు. (పిమ్మట) మమ్మును గోరుఁడు. వర్షముగలిగించు వారలారా! మాసేవను గైకొనుఁడు. మంచి సుఖముకలవారలై శుభమయిన రక్షణకల వారలుకండు. అనంతరము యజమానునకు రోగశాంతిని, భయపరిహారమును జేయుదురుగాక!

౧౦౦౬. యోఅగ్నీషోమా హవిషా సపర్యాద్దేవద్రీచా మనసా యోఘృతేన ।
తస్యవ్రతం రక్షతం పాతమంహసో విశే జనాయ మహిశర్మ యచ్ఛతమ్॥

వం॥ ఏయజమానుఁడు అగ్నీషోములను దేవతలందు భక్తిగల మనస్సుతోఁ గూడి హవిస్సులతోను, నేతితోను సేవించునో యాయజమానుని కర్మను రక్షింపుఁడు. (యాగమందు) ప్రవేశించిన యజమానునకు విస్తారమునైన సుఖమునిండు.

౧౦౦౭. అగ్నీషోమా సవేదసా సహూతీ వనతం గిరః । సం దేవత్రా బభూవథుః॥

వం॥ అగ్నీ షోములారా! మీరు సమాన (హవిస్సులను) ధనముగలవారు (అనఁగా నిద్దఱకు నొకటే యాహుతినిత్తురు.) సమానాహ్వానము కలవారును, అగుచు మా స్తుతులనంగీకరించుఁడు. సర్వదేవతలందు మీరిద్దఱు నుతికెక్కినారు.

౧౦౦౮. అగ్నీషోమా వనేన వాం యోవాం ఘృతేన దాశతి।

తస్మై దీదయతం బృహత్॥

దం॥ అగ్నీషోములారా! మీ యిద్దఱికి భక్తుఁడయిన యే యజమానుఁడు ఈ నేతితో హవిస్సు మీకునిచ్చునో యతనికి గొప్పధనమునిండు.

౧౦౦౯. అగ్నీషోమా విమానినో యువంహవ్యా జుజోషతమ్।

ఆయాతముపనః సచా॥

దం॥ అగ్నీషోములారా! మీరు మాహవిస్సుల నందుకొనుఁడు. ఇద్దఱు కలసి మావద్దకురండు.

౧౦౧౦. అగ్నీషోమా పిపృత మర్వతోన ఆప్యాయ మంస్త్రియా హవ్యసూదః।

అస్మే బలాని మఘవత్సు ధత్తం కృణుతం నోఅధ్వరం శ్రుష్టిమన్తమ్॥

దం॥ అగ్నీషోములారా! మాగుఱ్ఱములను పాలింపుఁడు. ఆజ్యాది హవిస్సులనిచ్చు గోవులను వృద్ధిపఱుపుఁడు. హవిస్సుల నేను ధనమునిచ్చు మాకు బలమునిండు. మా యాగమును ధనవంతమగునట్లు చేయుఁడు,

---

సూక్తము. ౯౪.

(ఋషి - అంగిరఃపుత్రుఁడగు కుత్సుఁడు; దేవత - అగ్ని; ఛందస్సు ౧-౧౪ జగతీ, ౧౫-౧౬ త్రిష్టుప్.)

౧౦౧౧. ఇమం స్తోమ మర్హతే జాతవేదసే రథమివ సంమహేమా మనీషయా।

భద్రాహినః ప్రమతిరస్య సంసద్యగ్నే సఖ్యే మారిషామా వయంతవ॥

దం॥ పూజ్యుఁడయిన యగ్నిహోత్రునకుఁ జురుకగు బుద్ధితో నీసూక్తముగా నీ స్తుతిని రథమునువలెను గొప్పదానిగాఁ జేయుచున్నాను. ఈ యగ్నిసేవయందు మా

యోగ్యమయిన మనస్సు మంగళమగునదికదా! అగ్నీ! నీయొక్క స్నేహముండఁగా మేము కష్టము నొందము. (మిగిలినది పూర్వవతు.)

౧౦౧౨. యస్మై త్వమాయజసే ససాధ త్యనర్వా క్షేతి దధతే సువీర్యమ్॥
సతూతావ నైనమశ్నో త్యంహతి రగ్నే సఖ్యే మారిషామావయంతవ॥

దం॥ అగ్నీ! యేయజమానునికై నీవు దేవతలను యజించుచున్నావో ఆ యజమానుఁడు అన్ని కార్యములను సాధించఁగలఁడు. అతఁడు శత్రువుచేతఁ దిరస్కరింపఁబడక ఉండును. మంచి బలమును, ధనమును బొందును. వృద్ధినొందును. ఇతనిని దరిద్రత్వము చేరదు, శేషము పూర్వవతు.

౧౦౧౩. శకేమ త్వాసమిధం సాధయా ధియస్త్వే దేవా హవిరదం త్యాహుతమ్ ।
త్వమాదిత్యాఁ ఆవహ తాన్హ్యుశ్మస్యగ్నే సఖ్యేమారిషా మావయంతవ॥

దం॥ అగ్నీ! నిన్ను వృద్ధినొందువానిఁగాఁ జేయఁగలము. నీవు కూడ మాకర్మలను సాధించుము. నీయందు హోమము చేసిన హవిస్సును దేవతలు భక్షించుచున్నారు. నీవు దేవతలఁదీసికొనిరమ్ము. మేము వారింగోరుచున్నాము. (తక్కినది సమానము)

౧౦౧౪. భరామేధ్మం కృణవామా హవీంషి తేచితయన్తః పర్వణా పర్వణావయమ్।
జీవాతవే ప్రతరం సాధయా ధియోఽగ్నే సఖ్యే మారిషామా వయంతవ॥

దం॥ ఓయగ్నీ! సమిధలను సంపాదించుచున్నాము. ప్రతి పర్వమందు (అనగాఁ బున్నమ, అమావాశ్య) నిన్ను ధ్యానించుచు హవిస్సులను జేయుచున్నాము. అట్టినీవు మేము చిరకాలము జీవించుటకు అగ్నిహోత్రాది కర్మల నెరవేర్పుము. అగ్నీ! నీస్నేహమున్నపుడు మాకేమికొఱత?

౧౦౧౫. విశాం గోపా అస్యచరన్తి జన్తవో ద్విపచ్చ యదుత చతుష్పదక్తుభిః ।
చిత్రః ప్రకేత ఉషసో మహాఁ అస్యగ్నే సఖ్యేమారి షామా వయం తవ॥

దం॥ ఈయగ్ని కిరణములు సర్వ ప్రాణులకు రక్షకములయి యున్నవి ద్విపాద (=మనుష్యులు మొ.) చతుష్పాద (గోవులు మొ.) జంతువులు ఆ కిరణములతోఁ గూడియున్నవి. అగ్నీ! చిత్రకాంతి కలట్టి, తేజస్సును గలిగించునట్టి నీవు ఉషస్సు కంటె గుణములెక్కువ గలవాఁడవయి యున్నావు. నీస్నేహమున్నపుడు ఇత్యాది పూర్వవతు.

౧౦౧౬. త్వమధ్వర్యు రుతహోతాసి పూర్వ్యః ప్రశాస్తా పోతా జనుషా పురోహితః।

విశ్వా విద్వాఁ ఆర్త్విజ్యా ధీరపుష్య స్యగ్నే సఖ్యే మారిషామ వయంతవ॥

దం॥ ఓయగ్నీ! నీవే అధ్వర్యుఁడవు. (యజుర్వేద కర్మలు నడిపించు ఋత్విజునిపేరు) నీవు హోతవు (ఋగ్వేదకర్మలు నడిపించు ఋత్విజుఁడు) అగుచున్నావు. ప్రశాస్త, పోత అను ఋత్విజుల రూపమున ముఖ్యుఁడవయి యున్నావు. సహజముగా బూర్వ దిక్కున నున్నవాఁడవు. లేక యాగమునకుఁ బురోహితుఁడ వగుచున్నావు. కనుక సకల ఋత్విక్కుల పనులను దెలిసికొనుచుఁ బ్రాజ్ఞుఁడవయి కర్మలనన్నిఁటిని బోషించుచున్నావు. ఇతరము పూర్వవతు.

౧౦౧౭. యోవిశ్వతః సుప్రతీకః సదృఙ్ఙసి దూరేచి త్సన్తళిది వాతి రోచసే।

రాత్ర్యాశ్చిదన్ధో అతిదేవ పశ్య స్యగ్నే సఖ్యే మారిషామా వయంతవ॥

దం॥ సుందరాంగములుకల నీవందఱికంటె సధికుఁడవు దూరమందున్నను సమీపమందున్నట్లు ప్రకాశింతువు. రాత్రి చీఁకటిని మించి వెలుఁగుదువు. నీ స్నేహమున్న పుడగ్నీ! ఇత్యాది,

౧౦౧౮. పూర్వోదేవా భవతు సున్వతో రథోస్మాకం శంసో అభ్యస్తుదూఢ్యః।

తదాజానీ తోత పుష్యతా వచోగ్నే సఖ్యే మారిషా మావయంతవ॥

దం॥ సర్వదేవతలారా! సోమరసము తీయునట్టి యీయజమానుని రథము ముఖ్యమయినది యగుఁగాక! దుర్బుద్ధియగు మాశత్రువునకు మాశాపము తగులుఁగాక! అట్టి నావాక్కును తెలిసికొనుఁడు. మఱియుఁ దానిని (ఆవాక్కును) పోషించుఁడు. నేను న్నట్లు జరుగనిండని తా.) పూర్వవతు.

౧౦౧౯. వధైర్దుః శంసాఁ అపదూఢ్యో జహి దూరే వాయే అభి వా కేచి దత్త్రిణః।
అథా యజ్ఞాయ గృణతే సుగం కృధ్యగ్నే సఖ్యే మారిషామా వయంతవ॥

దం॥ అగ్నీ! నీవాయుధములచేత చెప్పఁగూడని దుర్మార్గులను జంపుము. ఎవరు దూరమందుండనీ, దగ్గఱనుండనీ, సర్వనాశకులగు రాక్షసాదులను జంపుము. తరువాత యాగకర్తకు సరియైన దారిని గనఁబఱచుము ఇత్యాది.

౧౦౨౦. యదయుక్థా అరుషా రోహితా రథే వాతజూతా వృషభస్యేవ తేరవః।
ఆదిన్వసి వనినో ధూమకేతు నాగ్నే సఖ్యే మారిషా మావయంతవ॥

దం॥ ఓ యగ్నీ! ఎఱ్ఱనిరంగుఁగల్గి ప్రకాశించుచు వాయువేగముగల గుఱ్ఱములను నీరథమందెపుడు నీవు పూన్చుదువో యపుడు అరణ్యములను దహించు నీయొక్క ధ్వని వృషభము అంకెవఁటిదగుచున్నది. తరువాత అరణ్యవృక్షములను పొగయను జండాతో వ్యాపించుచున్నావు. ఇత్యాది పూ॥

౧౦౨౧. అధస్వనాదుత బిభ్యుః పతత్రిణో ద్రప్సా యత్తే యవ సాదో వ్యస్థిరన్।
సుగంతత్తే తావకేభ్యో రథేభ్యోగ్నే సఖ్యే మారిషామా వయంతవ॥

దం॥ అడవుల కాల్పఁ బ్రవేశించిన తరువాత నో యగ్నీ! నీ ధ్వనివల్లఁ బక్షులుకూడ భయపడుచున్నవి. అట్టి నీమంటల చివరలు గడ్డిని తినుట కెగురునపుడు నీకడవియంతయు సుఖముగా నీయొక్క రథములు గమనింపఁదగినదగుచున్నది. ఇత్యాది పూ॥

౧౦౨౨. అయం మిత్రస్య వరుణస్య ధాయసేవయాతాం మరుతాం హేళో అద్భుతః।
మృళాసునో భూత్వేషాం మనః పునరగ్నే సఖ్యే మారిషామా వయంతవ॥

దం॥ ఈయజమానుఁడు లేక స్తుతికర్త, మిత్రునియొక్కయు, వరుణునియొక్కయు పోషణకొఱకు నగుఁగాక. అంతరిక్షమున సంచరించెడు మరుత్తులయొక్క కోపమధికమగుచున్నది. ఈ మరుత్తులమనస్సు తిరిగి సమరసమై మమ్ము సుఖించుఁగాక అగ్నీ! నీసఖ్యమిత్యాది. (అగ్నిని స్తుతించుటచేత మరుత్తులకుఁ గోపమువచ్చెనని దానిని శాంతి పరుపుమని ప్రార్థన).

౧౦.౨౩. దేవో దేవానా మసి మిత్రో అద్భుతో వసు ర్వసూనా మసి చారు రధ్వరే।

శర్మన్త్స్యామ తవ సప్రథ స్తమేగ్నే సఖ్యే మారిషామా వయంతవ॥

వ॥ ఓయగ్నీ! నీవు ప్రకాశించుచు నెల్లదేవతలకు గొప్ప మిత్రుండవగుచున్నావు. మనోహరుండవు నగుచున్నావు. యజ్ఞమందు ధనములకు నివాసస్థానమవ యగుచున్నావు. మిక్కిలి యధికమయిన నీయంగశాలలో నుందుముగాక. తక్కినది పూర్వమైనటు.

౧౦.౨౪. తత్తే భద్రం యత్సమిద్ధః స్వేదమే సోమాహుతో జరసే మృళయత్తమః॥

దధాసిరత్నం ద్రవిణంచ దాశుషేగ్నే సఖ్యేమా రిషామావయంతవ॥

వ॥ ఓయగ్నీ! నీస్వంతగృహమందు (అనగా ఉత్తరవేదియందు) ప్రజ్వలించి సోమ రసముతోం దృప్తినంది స్తుతింపం బడుచున్నావనునది నీకుం బ్రశంస నిచ్చును. ఇట్లు మిగుల సుఖమునిచ్చువాండవయి రమణీయఫలములను, ధనమును గూడ యాగ కర్తకు నిచ్చుచున్నావు. ఇత్యాది పూ॥

౧౦.౨౫. యస్మై త్వం సుద్రవిణో దదాశో నాగాస్త్వ మదితే సర్వతాతా।

యంభద్రేణ శవసా చోదయాసి ప్రజావతారా ధసా తేస్యామ॥

వ॥ ఎక్కువ ధనముగల్గి ఖండింప శక్యముగాని ఓయగ్నీ! సమస్త యాగముల యందుం బ్రవర్తించు నే యజమానునకు పాపము లేకుండంజేసి కళ్యాణతను ఇచ్చు చున్నావో, ఏ యజమానుని శుభమగు బలముతోం బురికొల్పుచున్నావో ఆ యజ మానుండు సమృద్ధుండగుచున్నాడు. మేము సంతానముతోంగూడిన యన్నముతో లేక ధనముతో నుండుముగాక. అగ్నీ! నీస్నేహమున్నపుడు మాకుగొఱంతయేమి?

౧౦.౨౬. సత్వమగ్నే సౌభగత్వస్య విద్వా నస్మాక మాయుః ప్రతిరేహ దేవ।

తన్నోమిత్రో వరుణో మామహన్తామదితిః సిన్ధుః పృథివీ ఉతద్యౌః॥

వ॥ ఓయగ్నిదేవా! అట్టి నీవు సౌభాగ్యము నెఱుంగుచు ఈ యాగకర్మయందును మాయాయుర్దాయమును వృద్ధినొందింపుము. నీవు చేసిన యాయాయుష్ప మిత్రవరు ణులు, అదితి, జలనాయకుండు (సముద్రుండని తా॥) భూమి, స్వర్లోకము రక్షిం తురుగాక.

—:o:—

## స ప్త మా ధ్యా య ము.

---

### సూ క్త ము. ౯౫.

(ఋషి - అంగిరఃపుత్రుఁడుకుత్సుఁడు; దేవత - అగ్ని; చందస్సు - త్రిష్టుప్)

౧౦౨౭. ఓమ్ ద్వే విరూపే చరతః స్వర్థే అన్యాన్యా వత్స మూపధాపయేతే ।
హరి రన్యస్యాం భవతి స్వధావా ఞ్ఛుక్రో అన్యస్యాం దదృశే సువర్చాః॥

దం॥ శుభమయినప్రయోజనములు గలట్టి, ఒకదానికొకటి విరుద్ధరూప మయినట్టి, ఆరాత్రింబవళ్ళు మరల మరల తిరిగివచ్చుచున్నవి, అవి తమశిశువునకుఁ బాలిచ్చుచున్నవి. సూర్యుఁడు అగ్నియొక్క తల్లియందు హవిస్సుగల వాఁడగుచున్నాఁడు. నిర్మల కాంతిగల యగ్ని సూర్యుని తల్లియందు హవిస్సుగల వాఁడగుచున్నాఁడు. మంచి గలవారై కనఁబడుచున్నారు. (రాత్రి కొమరుడు సూర్యుఁడు. పగటి కొమరుడు అగ్నియని, యితరతల్లి వద్దనే పుష్టిగల్గియున్నారని తా॥)

౧౦౨౮. దశేమం త్వష్టు ర్జనయన్త గర్భ మతన్ద్రాసో యువతయో విభృత్రమ్ ।
తిగ్మానీకం స్వయశసం జనేషు విరోచమానం పరిషీం నయన్తి॥

దం॥ వాయువునకుఁ బుత్రరూపుఁడును, సకలభూతములం బొందువాఁడును, తీక్ష్ణకాంతిగలవాఁడును, మంచి యన్నము లేక కీర్తికలవాఁడు, అన్ని స్థానములందుఁ బ్రకాశించువాఁడగు నీ యగ్నిని పదివేళ్ళు జాగరూకతతో పుట్టించినవి. (అనగా రెండుచేతులతో అరణులు తరిచి యగ్నితీయుదురు అని తా॥) అట్టి యీ యగ్నిని అన్నిచోట్లకుం గొనిపోవుచున్నారు. (ఋత్విజులని తా॥)

౧౦౨౯. త్రీణి జానా పరిభూషంత్యస్య సముద్ర ఏకం దివ్యేకమప్సు ।
పూర్వామను ప్రదిశం పార్థివానా మృతూన్ప్రశాసద్విదధా వనుష్ఠు॥

దం॥ ఈయగ్నికి మూఁడుజన్మలు అంతట నలంకరించుచున్నవి. సముద్రమందొకటి (బడబాగ్ని) ద్యులోకమందొకటి (సూర్యుడు) ఉదకములందొకటి (వైద్యుతాగ్ని - మెరుపు) కలదు. ఆ మూటిలో (సూర్యుడు) ఋతువులను ఏర్పఱచెను.

భూమియందందఱికిని తూర్పుదిక్కు శ్రేష్ఠమని తెలియజేసెను. (దిక్కులభేదము, ఋతువులభేదము సూర్యగమనము వల్లనే కలుగుచున్నవని తా॥)

౧౦౩౦. కఇమం వో నిణ్యా మాచికేత వత్సో మాతౄ ర్జనయత స్వధాభిః ।
బహ్వీనాం గర్భో అపసాముపస్థా న్మహా న్కవిర్నిశ్చరతి స్వధావాన్ ॥

దం॥ (నీటను స్థావరజంగమ జంతువులలోను) అంతటను కనఁబడకుండ లోపల నణఁగియున్న యీ యగ్నిని మీలో నెవఁడెఱుఁగును? (మేఘములకు) పుత్రుఁడై తల్లులైన యుదకములను హవిస్సులచే బుట్టించుచున్నాఁడు. (వైద్యుతాగ్ని కుదకములు తల్లులు) అనేక ఉదకములకు (మేఘములలో నున్నవాటికనితా) గర్భరూపుఁడును (పుత్రుఁడనితా) గొప్పవాఁడును, దూరము తెలిసినవాఁడు, హవిస్సు గలవాఁడు నగుఆయగ్ని (సముద్రముయొక్క) ఉదకముల సమీపమునుండి ఉషఃకాలమున బయలు వెడలుచున్నది. (అనఁగా సూర్యుఁడు సముద్రములో నుదయించునని తా॥)

౧౦౩౧. ఆవిష్ట్యో వర్ధతే చారురాసు జిహ్మానా మూర్ధ్వః స్వయశా ఉపస్థే ।
ఉభే త్వష్టు ర్బిభ్యతు ర్జాయమానా త్ప్రతీచీ సింహం ప్రతిజోషయేతే॥

దం॥ ఈ (మేఘములలోని) ఉదకములందున్న అగ్ని సుందరరూపుఁడై పుట్టి కుటిలగమనముగల నీళ్ల సమీపమునఁ గీర్తి కలవాఁడయి ఊర్ధ్వజ్వాలలు కలిగి వృద్ధినొందుచున్నాఁడు ద్యులోక భూలోకములాపుట్టిన యగ్నివల్ల భయపడుచున్నవి. భయంకరమయిన (ఆయగ్నిని) అభిముఖములై (ద్యావాభూములు) సేవించుచున్నవి.

౧౦౩౨. ఉభే భద్రే జోషయేతే న మేనే గావో న వాశ్రా ఉపతస్థు రేవైః ।
స దక్షాణాం దక్షపతి ర్బభూవాఞ్జన్తి యం దక్షిణతో హవిర్భిః॥

దం॥ ఆరెండును (ద్యావాభూములు కాని, రాత్రింబవళ్లుకాని) యిద్దఱు స్త్రీల విధమున సేవించుచున్నవి. అంభాధ్వనికల గోవులు తమ ఆదరముతో దూడను బోలె అగ్నిని, ఆరెండును సేవించుచున్నవి. కనుక ఆయగ్ని బలవంతులలో బలాధిపతియగుచున్నాడు. ఏమంటే దక్షిణ దిక్కున ఋత్విజులు ఆయగ్నిని హవిస్సులతోఁ దృప్తినొందించుచున్నారు కనుక.

౧౦౩౩. ఉద్యంయమీతి సవితేవ బాహూ ఉభేసిచౌ యతతే భీమ ఋఞ్జన్ ।

ఉచ్ఛుక్ర మత్కమజతే సిమస్మాన్నవా మాతృభ్యో వసనాజహాతి॥

ద॥ అగ్ని సూర్యునివలె జ్వాలను బ్రసరింపఁజేయుచు మీఁదికి లేచుచున్నది. ద్యావాభూములను భయంకరుఁడగు నగ్ని యలంకరించుచు వ్యాపారము చేయుచున్నాఁడు. సర్వపదార్థములనుండి ప్రకాశమానమయిన సారమైన రసమును (కిరణములతో) మీఁదికి లాగుచున్నాఁడు. తన తల్లులయిన వర్షోదకములనుండి క్రొత్తకాంతులను బయలు పఱచుచున్నాఁడు.

౧౦౩౪. త్వేషం రూపం కృణుత ఉత్తరం యత్సం పృఞ్చానః సదనే గోభి రద్భిః ।

కవిర్బుధ్నం పరిమ ర్మృజ్యతే ధీః సాదేవతాతా సమితి ర్బభూవ॥

దం॥ అంతరిక్షమందు సంచరించు నుదకములతోఁగూడి అందఱు జూడశక్యము కాని కాంతిని యెప్పుడు అగ్నిచేయుచున్నదో అప్పుడు దూరదర్శియు, అందఱిని బోషించుచున్నదగు నాయగ్ని అంతరిక్షమును దన తేజస్సుతోఁ గప్పుచున్నది. ఆవిస్తరించిన కాంతి మాచే స్తుతింపఁబడిన దయ్యెను.

౧౦౩౫. ఉరు తే జ్రయః పర్యేతి బుధ్నం విరోచమానం మహిషస్య ధామ ।

విశ్వేభిరగ్నే స్వయశోభి రిద్ధోదబ్ధేభిః పాయుభిః పాహ్యస్మాన్॥

దం॥ గొప్పవాఁడవగు నీ యొక్క శత్రువులదిరస్కరించునట్టి, మిగుల వెలుఁగునట్టి విస్తారముగల తేజస్సు అంతరిక్షమున వ్యాపించుచున్నది. ఓయగ్ని! ప్రజ్వలించిన వాఁడవై సమస్తమైన, యెవరికిని లొంగని, రక్షించునట్టి కాంతులతో మమ్ముఁ బాలింపుము.

౧౦౩౬. ధన్వన్ స్రోతః కృణుతే గాతుమూర్మిం శుక్రైరూర్మి భిరభి నక్షతిక్షామ్।

విశ్వాసనాని జఠరేషు ధత్తేన్త ర్నవాసు చరతి ప్రసూషు॥

దం॥ అన్తరిక్షమందు సంచరించునట్టి ఉదకమును (ఈ యగ్ని) ప్రవాహముగాఁజేయుచున్నది. స్వచ్ఛమయిన కెరటములతో భూమిఁదడపుచున్నది. తరువాత సమస్తా

స్నములను గర్భములందు ధరించుచున్నది. క్రొత్తగాఁబుట్టిన ఓషధులందు (పాకము కలిగించుటకు) సంహరించుచున్నది. (పాకము=పంట)

౧౦౩౭. ఏవానో అగ్నే సమిధా వృధానో రేవ త్పావక శ్రవసే విభాహి ।
తన్నో మిత్రో వరుణో మామహన్తా మదితిః సిన్ధుఃపృథివీ ఉతద్యౌః॥

వం॥ పవిత్రముచేయువాఁడా! అగ్నీ! సమిధలచే (అనఁగాఁగట్టెలు, నెయ్యిమొదలగు వాటిచేత) ఇట్లువృద్ధినొందుచు ధనవంతమయిన మా యన్నమునకై ప్రకాశింపుము. మాయన్నమును మిత్రుఁడు, వరుణుఁడు, అదితి, సముద్రుఁడు, భూమి, ద్యులోకము రక్షింతురుగాక.

—:-o-:—

## సూక్తము. ౯౬.

(ఋషి - కుత్సుడు; దేవత - అగ్ని; ఛందస్సు - త్రిష్టుప్.)

౧౦౩౮. సప్రత్నథా సహసా జాయమానః సద్యః కావ్యాని బళధత్తవిశ్వా ।
ఆపశ్చ మిత్రం ధిషణాచసాధ న్దేవా అగ్నిం ధారయన్ద్రవిణోదామ్॥

వం॥ బలముచేతఁ బుట్టినట్టి యీ యగ్ని పుట్టినతోడనే పురాతనునివలె ప్రజ్ఞావంతుని యొక్క సకల కార్యములను సత్యముగా ధరించెను. ఈయగ్నిని ఉదకములు మధ్యమలోక (=అంతరిక్ష) వాక్కును - (అనఁగావర్ష వాయుప్రసరించు నప్పటిధ్వని) మిత్రునిగాఁ జేసికొనుచున్నవి. (ఇచ్చట అగ్నివైద్యుతాగ్ని) ధనదాతయగు నగ్నిని దేవతలు ధరించిరి. (దేవతలు=ఋత్విజులు - గార్హపత్యాది రూపముగానిని ధరించిరని భాష్యం)

౧౦౩౯. సపూర్వయానివిదాకవ్యతా యోరిమాః ప్రజా అజయన్మనూనామ్ ।
వివస్వతా చక్షసాద్యా మపశ్చ దేవా అగ్నిం ధారయన్ద్రవిణోదామ్॥

వం॥ అన్నిటికి మొదటిది, గుణముల సూచించునదియగు మనువు యొక్క స్తుతి మంత్రముచేత స్తుతింపఁబడు నాయగ్ని మనువులయొక్క యీప్రజలను బుట్టించెను.

ఎంతట వ్యాపించిన తన తేజస్సు చేత స్వర్లోకమును, అంతరిక్షలోకమును వ్యాపించు చున్నది. ధనమునిచ్చు నగ్నిని దేవతలు ధరించిరి. (ఇచట మనువు ఆదిమానవుడు)

౧౦౮౦. తమీళత ప్రథమం యజ్ఞసాధం విశ ఆరీరాహుత మృంజసానమ్ ।

ఊర్జః పుత్రం భరతం సృప్రదానుం దేవా అగ్నిం ధారయన్ ద్రవిణోదామ్॥

తా॥ ఓ ఋత్విజులారా! అగ్ని ప్రభువుగాగల మీరును దేవతలలో ముఖ్యుడును, యాగమును సాధించువాడు, హవిస్సులన్నియు హోమము సేయువాడు స్తుతింపదగిన వాడు, అన్నమునకుం బుత్రుండు, ప్రాణములన్నిటికి కాధారభూతుడు, ఎడతెగని ధనములనిచ్చునట్టి యాయగ్నిని స్తుతింపుడు- దేవతలు ధనదాతయగు నగ్నిని ధరించిరి.

౧౦౮౧. స మాతరిశ్వా పురువారపుష్టి ర్విదద్గాతుం తనయాయ స్వర్విత్ ।

విశాం గోపా జనితా రోదస్యో ర్దేవా అగ్నిం ధారయన్ ద్రవిణోదామ్॥

తా॥ అంతరిక్షమునందున్నవాడు, అందరు మెచ్చదగిన బలము కలవాడు, స్వర్గము కలిగించువాడు, ప్రపంచము నంతను రక్షించువాడు, ద్యావాపృథివులను బుట్టించినవాడునగు నాయగ్ని మాకొమారునకు కన్మమార్గము కలుగజేయుగాక. దేవతలు ధనదాత యిత్యాది పూర్వవతు.

౧౦౮౨. నక్తోషాసా వర్ణమామేమ్యానే ధాపయేతే శిశుమేకం సమీచీ ।

ద్యావా క్షామా రుక్మో అన్తర్విభాతి దేవా అగ్నిం ధారయన్ ద్రవిణోదామ్॥

తా॥ రాత్రియుం బవలును ఒకదాని రూపము నింకొకటి బాధించుకొనుచుం గూడుచున్నవి. ఒకదాని కొడుకగు నగ్నిని పాలుత్రాగించుచున్నవి. ప్రకాశించునట్టి యాయగ్ని భూమ్యంతరిక్షములు మధ్యమునందుం బ్రకాశించుచున్నది ధనదాతయగు నగ్నిని దేవతలు ధరించిరి.

౧౦౮౩. రాయో బుధ్నః సంగమనో వసూనాం యజ్ఞస్య కేతుర్మన్మసాధనో వేః ।

అమృతత్వం రక్షమాణాస ఏనం దేవా అగ్నిం ధారయన్ ద్రవిణోదామ్॥

దం॥ ఏయగ్ని ధనమునకు మూలమును, జీవనాధార ధనములను గలిగించువాఁడు, యాగములను దెలుపువాఁడు, భక్తునియొక్క కోర్కెను దీర్పునట్టివాఁడు, అయియున్నాఁడో ధనదాతయగు నాయగ్నిని అమృతత్వము రక్షించువారయి దేవతలు ధరించిరి.

౧౦౭౭. నూచపురాచ సదనం రయీణాం జాతస్యచ జాయమానస్యచక్షామ్ ।

సతశ్చ గోపాం భవతశ్చభూరే ర్దేవా అగ్నిం ధారయ న్ద్రవిణోదామ్॥

దం॥ ఇపుడును బూర్వమును ధనములకుఁ జోటు, పుట్టినదానికిఁ, బుట్టఁబోవుదానికిని జీవనాధారమయిన వాఁడు, నిత్యములగు నాకాశాదులకు నితరవస్తువులకును రక్షకుఁడు, ధనదాతయునగు నగ్నిని దేవతలు ధరించిరి.

౧౦౭౮. ద్రవిణోదా ద్రవిణస స్తురస్య ద్రవిణోదాః సనరస్య ప్రయంసత్ ।

ద్రవిణోదా వీరవతీ మిషన్నో ద్రవిణోదా రాస తేదీర్ఘమాయుః॥

దం॥ ధనమునిచ్చు నగ్నిచరమయిన ధనమును మాకిచ్చుఁగాక. ధనమునిచ్చు నగ్ని పుత్రులతోఁ గూడిన యన్నమును మాకు నిచ్చుఁగాక. ధనమునిచ్చు నగ్ని దీర్ఘాయువు నిచ్చుఁగాక.

౧౦౭౯. ఏవానో అగ్నే సమిధా వృధానో రేవత్పావక శ్రవసేవిభాహి ।

తన్నోమిత్రో వరుణో మామహన్తా మదితిః సిన్ధుః పృథివీ ఉతద్యౌః॥

దం॥ పవిత్రముచేయు నగ్ని! సమిధలు మొదలగు వాటితో వృద్ధినొంది మాకు బహ్వన్న సమృద్ధినిమ్ము. మిత్రుఁడు మొదలగు వారందఱు మమ్ము రక్షింతురుగాక.

## సూక్తము ౯౭.

(ఋషి - కుత్సుఁడు; ఛందస్సు - గాయత్రి; దేవత - అగ్ని.)

౧౦౪౭. అప నః శోశుచ దఘమగ్నే శుశుగ్ధ్యా రయిమ్ । అప నః శోశుచ దఘమ్॥

తా॥ ఓయగ్నీ! మాపాపము మమ్ము విడిచి మాశత్రువులను బాధించుగాక. అంతటను ధనమును మాకుఁ బెరవుము. మాపాపము నశింపఁ జేయుము.

౧౦౪౮. సుక్షేత్రియా సుగాతుయా వసూయా చ యజామహే । అప నః శోశుచ దఘమ్

తా॥ మంచిక్షేత్రము (=పొలము - భార్య రెండర్థములు కలవు) సంపాదించు తలంపు, మంచిదారి కనుగొనవలెనను తలంపు, ధనము కావలయునను కోరిక కలిగి యగ్నిని బూజించుచున్నాను. ఆయగ్ని మాపాపమును నశింపఁ జేయుగాక.

౧౦౪౯. ప్ర యద్భన్దిష్ఠ ఏషాం ప్రాస్మాకాసశ్చ సూరయః । అప నః శోశుచ దఘమ్॥

తా॥ ఈస్తుతులలో నీకుత్సర్షి యేలాగు స్తుతించెనో ఆలాగు మాస్తుతికర్తలుకూడ స్తుతించుచున్నారు. ఆ యగ్ని మాపాపము తొలగించుఁగాక.

౧౦౫౦. ప్ర యత్తే అగ్నే సూరయో జాయేమహి ప్ర తే వయమ్ । అప నః శోశుచ దఘమ్॥

తా॥ ఏకారణముచేత నోయగ్నీ! నిన్ను స్తుతించువారలు పుత్రపౌత్రాభివృద్ధి కలిగియున్నారో, ఆకారణముచేతనే మేమును పుత్రపౌత్రాదులు కలిగి యుందుము గాక. మాపాపమగ్ని పోఁదోలుఁగాక.

౧౦౫౧. ప్ర యదగ్నేః సహస్వతో విశ్వతో యన్తి భానవః । అప నః శోశుచదఘమ్॥

తా॥ శత్రువులం దిరస్కరించు నగ్నియొక్క కాంతులు అన్నిచోట్లనుండి యేకారణముచేత బయలుదేరుచున్నవో అందువల్ల ఆయగ్ని మాపాపాలు పోఁగొట్టునుగాక,

౧౦౫౨. త్వం హి విశ్వతోముఖ విశ్వతః పరిభూరసి । అప నః శోశుచ దఘమ్॥

తా॥ అగ్నీ! నీవు అన్ని దిక్కుల వ్యాపించు జ్వాలలు కలవాడవు కదా! (కనుక) అన్నిదిక్కులను మమ్ము రక్షింపుము. ఆయగ్ని మాపాపము నశింపఁ జేయును.

౧౦౫౩. ద్విషోనో విశ్వతోముఖాతి నావేవ పారయ । అపనః శోశుచదఘమ్॥

ద౦॥ సర్వదిక్కులను ముఖములుకల యగ్నీ! ఓడవలె శత్రువులనుండి మమ్ము దాటించుము. ఆయగ్ని మాపాపము ఐదోలుఁగాక.

౧౦౫౪. సనః సిన్ధు మివనావ యాతి పర్షాః స్వస్తయే । అపనః శోశుచ దఘమ్॥

ద౦॥ ఓయగ్నీ! ఆ నీవు మమ్ము ఓడచేత నదిని దాటించినట్లు క్షేమముకొఱకు శత్రువులనుండి దాటించుము. ఆయగ్ని మాపాపము నశింపఁజేయుఁగాక.

---

## సూక్తము, ౯౮.

(ఋషి - కుత్సుఁడు. దేవత - అగ్ని. ఛందస్సు - త్రిష్టుప్.)

౧౦౫౫. వైశ్వానరస్య సుమతౌ స్యామ రాజాహికం భువనానామభిశ్రీః ।
ఇతో జాతో విశ్వమిదం విచష్టే వైశ్వానరో యతతే సూర్యేణ ॥

ద౦॥ జనులందఱు కోరఁదగినట్టి యగ్నియొక్క అనుగ్రహమునందుందుముగాక. ఆవైశ్వానరాగ్ని ప్రీతితో సేవింపఁబడువాఁడై సమస్తభూతములకును ప్రభువు అగుచున్నాఁడు. ఏయగ్ని యీ యరణులవల్లఁ బుట్టినవాఁడయి ఈ ప్రపంచమును చూచుచున్నాఁడో ఆయగ్ని (ప్రాతఃకాలమందు) సూర్యునితోఁ గలియుచున్నాడు.

౧౦౫౬. పృష్టోదివి పృష్టో అగ్నిః పృథివ్యాం పృష్టో విశ్వాఓషధీరావివేశ ।
వైశ్వానరః సహసా పృష్టో అగ్నిః సనో దివాసరిషః పాతు నక్తమ్॥

ద౦॥ ఈవైశ్వానరాగ్ని ద్యులోకమున (సూర్యరూపమున) నున్నాఁడు. భూమి యందు (అగ్నిరూపమున) నున్నాఁడు. అన్ని ఓషధులందుఁ గూడినవాఁడై ఆ యగ్ని (పార్థివాగ్ని) రూపమున ప్రవేశించెను. బలముచేతఁ బుట్టిన ఆయగ్ని రాత్రియందు, పగటియందు శత్రువులనుండి మమ్ముఁ గాపాడుఁగాక. (విశ్వ + నర = అంపటిప్రజ లలోనున్న).

౧౦౫౭. వైశ్వానర తవ తత్సత్య మస్త్వస్మా న్రాయో మఘవానః సచన్తామ్ ।
తన్నోమిత్రో వరుణో మామహన్తా మదితిః సిన్ధుః పృథివీ ఉతద్యౌః॥

ధం॥ ఓ వైశ్వానరాగ్నీ! నీచేత నాకర్మ సఫలమగుంగాక! ధనవంతులయిన పుత్రులుమమ్ము సేవింతురుగాక. వరుణుండు మిత్రుండు మొదలగు (ఈసూక్తమందలి) దేవతలు మమ్ము రక్షింతురుగాక.

---

## సూక్తము. ౯౯.

(ఋషి - మరీచిపుత్రుండగు కశ్యపుండు; ఛందస్సు - త్రిష్టుపు; దేవత - అగ్ని.)

౧౦౫౮. జాతవేదసే సునవామ సోమ మరాతీయతో నిదహాతి వేదః ।
సనః పర్షదతి దుర్గాణి విశ్వానావేవ సిన్ధుందురితా త్యగ్నిః॥

దం॥ అందఱి జనులచేతం దెలియంబడు నగ్నికొఱకు సోమరసమును బిండుచున్నాము. ఆయగ్ని మమ్ము శత్రువులంగా దలంచిన వారిధనమును గాల్చివేయును గాక. సమస్తములగు మాకష్టముల నాయగ్ని ఓడతో నదిని దాటించునట్లు దాటించుంగాక. అగ్నిపాపములను దాటించుంగాక.

---:-o-:---

## సూక్తము. ౧౦౦.

ఋషి - వృషాగిరుండను మహారాజుయొక్క పుత్రులు ఋజ్రాశ్వాదులు అయిదుగురు రాజర్షులు;
దేవత - ఇంద్రుండు; ఛందస్సు - త్రిష్టుప్.)

౧౦౫౯. సయోవృషా వృష్ణ్యేభిః సమోకా మహోదివః పృథివ్యాశ్చ సమ్రాట్ ।
సతీనసత్వా హవ్యో భరేషు మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

వం॥ ఏ యింద్రుఁడు (కోర్కెలు) వర్షించునో, సర్షణాది శక్తులతోఁ గూడి శ్రేష్ఠ మగు ద్యులోకమునకును భూలోకమునకును ఎవఁడగుచున్నాఁడో, ఉదకములను బుట్టించువాఁడును, యుద్ధములందు (సాయమునిమిత్తము) పిలువంబడువాఁడును, మరుత్తులతోఁ గూడుకొన్నవాఁడును అగు నాయింద్రుఁడు మాకరక్షణ కొఱకగుఁగాక.

౧౦౬౦. యస్యానాప్తః సూర్యస్యేవ యామో భరే భరే వృత్రహా శుష్మో అస్తి ।
వృషంతమః సఖిభిః స్వేభి రేవైర్మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

వం॥ ఏ యింద్రుని గమనము సూర్యగమనమువలె నెవరును బొందశక్యముగాదో తనస్నేహితులు, వేగముగలవారును అగు మరుత్తులతోఁగూడి వర్షించువాఁడును ప్రతియుద్ధమందును శత్రువులను శోషింపఁజేయుచున్నవాఁడును, ఏ యింద్రుఁడు అయ్యెనో, ఆయింద్రుఁడు మరుత్తులతోఁగూడి మాకరక్షకొఱకగుఁగాక.

౧౦౬౧. దివో న యస్య రేతసో దుఘానాః పన్థాసో యన్తి శవసా పరీతాః ।
తరద్ద్వేషాః సాసహిః పౌంస్యేభిర్మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

వం॥ ఏ యిందురుని కాంతులు పరోదకములను గలుగఁజేయుచు సూర్యకిరణముల వలెనే బలముతోఁ గూడినవై చేరశక్యములుగాక స్వర్గలోకమునుండి బయలుదేరు చున్నవో, జయింపఁబడిన శత్రువులుకలవాఁడై, పౌరుషకార్యములతో శత్రువుల నందఱిని దిరస్కరించునట్టి ఆ యింద్రుఁడు మరుత్తులతోఁగూడి యిత్యాది పూ॥

౧౦౬౨. సో అఙ్గిరోభి రఙ్గిరస్తమో భూద్వృషా వృషభిః సఖిభిః సఖా సన్ ।
ఋగ్మిభి ర్ఋగ్మీ గాతుభి ర్జ్యేష్ఠో మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

వం॥ ఆ యింద్రుఁడు వేగముగా నడచు వారికంటె నతివేగము కలవాఁడు, వర్షించు వారికంటె నెక్కువగా వర్షించువాఁడు, సామాన్య స్నేహితులందఱికంటె నెక్కువ స్నేహితుఁడు, పూజ్యులందఱిలో మిగుల పూజ్యుఁడు, స్తవనీయులందఱిలో శ్రేష్ఠుఁడు. అగుచున్నాఁడు. తక్కినది పూ॥

౧౦౬౩ స సూనుభిర్న రుద్రేభి ర్ఋభ్వా నృషాహ్యే సాసహ్వాఁ అమిత్రాన్ ।
సనీళేభిః శ్రవస్యాని తూర్వన్మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ కామాములతోఁ గూడినట్లు రుద్రపుత్రులగు మరుత్తులతోఁగూడి గొప్పవాఁడయిన యాయింద్రుఁడు యుద్ధములందు శత్రువులను దిరస్కరించెను.. సమానస్థానముగల వాయువులతోఁగూడి వర్షోదకములను మేఘములనుండి గల్గించుచున్న యింద్రుఁడు ఇత్యాది పూ॥

౧౦౬౪. సమన్యుమీః సమదనస్య కర్తాస్మాకేభి ర్నృభిః సూర్యం సనత్ ।

అస్మిన్న హన్త్సత్పతిః పురుహూతో మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ ఆ యింద్రుఁడు శాత్రవులఁ జంపువాఁడు, యుద్ధముచు జేయువాఁడు, మాపురుషులతోఁగూడి మాకు సూర్యకాంతిని జూపుఁగాక. సత్పురుషులఁ బాలించువాఁడు, పలువురచేఁ బిలువఁబడువాఁడు నగు నాయింద్రుఁడు ఈదినమందు మరుత్తులతోఁ గూడినవాఁడై - ఇత్యాది పూ॥

౧౦౬౫. తమూతయో రణయఞ్ఛూరసాతౌ తం క్షేమస్య క్షితయః కృణ్వత త్రామ్ ।

సవిశ్వస్య కరుణస్యేశ ఏకో మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ యుద్ధమందు వాయువులా యింద్రుని యుద్ధము చేయుమని ప్రోత్సహించుచున్నారు. మనుష్యులు ధనమును రక్షించువానింగాఁ జేయుచున్నారు. సమస్త ఇష్టముఫలము నిచ్చు కర్మకు నొక్కఁడే యధిపతి. అట్టి యింద్రుఁడు మరుత్తులతోఁ గూడి యిత్యాది. పూర్వవతు.

౧౦౬౬. తమప్సన్త శవస ఉత్సవేషు నరో నరమవసే తంధనాయ ।

సోఅన్ధే చిత్తమసి జ్యోతిర్విద న్మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ బలసాధ్యములయిన యుత్సవములందు అనఁగా యుద్ధాలలో రక్షణ కొఱకు జయశీలుఁడగు నాయింద్రుని స్తుతికర్తలు ధనము కొఱకును ఆశ్రయించుచున్నారు. ఆ యింద్రుఁడు ఎంతనల్ల జీఁకటిని జేయుయుద్ధమందు (అనగా మనస్సునకుఁ దోఁచని) విజయప్రకాశమును బొందువాఁడు నగు నా యింద్రుఁడు మరుత్తులతోఁ గూడి యిత్యాది.

౧౦౬౭. ససవ్యేన యమతి వ్రాధతశ్చి త్సదక్షిణే సంగృభీతా కృతాని।

సకీరిణా చిత్సనితా ధనాని మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ ఆయింద్రుఁడు గొప్పబాధపెట్టు శత్రువులనుగూడ ఎడమచేతితోఁ జంపుచు న్నాడు యజమానులిచ్చిన హవిస్సులను (కుడి) చేతితో నందుకొను చున్నాఁడు. ఆయింద్రుఁడు స్తుతికర్తలచే స్తుతింపఁబడి ధనముల నిచ్చును. మరుత్తులతోఁగూడి యిత్యాది పూ॥

౧౦౬౮. సగ్రామేభిః సనితా సరథేభి ర్విదే విశ్వాభిః కృష్టిభి ర్న్వస్య।

సపౌంస్యేభి రభిభూ రశస్తీ ర్మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ ఆయింద్రుఁడు మరుత్తులతోఁ గలిసి యిష్టము నిచ్చువాఁడగుచున్నాఁడు. అతఁడు సమస్తరథములతోను ప్రజలతోను ఈనాఁడు తెలియఁబడుచున్నాఁడు. తన బలముచేత శత్రువులను తిరస్కరించుచున్నాఁడు. ఆ యింద్రుఁడు మరుత్తులతో నిత్యాది పూ॥

౧౦౬౯. సజామిభి ర్యత్సమజాతి మీళ్హే ஽జామిభిర్వా పురుహూతఏవైః।

అపాం తోకస్య తనయస్య జేషే మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ పలువురిచేతఁ బిలువఁబడునట్టి యింద్రుఁడు మరుత్తులతోఁగూడి బంధువుల తోను, బంధువులు కానివారితోను యుద్ధమునకు సిద్ధపడుచున్నాఁడు. తన్నాశ్రయించిన ఉభయవిధులయిన (బంధు - అబంధు అనితా) మనుష్యులయొక్క పుత్రపౌత్రుల జయముకొఱకు ఆ యింద్రుఁడగుచున్నాఁడు. ఆయింద్రుఁడు మరుత్తులతో నిత్యాది పూ॥

౧౦౭౦. సవజ్రభృ ద్దస్యుహా భీమ ఉగ్రః సహస్రచేతాః శతనీథ ఋభ్వా॥

చమ్రీషోన శవసా పాఞ్చజన్యో మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ వజ్రాయుధము ధరించినట్టి, దస్యులను జంపునట్టి (దస్యు = దొంగ. రాక్షసులు) భయంకరుఁడయి సర్వము నెఱింగినట్టి, పలువురచేత స్తుతింపఁబడుచు గొప్ప

వాఁడగునట్టి, చమసలోనున్న సోమరసమువలెను, బలముతో నయిదుజాతుల మనుష్యులను పాలించునట్టి ఆయింద్రుఁడు మరుత్తులతోఁ గలిసి యిత్యాది పూ॥

౧౦౨౧. తస్యవజ్రః క్రన్దతి స్మత్స్వర్షా దివోన త్వేషోరవథః శిమీవాన్ ।
తంసచన్తే సనయస్తం ధనాని మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ ఆ యింద్రుని వజ్రాయుధము గట్టిగా శత్రువునేడ్పించును. ఏయింద్రుఁడు వర్షము కురిపించువాఁడు, సూర్యునివలెఁ బ్రకాశించువాఁడు, ధ్వనులు చేయువాడు ఉరుములని తా॥) కార్యములు చేయువాఁడు నగునో యాయింద్రుని దానములాశ్రయించుచున్నవి. (అనఁగా నతడనేక దానములిచ్చునని తా) ధనములతనినే యాశ్రయించుచున్నవి. ఆ యింద్రుఁడు మరుత్తులతో నిత్యాది పూ॥

౧౦౨౨. యస్యాజస్రం శవసా మానముక్థం పరిభుజద్రోదసీ విశ్వతః సీమ్ ।
సపారిషత్క్రతుభి ర్మన్దసానో మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ॥

దం॥ ఏ యింద్రునియొక్క స్తుతింపఁదగిన బలముచేతఁగల్గిన ఉత్సాహము ద్యులోక భూలోకములంతటను ఎల్లపుడును పరిపాలించుచున్నదో ఆ యింద్రుఁడు యజ్ఞములచేత సంతసించు మమ్ముఁ బాపమునుండి తరింపఁజేయుఁగాక. ఆ యింద్రుఁడు మరుత్తులతో నిత్యాది.

౧౦౨౩. నయస్య దేవా దేవతా నమర్తా ఆపశ్చన శవసో అన్తమాపుః ।
సప్రరిక్వా త్వక్షసాక్ష్మో దివశ్చ మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ।

దం॥ దేవతారూపముగల యేయింద్రుని బలముయొక్క అంతమును దేవతలెవరును బొందలేరు. మనుష్యులును ఉదకములును బొందలేవు. ఆయింద్రుఁడు బలముచేత ద్యులోక భూలోకములకు వృద్ధికలిగించుచున్నాఁడు. ఆ యింద్రుఁడు మరుత్తులతో నిత్యాది. పూ॥

౧౦౨౪. రోహిచ్ఛ్యావా సుమదంశు ర్లలామీర్ద్యుక్షా రాయ ఋజ్రాశ్వస్య ।
వృషణ్వన్తంబిభ్రతీ ధూర్షు రథమ్మన్ద్రా చికేతనాహుషీషు విక్షు॥

దం॥ ఎఱ్ఱనివి, నల్లనివియు, పొడవగు నవయవములుగలవియు, అలంకారములు కల వియు, ద్యులోకమునందుండునవియు, ఋజ్రాశ్వుఁడను రాజర్షికి ధనమిచ్చునట్టి బలుసులు చేరినరథమందు గాడికిఁబూన్పఁబడి మోయుచుండెడియునగు గుఱ్ఱముల పంక్తి సంభేరమై సైనికులందును మనుష్యులందుఁ గనఁబడుచున్నవి.

౧౦౭౫. ఏతత్యత్త ఇన్ద్ర వృష్ణఉక్థం వార్షాగిరా అభిగృణన్తి రాధః ।

ఋజ్రాశ్వః ప్రష్టిభి రమ్బరీషః సహదేవో భయమానః సురాధాః॥

దం॥ ఇంద్రా! (కోరికలు)వర్షము కురిపించునట్టి నీయొక్క ఆస్తోత్రమును సంతోష హేతువునుగా; వృషాగిరుఁడను రాజుయొక్క కొడుకులగు, అంబరీషుఁడు, సహదేవుఁడు, భయమానుఁడు, సురాధుఁడు అనెడి తన ప్రకృష్ణ (నల్గురు) రాజపుత్రులను ఋజ్రా శ్వుఁడనువాఁడును వర్ణించుచున్నారు.

౧౦౭౬. దస్యూఞ్ఛిమ్యూంశ్చ పురుహూత ఏవైర్హత్వా పృథివ్యాం శర్వానిబర్హీత్ ।

సనత్క్షేత్రం సఖిభిః శ్విత్న్యేభిః సనత్సూర్యం సనదపఃసువజ్రః॥

దం॥ ఇంద్రుఁడు మరుద్గణములతోఁగూడి భూమియందున్న శత్రువులను, రాక్షసు లను, వజ్రాయుధముతోఁ గొట్టి చంపెను. అలంకారములచేతఁ బ్రకాశించు దేహ ములుకల మిత్రులతో (అనఁగా వాయువులతో) గూడ శత్రుసంబంధమగు భూమి ననుభవించెను. సూర్యునాశ్రయించెను. ఉదకములను గూడ నింద్రుఁడు వజ్రాయు ధము ధరించి యాశ్రయించెను. (సర్వత్రా యింద్రుఁడున్నాఁడని తా॥)

౧౦౭౭. విశ్వాహేన్ద్రో అధివక్తానో అస్త్వపరిహ్వృతాః సనుయామ వాజమ్ ।

తన్నోమిత్రో వరుణోమామహన్తా మదితిః సింధుఃపృథివీ ఉతద్యౌః॥

దం॥ ఎల్లకాలముండునట్టి యింద్రుఁడు మాయందుఁ బక్షపాతవచనములను బల్కు గాక. మేమును కుటిలత్వములేక హవిస్సును సంపాదింతుము. మాచే నివ్వఁబడిన ఆ హవీరూపాన్నమును మిత్రుఁడు వరుణుఁడు మొదలగు దేవతలు రక్షింతురుగాక.

## సూక్తము. ౧౦౧.

(ఋషి ఆంగిరసపుత్రుఁడగు సవ్యుఁడు, దేవత - ఇంద్రుఁడు, ఛందస్సు - ౧ - ౭ - జగతి,
౮ - ౧౧ త్రిష్టుప్).

౧౦౭౮. ప్రమన్దినే పితుమదర్చతా వచో యః కృష్ణగర్భా నిరహన్నృజిశ్వనా ।

అవస్యవో వృషణం వజ్రదక్షిణం మరుత్వన్తం సఖ్యాయ హవామహే॥

తా॥ ఓ ఋత్విజులారా! స్తవనీయుఁడైన యింద్రుని కొఱకు హవీరూపమయిన యన్నముతోఁ గూడిన స్తుతివాక్యములను గట్టిగాఁ బలింపుఁడు. ఏయింద్రుఁడు ఋజిశ్వని (రాజు) తోఁగూడి కృష్ణుఁడను రాక్షసుని, గర్భిణులైయున్న అతనిభార్యలను సంహరించెనో (కోర్కెల) వర్షము కురిపించునట్టి, వజ్రాయుధము కుడిచేతిలోఁ గలట్టి, మరుత్తుల సహాయముగలట్టి యింద్రుని రక్షణగోరుచున్న మేము సఖ్యముకొఱకుఁ బిలుచుచున్నాము.

౧౦౭౯. యో వ్యంసం జాహృషాణేన మన్యునా యః శమ్బరం

యో అహన్పిప్రుమవ్రతమ్ ।

ఇన్ద్రో యః శుష్ణమశుషం న్యావృణఙ్మరుత్వన్తం సఖ్యాయ హవామహే॥

తా॥ ఏ యింద్రుఁడు వృద్ధినొందుచున్న కోపముతో బుజములు తెగిన వృత్రాసురుని, శంబరుని, యాగాది కర్మ విరోధియగు పిప్రుని సంహరించెనో, శుష్ణాసురునెవఁడు మొదలంట నశింపఁజేసెనో ఆ మరుత్తులతోఁ గూడిన యింద్రుని సఖ్యమునకుఁ బిలుచుచున్నాము.

౧౦౮౦. యస్య ద్యావా పృథివీ పౌంస్యం మహద్యస్య వ్రతే వరుణో యస్య సూర్యః ।

యస్యేన్ద్రస్య సిన్ధవః సశ్చతి వ్రతం మరుత్వన్తం సఖ్యాయ హవామహే॥

తా॥ ఏ యింద్రుని గొప్పబలము ద్యులోక భూలోకములను అనుసరించుచున్నదో యేయింద్రు నాజ్ఞయందు వరుణుఁడున్నాఁడో, సూర్యుఁడుకూడ నేయింద్రుని ఆజ్ఞలోనున్నాఁడో, యేయింద్రునాజ్ఞను నదులు అనుసరించుచున్నవో యాయింద్రుని మరుత్తులతోఁ గూడిన యిత్యాది పూర్వవతు.

౧౦౮౧. యోఅశ్వానాం యోగవాం గోపతిర్వశీయ ఆరితః కర్మణికర్మణిస్థిరః ।
వీళోశ్చిదిన్ద్రోయోఅసున్వతో వధోమరుత్వన్తంసఖ్యాయ హవామహే॥

దం॥ ఏ యింద్రుడశ్వములకును, గోవులకును, (కామధేనువులకును) పతియయి యున్నాఁడో యెవఁడు స్వతంత్రుఁడై సర్వకార్యములలోను స్థిరుఁడై పిలువఁబడు చున్నాఁడో, యేయింద్రుడు యాగవిరోధులగు శత్రువులను జంపునో - శేషము పూర్వవతు.

౧౦౮౨. యోవిశ్వస్య జగతః ప్రాణతస్పతిర్యో బ్రహ్మణే ప్రథమోగా అవిన్దత్ ।
ఇన్ద్రోయోదస్యూరధరాఅవాతిరన్మరుత్వన్తం సఖ్యాయహవామహే॥

దం॥ బ్రతికియున్న సమస్తజగత్తునకును ఏ యింద్రుఁడధిపతియో, యేయింద్రుఁడు అంగిరసులకంటె ముందుగానే గోవులను (పణులపహరించిన వాటిని) పట్టుకొన్నాఁడో, దస్యులనే యింద్రుడు క్రిందఁ బడవేసి చంపెనో, మరుత్తులతోఁ గూడిన యాయింద్రుని, శేషము సమానము.

౧౦౮౩. యః శూరేభిర్హవ్యో యశ్చభీరుభిర్యోధావద్భిర్హూయతే యశ్చజిగ్యుభిః ।
ఇన్ద్రంయంవిశ్వాభువనాభి సన్దధుర్మరుత్వన్తం సఖ్యాయహవామహే॥

దం॥ ఏ యింద్రుఁడు వీరులచేతఁ బిలువంబడువాఁడో, యే యింద్రుఁడు భయపడిన వారిచేతఁ బిలువఁబడునో, పరువెత్తి పాఱిపోవువారిచేతనే యింద్రుఁడు పిలువఁబడునో యెవఁడు జయించినవారిచేతను బిలువబడునో (స్నేహమునకు) ఏయింద్రుని సమస్త భూతములు తమకార్యములందు ముందుంచుకొన్నవో మరుత్తులతోఁ గూడిన ఆ యింద్రుని. తక్కినది పూ॥

౧౦౮౪. రుద్రాణామేతి ప్రదిశా విచక్షణోరుద్రేభిర్యోషా తనుతే పృథుజ్రయః ।
ఇన్ద్రం మనీషా అభ్యర్చతి శ్రుతం మరుత్వన్తం సఖ్యాయ హవామహే ।

దం॥ వెలుఁగుచున్న యింద్రుడు రుద్రపుత్రులగు మరుత్తుల ఆకర్షణతో నంతరిక్షమున నడచుచున్నాడు. రుద్రపుత్రులగు మరుత్తులతో మధ్యమవాక్కు-(ఆకాశవాణి)

మిక్కిలి వేగమును గలిగించుచున్నది. ప్రఖ్యాతుఁడగు నింద్రుని స్తుతివాక్కు స్తుతించుచున్నది. మరుత్తులతోఁ గూడిన ఇత్యాది పూ॥

౧౦౫౫. యద్వాసి మరుత్వః పరమే సధస్థే యద్వావమే వృజనే మాదయాసే।
అత ఆయాహ్యధ్వరన్నో అచ్ఛాత్వాయాహవిశ్చకృమా సత్యరాధః॥

ద॥ మరుత్తులతోఁ గూడిన యింద్రా! ఉత్కృష్ట స్థానమందుఁ దృప్తుఁడవై యున్నావా? పురాతన గృహమందే తృప్తుడవై యున్నావా? యీరెండు చోట్ల నుండి మాయాగమున కభిముఖముగా రమ్ము. శాశ్వతధనముగల యోయింద్రా! నిన్ను గోరి మేము హవిస్సును జేసియున్నాము.

౧౦౫౬. త్వాయేన్ద్ర సోమంసుషుమాసుదక్ష త్వాయాహవిశ్చకృమాబ్రహ్మవాహః।
అధా నియుత్వః సగణో మరుద్భి రస్మిన్యజ్ఞే బర్హిషి మాదయస్వ॥

ద॥ ఓ బలశాలీ! యింద్రా! నిన్ను గోరి సోమరసమును బిండి సిద్ధపఱచితిమి. స్తోత్రములమీఁద స్వారిచేసి వచ్చువాఁడా! నిన్నుఁగోరి హవిస్సు లమర్చినాము. (ఆ హవనీయాగ్నిలోఁ బురోడాశము తయారు చేసితిమని తా.) అనేకములు గుఱ్ఱములు కలవాఁడా! మరుత్తులతోను, ఇతర దేవగణములతోను గలిసి యీ యజ్ఞమందు గూర్చొని తృప్తినొందుము. (సోమపానముచేసి మదింపుమని తా.)

౧౦౫౭. మాదయస్వ హరిభిర్యేత ఇన్ద్ర విష్యస్వ శిప్రే విసృజస్వ ధేనే।
ఆత్వాసుశిప్ర హరయో వహన్తూ శన్హవ్యాని ప్రతినోజుషస్వ॥

ద॥ ఇంద్రుడా! గుఱ్ఱములతోఁ దృప్తినొందుము. ఏ గుఱ్ఱాలు నీ స్వభావముగలవో (అనఁగాఁ ద్రావఁదలఁచియున్న వనితా) దవుడలను విప్పుము. జిహ్వాను ఉపజిహ్వాను దెఱువుము. (నాల్కదగ్గఱ చిన్ననాల్క అంగుడున నుండునది ఉపజిహ్వ. అదికూడ త్రాగుటకు సాధనమని తా.) మంచితోరగలవాఁడా! నిన్ను గుఱ్ఱాలు దెచ్చుఁగాక. నీవును మామీఁద మనసుంచి మాహవిస్సులను గ్రహింపుము.

౧౦౮౮. మరుత్వ̍స్తోత్రస్య వృజనస్య గోపా వయమిన్ద్రేణ సనుయామవాజమ్ ।

తన్నో̍మిత్రో వరుణో మామహన్తా మదితిః సిన్ధుః పృథివీ ఉతద్యౌః॥

దం॥ మరుత్తులతోఁ గలిసి స్తుతింపఁబడునట్టి, శత్రువుల నశింపఁజేయునట్టి యింద్రు నియొక్క రక్షణకల మేము ఇంద్రునిచేత నన్నమును బొందెదము. మాకాయన్న మును మిత్రాది దేవతలు రక్షింతురుగాక.

---

## సూక్తము ౧౦౨.

(ఋషి - కుత్సుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు ౧ - ౧౦ జగతీ; ౧౧ త్రిష్టుప్.)

౧౦౮౯. ఇమాం తే ధియం ప్రభ̍రే మహో̍మహీ మస్యస్తోత్రే ధిషణా̍యత్తఆనజే ।

తముత్సవే̍చ ప్రసవే̍చ సాసహిమిన్ద్రం దే వాసః శవసామదన్ననుః॥

దం॥ ఓ యింద్రుఁడా! శ్రేష్ఠుఁడవయిన నీయొక్క బుద్ధి యీ నాయొక్క స్తోత్ర మందు ఏకారణముచేత నంటియుండెనో ఆకారణమువల్ల నీగొప్పదయిన యీస్తుతిని చేయుచున్నాను. శత్రువులం దిరస్కరించు నాయింద్రుని ఋత్విజులు స్తుతిబలముతో వృద్ధికొఱకు, సంతానము కొఱకు క్రమముగాఁ బ్రార్థించిరి.

౧౦౯౦. అస్యశ్రవో̍ నద్యః సప్తబిభ్రతిద్యావాక్షామా పృథివీ దర్శతంవపుః ।

అస్మే సూర్యా చన్ద్రమసా భిచక్షే శ్రద్ధేక మిన్ద్ర చరతో̍ వితర్తురమ్॥

దం॥ ఈ యింద్రుని కీర్తిని ఏడు నదులు భరించుచున్నవి. ద్యులోక భూలోకములు ఆకాశము కూడను ఈ (సూర్యరూప) మైనయింద్రుని చూడఁదగిన రూపమును భరించుచున్నవి. ఇంద్రుఁడా! మాకుఁదెలియఁబడుటకు, ఇది యీవస్తువనిచూచుటకు సూర్యచంద్రులు ఒకరితరువాత నొకరు వచ్చుచున్నారు.

౧౦౯౧. తంస్మా రథంమఘవన్ప్రావసాతయే జైత్రంయంతే అనుమదామ సఙ్గమే ।

ఆజాన ఇన్ద్ర మనసా పురుష్టుత త్వాయద్భ్యో మఘవన్ఛర్మ యచ్ఛనః॥

దం॥ ఓ యింద్రా! జయశీలమగు నే రథమును శత్రువులందఱు కూడినయుద్ధమందు మేముస్తుతించుచున్నామో, అనేకుల చేత స్తుతింపఁబడు నింద్రా! మాధనలాభము కొఱకు ఆరథమునే ప్రేరేపింపుము. మఱియు నిన్ను గోరుచున్న మాకు సుఖము నిమ్ము.

౧౧౯౨. వయంజయేమత్వయా యుజావృత మస్మాక మంశముదవాభరేభరే।

అస్మభ్య మిన్ద్ర వరివః సుగంకృధి ప్రశత్రూణాం మఘువన్వృష్ణ్యారుజ॥

దం॥ ఇంద్రుఁడా! మాతోఁ గూడియున్న నీతోఁగలిసిన శత్రువును మేము జయింతుము. ప్రతియుద్ధమందును మాభాగమును (శత్రుబాధలేకుండ) రక్షింపుము. ఇంద్రా! ధనము సులభముగా మాకు లభించునట్టి దానిగాఁ జేయుము. ఇంద్రా! శత్రువుల శక్తిని నశింపఁ జేయుము.

౧౧౯౩. నానాహిత్వా హవమానా జనా ఇమే ధనానాం ధర్త వసా విపన్యవః।

అస్మాకంస్మా రథమాతిష్ఠ సాతయే జైత్రంహీన్ద్ర నిభృతం మనస్తవ॥

దం॥ ధనములను ధరించునట్టి యింద్రా! (ధనములిచ్చునట్టి అనికాని) రక్షణ నిమిత్తము నిన్ను బిలుచుచున్న స్తుతికర్తలగు జనులనేకులుకదా! (వారిలో) మాకు ధనమిచ్చుటకు రథమెక్కుము. ఇంద్రుఁడా! నీయొక్క జయశీలమగు మనస్సు నిశ్చలముగా నున్నదికదా!

౧౧౯౪. గోజితాబాహూ అమితక్రతుః సిమఃకర్మన్కర్మ న్ఛతమూతిః ఖజఙ్కరః।

అకల్ప ఇన్ద్రః ప్రతిమాన మోజసాథాజనా విహ్వయన్తే సిషాసవః॥

దం॥ ఇంద్రా! నీచేతులు గోవులను జయించినవి. (పణులపహరించిన వాటినిదెచ్చినాఁడని తా.) నీవు విశేషజ్ఞానము కలవాఁడవు. శత్రుహన్తవు. ప్రతి కర్మయందును అనేక రక్షణలు కలిగియున్నావు. యుద్ధముచేయువాఁడవు. సాటిలేనివాఁడవు బలముచేత సర్వప్రాణులకు నుపమానభూతుఁడవు. (అనగా "ఇంద్రుఁడంత బలవంతుఁడు" ని వా...) కనుక ధనము కోరిన జనులు పలువిధముల నిన్ను ప్రార్థింతురు.

౧౦౯౫. ఉత్తే శతాన్మఘవన్నుచ్చ భూయస ఉత్సహస్రాద్రిరిచే కృష్టిషు శ్రవః।

అమాత్రంత్వాధిషణా తిత్విషే మహ్యధా వృత్రాణి జిఘ్నసే పురన్దర॥

దం॥ ఓ యింద్రా! మనుష్యులందు (నీవిచ్చిన) అన్నము అనేకముగాఁ బెఱుగు చున్నది ఇంతా అంతా కాదు. అమితముగా. నిన్ను నాస్తుతి మెఱుఁగు పెట్టుచున్నది. శత్రుపట్టణములను బ్రద్దలుసేయువాఁడా! స్తుతించిన తరువాత మాశత్రువులను హింసించుచున్నావు.

౧౦౯౬. త్రివిష్టిధాతు ప్రతిమానమోజస స్తిస్రో భూమీర్నృపతే త్రీణిరోచనా।

అతీదం విశ్వం భువనం వవక్షిథా శత్రు రిన్ద్ర జనుషా సనాదసి॥

దం॥ జనులకుఁ బతివైన ఇంద్రా! ఎందువల్ల నీవు చిరకాలమునుండి జన్మమొదలు శత్రువులు లేనివాఁడవు అగుచున్నావో. అందుచే సకల ప్రాణుల బలములకును ముప్పిరిత్రాళ్ల వలె గట్టి శరీరము గలవాఁడవయి మూఁడు లోకములను మూఁడు తేజస్సులను ధరించుచున్నావు. ఈ ప్రపంచ మంతటిని ధరింపఁజూచుచున్నావు.

౧౦౯౭. త్వాందేవేషు ప్రథమం హవామహే త్వంబ భూథ పృతనాసు సాసహిః।

సేమన్నః కారు ముపమన్యు ముద్భిద మిన్ద్రః కృణోతు ప్రసవే రథం పురః

దం॥ ఓ యింద్రుడా! దేవతలలో శ్రేష్ఠుఁడవగు నిన్ను బిలుచుచున్నాము. యుద్ధములందు నీవు శత్రువులం దిరస్కరించువాఁడవు కాగలవు. ఇంద్రా! స్తుతికర్త యు, సర్వజ్ఞుఁడు, శత్రువుల జయించువాఁడు నగు పుత్రుని గలిగింపుము. యుద్ధము తటస్థించినపుడు నీరథమును ముందు నడుచుదానిఁగాఁ జేయుము.

౧౦౯౮. త్వంజిగేథ నధనా రురోధి థార్భేష్వాజా మఘవ న్మహత్సుచ।

త్వాముగ్ర మవసే సంశిశీమ స్యథాన ఇన్ద్ర హవనేషు చోదయ॥

దం॥ ఇంద్రుడా! నీవు శత్రువులజయించుచున్నావు, శత్రువుల నుండి హరించిన ధనములను స్తుతికర్తల కిత్తువు. ధనవంతుఁడా! గొప్పవైనను కొద్దివి యైనను

యుద్ధములలో మారక్షకొఱకు ఉగ్రుడవయిన నిన్ను పురికొల్పుచున్నాము. తరువాత నీవు యుద్ధములందుఁ బిలువఁగానే రథము తోలుకొని రమ్ము.

౧౧౯౯. విశ్వాహేన్ద్రో అధివక్తా నో అస్త్వపరిహ్వృతాః సనుయామ వాజమ్।

తన్నో మిత్రో వరుణో మామహన్తామదితిః సిన్ధుః పృథివీ ఉత ద్యౌః॥

దం॥ అన్నిదినములందు నోయింద్రా! మాపక్షముగా మాట్లాడువాఁడవు కమ్ము. కపటములేనివారమై మేము అన్నమును బొందుచున్నాము. ఆయన్నమును మిత్రుఁడు మొదలగు దేవతలు రక్షింతురుగాక

—:-౦-:—

## సూక్తము ౧౦౩.

(ఋషి - కుత్సుఁడు; దేవత - ఇంద్రుఁడు; ఛందస్సు - త్రిష్టుప్.)

౧౨౦౦. తత్త ఇన్ద్రియం పరమం పరాచైరధారయన్త కవయః పురేదమ్।

క్షమేదమన్యద్దివ్యన్యదస్య సమీ పృచ్యతే సమనేవ కేతుః॥

దం॥ ఇంద్రా! నీయొక్క ప్రసిద్ధమై ఉత్కృష్టమయిన యీ బలమును బూర్వము కవులు, స్తుతికర్తలు ప్రత్యక్షముగా ధరించిరి. ఈ నీయొక్క తేజస్సు (అగ్నియనితా) భూమియందుఁ గలదు. మఱియొక (సూర్యరూప) తేజస్సు అంతరిక్షమందుఁగలదు. ఈ రెండువిధములగు తేజస్సులు యుద్ధమునందు ఎదురైన రెండుజండాలవలెను ఒకదానితో నొకటి ఒరయుచున్నది.

౧౨౦౧. సధారయత్పృథివీం పప్రథచ్చ వజ్రేణ హత్వా నిరపః ససర్జ।

అహన్నహిమభినద్రౌహిణం వ్యహన్వ్యంసం మఘవా శచీభిః॥

దం॥ ఆయింద్రుఁడు భూమిని బోషించెను; తరువాత విస్తరింపఁజేసెను. మఱియు వజ్రముతో (వృత్రాదులను) చంపి ఉదకములను గురిపించెను. మేఘమును గొట్టెను. రౌహిణుఁడను రాక్షసుని భేదించెను. ఇంద్రుఁడు తనకర్మలచే వృత్రాసురుని బుజములు తెగినవానినిగాఁ గొట్టెను.

౧౧౦౨. సజాతూభర్మా శ్రద్దధాన ఓజః పురోవిభిన్దన్న చరద్విదాసీః ।

విద్వాన్వజ్రిన్దస్యవే హేతి మస్యార్యంసహో వర్ధయాద్యుమ్న మిన్ద్ర॥

ద॥ వజ్రమాయుధముగాఁగలట్టి, బలముచే జేయఁదగిన కార్యము చేయ సమకట్టి నట్టి, యా యింద్రుఁడు శత్రుపట్టణములను బ్రద్దలుసేయుచు సంచరించెను. వజ్రాయుధముగల యింద్రా! స్తుతినిదెలిసినవాఁడవై నీవు స్తుతికర్తల శత్రువులమీఁద నాయుధమును విసరుము. స్తుతికర్తల బలమును వృద్ధినొందించుము. ధనమునుగూడ వృద్ధినొందింపుము (ఆర్య=స్తుతికర్తయని భాష్యం)

౧౧౦౩. తదూచుషేమానుషేమా యుగాని కీర్తేన్యం మఘవానామబిభ్రత్ ।

ఉపప్రయందస్యు హత్యాయ వజ్రీ యద్ధసూనుః శ్రవసే నామదధే॥

ఓం॥ శత్రులవంగఁదీయునట్టి, యింద్రుని బలమును స్తుతించుయజమానునకు స్తుతింపఁదగిన బలమునుధరించు నింద్రా! మనుష్యసంబంధములైన యీ కనఁబడుచున్న యుగములను (కృతత్రేతాదులను) ఇచ్చుచున్నావు. (ఇంద్రుఁడే సూర్యరూపమున నున్నందున కాలకర్తగాఁ జెప్పఁబడె) శత్రునాశముకొరకై యింటినుండి బయలుదేరిన వజ్రాయుధధారియు, శత్రువుల ప్రేరించువాఁడునగు నింద్రుఁడు శత్రువును లోఁబఱచుకొను బలమును నిట్టికీర్తికొఱకు ధరించెనుగాదా!

౧౧౦౪. భూరికర్మణే వృషభాయ వృష్ణే సత్యశుష్మాయ సునవామ సోమమ్ ।

య ఆదృత్యా పరిపన్థీవ శూరో యజ్వనో విభజన్నేతి వేదః॥

దం॥ శూరుఁడయిన యే యింద్రుఁడు ఆదరించి యాగము చేయనివానియొక్క ధనమును దొంగవలె నపహరించుచు (ఆ ధనమును యజ్ఞము సేయువారికిచ్చుటకు) వచ్చుచున్నాఁడో, అనేక కార్యములుచేయునట్టి, శ్రేష్ఠుఁడగునట్టి, వర్షము గురిపించునట్టి, నిబ్బరమయిన బలముకలట్టి, యాయింద్రుని కొఱకు సోమమును పిండుచున్నాము.

౧౧౦౫. తదిన్ద్ర ప్రేవవీర్యం చకర్థ యత్ససన్తం వజ్రేణా బోధయోహిమ్ ।

అను త్వా పత్నీర్హృషితం వయశ్చ విశ్వే దేవాసో అమదన్ననుత్వా॥

వ॥ మదోన్మత్తుడై నిదురించు వృత్రుని వజ్రాయుధముతో ఏ వీర్యముతో మేల్కొల్పితివో (అందుచేత) సంతోషము కలిగియున్న నిన్నుద్దేశించి దేవతల భార్యలు, వాయువులును, సమస్త యితర దేవతలును సంతోషించిరో ఓ యింద్రా! ఆవీర్యమును నీవు ప్రకటించినావు.

౧౧౨౬. శుష్ణం పిప్రుం కుయవం వృత్ర మిన్ద్ర యదావధీర్వి పురశ్శమ్బరస్య ।

తన్నో మిత్రో వరుణో మామహన్తా మదితిస్సిన్ధుః పృథివీ ఉతద్యౌః॥

వ॥ ఓ యింద్రా! నీవు ఎప్పుడు శుష్ణుని, పిప్రుని, కుయవుని, వృత్రుని (యీనల్గురు రాక్షసులు) వధించితివో అప్పుడే శంబరుని కోటలను బ్రద్దలుకొట్టితివి. ఈ మా ప్రార్థనను మిత్రుడు మొదలగు దేవతలు రక్షింతురుగాక.

---

సూ క్త ము. ౧౦౪.

(ఋషి - కుత్సుఁడు ; దేవత - ఇంద్రుఁడు , ఛందస్సు - త్రిష్టుప్.)

౧౧౨౭. యోనిష్ట ఇన్ద్ర నిషదే అకారి తమానిషీద స్వానోనార్వా ।

విముచ్యా వయోవసాయాశ్వాన్ దోషా వస్తోర్వహీయసః ప్రపిత్వే॥ ౧॥

వ॥ ఇంద్రా! నీవు కూర్చుండుటకు స్థానము (వేదిక) ఏర్పాటుచేయబడినది. సకిలించు గుఱ్ఱమువలె కళ్లెములను విడిచి యజ్ఞసమయము వచ్చినపుడు పగటియందుఁగాని రాత్రియందుఁగాని నీరథము నీడ్చునట్టి గుఱ్ఱాలను వదలిపెట్టి ఆవేదిక దగ్గఱఁ జేరి కూర్చుండుము.

౧౧౨౮. ఓ త్యేనర ఇన్ద్ర మూతయే గుర్నూచిత్తాన్త్సద్యో అధ్వనో జగమ్యాత్ ।

దేవాసో మన్యుం దాసస్య శ్చమ్నం తేన ఆవక్షన్త్సువితాయ వర్ణమ్॥ ౨॥

వ॥ ప్రసిద్ధులైన యజమానులు రక్షణకొఱకు నింద్రుని పిలుచుచు వచ్చుచున్నారు. ఆ యింద్రుఁడు వారిని శీఘ్రముగా వెంటనే (కర్మ) మార్గములను బొందించు

గాక. యాగము పాడుచేయువాని క్రోధమును సర్వదేవతలును నశింపఁజేతురుగాక. ఆ దేవతలు మాయజ్ఞము చక్కఁగా జరుగుటకై యా యింద్రుని దీసికొని వత్తురుగాక.

౧౧౦౯. అవత్మనా భరతే కేతవేదా అవత్మనా భరతే ఫేనముదన్ ।

క్షీరేణస్నాతః కుయవస్య యోషే హతే తేస్యాతాం ప్రవణే శిఫాయాః॥ ౩॥

దం॥ (ఇతరుల) ధనముల నెఱింగిన కుయవుఁడు స్వయముగా నే పరుల ధనము నప హరించుచున్నాఁడు. వాఁడు నురుగుతోఁ గూడిన యుదకమును స్వయముగా నావహించి యున్నాడు. ఆకుయవుని యిద్దఱు భార్యలు అసీటితో స్నానము చేయుచున్నారు. ఆ యిద్దఱుభార్యలు శిఫానదియొక్క లోతునీటిలోఁ జచ్చిన వారగుదురు.

౧౧౧౦. యుయోపనాభి రుపరస్యాయోః ప్రపూర్వాభి స్తిరతే రాష్టి శూరః ।

అఞ్జసీ కులిశీ వీరపత్నీ పయోహిన్వానా ఉదభి ర్భరన్తే॥ ౪॥

దం॥ ఉదకమధ్యమునుండి యితరుల బంధించు కుయవునియొక్క నివాసస్థానము ఎవరికిఁ దెలియఁబడదు. పూరించిన నీటితో నతఁడు వృద్ధినొందుచుండెను. శౌర్యము కలిగి ప్రకాశించుచున్నాఁడు. అంజస కులిశ, వీరపత్నీ అనునదులు ఉదకములతో నిండినవై తమ ఉదకములతో నతనిని బోషించుచున్నవి.

౧౧౧౧. ప్రతియత్స్యానీథా దర్శిదస్యో రోకోనాచ్ఛా సదనం జానతీగాత్ ।

అధస్మానో మఘవ ఞ్చర్కృతా దిన్మానో మఘేవ నిష్షపీపరాదాః॥ ౫॥

దం॥ ఎపుడు కన్నులకుఁ గనఁబడినట్టి మార్గము చూడఁబడెనో, ఆ మార్గమును ఇంద్రా! నీవు (ఆవు) దూడ యున్నచోటు నెఱింగి చేరినట్లు చేరుము. ఇంద్రా! అట్లుచేరి అతఁడుచేయు నుపద్రవములనుండి మమ్ముఁ గాపాడుము. జారుడు తన ధనమును బాడు చేయునట్లు మమ్ము నీవిషయమునఁ బాడుచేయకుము. లేక ధనమును విడుచునట్లు మమ్ము విడువకుము. అనిగాని.

౧౧౧౨. సత్వంన ఇన్ద్ర సూర్యే సోఅప్స్వనా గాస్త్వ ఆభజ జీవశంసే ।

మాన్తరాం భుజమారీరిషోనః శ్రద్ధితంతే మహత ఇన్ద్రియాయ॥ ౬॥

ప॥ ఇంద్రా! ఆ నీవు సూర్యుని భీతితో సేవించువారిగా మమ్ముఁ జేయుము. ఉదకములందుఁ భీతిగలవారింగాఁ జేయుము. ప్రాణులందఱు గోరఁదగిన పానము లేకుండుటను జూచి ప్రీతిగలవారింగా మమ్ముఁజేయుము మాగర్భరూపముగా నున్న సంతతిని ఏవిధముగాను చెఱుపకుము. నీయొక్క గొప్పబలమునందు మాకు నమ్మకము కలదు, (అనఁగా నీవెట్టి పనియయిన సాధింపఁగలవని తా.)

౧౧౧౩ అథామన్యే శ్రత్తే అస్మా అధాయి వృషాచోదస్వ మహతేధనాయ ।

మానో అకృతే పురుహూత యోనా విన్ద్ర క్షుధ్యద్భ్యోవయ ఆసుతిందాః॥ ౭॥

దం॥ తరువాత నింద్రా! నిన్ను మనసులో నెఱింగితిని. నీబలమును మేము నమ్మి నాము. (కోరికలు) వర్షించు నీవు అధికధనము కొఱకు మమ్ముఁ బ్రేరేపింపుము. అనే కులచేఁ బిలువఁబడు నింద్రా! ధనములేని యింటియందు మమ్ము నుంచకుము. ఆకలికలిగియున్న యితర స్తుతికర్తలకుంగూడ నన్నమును పానయోగ్యమయిన క్షీరా దికమును ఇమ్ము.

౧౧౧౪. మానోవధీరిన్ద్ర మాపరాదా మానః ప్రియా భోజనాని ప్రమోషీః ।

ఆణ్డామానో మఘవఞ్ఛక్ర నిర్భేన్మానః పాత్రాభేత్సహ జానుషాణి॥ ౮॥

దం॥ ఇంద్రా! మమ్ము హింసింపకుము. విడిచిపెట్టకుము. మాకిష్టమయిన భోగ ములను అపహరించకుము. ధనముగల యింద్రా! (శక్ర = సమర్థుడని వృ) మాగర్భమందున్న సంతానమును జెఱుపకుము. మాతోఁగూడఁ బుట్టిన యజ్ఞపాత్ర లను బోఁగొట్టకుము. (తమతోఁ బుట్టుటనఁగా తమ తాతతండ్రులనుండీ యాగ ములసేతవల్లఁ బాత్రలు తాము పుట్టేటప్పటికే యున్నవని తా. తమ తరువాత తమ సంతతివారు చేయుదురుగానఁ బాత్రలను బోఁగొట్టకుమన్న తా.)

౧౧౧౫. అర్వాజేహి సోమకామం త్వాహురయం సుతస్తస్య పిబామదాయ ।

ఉరువ్యచాజఠర ఆవృషస్వ పితేవ నః శ్రుణుహిహూయమానః॥

దం॥ ఇంద్రుడా! నీవు అభిముఖుండవై రమ్ము. ఏమంటే, నిన్ను సోమము కోరిన వానిగా బూర్వులనుచున్నారు. ఈసోమము సిద్ధపఱుపఁబడినది. వచ్చి మదము కొఱకు ఆసోమమును ద్రావుము. విశాలమగు కడుపుకలవాఁడవగుచు నీయుదర మందుఁ బోసికొనుము. ఇట్లు నీవు పిలువంబడి తండ్రివలె మా మాటలను వినుము.

---

## సూక్తము. ౧౦౫.

(ఋషి - కుత్సుఁడు; దేవత - విశ్వేదేవతలు; ఛందస్సు - ౧౯ త్రిష్టుప్. ౮ మహాబృహతి; ౧-౬ మహాబృహతి; ౭, ౯-౧౮ పఙ్క్తి.)

౧౧౭౬. చన్ద్రమా అప్స్వ౧న్తరా సుపర్ణో ధావతే దివి।

నవో హిరణ్యనేమయః పదం విన్దన్తి విద్యుతో విత్తం మే అస్య రోదసీ॥ ౧॥

దం॥ ఉదకముల మధ్యను చంద్రుఁడు సూర్యకాంతులతోఁ గూడి ద్యులోక మందుఁ బరువిడుచున్నాడు. ఈ చంద్రుని బంగారు కిరణములారా! మీస్థాన మును దెలియఁజాలరు. (నేనుగూడఁ దెలియలేను) ఓ ద్యావాభూములారా? నా యీస్తోత్రములను దెలిసికొనుడు. (నన్ను రక్షింపుఁడని బావిలోఁబడియున్న త్రితుఁడు దేవతల స్తుతించుచున్నాఁడు. ఏకతుఁడు, ద్వితుడు, త్రితుఁడను ముగ్గురు ఋషులు నిర్జలారణ్యస్థలమున నివసించిరట. వారుముగ్గురు నీటికై పోయిపోయి యొకచో బావిం జూచిరి. బావినీరు త్రావి త్రితుఁడు మిగిలిన యుదకమును దెచ్చి యిచ్చినాఁడట. వారానీరు త్రాగి ఆ నూతిలో త్రితుని బడద్రోసి మీఁద బండిచక్ర మును మూతగావేసి వాని ధనమునపహరించి ఏకతద్వితు లేచటకోపోయిరి. అనికథ. అతఁడు ఆ నూతిలోనుండి యిట్లు స్తుతించెను)

౧౧౭౭. అర్థమిద్వా ఉ అర్థిన ఆ జాయా యువతే పతిమ్।

తుఞ్జాతే వృష్ణ్యం పయః పరిదాయ రసం దుహే విత్తం మే అస్య రోదసీ॥ ౨॥

దం॥ ధనము కావలయునన్న వారు ధనము సంపాదించుకొనుచున్నారు. భార్య పతిని ప్రీతితోఁ గలియుచున్నది. ఆదంపతులు ఉదకరూపమయిన వీర్యము ఒకరితో నొకరు కలియుట చేతఁ గలిగించుచున్నారు. ఆరసమును భార్యధరించి [illegible]

చున్నది. ఓ ద్యావా భూములారా! నా స్తుతిని మీరు తెలియుడు. (డబ్బుసంపాదించువారు [illegible] కోరుచున్నారు [illegible]యిగా. భార్యా భర్తలు కులాసాగా సుఖించుచున్నారు. [illegible] ధనలాభము ను భార్యాసుఖమును బొందలేకుంటినని ఋషి[illegible]ము.)

౧౧౧౮. మోషు దేవా అదః స్వ౽ రవపాది దివస్పరి।

మా సోమ్యస్య శంభువః శూనే భూమ కదాచన విత్తంమే అస్య రోదసీ॥ ౩॥

తా॥ స్వర్గమునందున్న యీపితృదేవతలు ద్యులోకమునకు మీఁదునుండి జారిక్రింపఁబడకుందురు గాక. సోమపానార్హులగు(పితృదేవతలకు) సుఖమునుగలిగించు కొమారుని లేమిపరాకెన్నఁడు కలుగకుండుఁగాక. (అనఁగా సంతానము కలుగవలెనని. అది లేకపోతే పితృలుస్వర్గమునుండి భ్రష్టులగుదురుఅని ఋషి తా)

౧౧౧౯. యజ్ఞం పృచ్ఛామ్యవమం సతద్దూతో వివోచతి।

క్వఋతం పూర్వ్యం గతం కస్తద్బిభర్తినూతనో విత్తంమే అస్యరోదసీ॥ ౪॥

తా॥ పూజ్యతముఁడు, దేవతాశ్రేష్ఠుఁడయిన యగ్నిని అడుగుచున్నాను. ఓ యగ్నీ! పూర్వమునందు స్తుతికర్తలకు నీవుచేసిన మేలెక్కడఁబోయెను? క్రొత్తవాఁడెవఁడా శుభమునుఁ బొందుచున్నాఁడు? ఓ ద్యావా భూములారా! నాప్రార్థన తెలిసికొనుఁడు.

౧౧౨౦. అమీయే దేవాస్థ నత్రిష్వా రోచనే దివః।

కద్వఋతం కదనృతం క్వప్రత్నావ ఆహుతి ర్విత్తంమే అస్యరోదసీ॥ ౫॥

తా॥ ఓ దేవతలారా! మూఁడులోకములందు ఎవరెక్కడ మీరున్నారో? ప్రకాశించు సూర్యునియొక్క దీపించు స్థలము లెన్నికలవో? మీస్తుతి కర్తలయొక్క శ్రేయస్సు ఎచ్చటఁగలదు? శత్రువులయొక్క కష్టమెక్కడనున్నది? పూర్వపు మీ ఆహుతి యెచ్చటనున్నది? ఓ ద్యావాభూములారా! మాస్తుతిని వెలియుఁడు.

౧౧౨౧. కద్వఋ తస్య ధర్ణసి కద్వరుణస్య చక్షణమ్।

కదర్యమ్ణో మహస్పథాతి క్రామేమ దూఢ్యోవిత్తంమే అస్యరోదసీ॥ ౬॥

వ॥ ఓ దేవతలారా? మీయొక్క కర్మఫలములను భోగించుట యెక్కడకుఁ బోయి
నది? వరుణునియొక్క ప్రియమైనచూపు ఎచటఁబోయెను? (పాపములోనున్నట్టు చూచు
చని తా.) గొప్పవాఁడగు అర్యముని సన్మార్గమేది? మేము మాశత్రువుల నతిక్ర
మించెదము. ఓ ద్యావాభూములారా! నాస్తోత్రము దెలియుఁడు.

౧౧౨౨. అహం సో అస్మి యః పురా సుతే వదామి కానిచిత్ ।

తం మా వ్యన్త్యాధ్యో౩ వృకో న తృష్ణజం మృగం విత్తం మే అస్య రోదసీ॥ ౭॥

వ॥ దేవతలారా! పూర్వకాలమందు సోమరసము తీయఁబడియుండఁగా ఏ నేను
కొన్ని స్తుతులను జెప్పియుంటినో ఆతఁడనే నేను.

౧౧౨౩. సం మా తపన్త్యభితః సపత్నీరివ పర్శవః ।

మూషో న శిశ్నా వ్యదన్తి మాధ్యః స్తోతారం తే శతక్రతో విత్తం మే అస్య రోదసీ॥ ౮॥

వ॥ ఓ యింద్రా! యీ బావి రెండు ప్రక్కల రెండుపార్శ్వముల యెముకలవలె
(నా శరీరమును నొక్కుచు) యిద్దఱు సవతులు (పెనిమిటిని బాధించు) నట్లు నన్ను
బాధించుచున్నవి. అధికప్రజ్ఞావంతుఁడవగు నింద్రా! నీ స్తుతికర్తనగు నన్ను మనః
కష్టములు (నేతకై గంజిపూసి సరిచేసిన) దారములను ఎలుకలు కొఱికివేయునట్లు
కొఱికివేయుచున్నవి. ద్యావాభూములారా! నాప్రార్థనను వినుఁడు.

౧౧౨౪. అమీ యే సప్త రశ్మయస్తత్రా మే నాభిరాతతా ।

త్రితస్తద్వేదాప్త్యః స జామిత్వాయ రేభతి విత్తం మే అస్య రోదసీ॥ ౯॥

వ॥ ఈ స్వర్గమందున్న యేయేడు సూర్యకిరణములు కలవో ఆ సూర్యకిరణము
లందు నామనస్సు (లేక ప్రాణము) అంటుకొనియున్నది. ఉదకపుత్త్రుఁడయిన త్రిత
ఋషి ఆ విషయము నెఱుంగుచున్నాఁడు. అతఁడు నూతినుండి బయటికి రాఁదలచి
(కిరణములను) స్తుతించుచున్నాఁడు. ఓ ద్యావాభూములారా! పూ॥

౧౧౨౫. అమీయేపఞ్చోక్షణో మధ్యేతస్థు ర్మహోదివః ।

చేవత్రానుప్రవాచ్యస ధ్రీచీనా నివావృతుర్విత్తంమే అస్యరోదసీ॥ ౧౦॥

వ॥ (ఇష్టవస్తువులను) వర్షము కురిపించునట్టి యే యయిదుగురు దేవతలు కలరో (అగ్ని, వాయు, సూర్య, చంద్ర, నక్షత్ర,) వీరు విశాలమయిన ద్యులోకము మధ్యను ఉన్నారు. దేవతలందు శీఘ్రముగ ప్రశంసింపదగిన స్తోత్రమును గుఱించి సహాయులై అంగీకరించుచున్నారు. తృప్తిచెంది మళ్లిపోవుచున్నారు. ఓ ద్యావాభూములారా! నాస్తుతిని యెఱుంగుడు.

౧౧౨౬. సుపర్ణా ఏత ఆసతే మధ్య ఆరోధనే దివః ।

తే సేధంతి పథోవృకం తరంతం యహ్వతీ రపో విత్తంమే అస్యరోదసీ॥౧౧॥

వ॥ సర్వవ్యాపకమయిన యంతరిక్షము మధ్యను సూర్యకిరణములు కలవు. ఆకిరణములు మార్గమునుండి గొప్పవగు నుదకములను దాటుచున్న యాత్రికర్తిని (తినుటకువచ్చిన) తోడేలును అడ్డగించుచున్నవి. ఓ ద్యావాభూములారా! నాస్తుతిని యెఱుంగుడు.

౧౧౨౭. నవ్యం తదుక్థ్యం హితం దేవాసః సుప్రవాచనమ్ ।

ఋతమర్షంతి సింధవః సత్యంతాతానసూర్యో విత్తంమే అస్యరోదసీ॥ ౧౨॥

వ॥ దేవతలారా! క్రొత్తదియు, పొగడదగినదియు, ఋత్విజులు పఠింపవలసిన ఆ మీబలము మీయందుగలదు. నదులుదకమును మీబలముచేత ప్రవహించుచున్నవి. (మీబలము చేతనే) సూర్యుడు తనతేజస్సును విస్తరింపజేసెను. ద్యావాభూములారా! మీరు నాస్తుతినెఱుంగుడు.

౧౧౨౮. అగ్నే తవ త్యదుక్థ్యం దేవే ష్వస్త్యాప్యమ్ ।

సనఃసత్తో మనుష్వదా దేవాన్యక్షి విదుష్టరో విత్తంమే అస్యరోదసీ॥ ౧౩॥

దం॥ ఓ యగ్నీ నీ యొక్క పొందదగిన ఆ ప్రసిద్ధమగు బంధుత్వము దేవతలందు గలదు. కనుక మిగుల బుద్ధిశాలివగు నీవు మాయొక్క యజ్ఞమునందుండి మనువు యాగమునందు వలెను దేవతలను విధిప్రకారము పూజింపుము. ఓ ద్యావాభూములారా! నా స్తుతి నెఱుంగుడు.

౧౧౨౯. సత్తో హోతా మనుష్వదా దేవాఅచ్ఛా విదుష్టరః ।

అగ్నిర్హవ్యా సుషూదతి దేవో దేవేషు మేధిరో విత్తం మే అస్యరోదసీ॥ ౧౪॥

దం॥ మనువు యజ్ఞమందువలెనే (మాయజ్ఞమందు) కూర్చొని దేవతలం బిలుచుచున్నవాఁడై, అధికజ్ఞానవంతుఁడై, దేవతలలో మేధాశాలియైన యగ్నిదేవుఁడు దేవతల కభిముఖముగా హవిస్సుల నిచ్చుచున్నాఁడు. ఓ ద్యావాభూములారా! నాస్తుతి నెఱుంగుడు.

౧౧౩౦. బ్రహ్మా కృణోతి వరుణో గాతువిదం తమీమహే ।

వ్యూర్ణోతి హృదామతిం నవ్యో జాయతామృతం విత్తం మే అస్య రోదసీ॥౧౫॥

దం॥ వరుణుఁడు రక్షణకర్మనుజేయుచున్నాఁడు. (తరించు) మార్గము నెఱింగినట్టి ఆ వరుణుని బ్రార్థింతుము. స్తుతికర్త మనస్సుతో స్మరింపఁదగిన స్తవమును బ్రకటింపఁ జేయుచున్నాడు. స్తవనీయుఁడైన వరుణుఁడు సత్యమగువాఁడు (అనఁగా ఫలములిచ్చువాఁడని తా.) అగుఁగాక. ఓ ద్యావాభూములారా! ఇత్యాది పూ.

౧౧౩౧. అసౌయః పంథా ఆదిత్యో దివి ప్రవాచ్యంకృతః ।

నస దేవా అతిక్రమే తంమర్తాసో నపశ్యథవిత్తం మే అస్యరోదసీ॥ ౧౬॥

దం॥ (బ్రహ్మలోకమును జేరువారికి) మార్గభూతుఁడయిన యే యీ సూర్యుఁడు ద్యులోకమందు స్తుతింపఁదగినవాఁడుగా నిలువఁబడెను. దేవతలారా! ఆ సూర్యుఁడు మీచే నతిక్రమింప శక్యుఁడుగాడు. మనుష్యులగు ఓ, ఏకత ద్వితులారా! మీరెఱుంగలేకపోతిరి. ఓ ద్యావాభూములారా! ఇత్యాది సమానం.

౧౧౩౨. త్రితః కూపేవహితో దేవాన్హవత ఊతయే ।

తచ్ఛుశ్రావ బృహస్పతిః కృణ్వన్నంహూరణాదురువిత్తంమే అస్యరోదసీ॥ ౧౭॥

దం॥ బావిలో(ద్రో)యఁబడిన త్రితర్షి రక్షణకొఱకు దేవతలను బిలుచుచున్నాఁడు. బృహస్పతి యనువాఁడు ఆయాహ్వానమును విని పాపరూపమయిన ఆబావినుండి తీసి మేలుచేసెను. ఓ ద్యావాభూములారా ! యిత్యాది సమానము.

౧౧౩౩. అరుణో మాసకృద్వృకః పథాయంతం దదర్శహి ।

ఉజ్జిహీతే నిచాయ్యా తష్టేవ పృష్ట్యామయీ విత్తంమే అస్యరోదసీ॥ ౧౮॥

దం॥ ఎఱ్ఱని తోడేలు ఒకమాఱు మార్గమందు నడచుచున్న నన్ను జూచెను. చూచి వీపునొప్పినొందిన చెక్కడపు పనివానివలె మీఁదికి లేచెను (అనఁగాఁ దన్నుబట్టుకొనుటకనితా) అనిఒకర్థము - వ్రాసి యింకొక యర్థము కూడవ్రాసినారు. ఎట్లంటే సర్వలోక ప్రకాశుఁడగు మాసములను గలిగించు (వృకః)చంద్రుఁడు నడచుచున్న (నక్షత్రగణమును) చూచెను. చూచి (తనయిష్టమయిన నక్షత్రములతో) మీఁదికిఁ బోవుచున్నాఁడు (దినానికొకొక్క నక్షత్రముతోఁ జంద్రుఁడు కూడియుండును.)
ఓ ద్యావాభూములారా ! యిత్యాది పూర్వవతు.

౧౧౩౪. ఏనాంగూషేణ వయ మింద్రవంతో భిష్యామ వృజనే సర్వవీరాః ।

తన్నో మిత్రోవరుణో మామహంతా మదితిసింధుః పృథివీ ఉతద్యౌః॥ ౧౯॥

దం॥ ఏస్తోత్రము చేత ఇంద్రుఁడుగల వారము, పుత్రపౌత్రులు గలవారమునై మేము యుద్ధమందు శత్రువులను దిరస్కరింతుమో ఆ యీ మాస్తోత్రమును మిత్రుఁడు వరుణుఁడు, అదితి, సింధు. భూమి, ద్యులోకము పూజింతురుగాక.

—:-౦-:—

36

## అనువాకము. ౧౬.

## సూక్తము ౧౦౬.

(ఋషి - కుత్సుఁడు ; దేవత - విశ్వేదేవతలు ; ఛందస్సు - ౧-౬ జగతి; ౭ త్రిష్టుప్)

౧౧౩౫. ఇంద్రం మిత్రంవరుణమగ్నిమూతయేమారుతంశర్ధోఅదితిం హవామహే ।
రథంన దుర్గా ద్వసవః సుదానవో విశ్వస్మాన్నో అంహసో నిష్పిపర్తన॥ ౧॥

దం॥ రక్షణకొఱకు ఇంద్రుని, మిత్రుని, వరుణుని, అగ్నిని,మరుత్తులగణమును మేము ప్రార్థించుచున్నాము. మానివాసమునకుఁ గారణభూతులగునట్టి, మంచిదాతలయిన ట్టియిండ్రాదులు సమస్తమయిన పాపమునుండియు, దుర్గమప్రదేశమునుండి రథమును ఉద్ధరించి రక్షించినట్లు మమ్ము రక్షింతురుగాక.

౧౧౩౬. తఆదిత్యా ఆగతా సర్వతాతయే భూతదేవా వృత్రతూర్యేషు శంభువః ।
రథంన దుర్గాద్వసవః సుదానవో విశ్వస్మాన్నో అంహసో నిష్పిపర్తన॥ ౨॥

దం॥ అదితిపుత్రులగు ఓ దేవతలారా! సకలశూరులు గలయుద్ధములోఁదోడుపడుటకురండు. యుద్ధములందు సుఖమునుగలుగఁ జేయువారుకండు. తక్కినదంతయు పూ-స.

౧౧౩౭. అవంతునః పితరః సుప్రవాచనా ఉతదేవీ దేవపుత్రే ఋతావృధా ।
రథంనదుర్గా ద్వసవః సుదానవో విశ్వస్మాన్నో అంహసో నిష్పిపర్తన॥ ౩॥

దం॥ స్తుతింప యోగ్యులగు (అగ్నిష్వాత్తాది) పితృదేవతలు మమ్ము అనాయాసముగా రక్షింతురుగాక. దేవతలు కొమాళ్లుగాఁగలట్టి యజ్ఞము నభివృద్ధి పఱచునట్టి భూలోక ద్యులోకదేవులు మమ్ము రక్షించుగాక! తక్కినది పూ-స

౧౧౩౮. నరాశంసం వాజినం వాజయన్నిహక్షయద్వీరంపూషణం సుమ్నైరీమహే ।
రథంనదుర్గా ద్వసవః సుదానవో విశ్వస్మాన్నో అంహసో నిష్పిపర్తన॥ ౪॥

దం॥ నరాశంసుఁడను (నరులచే స్తుతింపఁబడు) పేరుగలట్టి, అన్నముగలట్టి, అగ్నిని ప్రజ్వలింపఁ జేయుచు ఈకాలమునఁ స్తుతించుచున్నాను. ఆ విధముగా మిక్కిలి బలశాలియగు పూషదేవుని స్తోత్రములతోఁ బ్రార్థించుచున్నాము. మిగిలినది పూ॥

౧౧౩౯. బృహస్పతే సదమిన్నః సుగంకృధి శంయోర్యత్తే మనుర్హితం తదీమహే ।

రథం నదుర్గా ద్వసవః సుదానవో విశ్వస్మాన్నో అంహసో నిష్పిపర్తన॥ ౫॥

దం॥ ఓ బృహస్పతీ! యెల్లప్పుడును సుఖమును మాకుఁజేయుము. రోగశాన్తి చేయు సాధనమేది బ్రహ్మచే నీవద్ద నుంచబడెనో దానిని గోరుచున్నాము. తక్కినది పూర్వసమము.

౧౧౪౦. ఇంద్రంకుత్సో వృత్రహణం శచీపతిం కాటే నిబాళ్హఋషిరహ్వదూతయే ।

రథంనదుర్గా ద్వసవః సుదానవో విశ్వస్మాన్నో అంహసో నిష్పిపర్తన॥ ౬॥

దం॥ నూతిలోఁ ద్రోయఁబడిన కుత్సుఁడను ఋషి రక్షణము కొఱకు శత్రునాశకుఁడైనట్టి, సర్వకార్యములకు నీశుఁడగునట్టి, యింద్రునిఁ బిలిచెను. తక్కినది పూ॥స

౧౧౪౧ దేవైర్నో దేవ్యదితిర్నిపాతు దేవస్త్రాతా త్రాయతామ ప్రయుచ్ఛన్ ।

తన్నోమిత్రో వరుణోమామహంతా మదితిఃసింధుః పృథివీ ఉతద్యౌః॥ ౭॥

దం॥ దేవియయినఅదితి (కామాల్లగు) దేవతలతోఁగూడ మమ్ము రక్షించుఁగాక. సర్వరక్షకుఁడైన సూర్యదేవుఁడు జాగ్రత్త కలవాఁడయి రక్షించుఁగాక. ఈ సూక్తమందున్న ప్రార్థనను మిత్రవరుణాదితి సింధువులు, ద్యావాభూలోక దేవతలును గౌరవింతురుగాక.

---

సూక్తము, ౧౦౭.

(ఋషి - కుత్సుఁడు; దేవత - విశ్వేదేవతలు ; ఛందస్సు - త్రిష్టుప్)

౧౧౪౨. యజ్ఞోదేవానాం ప్రత్యేతిసుమ్న మాదిత్యా సోభవతా మృళయంతః ।

ఆవోర్వాచీ సుమతిర్వవృత్యాదంహోశ్చిద్యావరివో విత్తరాసత్॥ ౧॥

వం॥ దేవతల సుఖమును యజ్ఞము పొందుఁగాక. ఓ దేవతలారా! సుఖపెట్టువారు కండు. మీయనుగ్రహబుద్ధి మాకభిముఖముగా వచ్చుఁగాక. ఏ మీయనుగ్రహము దరిద్రునకు ధనమధికముగా నిచ్చునట్టిది యగునో, ఆ బుద్ధి మాకభిముఖముగా వచ్చుఁగాక.

౧౧౪౩. ఉపనో దేవా అవసాగమం త్వంగిరసాం సామభిస్తూయమానాః ।
ఇంద్ర ఇంద్రియై ర్మరుతో మరుద్భి రాదిత్యైర్నో అదితిః శర్మయంసత్ ॥ ౨॥

వం॥ అంగిరోఋషుల స్తుతులచేత స్తుతింపఁబడి సర్వదేవతలును రక్షణలతో మావద్దకుఁ జేరుదురుగాక. ఇంద్రుఁడు ధనములతో వచ్చుగాక. మరుత్తులు ప్రాణాది వాయువులతో వత్తురుగాక. తనకొడుకులతోఁగూడ అదితిదేవి మాకు సుఖము నిచ్చుఁగాక.

౧౧౩౪. తన్నఇంద్ర స్తద్వరుణ స్తదగ్ని స్తదర్యమా తత్సవితా చనోధాత్ ।
తన్నో మిత్రో వరుణో మామహంతామదితిః సిన్ధుః పృథివీ ఉతద్యౌః ॥ ౩॥

వం॥ మాచేఁ బ్రార్థింపఁబడిన యీ యన్నమును ఇంద్రుఁడు ఇచ్చుఁగాక. దానిని వరుణుఁడును, దానిని అగ్నియును; దానినర్యముఁడును, దానిని సవితృదేవుఁడును మాకు నిత్తురుగాక. ఆ యీ స్తుతిని మిత్రాది దేవతలు పూజింతురుగాక.

—:-o-:—

## సూక్తము. ౧౦౮.

(ఋషి - కుత్సుఁడు ; దేవత - ఇంద్రాగ్నులు ; ఛందస్సు - త్రిష్టుప్.)

౧౧౪౫. యఇంద్రాగ్నీ చిత్రతమో రథో వామభి విశ్వాని భువనాని చష్టే ।
తేనాయాతం సరథం తస్థివాంసాథా సోమస్య పిబతం సుతస్య ॥ ౧॥

దం॥ ఓయింద్రాగ్నులారా! మిక్కిలి స్తుతింపఁదగిన మీయిద్దఱి యేరథము లోకములను ప్రకాశింపఁ జేయుచున్నదో ఆ రథముతో రథవంతులై రండు. వచ్చిన తరువాత పిండిన సోమరసమును ద్రావుఁడు.

౧౧౪౬. యావదిదం భువనం విశ్వమస్త్యురువ్యచా వరిమతా గభీరమ్ ।
తావాఁ అయం పాతవే సోమో అస్త్వరమింద్రాగ్నీ మనసే యువభ్యామ్ ॥౨॥

దం॥ సమస్తమయిన యీజగత్తు ఎంతవిరివిగాఁ దన గౌరవముతో గంభీరమై యున్నదో; యింద్రాగ్నులారా! మీరు త్రావుటకు ఈ సోమరసము; అంతయెక్కువగా మీమనస్సునకు దృప్తి గలిగించుఁగాక.

౧౧౪౭. చక్రాథేహి సధ్ర్యఙ్నామ భద్రం సధ్రీచీనా వృత్రహణా ఉతస్థః ।
తావింద్రాగ్నీ సధ్ర్యంచా నిషద్యావృష్ణః సోమస్యవృషణా వృషేథామ్ ॥౩॥

దం॥ ఓ యింద్రాగ్నులారా! మీపేరు "ఇంద్రాగ్నులని" కలిసియుండునట్లుచేసికొన్నారేల? వృత్రసంహారులారా! కలిసియే మీ యిద్దఱు తిరుగుదురేల? (ఇష్టార్థములు) వర్షము కురిపించువారలారా! ఆ మీరు కలిసి వేదికపైఁ గూర్చుండియే వర్షము కురిపించునట్టి సోమరసమును దృప్తిగాఁ ద్రావుఁడు.

౧౧౪౮. సమిద్ధేష్వగ్నిష్వానజానా యతస్రుచాబర్హిరుతిస్తిరాణా ।
తీవ్రైః సోమైః పరిషిక్తేభిరర్వాగేంద్రాగ్నీ సౌమనసాయ యాతమ్ ॥౪॥

దం॥ అగ్నులు వెలిగినవై యుండగా (దక్షిణాగ్ని-గార్హపత్యము ఆహవనీయమని మూఁడగ్నులు) నేతిలోఁదడిపిన హవిస్సులను స్రుక్కులను (గరిటెవంటిసోమసాధనము) పట్టుకొనియున్నట్టి వారై దర్భలమీఁదఁ గూర్చున్నట్టి (అధ్వర్యు - ప్రతిప్రస్థాతలు) వారుఅయ్యిరి. ఓ యింద్రాగ్నులారా! శీఘ్రముగా మదముగలిగించునట్టి పాత్రలలోఁ బోయఁబడినట్టి సోమరసముతో మాకెదురుగా మామీఁదననుగ్రహింపుటకు రండు.

౧౧౭౯. యానీంద్రాగ్నీ చక్రథుర్వీర్యాణి యాని రూపాణ్యుత వృష్ణ్యాని।

యావాంప్రత్నాని సఖ్యాశివాని తేభిః సోమస్య పిబతం సుతస్య॥ ౫॥

వం॥ ఇంద్రాగ్నులారా! (వృత్రవధాది) యే వీరకృత్యములు మీరు చేసితిరో యే యే మూర్తులను (గోవులు, అశ్వములు మొ॥) చేసితిరో మఱియు వర్షము కురిపించు నేయేపనులు చేసితిరో, మీయొక్క పురాతనమైన, మంగళకరమైన స్నేహము మొదలగునట్టి యేభావములు కలవో, ఆ యన్నిటితోనుగూడి పిండిన సోమరసమును మీరు త్రావుడు.

౧౧౮౦. యదబ్రవం ప్రథమం వాంవృణానో౽యం సోమో అసురైర్నో విహవ్యః।

తాంసత్యాం శ్రద్ధా మభ్యాహి యాతమథా సోమస్య పిబతం సుతస్య॥ ౬॥

వం॥ ఇంద్రాగ్నులారా! కర్మలు ప్రారంభించునపుడే మిమ్ము వరించుచు (అనఁగా గోరుచు నని తా.) ఏ మాటను బల్కితిమో (సోమముతో మిమ్ముఁ బ్రీతులఁ జేతుమని సంకల్పం చెప్పినారు) సత్యమయిన శ్రద్ధకల ఆ మాటలను సమ్మిరండు. తరువాత పిండిన సోమరసమును ద్రావుఁడు. ఋత్విజులచేత నీ సోమరసము చక్కఁగా హోమము చేయఁబడుచున్నది.

౧౧౮౧. యదింద్రాగ్నీ మదథః స్వేదురోణే యద్బ్రహ్మణి రాజనివా యజత్రా।

అతః పరివృషాణా వాహి యాతమథా సోమస్య పిబతం సుతస్య॥ ౭॥

వం॥ పూజ్యులగునో యింద్రాగ్నులారా! మీనివాసమందు సంతోషముగానుండినను లేక యాగకర్తలున్నచోట్ల దృప్తిగానున్నను సరే! ఏ రాజుదగ్గఱ నున్నను (ఏస్థలమందున్నను) ఆచోటినుండి (కోర్కెల) వర్షము గురిపించునట్టివారలారా! తప్పక రండు. వచ్చి పిండిన సోమము ద్రావుఁడు.

౧౧౮౨. యదింద్రాగ్నీ యదుషు తుర్వశేషు యద్ద్రుహ్యుష్వనుషు పూరుషుస్థః।

అతః పరివృషణా వాహియాత మథాసోమస్య పిబతం సుతస్య॥ ౮॥

దం॥ ఇంద్రాగ్నులారా! మీరొకవేళ యదువుల దగ్గఱనో, తుర్వశులవద్దనో ద్రుహ్యులవద్దనో, పూరువంశస్థులవద్దనో, అనువంశస్థులవద్దనో ఉండినప్పటికిని అక్కడ నుండి మాయజ్ఞమువద్దకువచ్చి సోమము త్రావుడని పూర్వవతు (ఇచట ఈపేర్లు యయాతి కొమాళ్ల పేర్లు. అయినను వీటికి వేఱర్థములుకూడఁ గలవనివ్రాసిరి ఎట్లన - యదు = హింసలేని నరులు. తుర్వశ = హింసకలనరులు. ద్రుహ్య=ద్రోహు లగు నరులు. అను = జ్ఞాతులగు మానవులు. పూరు = కోర్కెలను పూర్తిచేయు వారు అని.)

౧౧౫౩. యదింద్రాగ్నే అవమస్యాం పృథివ్యాం మధ్యమస్యాం పరమస్యాముతస్థః ।

అతః పరివృషణా వాహియాత మథాసోమస్య పిబతం సుతస్య॥ ౯॥

దం॥ ఓ యింద్రాగ్నులారా! సమీపమున నుండు భూమియందుఁగాని, అంతరిక్ష లోకమందుఁగాని, చాలదూరమగు ద్యులోకమందుగాని మీరున్ననుసరే, మా యాగమునకువచ్చి సోమము త్రావుఁడన్నది. పూర్వవతు.

౧౧౫౪. యదింద్రాగ్నీ పరమస్యాం పృథివ్యాం మధ్యమస్యా మవమస్యాముతేస్థః ।

అతః పరివృషణా వాహియాత మథాసోమస్య పిబతమ్ సుతస్య॥ ౧౦॥

దం॥ పదములమార్పేకాని యర్థభేదము లేదు.

౧౧౫౫. యదింద్రాగ్నీ దివిష్ఠోయత్ పృథివ్యాం యత్పర్వతేష్వోషధీష్వప్సు ।

అతః పరివృషణా వాహియాత మథాసోమస్య పిబతమ్ సుతస్య॥ ౧౧॥

దం॥ ఇంద్రాగ్నులారా! ద్యులోకమందున్నను, లేక భూలోకమందున్నను, పర్వత ములమీఁదనున్నను, సస్యములోనున్నను, ఉదకములలోనున్నను మీరు వర్షము కురిపించువారగుచు. శేషము పూర్వసమము.

౧౧౫౬. యదింద్రాగ్నీ ఉదితా సూర్యస్య మధ్యే దివః స్వధయా మాదయేథే ।

అతః పరివృషణా వాహియాత మథాసోమస్య పిబతం సుతస్య॥ ౧౨॥

దం॥ ఇంద్రాగ్నులారా! ఉదయించిన సూర్యునియొక్క ప్రకాశముగల యంతరిక్షముయొక్క మధ్యమందు మీతేజస్సుతో ఎంత తృప్తి గలిగియున్నారో, కాని, ఆచోటినుండి మాయాగమునకు వచ్చి యిత్యాది పూ॥స॥

౧౧౪౮. ఏవేంద్రాగ్నీ పపివాంసా సుతస్య విశ్వాస్మభ్యం సంజయతంధనాని ।

తన్నోమిత్రో వరుణో మామహంతామదితిః సింధుః పృథివీ ఉత ద్యౌః॥ ౧౩॥

దం॥ ఓ యింద్రాగ్నులారా! మేము పిండిన సోమము త్రావిన మీరు మాకొఱకు సర్వవిధముల ధనములను ఇండు. అట్టి మాకోర్కెను మిత్రాది ఆర్గురు దేవతలును సంరక్షింతురుగాక.

---

## సూక్తము. ౧౦౯.

(ఋషి - కుత్సుఁడు ; దేవత - ఇంద్రాగ్నులు ; ఛందస్సు - త్రిష్టుప్)

౧౧౪౯. విహాఖ్యం మనసా వస్య ఇచ్ఛన్నింద్రాగ్నీ జ్ఞాసఉతవా సజాతాన్ ।

నాన్యాయువత్ప్రమతిరస్తి మహ్యం సవాంధియం వాజయంతీ మతక్షమ్॥ ౧॥

దం॥ ఓ యింద్రాగ్నులారా! శ్రేష్ఠమయిన ధనమును కోరుచున్న నేను జ్ఞాతులను గాని, జ్ఞాతులు కానివారినికాని తెలిసికొంటిని. మీకంటెను ఇతరులిచ్చిన బుద్ధి (మాకు లేదు) అట్టి బుద్ధికల నేను అన్నమునుగోరు స్తుతిని చేసితిని (అతక్షం = చెక్కడపుపనివాఁడు చెక్క వస్తువును తయారుచేసినట్లు తయారు చేయుటకుఁ జెల్లును.)

౧౧౫౦. అశ్రవంహి భూరి దావత్తరావాం విజామాతు రుతవాఘా స్యాలాత్ ।

అథా సోమస్య ప్రయతీ యువభ్యామింద్రాగ్నీ స్తోమంజనయామి నవ్యమ్॥ ౨॥

దం॥ ఓ యింద్రాగ్నులారా! మేనమామకంటెను, మఱియు బావమఱఁదికంటెను ఎక్కువ ధనమిచ్చువారింగా మిమ్మువింటిని. అనన్తరము మీకొఱకు సోమరసదానముతోఁగూడ నూతనమయిన స్తుతిని బుట్టించుచున్నాను.

౧౧౬౦. మాచ్ఛేద్మరశ్మీఁ రితి నాధమానాః పితౄణాంశక్తీ రనుయచ్ఛమానాః ।

ఇంద్రాగ్నిభ్యాం కంవృషణో మదంతి తాహ్యద్రీ ధిషణాయా ఉపస్థే॥ ౩॥

వ॥ త్రాడువలె నెడఁతెగని సంతానమును తెగిపోఁజేసికొనఁగూడదని యాచించు తాతతండ్రుల శక్తివంటి శక్తిగల కొడుకులను, మనుమలను శాశ్వతముగ గోరుచు యజమాన దంపతులు ఇంద్రాగ్నులవలన సుఖమును స్తుతించుచున్నారు. ఏమంటే, శత్రువులను హింసించునట్టి యా యింద్రాగ్నులు స్తుతిసమీపమందు ఉందురు.

౧౧౬౧. యువాభ్యాం దేవీ ధిషణా మదాయేంద్రాగ్నీ సోమముశతీ సునోతి ।

తావశ్వినా భద్రహస్తా సుపాణీ ఆధావతం మధునా పృఙ్క్తమప్సు॥ ౪॥

వ॥ ఓ యింద్రాగ్నులారా! మీయొక్క ప్రీతికొరకు మనము కొరకు ప్రకాశించునట్టి స్తుతివాక్కు సోమరసమునుదంచి పిండుచున్నది. గుఱ్ఱములుకలట్టి, మంచిబాహువులు కలట్టి, మంచి చేతులుగలట్టి యింద్రాగ్నులారా! ప్రసిద్ధులయిన మీరు శీఘ్రముగ రండు. ఉదకములందుంచునట్టి తియ్యనిసారముతో సోమమును గూర్చుఁడు. (కలిపి తాగుఁడని తా.)

౧౧౬౨. యువామింద్రాగ్నీ వసునో విభాగే తవస్తమాశుశ్రవ వృత్రహత్యే ।

తావాసద్యా బర్హిషి యజ్ఞే అస్మిన్ప్రచర్షణీ మాదయేథాం సుతస్య॥ ౫॥

వ॥ ఓ యింద్రాగ్నులారా! (స్తుతికర్తలకుఁ బంచుటకై) ధనమును ఏర్పఱచిన మీరు మహాబలవంతులగునట్లు వృత్రసంహార నిమిత్తమున వింటిమి. సర్వమును జూచుచున్న యింద్రాగ్నులారా! మీరు ఈ యాగమందు దర్భలమీఁదఁ గూర్చుండి అభిషవించిన సోమముయొక్క (రసముత్రావి) మదించుఁడు.)

౧౧౬౩. ప్రచర్షణిభ్యః పృతనాహవేషు ప్రపృథివ్యారిరిచాథే దివశ్చ ।

ప్రసింధుభ్యః ప్రగిరిభ్యో మహిత్వా ప్రేంద్రాగ్నీ విశ్వాభువనాత్యన్యా॥ ౬॥

వ॥ యుద్ధములకుఁ బిలుపులు వచ్చినపుడు ఇంద్రాగ్నులారా! సమస్తనరుల కంటెను భూమియందుండు నందఱికంటెను, ద్యులోకముకంటెను, ఉదకములకంటెను, పర్వతములకంటెను, సకలభూతములకంటెను మహిమచేత మించియుంటిరి.

౧౧౬౪. ఆభరతం శిక్షతం వజ్రబాహూఅస్మాఁ ఇంద్రాగ్నీ అవతం శచీభిః ।

ఇమేను తే రశ్మయః సూర్యస్య యేభిః సపిత్వం పితరో న ఆసన్॥ ౭॥

దం॥ వజ్రహస్తులగునో యింద్రాగ్నులారా! మాకుపుత్రను ధనము తెండు. మాకిండు. కర్మలను జేయుమమ్ము రక్షించుఁడు. ఏయింద్రాపూజగు సూర్యుని కిరణములచేత మాపితరులు బ్రహ్మలోకమును జెందిరో ఆ సూర్యుని కిరణములే కదా యివి!

౧౧౬౫. పురందరా శిక్షతం వజ్రహస్తాస్మాఁ ఇంద్రాగ్నీ అవతం భరేషు ।

తన్నో మిత్రో వరుణో మామహంతా మదితిః సింధుః పృథివీ ఉత ద్యౌః॥ ౮॥

దం॥ వజ్రము చేతులందుఁగలట్టి శత్రుపట్టణముల నశింపఁజేయునట్టి ఓ యింద్రాగ్నులారా! మాకు ధనమిండు. మఱియు యుద్ధములందు మమ్ము రక్షింపుము. ఆ మాప్రార్థనను మిత్రవరుణాదు లాగ్గురు దేవతలు రక్షింతురుగాక.

---

## సూక్తము ౧౧౦.

(ఋషి కుత్సుఁడు ; దేవత - ఋభుఁడు ; ఛందస్సు - ౫, ౯, త్రిష్టుప్ ; మిగిలినవి జగతి.)

౧౧౬౬. తతంమే అపస్తదు తాయతే పునః స్వాదిష్ఠాధీతి రుచథాయ శస్యతే ।

అయంసముద్ర ఇహ విశ్వదేవ్యః స్వాహాకృతస్యసము తృప్ణుత ఋభవః॥ ౧॥

దం॥ ఓ ఋభుదేవతలారా! నాచే కర్మలు విస్తారముగాఁ జేయబడెను. అదే మరల మరల చేయఁబడుచున్నది. ప్రీతిగలిగించు స్తుతికూడ స్తుతింపఁదగినవానికై పఠింపబడుచున్నది. ఈ యజ్ఞమందు సముద్రమువలె నధికముగానున్న సోమరసము సకల దేవతలకు సరిపడునంతగా సంపాదింపఁబడినది. స్వాహా అని హోమముచేసిన సోమముతోఁ దృప్తినొందుడు.

౧౧౬౭. ఆభోగయం ప్రయదిచ్ఛంత ఐతనాపాకాః ప్రాంచో మమ కేచిదాపయః ।

సౌధన్వనాసశ్చరితస్య భూమనాగచ్ఛత సవితుర్దాశుషో గృహమ్॥ ౨॥

దం॥ ఓ ఋభు దేవతలారా! పరిపక్వజ్ఞానము లేని పూర్వులు మాజ్ఞాతులలోఁ గొందఱగు మీరు అనుభవింపఁదగిన సోమరసమును గోరుచుఁ (తపస్సొనర్చుటకెపుడు అరణ్యమునకు) బోతిరో ఓ సుధన్వపుత్రులారా! హవిస్సులిచ్చినట్టి సోమమును అభిషవించినట్టి యజమానునియొక్క యాగగృహమునకు అపుడు చేసిన తపస్సు యొక్క ఆధిక్యముచేత రండు.

౧౧౬౮. తత్సవితా వో మృతత్వ మాసువదగోహ్యం యచ్ఛ్రవయంత ఐతన ।

త్యంచిచ్చమస మసురస్య భక్షణ మేకం సంత మకృణుతా చతుర్వయమ్॥ 3॥

దం॥ ఋభువులారా! దాఁచశక్యముగాని సూర్యునిగుఱించి సోమపానమిఁ దలచినవారై మీరెపుడు వచ్చితిరో ఏకారణముచేత విశ్వకర్మ నిర్మించిన ఆయొక్క పానపాత్రను నాల్గు పానపాత్రములగాఁ జొనర్చితిరో అపుడు ఆ సూర్యుఁడు మీకు దేవత్వము నిచ్చెను.

౧౧౬౯. విష్ట్వీ శమీ తరణిత్వేన వాఘతో మర్తాసః సంతో అమృతత్వ మానశుః ।

సౌధన్వనా ఋభవః సూరచక్షసః సంవత్సరే సమపృచ్యంత ధీతిభిః॥ ౪॥

దం॥ ఋత్విజులతోఁగూడిన ఋభువులు (దేవతలు చెప్పిన) పనులను శీఘ్రము చేసి (తాము) మనుష్యులయ్యునుగూడ దేవత్వముఁ బొందిరి. సుధన్వపుత్రులగు ఋభువులు సూర్యసమానకాంతిగల వారయి ఆయాయాకాలములందుఁ జేయఁబడు కర్మలచేత హవిర్భాగములనుభవింప నర్హులయిరి.

౧౧౭౦. క్షేత్రమివ వి మము స్తేజనేన ఏకంపాత్ర మృభవో జేహమానమ్ ।

ఉపస్తుతా ఉపమంనాధమానా అమర్త్యేషు శ్రవ ఇచ్ఛమానాః॥ ౫॥

దం॥ ఋభువులు (దగ్గఱనున్న ఋషులచేత) స్తుతింపబడుచుఁ బ్రశస్తమగు సోమపానమును యాచించుచు దేవతలలోనున్న హవిస్సును గోరినవారై (విశ్వకర్మ

చేసిన) ఒక్క చమసను (= పానపాత్ర) కొలకఱ్ఱతో భూమిని గొల్చినట్లు కొలిచి తీక్ష్ణమగు నాయుధముచేత నాల్గుగా నొనరించిరి.

౧౧౨౧. ఆమసీషా మన్తరిక్షస్యనృభ్యః స్రుచేవఘృతంజుహావామ విద్మనా ।

తరణిత్వాయే పితురస్యసశ్చిరఋభవో వాజమరుహన్ దివోరజః॥ ౬॥

వం॥ అన్తరిక్షమునకు సంబంధించిన ఋభువులకొఱకు స్రుక్కుతో నేయితోఁ గలిసిన హవిస్సును జక్కగా హోమము సేయుదుము. స్తుతించుటచేతను. ఏఋభువులు జగత్పాలకుఁడగు సూర్యునియొక్క ఎగిరిపోవుటలోఁగల నేర్పును పొందినో ఆ ఋభువులు స్వర్గలోక సంబంధమగు సోమపానాన్నము పొందిరి.

౧౧౨౨. ఋభుర్భరాయ సంశిశాతు సాతిం సమర్యజిద్వాజో అస్మాఁ అవిష్టు ।

యుష్మాకందేవా అవసాహాని ప్రియే 3 భితిష్ఠేమ పృత్సుతీ రసున్వతామ్॥ ౭॥

వం॥ బలముచేత మిగుల స్తవనీయుఁడైన ఋభువనువాఁడు మాకుఁ బ్రభువు నివాసహేతువులగు ధనములతో ఋభువు మమ్ము బ్రతికించువాఁడు. కనుకనే, కోర్కెల నిచ్చువాఁడగునుగాక. దేవతలారా! మీసంబంధమైన రక్షణలతోఁ గూడిన మాకనుకూలమయిన దినమందు మేము యాగమునకు విరోధులగువారి సేనలను యుద్ధములం దెదిరింతుము.

౧౧౨౩. నిశ్చర్మణ ఋభవోగామపింశత సంవత్సేనాసృజతా మాతరంపునః ।

సౌధన్వనాసః స్వపస్యయానరో జివ్రీయువానా పితరాకృణోతన॥ ౮॥

వం॥ ఋభువులారా! మీరు ధేనువును చర్మముతోఁ జక్కగాఁ గూడినట్లు సంధించితిరి. తల్లియగు నావును దూడతో మరలఁ గూడునట్లు చేసితిరి. ఓ సుధన్వపుత్రులారా! యజ్ఞనాయకులగు ఋభువులు వృద్ధులగు తలిదండ్రులను మరల యౌవనవంతులుఁగా నొనరించిరిగాదా!

౧౧౨౪. వాజేభిర్నో వాజసాతా వవిడ్ఢ్యృభుమాఁ ఇంద్ర చిత్రమదర్షి రాధః ।

తన్నో మిత్రో వరుణో మామహంతా మదితిఃసింధుః పృథివీఉతద్యౌః॥ ౯॥

దం॥ ఇంద్రుఁడా! ఋభువులతోఁ గూడిననీవు అన్నదానసమయమునందు అన్నములతో (మమ్ము) జేర్చుము. వృద్ధినొందిన ధనము మాకిమ్ము. మా ఆ కోర్కెను మిత్రాది దేవతలార్గురును రక్షింత్రుగాక.

---

## సూక్తము. ౧౧౧.

(ఋషి - కుత్సుఁడు. దేవత - ఋభువులు. ఛందస్సు - ౫ త్రిష్టుప్; ౧-౪ జగతి.)

౧౧౭౫. తక్షన్రథం సువృతం విద్మనాపసస్తక్షన్ హరీ ఇంద్రవాహా వృషణ్వసూ।

తక్షన్పితృభ్యామృభవో యువద్వయస్తక్షన్వత్సాయ మాతరం సచాభువమ్॥ ౧॥

దం॥ గొప్పపనులు చేసిన ఋభువులు చూడ సుందరమైన చక్రములుగల రథమును (అశ్వినీదేవతలకు) నిర్మించిరి. ఇంద్రుని వాహనములగు బలముగల అశ్వములను నిర్మించిరి. తల్లిదండ్రులకొఱకు యౌవనముతోఁగూడిన వయస్సును గలిగించిరి. కూడనుండునట్టి తల్లి ఆవును దూడకొఱకు నిర్మించిరి.

౧౧౭౬. ఆనోయజ్ఞాయ తక్షతఋభుమద్వయః క్రత్వేదక్షాయ సుప్రజావతీమిషమ్ ।

యథాక్షయామ సర్వవీరయావిశాతన్నః శర్ధాయధాసథాస్వింద్రియమ్॥ ౨॥

దం॥ ఋభువులారా! మాయజ్ఞముకొఱకు ప్రకాశించునట్టి హవిస్సునుగలిగించుఁడు. సత్కర్మకొఱకు, బలముకొఱకు మంచిపుత్రపౌత్రులుగల అన్నమునుగలుగఁజేయుఁడు. పుత్రపౌత్రయుక్త సంతానముతోఁ గూడ నెట్లుసుఖముగానుందుమో (అందుకుఁదగినట్లు) ధనమును మాకుబలము కొఱకుఁ జక్కగానిండు.

౧౧౭౭. ఆతక్షతసాతి మస్మభ్యమృభవః సాతింరథాయసాతి మర్వతే నరః ।

సాతింనోజైత్రీంసంమహేత విశ్వహాజామిమజామింపృతనాసుసక్షణిమ్॥ ౩॥

వం॥ యాగము వృద్ధినొందించు ఋభువ్రులారా! కర్మలాచరించియూక్తై పొందవగిన ధనమును జక్కఁగఁజేయుఁడు. కొడుకులు మొదలగు వారికి ధనమును నిర్మింపుఁడు. అశ్వముల కొఱకు ధనమునిర్మింపుఁడు. ఎల్లప్పుడును యుద్ధములందు బంధువునైనను బంధువుగాని వానినైనను మమ్ము దిరస్కరించువానిని దిరస్కరింతుముగాక. (నరక=యాగము వృద్ధిచేయుఅని)

౧౧౭౮. ఋభుక్షణమింద్రమాహువఊతయ ఋభూన్వాజాన్మరుతః సోమపీతయే ।

ఉభామిత్రావరుణా నూనమశ్వినా తేనో హిన్వంతుసాతయేఃధియే॥ ౪॥

వం॥ గొప్పవాఁడయిన యింద్రుని రక్షణకొఱకుఁ బిలుచుచున్నాము. ఋభువిభ్వాజులను ముగ్గురను, మరుత్తులను సోమపానముకొఱకుఁ బిలుచుచున్నాము. కలిసియున్న మిత్రావరుణులను అశ్వినీదేవతలను ముఖ్యముగాఁ బిలుచుచున్నాము. ఆదేవతలు మమ్ముఁధనముకొఱకును కర్మలకొఱకును శత్రుజయముకొఱకును బ్రేరేపింతురుగాక.

౧౧౭౯. ఋభుర్భరాయ సంశిశాతు సాతిం సమర్య జిద్వాజో అస్మాఁ అవిష్టు ।

తన్నోమిత్రో వరుణో మామహంతా మదితిః సింధుః పృథివీఉతద్యౌః॥ ౫॥

వం॥ (మొదటివాఁడయిన) ఋభువనువాఁడు మాకుధనమును యుద్ధముకొఱకు అనుకూలముగాఁ గలుగఁజేయునుగాక. యుద్ధములందు జయశీలుఁడయిన వాజుఁడను మూఁడవ ఋభుఁడు మమ్ము రక్షించుఁగాక? మాప్రార్థనను మిత్రాదిదేవతలాగ్గరును రక్షింతురుగాక.

---

సూక్తము. ౧౧౨.

(ఋషి - కుత్సుఁడు; దేవత - మొదటి ఋక్కునందు మొదటి పాదమునకు ద్యావాభూములు, రెండవపాదమునకు అగ్ని, అవశిష్ట సూక్తమునకు నశ్వినీదేవతలు; ఛందస్సు - ౨౪.౨౫ త్రిష్టుపు - తక్కినవి జగతి)

౧౧౮౦. ఈళేద్యావాపృథివీ పూర్వచిత్తయేగ్నిం ఘర్మంసురుచంయామన్నిష్టయే ।

యాభిర్భరే కారమంశాయ జిన్వథస్తాభిరూషు ఊతిభిరశ్వినాగతమ్॥ ౧॥

దం॥ ముందుగాఁ దెలియుటకుగా ద్యులోకభూలోకములను స్తుతించుచున్నాను. అశ్వినీదేవతలురాగా యాగముకొఱకు ప్రజ్వలించుచున్నట్టి, మంచికాన్తిగలట్టి (ఆహవనీయ) అగ్నిని స్తుతించుచున్నాను. ఓ యశ్వినీదేవతలారా! యుద్ధమందు జయప్రాప్తి కొఱకు ఎట్టువంటి రక్షణలతోఁగూడవచ్చి శంఖమును గట్టిగా నూదుచున్నారో అట్టి రక్షణలతోఁగూడ మమ్ము గుఱించిరండు (రక్షణ = సాధనము)

౧౧౭౯. యువోర్దానాయ సుభరా అసశ్చతో రథమాతస్థుర్వచసం న మన్తవే ।
యాభిర్ధియోఽవథః కర్మన్నిష్టయే తాభిరూషు ఊతిభిరశ్వినాగతమ్॥ ౨

దం॥ చక్కఁగా స్తుతింపఁబడునట్టి, ఇతరాసక్తిలేనట్టి, ఓ యశ్వినులారా! మీయొక్క రథమును దానముకొఱకు పండితుఁడు తెలియఁదగిన యర్థమునకై వాక్కును స్వీకరించినట్లు అవలంబించితిరి. (ఏపదము ఏ యర్థము సరిగా నిచ్చునో పండితుఁడెఱిఁగి వాడుకొనునని తా.) కర్మయందు యాగము కొఱకు బుద్ధిశాలురయినవారిని యే రక్షణలతో రక్షించుచున్నారో ఆరక్షణలతో ఇత్యాది పూ॥

౧౧౮౦. యువంతాసాం దివ్యస్యప్రశాసనే విశాంక్షయథో అమృతస్యమజ్మనా ।
యాభిర్ధేనుమస్వం పిన్వథోనరా తాభిరూషు ఊతిభిరశ్వినాగతమ్॥ ౩

దం॥ యజ్ఞము నెఱవేర్చు నశ్వినులారా! ద్యులోకమునందుఁ బుట్టిన సోమరసపానము వల్లఁ గల్గిన బలముతో మీరు మూఁడులోకములలోనుండు ప్రజలయొక్క శిక్షణ (= నేర్పుటలో) ముందుసమరులగుచున్నారు ఏరక్షణలతో గొడ్డుటావును (శయుఁడను ఋషికి) పాలిచ్చునట్లు చేసితిరో ఆరక్షణతో నని పూర్వవతు.

౧౧౮౧. యాభిః పరిజ్మా తనయస్య మజ్మనా ద్విమాతా తూర్షు తరణిర్విభూషతి ।
యాభిస్త్రిమన్తు రభవద్విచక్షణ స్తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౪॥

దం॥ వాయువు తన పుత్త్రుఁడగు నగ్నియొక్క బలముతోఁగూడి ద్యులోకభూలోకములను నిర్మించువాఁడయ్యెను. అశ్వినులారా! యేరక్షణలతో సూర్యుఁడు శీఘ్రము పనువెత్తువారిలో బాగుగాఁ బరుగెత్తువాఁడయ్యెనో, యేరక్షణలతో మూఁడుయాగములు తెలిసిన (పాకయజ్ఞ, హావిర్యజ్ఞ, సోమయజ్ఞములు) కక్షీవంతుఁడు మిక్కిలి తెలివికలవాఁడయ్యెనో అట్టిరక్ష. పూర్వవతు.

౧౧౨ ౫. యాభీ రేభం నివృతం సితమద్భ్య ఉద్వందన మైరయతం స్వర్దృశే ।

యాభిఃకణ్వం ప్రసిషాసంత మావతం తాభిరూషు ఊతిభి రశ్వినా గతమ్॥ ౫॥

తా॥ అశ్వినీదేవతలారా! బావిలో ద్రోయబడినట్టి, కట్టివేయబడినట్టి రేభఋషిని యేరక్షణల బయటికిఁ దీసితిరో అట్లే వందనుఁడను ఋషిని సూర్యునిజూచుటకు (నీటిలోనుండి పైకి లేవనెత్తిరో) కణ్వుని సూర్యతేజస్సు జూడఁగోరువానిని (ఈఋషిని రాక్షసులంధకారములోఁ బడివేసిరట!) ఏరక్షణలతో రక్షించితిరో ఆరక్షలతో పూర్వవత్తు.

౧౧౨ ౬. యాభిరంతకం జసమాన మారణే భుజ్యుంయాభి రవ్యథిభి ర్జిజిన్వథుః ।

యాభిః కర్కంధుం వయ్యంచ జిన్వథ స్తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౬॥

తా॥ శత్రువులచే నూతిలోఁ ద్రోయఁబడి హింసింపఁబడుచున్న అంతకుఁడను రాజర్షిని ఓ యశ్వినీదేవతలారా! యేరక్షణలతో రక్షించితిరో (సముద్రమధ్యను ద్రోయబడిన (భుజ్యుఁడను రాజర్షిని యేరక్షణలతో (సుఖకరమైన యెండలతో) దరిజేర్చి తృప్తినొందించితిరో కర్కంధువనువానిని, వయ్యుఁడను వానిని యేరక్షలతో రక్షించితిరో ఆ రక్షణ అని పూర్వవత్తు.

౧౧౨ ౭. యాభిఃశుచంతిం ధనసాం సుషంసదం తప్తంఘర్మ మోమ్యావంత మత్రయే ।

యాభిఃపృశ్నిగుం పురుకుత్సమావతం తాభిరూషు ఊతిభిరశ్వినాగతమ్॥ ౭॥

తా॥ అశ్వినీదేవతలారా! ధనముగల శుచంతియను వానిని మంచిసభతోఁ గూడినట్లు ఏరక్షణలతోఁ జేసితిరో, ఏ రక్షణలతో (బ్రహ్మంజనునిచే అగ్నిలోఁ బడవేయఁబడి) తపించిన ఘర్ముఁడను వీరుని అత్రికొఱకు సుఖవంతునిగా జేసితిరో, యేరక్షణలతోఁ బృశ్నిగుఁడనువానిని, పురుకుత్సుఁడను వానిని రక్షించితిరో అశ్వినులారా! ఆ మంచి రక్షణలతో మాయాగమునకు రండు.

౧౧౨ ౮. యాభిః శచీభిర్వృషణా పరావృజం ప్రాంధం శ్రోణం చక్షస ఏతవేకృథః ।

యాభిర్వర్తికాం గ్రసితా మముంచతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౮॥

చ॥ (ఇష్టములను) వర్షము కురిపించు నశ్వినీదేవతలారా! ఏ కర్మలతో (కుంటి వాడగు) పరావృత్తర్షి ని రక్షించితిరో, అంధర్షి ని (గుడ్డివాడు) చూచుటకు సమర్థునిగఁ జేసితిరో, యేరక్షణలతో (మోకాళ్లు లేని) శ్రోణార్షి ని నడచునట్లు చేసితిరో, యేరక్షలతో (తోడేలు మ్రింగిన) వర్తికయను పక్షిని విడిపించితిరో, ఆరక్షణలతో సుఖాగమనము చేయుఁడు.

౧౧౮౮. యాభిఃసింధుంమధుమంత మసశ్చతంవసిష్ఠం యాభిరజరావజిన్వతమ్ ।

యాభిఃకుత్సం శ్రుతర్యం నర్యమావతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥౯॥

సం॥ ఓ యశ్వినీ దేవతలారా! నదినిమధురోదకములుకల దానినిగాను ప్రవహించునట్లు ఏరక్షణలతోఁ జేసితిరో ముదిమిలేని యో యశ్వినులారా! వసిష్ఠఋషిని యేరక్షణలతో సంతోషపఱచితిరో, యేరక్షణలతో కుత్సుఁడు, శ్రుతర్యుఁడు, నర్యుఁడు అను ఋషులను రక్షించితిరో అట్టిరక్షణలతో సుఖాగమనము చేయుఁడు.

౧౧౮౯. యాభిర్విశ్పలాం ధనసామథర్వ్యం సహస్రమీహ్ళ ఆజావజిన్వతమ్ ।

యాభిర్వశమశ్వ్యం ప్రేణిమావతంతాభిరూషు ఊతిభిరశ్వినాగతమ్॥ ౧౦॥

దం॥ అశ్వినులారా! ధనాపేక్షగలదియు (కిక్కలు ఛేదించుటచే) నడువలేనట్టి విశ్పలయను నామెను బహుధనసాధ్యమగు యుద్ధమందు నడుచునట్టిదానింగా నేరక్షణలతోఁ జేసితిరో (అగస్త్య పురోహితుఁడగు ఖేలుఁడనురాజు భార్య విశ్పల) ఏరక్షణలతో అశ్వుఁడనువాని కొమారుఁడును, స్తుతించుచున్నవాఁడునగు వశుఁడను ఋషిని రక్షించితిరో ఆ రక్షణలతో స్వాగతము సేయుఁడు.

౧౧౯౦. యాభిః సుదానూ ఔశిజాయ వణిజే దీర్ఘశ్రవసే మధుకోశో అక్షరత్ ।

కక్షీవంతం స్తోతారం యాభిరావతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥౧౧॥

దం॥ శుభదాతలగు నశ్వినులారా! యుశిజయనునామె కొడుకైనట్టి, వర్తకము చేయుచున్నట్టి దీర్ఘశ్రవుఁడను ఋషికి ఏరక్షణలతో మేఘము వర్షోదకమునుగార్చెనో, స్తుతించునట్టి కక్షీవంతుని ఏరక్షలతో రక్షించితిరో ఆ రక్షలతో స్వాగతము చేయుఁడు (=సుఖముగారండు)

౧౧౯౧. యాభీరసాం క్షోదసోద్నః పిపిన్వథు రనశ్వం యాభీరథ మావతంజిషే ।
యాభిస్త్రిశోక ఉస్రియా ఉదాజతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥

దా॥ అశ్వినీ దేవతలారా! ఎండిపోయినసదిని గట్లనిండ నేరక్షణాలతో బూరించితిరో గుఱ్ఱాలులేని మీ రథమును జయముపొందుటకు దనంతనదే నడచునట్లు చేసితిరో, యేరక్షణలతో (కణ్వపుత్రుడయిన) త్రిశోకుండనువాఁడు (అపహరింపఁబడిన) గోవులను (రాక్షసులనుండి) పొందెనో. ఆ రక్షణలతో సుఖముగారండు. (రక్షణ=సాధనము; సామర్థ్యము; ఉపాయము)

౧౧౯౨ యాభిఃసూర్యం పరియాథః పరావతి మంధాతారం క్షైత్రపత్యేష్వావతమ్ ।
యాభిర్వి ప్రం ప్రభరద్వాజ మావతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥౧౩॥

దం॥ అశ్వినీ దేవతలారా! దూరమునందుండు సూర్యుని (రాహువుమింగినపుడు) ఏ రక్షలతో రక్షింపసంచరించితిరో, మాంధాతయను ఋషిని ఎట్లుక్షేత్రపాలకుని కొఱకుఁ జేయుకర్మలందు రక్షించితిరో, ఏరక్షలతో బుద్ధిశాలియగు భరద్వాజుని రక్షించితిరో ఆరక్షలతో సుఖముగారఁడు.

౧౧౯౩. యాభిర్మహా మతిథిగ్వం కశోజువం దివోదాసం శంబరహత్య ఆవతమ్ ।
యాభిః పూర్భిద్యే త్రసదస్యు మావతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥౧౪॥

దం॥ అశ్వినీ దేవతలారా! గొప్పవాఁడయినట్టి, అతిథులాశ్రయింపఁదగినట్టి (రాక్షసబాధచేత) ఉదకముల మధ్యఁబడఁబోవునట్టి దివోదాసుఁడను రాజర్షిని శంబరుఁడను అసురుని జంపునపుడు ఏరక్షణలతో రక్షింతిరో, యుద్ధమందు పురుకుత్సఋషికొమారుఁడయిన త్రసదస్యు ఋషినిరక్షించితిరో ఆరక్షణలతో సుఖాగమనముచేయుఁడు.

౧౧౯౪. యాభిర్వమ్రం విపిపానముపస్తుతం కలింయాభిర్విత్తజానిం దువస్యథః ।
యాభిర్వ్యశ్వ ముతపృథి మావతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥౧౫॥

దం॥ ఓ యశ్వినీదేవతలారా! (విఖనుని కొడుకు) వమ్రుఁడను ఋషిని భూసారము మాత్రముఁ దినుచు నందఱిచే శ్లాఘింపఁబడుచున్నవానిని యేరక్షణలతో

రక్షించిరో, భార్యను బొందినట్టి కలియను ఋషిని యేరక్షణలతో రక్షించితిరో మఱియు గుఱ్ఱములు పోయినట్టి (వేనునికొడుకు) పృథియను ఋషిని యేరక్షణలతో రక్షించితిరో అట్టి రక్షణలతో రండు.

౧౧౨-౧౬. యాభిర్నరా శయవే యాభిరత్రయే యాభిః పురా మనవే గాతుమీషథుః ।
యాభిః శారీరాజతం స్యూమరశ్మయే తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౧౬॥

దం॥ సర్వకర్మలను ప్రేరించునట్టి (= నరా, అనుదానికి) అశ్వినులారా! పూర్వకాలమందు శయుఁడను ఋషికొఱకు దుఃఖము లేకుండు మార్గమును ఏరక్షణలతో మీరు చేసితిరో, అట్లే అత్రికొఱకును మార్గమును ఏరక్షణలతో జేసితిరో (నూఱు ద్వారాల యంత్రగృహములో అత్రిని రాక్షసులు పడవేసిరట! అతని కశ్వినులు దారి కల్పించిరి.) మనువను రాజర్షికి బ్రతుకు మార్గము చేసితిరో (వ్యవసాయము చేసుకొనుటకు దారి) స్యూమరశ్మియను ఋషికి వెనురుతోఁ జేసిన బాణమును శత్రువులమీఁదఁ బడునట్లు ఏ రక్షణలతో చేసితిరో ఆరక్షణలతో మమ్ము రక్షింపరండు.

౧౧౨ ౧౭. యాభిః పఠర్వా జఠరస్య మజ్మనాగ్ని ర్నాదీదేచ్చిత ఇద్ధో అజ్మన్నా ।
యాభిః శర్యాతమవథో మహాధనే తాభిరూషు ఊతిభిరశ్వినాగతమ్॥ ౧౭॥

దం॥ అశ్వినీదేవతలారా! శరీరముయొక్క బలముతోఁ గూడిన పఠర్వుఁడను రాజర్షి యుద్ధమందు నే మీరక్షలతో (కట్టెలచే) వృద్ధిపొందిన యజ్ఞాగ్నివలెఁ బ్రకాశించెనో శర్యాతుఁడను వానిని (ఇంద్రునితో నెదిరించినవానిని) యేరక్షణలతో యుద్ధమందు రక్షించితిరో ఆరక్షణలతో రండు.

౧౧౨ ౧౮. యాభి రంగిరో మనసా నిరణ్యథోఽగ్రం గచ్ఛథో వివరే గో అర్ణసః ।
యాభిర్మనుం శూరమిషా సమావతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౧౮॥

దం॥ అంగిరసుని గోత్రమునందుఁ బుట్టినవాఁడా! నీవు స్తుతించుము. ఓ యశ్వినీదేవతలారా! స్తుతిచేత (ప్రీతులరై) యేరక్షణలతో మిగుల మీరు సంతోషింపఁ జేయుదురో, గోరూపధనముయొక్క ద్వారమందు (పణిదాచిన గోవులను విడిపిం

నని తా.) ఏ రక్షలతో ముందుగాఁ బోయితిరో; శౌర్యవంతుఁడైన మనువను వానిని అన్నముచేతను (అనఁగా యవలు మొ విత్తులిచ్చి వ్యవసాయము చేయించిరని తా.) మేరక్షణలతో రక్షించితిరో ఆరక్షణలతో రండు.

౧౧౯. యాభిః పత్నీ ర్విమదాయ న్యూహథురాఘవా యాభిరరుణీ రశిక్షతమ్ ।
యాభిః సుదాస ఊహథుః సుదేవ్యం౧ తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౧౯॥

దం॥ అశ్వినీదేవతలారా! విమదుఁడను రాజర్షితో భార్యను నెట్టి రక్షణలతో గలిపితిరో (పురుమిత్రుని కూతుగు తన పెనిమిటితో నెదిరించినది. ఆమెను బోధించి మరల కలిపినారట!) ఎట్టి రక్షణలతో నెఱ్ఱని గోవులను (స్తుతికర్తలకు) ఇచ్చితిరో సుదాసుఁడను రాజునకు శ్రేష్ఠమయిన ధనము నే రక్షణలతో నిచ్చితిరో ఆ రక్షణలతో రండు.

౧౨౦. యాభిః శంతాతీ భవథో దదాశుషే భుజ్యుం యాభిరవథో యాభిరధ్రిగుమ్ ।
ఓమ్యావతీం సుభరా మృతస్తుభం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౨౦॥

దం॥ ఆశ్వినీదేవతలారా! హవిస్సులనిచ్చు యజమానునకు నేరక్షణలతో సుఖము నిచ్చువారగుచున్నారో, యేరక్షలచేత భుజ్యుని రక్షించితిరో, వేటితో అధ్రిగువను వానిని ఋతస్తుప్పనువానిని (వీరు ఋషులే) సుఖముగల సుభరయనుదానిని చక్కఁగ రక్షించితిరో ఆరక్షణలతో రండు.

౧౨౧. యాభిః కృశాను మసనే దువస్యథో జవే యాభిర్యూనో అర్వంత మావతమ్ ।
మధుప్రియం భరథః యత్సరడ్భ్య స్తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౨౧॥

దం॥ ఓ యశ్వినులారా! (సోమలతనమ్మునట్టి) కృశానుఁడను వానిని యుద్ధమందేరక్షణలతోరక్షించితిరో, ఏరక్షణలతో వేగముప్రవర్తించిన యౌవనవంతుఁడగు పురుకుత్సునియశ్వమును రక్షించితిరో, తేనెటీగల అందఱికిష్టమగు తేనెను ఏరక్షణలతో సంపాదించితిరో ఆరక్షణలతో రండు.

౧౨౨. యాభిర్నరం గోషుయుధం నృషాహ్యే క్షేత్రస్య సాతా తనయస్య జిన్వథః ।
యాభీరథాఁ అవథో యాభిరర్వతస్తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౨౨॥

వం॥ అశ్వినులారా! గోవ్రుల్లకై యుద్ధముచేయుచున్న యజమానుని యేరక్షలతో యుద్ధమందు రక్షించితిరో, పొలముకొరకు గోమాంసముకొరకు, ధనముకొరకు నే రక్షలతో రక్షించితిరో, యజమానుని రథములను, గుఱ్ఱములను ఏ రక్షణలతో రక్షించితిరో ఆరక్షణలతో రక్షింపుడు.

౧౨౦౨. యాభిః కుత్సమార్జునేయం శతక్రతూ ప్రతుర్వీతిం ప్రచదభీతి మావతమ్ ।

యాభిర్ధ్వసంతిం పురుషంతి మావతం తాభిరూషు ఊతిభి రశ్వినాగతమ్॥ ౨౩॥

వం॥ బహువిధకర్మలుగల అశ్వినీదేవతలారా! యింద్రపుత్రుండైన కుత్సుండను వానిని యేరక్షణలతో రక్షించిరో, తుర్వీతియను వానిని దభీతియను వానిని ధ్వంసంతియను పేరుపొందిన పురుషంతి మహర్షిని యేరక్షణలతో రక్షించితిరో ఆ రక్షణలతో రండు.

౧౨౦౩. అప్నస్వతీ మశ్వినా వాచమస్మే కృతం నోదస్రా వృషణా మనీషామ్ ।

అద్యూత్యేఽవసే నిహ్వయే వాం వృధేచనో భవతం వాజసాతౌ॥ ౨౪॥

దం॥ అశ్వినులారా! మా వాక్కును విహిత కర్మలతోం గూడినదానింగాం జేయుండు. వర్షము గురిపించువారగు శత్రునాశకులారా! మా బుద్ధిని సర్వముం దెలియుదానింగా నొనర్పుండు. తెల్లవారుజామున మిమ్ము రక్షణము కొఱకుం బ్రార్థించుచున్నాను. మీరు మాయొక్క వృద్ధికొఱకు అన్నప్రదాత లగుదురుగాక. (విషయున్నష్టము)

౧౨౦౪. ద్యుభిరక్తుభిః పరిపాతమస్మా నరిష్టేభి రశ్వినా సౌభగేభిః ।

తన్నోమిత్రో వరుణో మామహంతామదితిః సింధుః పృథివీ ఉతద్యౌః॥ ౨౫॥

దం॥ అశ్వినులారా! పగళ్లతోను, రాత్రులతోను మమ్ము రక్షింతురుగాక. బాధింపంబడక ఉత్సాహము కలిగించు ధనములచేత మమ్ము రక్షింపుడు. మాయొక్క ఆ ప్రార్థనను మిత్రాది దేవతలార్గురును రక్షింత్రుగాక.

—:-౦-:—

## అష్టమాధ్యాయము.

---

### సూక్తము ౧౧౩.

కుత్సఋషి, త్రిష్టుప్ ఛందము, ఉషదేవత.

౧.౨౦౫. ఇదం శ్రేష్ఠం జ్యోతిషాం జ్యోతిరాగాచ్చిత్రః ప్రకేతో అజనిష్టవిభ్వా ।
యథాప్రసూతా సవితు స్సవాయ ఏవారాత్ర్యుషసే యోనిమారైక్॥ ౧॥

వం॥ వెలుఁగులన్నిఁటిలోను ఉషస్సుయొక్క వెలుఁగు శ్రేష్ఠము. అది (తూర్పున) వచ్చెను. అదిరాఁగానే వృద్ధినొందినదాని సంబంధమైన కిరణము సర్వవ్యాపియై యంతటనుదయించెను. ఎట్లురాత్రి సూర్యునివల్ల బుట్టినదో అట్లే ఉషోదేవత తృప్తికై రాత్రికూడస్థానముగలిగించెను (రాత్రిఉషస్సును కన్నదని తా)

౧.౨౦౬. ఋశద్వత్సా రుశతీశ్వేత్యాగాదారైగు కృష్ణాసద నాన్యస్యాః ।
సమానబంధూ అమృతే అనూచీద్యావా వర్ణంచరత ఆమినానే॥ ౨॥

వం॥ ప్రకాశించుచున్నదియు ప్రకాశించు (సూర్య)పుత్రుఁడుగలదియునగు ఉష ఉద యించుచున్నది. ఈ యుషయొక్క జన్మములను రాత్రిసంపాదించుచున్నది. ఈరాత్ర్యు షస్సులు రెండును సమానబంధువగు సూర్యునితోఁ గూడినవై యొకదానినొకటి వెం బడించుచు సర్వప్రాణుల రూపమును మదిమినొందించుచుఁ బ్రకాశించుచుఁ దిరుగుచున్నవి.

౧.౨౦౭. సమానో అధ్వాస్వస్రో రనన్తమన్యాన్యా చరతో దేవశిష్టే ।
నమేథేతేన తస్థతుః సుమేకే నక్తోషాసా సమన సావిరూపే॥ ౩॥

వం॥ అక్కచెల్లెండ్రగు రాత్ర్యుషస్సులయొక్క సంచారమార్గము ఒకటియే. ఆమార్గము అనన్తము. ఆమార్గమందు సూర్యునిచే ఆజ్ఞాపింపఁబడి ఒకొ్కకటి నడ చుచున్నది. మంచిజన్మములుకల రాత్ర్యుషోదేవతలు వేర్వేఱురూపములుకలవైనను ఐకమత్యముకలవై ఒకదానినొకటి బాధింపలేవు. ఒకపుడును నిలిచియుండవు (అనఁగాఁ దిరుగుచున్నవని తా.)

౧౨౦౮. భాస్వతీ నేత్రీసూనృతానా మచేతి చిత్రావిదురో న ఆవః ।
పార్ప్యా జగద్వ్యునో రాయో అఖ్యదుషా అజీగర్భువనానివిశ్వా ॥ ౪ ॥

టీ॥ మిగులఁ బ్రకాశించునట్టి, వాక్కుల కధికారియగునట్టి ఉషోదేవత (తెల్లవారి
తేనే అందఱు మాట్లాడుదురు. పక్షులు కూయును అని తా.) తెలియం బడెను.
తెలియఁబడిన ఆయుష మా ద్వారములను ప్రకాశింపఁ జేయుచున్నది. (చీకటిలో
నుండి బయలఁదీసెనని తా.) సర్వప్రపంచమును బ్రకాశింపఁ జేసి మా ధనములను
మిగుల బ్రకాశము కలవానిఁగఁ జేసెను. (ధనము = వస్తువు) ఆ యుష సకలలోక
ములను బయలువఱచుచున్నది. (చీఁకటిలో నదివఱకు మునిఁగిన వాటినని తా.)

౧౨౦౯. జిహ్మశ్యేచరితవే మఘోన్యాభోగయ ఇష్టయేరాయ ఉత్వం ।
దభ్రంపశ్య ద్భ్య ఉర్వియా విచక్షఉషా అజీగర్భువనానివిశ్వా ॥ ౫ ॥

టీ॥ ఒకనిని గుఱించి భోగములనుభవించుటకు, మఱియొకనిగూర్చి యాగము
చేయుటకు, మఱొకని గుఱించి ధనముకొఱకు ఆయుష అగుచున్నది. కొంచెముగాఁ
జూచు జనులకు మిక్కిలి వెలుఁగు కలుగుటకు, విస్తీర్ణమగు నుష సమస్త భువనము
లను తన ప్రకాశముచేత బయలువఱచుచున్నది. ధనవంతురాలయిన యుష వంక
రగాఁ బరుండి నిద్రించువారు లేచి తిరుగునట్లు చేయుచున్నది.

౧౨౧౦. క్షత్రాయ త్వంశ్రవసే త్వంమహీయా ఇష్టయేత్వ మర్థమివత్వ మిత్యై ।
విసదృశా జీవితాభి ప్రచక్ష ఉషా అజీగర్భువనాని విశ్వా ॥ ౬ ॥

టీ॥ ధనము కొఱకు ఒకనినిగూర్చి, అన్నమున కొకనిగూర్చి గొప్పదగు యజ్ఞము
కొఱకొకనినిగూర్చి ఉష ఉపయించుచున్నది. కావలసిన వస్తువును గుఱించి ఒకనిని,
నానారూపకృషి వాణిజ్యాదుల గుఱించి యింకొనిని మేల్కొల్పుచున్నది. (ఇట్లు)
సకలభూతములను (చీఁకటిలోనుండి) బయలుపఱచుచున్నది. (ఓ యుషా! నీవొక
నికి ధనమునకై యింకొకని కన్నమునకై నానావృత్తులకై యిత్యాదిగాఁగూడ నన్వ
యింప వచ్చును.)

౧౨౧౧. ఏషాదివోదుహితా ప్రత్యదర్శి వ్యుచ్ఛంతీ యువతిః శుక్రవాసాః ।

విశ్వస్యేశానా పార్థివస్య వస్వఉషో అద్యేహ సుభగే వ్యుచ్ఛ॥ ౭॥

దం॥ ద్యులోకమునకుఁ గూతురయిన యీయుష చీఁకటిఁ బోఁగొట్టుచు ఫలముని చ్చుచున్నదై, తెల్లనివస్త్రముగట్టుకొన్నదై, సకలమైన భూసంబంధమైన ధనఁబునకు ప్రభువగునదియై కనఁబడుచున్నది. చాలధనముగల ఓ యుషా! నీవుయిపుడు ఈ యజ్ఞశాలలో అంధకారమును బోఁగొట్టుము.

౧౨౧౨. పరాయతీనామన్వేతిపాథ ఆయతీనాం ప్రథమాశశ్వతీనాం ।

వ్యుచ్ఛంతీ జీవముదీరయం త్యుషామృతంకంచన బోధయంతీ ౮॥

దం॥ కడచనినట్టి, రాఁబోవునట్టి ఉషస్సుల స్థానమును ఇపుటి యుష యనుసరించు చున్నది! అనేకోషస్సులకు మొదటిదై, చీఁకటిని దొలఁగించుచున్నదై, ప్రాణుల జీవములను మీఁదికి లేవనెత్తుచున్నదై, చచ్చినవానివలె నిద్రించుచుపరితివానిని మేల్కొ ల్పుచున్నదగుచు (ఉషప్రవర్తిల్లుచున్నది)

౧౨౧౩. ఉషోయదగ్నిం సమిధేచకర్థ వియదావశ్చక్షసా సూర్యస్య ।

యన్మానుషాన్యక్ష్యమాణాఁ అజీగస్తద్దేవేషు చకృషేభద్రమప్నః॥ ౯॥

దం॥ ఓ యుషస్సా! నీవుఅగ్నిని (గార్హపత్యాహవనీయ దక్షిణాగ్నులను ఉదయము నపరిజ్వలింపఁ జేసిహోమముసేతురు) పరిజ్వలించుకొఱకు నేమిచేసతివి? జగత్తునం తటిని సూర్యకాంతితో చీఁకటినుండితొలఁగించితివి, మనుష్యులను యాగములు చేయు వారింగా చేసితివి. వీటన్నిఁటినిబట్టి ఓ యుషోదేవతా! దేవతలందఱిలో నీవే మంగళ కరమైన కర్మను జేయుచున్నావు. (ఉషఃకాలమందే అందఱున్ని పనులుసేతురని)

౧౨౧౪. కియాత్యా యత్స మయాభవాతి యావ్యూషుర్యాశ్చ నూనంవ్యుచ్ఛాన్ ।

అనుపూర్వాః కృపతే వావశానా ప్రదీధ్యానా జోషమన్యాభిరేతి॥ ౧౦॥

దం॥ ఓ యుషా! యీ ప్రకాశించినయుషస్సు ఎంత కాలముండఁగలదు? (వేగమే పోవునని తా॥) పూర్వము ఏయుషస్సులు ఉదయించినవో యింకనేవి నిశ్చయముగా నుదయింపఁగలవో! కిరణములుగల యుషస్సులను ఇప్పటియుషస్సు అనుకరించుచున్నది. (సాటియగుచున్నదని తా॥) మిగుల ప్రకాశించుచున్నయుష రాఁబోవు మనుష్యులతో కలిసికొనుచున్నది. (ఉషస్సు అన్నిదినములందుఁగలదని తా॥)

౧౨౧౫. ఈయుష్టేయే పూర్వతరా మపశ్యన్వ్యుచ్ఛన్తీ ముషసం మర్త్యాసః ।

అస్మాభిరూను ప్రతిచక్ష్యాభూదో తే యన్తియే అపరీషు పశ్యాన్॥ ౧౧॥

దం॥ ఏ మనుష్యులు వెలుఁగునిచ్చుచున్న పురాతనమైన యుషస్సును జూచిరో అట్టివారు గతించిరి. మాచే నిపుడు గనుపించు నుషస్సుకూడ నట్టిదే యయ్యెను. రాఁబోవు రాత్రులందుఁగూడ నే మనుష్యులుషోదేవతను జూచుచున్నారో వారు అప్పుడే పోవుచున్నారు.

౧౨౧౬. యావయద్ద్వేషా ఋతపా ఋతేజాః సుమ్నావరీ సూనృతా ఈరయన్తీ ।

సుమంగలీర్బిభ్రతీ దేవవీతిమిహాద్యోషః శ్రేష్ఠతమావ్యుచ్ఛ॥ ౧౨॥

దం॥ శత్రువులం బాఱఁదోలునట్టి, యజ్ఞము పాలించునట్టి, సుఖము నొసంగునట్టి, చక్కని వాక్కులను ప్రకటించునట్టి (పశుపక్ష్యాదులు ధ్వనించుననితా.) సుమంగళియగునట్టి, యజ్ఞమును శోభించునట్టి, ఉషోదేవత నోసియో ఓ యుషోదేవీ! శ్రేష్ఠురాలవైన నీవు ఈ యాగమందు నిపుడు చీఁకటిని తొలఁగించుము.

౧౨౧౭. శశ్వత్పురోషా వ్యువాస దేవ్యథో అద్యేదంవ్యావో మఘోనీ ।

అథోవ్యుచ్ఛాదుత్తరాఁ అనుద్యూనజరామృతా చరతిస్వధాభిః॥ ౧౩॥

దం॥ విహరించుచున్న ఉషోదేవత పూర్వకాలమందు నెల్లప్పుడు చీఁకటిని బోఁగొట్టుచునే యుండెను. తరువాత నిప్పుడు ధనవంతురాలగు నుషోదేవత (చీఁకటిలో మునిగిన) ఈ ప్రపంచమును బయలుపఱచెను. తరువాత రాఁబోవు దినములయందుఁ జీఁకటిం బోఁగొట్టును. ముదిమిలేని చావులేని ఉషోదేవత తన కాన్తులతో సంచరించుచున్నది.

౧౨౧౮. వ్యంజిభిర్దివ ఆతాస్వద్యౌదప కృష్ణాం నిర్ణిజం దేవ్యావః ।

ప్రబోధయంత్యరుణేభిరశ్వైరోషా యాతి సుయుజా రథేన॥ ౧౪॥

దం॥ అంతరిక్షమునకు సంబంధించిన దిక్కులందు ఉషోదేవత ప్రకాశముగల తేజస్సులతో వెలుంగుచున్నది. ఈ యుషోదేవి అంధకారమును రూపులేని దానింగ జేసెను. ఎఱ్ఱనగు (అశ్వములవంటి) తన కిరణములతోం గూడిన రథముతో (నిదురించువారిని) మేల్కొల్పుచు వచ్చుచున్నది.

౧౨౧౯. ఆవహంతీ పోష్యా వార్యాణి చిత్రం కేతుం కృణుతే చేకితానా ।

ఈయుషీణాముపమా శశ్వతీనాం విభాతీనాం ప్రథమోషా వ్యశ్వైత్॥ ౧౫॥

దం॥ పోషింపందగిన, కోరందగిన ధనములను కలుగంజేయుచు సమస్తప్రపంచమును మేల్కొల్పుచు అధికజ్ఞానమును గలిగించుచున్నది. సంచరించుచున్న అనేకములైన ఉషస్సులయొక్క సమీపమందుం బ్రకాశించుచున్న రాంబోవు నుషస్సులకు మొదటిదగు నుషోదేవత (తేజస్సుతో) వృద్ధిఁబొందెను.

౧౨౨౦. ఉదీర్ధ్వం జీవో అసుర్న ఆగాదప ప్రాగాత్తమ ఆ జ్యోతిరేతి ।

ఆరైక్పంథాం యాతవే సూర్యాయాగన్మ యత్ర ప్రతిరంత ఆయుః॥ ౧౬॥

దం॥ (ఓ మనుష్యులారా!) పాన్పులమీఁదనుండి లేవండి. మన శరీరము నిల్చుటకుఁ బ్రాణము వచ్చినది. చీఁకటి పోయినది. ఆ (ప్రాణరూప) తేజస్సువచ్చుచున్నది. సూర్యునియొక్క మార్గమును ప్రకటించుచున్నది. జీవనమునకై యెచ్చట నన్నము నమృద్ధిగ దొఱకునో యచటికిఁ బోదము.

౧౨౨౧. స్యూమనా వాచ ఉదియర్తి వహ్నిః స్తవానో రేభ ఉషసో విభాతీః ।

అద్యా తదుచ్ఛ గృణతే మఘోన్యస్మే ఆయుర్ని దిదీహి ప్రజావత్॥ ౧౭॥

దం॥ స్తోత్రముచేయుచున్న రేభఋషి వెలుఁగుచున్న యుషస్సులను స్తుతించుచున్నవాఁడై స్తుతికుపయోగించు మంత్రములను ఉచ్చరించుచున్నాఁడు. ధనవంతురాలగునో యుషా! యీసమయమున స్తుతికర్తకు ఆచీఁకటిని బోఁగొట్టుము. మాకొఱకు పుత్రపౌత్రులతోఁ గూడినయన్నమును ఇమ్ము.

౧౨౨౨. యాగోమతీరుషసః సర్వవీరా వ్యుచ్ఛంతి దాశుషే మర్త్యాయ ।

వాయోరివ సూనృతానా ముదర్కే తా అశ్వదా అశ్నవత్సోమసుత్వా॥ ౧౮॥

టీ॥ హవిస్సుల నిచ్చునట్టి యజమానునికై; అనేకవీరులు కలట్టి, గోవులు కలట్టి, యేయుషస్సులు; చీకటిని బోఁగొట్టుచున్నవో; వాయువువలె శీఘ్రము పరువెత్తునట్టి, స్తుతి వాక్కులయొక్క సమాప్తికలుఁగగానే గుఱ్ఱాల నొసంగునట్టి యా యుషో దేవతలను సోమమిచ్చి నీయజమానుఁడు పొందును గాక! (సోమమిచ్చియుషో దేవత నాశ్రయించుఁగాకని తా.)

౧౨౨౩. మాతా దేవానా మదితేరనీకం యజ్ఞస్య కేతుర్బృహతీ విభాహి ।

ప్రశస్తికృద్బ్రహ్మణేనో వ్యు౹చ్ఛానో జనేజనయ విశ్వవారే॥ ౧౯॥

టీ॥ ఓ ఉషో దేవతా! నీవు దేవతలకు తల్లివి. అదితిదేవికి ప్రతిస్పర్ధినివి (ఎదురుతగులునది) యజ్ఞమునకు జండావంటిదానవు (ప్రకటించునదని తా.) పూజ్యురాలవై విరాజిల్లుము. మాస్తుతిని మెచ్చుకొనుచు మా మంత్రములకు ఉదయించుము. అందఱిచేతను గోరఁబడుచున్న యో యుషోదేవతా! మమ్ములనందఱి జనులలో నుంపుము.

౧౨౨౪. యచ్చిత్రమప్న ఉషసోవహంతీ జానాయ శశమానాయ భద్రం ।

తన్నోమిత్రో వరుణో మామహంతా మదితిః సింధుః పృథివీ ఉతద్యౌః॥ ౨౦॥

టీ॥ కూడఁబెట్టఁదగిన యే ధనమును ఉషోదేవతలు తెచ్చుచున్నారో హవిస్సులిచ్చిన స్తుతికర్తలకు శుభమయిన ధనము కలుగుచున్నది. ఆ మాధనమును మిత్రాది యార్గురు దేవతలు రక్షింత్రుగాక.

## సూక్తము. ౧౧౪.

౧౦ - ౧౧ త్రిష్టుభ, కుత్సఋషి, తక్కినవి జగతులు, రుద్రదేవత.

౧౨౨౫. ఇమా రుద్రాయ తవసే కపర్దినే క్షయద్వీరాయ ప్రభరామహే మతీః ।

యథా శమసద్ద్విపదే చతుష్పదే విశ్వం పుష్టం గ్రామే అస్మిన్ననాతురమ్॥ ౧॥

తా॥ ఏ విధముగా మా మనుష్యులకుఁ బశువులకును సుఖము కలుగునో అట్లు వృద్ధినొందిన జటాజూటముకలట్టి ధనికులయిన వాయువులు (శత్రువుల జయించునట్టి అని గాని) రుద్రుని కొఱకు ఈ స్తుతులను జేయుచున్నాము. అందువలన ఈ మా గ్రామమందు సమస్త ప్రాణిసముదాయమును రోగరహితమై వృద్ధిపొందినదగుఁగాక.

౧౨౨౬. మృళా నో రుద్రోత నో మయస్కృధి క్షయద్వీరాయ నమసా విధేమ తే ।

యచ్ఛం చ యోశ్చ మనురాయజే పితా తదశ్యామ తవ రుద్ర ప్రణీతిషు॥ ౨॥

తా॥ ఓ రుద్రుఁడా! మాకు సుఖమును గలిగింపుము మఱియు మాకు సుఖమును జేయుము ధనికులగు వాయువులు పుత్రులుగాఁగల లేక శత్రుల జయించిన నిన్ను హవిస్సులతోఁ బూజించుచున్నాము. మా తండ్రియగు మనువు రోగశమనమును భయనివారణమును (దేవతలవలనఁ బొంది) మాకిచ్చెను ఓ రుద్రా! నీనీతిబోధలు గలవును వాటిఫలములను అనుభవింతుము (అనఁగా నీతిని బోధించి ఆఫలములు గూర్పుమని తా.)

౧౨౨౭. అశ్యామ తే సుమతిం దేవయజ్యయా క్షయద్వీరస్య తవ రుద్ర మీఢ్వః ।

సుమ్నాయన్నిద్విశో అస్మాకమాచరారిష్టవీరా జుహవామ తే హవిః॥ ౩॥

తా॥ (ఇష్టార్థముల) వర్షించునట్టి రుద్రుఁడా! ధనికులగు వాయువులు కోమార్లగాఁగలట్టి నీయొక్క యనుగ్రహమును నీవారలమయిన మేము ఆ దేవతల కొఱకైన యాగములచేఁ బొందఁగలము. నీవును సుఖము గోరినవాఁడవగుచునే మా ప్రజలను గూర్చి రమ్ము. అందువల్ల మేము హింసింపఁబడని సంతానముగలవారమై నీకొఱకు హవిస్సును హోమమొనర్చుచున్నాము. (క్షయద్వీర = శత్రువుల సంహరించిన యను నర్థముకూడఁ గలదు.)

౧౨౨౮. త్వేషం వయంరుద్రం యజ్ఞసాధం వంకుంకవిమవసే నిహ్వయామహే ।
ఆరేఅస్మద్దైవ్యం హేళో అస్యతు సుమతి మిద్వయమస్యా వృణీమహే॥ ౪॥

వ॥ రక్షణము కొఱకుఁ బ్రకాశించునట్టి, యజ్ఞము నెరవేర్చునట్టి, కుటిల గమనము కలట్టి, అధికజ్ఞానముగలట్టి రుద్రుని భక్తితో ప్రార్థించుచున్నాము. ఆ రుద్రుఁడు దేవసంబంధమైన కోపమును మాకు దూరముగాఁ బాఱవేయుఁగాక. ఈ దేవుని యొక్క అనుగ్రహమునే మేము ప్రార్థించుచున్నాము.

౧౨౨౯. దివోవరాహ మరుషం కపర్దినం త్వేషం రూపం నమసా నిహ్వయామహే ।
హస్తేబిభ్రద్భేషజావార్యాణి శర్మ వర్మచ్ఛర్ది రస్మభ్యంయంసత్॥ ౫॥

వ॥ వరాహమువలె దృఢమయిన శరీరముకలట్టి, మిగుల కాంతి కలట్టి, జటాజూటముగలట్టి, దివ్య తేజస్సుకలట్టి (వేదాంతవేద్యమయిన) రూపముగలట్టి రుద్రుని, ద్యులోకమునుండి (రమ్మని) హవిస్సులతో పిలుచుచున్నాము. అందఱు కోరునట్టి ఔషధములను ఆ రుద్రుఁడు తనచేతియందు ధరించును మాకొఱకు ఆరోగ్యమును కవచమును, గృహమును ఇచ్చుఁగాక.

౧౨౩౦. ఇదంపిత్రే మరుతాముచ్యతే వచః స్వాదోః స్వాదీయో రుద్రాయవర్ధనం ।
రాస్వాచనో అమృతమర్త భోజనం త్మనేతోకాయ తనయాయమృళ॥ ౬॥

వ॥ మరుత్తులనెడు దేవతలకుఁ దండ్రియైన రుద్రుని కొఱకు తీపవస్తువు లన్నిటికంటెను మిగులఁ దియ్యనిది (రుద్రుని) ఉబ్బించునదియగు నీ స్తుతివాక్యము పలుకఁబడు చున్నది. మరణ ధర్మములేని యో రుద్రా! మనుష్యులకుపయోగించు భోజనమును మాకొఱకు నిమ్ము. అట్లే నన్నును బుత్రుని పౌత్రునింగూడ సుఖపెట్టుము.

౧౨౩౧. మానోమహాన్తముత మానో అర్భకం మానఉక్షంత ముతమానఉక్షితమ్ ।
మానోవధీః పితరం మోతమాతరం మానఃప్రియా స్తన్వో రుద్రరీరిషః॥ ౭॥

వ॥ ఓ రుద్రుండా! మాలోని శ్రేష్ఠవానిని జంపకుము. మఱియు మాపిల్లవానినిం జంపకుము. మాలో యౌవనవంతునిగాని కడుపులోనున్న వానింగాని జంపకుము, మాతండ్రిని దల్లినింగూడం జంపకుము. (ఎవ్వరిని జంపకుమని తా.)

౧౨౩౭. మానస్తోకే తనయే మానఆయౌమానో గోషుమానో అశ్వేషురీరిషః
వీరాన్మానో రుద్రభామితో వధీర్హ విష్మంత సదమిత్త్వాహవామహే॥ ౮॥

వ॥ ఓ రుద్రుండా! మాయొక్కపుత్రుని మనుమని హింసింపకుము. మా మనుష్యులను, మా గోవులను, మా అశ్వములను హింసింపకుము మావీరులయిన కొమాళ్లను కోపముకలవాఁడవయి (లేక వీర = యుద్ధభటుండు) చంపకుము. హవిస్సులుపట్టుకొన్న వారమయి యెల్లపుడు ప్రార్థించుచున్నాము.

౧౨౩౩. ఉపతేస్తోమాన్పశుపా ఇవాకరం రాస్వాపితర్మరుతాం సుమ్నమస్మే।
భద్రాహితేసు మతిర్మృళయత్తమాథావయ మవఇత్తే వృణీమహే॥ ౯॥

వ॥ ఓ రుద్రా! పశుపాలకుండు పసువులను అధికారికి వప్పగించునట్లు స్తుతిమంత్రములను నీకొఱకుసమర్పించుచున్నాను. మరుత్తులతండ్రీ! నాకొఱకు సుఖము నిమ్ము. నీయొక్క అనుగ్రహము మిగుల సుఖముగలిగించునది, మంగళకరమయినది కదా! మేమునీరక్షణను కోరుచున్నాము.

౧౨౪౪. ఆరేతే గోఘ్నముత పూరుషఘ్నం క్షయద్వీరసుమ్న మస్మేతే అస్తు।
మృళాచనో అధిచబ్రూహిదేవా ధాచనః శర్మయచ్ఛద్విబర్హాః॥ ౧౦॥

వ॥ శత్రువులనశింపఁ జేసినవాఁడా! (రుద్రా!) గోవులను గొట్టునట్టి, పురుషులను గొట్టునట్టి; నీయాయుధము మాకు దూరమునసుండుఁ గాక. మాయందు నీసంబంధమయిన ధనము, లేక, సుఖముకలుగుఁ గాక. మాకు సుఖకరుఁడవుకమ్ము. ప్రకాశించునట్టి యోరుద్రా! మావిషయమయి పక్షపాతముగాఁ బలుకుము. తరువాత జ్ఞానకర్మలకు బృంభువగు నీవుమాకుసుఖము నిమ్ము.

౧౨౩౫. అవో చామనమో అస్మాఅవస్యవః శ్రుణోతునో హవం రుద్రో మరుత్వాన్ ।
తన్నో మిత్రో వరుణో మామహంతా మదితిస్సింధుః పృథివీ ఉతద్యౌః॥ ౧౧॥

దం॥ రక్షణను గోరుచున్న మేము (స్తుతి) సూక్తమును జెప్పితిమి. ఈరుద్రునకు నమస్కారము. మరుద్గణముతోఁ గూడినరుద్రుఁడు మాఆహ్వానమును అంగీకరించుగాక! మాఅస్తోత్రమును మిత్రాదిదేవతలాదరించి పూజింతురు గాక.

---

## సూ క్త ము. ౧౧౫.

కుత్స ఋషి - త్రిష్టుప్ఛంద - సూర్యదేవత.

౧౨౩౬. చిత్రం దేవానా ముదగాదనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః ।
ఆప్రాద్యావా పృథివీ అంతరిక్షం సూర్య ఆత్మాజ గతస్తస్థుషశ్చ॥ ౧॥

దం॥ మిత్రవరుణాగ్నులకు నేత్రమగునట్టి, ఆశ్చర్యకరమైనట్టి, కిరణముల సముదాయము ఉదయించెను. (మిత్రవరుణాగ్నులుకల ప్రపంచమునకని తా.) ద్యులోక భూలోకాంతరిక్ష లోకములు నిండెను. స్థావరములు (చెట్లుకొండలుమొద) అగు ప్రాణులకు సూర్యుఁడు జీవాత్మ అయియున్నాఁడు.

౧౨౩౭. సూర్యో దేవీ ముషసం రోచమానాం మర్యోన యోషా మభ్యేతి పశ్చాత్ ।
యత్రా నరో దేవయంతో యుగాని వితన్వతే ప్రతిభద్రాయభద్రమ్॥ ౨॥ ౨॥

దం॥ ఏ యుషస్సునందు దేవతలంగోరునట్టి యాగకర్తలు భార్యలతోఁగలిసి కర్మలను ఫలముకొఱకు వేఱువేఱుగ చేయుచున్నారో ఆ, ప్రకాశించునట్టి ఉషోదేవతను; జ్ఞానవంతుడయిన మనుష్యుఁడు భార్యను వెంబడించినట్లు; సూర్యుఁడు వెంబడించెను.

౧౨౩౮. భద్రా అశ్వా హరితః సూర్యస్య చిత్రా ఏతగ్వా అనుమాద్యాసః ।
నమస్యంతో దివ ఆపృష్ఠమస్థుః పరిద్యావా పృథివీ యన్తిసద్యః॥ ౩॥

దం॥ మంగళకరమైనట్టి, ఉదకములఁ బీల్చునట్టి శబల (= చిత్ర) వర్ణమైనట్టి (స్తుతులచే) సంతోషించుచున్నట్టి, విచిత్రమైనట్టి, నమస్కరింపఁబడుచున్నట్టి సూర్యకిరణములు ఆకాశముమీఁది భాగమునందు వ్యాపించినవి. ద్యులోకభూలోకముల నన్నిచోట్లను వ్యాపించినవి.

౧౨౩౯. తత్సూర్యస్య దేవత్వం తన్మహిత్వం మధ్యాకర్తోర్వితతం సంజభార ।
యదేవయుక్త హరితః సధస్థాదాద్రాత్రీ వాసస్తనుతే సిమస్మై॥ ౪॥

దం॥ కర్మల (వ్యవసాయము మొ) యొక్క మధ్యకాలమందు విస్తృతమయిన కిరణముల సమూహమును ముడిచివేసికొనుచుంట యనెడునదియే సూర్యునియొక్క స్వాతంత్ర్యము. మాహాత్మ్యము. ఏ యొక కాలమునందుఁ దనకిరణములను భూలోకమునుండి వేఱుచోటఁ జేర్చుచున్నాఁడో, ఆవెంటనే చీఁకటిని సర్వలోకమందు రాత్రి విస్తరింపఁజేయుచున్నది. (ఒకచోట అస్తమయమయిన కాలమందే యింకొకచోట సూర్యకిరణము లుదయించునని యిందుఁ జెప్పఁబడెను.)

౧౨౪౦. తన్మిత్రస్య వరుణస్యాభిచక్షే సూర్యో రూపం కృణుతే ద్యోరుపస్థే ।
అనన్తమన్యద్రుశదస్య పాజః కృష్ణమన్యద్ధరితః సంభరన్తి॥ ౫॥

దం॥ ఆయుదయకాలమందే మిత్రావరుణులతోఁగూడిన (సర్వప్రపంచముయొక్క) దర్శనమునకై ఆకాశము మధ్యభాగమునందు సూర్యుఁడు తన తేజస్సును చేయుచున్నాఁడు. ఈ సూర్యునియొక్క రసమును బీల్చునట్టి కిరణములు అనంతమయినట్టి, ప్రకాశించునట్టి, చీఁకటిని బోఁగొట్టునట్టి అనేకవిధమయిన తేజస్సును సమకూర్చుచున్నవి. అట్లేనల్లనయిన యింకొకదానిని (అనఁగా చీఁకటిని) చేయుచున్నవి. (తాము తొలఁగినందువలన చీఁకటి వచ్చినందునఁ దాము చీఁకటిని జేసినట్లే)

౧౨౮౧. అద్యా దేవా ఉదితా సూర్యస్య నిరంహసః పిపృతా నిరవద్యాత్ ।

తన్నో మిత్రో వరుణో మామహన్తా మదితిస్సింధుః పృథివీ ఉతద్యౌః॥ ౬॥

దం॥ ఓ కిరణములారా! యీకాలమందు సూర్యునియొక్క యుదయమగుచుండగాఁ దుష్టమగు పాపమునుండి (తొలఁగించి) రక్షింపుఁడు. మా ఆప్రార్థనను మిత్రాది దేవత లార్గురు అంగీకరింతురుగాక!

---

అనువాకము. ౧౭.

సూక్తము. ౧౧౬.

ఋషి-కక్షీవంతుండు దేవత-అశ్వినీదేవతలు- ఛందస్సు - త్రిష్టుప్.

౧౨౮౨. నాసత్యాభ్యాంబర్హిరివ ప్రవృంజే స్తోమా ఇయర్మ్యభ్రియేవ వాతః ।

యావర్భగాయ విమదాయ జాయాం సేనాజువా న్యూహతూరథేన॥ ౧॥

దం॥ సేనల నడిపించు రథముతో నేయశ్వినీదేవతలు బాలుఁడయిన విమదుఁడను రాజర్షి భార్య నతని యింటికిఁ జేర్చిరో (శత్రువులాతనిభార్యను తీసికొనిపోతే వారిని పాఱఁదోలి ఆమెను విడిపించి భర్తవద్దకు వప్పగించిరని కథ.) యజ్ఞకర్త దర్భలను (కోసి) పరుచునట్లు, గాలి మేఘములోని యుదకమును ప్రేరించునట్లు, నేనుఅశ్వినీదేవతల కొఱకు స్తుతులను ప్రేరించుచున్నాను.

౧౨౮౩. వీళుపత్మభిరాశు హేమభిర్వా దేవానాం వాజూతిభిశ్శాశదానా ।

తద్రాసభో నాసత్యా సహస్రమాజా యమస్య ప్రధనే జిగాయ॥ ౨॥

దం॥ అశ్వినులారా! బలముగలట్టి, శీఘ్రగమనము గలట్టి యింద్రాదులయొక్క గుఱ్ఱాలతో సమముగా నడిపించఁబడునట్టి (మీవాహనమైన) గాడిద యమునకుఁ బ్రియమయినట్టి, మిగుల ధనముగలట్టి యుద్ధమందు ఆవేలకొలఁది బలమును (అందఱికంటె ముందు) జయించెను.

౧౨౪౪. తుగ్రో హ భుజ్యు మశ్వినోదమేఘే రయిం నకశ్చిన్మమృవాఁ అవాహాః ।

తమూహథు ర్నౌభిరాత్మ న్వతీభి రంతరిక్ష ప్రుద్భిరపోదకాభిః॥ ౩॥

దం॥ తుగ్రుఁడనువాఁడు సముద్రమందు భుజ్యుఁడను (తన కొమారుని) చచ్చిపోవుమనుజుఁడు ధనమును ఒకచోటికి జేర్చునట్లు (అనఁగా సంతతాప్రాప్తుఁడో నని తా.) ఓడతోఁ బంపెను. అట్టివానిని అశ్వినులారా! నీటిమీఁద నడచునట్టి, మునుఁగకుండు నట్టి మీ ఓడలతో (అతఁడు మునిఁగిపోకుండఁ దీసి) తండ్రివద్దకుఁ జేర్చితిరి.

౧౨౪౫. తిస్రః క్షపస్త్రిరహా తివ్రజద్భిర్నాసత్యా భుజ్యుమూహథుః పతంగైః ।

సముద్రస్య ధన్వన్నార్ద్రస్య పారే త్రిభీ రథైః శతపద్భిః షళశ్వైః॥ ౪॥

దం॥ ఓ యశ్వినులారా! భుజ్యువనువానిని మూఁడురాత్రులు మూఁడుపగళ్లు మించిపోవుచున్నట్టి, శీఘ్రము నడుచుచున్నట్టి, నూఱుచక్రములతోఁ గూడినట్టి, ఆఱు గుఱ్ఱములతోఁ గూడినట్టి, మూఁడురథములతో సముద్రమందును; ఎండలోను, సముద్రతీరమందును మీరు రక్షించితిరి.

౧౨౪౬. అనారంభణే తదవీరయేథామనాస్థానే అగ్రభణే సముద్రే ।

యదశ్వినా ఊహథుర్భుజ్యుమస్తం శతారిత్రాం నావమాతస్థివాంసమ్॥ ౫॥

దం॥ నిరాధారమై నేలలేనట్టి, పట్టుకొనుటకు దన్నులేనట్టి సముద్రమందు నూఱు తెడ్లుగల ఓడయందెక్కి యున్నట్టి భుజ్యుని (మీరు) పేరునిగఁ జేసితిరి. గృహమును జేర్చితిరి.

౧౨౪౭. యమశ్వినాదదథుః శ్వేతమశ్వమఘాశ్వాయ శశ్వదిత్స్వస్తి ।

తద్వాం దాత్రం మహి కీర్తేన్యం భూత్పైద్వో వాజీ సదమిద్ధవ్యో అర్యః॥ ౬॥

దం॥ అశ్వినులారా! (మీరు) చంపఁబడని గుఱ్ఱములుగల పేదుఁడను రాజర్షి కొఱకు తెల్లని యే యశ్వము నిచ్చితిరో ఆ యశ్వము వానికొఱకు మంగళమును ఎల్లప్పుడును చేసెను. మీయొక్క ఆ దానము గొప్పది కనుకనే అందఱు పొగడదగి

నది ఆమెను. అందువల్ల వేగని యుద్ధమునందు పరాజితునకు ధనము ఎల్లప్పుడును (మాచే) పిలువఁ దగినది.

౧౨౪౮. యువం నరా స్తువతే పజ్రియాయ కక్షీవతే అరదతం పురంధిమ్ ।

కారోతరాచ్ఛఫాదశ్వస్య వృష్ణః శతం కుంభాఁ అసించతం సురాయాః॥ ౭

వం॥ సర్వకర్మనాయకులగు నశ్వినీదేవతలారా! మీరు అంగిరసుల వంశమందుఁ బుట్టిన స్తుతించుచున్న కక్షీవంతునకు అధికమైన బుద్ధినిచ్చిరి. కారోతరమను పాత్రమునుండి మహావేగముగల గుఱ్ఱముడెక్కవల్ల నూఱుకల్లుకుండలను నించితిరి. (అంగిరసవంశ్యులయిన ఋషులు సౌత్రామణియను యాగమందు కల్లుకావలెనని అశ్వినులను ప్రార్థింపఁగా తమ గుఱ్ఱాల డెక్కలలోనుండియే కల్లును అశ్వినులు వర్షము కురిపించిరట.)

౧౨౪౯. హిమేనాగ్నిం ఘ్రంసమవారయేథాం పితుమతీమూర్జమస్మా అధత్తమ్ ।

ఋబీసే అత్రిమశ్వినావనీత మున్నిన్యథుః సర్వగణం స్వస్తి॥ ౮

వం॥ ఓ యశ్వినీదేవతలారా! ప్రజ్వరిల్లుచున్న ఉముకనిప్పును మంచువలె చల్లని నీళ్లతో ఆర్పివేసితిరి. (అత్రిని యుముకనిప్పులో రాక్షసులు పడవేసిరట) ఈయత్రికి రుచియగు నన్నముగల బలమయిన ఆహారమును బుష్టికొఱకిచ్చితిరి, చీకటిగృహమందుఁ దలక్రిందుగాఁ బడవేయఁబడిన యత్రిని యన్ని యింద్రియముల కలవానిఁగా జేసి ఆ యగ్నిగృహమునుండి బయటికిఁదీసి యిల్లు సేర్చితిరి.

౧౨౫౦. పరావతం నాసత్యానుదేథా ముచ్చాబుధ్నం చక్రథుర్జిహ్మబారమ్ ।

క్షరన్నాపో న పాయనాయ రాయే సహస్రా య తృష్యతే గోతమస్య॥ ౯

వం॥ అశ్వినీదేవతలారా! మీరు నూతిని (గోతమర్షి సమీపమునకు) తెచ్చితిరి. దానిని అడుగుభాగము మీఁదికున్నదానిగాఁ బైభాగముక్రిందనుండు దానిగాను చేసితిరి దప్పిఁగొనియున్న గోతమునియొక్క పానముకొఱకును వేలకొలఁది ధనము నకైయును ఉదకమునుకూడ బయలుదేరించితిరి, (నిర్జలప్రదేశమున గోతముని ప్రార్థనపై నీరు కల్పించిరని ఆ నీటివల్ల నతనికి ధనలాభముకూడ గల్గెనని తా)

౧౨౪౧. జుజురుషో నాసత్యోత వవ్రింప్రాముంచతం ద్రాపిమివచ్యవానాత్ ।
ప్రాతిరతం జహితస్యా యుర్దస్రాదిత్పతి మకృణుతం కనీనామ్॥ ౧౦॥

వం॥ ఓ యశ్వినీదేవతలారా! ముసలివాఁడయిన చ్యవనునిలోనుండి ముదిమిని కవచమును దీసివేయునట్లు తొలఁగించిరి. మఱియు ఓ అశ్వినులారా! (కొడుకులు మొదలగువారిచే) విడువంబడిన ఆ ఋషియొక్క ఆయుర్దాయమును వృద్ధిపొందించిరి. తరువాత (కన్యలకు మగనినిగా నతనిం జేసితిరి.)

౧౨౪౨. తద్వాం నరాశంస్యం రాధ్యంచాభిష్టి మన్నా సత్యావరూథమ్ ।
యద్విద్వాంసా నిధిమివా పగూళ్హముద్దర్శతా దూపథుర్వందనాయ॥ ౧౧॥

వం॥ బుద్ధిశాలురగు నో యశ్వినీదేవతలారా! మీరు భూమిలోఁ బూడ్చిపెట్టిన ధనమును బోలె వందనర్షిని మార్గస్థులచేఁ జూడఁబడు బావినుండి పైకిఁదీసితిరన్న మీ పని యేదికలదో అది ఆరోగ్యము కలిగించు నశ్వినులారా! నభిముఖముగాఁ బొందఁదగినది. స్తుతింపఁదగినది. కోరఁదగినది, పూజింపఁదగినదియు నయ్యున్నది.

౧౨౪౩. తద్వాం నరాసనయే దంస ఉగ్రమావిష్కృణోమి తన్యతుర్నవృష్టిమ్ ।
దధ్యఙ్హ యన్మధ్వా థర్వణో వామశ్వస్య శీర్ష్ణా ప్రయదీమువాచ॥ ౧౨॥

వం॥ ఆరోగ్యముగలిగించు నశ్వినులారా! యితరులు చేయలేని మీ అద్భుత కార్యము ధనలాభముకొఱకు ఉఱుమువల్ల వర్షమునువలె బయలువఱచుచున్నాను. అథర్వపుత్రుఁడయిన దధ్యఙ్ఙనువాఁడు గుఱ్ఱముయొక్క శిరస్సుచేత మీకు నిటువంటి మధువిద్యను, ప్రవర్గవిద్యను చెప్పెననునది యేదికలదో అదియు (ఇంద్రుఁ డథర్వపుత్రుఁడగు దధ్యఙ్ఙను వానికి మధువిద్య, ప్రవర్గవిద్య, అని రెండుమంత్రాలుపదేశించినాఁడట! అది యెవ్వరికిఁ జెప్పవద్దన్నాఁడట! అది యెఱింగి అశ్వినీదేవతలతని తలను నఱికి గుఱ్ఱముతల నదికి ఆ మంత్రములు చెప్పుకొన్నారట! యింద్రుఁడది తెలిసి ఆతని తలను నఱికెనట! అశ్వినులు తిరిగియు నతని మొదటి శిరస్సునతికిరట!)

౧౨౫౪. అజోహవీన్నాసత్యా కరావాం మహేయామన్పురుభుజాపురంధిః ।

శ్రుతంతచ్ఛాసురివవధ్రిమత్యా హిరణ్యహస్తమశ్వినావదత్తమ్॥ ౧౩॥

దం॥ సర్వరక్షకులగు నశ్వినులారా! పూజ్యమగు స్తోత్రముచేయుచుండఁగా ఇష్ట ఫలములిచ్చు మిమ్మును బుద్ధిమంతురాలయిన నపుంసకుని భార్యయయిన వధ్రిమతి పిలిచెను. మీరును ఉపాధ్యాయుఁడు చదువునిచ్చునట్లు బంగారము చేతిలోఁగల కొమారుని ఆమెకు ఇచ్చిరి. (హిరణ్యహస్తుఁడని అతనిపేరు.)

౧౨౫౫. ఆస్నోవృకస్య వర్తికా మభీకేయునం నరానాసత్యా ముముక్తమ్ ।

ఉతోకవిం పురుభుజాయువం హకృపమాణ మకృణుతం విచక్షే॥ ౧౪॥

దం॥ సర్వముం బ్రేరించునో యశ్వినులారా! మీరు యుద్ధమందు శునకముయొక్క (ఇదివఱకు తోడేలనియర్థము వ్రాసిరి) నోటినుండి వర్తకయనెడు పక్షిని (=పిచ్చుక) విడిపించితిరి. మఱియు సర్వరక్షకులారా! మీరే దయగల మనసు గల్గి మిమ్ము స్తుతించిన బుద్ధిశాలురను వివిధముగా జూడఁదగునట్లు చేసితిరి. (అనఁగా దివ్యజ్ఞానము కలుగునట్లు చేసితిరనితా)

౧౨౫౬. చరిత్రంహివేరివాచ్ఛేది పర్ణమాజాఖే లస్యపరితక్మ్యాయామ్ ।

సద్యోజంఘా మాయసీం విశ్పలాయై ధనేహితే సర్తవేప్రత్యధత్తమ్॥ ౧౫॥

దం॥ యుద్ధమందు ఖేలుఁడను వానియొక్క విశ్పలయనుదాని పాదముపక్షిఱెక్క వలె తెగినది. అశ్వినులారా! మీరురాత్రియందు (స్తుతింపఁబడి) వెంటనే శత్రువు లందుంచఁబడిన ధనవిషయమై నడచిపోవుటకు ఇనుముతోఁ జేయఁబడిన పాదమును సంధించితిరి. (ఖేలునిభార్యవిశ్పల)

౧౨౫౭ శతంమేషా న్వృక్యే చక్షదాన మృజ్రాశ్వంతం పితాంధంచకార ।

తస్మాఅక్షీనా సత్యా విచక్ష అధత్తందస్రాభిషజావ నర్వన్॥ ౧౬॥

తం॥ ఏఋజ్రాశ్వుఁడు నూఱు గొఱ్ఱెలను (తాను బెంచిన) ఆఁడతోడేలునకు (ముక్క-లుగాఁగోసి) యిచ్చెనో ఆ గొఱ్ఱెలను ముక్కలు చేసిన ఋజ్రాశ్వునితండ్రి (ఋషాగిరుఁడు-రాజు) శాపము చేత గ్రుడ్డివానిఁగాఁ జేసెను. సత్యరూపులారా! దేవవైద్యు లగునశ్వినులారా! పితృశాపమునఁ జీఁకటిఁబొందిన ఋజ్రాశ్వునకు జక్క-గాఁజూడదగిన కన్నులను సంధించితిరి.

౧౩౮౮. ఆవాంరథందుహితా సూర్యస్య కార్ష్మేవాతిష్ఠ దర్వతా జయంతీ ॥

విశ్వేదేవా అన్వమన్యంతహృద్భిస్స ముశ్రియా నాసత్యాసచేథే॥ ౧౭॥

తం॥ అశ్వినీదేవలారా! మీరథమును పందెపు స్తంభమునువలె సూర్యుని కూతురు (అందరికంటె ముందు) ఎక్కెను. అందఱు దేవతలును యీవిషయమొప్పిరి. అశ్వినులారా! స్త్రీలాభరూపమగు సంపదతో మీరు చేరుచున్నారు.

౧౩౮౯. యదయాతం దివోదాసాయ వర్తిర్భరద్వాజాయాశ్వినా హయంతా ।

రేవదువాహ సచనోరథోవాం వృషభశ్చ శింశుమారశ్చయుక్తా॥ ౧౮॥

తం॥ అశ్వినులారా! స్తుతులచేతఁ బిలువంబడు మీరు హవిస్సులను ధరించి యాగ సహాయుఁడైయున్నదివోదాసుఁడను రాజర్షి గృహమునకెపుడు వచ్చితిరో అపుడు మీరథ మధనముతోఁ గూడిన యన్నమును తీసికొనివెళ్లెను. (అతనికిచ్చెనని తా.) మఱియు నా రథమందు ఎద్దును, మొసలియు (వాహనములుగా) పూన్పబడినవి.

౧౩౯౦. రయింసుక్షత్రం స్వపత్యమాయుః సువీర్యంనాసత్యా వహంతా ।

ఆ జహ్నావీం సమనసోప వాజైస్త్రి రహ్నోభాగం దధతీమయాతమ్॥ ౧౯॥

తం॥ అశ్వినులారా! మంచిబలముగల ధనమును, మంచిసంతానముగల్గి, బలము గల్గిన యన్నమును ధరించునట్టి మీరు ఏక మనస్సుకలవారై హవిస్సులరూపమయిన యన్నములుకల సోమయాగముయొక్క మూఁడుభాగములను (అనఁగా ప్రాతస్సవనము, మాధ్యందినసవనము, సాయంసవనము అని) కావించుచున్న జహ్నుమహర్షి సంతతి వద్దకు రండు.

౧౨౬౧. పరివిష్టంజాహుషం విశ్వతఃసీం సుగేభిర్నక్త మూహథూరజోభిః ।
విభిందునా నాసత్యా రథేన విపర్వతాఁ అజరయూ అయాతమ్॥ ౨౦

పం॥ సర్వదిక్కులయందు (శత్రువులచే) ముట్టడింపఁబడిన జాహుషుని రాజును అశ్వినులారా! నిత్యయౌవనులగు మీరు శత్రువులను భేదించునట్టి మహారథముతో రాత్రియందు సుఖముగా నడువఁదగిన మార్గములద్వారా తోడ్కొని వచ్చితిరి. శత్రువులెక్కఁజాలని కొండల నెక్కితిరి. (శత్రువులనుండి రాజుం దెచ్చి కొండమీఁది కెక్కించిరని తా.)

౧౨౬౨. ఏకస్యా వస్తోరావతం రణాయ వశమశ్వినా సనయే సహస్రా ।
నిరహతం దుచ్ఛునా ఇంద్రవంతా పృథుశ్రవసో వృషణావరాతీః॥ ౨౧

దం॥ అశ్వినీదేవతలారా! వశుఁడను ఋషిని ఒకపగటియందు వేలకొలఁది ధనలాభము గల్గునట్లు రక్షించితిరి. (కోర్కెలను) వర్షించు నశ్వినులారా! ఇంద్రునితోఁ గూడిన మీరు దుఃఖము నొసంగునట్టి, మిక్కిలి కీర్తిగలట్టి శత్రువులను నిశ్శేషముగా సంహరించిరి.

౧౨౬౩. శరస్యచిదార్చత్క స్యావతాదానీ చాదుచ్చాచక్రథుః పాతవేవాః ।
శయవేచిన్నా సత్యా శచీభిర్జసురయే స్తర్యంపిప్యథుర్గామ్॥ ౨౨

దం॥ ఋచత్కుని పుత్రుఁడగు శరుఁడను స్తుతికర్తయొక్క పానముకొఱకు అశ్వినులారా! లోతయిన నూతినుండి మీఁదికి నుదకము వచ్చునట్లు చేసితిరి. అశ్వినులమిమ్ము సేవించి యలసిన శయుఁడను ఋషికొఱకు మీప్రయత్నములతో గొడ్డుపోయిన ఆవును పాలిచ్చుదానింగాఁ జేసితిరి.

౧౨౬౪. అవస్యతేస్తువతే కృష్ణియాయ ఋజూయతేనా సత్యా శచీభిః ।
పశుంననష్టమి వదర్శనాయ విష్ణాప్వందదథుర్విశ్వకాయ॥ ౨౩

దం॥ తన్నురక్షింపఁగోరి స్తుతించుచున్న కృష్ణుఁడనువాని కొమారుఁడయిన, సన్మార్గమునపేక్షించియున్న విశ్వకుఁడను ఋషికొఱకు ఓయశ్వినీ దేవతలారా! కనబడకుండ నెచ్చటికో పోయిన విష్ణాప్వుని నష్టమయిన పశువును వెదకి తెచ్చునట్లు ఉపాయములతో తెచ్చి (తండ్రికి) గనఁబఱిచితిరి. (తండ్రి విశ్వకుఁడు, కొడుకు విష్ణాప్వుఁడు)

౧౨౬౫. దశరాత్రీర శివేనానవద్యా నవనద్ధంశ్నథిత మప్స్వంతః ।

విప్రుతం రేభముదనిప్ర వృక్తము న్నిన్యథుః సోమమివ స్రువేణ॥ ౨౪॥

దం॥ ఉదకములమధ్యభాగమందు (రాక్షసులచే) ద్రోయఁబడిన, బాధించునట్టి త్రాటితోఁ గట్టఁబడిన, బాధపెట్టఁబడుచున్న, పదిరాత్రులు తొమ్మిది పగళ్లు నీటిలో మునిఁగియున్న, బాధపడుచునున్న రేభుఁడను ఋషిని అశ్వినీదేవతలారా! అధ్వర్యుఁడు సోమరసమును స్రువముతో నొక ప్రక్కకుఁ జేర్చినట్లు దరిఁజేర్చితిరి.

౧౨౬౬. ప్రవాందంసాం స్యశ్వినావతోచమ స్యపతిః స్యాంసుగవః సువీరః ।

ఉతపశ్యన్నశ్ను వన్దీర్ఘ మాయు రస్తమి వేజ్జరిమాణం జగమ్యామ్॥ ౨౫॥

దం॥ ఓయశ్వినీదేవతలారా! మీయొక్కప్రాచీన కర్మలను వర్ణించిచెప్పితిని. అట్టి నేనుమంచియావులుకలవాఁడను, మంచిపుత్రులు గలవాఁడను, అయియీదేశమునకు ప్రభువునుకావలయును.ఇంద్రియసుఖములనుభవించుచు, దీర్ఘాయువును అనుభవించుచు (యజమానుఁడు) తనయింటినింబొందిన విధమున ముదిమినిబొందుదును గాక.

---

## సూక్తము, ౧౧౭.

(కక్షీవంతఋషి - త్రిష్టుప్ఛంద - అశ్వినీదేవత -)

౧౨౬౭. మధ్వఃసోమస్యాశ్వినా మదాయ ప్రత్నోహోతా వివాసతేవామ్ ।

బర్హిష్మతీరాతిర్విశ్రితా గీరిషాయాతంనా సత్యోప వాజైః॥ ౧॥

దం॥ అశ్వినీదేవతలారా! మాధుర్యముగల సోమరసముతో మీసంతోషము కొఱకు పూర్వకాలమునాటి వాఁడగు యజమానుఁడు మిమ్ము సేవించుచున్నాఁడు. మఱియు ఇయ్యఁదగినహవిస్సు దర్భలయందుంచఁబడినది. స్తుతివాక్కు కూడఋత్విజుల చేతఁ జేయఁబడుచున్నది. కనుకఅశ్వినులారా! మాకివ్వఁదగిన యన్నముతో, బలముతో రండు.

౧౨౬౮. యోవామశ్వినా మనసోజవీయాన్రథః స్వశ్వోవిశ ఆజిగాతి ।
యేనగచ్ఛథః సుకృతోదురోణంతేన నరావర్తిరస్మభ్యంయాతమ్॥ ౨॥

దం॥ సర్వప్రేరకులగు అశ్వినీదేవతలారా! మనస్సుకంటె మిక్కిలివేగముగలదియు, మంచి గుఱ్ఱములనుగూర్చినది అగు ఏమీరథముతో యజ్ఞకర్తయొక్క గృహమును గూర్చి పోవుచున్నారో ఆరథముతో మాయింటికి రండు.

౧౨౬౯. ఋషింనరావంహసః పాఞ్చజన్యమృబీసాదత్రింముఞ్చథోగణేన ।
మినన్తా దస్యోరశివస్యమాయాఅనుపూర్వం వృషణా చోదయన్తా॥ ౩॥

దం॥ కర్మప్రేరకులై (కోర్కెల) వర్షము కురిపించునట్టి యశ్వినులారా! సర్వవర్ణముల వారికి హితకరుఁడగు (సూర్యుని) విడిపించువాఁడగు (రాహువుపట్టి కొన్నపుడు విడిపించెనని తా.) నట్టి పాపరూపమగు (శతద్వారగృహమున నుంచఁబడిన) అత్రిఋషిని తనవారితోఁగూడను మునిప్పవల్ల రక్షించితిరి. శత్రువుల హింసించుచు అమంగళకరుఁడయిన దస్యుని మాయలను వరుసగా నివారించితిరి

౧౨౭౦. అశ్వం నగూఢ్హ మశ్వినాదురేవైరృషింనరావృషణా రేభమప్సు ।
సన్తంరిణీథో విప్రుతందంసోభిర్నవాంజూర్యన్తి పూర్వ్యాకృతాని॥ ౪॥

దం॥ సత్కర్మప్రేరకులు, వర్షము కురిపించువారు నయిన అశ్వినులారా! చేరరాని రాక్షసులచేత (నూతి) నీళ్లలోఁ ద్రోయఁబడిన రేభుఁడను ఋషిని అవయవములు శిథిలమయిన గుఱ్ఱమును సేదదేర్చినట్లు సేదదీర్చితిరి. మీరుచేసిన పనులు నశింపవు.

౧౨౭౧. సుషుప్వాంసం ననిఋృతే రుపస్థేసూర్యం నదస్రాత మసిక్షియ స్తమ్ ।

శుభే రుక్మంనదర్శతం నిఖాత మృదూపథు రశ్వినా వన్దనాయ॥ ౫॥

దం॥ భూమియొక్క మధ్యభాగమందు నిద్రించువానినివలె చీకటి నూతిలో నివసించు సూర్యునివలెను అలంకారమునకై యుంచఁబడిన బంగారువలెను జూడదగిన (బావిలో) పడవేయఁబడిన వందనర్షి ని దర్శనీయులగు నశ్వినులారా! మీరుద్ధరించితిరి. (చేయకముందు అలంకారము బంగారులో మూతపడియుండునట్లు నూతిలో మూత వడియున్నాడని తా.)

౧౨౭౨. తద్వాం నరాశంస్యం పజ్రియేణ కక్షీవతానా సత్యా పరిజ్మన్ ।

శఫాదశ్వస్య వాజినోజనాయ శతంకుంభా అసిఞ్చతం మధూనామ్॥ ౬॥

దం॥ సత్కర్మప్రేరకులగు నశ్వినీదేవతలారా! జనులకొఱకు వేగముగల మీగుఱ్ఱముయొక్క డెక్కనుండి స్రవించిన మద్యముల కుంభముల నూటిని ప్రవహింపఁజేసితిరి అనునది యిష్టాచారము నొడగూర్చిన పనియేదో అది అంగిరసవంశ్యుఁడ నయిన నాచే స్తుతింపఁ దగినది.

౧౨౭౩. యువంనరాస్తువతే కృష్ణియాయ విష్ణాప్వందదథుర్విశ్వకాయ ।

ఘోషాయైచిత్పితృషదే దురోణేపతిం జూర్యన్త్యా అశ్వినావదత్తమ్॥ ౭॥

దం॥ సత్కర్మప్రేరకులైన అశ్వినులారా! స్తుతించుచున్న కృష్ణుఁడనువానికొడుకు విశ్వకుఁడనువానికి విష్ణాప్వుఁడను కొడుకును ఇచ్చితిరి. అశ్వినులారా! తండ్రిసంబంధమయిన యింటిలో జీర్ణించుచున్న (కుష్ఠరోగముగల) ఘోషయను (బ్రహ్మవాదిని) కి భర్తనుగూర్చితిరి. (ఆ రోగము పోఁగొట్టి వివాహయోగ్యురాలింజేసితిరని తా.)

౧౨౭౪. యువంశ్యావాయ రుశతీ మదత్తం మహఃక్షోణస్యాశ్వినా కణ్వాయ ।

ప్రవాచ్యంతద్వృషణా కృతంవాంయన్నార్షదాయ శ్రవో అధ్యధత్తమ్॥ ౮॥

వ॥ వర్షము కురిపించు నశ్వినీదేవతలారా! నృషదుని కొడుకు (బధిరుఁడను) వానికి శ్రవణేంద్రియము నిచ్చితిరి. కుష్ఠురోగముగల శ్యావర్షికి (ఆరోగం పోగొట్టి) సొగసయిన స్త్రీని పెళ్లి చేసితిరి. (గుడ్డితనము చేత) ఒకేచోట నివసించిన కణ్వఋషికి చక్షురింద్రియము నిచ్చితిరి. ఆ పనులన్నియు మిగుల స్తుతింపఁదగియున్నవి.

౧౨౭౫. పురూవర్పాంస్యశ్వినా దధానా ని పేదవ ఊహథురాశుమశ్వమ్ ।

సహస్రసాం వాజినమప్రతీతమహిహనం శ్రవస్యం౧ తరుత్రమ్॥ ౯

వ॥ అశ్వినీదేవతలారా! అనేకములయిన పనులకొఱకు అనేకములయిన రూపములను ధరించినట్టి మీరు; వేగముగల్గి వేలకొలఁది ధనమిచ్చునట్టి బలముగలదగుట చేతనే శత్రువులకు దొరకనిది, శత్రువుల సంహరించునది, స్తుతింపఁదగినది, ఆపదలను దరింపఁజేయునది యగు గుఱ్ఱమును పేదువహర్షికిచ్చితిరి.

౧౨౭౬. ఏతాని వాం శ్రవస్యా సుదానూ బ్రహ్మాంగూషం సదనం రోదస్యోః ।

యద్వాం పజ్రాసో అశ్వినా హవంతే యాతమిషా చ విదుషే చ వాజమ్॥ ౧౦

వ॥ మంచిదాతలగు నశ్వినులారా! (వెనుక చెప్పఁబడిన) మీ పరాక్రమములు ప్రకటింపదగినవి. ద్యులోకభూలోక రూపులగు మీకుఁ ప్రియమయిన స్తుతిమంత్రము ప్రకటింపఁ బడినది. ఎపుడంగిరో గోత్రులు మిమ్ము నశ్వినులారా! పిలుచుచున్నారో యపుడు అన్నముతోఁగూడ రండు. స్తుతి నొనర్చిన నాకు నన్నమిండు.

౧౨౭౭. సూనోర్మానేనాశ్వినా గృణానా వాజం విప్రాయ భురణా రదంతా ।

అగస్త్యే బ్రహ్మణా వావృధానా సం విశ్పలాం నాసత్యారిణీతమ్॥ ౧౧

వ॥ పోషకులై సత్యస్వభావులయిన అశ్వినీదేవతలారా! (కుంభజన్ముఁడయిన) అగస్త్యునియొక్క స్తోత్రముచేత, స్తవనీయులైన మీరు బుద్ధిశాలియైన భరద్వాజర్షికి అన్నమును కలుగఁజేయుచు విశ్పలయను నామెకు పోయిన పాదమును మరల సంధించిరి.

౧౨౭౮. కుహ యాన్తా సుష్టుతిం కావ్యస్య దివో నపాతా వృషణా శయుత్రా ।

హిరణ్యస్యేవ కలశం నిఖాతముదూపథుర్దశమే అశ్వినాహన్॥ ౧౨॥

వ॥ సూర్యపుత్రులయి, వరదాతలునయి, శయుఁడనువానిని రక్షించినట్టి యశ్వినులారా! మీరు బంగారు చేనిఁ పబడి భూమియందుంచిన కలశమువలె (రాక్షసుల చేత నూతిలో) పాతిపెట్టబడిన రేభుఁడను వానిని పదవదినమందు దరిచేర్చితిరి. కవి పుత్రుని స్తుతిని (వినుటకు) బోవుచు నెక్కడ నుంటిరి? (కవికొడుకు శుక్రుఁడు.)

౧౨౭౯. యువం చ్యవానమశ్వినా జరన్తం పునర్యువానం చక్రథుః శచీభిః ।

యువో రథం దుహితా సూర్యస్య సహ శ్రియా నాసత్యా వృణీత॥ ౧౩॥

వ॥ అశ్వినులారా! మీరు మీ ఔషధకర్మముచేత వృద్ధుఁడగుచున్న చ్యవనుఁడను ఋషిని మరల యౌవనవంతునిగాఁ జేసితిరి. అసత్యవదనులారా! మీ రథమును (సూర్య అనునది) సంపదతోఁ గూడఁ జేరినది

౧౨౮౦. యువం తుగ్రాయ పూర్వ్యేభిరేవైః పునర్మన్యావభవతం యువానా ।

యువం భుజ్యుమర్ణసో నిః సముద్రాద్విభిరూహథుర్ ఋజ్రేభిరశ్వైః॥ ౧౪॥

వ॥ యౌవనవంతులయిన యశ్వినులారా! మీరు పూర్వకాలమందలి స్తోత్రముల చేత తుగ్రుఁడను వానికొఱకు మరల స్తుతింపఁ దగినవారలయిరి. మీరు భుజ్యుఁడను వానిని అధికోదకముగల సముద్రమునుండి ఎగురునట్టి గుఱ్ఱములతో (అనఁగాఁ బక్షి వలె నెగురుఁగల యని తా.) శీఘ్రగమనముగల గుఱ్ఱములతోను బయటకుఁదీసి (తండ్రిం జేర్చితిరి.)

౧౨౮౧. అజోహవీదశ్వినా తౌగ్ర్యో వాం ప్రోళ్హః సముద్రమవ్యథిర్జగన్వాన్ ।

నిష్టమూహథుః సుయుజా రథేన మనోజవసా వృషణా స్వస్తి॥ ౧౫॥

వ॥ అశ్వినీదేవతలారా! తుగ్రపుత్రుఁడు భుజ్యుఁడు తండ్రిచేఁ బంపఁబడి సముద్రముమీఁదఁ బోవుచు బాధయేమియు లేకయే మిమ్ముఁ బిలిచెను. వానిని మనోవేగముగల్గి వర్షదాతలగు నశ్వినులారా! మంచిగుఱ్ఱాలు బూన్చిన రథముతో క్షేమముగా నుద్ధరించితిరి.

౧-౮-౨ అజోహవీ దశ్వినా వర్తికా వామాస్నో యత్సీమముంచతం వృకస్య ।

విజయుషా యయథుః సాన్వద్రేర్జాతం విష్వాచో అహతం విషేణ ॥ ౧౬ ॥

దం॥ ఆడుపిట్టక తోడేలినోటినుండి మిమ్ముఁ బిలిచినంతలో నశ్వినులారా! ఎపుడు విడిపించితిరో అపుడది స్తుతించెను. మీరు జయశీలమయిన రథముతోఁ బర్వతముయొక్క చరియమీఁదఁ జేర్చితిరి. (జాహుష్ఁడను వానిని శత్రువులనుండి తప్పించి శత్రువులు చేరరాని కొండమీఁద నెక్కించిరట!) విష్వాచుఁడను రాక్షసి కొమారుని విషముతో మీరు చంపితిరి.

౧-౮-౩. శతం మేషాన్వృక్యే మామహానం తమః ప్రణీత మశివేన పిత్రా ।

ఆక్షీ ఋజ్రాశ్వే అశ్వినావధత్తం జ్యోతిరన్ధాయ చక్రథుర్విచక్షే ॥ ౧౭ ॥

దం॥ నూఱు గొఱ్ఱెలను తోడేలుపాలయిన అశ్వినుల వాహనమయిన గాడిదకు సమర్పించినవాఁడును, గాఢమైన చీకటిలో తండ్రిచేత గ్రుడ్డివాఁడుగాఁ జేయఁబడినవాఁడును అగు ఋజ్రాశ్వుని అశ్వినులారా! (తండ్రిశాపముపోయి) కన్నులు ఋజ్రాశ్వునకుఁ గలుగునట్లు చేసితిరి. గ్రుడ్డివానికి నేత్రములు కలుగునట్టి వెలుఁగును గలిగించితిరి.

౧-౮-౪. శునమన్ధాయ భరమహ్వయత్సా వృకీరశ్వినా వృషణా నరేతి ।

జారః కనీన ఇవ చక్షదాన ఋజ్రాశ్వః శతమేకం చ మేషాన్ ॥ ౧౮ ॥

దం॥ పోషణహేతువయిన సుఖమును గ్రుడ్డివానికి గోరుచుండు తోడేలు "ఎల్లచోట్ల వ్యాపించినవారలారా! వర్షదాతలారా! సుఖకర్తలారా!" అనిమిమ్ముఁ బిలిచెను. యౌవనవంతుఁడై పరస్త్రీలు గోరినజారుఁడు ధనమును నిర్లక్ష్యముగాఁ గర్చుపెట్టునట్లు నూటొక్కగొఱ్ఱెలను ముక్కలుగొట్టి నాకిచ్చెను. (అనితోడేలివాక్యము)

౧-౮-౫. మహీ వామూతి రశ్వినా మయోభూరుత స్రామం ధిష్ణ్యా సంరిణీథః ।

అథా యువా మిదహ్వయత్పురంధిరాగచ్ఛతం సీం వృషణావవోభిః ॥ ౧౯ ॥

త॥ అశ్వినీదేవతలారా! మీ శ్రేష్ఠమగు పరిపాలనము సుఖాధారముగా నున్నది. మఱియు స్తోత్రార్హులగు నో యశ్వినులారా! రోగవంతుఁడగు వారిని ఆరోగ్యము గలయవయవములుగల వారింగాఁ జేయుచున్నారు. మఱియు బుద్ధిమంతురాలయిన విశ్పల మిమ్ము (రోగము పోఁగొట్టుఁడని) ప్రార్థించెను. వర్షముకురిపించు నశ్వినులారా! అపుడే రక్షణలతో . చ్చితిరో వాటితోరండు.

౧౨౮౬ అధేనుం దస్రా స్తర్యం౧ విషక్తామపిన్వతం శయవే అశ్వినా గావమ్ ।

యువం శచీభిర్విమదాయ జాయాం న్యూహథుః పురుమిత్రస్య యోషామ్॥ ౧౯॥

త॥ దర్శనీయులగు నశ్వినులారా! కృశించినది, కనుకనే గొడ్డుపోయి పాలులేనిది అగుగోవును శయువను వానికి పాలిచ్చుదానింగాఁ జేసితిరి. మఱియు పురుమిత్రుఁడను రాజుయొక్క కూతురు విమదునికొఱకు భార్యనుగా మీరు మీ ఉపాయముతోఁ జేసితిరి. (విమదుఁడు శత్రులతోఁ బోరాడి బాధపడుచుండ నతనినా బాధనుండిప్పించి యతనిభార్యనుం గూడశత్రులచేతులనుండి తప్పించి యిద్దఱినింటఁ జేర్చిరట.)

౧౨౮౭. యవంవృకేణాశ్వినా వపన్తేషం దుహన్తా మనుషాయ దస్రా ।

అభిదస్యుంబకురేణా ధమన్తోరుజ్యోతిశ్చక్రథు రార్యాయ॥ ౨౦॥

త॥ ఆర్యుఁడను మనుష్యునకు నాగటితో (దున్నిన భూమియందు) యవధాన్యమును అశ్వినులారా! మీరు చల్లితిరి. అట్లే దస్యులను (=దొంగలు మొదలగు బాధకులు) వజ్రాయుధముతోఁ జంపితిరి. ఇట్లు పరాక్రమమును జేసితిరి. (ఆర్య=పండితుఁడు అని భాష్యం)

౧౨౮౮. ఆథర్వణా యాశ్వినా దధీచే శ్వ్యంశిరః ప్రత్యై రయతమ్ ।

. సవాంమధు ప్రవోచదృతా యన్త్వాష్ట్రం యద్దస్రా వపికక్ష్యంవామ్॥ ౨౧॥

త॥ అశ్వినులారా! అథర్వణపుత్రుఁడగు నదధీచికి అశ్వసంబంధమగు శిరస్సును బదులు చేసితిరి. అతఁడు మీకు మధువిద్యను, ప్రవర్గ్య విద్యనిత్తునని మాటయిచ్చిన వాఁడై ఇంద్రునివల్ల లభించిన మధువిద్యను చెప్పెను. అశ్వినీదేవతలారా! మీకు రహస్యమయిన యోప్రవర్గ విద్యను గూడనుపదేశించెను.

౧౨౫౯. సదాకవీసుమతి మాచకేవాంవిశ్వా ధియోఅశ్వినా ప్రావతంమే।

అస్మేరయింనాసత్యా బృహంతమపత్య సాచంశ్రుత్యం రరాథామ్॥ ౨౨॥

దం॥ బుద్ధిశాలురగు నశ్వినులారా! మీ యనుగ్రహబుద్ధి నెల్లపుడును గోరుచున్నాను. నాయొక్క సర్వకర్మలను మీరు రక్షింపుడు. సత్యవచనులారా! అధికమైన పుత్రపౌత్రాదులతోఁ గూడిన యెన్నికైన ధనమును మాకు నిండు.

౧౨౬౦. హిరణ్యహస్తమశ్వినారరాణా పుత్రంనరావధ్రిమత్యా అదత్తమ్।

త్రిధాహశ్యావమశ్వినా వికస్తముజ్జీవస ఐరయతం సుదానూ॥ ౨౩॥

దం॥ దాతలగునట్టి, సర్వకర్మప్రేరకులగునట్టి అశ్వినీదేవతలారా! హిరణ్యహస్తుఁడను పేరుగల పుత్రుని వధ్రిమతియను బ్రహ్మవాదినికి ఇచ్చితిరి. (అమెకుష్ఠు బాగుచేసి పెళ్లిచేయించి పుత్రుడు కలిగినట్లు చేసిరని తా.) మంచిదానముకల అశ్వినులారా! మూఁడుభాగములుగ ఛేదింపఁబడిన శ్యావుఁడను ఋషిని బ్రతికించితిరి.

౧౨౬౧. ఏతాని వామశ్వినా వీర్యాణి ప్రపూర్వ్యాణ్యాయవోఽవోచన్।

బ్రహ్మకృణ్వంతో వృషణాయువాభ్యాం సువీరాసో విదథమావదేమ॥ ౨౪॥

దం॥ అశ్వినీదేవతలారా! మీయొక్క పూర్వకాలపు వీరకృత్యములు నాతండ్రిమొదలగు బంధువులు చెప్పిరి. (ఇష్టార్థము) వర్షించునో యశ్వినులారా! మీకొఱకు మేమును మంత్రరూపమయిన స్తవమును చేయుచు మంచి పుత్రపౌత్రాదులు కలవారమయి చదువరులైన యతిథులను (ప్రియవాక్కులతో) స్వాగతమడుగుదుముగాక.

## సూక్తము, ౧౧౭.

(కక్షీవంతఋషి - త్రిష్టుప్ఛంద - అశ్వినీదేవత)

౧౨౮౨. ఆవాంరథో అశ్వినా శ్యేన పత్వా సుమృళీకః స్వవాం యాత్వర్వాజ్ ।
యో మర్త్యస్య మనసో జవీయాన్ త్రివన్ధురో వృషణా వాతరంహాః॥ ౧॥

దం॥ (కోరికలు) వర్షించునట్టి యశ్వినులారా! యే మీరథము; మనుష్యుని మనస్సుకంటెను వేగముకలది మూఁడు నొగలు (=సారథి కూర్చుండుచోట్లు) కలది, వాయువువంటి వేగముకలది, మంచి సుఖమునిచ్చునది, ధనముగలది, అయియున్నదో మాకభిముఖముగా వచ్చుఁగాక.

౧౨౮౩. త్రివన్ధురేణ త్రివృతా రథేన త్రిచక్రేణ సువృతా యాతమర్వాక్ ।
పిన్వతం గా జిన్వత మర్వతో నో వర్ధయతమశ్వినా వీరమస్మే॥ ౨॥

దం॥ మూఁడునొగలుకలది, మూఁడువిధములుగా దీర్చఁబడియున్నది, మూఁడు చక్రాలుకలది, సుఖగమనముకలది యగు రథముతో మాకభిముఖముగా రండు. మాగోవులను పాడిగలవాటినిగాఁ జేయుఁడు. మాగుఱ్ఱములను ప్రియమయినవిగఁ జేయుఁడు. లేక జయశీలములం జేయుఁడు అశ్వినులారా! మాకు పుత్రపౌత్రాదులనువృద్ధి నొందింపుఁడు.

౧౨౮౪. ప్రవద్యామనా సువృతా రథేన దస్రావిమం శృణుతం శ్లోకమద్రేః ।
కిమఙ్గ వాం ప్రత్యవర్తిం గమిష్ఠాహుర్విప్రాసో అశ్వినా పురాజాః॥ ౩॥

దం॥ దర్శనీయులగు నశ్వినులారా! శీఘ్రగమనముగల దృఢమయిన రథముతో స్తుతికర్తయొక్క యీ స్తుతివాక్కును వినుఁడు. ఓ యశ్వినులారా! పూర్వకాలపు బుద్ధిమంతులు స్తుతికర్తల దారిద్ర్యశాన్తికై మీ రాకను ఏమని చెప్పుచున్నారో?

౧౨౮౫. ఆ వాం శ్యేనాసో అశ్వినా వహన్తు రథే యుక్తాస ఆశవః పతఙ్గాః ।
యే అప్తురో దివ్యాసో న గృధ్రా అభి ప్రయో నాసత్యా వహన్తి॥ ౪॥

దం॥ ఏ యశ్వములు ఉదకమువలె వేగము బోవునవియో, ఆకాశముమీఁద సంచరించునట్టి డేగలవలె శీఘ్రము నడచునవో, హవిస్సుల గుఱించి అశ్వినులారా! మిమ్ము నేవి వహించితెచ్చుచున్నవో; రథమునకుఁ బూన్పబడి సర్వత్రవ్యాపించి వడిగ నడచుచు స్తుతింపఁదగినట్టి ఆ మీయశ్వములు మిమ్ము తీసికొని వచ్చుఁగాక.

౧౨౯౬. ఆవాంరథం యువతి స్తిష్ఠ దత్రజుష్ట్వీ నరాదుహితా సూర్యస్య ।

పరివామశ్వావపుషః పతఙ్గావయో వహన్త్వరుషా అభీకే॥ ౫॥

దం॥ సర్వప్రేరకులగు నశ్వినీదేవతలారా! యౌవనము గల సూర్యుని కూఁతురు ప్రీతికలదై మీయెదుట మీరథమునెక్కెను. మంచిరూపముగలవి, యెగురునట్టి శక్తి కలవి, వడిగాఁబోవునవి, హింసకులులేనివి యగు గుఱ్ఱములు(ఆమెతోఁగూడిన)మిమ్ము దోడ్కొనివచ్చుఁ గాక.

౧౨౯౭. ఉద్వన్దనమైరతం దంసనాభి రుద్రేభందస్రా వృషణా శచీభిః ।

నిష్టౌగ్ర్యంపారయథః సముద్రాత్పు నశ్చ్యవానం చక్రథుర్యువానమ్॥ ౬॥

దం॥ అశ్వినీదేవతలారా! వందనుఁడను ఋషిని మీప్రయత్నముతో బావినుండి బయటికిఁదీసితిరి. దర్శనీయులారా! (కోర్కెల) వర్షించువారలారా! మీవ్యాపారముల చేత రేభుఁడను ఋషిని బావినుండి పైకిదీసితిరి. తుగ్రపుత్త్రుఁడైన భుజ్యుని సముద్రమునుండి దరిచేర్చితిరి. ముదుసలియగు చ్యవనుని యౌవనవంతుని జేసితిరి.

౧౨౯౮. యువమత్రయే వనీతాయ తప్తమూర్జమోమాన మశ్వినావధత్తమ్ ।

యువంకణ్వాయాపిరిప్తాయచక్షుః ప్రత్యధత్తం సుష్టుతిం జుజుషాణా॥ ౭॥

దం॥ అశ్వినులారా! మీరు (శతద్వారపీడాయంత్రమున) పడవేయఁబడిన అత్రి పైని రగుల్కొనుచున్న యుముకనిప్పును చల్లార్చితిరి. యీతనికి సుఖమును బలమును గలిగించు నన్నమును గూర్చితిరి. మంచిస్తోత్రమును వినుఁడు. మీరు పొరలు క్రమ్మిన నేత్రములుగల కణ్వునకు దృష్టినిచ్చితిరి.

౧౨౯౯. యువం ధేనుం శయవే నాధితాయా పిన్వతమశ్వినా పూర్వ్యాయ ।

అముఞ్చతం వర్తికామంహసో నిః ప్రతి జంఘాం విశ్పలాయా అధత్తమ్॥ ౮॥

దం॥ అశ్వినులారా! మీరు యాచించుచున్న పూర్వకాలపు శయుఁడనుఋషి కొఱకు గోవును బాలిచ్చుదానిగాఁ జేసితిరి. ఆడపిచ్చుకను బాధనుండి తొలగించితిరి. విశ్పలయనునామెకు తెగిపోయిన పిక్కను మరల సంధించితిరి.

౧౩౦౦. యువం శ్వేతం పేదవ ఇంద్రజూత మహిహానమశ్వినా దత్తమశ్వమ్ ।

జోహూత్రమర్యో అభిభూతిముగ్రం సహస్రసాం వృషణం వీడ్వఙ్గమ్॥ ౯॥

దం॥ అశ్వినులారా! పేదుఁడను రాజుకొఱకు తెల్లనిది, యింద్రునిచే మీకీఁబడినది శత్రువులం జంపునది, అనేకమార్లు యుద్ధములకుఁ బిలువంబడినది, శత్రువునుదిరస్కరించునది, యౌవనముగలది, దృఢావయవములుకలది యగు నశ్వమును మీరిచ్చితిరి.

౧౩౦౧. తా వాం నరా స్వవసే సుజాతా హవామహే అశ్వినా నాధమానాః ।

ఆ న ఉప వసుమతా రథేన గిరో జుషాణా సువితాయ యాతమ్॥ ౧౦॥

దం॥ అశ్వినులారా! మంచి జన్మముకల ప్రసిద్ధులగు మిమ్ము ద్రవ్యమును యాచించుచున్న మేము రక్షణకొఱకు ప్రార్థించుచున్నాము. స్తుతివాక్కులను వినుచు ద్రవ్యముతో నిండినరథముతో మమ్ముగూర్చి సుఖదానము చేయుటకై దయచేయుఁడు.

౧౩౦౨. ఆ శ్యేనస్య జవసా నూతనేనాస్మే యాతం నాసత్యా సజోషాః ।

హవే హి వామశ్వినా రాతహవ్యః శశ్వత్తమాయా ఉషసో వ్యుష్టౌ॥ ౧౧॥

దం॥ అశ్వినీదేవతలారా! యేకారణమువల్ల హవిస్సులు సమర్పించిన వాఁడనై శాశ్వతమగు ఉషస్సుయొక్క అవసానమందుఁ బిలుచుచున్నానో, ఆకారణమువల్ల సత్యవచనులారా! సమానప్రీతికలవారలై అశ్వముయొక్క క్రొత్త వేగముతో మావద్దకు రండు.

## సూ క్త ము. ౧౧౯.

కక్షీవంతఋషి-జగతీచ్ఛంద - అశ్వినీదేవత

౧౩౦౩. ఆ వాం రథం పురుమాయం మనోజువం జీరాశ్వం యజ్ఞియం జీవసే హువే ।
సహస్రకేతుం వనినం శతద్వసుం శ్రుష్టీవానం వరివోధామభి ప్రయః ॥ ౧ ॥

వం॥ అశ్వినులారా! బహ్వైశ్వర్యములు గల్గి మనస్సువంటి వేగముగలదై శీఘ్రాశ్వములు గల్గినదయి యాగార్హమయిన అనేకధ్వజములుకలట్టి, వర్షము కురిపించునట్టి, వేలకొలఁది ధనముగల సుఖమును గల్గించునట్టి, ధనమిచ్చునట్టి మీరథమును హవిస్సుల నందుకొను నిమిత్తము ఆయువునుగోరి పిలుచుచున్నాను.

౧౩౦౪. ఊర్ధ్వా ధీతిః ప్రత్యస్య ప్రయామన్యధాయి శస్మన్త్సమయన్త ఆదిశః ।
స్వదామి ఘర్మం ప్రతి యన్త్యూతయ ఆ వామూర్జానీ రథమశ్వినారుహత్ ॥ ౨ ॥

వం॥ ఈ రథము నడచుచుండఁగా నశ్వినీదేవతాస్తుతియందు మాబుద్ధి ఊర్ధ్వముఖమైనిల్చెను. తరువాత స్తవములుకూడ నశ్వినులను జేరుచున్నవి. మఱియు నేను స్రవించు నాజ్యముతోఁ గూడిన హవిస్సును రుచికలదానినిఁ జేయుచున్నాను. ఋత్విజులుకూడ హవిస్సంస్కారమునకు సహాయులగుచున్నారు. అశ్వినులారా మీరథమును సూర్యపుత్రియెక్కెనా?

౧౩౦౫. సం యన్మిథః పస్పృధానాసో అగ్మత శుభే మఖా అమితా జాయవో రణే ।
యువోరహ ప్రవణే చేకితే రథో యదశ్వినా వహథః సూరిమా వరమ్ ॥ ౩ ॥

వం॥ యజ్ఞముతోఁగూడి లెక్కలేని జయశీలురు యుద్ధమందు ధనముకొఱకు పరస్పరము పోట్లాడుచు నెపుడు కూడుచున్నారో యపుడు అశ్వినీదేవతలారా! మీయొక్క రథమే భూమియందుఁ దెలియఁబడుచున్నది. ఏరథముతో స్తుతికర్తలనుగూర్చి ధనమును మోసికొని మీరువత్తురో ఆరథము.

౧౩౦౬. యువంభుజ్యుం భురమాణం విభిర్గతం స్వయుక్తిభిర్నివహన్తా పితృభ్య ఆ ।
యాసిష్టం వర్తిర్వృషణావిజేన్యం౧ దివోదాసాయ మహిచేతివామవః॥ ౪॥

దం॥ (ఇష్టార్థము) వర్షించునట్టి వారలారా! మీరు అశ్వములచే ధరింపఁబడుచున్న, సముద్రమునఁ బడియున్న భుజ్యుఁడను వానిని స్వయముగా రథముఁబూన్చుకొనునట్టి యశ్వములతో లేవనెత్తినవారయి దూరముననున్న తలిదండ్రులయింటివఱకు దెచ్చిరి. దివోదాసుఁడనువానికై మీరు చేయురక్ష (శంబరుని సంహారకాలమున) మేమెఱుంగుదుము.

౧౩౦౭. యువోరశ్వినావపుషే యువాయుజంరథం వాణీయేమతురస్య శర్ధ్యమ్ ।
ఆవాంపతిత్వం సఖ్యాయ జగ్మషీయోషావృణీతజేన్యాయు వాంపతీ॥ ౫॥

దం॥ అశ్వినీదేవతలారా! మీయొక్క స్తవనీయములగు గుఱ్ఱములు మీచేఁ బూన్చబడు రథమును దాని నియమితస్థలమునకు (అనగా సూర్యుఁడున్నచోటికని తా.) కనఁబడేటందుకుఁ జేర్చెను. (దేవతలందఱికంటె ముందుమిమ్ము దెచ్చెనని తా.) తరువాత జయింపవచ్చిన కన్య (సూర్యపుత్రి) స్నేహధర్మముకొఱకు "మీరిద్దఱు నా కుబతులు" అనిచెప్పివరించెను.

౧౩౦౮. యువం రేభం పరిషూతే రురుష్య థోహిమేనఘర్మంపరితప్తమత్రయే ।
యువంశయోరవసం పిప్యథుర్గవిప్రదీర్ఘేణ వన్దనస్తార్యాయుషా॥ ౬॥

దం॥ మీరు రేభుఁడను ఋషిని యుపద్రవములనుండి రక్షించితిరి. అత్రికై మిగుల దహించు నుముక నిప్పును చల్లనినీటితో వారించితిరి. శయుఁడను ఋషికి గొడ్డుపోయిన ధేనువునందు రక్షకమగు క్షీరమును మీరు పూరింపఁ జేసితిరి. శిథిలావయవుఁడగు వందనర్షి దీర్ఘాయువుతో (సముద్రమునుండి) రక్షింపఁబడెను.

౧౩౦౯. యువంవన్దనం నిబ్రుతం జరణ్యయారథం సవ సాక్రిరణా సమిన్వథః ।
క్షేత్రాదావి ప్రంజనథో విపన్యయా ప్రవామత్రవిధతే దంసనా భువత్॥ ౭॥

దం॥ సుందరులును శిల్పమునందు నేర్పరులునగునో యశ్వినులారా! మీరు ముడిమిచేత నావరించిన వందనర్షిని రథమునువలె మరల బాగుచేసితిరి. (యౌవనవంతుని జేసిరని తా.) స్తుతింపబడినవారై తల్లిగర్భమునుండి మేధావియగు (వామదేవుని) పుట్టించితిరి. మీరు చేసిన రక్షణకర్మలు ఈ విధమునం బరిచరించు యజమానునకు సమర్ధములగుంగాక! (ఉపయుక్తములగుంగాకని తా.)

౧౩౧౦. అగచ్ఛతం కృపమాణం పరావతి పితుః స్వస్య త్యజసా నిబాధితమ్ ।

స్వర్వతీరిత ఊతీ ర్యువోరహ చిత్రా అభీకే అభవన్నభిష్టయః॥ ౮॥

దం॥ దూరస్థలమున తనతండ్రి విడుచుటచేత బాధితుండయి కనికరింపందగియున్న భుజ్యుని మీరు (రక్షింప) సమీపించిరి. సుఖము గలిగించు మీ చిత్రమయిన రక్షలు సమీపమందు సర్వజనులచేత నపేక్షింపం దగినవయ్యెను.

౧౩౧౧. ఉత స్యా వాం మధుమన్మక్షికారపన్మదే సోమస్యౌశిజో హువన్యతి ।

యువం దధీచో మన ఆవివాసథోఽథా శిరః ప్రతి వామశ్వ్యం వదత్॥ ౯॥

దం॥ మఱియు మధువిద్యను ఆ తేనెటీంగ గోరి మిమ్ము స్తుతించెను. ఉశిజుని కొడుకు కక్షీవంతుండు సోమపానమదము నిమిత్తము మిమ్ముం బిలుచుచున్నాండు. మీరు దధీచుని మనస్సును సేవించితిరి. ఆటుతర్వాత మీరిచ్చిన అశ్వశిరస్సును ధరించి మీకు నతండు మధువిద్య నుపదేశించెను.

౧౩౧౨. యువం పేదవే పురువారమశ్వినా స్పృధాం శ్వేతం తరుతారం దువస్యథః ।

శర్యైరభిద్యుం పృతనాసు దుష్టరం చర్కృత్యమింద్రమివ చర్షణీసహమ్॥ ౧౦॥

దం॥ అశ్వినులారా! పేదుండనురాజు కొఱకు; అనేకులు కోరందగినది, శత్రువులను తొలంగింపం జేయునట్టిది, మిగులం బ్రకాశించునట్టిది, తెల్లనిది, యుద్ధములందు శూరులచే నతిక్రమింప శక్యముకానిది, అన్నిపనులందు నుపయోగింపందగినది యింద్రునింబోలి శత్రులం బడగొట్టునదియగు నశ్వమును మీరిచ్చితిరి.

## సూక్తము ౧౨౦.

కక్షీవంతుడు ఋషి - అశ్వినులు దేవత - ౧ గాయత్రి ౨ కకుప్ ౩ కావిరాట్ - ౪ నష్టరూపి - ౫ తనుశిర ౬ ఉష్ణిక్కు ౭ విస్తారబృహతి - ౮ విరాటు - తక్కినవి గాయత్రులు.

౧౩౧౩. కారాధద్ధోత్రాశ్వినావాం కోవాం జోషఉభయోః ।
కథా విధాత్యప్రచేతాః ॥ ౧॥

టీ॥ అశ్వినీదేవతలారా! యెట్టిస్తవము మిమ్ముఁ బూజించుచున్నది? ప్రీతిపొందుటలో మీయిద్దఱిలో నెవఁడు సమర్థుఁడు? మీ మహాత్మ్యమెఱుంగనివాఁడు ఏవిధమున మిమ్ము సేవించుచున్నాఁడు?

౧౩౧౪. విద్వాంసావిద్దురః పృచ్ఛే దవిద్వానిత్థాపరో అచేతాః ।
నూచిన్నుమర్తే అక్రౌ ॥ ౨॥

టీ॥ ఈవిధముగా తెలియనివాఁడు (స్తుతికర్త) సర్వజ్ఞులగు నశ్వినీదేవతలచేత సేవామార్గములను అడుగవలసినది. వారికంటె నితరుఁడు జ్ఞానరహితుఁడే. అశ్వినులిద్దఱును శత్రువులకు లొంగరు. స్తుతికర్తకు శీఘ్రముగానే ప్రత్యక్షమవుదురు.

౧౩౧౫. తావిద్వాంసా హవామహే వాంతానో విద్వాంసామన్మవోచేతమద్య ।
ప్రార్చద్దయమానో యువాకుః ॥ ౩॥

టీ॥ అశ్వినీదేవతలారా! విద్వాంసులగునట్టి మిమ్ముఁ బిలుచుచున్నాము. అట్లు పిలువఁబడినట్టి, జ్ఞానులయినట్టి మీరు మాకుఁ దెలియఁదగిన స్తోత్రమును ఇప్పుడు చెప్పవలెను. మిమ్ముఁగోరుచున్న నేను మీకొఱకు హవిస్సునిచ్చుచు స్తుతించుచున్నాను.

౧౩౧౬. విపృచ్ఛామి పాక్యా౩ నదేవాన్వషట్కృతస్యాద్భుతస్యదస్రా ।
పాతంచసహ్యసో యువంచరభ్యసో నః ॥ ౪॥

దం॥ అశ్వినీదేవతలారా! మిమ్ము నిక్కలిగా నడుగుచున్నాను. పరిపక్వబుద్ధులైన యితర దేవతలను అడుగను. చూడఁదగినట్టి మీరు వషట్కారముచేత తృప్తిపఁబడి ఆశ్చర్యకరమై అధికబలమును గలిగించునట్టి సోమునియొక్క మీ భాగమును పానము చేయుఁడు. మమ్ముఁ బ్రౌఢమయిన ఉద్యోగము కలవారింగాఁ జేయుఁడు.

౧౩౧౭. ప్రయాఘోషే భృగవాణేన శోభేయ యావాచాయ జతిపజ్రియోవామ్।

ప్రైషయుర్న విద్వాన్॥ ౫॥

దం॥ అశ్వినీదేవతలారా! యే మీ స్తుతివాక్కు ఘోషయను నాకెంకోడుకు (సుహస్త్యు) నందును, భృగుఋషియందును ప్రకాశించుచున్నదో ఆవాక్కు సమర్థమగుచున్నది. ఏవాక్కుచేత కక్షీవంతుఁడు మిమ్ము స్తుతించుచున్నాఁడో ఆవాక్కు ప్రకాశించుచున్నది. అన్నమునుగోరుచు స్తుతి నెఱింగిన కక్షీవంతుఁడు మీ యనుగ్రహమువల్ల సఫలప్రయత్నుఁడగుగాక.

౧౩౧౮. శ్రుతంగా యత్రంతకవానస్యాహం చిద్ధిరేభాశ్వినావామ్ ।

ఆక్షీశుభస్పతీదన్॥ ౬॥

దం॥ అశ్వినులారా! గాయత్రీ సామముతో తకవానుఁడను (నేను) చేయుస్తుతి వినుఁడు. కన్నులు మీవల్ల సంపాదింపఁదలచి ఋజ్రాశ్వుఁడు స్తుతించినట్లు (గాయత్రీసామముతోనే) నేను స్తుతించుచున్నాను.

౧౧౧౯ యువంహ్యాస్తం మహోరన్యువం వాయన్నిరతతం సతమ్ ।

తానోవసూసు గోపాస్యాతం పాతంనో వృకాదఘాయోః॥ ౭॥

దం॥ (అశ్వినీదేవతలారా!) ఎక్కువయిన ధనమును ఇచ్చుమీరు (ఎవనినైన) రక్షించువారు లేక నశింపఁజేయువారు అగుచున్నారు. క్షేమము కలుగఁజేయు ఆ మీరు మమ్ముఁ జక్కగాఁ గాపాడువారు కండు. చెడుగును గోరునట్టి దొంగనుండి మమ్ము రక్షింపుడు.

౧౩౨౦. మాకస్మై ధాతమభ్య మిత్రిణే నో మాకుత్రానో గృహేభ్యో ధేనవోగుః ।

సనాభుజో అశిశ్వీః॥ ౮॥

దం॥ అశ్వినీదేవతలారా! మైత్రిలేని యెవనికైనను మమ్ము నెదురుగ నుంచకుఁడు. దూడలను లేక మనుష్యులను రక్షించునట్టి గోవులు దూడలులేనివి మేము చేరరాని స్థలమునకు మా యిండ్లనుండి పోకుండుఁగాక.

౧౩౨౧. దుహీ యన్మిత్ర ధితయే యువాకురాయేచనో మిమీతం వాజవత్యై ।

ఇషేచనో మిమీతం ధేనుమత్యై॥ ౯॥

దం॥ (అశ్వినులారా! మిమ్ము స్తుతించు స్తుతికర్తలు మిత్రులపోషణకై ధనమును అందుకొనుచున్నారు. కనుక మమ్ము అన్నముతోఁగూడిన ధనముకలవారమయి యుండువారిగాఁ జేయుఁడు.

౧౩౨౨. అశ్వినో రసనంరథ మనశ్వంవాజినీవతోః । తేనాహం భూరి రచాకన॥ ౧౦॥

దం॥ బలముగల యశ్వినీదేవతలయొక్క గుఱ్ఱములులేని రథమును నేను సంపాదించితిని. (అనగా స్తుతిమంత్రమే వారికి వాహనమని తా.) ఆరథముతో నేను ఎక్కువ శ్రేయస్సును గోరుచున్నాను.

౧౩౨౩. అయంస మహ మాతనూహ్యాతే జనాఅను సోమపే యంసుఖోరథః ॥౧౧॥

దం॥ ధనముతోఁ గూడినరథమా! ఈ నీవు నన్ను అభివృద్ధి నొందింపుము. సుఖముగలిగించునట్టి రథము స్తుతికర్తలవద్దకు సోమపానమును గఱించి (అశ్వినుచే) తీసుకొని పోఁబడుచున్నది.

౧౩౨౪. అధస్వప్నస్య నిర్విదే భుఞ్జతశ్చ రేవతః । ఉభాతావస్రి నస్యతః॥ ౧౨॥

దం॥ ఇపుడు ప్రభాతసమయమందుఁ గలిగిన స్వప్నమును గుఱించి దుఃఖించుచున్నాను. అట్లే యితరరక్షణ మొనర్పని ధనవంతుఁడగు పురుషుని గుఱించి దుఃఖించుచున్నాను. వారిద్దఱు శీఘ్రముగ నశించుచున్నారు. (స్వప్నము, లోభియును శాశ్వతముగా నిల్వరని తా.)

## అనువాకము. ౧౮.

## సూక్తము. ౧౨౧.

కక్షీవానృషి. త్రిష్టుప్ఛందము, ఇంద్రుడు దేవత, లేక విశ్వేదేవులు,

౧౩౨౫. కదిత్థానౄ్ఁః పాత్రం దేవయతాం శ్రవద్గిరో అఙ్గిరసాంతురణ్యాన్ ।

ప్రయదానడ్విశ ఆహర్మ్యస్యోరు క్రంసతే అధ్వరే యజత్రః॥ ౧॥

దం॥ మనుష్యులను రక్షించునట్టి యింద్రుఁడు గోరూపధనమును గలుగఁజేయుచు దన్నుఁ గోరునట్టి యంగిరసులమగు మాయొక్క యీ విధమయిన స్తుతులను ఎప్పుడు వినును? ఎప్పుడాయింద్రుఁడు మేడగల యజమానునియొక్క ప్రజలను ఆశ్రయించుచున్నాఁడో అపుడు మీయజ్ఞమందుఁ బూజింపఁబడువాఁడై యెక్కువ యుత్సాహమునొందుచున్నాఁడు. (మేడగల, యంటే ధనవంతుఁడు గావలెనన్న కోర్కె తనకున్నదని తా.)

౧౩౨౬. స్తంభీద్ధద్యాం సధరుణం ప్రుషాయదృభుర్వాజాయ ద్రవిణం నరో గోః ।

అనుస్వజాం మహిషశ్చక్షత వ్రాం మేనామశ్వస్యపరిమాతరంగోః॥ ౨॥

దం॥ ప్రసిద్ధుఁడైన యింద్రుఁడు ద్యులోకమును శాశ్వతముగ నుండునట్లు చేయుచున్నాఁడుగదా! వర్షమునకుఁ బ్రభువు. ఆ యింద్రుఁడు సూర్యరూపమున నుండి అందఱు కోరఁదగిన జీవనాధారమయిన వర్షోదకమును అన్నముకొఱకు వర్షించుచున్నాఁడు. గొప్పవాఁడగు నింద్రుఁడు తనవద్దనుండి పుట్టిన రాత్రిని అనుసరించియున్నాఁడు. ఏమంటే యితఁడు ఆడుగుఱ్ఱమును గోవునకుఁ దల్లినిగా మార్పుచేసినాఁడు.

౧౩౨౭. నక్షద్ధవ మరుణీః పూర్వ్యంరాట్ తురో విశామఙ్గిరసామనుద్యూన్ ।

తక్షద్వజ్రం నియుతంత స్తమ్భద్ద్యాం చతుష్పదేనర్యాయ ద్విపాదే॥ ౩॥

దం॥ ఎఱ్ఱని యుషస్సులను బ్రకాశింపఁ జేయునట్టి సూర్యరూపేంద్రుఁడు పూర్వ ఋషుల యాహ్వానముకూడ వినుఁగాక. ప్రతిదినమందు మనుష్యులగు నంగిరసుల వంశస్థులయిన స్తుతికర్తలకు ధనమునిచ్చునట్టి ఆ యింద్రుఁడు వజ్రాయుధమును

జంపఁదగినదానితోఁ జేరునట్లు నిర్మించెను. మనుష్యుల హితముకొఱకు చతుష్పాద జంతువులకొఱకు, ద్విపాజంతువులకొఱకు, గ్రిందబడకుండ ద్యులోకము నిల్పెను.

౧౩౨౮. అస్యమదే స్వర్యం దాఋతాయా పీవృత ముస్రియాణా మనీకమ్ ।

యద్ధప్రసర్గే త్రికకుమ్ని వర్తదపద్రుహాణో మానుషస్యదురోవః॥ ౪॥

ద॥ (ఓ యింద్రా!) యీసోమరసముయొక్క మదము గలిగినపుడు యజ్ఞము కొఱకు స్తుతింపఁదగిన (గుహాలో) దాఁచబడిన గోవులయొక్క సమూహామును ఇచ్చితివి (అంగిరసులకని తా.) ఎప్పుడైతే యుద్ధమునందు ముల్లోకాలకు నాయకుఁడగు నింద్రుఁడున్నాఁడో అప్పుడు మనుష్యులకు ద్రోహముచేయు (పణియనువాని) ద్వారములను బగులఁ గొట్టినాఁడే.

౧౩౨౯. తుభ్యంపయో యత్పితరావనీతాం రాధః సురేతస్తురణే భురణ్యూ ।

శుచియత్తే రేక్ణ ఆయజన్తసబర్దుఘాయాః పయఉస్రియాయాః॥ ౫॥

దం॥ ఓ యింద్రుఁడా! శీఘ్రముగఁ గార్యములు నెరవేర్చునట్టి నీ కొఱకు సర్వ జగత్పాలకములగు ద్యావాభూములు ఎపుడు సమృద్ధికల్గి జగదుత్పత్తి చేయునట్టి హావిస్సును గలుగజేసెనో, యెపుడు శుద్ధమయిన పాలుపితుకునట్టి, ధనముకంటెఁ బ్రియమయినట్టి గోవుక్షీరమును నీకు యజమానులిచ్చిరో (అపుడు నీవు గుహా ద్వారములు పగులఁగొట్టితివని పూర్వాన్వయము.)

౧౩౩౦. అధప్రజజ్ఞేతరణి ర్మమత్తు ప్రరోచ్యస్యా ఉషసోనసూరః ।

ఇన్దుర్యేభిరాష్టస్వే దుహవ్యైః స్రువేణసిఞ్చ ఞ్జరణాభిధామ॥ ౬॥

దం॥ ఇప్పుడు ఈ యింద్రుఁడు బాధలనుండి మమ్ము దాటించువాఁడై సంతోష పంతులఁ జేయుగాక. అతఁడు యీ యుషోదేవతయొక్క (సమీపమున నున్న) సూర్యునివలె మిగుల వెలుఁగుచున్నాఁడు. స్తుతింప దగిన సోమము ఆహావనీయస్థాన ముగుఱించి స్రువముతోఁ జల్లబడుచు తన సంబంధమయిన హావిస్సులుగల యే కర్మలతోఁ దృప్తిపొందింపఁ బడెనో?

౧౩౩౧. స్విధ్మాయ ద్వనధితిరపస్యా త్సూరో౽ధ్వరే పరిరోధనాగోః ।
యద్ధప్రభాసి కృత్వ్యాఁ అనుద్యూన నర్విశే పశ్విషే తురాయ ॥ ౭

దం॥ సూర్యకిరణాలచే మిక్కిలి తపింపఁ జేయఁబడిన మేఘపంక్తి యెప్పుడు వర్షము కురియ నారంభించునో అపుడు (సూర్యరూపుఁడయిన) ఇంద్రుఁడు అంతరిక్షమందుండి వర్షోదకముయొక్క ఆవరణములను అంతట నివారించుచున్నాఁడు. సూర్యరూపుఁడగు నింద్రుఁడా! నీవు కర్మార్హములైన దినములను గుఱించి యెప్పుడు ప్రకాశించుచున్నావో అపుడు బండితోఁ గట్టెలకుఁ బోవువానికి, పశువుల నిమిత్తమై యరణ్యమునకుఁ బోఁదలచి త్వరపడు గోపాలునకుఁ గోర్కె సిద్ధించును.

౧౩౩౨ అష్టామహోదివ ఆదోహరీ ఇహద్యుమ్నా సాహమభియోధాన ఉత్సమ్ ।
హరింయత్తే మన్దినం దుక్షన్వృధే గోరభసమద్రిభి ర్వాతాప్యమ్ ॥ ౮

దం॥ మనోహరమయిన, మదకరమయిన, వీర్యవంతమైన వాయువేగముగల సోమరసము రాళ్లతో నీవృద్ధికై యెప్పుడు పిండుచున్నారో అపుడు ఇంద్రుఁడా! యెక్కువయిన సోమముయొక్క భోజనముఁగూడిన హరియను గుఱ్ఱాలను ఈయజ్ఞమందు (ద్రావఁగా మిగిలిన సోమమును) ద్రావింపుము. ధనమునపహరించునట్టి శత్రువును యుద్ధముజేయు శక్తిగల నీవు అట్లే తిరస్కరింపుము.

౧౩౩౩. త్వమాయసం ప్రతివర్తయో గోర్దివో అశ్మాన ముపనీతమృభ్వా ।
కుత్సాయయత్ర పురుహూతవన్వ చ్ఛుష్ణమనన్తైః పరియాసివధైః ॥ ౯

దం॥ అనేకులచేతఁ బిలువఁబడునో యింద్రా! యెప్పుడు కుత్సుని కొఱకు శుష్ణాసురుని అధికములగు నాయుధములచేత హింసించుచు నెల్లచోట్లకుఁ బోవుచున్నావో అపుడు ఇనుముతోఁ చేయఁబడినట్టి, ద్యులోకముకంటెఁ బ్రకాశించునట్టి, (త్వష్టచే) దీసికొని రాఁబడినట్టి, శీఘ్రగమనముగలట్టి వజ్రాయుధమును పాఱిపోవుచున్న(శుష్ణాసురునకు) అభిముఖముగాఁ బ్రయోగించితివి.

౧౩౩౪. పురాయత్సూర స్తమసో అపీతే స్తమద్రివః ఫలిగం హేతిమస్య ।

శుష్ణస్య చిత్ పరిహితం యదోజో దివ స్పరిసుగ్రథితం తదాదః॥ ౧౦॥

దం॥ పూర్వమందు సూర్యుఁడు చీఁకటిరూపముయిన శుష్ణాసురుని మొగ్గ యుదకముండి యెప్పుడు వెడలివచ్చెనో యప్పుడు వజ్రాయుధధారివగు నింద్రా! ఆ మేఘరూపముతో నావరించిన సంహారకుఁడగు రాక్షసుని నిరాకరించితివి. అప్పు ఏ రాక్షసబలము సూర్యునకు మీఁద నావరించినదై వ్యాపించెనో ఆ బలమును వదలించితివి.

౧౩౩౫. అనుత్వామహీ పాజసీ అచక్రే ద్యావాక్షామా మదతా మిన్ద్ర కర్మన్ ।

త్వంవృత్ర మాశయానం సిరాసు మహో వజ్రేణ సిష్వపో వరాహుమ్॥ ౧౧॥

దం॥ ఓ యింద్రా! గొప్పవి, బలముకలవి, సర్వత్రవ్యాపించినవి అగు ద్యావాభూములు (వృత్రవధాది) కర్మలందు బ్రవర్తించిన నిన్ను గూర్చి సంతసించెను. తర్వాత నీవు అంతట వ్యాపించియున్న శ్రేష్ఠాహారముగల వృత్రాసురుని శ్రేష్ఠమయిన వజ్రాయుధముతో పాఱుచున్న యుదకములందుఁ జంపితివి.

౧౩౩౬. త్వమిన్ద్ర నర్యో యాఁ అవో నౄన్తిష్ఠా వాతస్య సుయుజో వహిష్ఠాన్ ।

యం తే కావ్య ఉశనా మన్దినం దా ద్వృత్రహణం పార్యం తతక్ష వజ్రమ్॥ ౧౨॥

దం॥ ఓ యింద్రుఁడా! మనుష్యులకు హితమొనరించునట్టి నీవు ఏ యశ్వములను రక్షించుచున్నావో ఆ వాయువేగముగల్గి సుఖముగా రథము బూన్పఁదగిన బాగుగ రథములాగఁదగిన గుఱ్ఱములను అధిష్ఠింపుము. కవి పుత్రుఁడయిన శుక్రుఁడు మత్తునగలుగఁ జేయునట్టి యేవజ్రాయుధమును నీ కొఱకు నిచ్చెనో శత్రుసంహారసమర్థమును వృత్రునిజంపఁదగినది యగుదానిని సానపట్టితివి.

౧౩౩౭. త్వంసూరో హరితో రామయో నౄన్భర చ్చక్రమేతశో నాయ మిన్ద్ర ।

ప్రాస్యపారం నవతిం నావ్యానామపిక ర్తమ వర్తయో యజ్యూన్॥ ౧౩॥

దం॥ ఓ యింద్రుఁడా! సూర్యరూపమునఁ బ్రకాశించు నీవు సచ్చని రథాశ్వములను విహరింపఁ జేసితివి. రథచక్రమును సూర్యుని యశ్వమువలె పోవునట్లు చేసితివి. ఓడచే దాటఁదగిన తొంబదినదులను నీవు దాటి తీరమందు యాగవిరోధులయిన వారిని బడవేసిచేయవలసిన పనిని జేసితివి.

౧౩౩౮. త్వంనో అస్యా ఇన్ద్రదుర్హణాయాః పాహివజ్రివో దురితాదభీకే ।

ప్రనోవాజాన్రథ్యో౩ అశ్వబుధ్యానిషేయన్ధి శ్రవసే సూనృతాయై॥ ౧౪॥

దం॥ వజ్రాయుధమును ధరించిన యింద్రుఁడా! నీవు కష్టముతోఁ బోఁగొట్టఁదగిన యీదారిద్ర్యమునుండి మమ్ము రక్షింపుము. పాపమునుండి ప్రాప్తించిన యుద్ధమందు మమ్ము రక్షింపుము. రథముతోఁ గూడిన గుఱ్ఱములు మొదలగువానికిఁ గావలసినంత ధనములను మాకు అన్నము నిమిత్తము, ప్రియసత్యవాక్కు- వాక్కు-నిమిత్తము ఇమ్ము. (నీ విచ్చినధనముతో నన్నము, కీర్తి, సత్యము సంపాదింతు మని తా.)

౧౩౩౯. మాసాతే అస్మత్సుమతి ర్విదసద్వాజప్రమహః సమిషోవరన్త ।

ఆనోభజ మఘవన్గోష్వర్యో మంహిష్ఠాస్తే సధమాదః స్యామ॥ ౧౫॥

దం॥ ద్రవ్యముచేతఁ బూజ్యుఁడవగునింద్రా! నీ సంబంధమగు ఆ ప్రసిద్ధమయిన యనుగ్రహబుద్ధి మాయందు తగ్గిపోకుండుఁగాక. అన్నము మాకు సమృద్ధిగా నుండుఁగాక. ధనముగల యింద్రుఁడా! ధనపతివగు నీవు మమ్ము గోవులయందుఁ జేర్పుము. నీకు నుత్సాహము గలిగించు మేము (స్తుతులతో నని తా) పుత్ర పౌత్రాదులతో నుత్సాహులమై యుందుముగాక.

ఇట్లు ప్రథమమండలమున ప్రథమాష్టకము సమాప్తము.

## ద్వితీయాష్టకము.

## ప్రథమాధ్యాయము.

---

### సూక్తము ౧౨౨.

కక్షీవానృషి, త్రిష్టుప్ఛంద, విశ్వేదేవత.

౧౩౪౦. ఓమ్ ప్రవః ప్రాన్తం రఘుమన్యవోన్ధో యజ్ఞం రుద్రాయమీహ్ళుషేభరధ్వమ్।
దివో అస్తోష్య సురస్య వీరైరిషుధ్యేవ మరుతో రోదస్యోః ౧॥

వ౹౹ కోపములేని ఋత్విజులారా! మిమ్ము రక్షించుసాధనమగుచున్న యాగము నడిపించు హవిస్సును ఫలప్రదుఁడగు రుద్రుని కొఱకుఁ గలుగఁ జేయుఁడు. అమ్ము లఘాదులవలె వీరులగు మరుత్తులతోఁ గూడి ముల్లోకములనుండి అసురులఁ బాఱఁ ద్రోలునట్టి ఆ దేవుని ద్యావాభూముల మధ్యనున్న మరుత్తులతోఁ గలిపి స్తుతించు చున్నాను.

౧౩౪౧. పత్నీవ పూర్వహూతిం వావృధధ్యా ఉషాసానక్తా పురుధా విదానే।
స్తరీర్నాత్కం వ్యుతంవసానా సూర్యస్య శ్రియా సుదృశీహిరణ్యైః॥ ౨॥

వ౹౹ పెనిమిటియొక్క మొదటిపిలుపును వృద్ధిఁబొందించుటకు (శీఘ్రము వచ్చు) భార్యవలెను అహోరాత్రి దేవతలారా! అనేకవిధములస్తుతులఁ దెలిసికొనువారయి (మాపూర్వాహ్వానము విని) రండు. సూర్యునివలె బంగారుకాంతికల కిరణములచేత వృద్ధినొంది ఎడతెగని రూపమును ధరించునట్టి సూర్యునికాంతితో ఆసనికిముందుఁబో వ్రచుఁ జక్కఁగాఁగనంబడునట్టి, ఉషోదేవత మాపూర్వాహ్వానమును మన్నించుఁగావుత.

౧౩౪౨. మమత్తునః పరిజ్మా వసర్హా మమత్తువాతో అపాం వృషణ్వాన్।
శిశీత మిన్ద్రా పర్వతా యువంనస్తన్నో విశ్వే వరివస్యన్తు దేవాః॥ ౩॥

వ౹౹ (గార్హపత్యాది రూపముతోనున్న) సూర్యుఁడు మమ్ము సంతృప్తులఁ జేయుఁ గాక. వర్షోదకములంగలిగించు వర్షవాయువు మమ్ముఁ దృప్తులఁ జేయుఁగాక. ఇంద్ర

పర్జన్యులారా! మీరు మా మనస్సు నిర్మలముగా నుంచుఁడు. దానివల్ల సమస్తదేవతలును మాకు విస్తారమయిన యన్నమునిత్తురు గాక.

౧౩౮౩. ఉత త్యా మే యశసా శ్వైతనాయై వ్యన్తా పాన్తౌశి జో హువధ్యై ।

ప్ర వో నపాతమపాం కృణుధ్వం ప్ర మాతరా రాస్పినస్యాయోః॥ ౪॥

టీ॥ ఉశిజుని కొమారుఁడనగు కక్షీవంతుఁడను నేను నాకొఱకుఁ గీర్తిగలట్టి, (చరుపురోడాశాదుల) భక్షించునట్టి, (నేయిసోమము మొ॥) వాటిని పానము చేయునట్టి, ప్రసిద్ధులయినట్టి, యశ్వినీదేవతలను ఉషఃకాలమందు ఆహ్వానముతోఁ బూజింతును. ఋత్విజులారా! మీరు ఉదకములకు మనుమఁడగు అగ్నిదేవుని మిగుల స్తుతింపుఁడు. (ఉదకమువల్లఁ జెట్లు పుట్టును. వాటిరాపిడి చేతనగ్ని పుట్టును. కనుక మనుమఁడనితా)

౧౩౮౪. ఆ వో రువణ్యు మౌశిజో హువధ్యై ఘోషేవ శంసమర్జునస్య నంశే ।

ప్ర వః పూష్ణే దావన ఆఁ అచ్ఛా వోచేయ వసుతాతిమగ్నేః॥ ౫॥

టీ॥ ఓ దేవతలారా! ఉశిజుని కొడుకునగు కక్షీవంతుఁడను నేను మీ స్తవనీయమగు స్తోత్రమును మీయాహ్వానము కొఱకు పాండురోగమునశింపఁ జేసికొనఁగోరిన ఘోషయను బ్రహ్మవాదినివలె అభిముఖుఁడనై పలుకుచున్నాను. ఫలదాతయగు పూష దేవతకొఱకుఁ గూడ స్తుతినిబలుకుచున్నాను. అగ్నియొక్క ధనదానమునుం గూడ స్తుతించుచున్నాను.

౧౩౮౫. శ్రుతం మే మిత్రావరుణా హవేమోత శ్రుతం సదనే విశ్వతః సీమ్ ।

శ్రోతు నః శ్రోతురాతిః సుశ్రోతుః సుక్షేత్రా సిన్ధురద్భిః॥ ౬॥

టీ॥ ఓ మిత్రావరుణులారా! యీమాయాహ్వానములను వినుఁడు. మఱియుయజ్ఞగృహమందు అంతటను జేయఁబడుచున్న యీస్తోత్రమును గూడవినుఁడు. ఎల్లచోట్లను బ్రసిద్ధికెక్కిన ధనముగల మాయీ ఆహ్వానమువినునట్టి, జలాభిమాన దేవతమంచి క్షేత్రములను ఉదకముల చేత (దమపుచు) మాయీస్తుతులను వినుఁగాక.

౧౩౮౬. స్తుషేసావాం వరుణమిత్ర రాతిర్గవాం శతాపృక్షయామేషుపజ్రే ।

శ్రుతరథే ప్రియరథే దధానాః సద్యః పుష్టింనిరుంధానాసో అగ్మన్॥ ౭॥

దం॥ ఓ మిత్రావరుణులారా! మీ ఆ ప్రసిద్ధమయిన అపరిమితమైన గోదానము కక్షీవంతుఁడనగునాయందు అన్నదానముగల యజ్ఞములనిమిత్తము అగుఁగాక. మఱియు మిత్రాదిదేవతలారా! ప్రసిద్ధమగు రథముతోఁగూడి ప్రియమైన రథముగల్గి కక్షీవంతుఁడనగు నాయందుఁ బ్రీతినుంచుచు వెంటనే పుష్టిని మాకు గల్గించుచు రండు.

౧౩౮౭. అస్యస్తుషేమహిమఘస్యరాధః సచాసనేమనహుషః సువీరాః ।

జనోయః పజ్రేభ్యో వాజినీవానశ్వావతోరథినో మహ్యంసూరిః॥ ౮॥

దం॥ పూజ్యమగు ధనముగల యీదేవతా సంబంధమయిన ధనమును స్తుతించుచున్నాను. పరస్పర స్నేహసంబంధముగల ముఖ్యులమగు కక్షీవంతులము పుత్రపౌత్రాదులుకలవారమై ఒకరియందొకరమైత్రి కల్గియనుభవింతుము గాక. ఏదేవసంఘము అంగిరోవంశ్యులమగు మాకు అన్నముగలిగించి, యశ్వములు గల్గించి, రథములు గల్గించినదియయి నన్ను ప్రేరించుచున్నదో (ఆదేవధనమని పూర్వాన్వయము.)

౧౩౮౮. జనోయోమిత్రావరుణావభిధ్రుగపోనవాం సునోత్యక్ష్ణయాధ్రుక్ ।

స్వయం సయక్ష్మం హృదయేనిధత్త ఆపయదీం హోత్రాభిరృతావా॥ ౯॥

దం॥ ఓ మిత్రావరుణులారా! మీకు ఏజనుఁడు ద్రోహముచేయుచున్నాఁడో, యెవఁడు మఱేవిధమయిన ద్రోహము చేయుచు మీకు సోమరసమును పిండఁడో, ఆయిద్దఱు (మొదటివాఁడు యాగము మానినవాఁడు రెండవవాఁడు సోమము మీకివ్వనివాఁడు) స్వయముగా రోగమును తమహృదయమందుంచుకొనుచున్నారు. వీరిద్దఱుకాక యింకొకఁడు యజ్ఞముగల్గి స్తుతివాక్యములతో ఈ సోమరసమును దీయుచున్నాఁడు.

౧౩౮౯. సవ్రాధతో నహుషో దంసుజూతః శర్ధస్తరో నరాంగూర్తశ్రవాః ।

విసృష్టరాతిర్యాతి బాళ్హసృత్వా విశ్వాసుపృత్సు సదమిచ్ఛూరః॥ ౧౦॥

వ॥ ఓ మిత్రావరుణులారా! మిమ్ము బూజించువాఁడు అణఁకువగల గుఱ్ఱముల రథమునందుఁ గూర్చుండువాఁడు. శత్రుపీడకులం దిరస్కరించువాఁడు, తనసరివారిలోఁ బ్రసిద్ధికెక్కినవాఁడు, యాచకులకిచ్చు ధనముకలవాఁడును శూరుఁడునై, అన్నియుద్ధములలోను హింసకులైన మనుష్యులఁగూర్చి జంకులేకుండ నెల్లప్పుడు బోవుచున్నాఁడు.

౧౩౫౦. అథగ్మంతానహుషో హవంసూరేః శ్రోతారాజానో అమృతస్య మన్ద్రాః ।

నభోజువో యన్నిరవస్యరాధః ప్రశస్తయే మహినా రథవతే॥ ౧౧॥

వ॥ సర్వాధికారులగుచు సంతోషముకలిగించు దేవతలారా! మరణరహితుఁడనయి స్తుతికర్తయైన మనుష్యుఁడనగు నాయొక్క ఆహ్వానమును వినుఁడు. పిమ్మట అంతరిక్షసంచారులగు మీరు మఱియెవరును రక్షకులులేని వాఁడనగు నాయొక్క మాహాత్మ్యముతోఁ గూడిన స్తోత్రమును శ్లాఘించుటకు రండు.

౧౩౫౧. ఏతం శర్ధం ధామయస్య సూరేరిత్యవోచన్దశతయస్యనంశే ।

ద్యుమ్నాని యేషువసుతాతీరారన్విశ్వే సన్వన్తు ప్రభృథేషువాజమ్॥ ౧౨॥

వ॥ "హవిస్సులందిచ్చునట్టి యేయజమానునకు దశేంద్రియములకుఁ బుష్టినిచ్చునట్టి యన్నముగల్గుటకయి మేము పిలువబడితిమో ఆయజమానునకుఁ బరులనుభవింపఁదగనది యిపుడివ్వఁదగినదియగు అన్నమును ఇచ్చెదము" అనిచెప్పిరి. ఏదేవతలందు నన్నములు ధనములు మిక్కిలికలవో ఆసమస్తదేవతలు యాగములందన్నమును ఇత్తురు గాక.

౧౩౫౨. మన్దామహేదశతయస్య ధాసేర్ద్విర్యత్పఞ్చ బిభ్రతో యన్త్యన్నా ।

కిమిష్టాశ్వ ఇష్టరశ్మిరేత ఈశానాసస్తరుషఋఞ్జతేనౄన్॥ ౧౩॥

వ॥ పదింద్రియములకుఁ దృప్తిని గలిగించు నన్నమును పదివిధములయిన యన్నమును ధరించిన చమసాధ్వర్యులు (అనఁగా ఋత్విజులు) పదిమంది (ఆహవనీయాగ్నివద్దకు) ఎందువల్ల పోవుచున్నారో అందువల్ల మేము దేవతలను స్తుతించుచున్నాము. స్తుతికర్తలమయిన యే మాకు దేవతలు ప్రభువులో శత్రువుల నోడించునట్టియుఁ, గర్మను నిర్వహించునట్టి ఆ మమ్మును ఇష్టాశ్వుఁడు, ఇష్టరశ్మి (వీరిద్దఱు శత్రురాజులు) ఏమి చేయఁగలరు?

౧౩౫౩. హిరణ్యకర్ణం మణిగ్రీవమర్ణస్తన్నో విశ్వే వరివస్యన్తు దేవాః ।

అర్యో గిరః సద్య ఆ జగ్ముషీరోస్రాశ్చాకన్తూభయేష్వస్మే॥ ౧౪॥

దం॥ బంగారుకుండలాల చెవులు కలట్టి, రత్నహారముల కంఠముగలట్టి, రమణీయ రూపములుగలట్టి పుత్రాదుల సంఘమును మాకు సమస్త దేవతలు ఇత్తురుగాక. ప్రసిద్ధము పూజ్యమునగు నాదేవసంఘము (తాము) వచ్చినవెంటనే స్తుతికర్తలమగు మానోటినుండి వెడలిన స్తుతులను క్షీరాది హవిస్సులనుగూడ యీహమా ఐహికా ముష్మికధనముల నిచ్చుటకెంతకాలమైనను యంతః గోరుదురుగాక.

౧౩౫౪. చత్వారో మా మశర్శారస్య శిశ్వస్త్రయో రాజ్ఞ ఆయవసస్య జిష్ణోః ।

రథో వాం మిత్రావరుణా దీర్ఘాప్సాః స్యూమగభస్తిః సూరో నాద్యౌత్॥ ౧౫॥

దం॥ నన్ను (అనఁగా కక్షీవంతుని) మశర్శారుఁడను రాజుయొక్క అజ్ఞానులగు నలుగురు పుత్రులు బాధించుచున్నారు. జయశీలుఁడయిన ఆయవసుఁడను రాజు యొక్క పుత్రులు ముగ్గురు బాధించుచున్నారు. మిత్రావరుణులారా! మీరథము గొప్పరూపముగలది, సుఖకరమయిన కాన్తిగలది యయి సూర్యునివలెఁ బ్రకాశించుఁగాక.

---

## సూక్తము. ౧౨౩.

కక్షీవానృషి, త్రిష్టుభ, యుషోదేవత.

౧౩౫౫. పృథూ రథో దక్షిణాయా అయోజ్యైనం దేవాసో అమృతాసో అస్థుః ।

కృష్ణాదుదస్థాదర్యా౩ విహాయాశ్చికిత్సన్తీ మానుషాయ క్షయాయ॥ ౧॥

దం॥ సమర్థురాలగు ఉషోదేవతయొక్క విశాలమయిన రథము పూన్పఁబడినది. ఈ రథమును మరణరహితులయిన దేవతలు ఎక్కిరి. పూజ్యురాలు గొప్పదియగు ఆ యుషోదేవత మనుష్యసంబంధమగు నివాసముకొఱకు చీఁకటి దొలఁగించునదై నల్లని చీఁకటిలోనుండి యుదయించెను.

౧౩౪౬. పూర్వా విశ్వస్మాద్భువనాదబోధి జయన్తీ వాజం బృహతీ సనుత్రీ ।

ఉచ్చా వ్యఖ్యద్యువతిః పునర్భూరోషా అగన్ప్రథమా పూర్వహూతౌ ॥ ౨॥

తా॥ (నిద్రించుచున్న) సమస్త లోకమునకంటె ముందుగా యజమానుల నిమిత్త మన్నమును గలుగఁజేయుచు ఉషోదేవత మేల్కొనెను. గొప్పదయి కాంతినిచ్చు నదై ప్రకాశించుచున్నది. గొప్పదియు, యౌవనవతియు, పర్యాయమున (అనఁగా నొకమాఱయిన తరువాత నింకొకమాఱు) ఉదయించునదియు నగు ఉషోదేవత మొదటి యాహ్వానమునందే మొదటిదై యజ్ఞశాలకు వచ్చుచున్నది.

౧౩౪౭. యదద్య భాగం విభజాసి నృభ్య ఉషో దేవి మర్త్యత్రా సుజాతే ।

దేవో నో అత్ర సవితా దమూనా అనాగసో వోచతి సూర్యాయ ॥ ౩॥

తా॥ శోభనజన్మగల ఉషోదేవీ! మనుష్యులఁ బాలించునట్టి నీవు ఇప్పుడు మనుష్యుల కొఱకు ఏ ప్రకాశభాగమును విభజించి యిచ్చుచున్నావో ఆయా భాగవిషయమునందు ఇష్టార్థముల నిచ్చు మనస్సుగలట్టి సవితృదేవుఁడు మమ్ము దోషరహితులనుగా సూర్యునకుఁ జెప్పుఁగాక (సవితృఁడు సూర్యుఁడును ఒక్కఁడే యయ్యును పనుల భేదమునుబట్టి పదభేదము. పాపపుణ్యము పరిశీలించుపని సవితృనిది. ఫలముల నిచ్చుపని సూర్యునిది.)

౧౩౪౮. గృహంగృహమహనా యాత్యచ్ఛా దివే దివే అధి నామా దధానా ।

సిషాసన్తీ ద్యోతనా శశ్వదాగాదగ్రమగ్రమిద్భజతే వసూనామ్ ॥ ౪॥

తా॥ ఉషోదేవత ప్రతిదినమందును, ప్రతియజ్ఞగృహమునకు వెలుఁగు నిచ్చుచుఁ బోవుచున్నది. వస్తుప్రకాశము గలిగించు నిచ్ఛకలదై సమస్త ప్రపంచమును బ్రకాశింపఁజేయుచుఁ బ్రతిదినమును వచ్చుచున్నది. హవిస్సులయొక్క ఆద్యశ్రేష్ఠ భాగమును బొందుచున్నది.

౧౩౪౯. భగస్య స్వసా వరుణస్య జామిరుషః సూనృతే ప్రథమా జరస్వ ।

పశ్చా స దఘ్యా యో అఘస్య ధాతా జయేమ తం దక్షిణయా రథేన ॥ ౫॥

వ॥ సన్మార్గవర్తినివగు ఓ ఉషోదేవి! నీవు సూర్యునకు చెల్లెలుగనున్నావు. నీవిత రదేవతలకంటె గొప్పదానవయి స్తుతింపఁబడుము. తరువాత నెవఁడు దుఃఖము గల్గించునో (శత్రువని తా.) వాఁడు పాఱిపోవుఁగాక. వానిని సహాయురాలవైన నీతోఁజేరి రథముతో జయింతుము.

౧౩౭౦. ఉదీరతాం సూనృతా ఉత్పురంధ్రీ రుదగ్నయః శుశుచానాసో అస్థుః ।

స్పార్హా వసూని తమసాపగూళ్హావిష్కృణ్వన్త్యుషసో విభాతీః॥ ౬॥

వ॥ ప్రియసత్యవాక్యములు బయలువెడలుఁగాక. కార్యముచేయుదమన్న బుద్ధులు బయలుదేరుఁగాక. అగ్నిహోత్రములు మిగులఁ బ్రజ్వలించున్నవై పైకి లేచుగాక. అంధకారములో మునిఁగియుండి అందఱికిని కావలసియున్న హవిస్సు మొదలగు యజ్ఞసాధములను ఏకారణముచేత ఉషోదేవత ప్రకటించుచున్నదో ఆకారణముచేత (నని పూర్వాన్వయము)

౧౩౭౧. అపాన్య దేత్యభ్య1 న్యదేతి విషురూపే అహనీ సఞ్చరేతే ।

పరిక్షితో స్తమో అన్యా గుహాకర ద్ద్యౌదుషాః శోశుచతా రథేన॥ ౭॥

వ॥ నానారూపములయిన రేయింబగళ్లు తిరుగుచున్నవి. ఆ రెంటియందు ఒకటి (పగలు) అభిముఖముగ వచ్చుచున్నది. పర్యాయముగవచ్చునట్టి వాటిరెంటిలో నొకటి (అనఁగా రాత్రి) కప్పివేయునట్టి చీఁకటిరూపమయిన పాపమును చేయుచున్నది. పగటిలో నొకభాగమును ఉష ప్రకాశించునట్టి రథముతో సంతత వెలుఁగు గలిగించుచున్నది. (పర్యాయముగ = ఒకదానితర్వాత నొకటిగా)

౧౩౭౨. సదృశీరద్య సదృశీరిదుశ్వో దీర్ఘం సచన్తే వరుణస్యధామ ।

అనవద్యాస్త్రింశతం యోజనాన్యేకైకా క్రతుంపరియన్తిసద్యః॥ ౮॥

వ॥ ఉషోదేవతలు ఈ పగటియందు నొకదానికొకటి సమానమై, రేపుకూడ అన్యోన్యసమానములే అగుచున్నవి. దోషరహితములగు ఉషస్సులు విశాలమయిన వరుణునియొక్క (ఇచట సూర్యుఁడే వరుణశబ్దార్థము = పాపపుణ్యపరీక్షకుఁడు) చోటిని సేవించుచున్నవి (మేరుస్థానముచుట్టు ప్రతిదినము సేవించునని తా.) ముప్పది యామడలదూరము (ఎన్మిదిక్రోసులొక ఆమడ) సూర్యునకు ముందుబుట్టుచున్నవి.

వీటిలో నాకొంటి (లంకాది భూభాగములందున్నవారి) గమనాగమములను దనయుదయమందే నిర్వహించుచున్నది. (భూమధ్యరేఖ లంకనుండియుండి కొందని జ్యోతిష)

౧౨౩.౩. జానత్యహ్నః ప్రథమస్య నామ శుక్రాకృష్ణాదజనిష్ట శ్వితీచీ ।

ఋతస్య యోషా నమినాతిధామాహరహర్నిష్కృతి మాచరన్తీ॥ ౯॥

దం॥ ఉషోదేవత ముఖ్యమగు పగటియొక్క ఆగమనమును దెలియఁజేయుచున్నది. స్వయముగ ప్రకాశించుచు, తెల్లనైనట్టిదియై చీకటిలోనుండి పుట్టుచున్నది. యజ్ఞము యొక్క స్థానమును బొందునదై ప్రతి (యాగ) దినమందును హవిస్సులు మొదలగు వస్తువులను బ్రకాశింపఁజేయుచు మేలుచేయుచున్నది.

౧౨౩.౪. కన్యేవతన్వా౽౽శాశదానా ఏషిదేవి దేవ మియక్షమాణమ్ ।

సంస్మయమానా యువతిః పురస్తాదా విర్వక్షాంసి కృణుషే విభాతీ॥ ౧౦॥

దం॥ ఓ ఉషోదేవతా! నీవు కన్యకవలె శరీరముతో ప్రౌఢురాలవై (అనగా స్పష్టావయవములఁ గన్పడుచు నని తా.) యున్నావు. ఓ యుషోదేవీ! కోర్కెలిచ్చుటకు నిచ్ఛగల సూర్యుఁడనెడు ప్రియుని బొందుచున్నావు. యౌవనవతివై భర్త యెదుట చిఱునవ్వు నవ్వుచుఁ బ్రకాశించుచు సర్వాంగములను బ్రకటించుచున్నావు.

౧౨౩.౫. సుసంకాశా మాతృమృష్టేవ యోషావి స్తన్వంకృణుషే దృశేకమ్ ।

భద్రాత్వముషో వితరంవ్యుచ్ఛనతత్తే అన్యాఉషసో నశన్త॥ ౧౧॥

దం॥ ఓ ఉషోదేవతా! తల్లిచే నలంకరింపబడిన స్త్రీవలె మిగుల బ్రకాశించుచున్న నీవు నీదేహమును సర్వజనదర్శనమునకు సుఖమగునట్లు ప్రకాశింపఁజేయుచున్నావు! కనుక అందఱిచే స్తుతింపఁబడి అంధకారమును బోఁగొట్టుము. మఱియు ఆ చీఁకటి నణంచుపని నితర ఉషస్సులు చేయఁజాలవు.

౧౨౩.౬. అశ్వావతీ ర్గోమతీ ర్విశ్వవారా యతమానారశ్మిభిః సూర్యస్య ।

పరాచయన్తి పునరాచయన్తి భద్రానామ వహమానా ఉషాసః॥ ౧౨॥

వ౦॥ గుఱ్ఱములుగలవై గోవులుగలవై, సర్వకాలములందుండునట్టి సూర్యునికిరణములతోఁ జీఁకటిని బోఁద్రోయ యత్నించుచున్నవై, స్తుతనీయములయి అందఱికి మేలుచేయుచున్న ఉషస్సులు కడచిపోవుచున్నవి. మరల వచ్చుచున్నవి.

౧౩౭౭. ఋతస్య రశ్మి మనుయచ్ఛమానా భద్రం భద్రం క్రతు మస్మా సుధేహి ।
ఉషో నో అద్య సుహవా వ్యుచ్ఛాస్మా సు రాయో మఘవత్సు చస్యుః॥ ౧౩॥

వ౦॥ ఓ ఉషోదేవతా! సత్యస్వరూపుడగు సూర్యునియొక్క కిరణములను అనుసరించిన నీవు మాయందు ఆయా కళ్యాణప్రదమయిన కర్మములను ధనమును కలిగించువుగాక.

---

## సూక్తము. ౧౨౪.

కక్షీవంతుడు ఋషి, త్రిష్టుప్ఛందము, ఉషోదేవత.

౧౩౭౮. ఉషా ఉచ్ఛన్తీ సమిధానే అగ్నా ఉద్య న్సూర్య ఉర్వియా జ్యోతిరశ్రేత్ ।
దేవో నో అత్ర సవితా న్వర్థం ప్రాసావీ ద్ద్విప త్ప్రచతుష్పదిత్యై॥ ౧॥

వ౦॥ ఓ యుషోదేవతా! అగ్నులు ప్రజ్వలింపఁబడుచుండ నంధకారమును బోఁగొట్టుచు ఉదయసూర్యునివలె అధికకాన్తినిఁ బొందుచున్న దానవు ఈ ప్రాతఃకాలకర్మమునందు; సర్వకర్మప్రేరకుఁడగు సూర్యుఁడు మా కొఱకు; శీఘ్రముగా అపేక్షింపఁదగిన (మనుష్యులు మొ॥) ధనములను గలుగఁజేయుఁగాక. గవాదిధనమునకుఁగూడ రాకపోకలు గలిగించుఁగాక.

౧౩౭౯. అమినతీ దైవ్యాని వ్రతాని ప్రమినతీ మనుష్యా యుగాని ।
ఈయుషీణా ముపమా శశ్వతీనా మాయతీనాం ప్రథమో షా వ్యద్యౌత్॥ ౨॥

వ౦॥ దేవతాసంబంధములగు వ్రతములను అనుకూలింపఁజేయుచు మనుష్యులయొక్క సంయోగవియోగములను గలిగించుచు కడచినట్టి, రాబోవునట్టి, ఉషస్సులకు సాటియై (ఈదినమునకు) మొదటిదైన ఉషోదేవత మిగులఁ బ్రకాశించుచున్నది.

౧౩౨౦. ఏషా దివో దుహితా ప్రత్యదర్శి జ్యోతిర్వసానా సమనా పురస్తాత్ ।

ఋతస్య పన్థా మన్వేతి సాధు ప్రజానతీవ న దిశో మినాతి॥ ౩॥

దం॥ ఈ యుషోదేవత స్వర్లోకమునకుఁ గూతురువంటిది. పూర్వదిక్కునందు ప్రత్యేకము తేజస్సను వస్త్రమును గట్టినట్లు కప్పుచు జనులకు దినము పగలులోఁ బ్రదర్శనఁ జేయుచుఁ జూడఁబడెను. ఆ యుషోదేవత సూర్యునియొక్క మార్గమును అనుసరించి పోవుచున్నది. తెలిసినదివలె ప్రాగాది దిక్కులఁ దెలియఁజేయుచున్నది. (ప్రాగాది = తూర్పు మొదలయిన)

౧౩౨౧. ఉపో అదర్శి శున్ధ్యువో న వక్షో నోధా ఇవావిరకృత ప్రియాణి ।

అద్మసన్న ససతో బోధయన్తీ శశ్వత్తమాగాత్పునరేయుషీణామ్॥ ౪॥

దం॥ ఈ యుషోదేవత సూర్యునియొక్క కిరణసముదాయమువలె సమీపమునందుఁ జూడఁబడుచున్నది. నోధస్సను ఋషి మంత్రములచే దన కోర్కెలనువలె నీమె తేజస్సులను బ్రకటింపఁజేసెను. తిట్టుచు దల్లి కొమాళ్ళను మేల్కొల్పునట్లు మేల్కొల్పుచు ఉదయమునకు (దనయింటికి) వచ్చు స్త్రీలలోఁ దానొకతెయె మరల వచ్చుచున్నది. (రాత్రి విటునింటికిఁబోయి యుదయమునఁ దిరిగివచ్చు జారస్త్రీవలె ననితా.)

౧౩౨౨. పూర్వే అర్ధే రజసో అప్త్యస్య గవాం జనిత్ర్యకృత ప్ర కేతుమ్ ।

వ్యు ప్రథతే వితరం వరీయ ఓభా పృణన్తీ పిత్రోరుపస్థా॥ ౫॥

దం॥ సర్వవ్యాపియగు నంతరిక్షముయొక్క పూర్వార్ధమందుఁ బుట్టినదై దిక్కులకు జ్ఞానమును గలిగించుచున్నది. తలిదండ్రులగు ద్యావాభూముల సమీపమందు నిలిచి వారినిఁ దన తేజస్సుతో ప్రకాశింపఁజేయుచు శ్రేష్ఠమై విస్తీర్ణమయినట్లు తేజస్సును (లోకమున) వ్యాపింపఁజేయుచున్నది.

౧౩౨౩. ఏవేదేషా పురుతమా దృశే కం నాజామిం న పరివృణక్తి జామిమ్ ।

అరేపసా తన్వా౩ శాశదానా నార్భాదీషతే న మహో విభాతీ॥ ౬॥

తా॥ ఈ యుషోదేవత యిట్లు విస్తరించినదై; సుఖముగఁ జూచుటకు (దృష్టినిచ్చుటలో) ఇతరజాతివానిని (అనఁగా మనుష్యుని) విడువదు అట్లే తనజాతివారిని (దేవతల నని తా.) విడువదు. (అందఱికిని చూచునట్టి శక్తిఁగలిగించు నని తా) నిర్మలమయిన శరీరముతో స్పష్టమైనదై ప్రకాశించుచు కొద్దివస్తువునుండి తొలఁగదు. ఉన్నత వస్తువునుండి తొలఁగదు.

౧౩౨౪. అభ్రాతేవ పుంస ఏతి ప్రతీచీ గర్తారుగివ సనయే ధనానామ్ ।
జాయేవ పత్య ఉశతీ సువాసా ఉషా హస్రేవ నిరిణీతే అప్సః॥ ౭॥

తా॥ అన్నదమ్ములు లేని స్త్రీ (మగనియింటనుండి ముఖము మరలుచుకొన్నదై) తల్లిదండ్రులను జేరునట్లు ఉష (తండ్రియగు) సూర్యుని చేరుచున్నది. ధనముల లాభము కొఱకు రాజాస్థానమును వితంతువు చేరునట్లు సూర్యస్థానము చేయుచున్నది. భర్తకొఱకుఁబోవ మంచి దుస్తులు ధరించు స్త్రీవలెను నవ్వుచు ఉషోదేవత తన రూపమును ప్రకటించుచున్నది. (అన్న దమ్ములు లేనిదాని నెవరును బెండ్లియాడరు కనుక నామెకు మగనియింటివైపు ముఖముండదు)

౧౩౨౫. స్వసా స్వస్రే జ్యాయస్యై యోనిమారైగపైత్యస్యాః ప్రతిచక్ష్యేవ ।
వ్యుచ్ఛంతీ రశ్మిభిః సూర్యస్యాఞ్జ్యఙ్క్తే సమనగా ఇవ వ్రాః॥ ౮॥

తా॥ చెల్లెలివంటిదయిన రాత్రి అక్కయయిన ఉషోదేవతకొఱకు జన్మస్థానమగు అపరరాత్రిని ఇచ్చెను. (చిన్నది పెద్దవానియెదుట నుండరాదని) ఈ యుషకు చెప్పినట్లు దొలఁగిపోవుచున్నది. సూర్యుని కిరణములచేతఁ జీకటినిఁ బోఁగొట్టుచు స్పష్టమయిన ప్రపంచమును మెఱుపుల మొత్తమువలెఁ బ్రకాశింపఁ జేయుచున్నది.

౧౩౨౬. ఆసాం పూర్వాసామహసు స్వసౄణామపరా పూర్వామభ్యేతి పశ్చాత్ ।
తాః ప్రత్నవన్నవ్యసీర్నూనమస్మే రేవదుచ్ఛంతు సుదినా ఉషాసః॥ ౯॥

తా॥ అక్కచెల్లెండ్ర భావముకల పురాతనములగు నుషస్సులలో ప్రతిదినము పూర్వతిథికిఁదఁచిన యుషస్సు ననుసరించి వచ్చుచున్నది. క్రొత్త యుషస్సులుకూడ తప్పక పూర్వపు ఉషస్సులను బోలియే సత్కర్మానుష్ఠానదినములుకలవై మాకు బహుధనము గలుగునట్లు ప్రకాశించుఁగాక.

౧౩౭౭. ప్రబోధయోషః పృణతో మఘోన్యబుధ్యమానాః పణయః ససన్తు ।

రేవదుచ్ఛ మఘవద్భ్యో మఘోని రేవత్స్తోత్రే సూనృతే జారయన్తీ ॥ ౧౦ ॥

దం॥ బహుధనములగల ఉషోదేవీ! హవిస్సుల నొసఁగునట్టి మమ్ము మేలుకొల్పుము (వర్తకులంబోలి) ధనలోభముకల్గి (యాగకాలమున) మేల్కొనని మాశత్రులు పెద్ద నిద్రపోదురుగాక. ధనవంతురాలా! హవిస్సుల నిచ్చిన యజమానులకు ధనసమృద్ధి కలదానవై ప్రకాశింపుము. సన్మార్గవర్తినీ! ప్రాణుల యాయువు పోఁగొట్టు నీవు (తెల్లవారితే ఆయుష్యులో ఒకదినం పోయినదని తా.) స్తుతించువానికి ధనము కలుగునట్లు ప్రకాశింపుము.

౧౩౭౮. అవేయమశ్వైద్యువతిః పురస్తాద్యుఙ్క్తే గవామరుణానామనీకమ్ ।

వినూనముచ్ఛాదసతి ప్రకేతుర్గృహంగృహముప తిష్ఠాతే అగ్నిః ॥ ౧౧ ॥

దం॥ ఈ యుషోదేవత సమస్తవస్తువులందును జేరినదై తూర్పుదిక్కునందు మిగుల వృద్ధినొందుచున్నది. ఈ యుషోదేవత యెఱ్ఱనైన గోవులయొక్క సమూహమును రథమందుఁ బూన్చుచున్నది. తప్పక జీకటిని బోఁగొట్టుచున్నది. చీకటిలో సమస్త వస్తువులను బ్రకాశింపఁజేయుచున్నది. అగ్నిహోత్రము ప్రతిగృహమందును వెలుఁగుచున్నది.

౧౩౭౯. ఉత్తే వయశ్చిద్వసతేరపప్తన్నరశ్చ యే పితుభాజో వ్యుష్టౌ ।

అమా సతే వహసి భూరి వామముషో దేవి దాశుషే మర్త్యాయ ॥ ౧౨ ॥

దం॥ ఓ ఉషోదేవీ! నీయొక్క ఉదయమగుచుండఁగా బక్షులుకూడఁ దమచోట్ల నుండి పైకి నెగురుచున్నవి. ఏ నరులు అన్నముచు గోరుదురో వారుగూడ బయలు దేరుచున్నారు. ఇది యిట్లుండ యజ్ఞశాలయందుండి హవిస్సులిచ్చు మనుష్యునకు ఎక్కువగా ధనమును ఇచ్చుచున్నావు.

౧౩౮౦. అస్తోఢ్వం స్తోమ్యా బ్రహ్మణా మేఽవీవృధధ్వముశతీరుషాసః ।

యుష్మాకం దేవీరవసా సనేమ సహస్రిణం చ శతినం చ వాజమ్ ॥ ౧౩ ॥

౧౫౫౭. మాపృణన్తో దురితమేన ఆరన్మాజారిషుః సూరయః సువ్రతాసః ।
అన్యస్తేషాం పరిధిరస్తు కశ్చిదపృణన్త మభిసంయన్తు శోకాః॥ ౭॥

దం॥ దేవతలం దృప్తిపఱచువారు దుఃఖకరమగు పాపమును బొందరు. దేవతల స్తుతించువారు ముదిమినొందరు. వ్రతములు (కృచ్ఛ్ర-చాంద్రాయణాది) చేయువారు కూడముదిమినొందరు. వీరిముప్పురకంటె నితరుండెవ్వడైనను బాపమును ధరించువాం డగును. దేవతలకు యాగముచేయనట్టివానిని కష్టములు పొందుంగాక.

---

## సూక్తము. ౧౨౬.

మొదటిని కక్షీవంతర్షి ఉచాథయపుత్రుడు రోమశయను నామె. మొదటిని త్రిష్టుభములు తక్కినవి అనుష్టుభములు.

౧౫౫౮. అమన్దాన్స్తోమాన్ప్రభరే మనీషా సిన్ధావధిక్షియతో భావ్యస్య ।
యోమే సహస్రమమిమీతసవా నతూర్తో రాజాశ్రవ ఇచ్ఛమానః॥ ౧॥

దం॥ ఇతరులచే హింసింపంబడనట్టి యేరాజు నాకు వేయి సోమయాగములను కీర్తిని కోరి కలుగజేసెనో అట్టి సింధుదేశమున నివసించునట్టి స్వనయునకు అధిక స్తుతులను ప్రియమనస్సుతో సంపాదించుచున్నాను.

౧౫౫౯. శతంరాజ్ఞో నాధమానస్యనిష్కా-ఞ్ఛత మశ్వాన్ప్రయతాన్త్సద్య ఆదమ్ ।
శతంకక్షీవా అసురస్యగోనాం దివిశ్రవో జరమాతతాన॥ ౨॥

దం॥ యాచింపంబడుచున్న, ధనదాతయయిన స్వనయుండను రాజుయొక్క ఆభరణవిశేషములను అనంతములను వెంటనే కక్షీవంతుండనైన నేను బొందితిని. శుద్ధములై లక్షణవంతములైన యశ్వములను, అనేకములను బొందితిని. యజ్ఞములనేకములు స్వీకరించితిని. ఇట్లు ఆ రాజు ద్యులోకమందు శాశ్వతమయిన కీర్తిని విస్తరింపంజేసెను.

౧౩౯౦. ఉపమాశ్యావాః స్వనయేనదత్తావధూమన్తో దశరథాసో అస్థుః ।

షష్టిః సహస్రమనుగవ్యమాగాత్ సనత్కక్షీవాఀ అభిపిత్వే అహ్నామ్॥ ౩॥

దం॥ స్వనయుఁడను రాజిచ్చిన కపిలవర్ణము (నలుపు) గల గుఱ్ఱాలు పూన్చినట్టి స్త్రీలు కూర్చొనియున్నట్టి పదిరథములు నాకు వచ్చినవి. అఱువదివేల కధికమైన గోసముదాయము వాటిని వెంబడించెను. ఈ కక్షీవంతుఁడు దినములలో దగ్గరదినమందు (అనఁగా మరుసటిదినమందే) తండ్రికి (తనకు దానముగా వచ్చినవస్తువులను) ఇచ్చివేయుచున్నాఁడు.

౧౩౯౧. చత్వారింశద్దశరథస్యశోణాః సహస్రస్యాగ్రే శ్రేణిం నయన్తి ।

మదచ్యుతః కృశనావతో అత్యాన్కక్షీవన్త ఉదమృక్షన్త పజ్రాః॥ ౪॥

దం॥ పదిరథాలుకల్గి, వేయిమంది సేవకులు గలిగిన గోవులసమూహము ముందు భాగమున నలువది యెఱ్ఱగుఱ్ఱములు వరుసగట్టి పోవుచున్నవి. తరువాత కక్షీవంతుని అనుచరులు గడ్డిమొదలగు నాహారము పట్టుకొని మదముగల ఆ గుఱ్ఱములను (ఆయాసము పోవునట్లు) తోముచున్నారు.

౧౩౯౨. పూర్వామనుప్రయతిమాదదే వస్త్రీన్యుక్తాఀ అష్టావరిధాయసో గాః ।

సుబన్ధవో యే విశ్యా ఇవ వ్రా అనస్వన్తః శ్రవఐషన్త పజ్రాః॥ ౫॥

దం॥ అన్యోన్యానురాగముగల బంధువులైయున్న మావంశస్థులు ఏకమత్యము గలవారును, హవిస్సుల నిచ్చువారును, అంగిరసవంశమందుఁ బుట్టినవారును అయి యెవరున్నారో వారు కీర్తిని గోరుదురుగాక! మొదటిదానము ననుసరించి మూఁడుఎనిమిది (అనఁగా బదునొకండని తా.) ధనముతోనిండిన రథములను మీ కొఱకుఁ దీసికొంటిని.

౧౩౯౩. ఆగధితా పరిగధితాయా కశీకేవజఙ్గహే ।

దదాతిమహ్యం యాదురీయాశూనాం భోజ్యాశతా॥ ౬॥

దం॥ ఎవతె సంభోగార్హ్యారాలును, మిక్కిలి ప్రీతితోఁ బరిగ్రహింపఁ బడినదియును, బిడ్డను గన్నదానివలె ఎప్పటికిని బయలవిడనట్టి మిక్కిలి వీర్యపుష్టిగల ఆ యీ రోమశ, అనేక సంభోగముల నాకు నిచ్చుచున్నది.

౧౩౯౮. ఉపోపమే పరామృశమామే దభ్రాణి మన్యథాః ।

సర్వాహమస్మిరోమశాగన్ధారీణా మివావికా॥ ౭॥

దం॥ (మీఁదిఋక్కు భావయవ్యుఁడు భార్యతోఁ బరిహాసముగా సంభోగము నిమిత్తము చెప్పినమాట. ఈ ఋక్కు దాని కామె చెప్పిన జబాబు.) ఓ నాథా! నన్ను సమీపించి చక్కఁగా స్పర్శ చేయుము. నాయవయవములు అల్పములని తలపకుము, ఏమంటే నేను గాంధారదేశమునందుండు గొఱ్ఱెవలె రోమములు కలిగి యున్నాను సంపూర్ణారాలను అగుచున్నాను.

---

అనువాకము. ౧౯

సూక్తము. ౧౨౭.

పురుచ్ఛేదఋషి - అగ్నిదేవత - అత్యష్టిఛందము.

౧౩౯౯. అగ్నింహోతారంమన్యే దాస్వన్తం వసుంసూనుం సహసో జాతవేదసం

విప్రం నజాతవేదసమ్ । యఊర్ధ్వయా స్వధ్వరో దేవోదేవాచ్యాకృపా ।

ఘృతస్యవిభ్రాష్టిమనువష్టి శోచిషా జుహ్వానస్య సర్పిషః॥ ౧॥

దం॥ యజ్ఞమును జక్కఁగా నిర్వహించు నేయగ్నిదేవుఁడు అధికమైనదేవతలను పూజించునట్టి సామర్థ్యముకలవాఁడై యెక్కువగా హోమము చేయఁబడుచు వ్యాపించుచున్న నేతియొక్క ప్రకాశించు నాహుతిని అనుసరించి తానుగూడ జ్వాలతోఁ గోరుచున్నాఁడో అట్టి మిగులదాతయగునట్టి, సర్వజనుల నివాసహేతువయినట్టి, బలమునకుఁ బుత్రుండయినట్టి, మిగులఁబ్రజ్ఞావంతుఁడయినట్టి, మేధావంతుఁడగు బ్రాహ్మణుని బోలి దేవతలం బిలుచుకొనివచ్చు నగ్నిని స్తుతించుచున్నాను.

౧౩౯౬. యజిష్ఠంత్వా యజమానా హువేమ జ్యేష్ఠమఙ్గిరసాం విప్ర మన్మభిర్విప్రేభిః శుక్ర మన్మభిః । పరిజ్మానమివ ద్యాం హోతారం చర్షణీనామ్ । శోచిష్కేశం వృషణం యమిమా విశః ప్రావన్తు జూతయే విశః॥ ౨॥

వ॥ మేధావివై ప్రకాశముకల్గినయోయగ్నీ! అంగిరోవంశస్థులలోపల శ్రేష్ఠుఁడవు. బుద్ధిశాలురగు ఋత్విజులతో మంత్రములతోఁగూడిన శుక్లవర్ణ సర్వత్రసంచరించునట్టి సూర్యునివలె మనుష్యులకొఱకు దేవతలంబిలుచునట్టి, కేశస్థానీయజ్వాలలుగలట్టి, ఇష్టార్థములనొసంగునట్టి, యెక్కువగాఁబూజింపఁబడునట్టి నిన్ను చేరి ఈయజమానులు ఇష్టప్రాప్తికై ప్రీతునిఁజేతురుగాక.

౧౩౯౭. సహి పురూచిదోజసా విరుక్మతా దీద్యానో భవతి ద్రుహన్తరః పరశుర్న ద్రుహన్తరః । వీళుచిద్యస్య సమృతౌ శ్రువద్వనేవ యత్స్థిరమ్ । నిష్షహమాణో యమతే నాయతే ధన్వాసహా నాయతే॥ ౩॥

వ॥ ఏయగ్నియొక్క సంయోగమందు దృఢమైనట్టి, కఠినమైనట్టి, పర్వతము మొదలగు నేవస్తువుకూడ ఉదకమువలె కఱఁగుచున్నదో ఆయగ్నియే మిక్కిలి ప్రకాశించుచు శత్రువులం దెగఁగొట్టుటకుఁ బ్రయోగింపఁబడిన గండ్రగొడ్డలివలె శత్రువులఛేదించువాఁడగుచున్నాఁడు. ఈయగ్ని విలుకాండ్రవలె శత్రువులఁ దిరస్కరించువాఁడై విహరించుచున్నాఁడు. పరువెత్తి పారిపోఁడు.

౧౩౯౮. దృళ్హాచిదస్మా అనుదుర్యథా విదే తేజిష్ఠాభిరరణిభిర్దాష్ట్యవసే ఽగ్నయే దాష్ట్యవసే । ప్రయః పురూణి గాహతే తక్షద్వనేవ శోచిషా । స్థిరాచిదన్నా నిరిణాత్యోజసా నిస్థిరాణి చిదోజసా॥ ౪॥

వ॥ ఈ యగ్నికొఱకు సారవంతములగు హవిస్సులు క్రమముగా పరమార్థవేత్తకొఱకు గొప్పధనములను దాతలెటులనిత్తురో ఆలాగున యజమానులిచ్చుచున్నారు. ఆయగ్ని మిక్కిలి తేజోవంతములగు అరణులచేత (అనఁగా యాగములచేత) రక్షణకొఱకు స్వర్గాదుల నిచ్చుచున్నాఁడు. ఏ యగ్ని అనేకవస్తువులను వృక్ష

సమూహమును బ్రకాశించినట్లు బ్రవేశించుచున్నాడో, జ్వాలలచేత నశింపఁజేయు చున్నాఁడో, యెట్లు స్థిరమయినటువంటి ధాన్యము మొదలగు వస్తువులంగూడఁ బచనము చేయుచున్నాఁడో అట్లే తన తేజస్సుతో స్థిరములగు పాపములంగూడ నిశ్శేషముగా నశింపఁజేయుచున్నాఁడు.

౧౩౯౯. తమస్య పృక్షముపరాసు ధీమహి నక్తంయః సుదర్శతరో దివాతరా

దప్రాయుషే దివాతరాత్ । ఆదస్యాయుర్గ్రభణ వద్వీళుశర్మనసూనవే ।

భక్తమభక్తమ వోవ్యన్తో అజరాఅగ్నయో వ్యన్తో అజరాః॥ ౫॥

వ॥ ఏ యగ్ని రాత్రియందు, పగటికంటెను మిగులఁ జూడదగియున్నాడో, పగటివల్ల ఆయుష్మంతుఁడగు నగ్నికొఱకు హవిస్సును యజ్ఞవేదిక సమీపమందుండు ఘోములయందుంతుము. అందువల్ల నీయగ్నికై హవిస్సులు పుత్రునకు దృఢమయిన నాద్రిగృహము తీసికొనఁదగియున్నట్లు తీసికొనఁదగును. ఈ ఆహవనీయాది మూఁడగ్నులును సేవించువారలందఱు గ్రాహ్యులని యెఱుంగుచు రక్షించుచున్నవి. హవిస్సులతోఁ దృప్తినంది ముదిమిలేనిదై యజమానులంగూడి ముదిమి చెందనీయవు.

౧౪౦౦. సహి శర్ధోనమారుతం తువిష్వణిరప్నస్వతీ షూర్వరాస్విష్టనిరార్త

నాస్విష్టనిః । ఆదద్ధవ్యా న్యాదదిర్యజ్ఞస్య కేతురర్హణా । అధస్మాస్య

హర్షతో హృషీవతో విశ్వేజుష న్తపన్థాం నరః శుభేన పన్థామ్॥ ౬॥

వ॥ సంస్కారకర్మలుగల (త్రవ్వుట, నీరుచల్లుట మొ॥) వేదికలయందు మరుత్తుల బలమువలె అధికధ్వనితోఁ బ్రజ్వలించువాఁడు, పూజనీయుఁడు, సైన్యములందు జయమునిమిత్తము పూజింపఁదగినవాఁడు, అగు నాయగ్నియే, హవిస్సులఁ బుచ్చుకొనుటయే స్వభావముగాఁ గలవాఁడు యజ్ఞమునకుఁ బ్రకాశకుఁడు, పూజనీయుడు అగుచున్నాఁడు. యజమానుల సంతోషపఱచువాఁడు (ఆహుతులతో) సంతసించువాఁడునగు నగ్నియొక్క మార్గమును మనుష్యులందఱు సుఖప్రాప్తికొఱకు మంచిదారిని అనుసరించు విధమున ననుసరించుచున్నారు.

౧౪౦౧. ద్వితా యదీం కీస్తాసో అభిద్యవో నమస్యన్త ఉపవోచన్త భృగవో మథ్నన్తో
దాశా భృగవః । అగ్నిరీశే వసూనాం శుచిర్యో ధర్ణి రేషామ్ । ప్రియాఁ అపిధీర్వని
షీష్ట మేధిర ఆ వనిషీష్ట మేధిరః॥ ౭॥

తా॥ ఐహికాముష్మిక ఫలముల కొఱకు ఈ యగ్నిని స్తుతించుచున్నట్టి, నమస్కరించుచున్నట్టి, భృగువంశస్థులయిన ఋషులు హవిర్దానము సంగువారై అరణియందు మథించుచుఁ బాపములేనివారై సమీపించి; స్తుతించుచున్నారు ప్రజ్వలించునట్టి, హోమద్రవ్యములను ధరించువాఁడునగు నగ్ని యీ కనంబడునట్టి రత్నములను ఇవ్వ సమర్థుఁడగుచున్నాఁడు. యాగమునఁ బ్రధానుఁడగు నగ్ని తనకుఁ బ్రీతి హేతువులయిన, తృప్తిగా నీఁబడిన నేయిమొదలగు హవిస్సులను, బొందుగాక. ప్రజ్ఞావంతుఁడైన యీ యగ్ని (ఇతర దేవతాయాగములందుఁగూడ) హవిస్సులను అందుకొనుచున్నాఁడు.

౧౪౦౨ విశ్వాసాం త్వా విశాం పతిం హవామహే సర్వాసాం సమానం దమ్పతిం
భుజే సత్యగిర్వాహసం భుజే । అతిథిం మానుషాణాం పితుర్న యస్యాసయా ।
అమీ చ విశ్వే అమృతాస ఆ వయో హవ్యా దేవేష్వా వయః॥ ౮॥

తా॥ సమస్తయజమానులకు, సమస్తజనులకుఁ బాలకుఁడును, స్తుతివాక్యములు గ్రహించువాఁడును, మనుష్యుల కతిథివలె పూజనీయుఁడునగు, నగ్నిని సౌఖ్యానుభవము కొఱకుఁ బిలుచుచున్నాము. ఏయగ్నియొక్క సమీపమునకు ఈసమస్తదేవతలును కొడుకులు అన్నాదులకు దండ్రిపాలికివచ్చునట్లు హవిస్సులందుకొనవత్తురో ఋత్విఙ్నిర్లుకుఁ బూజింపఁదగిన యితరదేవతల మధ్యమందు హవిస్సులను ఇతనికి నిచ్చుచున్నారు.

౧౪౦౩. త్వమగ్నే సహసా సహన్తమః శుష్మిన్తమో జాయసే దేవతాతయే రయిర్న
దేవతాతయే । శుష్మిన్తమో హి తే మదో ద్యుమ్నిన్తమ ఉత క్రతుః ।
అధ స్మా తే పరి చరన్త్యజర శ్రుష్టీవానో నాజర॥ ౯॥

దం॥ ఓ యగ్నీ ! నీవుబలముచేత శత్రువుల దిరస్కరించువాఁడవు. మిక్కిలి తేజస్సుగలవాఁడవు. హవిర్భోక్తలగు దేవతలచేత విస్తారమయిన యజ్ఞము కొఱకు ధనమువలెను అరణులవల్లఁ బుట్టుచున్నావు. నీయొక్క సంతోషము ఎక్కువదికదా! మఱియు నీయొక్క కర్మ కీర్తిప్రదమైనది. అందువలన ముదిమిలేనట్టి యోయగ్నీ! బంట్రోతులవలె యజమానులు నిన్ను సేవింతురు.

౧౪౦౪. ప్రవోమహే సహసా సహస్వత ఉషర్బుధే పశుషే నాగ్నయేస్తో

మోబభూత్వగ్నయే । ప్రతియదీం హవిష్మాన్ [illegible] ।

[illegible] రేభోనజరత ఋషూణాం జూర్ణి [illegible] ॥

దం॥ ఓ ఋత్విజులారా! పూజ్యుఁడును బలముతో నితరుల దిరస్కరింప సమర్థుఁడు ప్రాతఃకాలమునఁ బ్రజ్వలించువాఁడును పసువుల నిచ్చువాఁడు నగు అగ్ని కొఱకు మీస్తోత్రము సమర్థమగుఁగాక. అందువల్ల నీ యగ్నిని [illegible] సమస్తములగు వేదికలందుఁ బోవుచున్నాఁడు. యజ్ఞమునకు వచ్చుదేవతలలో శ్రేష్ఠుడగు నగ్నిని స్తుతికుశలుఁడగు హోతయను ఋత్విజుఁడు ఇతరదేవతలకంటె ముందు ధనికుల స్తుతించు స్తుతిపాఠకునివలె స్తుతించుచున్నాఁడు.

౧౪౦౫. సనోనేదిష్ఠం దదృశాన ఆభరాగ్నే దేవేభిః సచనాః సుచేతునా

మహోరాయః సుచే తునా । మహిశవిష్ఠ నస్కృధి సంచక్షే భుజే అస్యై

మహిస్తోతృభ్యో మఘవన్త్సువీర్యం మథీ రుగ్రో న శవసా॥ ౧౧॥

దం॥ ఓ యగ్నీ! ఆ నీవు మాకు సమీపమునఁ గనఁబడుచు నితరదేవతలతో సమానుఁడవయి యున్నావు. మంచిమనసుగల నాపయి మంచిమనసుతో పూజనీయములగు ధనములను దెచ్చి యిమ్ము. బలవంతుఁడవయిన ఓ యగ్నీ! మాకొఱకు శ్రేష్ఠమయిన అన్నమును దర్శనీయమగు ఈ భూమిపై నున్న యజమానుల భోగము నిమిత్తము; స్తుతికర్తల కొఱకును; ధనవంతుఁడా! మంచిపుత్రపౌత్రులుకల ధనమును గలిగించుము. బలముతోఁగూడినవాఁడవై మావిరోధులను క్రూరుఁడగుపురుషుఁడు బలముతో నితరుల నశింపఁజేయునట్లు. నశింపఁజేయుము.

---

## సూ క్త ము. ౧౨౮

ఋషిఛందస్సులు, పూర్వోక్తములు, అగ్ని దేవత.

౧౪౦౬. అయంజాయత మనుషో ధరీమణిహోతాయ జిష్ఠ ఉశిజా మనువ్రత

మగ్నిః స్వమనువ్రతమ్ । విశ్వశ్రుష్టిః సఖియతే రయిరివశ్రవస్యతే ।

అదబ్ధోహోతా నిషదదిళస్పదే పరివీత ఇళస్పదే॥ ౧॥

వం॥ ఇతరదేవతలం బిలుచునట్టి యీ యగ్ని అరణులమధ్యను యధ్వర్యునివలనఁ బుట్టుచున్నాఁడు. ధనము నపేక్షించు యజమానులయొక్క కర్మను అనుసరించియు స్వకీయకర్మను (అనఁగా హవిస్సుల నందుకొనుట) అనుసరించియు ప్రపంచవిషయ కర్మల కాధారమయిన యగ్ని మైత్రింగోరుచున్న యజమానుని యన్నము కొఱకు ధనమువంటి వాఁడగుచున్నాఁడు. మఱియు నీయగ్ని భూమిపై వేదికయందు ఎవని చేతను బాధింపఁబడనివాఁడై హోమనిష్పాదకుఁడై ఋత్విక్కులచేఁ జుట్టబడి యున్నాఁడు.

౧౪౦౭. తంయజ్ఞసాధ మపివాతయా మస్యృత స్యపథానమ సాహవిష్మ

తా దేవతా తాహవిష్మతా । సనఊర్జాముపా భృత్య యాకృపాన జూర్యతి।

యంమాతరి శ్వామనవే పరావతో దేవంభాః పరావతః॥ ౨॥

వం॥ యజ్ఞసాధకుఁడును వేదియందుంచఁబడినవాఁడునగు నగ్నిని యాగపురోడాశాదులుగల యజ్ఞభాగమందు తృప్తిగల్గువఱకు సేవించుచున్నాము. వాయువు పూర్వకాలమందు మనువుకొఱకు దూరముననున్న సూర్యునుండి ఏ యగ్నిని భూమియందుంచెనో ఆ యగ్నిని (ఆవాయువే దూరమునుండి మాయాగశాలయుందుంచునుగాక. ఆ యగ్ని మాసంబంధమగు చరుపురోడాశాదికమును గ్రహించువిషయమై యీసామర్థ్యకల్పనతో నశింపకుండును. (తగినట్టు సమిధలు హవిస్సులు వేయుటవల్లఁ జెడదని తా.)

౧౪౦౮. ఏవేనసద్యః పర్యేతి పార్థివం ముహుర్గీ రేతో వృషభః కనిక్రదద్దధద్రేతః
కనిక్రదత్ । శతంచక్షాణో అక్షభిర్దేవో వనేషు తుర్వణిః ।
సదో దధాన ఉపరేషు సానుష్వగ్నిః పరేషు సానుషు॥ ౩॥

దం॥ మాయాహ్వానము తరువాతనే వేదికాస్థానమందు అభిముఖముగా మాటి మాటికి స్తుతింపఁబడునట్టివాఁడు హవిస్సులు కలవాఁడును (కోరికల) వర్షించువాఁడు ధ్వనించువాఁడు, సామర్థ్యమును ధరించువాఁడు, ప్రకాశించువాఁడు, స్తుతులవిషయమైన జ్వాలలతో నూఱుగెల్ల ప్రకాశించువాఁడు, శత్రువులం జంపువాఁడు ఉన్నతప్రదేశములయందును, యజమానగృహములందును నివాసమును జేయువాఁడు నగు నీయగ్నిగమనముతో గొప్ప హవిస్సుల నిమిత్తము పోవుచున్నాఁడు. (పునరుక్తియాదరార్థము.)

౧౪౦౯. ససుక్రతుః పురోహితో దమేదమేఽగ్నిర్యజ్ఞస్యాధ్వరస్య చేతతి
క్రత్వా యజ్ఞస్య చేతతి । క్రత్వా వేధా ఇషూయతే విశ్వా జాతాని పస్పశే ।
యతో ఘృతశ్రీరతిథిరజాయత వహ్నిర్వేధా అజాయత॥ ౪॥

దం॥ ఆ యగ్ని గొప్ప కర్మగలవాఁడు, పురోహితునివలె యాగనిర్వాహకుఁడునై ప్రతిగృహమందును నాశములేని, లేక హింసారహితమైన యజ్ఞముకొఱకు విరాజిల్లుచున్నాఁడు. ఈ యజమానుఁడుకూడ సత్కర్మతో యాగమును దెలియుచున్నాఁడు. ఈ యగ్ని గొప్పపనులతో అనేక ఫలములిచ్చువాఁడునై అన్నముగోరిన యజమానుని కొఱకు సమస్తములగు హవిస్సులను స్వీకరించుచున్నాఁడు. ఏకారణమువల్ల ఈయగ్ని నేతిని సేవించునట్టి అతిథివలె పూజ్యుఁడయిన వాఁడయ్యెనో ఆకారణమువల్ల యజమానుఁడును హవిస్సులను సంపాదించుకొని సమర్థుఁడయ్యెను.

౧౪౧౦. క్రత్వా యదస్యత విషీషు పృఞ్చతేఽగ్నే రవేణ మరుతాం నభోజ్యేషి
రాయ నభోజ్యా । సహిష్మాదాన మిన్వతి వసూనాంచ మజ్మనా ।
సనస్త్రాసతే దురితాదభిహ్రుతః శంసాదఘాదభిహ్రుతః॥ ౫॥

౦॥ ఏ హేతువుచేత యజమానునియగ్నిజ్వాలల యందు చరుపురోడాశాది హవి
స్సులను తృప్తినిమిత్తమై వాయువు ధాన్యము మొలగువాటిని జేర్చునట్లు జేర్చు
చున్నారో ఆకారణమువల్ల అన్నముకోరినవానికి భోజనవస్తువులనిచ్చునట్లు ఆయజ
మానుడు ధనములబలముతో హవిస్సులనిచ్చుచున్నాడు. ఆయగ్నిహోమముచేయ
ని పాపములనుండి మమ్ము రక్షించుచున్నాడు. దుఃఖకరమగు పాపముచేగల్గు బా
ధదొలగించుచున్నాడు.

౨౧౧. విశ్వోవిహాయా అరతిర్వసుర్దధే హస్తే దక్షిణే తరణిర్న।
శిశ్రథచ్ఛ్రవస్యయాన శిశ్రథత్ । విశ్వస్మా ఇదిషుధ్యతే దేవత్రా
హవ్యమోహిషే విశ్వస్మా ఇత్సుకృతే వారమృణ్వత్యగ్నిర్ద్వారా వ్యృణ్వతి॥౬॥

౦॥ సర్వగుణపూర్ణుడు గొప్పవాడు, తృప్తిలేనివాడు, నగునీయగ్ని కుడిచేతిలోధ
మును పట్టుకొనియున్నాడు. సూర్యునింబోలియిచ్చుచున్నాడు. అన్నముకోరి యజ
మానుని విడువడు. ఓ యగ్నీ! దేవతలలో నీవుసమస్త హవిర్భాగముం గోరిన
వారికి హవిస్సును మోసికొనిపోవుచున్నావు. సర్వయజమానులకును అగ్ని కావలసిన
అన్నములను గలుగ జేయుచున్నాడు. అగ్ని పుణ్యలోకద్వారములను దెరుచు
చున్నాడు.

౨౧౨. సమానుషే వృజనే శంతమోహితో౽గ్నిర్యజ్ఞేషు జేన్యోనవిశ్పతిః।
ప్రియో యజ్ఞేషు విశ్పతిః। సహవ్యా మానుషా ణామిళాకృతా
నిపత్యతే। సనస్త్రాసతే వరుణస్య ధూర్తేర్మహో దేవస్య ధూర్తేః॥

౦॥ ఆ యగ్ని యజమాన సంబంధమయిన పాపము నిమిత్తము యాగముంచి
బాధలందొలగించి సుఖముచేయువాడు. ఈయగ్నిఋత్విజులకుం బాలకుడు. జయ
శీలుడగురాజువలె ఇష్టుడు. వేదిమీదనుంచి యజమానులిచ్చు హవిస్సులను గుఱిం
చుచున్నాడు. ఆ యగ్ని హింసకుడు గొప్పవాడునగు వరుణదేవతయొక్క
బాధనుండి మమ్ము రక్షించుచున్నాడు.

౧౪౧౩. అగ్నింహోతార మీళతే వసుధితిం ప్రియంచే తిష్ఠ మరతింన్యే రిరేహ

వ్యవాహంన్యే రిరే। విశ్వాయుం విశ్వవేద సంహోతారం యజతం కవిమ్।

దేవాసో రణ్వ మంసే వసూయవో గీర్భిరణ్వం వసూయవః॥ ౮॥

దం॥ ధనమునిచ్చువాఁడు కనుకనే సర్వజనులకుఁ బ్రియుఁడును జ్ఞానమిచ్చువాఁడు అధిపతియు హోమమును జరిపించువాఁడు నగు నీ యగ్నిని స్తుతించుచున్నారు. సేవించుచున్నారు హవిస్సులను దేవతలకు మోసికొని పోవువాఁడు ప్రాణులజీవన హేతువు సర్వము నెఱిఁగినవాఁడు, ధ్వనించువాఁడు, మనోహరుఁడునగునగ్నిని ఋత్విక్కులు రక్షణనిమిత్తము ధనముకోరినవారై హవిస్సులనివ్వ దలచినవారై స్తోత్రములతో సేవించిరి.

---

## సూక్తము. ౧౨౯.

(పరుచ్ఛేపఋషి - అత్యష్టిఛందము - ఇంద్రదేవత - ౮ - ౯ అతిశక్వరీఛంద ౧౧అష్టిః - ౬వ దానికి చంద్రదేవత.)

౧౪౧౪. యంత్వంరథ మిన్ద్ర మేధ సాతయే పాకాస న్తమిషి రప్రణయసి

ప్రానవద్యనయసి। సద్య శ్చిత్త మభిష్టయే కరో వశశ్చవాజినమ్।

సాస్మాక మనవద్య తూతుజాన వేధసా మిమాం వాచం న వేధసామ్॥ ౧॥

దం॥ యజ్ఞములకుఁ బోవువాఁడా! యింద్రా! నీవు యాగము లభించుటకై అధిక ప్రజ్ఞకలవాఁడగుటచే పండితుఁడగు నే యజమానునిగూర్చి రథమును దోలుచున్నావో దోషములులేనివాఁడా! యే యజమానుని గొప్పవానింజేయుచున్నావో, ఆతనిని వెంటనే ఫలప్రాప్తికొఱకు సమర్థునిగాఁ జేయుచున్నావు. హవిస్సులుకలవానిం జేయుచున్నావు. కోరుచున్నావు. పాపములేని యింద్రా! కర్మఫలములిచ్చువారిలో త్వరగలనీవు బుద్ధిశాలురమగు మాయొక్క హవిస్సును ఈ స్తుతివాక్కును వలెనే గ్రహింపుము.

౧౪౧౫ సః శ్రుధియః స్మాపృతనాసుకా సుచిద్దక్షాయ్య ఇన్ద్రభిర హూతయే

నృభిరసి । ప్రతూర్తయే నృభిః । యః శూరైః స్వః సనితాయో విప్రై

ర్వాజం తరుతా । తమీశానాస ఇరధన్త వాజినంపృక్షమత్యం నవాజినమ్॥ ౨॥

౫॥ ఓ యింద్రా! ఆ నీవు మాస్తోత్రమువినుము. ఏ నీవు నరులయిన మరుత్తులతోఁ గూడ కొన్నియుద్ధములందు "రక్షింపుము" అని పిలిచినపుడు శత్రుహింసకొఱకు

[illegible]

మము స్తోత్రము చేయుచుఁ గలది, ఆహారముగలది, యగు గుఱ్ఱమును పొందు మన్నారు.

౧౪౧౬. ఏకో హిష్మానృషణం షిష్వ సిత్వచంకం చిద్వ్యాసిసిన్సు శూరమర్త్యం

పరివృణక్షిమర్త్యమ్ । ఇన్ద్రోతతుభ్యం తద్దివేత ద్రుద్రాయ స్వయశసే ।

మిత్రాయవోచం వరుణాయసప్రథః సుమృళీకాయ సప్రథః॥ ౩॥

౬౦॥ ఓ యింద్రుఁడా! నీవు శత్రువులఁ జంపువాఁడవు వర్షించు స్వభావముకల వాఁడవు. శూరుఁడా! యుదకమును మూఁతవేసిన మేఘమును కొట్టి వర్షింపఁజేయు మన్నావు. నీళ్లులేని మేఘమును విడుచుచున్నావు. ఇంద్రా! ఆ కార్యమును వ్యాపిం మనట్లు ప్రజలకు సుఖమును గలిగించు నీకొఱకుఁ జెప్పుచున్నాను. నీ కీర్తి ద్యులోక దేవతకొఱకుఁ బలుకుచున్నాను. దానినే రుద్రునకు, మిత్రునకుఁ జెప్పుచున్నాను. వరుణునకుఁ జెప్పుచున్నాను. సుఖము గలిగించుచు వ్యాపించునట్టి నీకును జెప్పు మన్నాను.

౧౪౧౭. అస్మాకంవ ఇన్ద్ర ముశ్మసీష్టయే సఖాయం విశ్వాయుం ప్రాసహం యుజం

వాజేషు ప్రాసహంయుజమ్ । అస్మాకం బ్రహ్మోతయే వాపృత్సు షుకాసుచిత్ ।

నహిత్వాశత్రుః స్తరతే స్తృణో షియంవిశ్వం శత్రుంస్తృణో షియమ్॥ ౪॥

దం॥ ఋత్విజులారా! మాయాగము నిమిత్తము స్నేహితుఁడైవచ్చువాఁడు శత్రువుల నోర్చువాఁడు సహాయుఁడై యున్నవాఁడు. హవిస్సులనెడు అన్నముల నిమిత్తము యాగవిరోధుల నణఁచువాఁడు, మరుత్తులతోఁ గూడినవాఁడు నగు నింద్రుని ఫలము లఁగోరుచున్నాను. ఓ యింద్రా! మాయొక్క రక్షణకొఱకు సమృద్ధకర్మమును రక్షింపుము. ఏ శత్రువును నీవునివారించుచున్నావో వాఁడు మమ్ము సకలయుద్ధము లందును బాధింపలేదు.

౧౪౧౮. నిషూ న మాతిమతిం కయస్య చిత్తై జిష్ఠాభిరరణి భిర్నోతి భిరు గ్రాభి రుగ్రోతిభిః । నేషిణో యథా పురానేనాః శూరమన్యసే ।
విశ్వాని పూరోర పపర్షి వహ్ని రాసానహ్ని ర్నోఅచ్ఛ॥ ౫॥

దం॥ ఇంద్రా! ఉగ్రుఁడా! భక్తుఁడయిన యజమానుని శత్రువును నీ శత్రువులగు వృత్రాదులనువలె రక్షణసాధనములతో యాగధనములతో తొలఁగింపుము. పూర్వకాలమందేలాగున మావారికి యాగఫలములఁ జేర్చితివో అధికరక్షణలచే మాకు నట్లు యాగఫలమిమ్ము. ఓ శూరుఁడా నీవు పాపము లేనివాఁడవు అని అందఱికిఁ దెలియును. ఇంద్రా! జగన్నిర్వాహకుడవై యజమానునియొక్క సకలపాపములను తొలఁగించుచున్నావు. కనుక మాయాగశాలలో ఇష్టములిచ్చువాఁడవై ప్రీతితోవచ్చి దుఃఖము తొలఁగించి యిష్టములు పూరించుము.

౧౪౧౯. ప్రతద్వోచేయం భవ్యా యేన్దవే హవ్యోనయ ఇష వాన్మన్మరేజతి రక్షో హామన్మరేజతి । స్వయంసో అస్మదానిదో వధైరజేత దుర్మతిమ్ ।
అవస్రవేదఘశంసో వతర మవక్షుద్రమివస్రవేత్॥ ౬॥

దం॥ ఏ సోముఁడు స్తోత్రమును గోరి మాయాహ్వానముతో యాగవిరోధుల హింసించుచున్న యింద్రునివలె వచ్చుచున్నాఁడో దినదినాభివృద్ధినొందు అట్టి సోమునికొఱకు (=చంద్రుఁడు) ఆ స్తుతిఁబఠించుచున్నాను. మమ్ము నిందించునట్టి శత్రువుయొక్క వధోపాయములచే గల్గిన దుర్బుద్ధిని మానుండి ఆ చంద్రుఁడు తొలఁగించుఁగాక. హింసనుదలంచిన దొంగ అతినీచముగాఁ దలక్రిందుగా లాగఁబడుఁగాక. నీరువలె కారిపోవుగాక. (అనఁగా స్వరూపనాశమొందునని తా.)

౧౩౨౦. వనే మతద్ధోత్రయా చితన్త్వా వనే మర యింర యివః సువీర్యం రణ్వం

న స్తం సువీర్యమ్ । దుర్మన్మానం సుమన్తు భిరే మిషా పృచీమహి ।

ఆ సత్యాభిరిన్ద్రం ద్యుమ్నహూతి భిర్య జత్రం ద్యుమ్నహూతిభిః॥ ౭॥

వం॥ ఓ యిందా్రి! మేము ప్రసిద్ధమగు నీరూపమును చెలుపుచుండు స్తుతివాక్కు-తోభజనచేసెదము. ధనవంతుఁడవగునోయింద్రా! మంచిసామర్థ్యమునుగలిగించునట్టి, రమణీయమగునట్టి, మిగులవృద్ధిఁబొందునట్టి, పుత్రపౌత్రాదులతోఁ గూడినట్టి, ధనమునుగోరుచున్నాము. ఓ యింద్రుఁడా! కష్టముగాఁ దెలియఁదగిన నిన్ను మంచిస్తుతులతోహవిస్సులతోఁ సేవించుచున్నాము. యాగమును జరిపించునట్టి యింద్రునియదార్ధములగు హవిస్సుల గ్రహించుటకుఁ బిలుచుపిలుపులతో (ఇంద్ర ఆగచ్ఛ - హరివ ఆగచ్ఛ అనునవి) సేవించుచున్నాము.

౧౩౨౧, ప్రప్రావో అస్మే స్వయశోభి రూతీ పరివర్గ ఇన్ద్రో దుర్మతీనాం దరీమన్దు

ర్మతీనామ్ । స్వయంసారిష యధ్యైయాన ఉపేషే అత్రైః ।

హ తే మసన్న వక్షతిక్షిప్తా జూర్ణిర్న వక్షతి॥ ౮॥

వం॥ ఋత్విజులారా! మాసంబంధమగు స్తోత్రములచేత సంతసించి దుష్టబుద్ధిగల శాత్రవుల యుద్ధమందు మీయొక్క రక్షణవిషయమున ఈ యింద్రుఁడు సమర్థుఁడగుచున్నాఁడు. శత్రునాశకుడగు నింద్రుఁడు పాలించుచుండఁగా మనవిరోధులచేతనే సేన మమ్ము హింసించుటకుఁ బ్రేరేపింపఁబడినదో ఆ సేన తానే చచ్చెను. మా వద్దకు రాలేదు. శత్రువులదరికిని బోదు.

౧౩౨౨. త్వంన ఇన్ద్ర రాయాపరీణ సాయాహి పథా అనేహసా పురో

యాహ్యరక్షసా । సచస్వనః పరాక ఆ సచ స్వాస్తమీక ఆ ।

పాహినో దూరా దారా దభిష్టిభిః సదాపాహ్య భిష్టిభిః॥ ౯॥

దం॥ ఓ యింద్రా! నీవు రాక్షసులులేని, పాపములులేని మా మార్గముతో ముందు రమ్ము. తలఁచినచోటగల్గునట్టి ధనముతోఁగూడినవాడవై రమ్ము. ఓ యింద్రా! దూరముననున్న యాగశాలలో హవిస్సులనందుకొమ్ము. దూరమగు స్వర్గమునుండి వచ్చి రక్షింపుము. సమీపముననున్న భూలోకమునుండి యాగనిర్వాహకాగమనములచేతఁ బాలింపుము.

౧౪౩౩. త్వంన ఇన్ద్ర రాయాతరూషసోగ్రం చిత్త్వామహి మాసక్షద వసేమహే

మిత్రంనాపసే । ఓ జిష్ఠ త్రాతర వితారథం కంచిదమర్త్య ।

అన్యమస్మద్రిరిషేః కంచిదద్రి వోరిరిక్షన్తం చిదద్రివః॥ ౧౦॥

దం॥ ఓ యింద్రా! నీవు మమ్ము ఆపదలనుండి తొలగించునట్టి ధనముతో ఉద్ధరించుము. ఓ యింద్రా! ఎక్కువబలముకల నిన్ను మాస్తుతివల్లఁ గలిగిన మాహాత్మ్యము అధిక రక్షణకొఱకును నీ ప్రీతికొఱకును సూర్యునివలెను ఉత్సాహపఱచుచున్నవి. అధికబలవంతుఁడా! రక్షకుఁడా! మరణము లేనివాఁడా! తృప్తిఁ బొందించువాడా! యింద్రా! నీవు ఏదో యొకరథమును ఎక్కి మాయాగగృహమునకు రమ్ము. శత్రుహింసకుఁడా! మాకంటె నితరుఁడగు నెట్టి శత్రువునైనను బాధింపుము. ఆదరించువాఁడా! కుత్సితుఁడగువానిని బాధింపుము.

౧౪౩౪. పాహిన ఇన్ద్ర సుష్టుతస్రి ధోవ యాతా సదమిద్దుర్మతీనాం దేవః

సన్దుర్మతీనామ్ । హన్తాపాపస్య రక్షసస్త్రాతా విప్రస్య మావతః ।

అధాహిత్వా జనితా జీజనద్వసో రక్షోహణంత్వా జీజనద్వసో॥ ౧౧॥

దం॥ బాగుగా స్తుతింపఁబడునట్టి యింద్రా! నీవు దుర్బుద్ధిగలవారి నెల్లపుడు నధోలోకమునకే కారణముచేత బంపుచున్నావో ఆ కారణముచేత దుఃఖమును దెచ్చిపెట్టు పాపమునుండి మమ్ము రక్షింపుము. ఇంద్రా! స్తుతులతో సంతుష్టిఁబొంది యాగవిఘ్నకారులను అధోలోకమునకుఁ బంపుదువు. పాపమును నివారింతువు. మావంటి యజమానులను రక్షింతువు. కావున అందఱినివాసములకు ఆధారభూతుఁడవయిన యింద్రా! నిన్ను సృష్టికర్తయగు పరమేశ్వరుఁడు పుట్టించెను. ఓ రక్షకుఁడా! యింద్రా! నిన్ను రాక్షసుల సంహరించువానింగాఁ బుట్టించెఁగదా!

## సూ క్త ము, ౧౩౦.

పరుచ్ఛేపఋషి, ఇంద్రదేవత, చివరిది త్రిష్టుభము, తక్కినవి అత్యష్టులు.

౧౪౬౫. ఏన్ద్ర యాహ్యుప నః పరావతో నాయమచ్ఛా విదథానీవ సత్పతి

రస్తంరాజేవ సత్పతిః । హవామహే త్వా వయం ప్రయస్వన్తః సుతే సచా ।

పుత్రాసో న పితరం వాజసాతయే మంహిష్ఠం వాజసాతయే॥ ౧॥

దం॥ ఇంద్రా! సత్పురుషులఁ బాలించు నీయగ్ని యాగగృహమునకు వచ్చునట్లు నక్షత్రములకు రాజును రంజకుఁడునైన చంద్రుఁడు స్వస్థానమునకు వచ్చునట్లు దూరమయిన స్వర్గమునుండి సమీపమునకురమ్ము. హవిస్సులుగల ఋత్విక్కులతోఁ గూడినట్టి మేము నిన్ను సోమరసము నిమిత్తము పుత్రులు తండ్రిని అన్నము కొఱకుఁ బిలుచునట్లుఁ బిలుచుచున్నాము. మఱియు మహాత్ముఁడవగు నిన్ను హవిస్సులందు కొనుటకుం బిలుచుచున్నాము

౧౪౬౬. పిబా సోమమిన్ద్ర సువానమద్రిభిః కోశేన సిక్తమవతం న వంసగస్తా

తృషాణో న వంసగః । మదాయ హర్యతాయ తే తువిష్టమాయ ధాయసే ।

ఆ త్వా యచ్ఛన్తు హరయో న సూర్య మహా విశ్వేవ సూర్యమ్॥

దం॥ ఇంద్రా! స్తుతింపఁదగిన గమనముగల నీవు రాళ్లతోఁ దంచి పిండఁబడినట్టి, దశాపవిత్రముతోఁ శోధించినట్టి, జలముతోఁ గూర్పబడిన తొట్టివలె కొనియాడఁదగినట్టి సోమరసమును, నడచి మిక్కిలి దప్పికొన్న వృషభమువలె నీకు మదము కాంతి కొఱకును మాహాత్మ్యముకొఱకును, ధైర్యముకొఱకును ద్రావుము. పచ్చనిసూర్యాశ్వములు నిన్ను సూర్యుని దెచ్చునట్లు సర్వకాలమునందును యాగశాలకుఁ దోడి తెచ్చుఁగాక

౧౪౬౭. అవిన్దద్దివో నిహితం గుహానిధిం వేర్నగర్భం పరివీతమశ్మన్యనన్తే

అన్తరశ్మని । వ్రజంవజ్రీ గవామివ సిషాసన్నఙ్గిరస్తమః ।

అపావృణోదిష ఇన్ద్రః పరీవృతా ద్వార ఇషః పరీవృతాః॥ ౩॥

దం॥ ఈయింద్రుఁడు ద్యులోకమునుండి తేఁబడి రహస్య స్థలమున నుంచఁబడిన శ్యేనాశ్వరహితమైనట్టి, పక్షియొక్క శిశువువలెను గొప్పరాతియందు అపరిమితమైన పర్వతాదుల దుతీరల తోను పొదలతోను జుట్టికొనఁబడిన సోమమును వజ్రాయుధధారియై గోవులద్వారమును అంగిరశ్శ్రేష్ఠుఁడువలె పొందనిశ్చయించి చేరెను. మేఘములచేనావరింపఁబడిన ఉదకములయొక్క ద్వారములను తెరచెను. సస్యములనంతటను వ్యాపించునట్లు జేసెను.

౧౪౨౪. దాధృహాణో వజ్ర మిన్ద్రో గభస్త్యోః క్షద్మేవతిగ్మ మసనా యసంశ్య దహిహత్యా యసంశ్యత్ । సంవివ్యాన ఓజసా శవోభి రిన్ద్ర మజ్మనా ।
తష్టేవ వృక్షంవనినో నివృశ్చసి పరశ్వేవ నివృశ్చసి॥ ౪॥

దం॥ ఈయింద్రుఁడు బాహువులందు వజ్రాయుధమును ధరించినవాఁడై శత్రువుల మీఁదఁ బ్రయోగించుటకొఱకు ఉదకమును మంత్రములతో తీవ్రపఱచునట్లు వాఁడికై సానపెట్టుచున్నాఁడు. వృత్రాసురుని జంపుటకుమరల సానపెట్టుచున్నాఁడు. ఓ యింద్రుఁడా! సైన్యములతోను, బలముతోను, పరాక్రమముతోను గూడికొన్న వాఁడవై వడ్లంగి అడవివృక్షమును వలెను శత్రువులను నఱకుచున్నావు. గండ్రగొడ్డలితో వృక్షమును నఱికినట్లు శత్రువులనఱకుచున్నావు. (పునరుక్తి అతిశయార్థము)

౧౪౨౫. త్వంవృథా నద్య ఇన్ద్ర స ర్తవేచ్ఛా సముద్రమ సృజో రథా ఇనవాజయతో రథా ఇవ । ఇతఊతీ రయుఞ్జత సమానమర్థ మక్షితమ్ ।
ధేనూరివ మనవే విశ్వ దోహసో జనాయ విశ్వదోహసః॥ ౫॥

దం॥ ఓ యింద్రా! యుద్ధముగోరినవారు రథములను, నడిపించునట్లు నీవు మా యాగమునకు అభిముఖముగా రథములను నడిపించునట్లును; అనాయాసముగ (మేఘముల జీల్చి) సముద్రమున కభిముఖములై పాఱుటకు నదులను బ్రవహింపఁ జేసితివి. సమస్తవస్తువుల నిచ్చు గోవులను మనుచక్రవర్తికిచ్చినట్లు; (క్షీరాది) సమస్త వస్తువుల నిచ్చుగోవులను సామాన్యనరున కిచ్చినట్లును; మమ్ము (రక్షించుటయే) సమానప్రయోజనముగాఁగల యుదకములను బ్రవహించునదులను మాకుఁ గలిగించితివి.

౧౪౩౦. ఇమాంతే వాచం వసూయన్త ఆయవో రథంనధీరః స్వపా అతక్షిషుః

సుమ్నాయత్వా మతక్షిషుః । శుమ్భన్తో జేన్యం యథావాజేషు విప్రవాజిన

అత్యమివ శవసే సాతయేధనా విశ్వాధనాని సాతయే॥

దం॥ ఇంద్రా! ధనమునపేక్షించి హావిస్సులు సమర్పించుచున్న ఋత్విజులు ఈ వాక్కునునీకొఱకు నిర్మించిరి. బుద్ధిమంతుఁడు రథమును నిర్మించినట్లు సుః కొఱకు నిన్ను నిర్మించుచున్నాఁడు. బుద్ధిశాలివగునింద్రా! యుద్ధములందువేగమ నిన్ను గుణగణములచే ప్రోత్సాహపఱచుచు జయశీలుడగు శూరునివలె సంత పెట్టుచున్నారు ధనములయొక్క లాభమునకు గుఱ్ఱమును వలెను గవాదిధన మునకై, బలమునకునైయు నిన్ను స్తుతించుచున్నాము.

౧౪౩౧. భినత్పురో నవతిమిన్ద్ర పూరవే దివోదాసాయమహి దాశుషే నృతో వ

దాశుషే నృతో । అతిథిగ్వాయశంబరంగిరే రుగ్రో అవాభరత్ ।

మహోధనాని దయమాన ఓజసా విశ్వాధనా న్యోజసా॥

దం॥ (దీనరక్షణమున) నాట్యముచేయునట్టి యింద్రా! నీవు హావిస్సు ఇ యజమానునకై తొంబది శత్రుపట్టణములను బ్రద్దలుకొట్టితివి. శత్రులను పొడుచు వజ్రాయుధముతో యజమానుని కొఱకు శత్రువులఁ జంపితివి. దివ సునికొఱకు అధికబలముగల యింద్రుఁడు శంబరాసురుని తన పరాక్రమమ నెక్కవధనములను స్వీయబలముచేత సాధించి పర్వతమునుండి క్రిందికిక్షి వేసెను

౧౪౩౨. ఇన్ద్రఃసమత్సు యజమాన మార్యం ప్రావద్విశ్వేషు శతమూతిరాజి

షుస్వర్మీ ళ్హే ష్వాజిషు । మనవేశా సదవ్రతా న్త్వచంకృష్ణా మరన్ధయ

దక్షన్న విశ్వంతతృషాణ మోషతిన్యర్శ సానమోషతి॥

దం॥ ఈ యింద్రుఁడు యుద్ధములందు యజమానుని రక్షించుచున్నాఁడు. ఇ రక్షణలకు ఈ యింద్రుఁడు సమస్తయుద్ధములలోను యజమానుని రక్షించుచునా స్వర్గసౌ ఖ్యమిచ్చు యుద్ధాలలో రక్షించుచున్నాఁడు. మనుష్యుల కొఱకింద్ర యాగద్వేషులను సంహరించుచున్నాఁడు. కృష్ణుఁడను రాక్షసునియొక్క చ

చర్మమును ఒలిచి చంపెను. దహించెను. హింసచేయు సర్వజంతువులను మిగుల్చ కుండ నశింపఁజేయును.

౧౪౩౩. సూరశ్చక్రం ప్రవృహజ్జాత ఓజసా ప్రపిత్వేవాచ మరుణో ముషాయతీ

శాన ఆ ముషాయతి । ఉశనా యత్పరావతో జగన్నూతయేకవే ।

సుమ్నాని విశ్వామనుషే వతుర్వణి రహావిశ్వే వతుర్వణిః॥ ౯॥

టీ॥ ఈ యింద్రుఁడు సూర్యునియొక్క రథచక్రమును తీసికొని బలముచేత సద్యస్కుఁడై ప్రయోగించెను. తేజోవంతుఁడై సమీపమునకు వచ్చి శత్రువునియొక్క ప్రాణమును హరించినాఁడు. విద్వాంసుఁడవగు నింద్రా! యే నీవు ఉశనసుఁడను ఋషియొక్క రక్షకై దూరమునుండి వచ్చితివి. సమస్తసుఖసాధనములను మాకిచ్చు వాఁడవై మనుష్యులవలె సహాయుఁడవుగమ్ము. అన్నిదినములందును (కోర్కెల) నిచ్చు వాఁడవు కమ్ము.

౧౪౩౪. సనోనవ్యే భిర్వృష కర్మన్నుక్థైః పురాందర్తః పాయుభిః పాహిశగ్మైః ।

దివో దాసే భిరిన్ద్ర స్తవానో వావృధీథా అహోభిరివద్యౌః॥ ౧౦॥

టీ॥ వర్షించుకర్మగలవాఁడవై శత్రుపురముల ముక్కలు సేయునోయింద్రా! ప్రసిద్ధుఁడవైననీవు నూతనములైన మాస్తోత్రములతో సంతుష్టుఁడవై రక్షణరూపములయిన కర్మఫలములచేత రక్షింపుము. ఇంద్రా! దివోదాసవంశస్థులచేత స్తుతింపఁబడుచు పగళ్లచేత సూర్యునివలెను వృద్ధినొందుము.

---

## సూక్తము ౧౩౧.

పరుచ్ఛేదఋషి - అత్యష్టిఛంద - ఇంద్రదేవత

౧౪౩౫. ఇన్ద్రాయ హిద్యౌరసురో అనమ్న తేన్ద్రాయ మహీపృథివీ వరీమ భిర్ద్యుమ్న

సాతా వరీమభిః । ఇన్ద్రంవిశ్వే సజోషసోదేవాసోదధిరే పురః ।

ఇన్ద్రాయవిశ్వా సవనానిమానుషా రాతాని సన్తుమానుషా॥ ౧॥

దం॥ ఇతరులను నిరసించు స్వభావముకల దేవతలంతయు ఇంద్రునకు వశులై యున్నారు. భూమికూడ స్తుతులతో నింద్రునికే లొంగియున్నది. కీర్తికొఱకు హవిస్సులతోఁగూడిన యజమానులు లొంగియున్నారు. దేవతలంతరు ఐకమత్యముతో నింద్రునే తమముందు నుంచుకొన్నారు. మనుష్యులుచేయు ప్రాతస్సవనాదియాగములుమూఁడును ఇంద్రునికొఱకే. ఋత్విజులుచేయు పురోడాశాదిహవిస్సు లింద్రుని కొఱకే.

౧౪౩౬. విశ్వేషుహిత్వా సవనేషు తుఞ్జతే సమానమేకం వృషమణ్యవః పృథక్స్వః

సనిష్యవః పృథక్ । తంత్వా నావం నపర్షణిం శూషస్య ధురిధీమహి ।

ఇన్ద్రంనయజ్ఞైశ్చితయన్త ఆయవః స్తోమేభిరిన్ద్ర మాయవః॥ ౨॥

దం॥ ఓ యింద్రుఁడా! సర్వసమానుఁడవగు నీకు ఒక్కనికే సకలసోమయాగములందును కోర్కెలనపేక్షించు యజమానులు ఆలోచించి స్వర్గమును పొందఁగోరి ప్రత్యేకముగా హవిస్సుల నిచ్చుచున్నారు. అట్టి నిన్ను దరిఁజేర్చునోడను గోరునట్లు సేనాగ్రమందుండఁ గోరుచు; యజమానులమగు మేము యజ్ఞములతో నీశ్వరుని వలెను భావించుచు; ఇంద్రుఁడవయిన నిన్ను స్తోత్రములతో ధ్యానించుచున్నాము.

౧౪౩౭. విత్వాతతస్రే మిథునా అవస్యవో వ్రజస్య సాతాగవ్యస్య నిఃసృజః

సక్షన్త ఇన్ద్రనిఃసృజః। యద్గవ్యన్తాద్వాజనా స్వర్యన్తా సమూహసి ।

ఆవిష్కరిక్రద్వృషణంసచాభువంవజ్రమిన్ద్ర సచాభువమ్॥ ౩॥

దం॥ ఇంద్రుఁడా! నిన్నుద్దేశించి భార్యలతోఁగూడి యజమానులు గోసమూహము నిమిత్తమై నీతృప్తినిగోరి హవిస్సుల నివ్వఁదలచి నిన్ను సేవించువారై పాపమును బోగొట్టుకొనుటకు యాగములు చేయుచున్నారు. నీవు ఎందువల్ల గోవుల నపేక్షించునట్టి, స్వర్గము నపేక్షించునట్టి యజమానదంపతులను స్వర్గమునుచేర్చుచున్నావో (అందువల్లనని) ఇంద్రా! వర్షించు స్వభావముకలదై విడిచియుండనట్టి సామర్థ్యముకల వజ్రాయుధమును ప్రకటించుచున్నావు.

దం॥ ఓ యింద్రుఁడా! నీతోఁగూడిన మేము అతి ప్రబలుఁడవగు నీచే రక్షింపఁబడినవారమయి సేనలతోఁ గూడిన శత్రువులను దిరస్కరింపఁగలము. మమ్ముఁ జంప వచ్చువారిని మేమే జంపఁగలము. మొకటి ధనరూపమైన యీ యజ్ఞమందు మిగుల దగ్గఱగానున్న యీ దినమున సోమాభిషవముచేసిన యజమానునికొఱకు శీఘ్రము మేలుపలుకుము. ఇంద్రా! యజమానులమగు మేము యుద్ధమందు శత్రులంజంపునట్టి నీకు హవిస్సులిచ్చుచు శత్రుజయమందు జయకర్తవగు నిన్ను స్తుతించెదము.

౧౮౮3. స్వర్జేషే భర ఆప్రస్య వక్మన్యుషర్బుధః స్వస్మిన్నఞ్జసి క్రాణస్య

స్వస్మిన్నఞ్జసి । అహన్నిన్ద్రో యథావిదే శీర్ష్ణా శీర్ష్ణో పవాచ్యః ।

అస్మత్రా తే సధ్ర్యక్సన్తు రాతయో భద్రా భద్రస్య రాతయః॥ ౨॥

దం॥ ఈ యింద్రుఁడు స్వర్గమునిచ్చు యుద్ధమందు శత్రువులఁ జంపఁదలఁచి వీర మార్గమందు కపటములేక సంపాదించిన తన సుఖము నిమిత్తమై యింద్రప్రీతిఁగలిగించునట్టి, తెల్లవారువఱకు మేల్కొనునట్టి యజమానునియొక్క శత్రువులను హింసించుచున్నాఁడు. కనుక యింద్రుఁడు ఎట్లు సర్వముం దెలిసిన యజమానునిచే శిరసానమస్కరింపఁదగి యున్నవాఁడో అంజలిచేతను అలాగున నమస్కరింపఁదగియే యున్నాడు. ఇంద్రా! నీ యొక్క ధనములు మాయందే కూడనుండుఁగాక. స్తుత నీయుఁడవయిన నీ యొక్కదానములు స్థిరములైనవిగా నుండుగాక.

౧౮౮౮. తత్తుప్రయః ప్రత్నథా తే శుశుక్వనం యస్మిన్యజ్ఞేవార మకృణ్వతక్షయ

మృతస్య వారసిక్షయమ్ । వితద్వోచే రధద్యుతాంతః పశ్యన్తి రశ్మిభిః ।

సఘావిదే అన్విన్ద్రో గవేషణో బన్ధుక్షిద్భ్యో గవేషణః॥ 3॥

దం॥ ఇంద్రుఁడా! యాగమందు ఏ హవిస్సు ఇయ్యవలసినపుడు కోరఁదగిన వేది స్థానమును ఋత్విజులు చేయుచున్నారో అప్రసిద్ధమగు మిగుల ప్రకాశించు హవిస్సు నీకిదిగో! యజ్ఞఫలమయిన స్వర్గమున నున్నారు. అందుచేత ద్యావాభూముల మధ్యమందున్న అంతరిక్షమందు సూర్యకిరణములచేత నంటఱు చూచుచున్నారు. ఆపనిని ప్రకటింపుము. (వర్షించుపనియని తా.) ఆ యింద్రుఁడే ఉదకమును వెదకువాఁడై

బంధుభావముగల యజమానులకు గోవుల నిచ్చువాఁడు. ఈలాగు వర్షమును వెదకి తెచ్చుచున్నాఁడు.

౧౪౪౫. సూనృతాతే పూర్వథాచప్రవాచ్యం యదఙ్గిరోభ్యో వృణోరపవ్రజ
మిన్ద్ర శిక్షన్నపవ్రజమ్ । ఐభ్యః సమాన్యాది శాస్మభ్యంజేషి యోత్సుచ ।
సున్వద్భ్యోరన్ధయాకం చిదవ్రతం హృణాయన్తం చిదవ్రతమ్॥ ౪॥

దం॥ ఎందువలన నీవు అంగిరోగోత్రజుల కొఱకు మేఘములను భేదించితివో; యింద్రా! యాగముచేయనివారివల్ల నపహరించి గోసంఘమును యంగిరోవంశస్థుల కిచ్చుటకుఁ దెరచితివో; యీ ఋషులకై సమానముగా నెట్లిచ్చుచున్నావో ఆలాగున జయింపుము. యుద్ధముచేయుము. నీవు సోమాభిషవము చేసిన మాకొఱకు సమస్తయాగవిరోధులను సంహరింపుము. మాయందుఁ గుత్సితబుద్ధికల శత్రువును సంహరింపుము నీకార్యములీప్రకారముగా మునుపటివలెనే శీఘ్రము స్తుతింపఁదగి యున్నవి.

౧౪౪౬. సంయజ్జనాన్క్రతుభిః శూరఈక్షయద్ధనే హితే తరుషన్త శ్రవస్యవః
ప్రయక్షన్త శ్రవస్యవః । తస్మా ఆయుః ప్రజావది ద్బాధే అర్చన్త్యోజసా ।
ఇన్ద్రే ఓక్యం దిధిషన్త ధీతయో దేవాఁ అచ్ఛానధీతయః॥ ౫॥

దం॥ ఏ యింద్రుఁడు పరాక్రమశాలియై దనకార్యములచేత సర్వజనులను సర్వము నెఱుంగునట్లు చేయుచున్నాఁడు. అన్నముకోరిన యజమానుల ఇష్టమయిన ధనముకొఱకు శత్రువుల హింసించుచున్నాడు. ఆకారణముచేత హవిస్సులింద్రునకీఁదలంచినవారై గొప్పయజ్ఞము లాచరించుచున్నారు ఆ యింద్రుని కొఱకే హవిస్సంతానముతోఁ గూడినదగుచున్నది. యజమానులు తమ బలముతోఁగూడి శత్రువుల బాధించుటకుఁ బూజించుచున్నారు. కర్మలుచేయు యజమానులు ఇంద్రసమీపమందు నివాసస్థానముగా స్వర్గము సాధించు కర్మలు చేయుచు దేవతల నభిముఖముగాఁ జేసికొనుచున్నారు.

౧౫౪౭. యువంతమిన్ద్రాపర్వతాపురో యుధాయోనః పృతన్యా దపతంతం

మిద్ధతం వజ్రేణ తంతమిద్ధతమ్ । దూరే చత్తాయ చ్ఛన్త్సద్గహనం

యదినక్షత్ । అస్మాకం శత్రూన్పరి శూరవిశ్వతో దర్మాదర్షీష్టవిశ్వతః॥ ౬॥

దం॥ ఇంద్రమేఘాభిమానదేవతలారా! మీరిద్దఱు యుద్ధమందు ముందునిల్చిమమ్ము నే శత్రువు చంపుటకు సేనకోరుచున్నాఁడో వానిని జంపుడు. శత్రువుల నందఱిని వజ్రములతోఁ జావగొట్టుఁడు. ఏ వజ్రము దూరమందగుపడక చంపనూహించు నతికఠినహృదయుఁడగు శత్రువుంగూడఁ జంపుచున్నదో, శూరుఁడా! మావిరోధులను ఎల్లరను అంతటను అన్నియుపాయములతోను శత్రుభేదియగు నీవజ్రము చీల్చుచున్నది.

---

## సూక్తము. ౧౩౩.

పరుచ్ఛేపర్షి - ఇంద్రదేవత ౧ త్రిష్టుభము - ౨-౩-౪ అనుష్టుభ ౫ గాయత్రి ౬ ధృతి
చివరిది అత్యష్టిఛందము.

౧౫౪౮. ఉభేపునా మిరోదసీ ఋతేన ద్రుహోదహామి సంమహీ రనిన్ద్రాః ।

అభివ్లగ్య యత్రహతా అమిత్రా వైలస్థానం పరితృఊహ్లా అశేరన్॥ ౧॥

దం ఓ యింద్రుఁడా! యజ్ఞముచేత ద్యావాభూముల రెంటిని పవిత్రముచేయుచున్నాను. ఇంద్రునకాశ్రయములు కాని భూములు, ద్రోహస్థానములగు భూములను గాల్చుచున్నాను. ఏ భూములయందు శత్రువులు అంతటనుజేరి మాచేత వెంటఁబెట్టబడిరో వారందఱు హింసింపబడి శ్మశానమునఁ బరుండిరో. (ఆ భూములని పూర్వాన్వయం)

౧౫౪౯. అభివ్లగ్యా చిదద్రివః శీర్షాయాతుమతీనామ్ ।

ఛిన్ధివటూరిణా పదామహా వటూరిణాపదా॥ ౨॥

। శత్రువుల నశింపఁజేయు నింద్రా! నీవు హింసకములగు శత్రుసేనల
పుల నంతటను వ్యాపించిన సర్వవ్యాపకమగు నైరావతపాదముచేతను అంతటను
ప్తపించిన నీ పాదముచేతను చిదుకఁద్రొక్కుము.

౨౦. అవాసాం మఘవఞ్జహి శర్ధో యాతుమతీనామ్ ।

వైలస్థానకే అర్మకే మహావైలస్థే అర్మకే॥ ౩॥

॥ ఓ యింద్రుఁడా! యీ సేనలయొక్క బలమును చూర్ణముచేయుము అట్లుచేసి
ఁగులచేనసవ్యాపమగు శ్మశానస్థానమందునుంచుము. సర్వసాధారణమగు కుత్సిత
గు శ్మశానమందుఁద్రోయుము.

౨౧.యాసాంతిస్రః పఞ్చాశతోభిన్లఙ్గై రపావపః ।

తత్సుతే మనాయతి తకత్సుతే మనాయతి॥ ౪॥

॥ ఓయిందుృఁడా! పూర్వమంత్రిముందుఁజెప్పిన సేనలయొక్క త్రిగణితము
స ఏఁబదులను (౧౫౦ అనితా.) పరుగెత్తి పట్టుకొని నశింపఁజేసితివి. ఇంద్రా!
హావధకర్మము మిక్కిలి సంతోషము గలిగించును. ఆనీపని స్వల్పముగనెంచఁ
పను.

౨౨. పిశఙ్గ భృష్టిమం భృణం పిశాచి మింద్రసమ్మృణ ।

సర్వం రక్షోనిబర్హయ॥ ౫॥

॥ ఓ యిందుృడా! యెఱ్ఱనిరంగుగలిగిన భయంకరమైన పిశాచమును జంపుము.
మస్త రాక్షసులను జంపుము.

౨౩. అవర్మహా ఇన్ద్రదాదృహి శ్రుధీనః శుశోచహిద్యౌః క్షానభీషా అద్రివో

ఘృణాం నభీషా అద్రివః । శుష్మిన్తమోహి శుష్మిభిర్వ ధైరుగ్రేభిరీయసే ।

అపూరుషఘ్నో అప్రతీత శూరసత్వభిస్త్రి సప్తైః శూరసత్వభిః॥ ౬॥

దం॥ శత్రునాశకుండవగు ఓ యింద్రా! గొప్ప మేఘమును దలకింపంగం జీల్చుము. మావాక్కు విసుము. మేఘములుగల యింద్రా! వర్షము లేకుండుటచేత భూమి వలెను త్వష్టరూపముగా నున్న యగ్ని భయంచేత ద్యావాభూములవలెను, ద్యులోకమెందువల్లను ఏడ్చుచున్నది? ఇంద్రా! నీవు బలముచేత మిగుల బలవంతుండవు గదా! అందువల్ల మిగుల క్రూరములగు ఆయుధములు కల్గి శూరుండవై శత్రువులకు లొంగక యజమానులను బాధింపక నీవు ఇరువదొక్క భటులతోంగూడి శత్రుల మీందికిం బోవుచున్నావు. (యజ్ఞములు లేకుంటే ద్యులోక మేడ్చును.)

౧౮౫౬. వనోతిహి సున్వన్క్షయం పరీణసః సున్వానో హిష్మాయ జత్యవద్విషో

దేవానామ వద్విషః। సున్వాన ఇత్సిషా సతిసహస్రా వాజ్యవృతః।

సున్వానాయేన్ద్రో దదాత్యా భువంరయిం దదాత్యా భువమ్॥ ౭॥

దం॥ ఇంద్రుండా! సోమాభిషవము చేసిన యజమానుండు గృహమును బొందుచున్నాడుగదా! సోమయాగము చేసినవాండే అంతటను సన్నద్ధులగు శత్రువులను హింసించుచున్నాండు. దేవతలయొక్క శత్రువులంగూడ జయించును. సోమయాగముచేయువాండే యన్నము కలవాండై అపరిమితధనములను బొందనిచ్చుయించుచున్నాండు. సోమయాగము చేయువానికై యీ యింద్రుండు జగత్ప్రసిద్ధమైన అతిసమర్ధమైన ధనమును ఇచ్చుచున్నాండు.

---

## అనువాకము. ౨౦.

## సూక్తము. ౧౩౪.

పరుచ్ఛేదఋషి, అత్యష్టిఛందము, వాయుదేవతే.

౧౮౫౭. ఆత్వా జువోరారహాణా అభిప్రయోవాయో వహన్త్విహ పూర్వపీతయే

సోమస్య పూర్వపీతయే। ఊర్ధ్వాతే అనుసూనృతా మన స్తిష్ఠతు జానతీ

నియుత్వతారథే నాయాహి దావనేవాయో మఖస్యదావనే॥

దం॥ ఓ వాయువా! మిక్కిలి త్వరగల్గి సమర్థములైన గుఱ్ఱాలు ఈయాగమునందు అందఱికంటెముందు సోమపానము చేయుటకు నిన్ను మోసితెచ్చునుగాక. వాయువా! నీమనసును గుఱించి సత్యవాక్కు ఉన్నతమైన గుణముతెఱింగినదై యుండుగాక. ఓ వాయువా! యజ్ఞసంబంధమైన హవిస్సు గ్రహించుటకు మా యభిమతము లిచ్చుటకును వాహనములచే బూన్పఁబడిన రథముతో రమ్ము.

౧౪౫౮. మన్దన్తు త్వా మన్దినో వాయవిన్దవో స్మత్క్రాణాసః సుకృతా అభిద్యవో
గోభిః క్రాణా అభిద్యవః । యద్ధ క్రాణా ఇరధ్యై దక్షం సచన్త ఊతయః ।
సధ్రీచీనా నియుతో దావనే ధియ ఉప బ్రువత ఈం ధియః॥ ౨॥

దం॥ ఓ వాయూ! మేముసిద్ధము చేసినట్టి, మదమును గలిగించునట్టి, (సంతోషము కలిగించునట్టి, దశాపవిత్రముతో శోధింపఁబడినట్టి, మిగులఁ బ్రకాశించునట్టి, నీకభిముఖములైనట్టి సోమములు నిన్ను మదింపఁజేయుగాక. ఇది ప్రసిద్ధము. వాయువా! మాయాగమునకు రాఁగోరు నిన్ను సేవించుచుఁ పనినెఱవేర్చునట్టి సంతోషము గలట్టి, కలిసి నడుచునట్టి, నియుత్తులను నశ్వములు హవిస్సులందుకొనుటకు కర్మలను గూర్చి యాగస్థలము చేరుచున్నవి. కనుకనే హవిస్సులు ధరించిన ఋత్విజులు (నీదగ్గఱఁజేరి) తమ యభిప్రాయమును జెప్పుచున్నారు.

౧౪౫౯. వాయుర్యుఙ్క్తే రోహితా వాయురరుణా వాయూ రథే అజిరా ధురి వోళ్హవే
వహిష్ఠా ధురి వోళ్హవే । ప్ర బోధయా పురంధిం జార ఆ ససతీమివ ।
ప్ర చక్షయ రోదసీ వాసయోషసః శ్రవసే వాసయోషసః॥ ౩॥

దం॥ ఈ వాయువు ఎఱ్ఱని గుఱ్ఱములను కాడియందు (పూఁజు అని కూడ వాఁడుదురు) కట్టుచున్నాఁడు. లేక పూన్చుచున్నాఁడు. వాయువు చిత్రవర్ణముల గుఱ్ఱములను రథమందు మోయుటకు కట్టుచున్నాఁడు. ఓ వాయూ! జారుఁడు | పరస్త్రీని మేల్కొల్పునట్లు యజమానుని మేల్కొల్పుము. ద్యావాభూములను బ్రకాశింపఁజేయుము. ఉషస్సులను నిలుపుము. హవిస్సులు స్వీకరింపఁగలందుకు ఉషస్సులను నిలుపుము.

౧౪౫౮. తుభ్యముషాసః శుచయః పరావతి భద్రావస్త్రా తన్వతే దంసురశ్మి
షుచిత్రానవ్యే షురశ్మిషు । తుభ్యం ధేనుః సబర్దుఘా విశ్వావసూని దోహతే ।
అజనయో మరుతో వక్షణాభ్యో దివ ఆ వక్షణాభ్యః॥ ౪॥

దం॥ ఓ వాయువా! ప్రకాశించు నుషస్సులు దూరముననున్న అంతరిక్షమందు ఆవరించిన కిరణములచేత మంగళకరములయిన వస్త్రములను నీకొఱకు విస్తరింపఁ జేయుచున్నవి. స్తుతింపఁబడుచున్న కిరణములచేత నానావర్ణవస్త్రములను పరుచుచున్నవి. వాయూ! గోవు నీకొఱకుఁ బాలిచ్చుచున్నది. సమస్తములయిన నేయి మొదలయిన వస్తువులను ఇచ్చుచున్నది! వాయువా! అంతరిక్షమునుండి వర్షముకొఱకు వాయువులను ప్రవహించుటకు నదులను గలిగించుచున్నావు.

౧౪౫౯. తుభ్యం శుక్రాసః శుచయస్తురణ్యవో మదేషూగ్రా ఇషణన్త భుర్వణ్య
పామిషన్త భుర్వణి । త్వాం త్సారీదసమానో భగమీట్టే తక్వవీయే ।
త్వం విశ్వస్మాద్భువనాత్పాసి ధర్మణాసుర్యాత్పాసి ధర్మణా॥ ౫॥

దం॥ ఓ వాయూ! నీ కొఱకుఁ ప్రకాశించుచున్నట్టి పవిత్రులగు యజమానులు త్వరగలవారై నీ మదముకొఱకుఁ దీవ్రములయిన సోమములను యాగమందు గోరుచున్నారు. ఉదకములయొక్క వర్షమునిమిత్తము మేఘమును గోరుచున్నారు. నీవు సమస్తభూతములనుండి హవిస్సులను గ్రహించుటచే రక్షించుచున్నావు. మా పోషణముగల్గి రాక్షసబాధనుండి రక్షించుచున్నావు. భయపడుచు వ్రతములచే క్షీణించినట్టి యజమానుఁడు సేవింపదగు నిన్ను యాగవిరోధులఁ బాఱఁదోలుటకు స్తుతించుచున్నాఁడు.

౧౪౬౦. త్వం నో వాయవేషామపూర్వ్యః సోమానాం ప్రథమః పీతిమర్హసి
సుతానాం పీతిమర్హసి । ఉతో విహుత్మతీనాం విశాం వవర్జుషీణామ్ ।
విశ్వా ఇత్తే ధేనవో దుహ్ర ఆశిరం ఘృతం దుహ్రత ఆశిరమ్॥ ౬॥

దం॥ ఓ వాయువా! నీవు మొదటసోమరసము త్రాగుటకుఁ దగువాఁడవు కనుకనే యందఱికంటె ముందు సోమరసములయొక్క పానముచు బొందుచున్నావు. అభిష వించిన సోమముల పానమున కర్హుఁడవు. మఱియు విశేషాహ్వానములుగలట్టి, పాప ముపోఁగొట్టుచున్నట్టి, ఋత్విగ్యజమానుల సంబంధమైన సమస్తగోవులు గూడ నీ కొఱకు క్షీరమును పిదుకుచున్నవి. ఉపస్తరణయోగ్యమగు నేతిని యిచ్చుచు న్నవి. (ఏ హవిస్సునకైన క్రిందను వేసిన నేయి ఉపస్తరణ మనఁబడును.)

—:-o-:—

## సూక్తము. ౧౩౫.

పరుచ్ఛేపఋషి - వాయుదేవత - ఇంద్రదేవత ౪-౮ అష్టిఛంద, తక్కినవి అత్యష్టిఛందము

౧౮౬౧. స్తీర్ణం బర్హిరుపనో యాహి వీతయే సహస్రేణ నియుతా నియుత్వతే

శతినీభిర్నియుత్వతే। తుభ్యం హి పూర్వపీతయే దేవా దేవాయ యేమిరే।

ప్ర తే సుతాసో మధుమన్తో అస్థిరన్మదాయ క్రత్వే అస్థిరన్॥ ౧॥

దం॥ ఓ వాయువా! మేము పఱచినదర్భను హవిర్భక్షణకొఱకు సహస్రసంఖ్యాక మగు శతసంఖ్యలగు అశ్వములతోఁ గూడి రమ్ము. ప్రకాశించునట్టి నీకొఱకు ఇతర దేవతలకంటె ముందుసోమము త్రావుటకు ఋత్విజులు (ఆహవనీయాగ్నిదగ్గరకు సోమ మును)దెచ్చిరికదా! యీపిండిన మాధుర్యముగల సోమరసములు నీమదము కొఱకు నున్నవి. కర్మబుద్ధికొఱకు ఋత్విజులు ధరించిన సోమములను ద్రావుము.

౧౮౬౨. తుభ్యాయం సోమః పరిపూతో అద్రిభిః స్పార్హా వసానః పరి కోశమర్షతి

శుక్రా వసానో అర్షతి। తవాయం భాగ ఆయుషు సోమో దేవేషు హూయతే।

వహ వాయో నియుతో యాహ్యస్మయుర్జుషాణో యాహ్యస్మయుః॥ ౨॥

దం॥ ఓ వాయువా! పవిత్రముతో సంస్కరించినది, కోరదగినది, నిర్మల కాంతు లను ధరించుచున్నదియగు ఈ సోమము నీ కడుపులోనికిఁ దగియున్నది. మనుష్యు లందుఁ బొందఁదగిన సోమము నీకు దేవతలమధ్యను ఇవ్వఁబడుచున్నది. ఓవాయువా!

ఆ సోమమునుగూర్చి మమ్ముఁగోరిన నీవు నియుత్తులను గుఱ్ఱములను బూన్చుము. స్వర్గమునకుఁ బొమ్ము మాతోఁగూడి తృప్తిపొంది వెళ్లుము.

౧౪౬౩ ఆ నో నియుద్భిః శతినీ భిరధ్వరం సహస్రిణీ భిరుపయాహి వీతయే

వాయోహవ్యాని వీతయే। తవాయం భాగ ఋత్వియః సరశ్మిః సూర్యేసచా।

అధ్వర్యు భిర్భరమాణా అయంసతవాయో శుక్రా అయంసత॥ ౩॥

దం॥ ఓ వాయూ! యీ నీ భాగమయిన సోమము ఇవ్వఁదగిన సమయముకలద య్యెను. సూర్యోదయమందు సమానకాంతి కలదగుచున్నది. మఱియు ఆ సోమము అధ్వర్యులచేతఁ బట్టుకొనఁబడినదై శుద్ధముగనున్నది. మిగులఁ బ్రకాశించునట్టివై యున్నవి. ఓ వాయూ! నీవు మాయొక్క యాగమునుగూర్చి నూర్లకొలఁదియగు నట్టి, వేలకొలఁది యగునట్టి అశ్వములతో నీ కోర్కె పూర్తియగుటకు హావిస్సు లను భక్షించుటకు శీఘ్రముగారమ్ము.

౧౪౬౪. ఆవాంరథోని యుత్వా న్వక్షదవసే భిప్రయాంసి సుధితాని వీతయే

వాయోహవ్యాని వీతయే। పిబతం మధ్వో అన్ధసః పూర్వపేయం హివాం

హితమ్। వాయ వాచన్ద్రేణ రాధసా గత మిన్ద్రశ్చ రాధసా గతమ్॥ ౪॥

దం॥ ఓ వాయువా! యింద్రుని నిన్ను నియుత్తులను గుఱ్ఱాలంబూన్చిన రథము రక్షణకొఱకుఁ జక్కగ గ్రహింపఁబడిన సోమాదులను భక్షించుటకు చరుపురోడా శము మొదలగు వాటిని భక్షించుటకు పిలుచుకొనివచ్చుఁగాక. మధురమగు సోమ మును పానముసేయుఁడు ఎందుకంటే, అందఱి దేవతలకంటె ముందుఁ ద్రావుటకు వాయువా! యింద్రా! మీ కిష్టముగనుక మనోహరమయిన గవాదిధనములతో రండు.

౧౪౬౫. ఆ వాంధియో వవృత్యు రధ్వరాం ఉపే మమిన్దుం మర్మృజన్త వాజిన

మాశుమత్యం నవాజినమ్। తేషాంపిబత మస్మయూ ఆ నో గన్తమి హోత్యా।

ఇన్ద్రవాయూ సుతానా మద్రి భిర్యువం మదాయ వాజదా యువమ్॥ ౫॥

దం॥ ఇంద్రవాయువులారా! మీకుస్తోత్రాదులను మాయజ్ఞములనుద్దేశించి ప్రవర్తింపఁజేయుచున్నారు. మీకొఱకు వేగముగలట్టి యీసోమరసమును శీఘ్రగమనముఁగల అశ్వమునువలె దశాపవిత్రముచేత శోధించుచున్నారు. ఇంద్రవాయువులారా! ఆ యధ్వర్యులు కూర్చిన సోమములను పానముచేయుఁడు. ఇప్పుడు మాయజ్ఞముఁ గూర్చి రక్షణలతో రండు. మాయజ్ఞముఁ గోరుచున్న మీరు పాషాణములచేత దంచిపిండిన సోమములను మదముకొఱకు; మీరు అన్నము నిచ్చువారు కనుక; త్రావుఁడు.

౧౪౬౬. ఇమేవాం సోమా అప్స్వా సుతా ఇహాధ్వర్యుభిర్భరమాణా అయంసత
వాయో శుక్రా అయంసత । ఏతేవామభ్యసృక్షత తిరః పవిత్రమాశవః ।
యువా యవో తిరో మాణ్యవ్యయా సోమాసో అత్యవ్యయా॥ ౬॥

దం॥ ఓ వాయువా! మీ యుద్దేశసంబంధమయిన యీ సోమరసములు మాచేఁ జేయఁబడుకర్మములందు ఈచోట దంచి పిండి అధ్వర్యులు ధరించినవై సిద్ధముగా నున్నవి. ఆ సోమములే ప్రకాశించునవియై యున్నవి. ఈ సోమములు అవిచ్ఛిన్నములగు రోమముల నతిక్రమించి పోవుచున్నవి. ఏ విధమయిన లోపము లేనివై సిద్ధపఱుపఁబడినవి. (రోమములంటే రోమముతోఁ జేసిన వస్త్రము.)

౧౪౬౭. అతివాయో ససతో యాహి శశ్వతో యత్రగ్రావా వదతితత్ర గచ్ఛతం
గృహమిన్ద్రశ్చ గచ్ఛతమ్ । విసూనృతా దదృశే రీయతే ఘృతమా
పూర్ణయా నియుతా యాథో అధ్వరమిన్ద్రశ్చ యాథో అధ్వరమ్॥ ౭॥

దం॥ ఓ వాయువా! నీవు ఏప్రదేశమందు (సోమలతనుదంచు) ఱాతిధ్వని వినఁబడుచున్నదో యెచటియజ్ఞగృహమును స్తుతివాక్కు ఎక్కువగాఁ జూడఁబడుచున్నదో హోమార్థమగు నేయి యెచటికి తీసికొని పోఁబడుచున్నదో అచటికి నిద్రించుచుండు ననేక యజమానులను అతిక్రమించి రమ్ము. ఇంద్రుఁడుకూడ వచ్చుఁగాక. పుష్టిగలిగిన నియుదశ్వములతో మాయజ్ఞమునుద్దేశించి అభిముఖముగా మీరిద్దఱు రండు వాయూ! నీవును ఇంద్రుఁడును మాయాగమునుగూర్చి రండు.

౧౪౬౫. అత్రాహాతద్వహేథే మధ్వ ఆహుతిం యమశ్వత్థముప తిష్ఠన్త జాయవో

స్మే తే సన్తు జాయవః । సాకంగావః సువతే పచ్యతేయవో న తే వాయ

ఉపదస్యన్తి ధేనవో నాపదస్యన్తి ధేనవః॥ ౫॥

దం॥ ఇంద్రవాయువులారా! యీయజ్ఞమందే మధురమగు ఆ సోమరసము యొక్క ఆహుతిని ధరింపుడు. (పర్వతాదులందుండు) ఏ సోమమును యజమానులు కొనుటకుఁ జేరుచున్నారో (ఆ సోమరసమని పూర్వాన్వయము) మా సంబంధ మయిన కర్మనిర్వాహకులైన ఋత్విజులు యాగము నిర్వహింతురుగాక, ఇంద్రవాయు వులారా! యీ యజ్ఞమందు గోవులు మీకు క్షీరమిచ్చుచున్నవి. యవాది ధాన్యా దులతోఁ బురోడాశముచేయఁబడుచున్నది. (ధాన్యం పిండిచేసి దానితో రొట్టె మాదిరి చేతురు అదిపురోడాశము) ఇంద్రవాయువులారా! ఆ గోవులు రోగాదు లచే గృశింపవు. ఆ ధేనువులు చోరాదులచే నపహరింపఁబడవు.

౧౪౬౬. ఇమే యే తే సువాయో బాహ్వోజసో న్తర్న దీతే పతయన్త్యుక్షణో

మహివ్రాధన్త ఉక్షణః । ధన్వఞ్చిద్యే అనాశవో జీరాశ్చిదగిరౌకసః ।

సూర్యస్యేవ రశ్మయో దుర్నియన్తవో హస్తయో దుర్నియన్తవః॥ ౬॥

వం॥ ఓ వాయూ! సర్వావయవబలముగలట్టి, వయసులో నున్నట్టి, బాగుగ వృద్ధి నొందుచున్నట్టి, ఆబోతులువంటి, యే యశ్వములు కలవో అవి ద్యావాభూముల యొక్క మధ్యభాగమందు నిన్ను బొందించుచున్నవి. అన్తరిక్షమందుఁగూడ ఆలస్య ములేక శీఘ్రగమనముగల్గి యెచ్చటను నిలువనట్టి, సూర్యునియొక్క కిరణములు వలెను నిలుపనలవికానివై రెండు బాహువులచే బలాత్కారమున నిలుపఁబడు నట్టివై చేర్చుచున్నవి.

సూ క్త ము, ౧౩౬.

పరుచ్ఛేపఋషి, చివరది త్రిష్టుప్ఛంద, తక్కినవి అత్యష్టి. ౬, ౭ రుద్రదేవత, తక్కినవి మిత్రావరుణ.

౧౪౭౦. ప్రసుజ్యేష్ఠంచిరాభ్యాంబృహన్నమోహవ్యంమతిం భరతామృళయ-

ద్భ్యాంస్వాదిష్ఠం మృళయద్భ్యామ్ । తాసమ్రాజా ఘృతాసుతీ యజ్ఞేయజ్ఞ

ఉపస్తుతా । అథైనోఃక్షత్రం నకుతశ్చనాధృషే దేవత్వం నూచిదాధృషే॥౧॥

వం॥ ఋత్విజులారా! చిరకాలము నాటివారు యజమానుని సుఖింపఁజేయువారు రుచియయిన హవిస్సును భక్షించువారునగు మిత్రావరుణుల కొఱకు మిగుల మెచ్చదగిన స్తోత్రములను బూజ్యమగు హవిస్సునుగూడఁ జేయుఁడు. ఆ మిత్రావరుణులు మిగులఁ బ్రకాశించువారు వర్షము కలిగించువారు సకు స్తయాగములందు ఋత్విజులచే స్తుతింపఁబడువారు. మఱియు నీ యిద్దఱియొక్క బలము ఏ శత్రువువల్లనుగూడఁ దొలఁగింప నశక్యము. ఈ యిర్వురియొక్క దేవభావముగూడ నిరాకరింప నలవికానిది.

౧౪౭౧ అదర్శిగాతురరవే వరీయసీ పన్థా ఋతస్య సమయంస్త రశ్మిభిశ్చక్షుర్భ

గస్యరశ్మిభిః । ద్యుక్షంమిత్రస్య సాదనమర్యమ్ణో వరుణస్యచ ।

అథాదధాతే బృహదుక్థ్యం వయ ఉపస్తుత్యం బృహద్వయః॥ ౨॥

దం॥ సంచరించు స్వభావముకలట్టి, మిగుల శ్రేష్ఠమగునట్టి, యుషోదేవత విస్తీర్ణమయిన గమనవ్యాపారముకొఱకుఁ జూడఁబడెను. గమనశీలుఁడగు సూర్యునియొక్క మార్గము కిరణములచేత అందఱి కన్నులను జేరెను. మిత్రదేవతయొక్క సానమయిన యంతరిక్షము కాంతులకుఁ జోటయి కిరణములతోఁ గూడెను. వరుణుని స్థానముకూడ కిరణములతోఁ గూడెను. అందువల్ల స్తోత్రార్హమగు గొప్పహవిస్సును ధరించుచున్నారు. చేరువను స్తుతింపఁదగిన హవిస్సునుంగూడ ధరించుచున్నారు.

౧౪౭౨. జ్యోతిష్మతీ మదితింధారయత్క్షితిం స్వర్వతీమా సచేతే దివేదివే
జాగృవాంసా దివేదివే। జ్యోతిష్మత్క్షత్రమాశాతే ఆదిత్యాదానునస్పతీ।
మిత్రస్తయోర్వరుణో యాతయజ్జనోర్యమా యాతయజ్జనః॥ ౩॥

దం॥ ఈ యజమానుఁడు (అగ్నియొక్క) వెలుఁగుతోఁగూడి సంపూర్ణలక్షణములు గల ఉత్తరవేది స్థలమును ధరించుచున్నాఁడు. (అనఁగా బాగుచేయుచున్నాఁడు.) యాగమును నిర్వహించునట్టి యీ యుత్తరవేదిని ప్రతిదినమంగు (మిత్రావరుణులు) ఆశ్రయించుచున్నారు. ప్రతిదినమందు మేల్కొల్పుచుఁ బ్రకాశించుచున్న బలమును అదితిపుత్రులు ఇష్టదాతలు నగు మిత్రుఁడు వరుణుఁడును బొందుచున్నారు. అర్యముడను దేవత ఆ యిద్దఱి మధ్యమునుండి స్వశక్తిచే వ్యాపారములందు జనులం బ్రేరించుచున్నాఁడు. వారివారికర్మలనుబట్టి పరలోకమునకు బంపుచున్నాఁడు.

౧౪౭౩. అయంమిత్రాయ వరుణాయ శంతమః సోమోభూత్వవపానేష్వాభగో
దేవో దేవేష్వాభగః। తందేవాసో జుషేరత విశ్వేఅద్య సజోషసః।
తథారాజా నాకరథోయదీ మహ ఋతావానాయ దీమహే॥ ౪॥

దం॥ ఈ (హోమముచేయుచున్న) సోమము మిత్రదేవునకుఁ బ్రీతిఁగలిగించునది అగుగాక. ముఖము వంచుకొని త్రాగుటతో ఆ మిత్రావరుణులు పొందఁదగినది యజమానులలోఁ బ్రకాశించునది సర్వదేవతలనుభవింపఁదగినది యగు ఆ సోమరసమును సమానప్రీతిగల్గి ప్రకాశమానులగు దేవతలందఱు ఈ దినమందు సేవించుచున్నారు. మిత్రావరుణులారా! యే కారణమువలన దేనిని కోరుచున్నామో దానిని మీరు అందుకై చేయుఁడు. ఓ సత్యవంతులగు (మిత్రావరుణు) లారా! ప్రార్థించుచున్నాము.

౧౪౭౪. యోమిత్రాయ వరుణాయావిధజ్జనో నర్వాణంతం పరిపాతో అంహసో
దాశ్వాంసంమర్తమంహసః। తమర్యమాభి రక్షత్యృజూయ న్తమనువ్రతమ్।
ఉక్థైర్యఏనోః పరిభూషతివ్రతం స్తోమైరాభూషతి వ్రతమ్॥ ౫॥

వం॥ ఏ యజమానుఁడు మిత్రుఁడను దేవతను, వరుణుఁడను దేవతను సేవించు చున్నాఁడో యితరులను సేవింపనివాఁడై హవిస్సులనిచ్చునట్టి, ఆ మర్త్యుఁడయిన యజమానుని పాపమునుండి (మిత్రావరుణులు) రక్షింత్రుగాక. అర్యముడు కూడ సన్మార్గవర్తనుఁడగు యజమానుని యతని కర్మననుసరించి రక్షించును ఏ యజమానుఁడు స్తుతిమంత్రములచేత వారి నలంకరించుచున్నాఁడో వానిని రక్షించు చున్నారు.

౧౮౭౫. నమో॒ది॒వే బృ॑హ॒తే రోద॑సీ॒భ్యాం మి॒త్రాయ॑ వోచం॒వరు॑ణాయ మీ॒ళ్హుషే॑ సుమృ॒ళీకా॑య మీ॒ళ్హుషే॑ । ఇన్ద్ర॑మ॒గ్నిముప॑స్తుహి ద్యు॒క్షమ॑ర్య॒మణం॒ భగ॑మ్ । జ్యోగ్జీవ॑న్తః ప్ర॒జయా॑సచేమహి॒ సోమ॑స్యో॒తీ స॑చేమహి॥ ౬॥

వం॥ ప్రకాశించునట్టి, గొప్పవాఁడయినట్టి సూర్యునకు నమస్కారమును పలుకు చున్నాము. ద్యావాభూములకు నమస్కారము పలుకుచున్నాము. మిత్రునకు వరుణునకును నమస్కారము పలుకుచున్నాము. సుఖమును గలిగించి| యిష్టఫలము లిచ్చు రుద్రునకు నమస్కారము చెప్పుచున్నాము. ఓ హోతా! యింద్రుని అగ్నిని దీప్తిగల అర్యముని భగుని సమీపించి స్తుతింపుము. చిరకాలము జీవించు మేము సంతతితోఁ గూడియుందుముగాక. సోముని రక్షణలతోఁగూడి యుందుముగాక.

౧౮౭౬. ఊ॒తీదే॒వానాం॑ వ॒యమిన్ద్ర॑వన్తో మంసీ॒మహి॒స్వయ॑శసో మ॒రుద్భిః॑ । అ॒గ్నిర్మి॒త్రో వరు॑ణః॒ శర్మ॑యంస॒న్తద॑శ్యామ॒ మఘ॑వానో వ॒యంచ॑॥ ౭॥

వం॥ ఇంద్రుఁడు కలవారమై కీర్తివంతులగు మరుత్తులచే ననుగ్రహింపఁబడిన మేము దేవతలరక్షణలం దలఁచుచున్నాము. అగ్ని మిత్రుఁడు వరుణుఁడు సుఖమునిచ్చిరి. ఆ వరమును అన్నవంతులమగు మేము అనుభవింపఁగలము.

ఇట్లు ప్రథమాధ్యాయము సమాప్తము.

# ద్వితీయాధ్యాయము.

## సూక్తము. ౧౩౭

పరుచ్ఛేదఋషి. అతిశక్వరీఛందః, మిత్రావరుణదేవత.

౧౪౭౭. ఓమ్ సుషుమాయాత మద్రిభిర్గో శ్రీతామత్సరా ఇమే సోమాసో

మత్సరా ఇమే । ఆరాజానాదివిస్పృశాన్మిత్రా గన్త ముపనః ।

ఇమేవాంమిత్రా వరుణా గవాశిరః సోమాః శుక్రా గవాశిరః॥ ౧॥

దం॥ ఱాళ్లతో (దంచి) సోమరసము తీసియున్నాము. తృప్తిని గలిగించు ఈ సోమములు ఆవుపాలలోఁ గూర్పబడి యున్నవి. ఈ సోమములు (తక్కిన సోమముల కంటె) ఎక్కువ మదముగలిగించునవి. ప్రకాశించునట్టి, ద్యులోకవాసులైనట్టి మిత్రావరుణులారా! రండు. మమ్ము రక్షించుమీరు మాయజ్ఞమునకు రండు. ఓ మిత్రావరుణులారా! మీకొఱకు సోమరసములు క్షీరముతోఁ గూర్పఁబడి ఉదకముతోఁ గలిసి ప్రకాశించుచున్నవి,

౧౪౭౮. ఇమ ఆయాత మిన్దవః సోమాసోదధ్యాశిరః సుతాసో దధ్యాశిరః ।

ఉత వా ముషసో బుధి సాకం సూర్యస్య రశ్మిభిః ।

సుతో మిత్రాయ వరుణాయ పీతయే చారు ఋతాయ పీతయే॥ ౨॥

దం॥ ఓ మిత్రావరుణులారా! తృప్తిని గలిగించు నీ సోమరసములు పెఱుగుతోఁ గూర్పఁబడినవై దంచి పిండబడినవై యున్నవి. రండు. మీ ప్రీతికొఱకు ఉషో దేవతయొక్కయు, సూర్యునియొక్కయు, గిరణములచేత గూడఁ బ్రకాశము గలిగి యుండగా సోమరసము పిండఁబడినది. మిత్రుని కొఱకు వరుణుని కొఱకును సోమరసము తీయఁబడినది. యజ్ఞమును నిర్వహించునట్టి పాపముకొఱకు భక్షింపఁదగిన సోమరసము తీయఁబడినది.

౧౪౭౯. తాంవాంధేనుం నవా సరీ మంశుందుహ న్త్యద్రిభిః సోమం
దుహ న్త్యద్రిభిః । అస్మత్రా గ న్త ముపనో ర్వాఞ్చా సోమపీతయే ।
అయంవాం మిత్రావరుణా నృభిః సుతః సోమ ఆపీతయే సుతః॥ ౩॥

దం॥ మమ్ము రక్షించు మిత్రావరుణులారా! మీసంబంధమైన లతారూపమైన సోమమును మిగుల పాలుగల ఆ గోవునుంబోలి పాషాణములచే బిదుకుచున్నారు. అట్టి సోమరసమును ఉదకముచల్లి పాషాణములచే పిండుచున్నారు సోమపానము కొఱకు మాకభిముఖులై యజ్ఞము గురించిరండు. మీ కొఱకీసోమము యజ్ఞనిర్వాహకులచేతఁ బిండబడినది. పూర్తిగ ద్రాగఁదగినంత పిండఁబడినది.

---

## సూక్తము. ౧౩౮.

పరుచ్ఛేదఋషి - అత్యష్టిఛంద - పూషదైవత్యము

౧౪౮౦. ప్రప్రపూష్ణస్తువిజాతస్య శస్యతే మహిత్వమస్య తవసోనతన్దతే
స్తోత్రమస్య నతన్దతే । అర్చామిసుమ్న యన్నహమన్త్యూతిం మయోభువమ్ ।
విశ్వస్యయోమన ఆ యుయువేమఖోదేవ ఆ యుయువేమఖః॥ ౧॥

దం॥ అనేక యజమానుల రక్షించుటకుఁ బుట్టిన పూషదేవునియొక్క బలమాహాత్మ్యము మిగులఁబొగడఁబడుచున్నది. ఎవఁడును బాధింపఁజాలఁడు. ఈదేవుని స్తోత్రమునెవఁడును విడువడు. అందువల్ల నేను (యజమానుఁడన్నమాట) సుఖము నపేక్షించువాఁడనై తోడనేరక్షించునట్టి సుఖమును గలుగఁజేయు నాదేవతను స్తుతించుచున్నాను. ఏదేవతయజ్ఞముకలవాఁడయి స్తోతలగు సకలఋత్విజులయొక్క మనస్సును సంతోషపెట్టుచున్నాఁడో ప్రకాశముగల యాదేవుఁడు యాగమును బూర్తిచేయుచున్నాఁడు.

౧౪౮౧. ప్రహిత్వా పూషన్నజిరం నయామనిస్తోమేభిః కృణ్వ ఋణవో యథా మృధఉష్ట్రోన పీపరోమృధః । హువే యత్త్వామయోభువం దేవం సఖ్యాయ మర్త్యః । అస్మాక మాంగూషాన్ద్యుమ్ని నస్కృధివాజేషు ద్యుమ్నినస్కృధి॥ ౬॥

ద॥ ఓ పూషదేవుఁడా! యజ్ఞములను గురించి పోవునట్టి నిన్ను నీ గమనవిషయమైన స్తోత్రములచే; శీఘ్రగమనవిషయమైన అశ్వమును వలెను; స్తుతించుచున్నాను. మఱియు యుద్ధములను గుఱించి మీరు నడచునట్లు స్తుతించెదను. యుద్ధవీరులను ఒంటెవలెఁ గడ తేర్చుచున్నావు. కనుక నిన్ను సుఖకరుఁడగు దేవుఁడవని మనుష్యుఁడనగు నేను స్నేహమునకై పిలుచుచున్నాను. ఇట్లు పిలువఁబడి మాయొక్క స్తుతిధ్వనులను ప్రకాశించువానిగఁ జేయుము. యుద్ధములందు శత్రుజయముచే సన్నము గలవారలనుగఁ జేయుము.

౧౪౮౨. యస్య తే పూషన్త్సఖ్యే విపన్యవః క్రత్వా చిత్సన్తో వసాబుభుజ్రిరఇతి క్రత్వాబుభుజ్రిరే । త్వామనుత్వా నవీయసిం నియుతం రాయఈమహే । అహేళమాన ఉరుశం సనసరీభవవాజే వాజే సరీభవ॥ ౨॥

దం॥ ఓ పూషదేవుఁడా! యే నీసఖ్యము విషయమైన యోగ్యకర్మచేత సత్పురుషులయిన స్తుతికర్తలు రక్షణతో భోగములనుభవించుచున్నారు. ఈలాగు సత్కర్మలతో సంరక్షింపఁబడుచున్నారు. అట్టి స్తవనీయమైన రక్షను అనుసరించి నిన్ను నియుత (=లక్ష) సంఖ్యగల ధనమును యాచించుచున్నాము. మిగుల స్తుతింపఁదగువాఁడా! నీవు కోపములేనివాఁడవై మాచే నాశ్రయింపఁ దగువాఁడవుకమ్ము. నీవు ప్రతియుద్ధమందు ముందు నడచువాఁడవు కమ్ము.

౧౪౮౩. అస్యా ఊషుణ ఉపసాతయే భువోహేళ మానోరరివా అజాశ్వ శ్రవస్యతామజాశ్వ । ఓషుత్వా వవృతీ మహిస్తోమేభిర్దస్మ సాధుభిః । నహిత్వాపూష న్నతిమన్య ఆఘృణేనతే సఖ్య మపహ్నువే॥ ౪॥

దం॥ ఓ, పూషదేవా! యీ మాలాభమునకు అనాదరముచేయక దాతవై బాగుగ సమీపమందున్నవాఁడవు కమ్ము. మఱియు అన్నము కోరిన మాకు మేకలను, గుఱ్ఱములను ఇచ్చుదేవా! నీవు దాతవై దగ్గఱ చేరినవాఁడవుకమ్ము. శత్రునాశకుఁడా! నిన్ను మిక్కిలి మంచివగు స్తోత్రములతో మరల్చుచున్నాము. ఓ పూషదేవా! వర్షముకురిపించువాఁడా! నిన్ను దిరస్కరింపము. నీయొక్క సఖ్యమును దాఁచక ప్రకటింతుము.

---

## సూక్తము, ౧౩౯.

పరుచ్ఛేదఋషి, ౫ బృహతి. చివరది త్రిష్టుప, ఇతరములు
అత్యష్టులు, విశ్వేదేవదేవత

౧౮౮౪. అస్తు శ్రౌషట్ పురో అగ్నిం ధియాదధ ఆనుత చ్ఛర్ధో దివ్యం వృణీమహ
ఇన్ద్రవాయూ వృణీ మహే। యద్ధక్రాణా వివస్వతి నాభా సందాయి నవ్యసీ।
అధ ప్రసూన ఉప యన్తు ధీత యో దేవా అచ్ఛా నధీతయః॥ ౧॥

దం॥ నేను ఉత్తరవేదియందు ఆహావనీయాగ్నిని కర్మచేతనిల్పితిని. అట్టి దివ్యమైన బలమును శీఘ్రముగ పొందుచున్నాము. ఇంద్రవాయువులను సేవించుచున్నాము. ఎందువల్ల ప్రకాశించుచున్న యజ్ఞమందు స్వప్రకాశము గలిగించు స్తుతిరూపమయిన వాక్కు చేయఁబడుచున్నదో అందువల్ల. మాస్తుతి విన్నవుగాక. అనన్తరము కర్మములు మిమ్మఁ జక్కగాఁ జేరుఁగాక అగ్న్యాదిదేవతలను ప్రీతితోఁ బొందుటకుఁ జేయఁబడుకర్మలు వారివద్దకుఁ బోవునుగాక.

౧౮౮౫. యద్ధత్యన్మిత్రావరుణా వృతాదధ్యా దదాథే అనృతం స్వేనమన్యు నా
దక్షస్య స్వేనమన్యునా। యువో రిత్థాధి సద్మ స్వపశ్యా మహిరణ్యయమ్।
ధీభిశ్చన మనసాస్వేభి రక్షభిః సోమస్య స్వేభిరక్షభిః॥ ౨॥

౧౪౯౧. మోషువో అస్మదభితాని పౌంస్యాసనా భూవంద్యుమ్నాని మోతజారిషు రస్మత్పురోత జారిషుః । యద్వశ్చిత్రం యుగే యుగేనవ్యం ఘోషా దమర్త్యమ్ । అస్మా సుతన్మరుతో యచ్చదుష్టరం దిధృతాయచ్చదుష్టరమ్॥౧॥

దం॥ ఓ మరుత్తులారా ! మీసంబంధమైనట్టి ఆబలములు నిత్యములైనవి. ప్రకాశ ములైనవి. మమ్మును దొలఁగిపోకుండుఁగాక. మఱియుమాధనములు క్షీణములుకాకుం డుఁగాక. మాసంబంధమగు పురాతన ప్రాణము నశింపకుండుఁగాక. మీసంబంధమై నచిత్రవర్ణమైన నూతనమైన మనుష్యదుర్లభమైన గ్రామాదులు ప్రతికాలమందు మా కుఉండుఁగాక. మరుత్తులారా ! యేదుస్తరమయినధనమును మీరుంచుకొనియున్నారో అదిమాయందుండుఁగాక. ఏధనము శత్రువులచే హింసింపఁబడునట్టిదో ఆ ధనమును మాయందుంచుడు.

౧౪౯౨. దధ్యఙ్హమే జనుషం పూర్వో అఙ్గిరాః ప్రియమేధః కణ్వో అత్రిర్మ నుర్విదుస్తే మే పూర్వే మనుర్విదుః । తేషాం దేవేష్వాయతిరస్మాకం తేషునాభయః । తేషాంపదేన మహ్యానమే గిరేన్ద్రాగ్నీ ఆనమేగిరా॥ ౯॥

దం॥ దధ్యఙ్ఙను ఋషి పూర్వుఁడయిన అంగిరోఋషీ ప్రియమేధుఁడను ఋషి అత్రిమహర్షి (అత్రి = మూఁడు దుఃఖములు లేనివాఁడని వ్యు.) మనుమహర్షి కణ్వ మహర్షి యను పూర్వకాలీనులగు జ్ఞానులైన ఋషులు దివోదాసుని కొడుకున నయిన నాయొక్క జన్మమును ఎఱుగుదురు. ఆదధ్యఙ్ఙాదులకుఁ బూర్వఋషులందు దీర్ఘకాలసంబంధము కలదు. మాయొక్క ఫలయోగములు (= కామ్య) వారియందే ఉన్నవి. ఆ దధ్యఙ్ఙాదులయొక్క మహత్త్వముచేత స్తోత్రవాక్కుతో మిగుల నమస్క రించుచున్నాను. వారియొక్క అనుగ్రహముచేత యాగయోగ్యుఁడనయి యింద్రా గ్నులను స్తుతివాక్కుచే స్తుతించుచున్నాను.

౧౪౯౩. హోతా యక్షద్వని నోవన్త వార్యం బృహస్పతిర్య జతివేన ఉక్షభిః

పురువారే భిరుక్షభిః । జగృభ్మా దూరఆదిశం శ్లోకమద్రే రధత్మనా ।

అధారయదర రిన్దాని సుక్రతుః పురూసద్మాని సుక్రతుః॥ ౧౦॥

దం॥ హోతయనుఋత్విజుఁడు యాజ్యను, (=అదొకమంత్రము) హవిస్సునుగోరి నదేవతలు రమ్యమయిన సోమమును బొందుదురుగాక. అధ్వర్యుఁడు దేవతానుగ్రహ మపేక్షించువాఁడై చలువనిచ్చునట్టి అనేకులు కోరునట్టి వత్సజ్ఞములను గలిగించునట్టి సోమములచే యాగమొనర్చుచున్నాఁడు. మేము (యజమానులము) దూరమునుండి ఆజ్ఞాపించునట్టి అభిషవశిలయొక్క ధ్వనిని చెవులార వినుచున్నాము. తరువాత సత్కర్మలుచేయునట్టి యీయధ్వర్యుఁడు అభిషవసాధకములగు నుదకములను ధరించుచున్నాఁడు. మంచిప్రజ్ఞకలట్టి యీయధ్వర్యుఁడు అనేకములగు గృహములను ధరించుచున్నాఁడు.

౧౪౯౪. యేదేవాసో దివ్యేకాదశస్థ పృథివ్యామధ్యే కాదశస్థ ।

అప్సుక్షితో మహి నైకాదశస్థతే దేవాసో యజ్ఞమిమం జుషధ్వమ్॥ ౧౧॥

దం॥ ప్రకాశించునో దేవతలారా! యే మీరు ద్యులోకమందు పదునొకండు ఉన్నారో అట్లే భూమియందు పదునొకండ్రు ఉన్నారో ఆకాశనివాసులై పదునొకండ్రు మహాత్ములో నున్నారో దేవతలారా! ఆ మీరు ఈయజ్ఞసంబంధమైన హవిస్సునుబొందుఁడు.

---

## అనువాకము. ౨౧.

### సూక్తము ౧౪౦.

దీర్ఘతమఋషి - ౧౨ - ౧౩ త్రిష్టుభలు తక్కినవి జగతులు - అగ్నిదేవత.

౧౪౯౫. వేదిషదే ప్రియధామాయ సుద్యుతే ధాసి మివప్రభరాయోనిమగ్నయే ।

వస్త్రేణే వవాసయా మన్మనా శుచింజ్యోతీరథం శుక్రవర్ణం తమోహనమ్॥ ౧॥

దం॥ ఓ అధ్వర్యుఁడా! వేదియందున్నట్టి ఉత్తరవేదియందు క్షేమగలట్టి మంచిప్రకాశముగలట్టిఅగ్నికొఱకు స్థానమును హవిస్సులనువలె సంపాదింపుము. నేయిమొదలగువాటికాధారమయిన ప్రకాశించువర్ణముగల అంధకారమును బోగొట్టుచున్న ఆ స్థానమును వస్త్రముతోనువలెను దర్భలతో ఆచ్ఛాదింపుము.

౧౪౯౬. అభిద్విజన్మా త్రివృదన్నమృజ్యతే సంవత్సరే వావృధే జగ్ధమీ పునః ।
అన్యస్యాసా జిహ్వా యాజేన్యో వృషాన్యేన వనినో మృష్టవారణః॥ ౨॥

దం॥ రెండరణులనుండి పుట్టినఅగ్ని మూఁడువిధములైన (నేయి - పురోడాశము - సోమము) అన్నమును భక్షించుచున్నాఁడు. ఈతిన్నయన్నము సంవత్సరము పూర్తికాఁగానే మరల యజమానుని వృద్ధినందించును (అనఁగా యాగసమర్థునిఁ జేయును. ఈ యగ్ని వర్షము కురిపించువాఁడు అయి యితరహవిస్సుయొక్క ముఖముతో జిహ్వారూపమగు స్రుక్కుతో (గరిటెవంటి హోమసాధనము) వృద్ధినొందుచున్నాఁడు. దావాగ్నిరూపముతో సర్వమును వారించుచు నరణ్యవృక్షములను దహించుచున్నాఁడు.

౧౪౯౭. కృష్ణప్రుతౌ వేవిజే అస్యసక్షితా ఉభా తరేతే అభిమాతరా శిశుమ్ ।
ప్రాచాజిహ్వం ధ్వసయన్తం తృషుచ్యుత మాసాచ్యం కుపయం వర్ధనం పితుః॥ ౩॥

దం॥ ఈ యగ్నియొక్క (మథనకాలమందు) నల్లనయినట్టి, సమానముగ నగ్నిని గలిగించునట్టి, ఇద్దఱుతల్లుల విధముగ నున్నట్టి యరణులు మాటిమాటికి జలించుచున్నవి. (అరణి = రాపాడిచి అగ్నినిదీయుకఱ్ఱలు) మొదటిజ్వాలయేనాల్కగాఁ గలయట్టి, చీఁకటిని ధ్వంసము చేయుచున్నట్టి, మూతవేయదగినట్టి, పాలకుఁడయిన యజమానుని వృద్ధిపొందించునట్టి, శిశుధర్మముగలట్టి అగ్నిని గలుగఁజేయుచున్నవి. (యజమానుఁడు తండ్రిగాను, అరణులు తల్లులుగాను, అగ్ని శిశువుగాను వర్ణించినాడు.)

౧౪౯౮. ముముక్ష్వో౩ మనవే మానవస్యతే రఘుద్రువః కృష్ణసీతాస ఊజువః ।
అసమనా అజిరాసో రఘుష్యదో వాతజూతా ఉపయుజ్యన్త ఆశవః॥ ౪॥

దా॥ జ్ఞానముగలట్టి ఋత్విజులనపేక్షించుచున్న యజమానుని బ్రహ్మలోకమును జేర్చునట్టి శీఘ్రగమనముగల్గి నల్లనికాంతిగలట్టి శీఘ్రకారులగునట్టి సమానముఖము లుకానట్టి, చలించునట్టి, శీఘ్రముగ నెండించునట్టి, వాయువుచేతఁ బ్రేరింపఁబడినట్టి, సర్వత్రవ్యాపించు చున్నట్టి, అగ్నిజ్వాలలు (ఋత్విజులచేత) నుపయోగింపఁబడు చున్నవి.

౧౪౯౯. ఆదస్య తే ధ్వసయన్తో వృథేరతే కృష్ణమభ్వంమహివర్పః కరిక్రతః ।

యత్సీం మహీమవనిం ప్రాభిమర్మృశదభిశ్వసన్త్సనయన్నేతి నానదత్ ॥ ౫॥

దం॥ ఆ తరువాత స్తుతింపఁబడుచున్న అగ్నియొక్క ప్రసిద్ధములై చీఁకటింబోఁగొ ట్టుచున్న నల్లనయి యితరులు చేరశక్యముగానట్టి యెక్కువయి ప్రకాశము నధిక ముగాఁ జేయునట్టి అగ్నికణములు గొప్పదగు భూమిని యెల్లచోట్ల నెపుడు వ్యాపించెనో అపుడుసర్వత్ర వ్యాపించిన ధ్వనిచేయునగ్ని మిగుల శబ్దించుచుఁ బోవుచున్నాఁడు.

౧౫౦౦. భూషన్నయో అధిబభ్రూషునమ్నతే వృషేవపత్నీ రభ్యేతి రోరువత్ ।

ఓజాయమాన స్తన్వశ్చశుమ్భతే భీమోనశృఙ్గాదవిధా వదుర్గృభిః॥ ౬॥

దం॥ ఏయగ్ని పచ్చని యోషధులయందు నెక్కువగాఁ బ్రవేశించుచున్నదో ఆ యగ్ని సకలమును అలంకరింపఁజేయునదివలెను, ఆఁబోతువలెను, దన్నుబాలించు నోషధులను మిగుల ధ్వనింపఁజేయుచున్నది. ఇట్లుచేసి తేజోరూపుఁడై తనజ్వాల లను అగ్ని పోషించుచున్నాఁడు. పట్టశక్యముగాక భయంకరమృగమువలె కొమ్ముల వలెనున్న జ్వాలలను మిగుల జలింపఁ జేయుచున్నారు.

౧౫౦౧. ససంస్తిరో విష్టిరః సంగృభాయతి జానన్నేవజానతీ ర్నిత్య ఆశయే ।

పునర్వర్ధన్తే అపియన్తి దేవ్యమన్యద్వర్పః పిత్రోః కృణ్వతేసచా॥ ౭॥

దం॥ ఆ యగ్ని మూఁతఁబడి విస్తరించినవాఁడై ఓషధులను గ్రహించుచున్నాఁడు. ఈ యగ్ని యజమానుని యుద్దేశము తెలిసికొని జ్వాలలను ఎడతెగక ఆశ్రయించుచున్నాఁడు. మరల నా జ్వాలలు వర్ధిల్లుచున్నవి. యాగయోగ్యమగు నగ్నిని బొందుచున్నవి. ఈ జ్వాలలు అగ్నితోఁగూడ ద్యావాభూములకు విలక్షణ తేజోరూపమయిన ఆకారమును జేయుచున్నవి.

౧౫౦౨ తమగ్రువః కేశినీః సంహి రేభిర ఊర్ధ్వాస్తస్థుర్మ్రముషీః ప్రాయవేపునః ।

తాసాంజరాం ప్రముఞ్చన్నేతి నానదదసుం పరం జనయం జీవమస్తృతమ్ ౮।

దం॥ ఆ యగ్నిని వ్రేళ్లవంటి నల్లననముగలట్టి, జ్వాలలు ఆలింగనము చేసికొనుచున్నవి. బొగ్గగానయినను తమవద్దకువచ్చు నగ్నికొఱకు ఊర్ధ్వముఖములై ఎగురుకొనుచున్నవి. ఆ యగ్ని ఆ జ్వాలలయొక్క ముదిమిని బోఁగొట్టుచు నిరతిశయము నిర్బాధమునగు ప్రాణధారణమును గలుగఁజేయుచుఁ బ్రసరించుచున్నాఁడు.

౧౫౦౩. అధీవాసం పరిమాతూరిహన్నహ తువిగ్రేభిః సత్వభిర్యాతి విజ్రయః ।

వయోదధత్పద్వతే రేరిహత్సదాను శ్యేనీ సచతే వర్తనీరహ॥ ౯॥

దం॥ ఈ దావాగ్ని భూమికిఁ బైకప్పుగానుండు పొదలను తుప్పలను అంతటఁ గలుఁగజేయును. మిగుల ధ్వనించు జంతువులతోఁగూడి వేగముతో పలువిధములఁ బోవుచున్నది. ప్రసిద్ధమే కదా! జంతువులకొఱకు వాటివాటికి దగినయన్నములను ఇచ్చుచు నెల్లపుడు గడ్డి మొదలగు వాటిని దహించుచు శ్యామవర్ణమైన మార్గము పోవుచున్న యగ్నిననుసరించు పోవుచున్నది. (కార్చిచ్చు దహించిన తనువాత వర్షముకురియఁగానే గడ్డితుప్పలు చెట్లు మొలచి భూమినలంకరించుచున్నవని. తా.)

౧౫౦౪. అస్మాకమగ్నే మఘవత్సుదీదిహ్యధశ్వసీవాన్వృషభో దమూనాః ।

అవాస్యాశిశుమతీరదీదేర్వర్మేవయుత్సు పరిజర్భురాణః॥ ౧౦॥

దం॥ ఓ యగ్నీ! మాసంబంధమైన యాగములందు ప్రజ్వరిల్లుము. తర్వాత జ్వాలలతోఁ బ్రజ్వలించి మాయభిమతము నిచ్చువాఁడవు శాంతమనస్కుఁడవుకమ్ము.

ఆ నీవు చిన్నచిన్నజ్వాలలను వదలి యుద్ధములందు కవచమువలె (శత్రువుల) మాటిమాటికి రానివ్వకుండజేసి మిగులఁ బ్రకాశింపుము.

౧౫౦౫. ఇదమగ్నే సుధితం దుర్ధితా దధిప్రియూ దుచిన్మన్మనః ప్రేయో అస్తు తే ।

యత్తేశుక్రంతన్వో౩ రోచతే శుచి తే నాస్మభ్యం వనసే రత్నమాత్వమ్॥౧౧॥

దం॥ ఓ యగ్నీ! కష్టముతోఁ జేయఁబడిన కట్టెలమీఁదను ఉంచిన హవిస్సు నీకు మెచ్చుకొనఁదగిన వస్తువుకంటె ప్రియమైనది అగునుగాక. నీ శరీరమైన జ్వాలయొక్క నిర్మలమైన యే తేజస్సు ప్రకాశించుచున్నదో ఆ తేజస్సుతో రత్నములను నీవు మాకు నిచ్చుచు మమ్ముఁ బొందుము.

౧౫౦౬. రథాయనావ ముతనోగృహాయనిత్యా రిత్రాం పద్వతీరాస్యగ్నే ।

అస్మాకంవీరాం ఉతనో మఘోనో జనాంశ్చయా పారయాచ్ఛర్మయాచ॥౧౨॥

దం॥ ఓ యగ్నీ! సమరుఁడగునట్టి, సర్వాధారుఁడయినట్టి యజమానుని కొఱకు ఋత్విజులనెడు (ఓడగడపె) తెడ్డులుగలట్టి, (ద్రవ్య దేవతా మంత్రములనెడు) పాద ములుగలట్టి, (సంసారమును దాటించు) ఓడను సంపాదించుము. మఱియు నేయోడ మాకుఁ బుత్రపౌత్రాదులు అన్నము (అనఁగా హవిస్సులు) కలవారిగాఁ జేయునో యేది యజమానులను సంసారములో నొడ్డుజేర్చునో, యేది సుఖమును గలిగించునో అట్టి (యోడయని పూర్వాన్వయము.)

౧౫౦౭. అభీనో అగ్నఉక్థమిజ్జుగుర్యా ద్యావాక్షామా సింధవశ్చస్వగూర్తాః ।

గవ్యంయవ్యం యన్తో దీర్ఘాహేషం వరమరుణ్యో వరన్త॥ ౧౩॥

దం॥ ఓ యగ్నీ! మాయొక్క స్తుతిమంత్రమును స్తుతించుము. భూమ్యాకాశములు మమ్ముఁ బ్రోత్సాహపఱచుగాక. (పంటలచేత - వర్షముచేత సని తా.) స్వయ ముగా ప్రవించునదులు గోక్షీరాదులను (సస్యములద్వారా) పురోడాశాదులను గలి గించు (చుండుఁగాక) ఎఱ్ఱని ఉషస్సులు కలకాలము అన్నమును శ్రేష్ఠమగు నితర వస్తువులనుగూడఁ గలిగించుఁగాక.

## సూక్తము. ౧౪౧.

దీర్ఘతమస్సు, అగ్నిదేవత, చివరరెండు త్రిష్టుభులు, తక్కినవి జగతులు,

౧౫౦౮. బళిత్థా తద్వపుషే ధాయిదర్శతం దేవస్య భర్గః సహసో యతోజని ।
యదీముపహ్వరతే సాధతే మతిర్ఋతస్య ధేనా అనయన్త సస్రుతః॥ ౧॥

దం॥ బలమువల్లఁ బుట్టినందున ప్రకాశించుచున్నదై జీవరాసులన్నిటి శరీర (వ్యవహార) మునకును ఆకనఁబడుచున్న సూర్యుని తేజస్సును ధరింపఁబడుచున్నది. ఇది ప్రసిద్ధము అగ్ని తేజస్సును మాబుద్ధి చేయుచున్నది. అది కోర్కెలు సాధించుచున్నది (అన్నిప్రాణుల) వాక్కులును అగ్ని తేజస్సువల్ల సమాపముగాఁ ప్రవర్తించుచున్నవి. జగద్వ్యవహారము నిర్వహించుచున్నవి. (మంత్రవాక్కులని తాత్పర్యము వ్రాసిరి.)

౧౫౦౯. పృక్షో వపుః పితుమాన్నిత్య ఆశయే ద్వితీయమాసప్తశివాసు మాతృషు ।
తృతీయమస్య వృషభస్య దోహసే దశప్రమతిం జనయన్త యోషణః॥ ౨॥

దం॥ ఈ యగ్ని యన్నసాధకము, శరీరాభివర్ధకము, హావిర్లక్షణాన్నము కలది, శాశ్వతమయినది. (భూమియందు) ఉన్నది. శుభమయినదై యేడులోకములందును రెండవయగ్ని (విద్యుద్రూపాగ్ని) కలదు. ఈ యెదుటి సూర్యునిలోనుండి వర్షము కురిపించుటకు మూఁడవరూపము బయలుదేరినది ఇట్లు పదిదిక్కులందుఁ బ్రసరించు బుద్ధికల యీతనిం బది దిక్కులుగన్నవి.

౧౫౧౦. నిర్యదీం బుధ్నాన్మహిషస్య వర్పస ఈశానాసః శవసా క్రన్త సూరయః ।
యదీ మను ప్రదివో మధ్వ ఆధవే గుహా సన్తం మాతరిశ్వా మథాయతి॥ ౩॥

దం॥ ఏ హేతువుచేత మొదటినుండి ఋత్విజులు మేధావంతులై బలముచేత యాగరూపమగు నీ యగ్నిని సాధించుచున్నారో; మఱియు నే హేతువుచేత దానిననాదికాలమునుండి మధురమయిన (హవిస్సులను) దానిలో వేయుటకు వేదియందు గూఢముగా (యజమానుడు) లుంచిరో; వాయువు ఏ యగ్నిని ప్రబలమగునట్లు చేయుచున్నాఁడో, ఆయగ్ని ఆకారణముచేత స్తుతింపఁదగును.

౧౪౧౧. ప్రయత్పితుః పరమాన్నీ యతే పర్యాపృక్షుధో వరుధోదం సురోహతి ।

ఉభాయదస్య జనుషం యదిన్వత ఆదిద్యవిష్టో అభవద్ఘృణాశుచిః॥          ౪॥

టీ॥ ఎందుచే(పశురూపమయిన) హవిస్సు; దాని ఉత్కృష్టతకొఱకు అగ్నిచుట్టును ద్రిప్పబడుచున్నదో (పశువు నగ్నిచుట్టును ద్రిప్పుదురు) బాగుగ భక్షింపఁదగిన తుప్పలు తీగలును అగ్ని దంతములలో బ్రవేశించుచున్నవో, (జ్వాలలే యగ్నికి దన్తములని తా.) ఏ హేతువుచేత రెండును (అరణులు) అగ్ని జన్మకు హేతువులగుచున్నవో, ఆకారణముచేత శుద్ధమయిన యీ యగ్ని కాన్తిగల్గి యౌవనవంతుఁడయ్యెను. (అరణి = మథించి యగ్నిని తీయు కఱ్ఱలు)

౧౪౧౨. ఆదిన్మాతౄరావిశద్యా స్వాశుచిరహింస్యమాన ఉర్వియావివావృధే ।

అనుయత్పూర్వా అరుహత్సనా జువో నినవ్యసీష్వవరా సుధావ తే॥          ౫॥

టీ॥ తల్లులయిన యే (దిక్కులందు) ఇతరబాధలు లేకుండ నగ్ని అధికముగా వృద్ధి నొందెనో ఆపది దిక్కులందు నీయగ్ని ప్రకాశించుచు ఆవయసురాగానే ప్రసరించెను. ఏవయస్సునఁజాలకాలము వఱకును మొలవకుండి (అగ్నిసంపర్కములేని) నమొదటి తుప్పలుచెట్లు మొదలగునవి క్రమక్రమముగా మొలచినందున క్రొత్తవిచిన్నవియగు వాటియందు మెల్లగాఁ బ్రసరించెనో ఆ వయసు రాగానే యీ యగ్ని ప్రసరించెను. (అని పూర్వాన్వయ)

౧౪౧౩. ఆదిద్ధోతారం వృణతే దివిష్టిషు భగమివపపృచానా సఋఞ్జతే ।

దేవాన్యత్క్రత్వా మజ్మనా పురుష్టుతో మర్తం శంసంవిశ్వధా వేతిధాయసేః

టీ॥ దేవతలను బిలచు నగ్నిని ద్యులోకమార్గములందు సేవింతురు. అనన్తర మందు హవిస్సులతోఁ గూడిన యజమానులు; రాజును బూజించునట్లు; పూజింతురు. ఏ హేతువువల్ల నీ యగ్ని స్తుతులును సకలధనములు గలవాఁడగుచు బహుమందిచేత బహుధాస్తుతింపఁ బడుచు గ్రతువుచేతను, మంత్రబలముచేతను ఒప్పుచున్న యజమాన ఋత్విజులను, హవిస్సులను గోరునో (అందుచేత బూజింతురని పూర్వాన్వయము.)

౧౪౧౭. వియదస్థాద్య జతో వాతచోదితో హ్వారో నవక్వా జరణా అనాకృతః ।

తస్యపత్మన్దక్షుషః కృష్ణజంహసః శుచిజన్మనో రజ ఆవ్యధ్వనః ॥౭॥

దం॥ వాయువుచేతఁ బ్రేరింపబడి యెపుడీయగ్ని యజ్ఞమున కర్హుఁడై; అనివారితుడై బహుళ క్రియగు విదూషకుఁడు (= హాస్యగాఁడు) వలె, వివిధకర్మలాచరించుచుండునో అపుడు తన మార్గమందు నన్నిటిని గాల్చుచు నల్లని మార్గము కలిగి పవిత్రమయిన జ్వాలలతో నుండు నగ్నిని లోకము సేవించును.

౧౪౧౮. రథోన యాతః శిక్వభిః కృతో ద్యామఙ్గేభి రరుషేభి రీయతే ।

ఆదస్య తే కృష్ణాసో దక్షి సూరయః శూరస్యేవ త్వేష థాదీష తే వయః ॥౮॥

దం॥ తాళ్లతోఁ గట్టిన రథమువలె నియగ్ని స్థాపితుఁడై ప్రసరించుచున్న జ్వాలలతో నంతరిక్షమునంటుచున్నాఁడు. ఆ తరువాత నీ యగ్నిమార్గములు కట్టెలను గాల్చును గనుక నల్లనివి యగుచున్నవి. ఆ యగ్ని దీప్తివల్ల మృగపక్ష్యాదులు; శూరుని పరాక్రమము చేత శత్రువులు భయపడునట్లు భయమంది పరువెత్తుచున్నవి.

౧౪౧౯. త్వయాహ్యగ్నే వరుణో ధృతవ్రతో మిత్రః శాశద్రే అర్యమా సుదానవః ।

యత్సీమను క్రతునా విశ్వథా విభురరాన్న నేమిః పరిభూ రజాయథాః ॥౯॥

దం॥ అగ్నీ! నీచేతనేకదా వరుణుఁడు వ్రతము నుధరించెను! (వర్షించువ్రతమని తా). మిత్రుఁడుచీకటిని యణచుచున్నాఁడు. అర్యముఁడు మంచిదాతయగుచున్నాఁడు. ఏమంటే- అగ్నీ! సర్వత్రకర్మచేతః బ్రపంచమునంతటిని అర్యముఁడు వ్యాపించిన విధముగాను రథచక్రముయొక్క రేకులమట్టును కమ్మివ్యాపించినవిధముగాను సర్వవ్యాపివై పుట్టుచున్నావు.

౧౪౧౧౦. త్వమగ్నే శశమానాయ సున్వతే రత్నం యవిష్ఠ దేవతాతిమిన్వసి ।

తంత్వానునవ్యం సహసో యువన్వయం భగంనకారే మహిరత్న ధీమహి ॥౧౦॥

దా॥ ఓ యగ్ని ! వయస్సువాఁడా ! నిన్ను స్తుతించి నీకై యభిషవించి దేవతలందు విస్తరించిన మేమిచ్చుహవిస్సును నీవు దేవతలకుఁ జేర్చుచున్నావు ఓ నిత్యయౌవనుఁడా ! గొప్పరత్నములుకలవాఁడా ! అత్యంత స్తుతను డవగు నిన్ను రాజునుస్తుతించు నట్లుస్తుతించి శీఘ్రముధ్యానించుచున్నాము. (రత్నములు—కర్మఫలములనితా)

౧౪౧౧౧. అస్మే రయింన స్వర్థం దమూనసం భగం దక్షంన పపృచాసి ధర్ణసిమ్ ।

రశ్మీం రివ యోయమతి జన్మనీ ఉభే దేవానాం శంసమృత ఆచసుక్రతుః॥౧౧॥

దం॥ ఓ యగ్ని ! కోరఁదగిన ఉపాసింపఁదగిన ధనమును మాకిచ్చినట్లు అండఱును ఆశ్రయింపఁదగి ఉత్సాహవంతుఁడై విద్యాదులుగల పుత్రునిచ్చినట్లు (సర్వము) నిచ్చుచున్నావు. ఏ యగ్ని తన కిరణములవలెను దన జన్మకాధారమగు నుభయ లోకములను నియమించుచున్నాఁడో యా యగ్ని శుభకర్మలుకల మాయాగమందు దేవతల స్తుతిని సర్వకాలములఁ దాను గ్రహించుచున్నాఁడు.

౧౪౧౧౨. ఉతనః సుద్యోత్మాజీరాశ్వోహోతా మన్ద్రః శృణవచ్చన్ద్రరథః ।

సనోనేషన్నేషతమైరమూరో గ్నిర్వామం సువితం వస్యోఅచ్ఛ॥ ౧౨॥

దం॥ ప్రకాశవంతుఁడును శీఘ్రగమనముగల గుఱ్ఱములు కలవాఁడును దేవతలం బిలుచువాఁడును, గంభీరుఁడును, అగు నా యగ్ని మాయాహ్వానమును వినునా? ఉత్తమబలుఁడు సుప్రసిద్ధుఁడు నగు నగ్ని మిక్కిలిగా మమ్ము (కర్మలలో) నడిపించునట్టి, అందఱుంగోరునట్టి, శుభముగాఁ బొందఁదగినట్టి (స్వర్గమును) పొందించునా?

౧౪౧౧౩. అస్తావ్యగ్నిః శిమీవద్భిరర్కైః సామ్రాజ్యాయ ప్రతరందధానః ।

అమీచయే మఘవానో వయం చమిహాంనసూరో అతినిష్టతన్యుః॥ ౧౩॥

దం॥ ఈ యగ్ని మిక్కిలి గొప్పదగు సామ్రాజ్యమును ధరించుచున్నవాఁడై కర్మవంతములైన మంత్రములచేత స్తుతింపబడెను. ఈ ఋత్విజులును మేమును మేఘమును సూర్యుఁడు ధ్వనింపఁజేసినట్లు నీ యగ్నిని మిక్కిలిగా ధ్వనింపఁ జేతుము. (స్తుతింతుమని తా.)

———

సూక్తము. ౧౮౨.

అనుష్టుభ. దీర్ఘతమఋషి, నానాదేవతలు.

౧౫౨౧. సమిద్ధో అగ్న ఆవహ దేవా అద్యయతస్రుచే।
తన్తుంతను ష్వపూర్వ్యం సుతసోమాయదాశుషే॥ ౧॥

ద॥ చక్కగా ప్రకాశించునోయగ్నీ! నీవుయాగదినమందు హవిర్భోక్తలను తీసి కొనిరమ్ము. చేతనుస్రుక్కు (గరిటెవంటిది) నుబట్టుకొన్నట్టి, సోమమునభిషవించి హవిస్సులనిచ్చునట్టి యజమానుని దేవతలకు హితమయినయజ్ఞమును విస్తారింపఁజేయుము.

౧౫౨౨. ఘృతవన్త ముపమాసి మధుమ న్తంతనూనపాత్ ।
యజ్ఞం విప్రస్య మావతః శశమానస్యదాశుషః॥ ౨॥

ద॥ తనూనపాత్తను అగ్నీ! (తను = గోవులు నపాత్ = మనుమఁడు. గోవువల్ల నెయ్యిపుట్టినది నేతివల్ల నుద్భవించినవాఁడు అగ్నికనక లేక తను = ఉదకములు, వాటినుండి యోషధివనస్పతులు వాటినుండి అగ్ని అని తాత్పర్యమట!) మేధావంతుఁడై నిన్ను స్తుతించుచున్న మావంటి (యజమానుని) యొక్క నేయికారుచున్న మధురమయిన సోమాదిద్రవ్యములు కల యజ్ఞమును సమీపించి పూర్తియగు వఱకు నుందువు.

౧౫౨౩. శుచిః పావకో అద్భుతో మధ్వా యజ్ఞంమిమిక్షతి।
నరాశంసస్త్రిరాదివో దేవో దేవేషు యజ్ఞియః॥ ౩॥

ద॥ శుచియుఁ బవిత్రత కలిగించునట్టి, ఆశ్చర్యము కలిగించునట్టి, ప్రకాశించు నట్టి, యజ్ఞము సంపాదించునట్టి నరాశంసాగ్ని (నరులచే స్తుతింపఁబడునని తా.) ద్యులోకమునుండివచ్చి మధురరసముతో మాయజ్ఞమును మూఁడుమార్లు తడుపును. (సోమము త్రాగునపుడది కారినేల తడుచునని తా.)

౧౫ ౨౪. ఈళితో అగ్న ఆవహేన్ద్రం చిత్రమిహ ప్రియమ్ ।

ఇయంహి త్వా మతిర్మమాచ్ఛా సుజిహ్వ వచ్యతే॥ ౪॥

టీ॥ ఓ యగ్నీ! స్తుతింపఁదగినవాఁడా! ఈ యజ్ఞమునకు గోరఁదగిన ప్రియమైన యింద్రుని నీవు పిలువుము. మంచి నాల్కకలవాఁడా! మననసాధనమయిన యీ నాస్తుతివాక్కు అభిముఖముగా నిన్ను బొందుటకుఁ బలుకఁ బడుచున్నది.

౧౫ ౨౫. స్తృణానాసో యతస్రుచో బర్హిర్యజ్ఞే స్వధ్వరే।

వృఞ్జే దేవవ్యచస్తమ మిన్ద్రాయ శర్మ సప్రథః॥ ౫॥

టీ॥ మంచి అధ్వరములు (యాగములోని చిన్నభాగములు) కల సోమయాగ మందు దర్భలను బరుచుచున్నవారయి హోమసాధనపాత్రలుకల ఋత్విజులు దేవతల కత్యంతము చెందునట్టి, సర్వతః విస్తీర్ణమయినట్టి, గృహమును ఇంద్రుని కొఱకు సంపాదించుచున్నారు.

౧౫ ౨౬. విశ్రయన్తామృతావృధః ప్రయై దేవేభ్యో మహీః ।

పావకాసః పురుస్పృహో ద్వారో దేవీ రసశ్చతః॥ ౬॥

టీ॥ యజ్ఞద్వారములు దేవతలం బ్రవేశపెట్టుటకుఁ దెఱచియుండుఁగాక. ఆ ద్వారములు యజ్ఞమును వృద్ధిపఱచునవి, గొప్పవి, పవిత్రతకలిగించునవి, అందమైనవి దూరదూరముగా నున్నవి.

౧౫ ౨౭. ఆభన్దమానే ఉపాకే నక్తోషాసా సుపేశసా ।

యహ్వీఋతస్య మాతరాసీదతాం బర్హిరాసుమత్॥ ౭॥

టీ॥ అందఱిచే స్తుతింపఁబడుమ దగ్గఱదగ్గఱగానున్నదై చక్కని రూపుగల్గి గొప్పవయి యజ్ఞము నిర్మించునట్టి యహోరాత్రములు స్వయముగా యజ్ఞమునకువచ్చి దర్భలమీఁదఁ గూర్చుండుఁగాక. (దేవతారూపముగా రాత్రింబవళ్ళు వచ్చునని తా॥)

౧౫౨౮. మన్ద్రజిహ్వా జుగుర్వణీ హోతారా దైవ్యా కవీ ।

యజ్ఞంనో యక్షతామిమం సిధ్రమద్య దివిస్పృశమ్॥ ౮॥

దం॥ (దేవతలను) మదింపఁజేయు జ్వాలలుకల్గి స్తుతికర్తలను మిక్కిలి సేవించుచున్న మేధావంతులై దేవతలం బిలుచుచున్న యగ్నులిద్దరును (భౌమ-వైద్యుత) ఫలసాధనమగుచు ద్యులోకమును స్పృశించుచున్న యీ యజ్ఞమును జక్కఁగా నిపుడు నెరవేర్తురుగాక.

౧౫౨౯. శుచిర్దేవేష్వర్పితా హోత్రా మరుత్సుభారతీ ।

ఇళాసరస్వతీ మహీంబర్హిః సీదన్తు యజ్ఞియాః॥ ౯॥

దం॥ శుద్ధమైనదియు దేవతలందుంచఁబడినదియు, హోమమును నిర్వహించునదియు సూర్యసంబంధమైన వాక్కును; భూమిసంబధమైన ప్రేమవాక్కును; గొప్పదగు సరస్వతి (గర్జన); యీ మూడువాక్కులును (అనఁగా ధ్వనులు) యజ్ఞార్హములగుచు బరిచిన దర్భలమీఁద గూర్చుండుఁగాక. (ధ్వనులనగా ధ్వన్యభిమాన దేవతలని తా॥)

౧౫౩౦. తన్నస్తురీపమద్భుతం పురువారం పురుత్మనా ।

త్వష్టాపోషాయ విష్యతురాయే నాభానో అస్మయుః॥ ౧౦॥

దం॥ శీఘ్రమువ్యాపించునట్టి, అద్భుతమైనట్టి ఆ ఉదకమును స్వయముగా త్వష్టయను వైద్యుతాగ్ని మమ్ముఁగోరి మా పోషణకొఱకు; మేఘముమధ్యనుండి విడిపించునుగాక.

౧౫౩౧. అవసృజన్నుపత్మనా దేవాన్యక్షివనస్పతే ।

అగ్నిర్హవ్యా సుషూదతిదేవో దేవేషుమేధిరః॥ ౧౧॥

దం॥ ఓ వనస్పతీ! (అ పేరుగలయగ్ని) ఋత్విజులను శీఘ్రము ప్రవర్తింపఁజేయుచు స్వయముగా దేవతలను సమీపించి పూజింపుము. ప్రకాశించుచున్న మేధావంతుఁడైన ఆహవనీయాగ్ని దేవతలకు హవిస్సుల నర్పించును.

౧౯౩౨. పూషణ్వతే మరుత్వతే విశ్వదేవాయ వాయవే।

స్వాహా గాయత్రవేపసే హవ్యమింద్రాయ కర్తన॥ ౧౨॥

దం॥ పూషతోను, మరుత్తులతోను, సర్వదేవతలతోను, కూడుకొన్నవాఁడై గమన శీలుఁడయి సామవేదస్వరూపుఁడయిన యింద్రుని కొఱకు హవిస్సును (ఋత్విజులారా!) హోమము సేయుఁడు.

౧౯౩౩. స్వాహాకృతాన్యా గహ్యు పహవ్యాని వీతయే।

ఇంద్రా గహి శ్రుధీ హవం త్వాం హవంతే అధ్వరే॥ ౧౩॥

దం॥ ఓ యింద్రా! స్వాహాయనుచు వేల్వఁబడిన హవిస్సులను సమీపించి భక్షణకొఱకు రమ్ము, స్తోత్రములు వినుటకు రమ్ము, మా పిలుపు వినుము, ఋత్విజులు యజ్ఞమందు నిన్ను బిలుచుచున్నారు.

—:-o-:—

## సూక్తము. ౧౪౩.

దీర్ఘతమఋషి -అగ్నిదేవత -త్రిష్టుప్ .జగతి ఛందస్సు

౧౯౩౪. ప్రతవ్యసీం నవ్యసీంధీతి మగ్న యేవాచో మతిం సహసః సూనవే భరే।

అపాంనపాద్యో వసుభిః సహప్రియోహోతా పృథివ్యాంన్యసీ దదృత్వియః॥ ౧॥

దం॥ నేను వృద్ధికరమై క్రొత్తదయిన యాగకర్మను, స్తుతిని, బలమునకుఁ గొమారుఁడును, ఉదకములకు మనుమఁడునగు నగ్నికొఱకుఁ, జేయుచున్నాను. ఏ యగ్ని యజమానునకుఁ బ్రియుఁడును, హోమమును జేయువాఁడునో ఆ అగ్ని హోమకాలమునకు వేదికయందు నివాసయోగ్యధనములతోఁ గూర్చుండుఁగాక.

౧౯౩౫. సజాయమానః పరమేవ్యో మన్యా విరగ్ని రభవ న్మాతరిశ్వనే।

అస్య క్రత్వా సమిధానస్య మజ్మనా ప్రద్యావా శోచిః పృథివీ అరోచయత్॥ ౨॥

దం॥ హోతను జరిగించు (అధ్వర్యుఁడు) నీ యగ్నియొక్క ప్రశమును ప్రజ్ఞ చేతను అవలంబించుచున్నాఁడు. అతఁ డన్నిటిని మించి శోభనరూపముగా ప్రజ్ఞనుధరించినాఁడు. ప్రదక్షిణముగాఁ ప్రవర్తించుచు స్రుక్కులను గ్రహించుచున్నాఁడు. ఏ స్రుక్కులు ముందుగా నీయగ్నిస్థానమందుండునో ఆ స్రుక్కులను (అని పూర్వాన్వయము.)

౧౫౪౩. అభీవృతస్య దోహనా అనూషత యోనౌ దేవస్య సదనే పరీవృతాః ।

అపాముపస్థే బిభృతో యదావస దధస్వధా అధయద్యాభిరీయతే॥ ౨,

దం॥ ఉదకధారలు తనపుట్టుచోటయిన సూర్యునం దావరించియున్నవై యీయగ్నిని స్తుతించుచున్నవి. అగ్ని యుదకముల మధ్య నెప్పుడు ధరింపఁబడియున్నాఁడో (యప్పుడు స్తుతించెనని.) ఏ యుదకములతో నీయగ్ని భూమియందు సందడిని జేరుచున్నాఁడో ఆ యమృతమువంటి యుదకముల సందడు త్రావుచున్నారు.

౧౫౪ . యుయూషతః సవయసా తదిద్వపుః సమానమర్థం వితరిత్రతా మిథః ।

ఆదీంభగో నహవ్యః సమస్మదా వోఢుర్న రశ్మీన్త్సమయంస్త సారథిః॥ ౩॥

దం॥ సమానసామర్థ్యముకలవారు అన్యోన్యము ఒకే పనిని వెంటనే ప్రత్యేకము చక్కగాఁ జేయుచున్నట్టి (హోత - అధ్వర్యుఁడు) వారై అగ్నిశరీరమును దమవ్యాపారములతోఁ గలుపఁదలఁచుచున్నారు. అనన్తరము ఆహవనీయాగ్ని యజ్ఞమునకు సారథియై కళ్లెములవంటి మానేతిధారలను సూర్యుఁడువలె, సర్వత్రా ధరించుచున్నాఁడు.

౧౫౪౫. యమీం ద్వా సవయసా సపర్యతః సమానే యోనా మిథునా సమోకసా ।

దివా న నక్తం పలితో యువాజని పురూచరన్నజరో మానుషా యుగా॥ ౪॥

దం॥ సమాన సామర్థ్యముకల యిద్దఱును; ఫలమునకు సమానస్థలమగు యజ్ఞమందు దంపతులవలెను, సమాననివాసముకల రాత్రింబవళ్లవలెను, ఈ యగ్నిని బరిచరించుచున్నారు ఇట్టి యగ్ని ముదిసినను దరువాత వయసువచ్చినవాఁడై యయ్యెను. (నిప్పులున్నపుడు ముదుసలితనము, కట్టెలువేసిన తరువాత యౌవనమని తా) ఈ యిప్పటి మనుష్యుల నుద్దేశించి బహుభృతాది హవిస్సుల భక్షించుచు ముదిమిలేనివాఁడై యున్నాఁడు. (హోత - అధ్వర్యుఁడు ఇద్దఱని తా.)

౧౫౪౬. తమీంహిన్వన్తి ధీతయోదశ వ్రిశో దేవంమర్తాస ఊతయే హవామహే।

ధనోరధి ప్రవత ఆసఋణ్వత్యభి వ్రజద్భిర్వయునా నవాధిత॥ ౫॥

తా॥ ప్రకాశించుచున్న ఆయీయగ్నిని చేతిపదివ్రేళ్లు విడిసంతసింపఁ జేయుచున్నవి. మనుష్యులమయిన మేము రక్షణకొఱకు నగ్నిని బిలుచుచున్నాము. ధనస్సునుండి ప్రసరించు బాణములు శత్రువుమీఁదబడునట్లు తనశరీరమునుండి వేగముగాఁ బ్రసరించు కిరణములను ఈయగ్ని విసరుచున్నది. (మిణుగురులని తా) ఇట్లువృద్ధిపొందిన యగ్నియంతటను సంచరించుచున్న క్రొత్తప్రజ్ఞలను జ్ఞాపకముచేయుచున్నది.

౧౫౪౭. త్వంహ్యగ్నే దివ్యస్య రాజసిత్వం పార్థివస్య పశుపా ఇవత్మనా।

ఏనీతఏతే బృహతీ అభిశ్రియా హిరణ్యయీవక్వరీ బర్హిరాశాతే॥ ౬॥

తా॥ ఓ యగ్నీ! నీవుకదా అంతరిక్షమందుఁ బుట్టినదానికెల్ల నధికారివయియున్నావు! పృథివియందుఁ బుట్టినవాటికి నీశ్వరుఁడవగుచున్నావు. స్వయముగాఁ బశుపాలకుఁడువలె స్వతంత్రుఁడవగు చున్నావు. కనుక ఈవిస్తృతైశ్వర్యవంతమయినట్టి హితరమణీయమైనట్టి చిన్నశబ్దమునొనర్చుచు ద్యావాపృథువులు నీయొక్క యజ్ఞమునుబొందుచున్నవి.

౧౫౪౮. అగ్నే జుషస్వ ప్రతిహర్యత ద్వచో మన్ద్ర స్వధావ ఋతజాత సుక్రతో।

యోవిశ్వతః ప్రత్యఙ్ఙసి దరశతో రణ్వః సందృష్టౌ పితుమాఁ ఇవక్షయః॥ ౭॥

తా॥ ఓ యగ్నీ! హవిస్సును స్వీకరింపుము. ప్రియమైన ఆస్తుతిని మరలగోరుము. మదించినవాఁడా! హవిస్సులుకలవాఁడా! యజ్ఞార్థముపుట్టినవాఁడా! శుభకర్మకలవాఁడా! యేనీవుసర్వ జగత్తునకును అనుకూలుఁడవయి యున్నావో దర్శనీయుఁడవో చక్కఁగాఁజూచుటకు సంతసముపుట్టింతువో విస్తారాన్నముకల గృహస్థునివలె ఆనిన్నందఱును సేవింతురు.

## సూక్తము. ౧౪౫.

దీర్ఘతమసఋషి - అగ్నిదేవత - ౫త్రిష్టుప - తక్కినవి జగతి.

౧౫౪౯. తంపృచ్ఛతా సజగామాసవే దస చికిత్వాఁ ఈయతే సాన్వీయతే ।
తస్మిన్త్సన్తి ప్రశిష స్తస్మిన్నిష్టయః స్సవాజస్య శవసం శుష్మిణస్పతిః॥ ౧॥

దం॥ ఓ యజమానులారా! ఆయగ్ని నడుగుఁడు. అతఁడు సర్వత్ర గమనింపఁగలఁడు అతఁడెఱుఁగును అతఁడు ప్రైతన్యవంతుఁడు. అతఁడే (పోఁదగినచోటికిఁ) బోవును. శీఘ్రముగాఁ బోవును. ఆయగ్నియందుఁగావలసినవిషయములన్నియుంగలవు. అతనియందన్ని భోగములును గలవు. అతఁడన్నమునకు బలమునకు నధిపతి. బలవంతుఁడగు రాజునకుఁ గూడనీశ్వరుఁడు.

౧౫౫౦. తమిత్పృచ్ఛన్తి నసిమోవిపృచ్ఛతి స్వేనే వధీరో మనసాయ దగ్రభీత్ ।
నమృష తే ప్రథమంనా పరంవచోఽస్య క్రత్వాసచ తే అప్రదృపితః॥ ౨॥

దం॥ ఆయగ్నినే యడుగుదురు. అడిగినవాఁడు విపరీతము గానడుగఁడు. అడిగినను అతఁడు ధీరుఁడయి తన మనసుతో నేదేది గ్రహించునో దానినే చెప్పును. అగ్ని తనమాటకు ముందే మాటను సహింపఁడు. తనమాట తరువాతి మాటనుగూడ సహింపఁడు. కనుక అగ్ని గర్వకాఁడు, ఈ యగ్నియొక్క (రక్షణ) కర్మతో నందఱును బ్రదుకుచున్నారు.

౧౫౫౧. తమిద్గచ్ఛన్తి జుహ్వ స్తమర్వ తీర్విశ్వాన్యేకః శృణావద్వ చాంసిమే ।
పురుప్రైషస్త తురిర్యజ్ఞ సాధనో చ్ఛిద్రోతిః శిశురాదత్త సంరభః॥ ౩॥

దం॥ మనవిలుపులన్నియు నాయగ్నినే చెందుచున్నవి. స్తుతులన్నియు నతనినే చేరుచున్నవి. అతఁడొక్కఁడే నామాటలన్నిఁటిని వినుచున్నాఁడు. అనేకములను ప్రేరించునట్టి, తరింపఁజేయునట్టి, యజ్ఞమును సాధించునట్టి, అవిచ్ఛిన్నరక్షణముకల శిశువువలెఁ బ్రియుఁడయినట్టి యగ్ని (కార్యమందు) ద్వరగలవాఁడై హవిస్సులను స్వీకరించుచున్నాఁడు.

౧౪౫ ౪. ఉపస్థాయంచరతి యత్సమారతసద్యో జాతస్తత్సార యుజ్యేభిః ।

అభిశ్వాన్తం మృశతే నాన్ద్యే ముదే యదీంగచ్ఛన్త్యుశతీరపిష్ఠితమ్॥ ౪॥

తం॥ అధ్వర్యుఁడెపుడు (అగ్నియొక్క) ఉత్పత్తికొఱకు కాలించు వ్యాపారమును జేయుచున్నాఁడో (అంటే మథించుచున్నాఁడో అని తా.) అగ్ని యెపుడుత్పత్తి నొందెనో అపుడే ఫలములు సంపాదించుటకు సర్వత్ర సంచరించెను. ఆనందింపఁదగిన కర్మయందతని సంతోషము కొఱకు కోరిన ఆజ్యధారలు తనయందుఁ బడునపుడు, శాన్తుఁడగు యజమానుని అభిమర్శించుచున్నాడు. (అభిమర్శ = చేతితోఁ దుడుచుచు లాలించుట.)

౧౪౫ ౫. స ఈంమృగో అప్యో వనర్గురుపత్వచ్యుపమస్యాం నిధాయి ।

వ్యబ్రవీద్వయునా మర్త్యేభ్యోఽగ్నిర్విద్వాఁ ఋతచిద్ధిసత్యః॥ ౫॥

తం॥ అగ్నియే చర్మము పఱచినట్లు ఓషధులు పఱచిన వేదియందుఁ ఉంచఁబడెను. వెదకునట్టి స్వభావముగలట్టి, కర్మలకుపయోగించునట్టి వనమందు సంచరించునట్టి యీయగ్ని మరణధర్మముగల యజమానులకుఁ బ్రజ్ఞానములను ఉపదేశించును. ఏమంటే ఈయగ్ని సర్వజ్ఞుఁడు, ఉదకముల నెఱింగినవాఁడు, లేక యజ్ఞము నెఱింగినవాఁడు, సత్యమయినవాఁడుగదా!

---

## సూక్తము. ౧౪౬.

దీర్ఘతమ, త్రిష్టుప్, అగ్ని.

౧౪౬ ౧. త్రిమూర్ధానంసప్తరశ్మింగృణీషే నూనమగ్నిం పిత్రోరుపస్థే ।

నిషత్తమస్య చరతో ధ్రువస్య విశ్వాదివోరోచ నాపప్రివాంసమ్॥ ౧॥

తం॥ మూఁడు (సవనములను) తలలుగలది యేడు (ఛందసులను) కళ్లెములుకలది అంగవైకల్యములేనిది, ద్యావాపృథువులసమీపమున నున్నది (అనగా యజ్ఞరూపాగ్ని యని తా.) నిశ్చలమయిన హవిస్సుల భక్షించుచున్నదియగు నీ యగ్ని సంబంధ

మయిన యాగములు ద్యులోకమందలి దేవవిమానములన్నిటిని బూరించుచున్నవి. వానిని స్తుతింపుము. (అగ్నికిఁ గూడ నీ సూక్తమన్వయించును. ఆ పక్షమున ఏడు జిహ్వలు ద్యులోకభూలోకాంతరిక్షలోకములు మూఁడును మూఁడుతలలు. తక్కినది సమానము.)

౧౪౬౨. ఉక్షామహాఁ అభివవక్షఏనో అజరస్తస్థావిత ఊతిర్ఋష్వః ।

ఉర్వ్యాః పదో నిదధాతిసానౌ రిహన్త్యూధో అరుషాసోఅస్య॥ ౨॥

దం॥ వర్షించువాఁడు మహాత్ముఁడునగుచు భూమ్యంతరిక్షములను అగ్ని వహించుచున్నాఁడు. ఇతఁడు ముదిమిలేనివాఁడు, గొప్పవాఁడు, రక్షణములుకలవాఁడు. అతఁడు మాయజ్ఞగృహమున కభిముఖుఁడగుచున్నాఁడు. విస్తారమయిన భూమియొక్కయున్నత ప్రదేశమున (అనఁగా వేదికయందని తా.) పాదముంచుచున్నాఁడు. ఈ యగ్నిజ్వాలలు పొదుగువలెనున్న యంతరిక్షమును అంటుచున్నవి (దూడ పొదుగునాకినట్లు నాకుచున్నవని తా.)

౧౪౬౩. సమానంవత్సమభిసం చరన్తీవిష్వగ్ధేనూ విచరతః సుమేకే ।

అనపవృజ్యా అధ్వనో మిమానే విశ్వాన్కేతాఁ అధిమహోదధానే॥ 3॥

దం॥ ఒకేవత్సయగుచున్న యగ్ని కభిముఖముగ సంచరించు రెండుధేనువులయియున్న పత్నీయజమానులు శోభనకర్మవంతులై యంతట సంచరించుచున్నారు. (సమిధాజ్యములతో నగ్నిని పెంచినందున పత్నీ యజమానులు తల్లిదండ్రులు) విడువందగని మార్గములను అగ్నిచుట్టును సిద్ధపఱచుచున్నారు. గొప్పవగు సర్వప్రజ్ఞానములను అధికముగా ధరించుచున్నారు.

౧౪౬౪. ధీరాసః పదంకవయో నయన్తినానాహృదా రక్షమాణా అజుర్యమ్ ।

సిషాసన్తః పర్యపశ్యన్త సిన్ధుమావిరేభ్యో అభవత్సూర్యోనౄన్ ॥ ౪

దం॥ బుద్ధిమంతులయిన అధ్వర్యుఁడు మొదలగువారు వృద్ధినొందుచున్న యగ్నిని వేదియందుంచుచున్నారు. వారు బహుతెలిసినవారు. అనేకవిధములయిన బుద్ధులతో

నగ్నిని రక్షించుచున్నవారునయి యజ్ఞఫలముల నిచ్చుచున్న యగ్ని నన్నివిధముల సేవించుచున్నారు అన్నిటిని బుట్టించు నీయగ్ని ఇష్టి భక్తులయిన మనుష్యుల కొఱకుఁ బ్రత్యక్షమయ్యెను.

౧౫౫౬. దిదృక్షేణ్యః పరికాష్ఠాసు జేన్య ఈళేన్యో మహో అర్భాయ జీవసే ।
పురుత్రా యదభవత్సూరహైభ్యో గర్భేభ్యో మఘవా విశ్వదర్శతః ॥ ౫॥

దం॥ ఈ యగ్ని అనుగ్రహదృష్టికలవాఁడై దిక్కులందు సర్వత్రా కనంబడుచు స్తుతింపఁదగి గొప్పవారగు దేవతలకుఁ జిన్నవారగు యజమానులకు రక్షణచేయుటకై యున్నాఁడు. అందుచేతనే యనేకచోట్ల హవిరన్నముగల్గి సర్వమునుజూచుచు శిశువులవంటి యీయజమానులను బ్రసవించుచున్నాఁడు.

---

## సూక్తము. ౧౪౭.

పూర్వసూక్తవతు.

౧౫౫౭. కథా తే అగ్నే శుచయన్త ఆయోర్దదాశుర్వాజేభి రాశుషాణాః ।
ఉభే యత్తోకే తనయే దధానా ఋతస్య సామన్రణయన్త దేవాః ॥ ౧॥

దం॥ ఓ యగ్నీ! నీకిరణములు వెలుఁగును గలిగించుచు (హవిస్సుల) శీఘ్రముగా నందుకొనుచు నన్నములతోఁ గూడిన యాయుర్దాయమును ఎట్లిచ్చుచున్నవి? ఏమంటే అన్నాయువుల రెంటిని, కొమాళ్లను ధరించినట్లు; ధరించు యజమానులు యజ్ఞమందలి సామమన్త్రములను ఉచ్చరించుచుందురు. (వారి స్తుతి గానముచేతనే వారి కన్నాయువులు కలుగుచున్నవని తా.)

౧౫౫౮. బోధా మే అస్య వచసో యవిష్ఠ మంహిష్ఠస్య ప్రభృతస్య స్వధావః ।
పీయతి త్వో అను త్వో గృణాతి వన్దారుస్తే తన్వం వన్దే అగ్నే ॥ ౨॥

దం॥ అత్యన్తమూనవంతుఁడవయిన ఓ యగ్నీ! హవిస్సులన్నముగాఁ గలవాఁడా! మిగుల పూజ్యమయిన ఉత్కృష్టముగా సంపాదించిన నా యీస్తుతియొక్క రీతిని దెలిసికొనుము. అగ్నీ! ఒకఁడు (యాగమును) విరోధించును. ఒకఁ డనుకూలుఁడై స్తుతించును. (అందులో) స్తుతించునట్టి నేను నీ మూర్తిని స్తుతించుచున్నాను.

౧౪౭-౧. యేపాయవో మామతేయన్తే అగ్నేపశ్యన్తో అన్ధం దురితా దరక్షన్ ।

రరక్ష తాన్సుకృతో విశ్వవేదా దిప్సన్త ఇద్రిపవో నాహ దేభుః॥ 3॥

దం॥ అగ్నీ! నీసంబంధమయిన యేరక్షణములు మమతాపుత్రుని జూచుచున్నదై గ్రుడ్డితనమును బోఁగొట్టి రక్షించినవో సుఖకరములయి సర్వము నెఱింగిన యారక్షణములు నీవద్దనున్నవి. హింసకులయిన శత్రువులిఁక మమ్ము బాధింపలేరు.

౧౪౭-౨. యోనో అగ్నే అరరివాఁ అఘాయురరాతీవా మర్చయతి ద్వయేన ।

మన్త్రోగురుః పునరస్తుసో అస్మా అనుమృక్షీష్ట తన్వం దురుక్తైః॥ ౪॥

దం॥ ఓ యగ్నీ! ఎవఁడేని మాకుఁ బాపము దలచినవాఁడును, మాకివ్వవలసిన దానిని నోటితోనో, శరీరముతోనో అడ్డుపెట్టుచు బాధించువాఁడును గలఁడో మరల నా బాధలు వానికే అధికముగా నగునుగాక ఆమరుక్తులచేత వానిశరీరమే తుప్పుకొని పోవుగాక. (నశించుఁగాత తా.)

౧౪౭-3. ఉతవా యః సహస్య ప్రవిద్వాన్మర్తో మర్తం మర్చయతి ద్వయేన ।

అతః పాహి స్తవమానస్తువన్త మగ్నే మాకిర్నో దురితాయ ధాయీః॥ ౫॥

దం॥ మఱియు నో బలపుత్రుఁడా! (బలముతో మథనము చేసినందునఁ బుట్టినవాఁడుకనుక), అగ్నీ! బాగుగాఁ దెలిసిన యే మర్త్యుఁడు (మీఁద వివరించిన) రెండు విధముల బాధలను మనుష్యులకుఁ గలిగించునో స్తుతింపఁబడిన ఓ యగ్నీ! స్తుతి చేయు నన్ను ఆ బాధనుండి రక్షింపుము. వాఁడు చేయుపాపమునకు దొఱకకుండ రక్షింపుము.

## సూక్తము. ౧౪౮.

### పూర్వోక్తము.

౧౫౬౪. మథీద్యదీం విష్టోమాతరిశ్వా హోతారం విశ్వాప్సుం విశ్వదేవ్యమ్ ।
నియందధుర్మనుష్యాసు విక్షుస్వర్ణచిత్రం వపుషే విభావమ్॥ ౧ ॥

దం॥ దేవతలను బిలుచునట్టి అనేకరూపములుకలట్టి సర్వదేవతలకుపయోగించు నట్టి యీ యగ్నిని వర్షవాయువు కఱ్ఱలలోఁ బ్రవేశించినవాఁడై మథించెను. బుద్ధి శాలురయిన ప్రజలు యజ్ఞసిద్ధికై వివిధప్రకాశము గలిగి కోరఁదగిన సూర్యునివలెను ఉంచుకొనిరి.

౧౫౬౫. దదానమిన్నదదభన్త మన్మాగ్నిర్వరూథం మమతస్య చాకన్ ।
జుషన్త విశ్వాన్యస్య కర్మోపస్తుతిం భరమాణస్య కారోః ॥ ౨ ॥

దం॥ అగ్నికొఱకు స్తుతిచేయుచున్న నన్ను శత్రువులు హింసింపఁజాలరు. స్తుతి చేయుచున్న నాస్తుతిని నా సమస్తకర్మలను, సేవించుచున్నారు.

౧౫౬౬. నిత్యేచిన్నుయం సదనేజగృభ్రే ప్రశస్తిభి ర్దధిరే యజ్ఞియాసః ।
ప్రణయన్త గృభయన్త ఇష్టావశ్వాసో నరథ్యోరారహాణాః ॥ ౩ ॥

దం॥ యజ్ఞముసేయువారు ఏ యగ్నిని మథించి నిత్యగృహమందు (గార్హపత్యము) శీఘ్రముగా నిల్పిరో స్తుతులచే ధరించిరో యజ్ఞము నిమిత్తము గ్రహించిన యా యగ్నిని, రథమునగట్టబడి వేగముగా నడుచు గుఱ్ఱమునువలె; ఇష్టమయిన చోటికి గొంచుఁబోవుచున్నారు. (గార్హపత్యాగ్నిని మొదటనిలిపి దానిలోనుండియే ఆహవనీయ దాక్షిణాగ్నులు ప్రణయింతురు = సృజింతురు.)

౧౫౬౭. పురూణిదస్మో నిరిణాతి జమ్భై రాద్రోచతేవన ఆవిభావా ।
ఆదస్య వాతో అనువాతి శోచిరస్తుర్నశర్యామసనామనుద్యూన్ ॥ ౪ ॥

ద॥ బహుళవస్తువులను గాల్చివేయు నీయగ్ని దంతములవంటి జ్వాలలతో వనమం దనేక వృక్షములను భస్మము చేయును. అనంతరము వనమందు వివిధప్రకారవంతుడై సర్వత్ర ప్రజ్వలించుచున్నాడు. తరువాత నితని జ్వాలలను, ఎగురునట్టి బాణములను విలుకాడు విసరునట్లు, అనుకూలవాయువు ప్రతిదినమందును విసరుచునే యుండును

౧౫౩౭. నయంరిపవో నరిషణ్యావో గర్భే సంతం రేషణా రేషయ.తి।

అంధాఅపశ్యా నదభన్న భిఖ్యానిత్యాసఈం ప్రేతారో అరక్షన్ ॥ ౫॥

ద॥ గర్భమువలె రక్షకమగు నరణియందున్న యే యగ్నిని హింసాస్వభావులయిన నరులు హింసింపజాలరు. ఈతని మహాత్మను జ్ఞానము లేనివారు, గన్నులు కానరానివారును హింసింపలేరు. నిత్యులై యగ్నిని దృప్తిచేయువారు దీనిం గాపాడుకొనుచున్నారు.

---

## సూక్తము. ౧౪౯.

దీర్ఘతమ, విరాటుఛంద, అగ్నిదేవత.

౧౫౩౮. మహఃసరాయ ఏషతే పతిర్దన్నిన ఇనస్యవసునః పదఆ।

ఉపధ్రజన్తమద్రయో విధన్నిత్॥ ౧॥

ద॥ పూజ్యమగు ధనమున కధిపతియైన ఆ యగ్ని యిష్టము నిచ్చుచు నభిముఖముగా మా దేవయజనస్థానము జేర్చి నడచును. అతడధికారుల కధికారి. అట్టి యగ్నిధనములకు నివాసమయిన వేదికయందుండెను. మమ్ముం జెందియున్న యీ యగ్నిని (అభిషవ) శిలలు పట్టుకొని యజమానులు సేవించుచున్నారు.

౧౫౩౯. నయోనృషా నరాం నరో దస్యోః శ్రవో భిరస్తి జీవపీతసర్గః।

దం॥ ఆ యగ్ని మనుష్యులకువలె ద్యావాపృథివీ లోకములకుంగూడ వర్షమును గురిపించువాఁడై, కీర్తికలవాఁడై ప్రవర్తిలె. ఏమంటె నానావిధప్రాణులచేత ననుభవింపఁబడిన సృష్టికలవాఁడయి యే యగ్ని గర్భాశయమందుఁ బ్రవేశించి (రేతస్సును) దేహముగా మార్చును. (శరీరమందున్న జఠరాగ్ని గర్భమందు సంయోగకాలమునఁబడినవీర్యమును దేహముగా మార్చును.)

౧౫౭౧. ఆయః పురం నార్మిణీ మదీదేదత్యః కవిర్నభన్యో౩ నార్వా ।

సూరో నరురుక్వాఞ్ఛతాత్మా॥ ౩॥

దం॥ ఏ యగ్ని యజమానుల ఉత్తరవేది స్థానమును బ్రకాశింపఁజేయుచున్నాఁడో ఆ యగ్ని తాఁగోరిన చోటికిఁ బోఁగలవాఁడును మేధావియు వేగముగల యాకాశ వాయువువలె గమనించువాఁడు. (ఇంద్రవరుణాది సర్వదేవతలు నగ్నిరూపులే యసి తా.)

౧౫౭౨. అభిద్విజన్మా త్రీరోచనాని విశ్వారజాంసి శుశుచానో అస్థాత్ ।

హోతాయజిష్ఠో అపాంసధస్థే॥ ౪॥

దం॥ రెంటివల్లఁబుట్టి (అరణులు, లేక ద్యావాపృథువులు) యీ యగ్ని మూఁడు లోకములను, సర్వలోకములను అంతటను బ్రకాశింపఁ జేయుచు దేవతను బిలచువాఁడైయాగకర్తయగుచుఉదకములున్నచోటనున్నాఁడు. (ఉదకములున్నచోటాకాశమునకు వేషము.)

౧౫౭౩. అయం సహోతాయో ద్విజన్మా విశ్వాదధేవార్యాణి శ్రవస్యా ।

మర్తోయో అస్మై సుతుకో దదాశ॥ ౫॥

దం॥ ఎవఁడు రెండింటివల్ల బుట్టెనో, ఎవఁడు హోమముగలిగించునో వాఁడు అన్నములను (= హవిస్సులు) గోరుచు సకలవరములను ధరించుచున్నాఁడు. అట్టి యగ్నికొఱకు ఏ మనుష్యుఁడు హవిస్సుల నిచ్చునో వాఁడు మంచి కొడుకులు గలవాఁడగును.

## సూక్తము ౧౫౦.

దీర్ఘతమ, అగ్నిదేవ, ఉష్ణిక్ఛం.

౧౫౭౪. పురుత్వా దాశ్వాన్వోచే రిరగ్నేతవస్విదా ।
తోదస్యేవ శరణ ఆమహాస్య॥ ౧॥

ద॥ ఓ యగ్నీ! నిన్ను బహువిధముల స్తుతింతును. బహుదాతవు నీవు. నీయొక్క ఆభిముఖ్యము చేతనే హవిస్సులిచ్చువాఁడనయి, అధికారియింట నౌకరు సేవించునట్లు సేవించుచుంటిని.

౧౫౭౫. వ్యనినస్య ధనినః ప్రహోషే చిదరరుషః ।
కదాచనప్రజిగతో అదేవయోః॥ ౨॥

ద॥ నిన్ను స్వామిగాఁ గొలువని వానికిని ధనముగలిగి హోమమునకు దానినుపయోగింపని వానికిని, ఎప్పుడును దేవతలను గొలువని వానికిని, స్తుతింపని వానికిని, ఎపుడును నీవు ధనాది కోరిక లివ్వకుమని నేను నొక్కివక్కాణించుచున్నాను.

౧౫౭౬. సచన్ద్రో విప్రమర్త్యోమహో వ్రాధన్తమోదివి ।
ప్రప్రేత్తే అగ్నే వనుషః స్యామ॥ ౩॥

ద॥ మేధావంతుఁడవైన యో యగ్నీ! యే మనుష్యుఁడు నిన్ను యజించునో వాఁడు ద్యులోకమందుఁ జంద్రుఁడై యుండును. నీవు గొప్పదేవతలలోఁ గొప్పవాఁడవు. ఓ యగ్నీ! నీ భక్తులమై యత్యంతము గొప్పవారమై యున్నాము.

## సూక్తము. ౧౫౧

దీర్ఘతమ, మిత్రావరుణదేవ, జగతీఛం.

౧౫౭౭. మిత్రం నయం శిమ్యాగోషు గవ్యవఃస్వాధ్యో విదథే అప్సు జీజనన్ ॥
అరేజేతాం రోదసీపాజసాగిరాప్రతిప్రియం యజతం జనుషామవః ॥ ౧ ॥

ద॥ గోవులుకోరి ధ్యానించు యజమానులు గోవుల నిమిత్తము సామర్థ్యముచేత సూర్యునివంటి వైద్యుతాగ్నియై యున్నటువంటి సర్వప్రాణులకుఁ బ్రియమైన యాగము చేయఁదగినట్టి యే యగ్నిని రక్షణముకొఱకుఁ బుట్టించిరో అట్టి యగ్నియొక్క బలముచేతను, ధ్వనిచేతను, ద్యావాపృథువులు కంపించినవి.

౧౫౭౮. యద్ధత్యద్వాం పురుమీళ్హస్యసోమినః ప్రమిత్రాసోనదధిరే స్వాభువః ।
అధక్రతుం విదతంగాతుమర్చత ఉతశ్రుతం వృషణా పస్త్యావతః ॥ ౨ ॥

ద॥ మిత్రావరుణులారా! ఏకారణముచేత సోమయాజిని మీరు కోర్కెల నివ్వ వలసి మిత్రులవలెఁ బోషించుచున్నారో ఆకారణముచేత మీ గమనమును బూజించు వాని కర్మను దరువాతను తెలియుఁడు. వర్షదాతలారా! మఱియు మీరు యజ్ఞశాల గల యజమానుని స్తోత్రమును వినుఁడు.

౧౫౭౯. ఆవాం భూషన్ క్షితయో జన్మరోదస్యోః ప్రవాచ్యం వృషణా దక్షసేమహే ।
యదీమృతాయ భరథో యదర్వతే ప్రహోత్ర యాశిమ్యావీథో అధ్వరమ్ ॥ ౩ ॥

ద॥ (కోర్కెలు) వర్షించునట్టి మిత్రావరుణులారా! ద్యావాపృథువులచే నుతింపబడిన మీ జననమును గొప్పబలము కొఱకు యజమానులలంకరించుచున్నారు ఏకారణమువల్ల యజ్ఞసామర్థ్యమును, ఏకారణముచేత మిమ్ముఁ బొందిన వారికి నిష్టఫలమును మీరు ఇచ్చుచున్నారో ఆకారణముచేత స్తుతిరూపవాక్కువల్లను (హవిః ప్రదాన) కర్మవల్లను యజ్ఞమును బొందుచున్నారు.

౧౫౮౦. ప్రసాక్షితిరసురయా మహిప్రియఋతావానా వృతమా ఘోషథో బృహత్ ।

యువందివో బృహతో దక్షమాభువం గాంన ధుర్యుపయుఞ్జాథే అపః॥ ౪॥

దం॥ బలవంతులగు నో మిత్రావరుణులారా! మీ యిద్దఱి ఏ స్థానము విశాలమై, ప్రియమైనదియో దానియందుఁ గూరుచుండుడు. కూర్చొని యాగకర్తలగు మీరు గొప్పదగు మాయజ్ఞమును సంపూర్ణము చేయుఁడు, ఏమంటే, మీరు గొప్పదగు ద్యులోకాగ్రమందుండి తృప్తిని గలిగించునట్టి సర్వత్ర ఉండునట్టి కర్మను (అనఁగా సోమయాగమును) శరీరపుష్టికై యావును సేవించునట్లు సేవించుచున్నారు.

౧౫౮౧. మహీ అత్రమహినావార మృణ్వథో౽రేణ వస్తుజఆ సద్మన్ధేనవః ।

స్వరన్తితా ఉపరతాతి సూర్యమానిమ్రుచ ఉషస స్తక్వ వీరివ॥ ౫॥

దం॥ విశాలమయిన యీ పృథివియందు నే ధేనువులకుఁ గోరఁదగిన స్థలమును సంపాదించితిరో ఆ ధేనువులో మిత్రావరుణులారా! పాడిగలిగి నిర్దుష్టములయి మంద లలోఁగలవు. ఆ యావులంతరిక్షమందు సూర్యునింజూచి ఉదయాస్తమయములందు, దొంగను బట్టుకొనువాఁడఱచునట్లు,అఱచుచు సంచరించుచున్నవి. (ద్యావాపృథువుల కధిదేవతలు మిత్రావరుణులగుటచేత సుఖసంచారము జంతువులకు తదధీనమని తా.)

౧౫౮౨. ఆవామృతాయకే శినీ రనూషతమిత్రయత్ర వరుణా గాతుమర్చథః ।

అవత్మనా సృజతం పిన్వతం ధియోయువం విప్రస్య మన్మనామి రజ్యథః॥ ౬॥

చం॥ మిత్రావరుణులారా! మీరిద్దఱును ఏ యాగమునకు వత్తురో ఆ యాగ మందు అగ్నియొక్క కేశములవంటి జ్వాలలు మీకు హవిస్సుల నందించుచున్నవి. స్వయముగా వర్షము కురిపించుడు. మాకర్మలను వృద్ధినొందింపుడు. మేధావియగు యజమానుని స్తుతులకు మీరీశ్వరులై యున్నారు.

౧౫౮౩. యోవాంయజ్ఞైః శశమానో హదా శతికవిర్హోతాయజతిమన్మసాధనః ।

ఉపాహతం గచ్ఛథో వీథో అధ్వరమచ్ఛాగిరః సుమతింగంతమస్మయూ ॥౭॥

దం॥ ఏ యజమానుఁడు మిమ్ము యాగములో స్తుతించుచు హవిస్సుల నిచ్చుచున్నాఁడో ఎవఁడు మేధావియై తగిన సాధనములతో యజ్ఞము నాచరించుచున్నాఁడో యాయజమానునిగూర్చి చనుఁడు, అతని యజ్ఞముఁగోరుఁడు. మమ్ముఁ గోరుచున్న మీరు మాస్తుతులను గూర్చిరండు.

౧౫౮౪. యువాం యజ్ఞైః ప్రథమా గోభి రఞ్జతబుతా వానామనసో న ప్రయుక్తిషు ।
భరన్తి వాం మన్మనా సంయతా గిరో దృప్యతా మనసా రేవదాశాథే॥ ౮॥

దం॥ వర్షోదకమునిచ్చు మిత్రావరుణులారా! మొదటివారైన మిమ్ము (స్తుతి) వాక్కులతో యాగప్రయోగములలో యజమానులు మీయందు మనసుంచి పూజించుచున్నారు. మిమ్ముఁ జెందిన స్తుతులను మనసుతోఁ గూర్చుచున్నారు, కనుక తిరస్కారము లేని మనసుతో మీరు ధనముగలిగించు మాకార్యము నవలంబించుచున్నారు

౧౫౮౫. రేవద్వయో దధాథే రేవదాశాథే నరా మాయాభి రితఊతిమాహినమ్ ।
నవాం ద్యావో హభిర్నోత సిన్ధవో న దేవత్వం పణయో నానశుర్మఘమ్॥ ౯॥

దం॥ మిత్రావరుణులారా! మీరు ధనముతోఁగూడిన యన్నమును ధరించుచున్నారు. కనుకనే మమ్ముఁగూర్చి గమనించు మీ ప్రజ్ఞాలచేత నతిమహత్తైన ధనయుక్తాన్నమును మాకిచ్చుచున్నారు రాత్రియుఁ బవలును మీ దేవత్వమును బొందలేదు. నదులుఁగూడఁ బొందలేదు. అసురులును బొందలేరు, మీకున్నధనము వారికి లేదు.

---

సూక్తము. ౧౫౨.

దీర్ఘతమఋషి. త్రిష్టుప్ఛందః, మిత్రావరుణదేవత.

౧౫౮౬. యువం వస్త్రాణి పీవసా వసాథే యువో రచ్ఛిద్రా మన్తవో హ సర్గాః ।
అవాతిరతమనృతాని విశ్వ ఋతేన మిత్రా వరుణా సచేథే॥ ౧॥

దం॥ మిత్రావరుణులారా! చినుగులు లేని వస్త్రములను (ఇచట కాన్తులే వస్త్రములుగా వాడెను) మీరు కట్టుకొనుచున్నారు. మీ సృష్టికార్యములు అవిచ్ఛిన్నములై యొన్నపగినవి. ఇట్టి మీరు సకల పాపములను నశింపఁజేయుచున్నారు. మీరు సత్యముతోఁగూడి యున్నారు.

౧౫౮౭. ఏతచ్చన త్వో వి చికేతదేషాం సత్యో మన్త్రః కవిశస్త ఋఘావాన్ ।
త్రిరశ్రింహన్తి చతురశ్రిరుగ్రో దేవనిదో హ ప్రథమా అజూర్యన్ ॥ ౨॥

దం॥ వీరిద్దరిలో నొకఁడే మెచ్చఁదగిన కర్మ నాచరించెను ఆ యొక్కఁడును ఇతరులచే బాధింపరానివాఁడు, ఆలోచనకలవాఁడు, బుద్ధిమంతులచేత నుతింపఁబడువాఁడు శత్రువుల హింసించువాఁడు మూఁడంచుల యాయుధముగల శత్రువును నాలుగంచుల యాయుధముతో జయించుచు ఉగ్రుఁడై చంపును. దేవనిందకులు స్వయముగానే మొట్టమొదటనే నశింతురు (దేవతాస్తుతి చేయువాఁడు ఒకఁడు నింద చేయువాఁడు రెండవవాఁడని తా)

౧౫౮౮. అపాదేతి ప్రథమా పద్వతీనాం కస్తద్వాం మిత్రావరుణా చికేత ।
గర్భో భారం భరత్యా చిదస్య ఋతం పిపర్త్యనృతం నితారీత్ ॥ ౩॥

దం॥ ఓ మిత్రావరుణులారా! పాదములుగల జంతువులకంటె ముందుగానే పాదములులేని యుషస్సువచ్చుచున్నది. (సూర్యుని రథముమీఁదనే వచ్చుటచేతఁ బాదములు లేవని తా) మీ యిద్దఱి యాప్రసిద్ధకర్మ నెవరెఱుంగుదురు? ఈ లోకము యొక్క భారము మీ శిశువగు(సూర్యుఁడు) భరించుచున్నాఁడు. అతఁడు సత్యమును (అనఁగా ప్రకాశమని తా.) పూరించును. అనృతమును (అనగా నంధకారమును) నశింపఁజేయును.

౧౫౮౯. ప్రయన్తమిత్పరిజారం కనీనాం పశ్యామసి నోపనిపద్యమానమ్ ।
అనవపృగ్ణా వితతా వసానం ప్రియం మిత్రస్య వరుణస్య ధామ ॥ ౪॥

దం॥ సొగసయిన కన్యకలగు ఉషస్సులకు జారుఁడయిన సూర్యుని నడచుచున్న వానిగానే చూచుచున్నాము. క్షణమైనఁ గూర్చుండుటఁ జూడము. ఆ సూర్యుఁడు విడివిడిగా వ్యాపించిన తేజస్సులను వ్యాపింపఁ జేయుచున్నాఁడు. జగత్తునకుఁ బ్రియుఁడు మిత్రునకు, వరుణునకుఁ బ్రీతికరమైన నివాసస్థానమయి యున్నాఁడు.

౧౫౯౦. అనశ్వో జాతో అనభీశురర్వా కనిక్రదత్పతయదూర్ధ్వసానుః ।

అచిత్తం బ్రహ్మ జుజుషుర్యువానః ప్రమిత్రే ధామ వరుణే గృణన్తః ॥ ౫॥

దం॥ ఆ సూర్యుఁడు గుఱ్ఱాలును, కళ్ళ్యాలును లేకుండ శీఘ్రముగా రథమును నడిపించుచు ప్రకాశము గలిగించుచు మీఁదమీఁదను ఎత్తుగా గమనించుచున్నాఁడు. మనస్సున కెఱుంగ శక్యముగాని పూర్వోక్తకర్మను మిత్రునియందును వరుణునందును ఆధారపడినదానిగా నారోపించుచు మిత్రావరుణుల సామర్థ్యమును స్తుతించుచు మిక్కిలిగా మనుష్యులు సేవించుచున్నారు

౧౫౯౧. ఆ ధేనవో మామతేయమవన్తీర్బ్రహ్మప్రియం పీపయన్త్సస్మిన్నూధన్ ।

పిత్వో భిక్షేత వయునాని విద్వానాసావివాసన్నదితిమురుష్యేత్ ॥ ౬॥

దం॥ మమతా పుత్రుడయిన (మమతయను స్త్రీ) దీర్ఘతముఁడను నన్ను గర్మయందాసక్తిగల వానిని. రక్షించుచు గోవులు తమ పొదుగులందున్న క్షీరముతోఁ దృప్తి నొందించుఁగాక (మిత్రావరుణులే పొదుగలో పాలుగలిగింతురట) హవిస్సుల నిచ్చిన దీర్ఘతముఁడు కర్మజ్ఞానముకల్గి హోమశిష్టాన్నమును నోటితో మిమ్ము నడుగుగాక. మిమ్ము సేవించుచుఁ గర్మను పరిపూర్తిగలిగించి కాపాడునుగాక.

౧౫౯౨. ఆ వాం మిత్రావరుణా హవ్యజుష్టిం నమసా దేవావవసా వవృత్యామ్ ।

అస్మాకం బ్రహ్మ పృతనాసు సహ్యా అస్మాకం వృష్టిర్దివ్యా సుపారా ॥ ౭॥

దం॥ మిత్రావరుణదేవతలారా! స్తుతింపబడి రక్షణకొఱకు మాటిమాటికిని హవిస్సును భక్షింపుడు. ఇపుడు మేము చేయుచున్న కర్మయుద్ధమునందు శత్రువులను సహింపుఁగాక. ద్యులోకమునుండి కలుగువర్షము మాకుఁ దృప్తిని గలిగించునదగుఁగాక.

## సూక్తము, ౧౫౩.

పూర్వసూక్తవతు.

౧౫౯౩. యజామహే వాంమహః సజోషాహవ్యేభిర్మిత్రావరుణా నమోభిః ।
ఘృతైర్ఘృతస్నూ అధయద్వామస్మే అధ్వర్యవోనధీతి భిర్భరంతి ॥ ౧

దం॥ నేతిని స్రవింపఁజేయు మిత్రావరుణులారా! సమాన ప్రీతికలవారమై (యజమానఋత్విజులము) హవిస్సులతోను, నేతులతోను, నమస్కారములతోను మహాత్ములగు మిమ్ముఁ బూజింతుము. మఱియు నేకారణముచేత మమ్మును మా అధ్వర్యులను స్వకర్మలచేతఁ బోషించుచున్నారో ఆ కారణముచేతఁ బూజింతుము.

౧౫౯౪. ప్రస్తుతి ర్వాంధామనప్రయుక్తి రయామి మిత్రా వరుణా సువృక్తిః ।
అనక్తియద్వాం విదథేషు హోతాసుమ్నంవాం సూరిర్వృషణా వియక్షన్॥ ౨॥

దం॥ మిత్రావరుణులారా! మీయాగమును గూర్చిన సంకల్పము మాత్రమే మీ తేజస్సును మావద్దనుంచుచున్నది. మీ మనస్సు నాకర్షించిన వారమయితిమి. ఓ వర్షదాతలారా! యజ్ఞములందు మిమ్ముఁగూర్చి మాహోత యెపుడు హవిస్సుల ర్పించునో యపుడు మీ మాహాత్మ్యమెఱింగిన నేను యాగముసేయ నిశ్చయించినవాఁడనై మీవల్ల సుఖమును బొందుచున్నాను. (యజమానుని వాక్యమిది.)

౧౫౯౫. పీపాయధేనురదితి ఋ్ఋతా యజనాయ మిత్రా వరుణా హవిర్దే ।
హినోతియద్వాం విదథే సపర్యన్స రాత హవ్యో మానుషో నహోతా॥ ౩॥

దం॥ ఆరాతహవ్యుఁడు (రాజుపేరు) మిమ్ము, హోతే యజమానుని ప్రీతినొందించునట్లు ఎపుడు తృప్తి నొందించుచున్నాడో అపుడు మిత్రావరుణులారా! మీ యజ్ఞమందు హవిస్సులిచ్చిన యజమానునికొఱకుఁ బ్రియమయిన గోవు బహుక్షీరయయి తృప్తిసెపఱచుఁగాక.

౧౫౩-౪. ఉతవాం విక్షుమద్యాస్వన్ధో గావ ఆపశ్చ పీపయన్త దేవీః ।

ఉతో నో అస్యపూర్వ్యః పతిర్దన్వీతం పాతం పయస ఉస్రియాయాః॥ ౪॥

దం॥ మిత్రావరుణులారా! మీ యన్నములయిన క్షీరాదులచేతను పురోడాశాదులచేతను శోభిల్లు గోవులును ఉదకములును మీవల్ల హర్షించు ప్రజలకుఁ దృప్తి నిగలిగించుఁగాక. మఱియు ప్రాచీనపాలకుఁడగు నగ్ని మా యీయజమానునకు దాతయగుఁగాక, పాఁడిమొదవుయొక్క క్షీరమును ద్రావుఁడు.

---

## సూక్తము. ౧౫౪.

దీర్ఘతమ, త్రిష్టుప్ఛం, విష్ణుదేవత.

౧౫౪-౧. విష్ణోర్నుకం వీర్యాణిప్రవోచం యః పార్థివానివిమమేరజాంసి ।

యో అస్కభాయ దుత్తరంసధస్థం విచక్రమాణ స్త్రేధోరుగాయః ॥ ౧॥

దం॥ విష్ణువుయొక్క వరకర్మలను అతిశీఘ్రముగాఁ జెప్పుచున్నాను. పృథివీసంబంధమైన (మూఁడు) లోకములను మఱియు నావిష్ణువే విశేషముగా సృజించెను. మఱియు నావిష్ణువే అన్నిటికి మీఁదనున్న లోకమును నిశ్చలముగా స్థాపించెను. బహుమందిచేతను స్తుతింపఁబడువాఁడై మూఁడువిధములుగా నడచి లోకములను సృజించెను. (త్రివిక్రమావతారము సూచన)

౧౫౪-౨. ప్రతద్విష్ణు స్తవతే వీర్యేణమృగో నభీమః కుచరోగిరిష్ఠాః ।

యస్యోరుషు త్రిషు విక్రమణే ష్వధిక్షియన్తి భువనానివిశ్వా॥ ౨॥

దం॥ కుత్సితముగా హింసించునట్టి పర్వతము మీఁదనివసించునట్టి భయంకరమైనట్టి మృగమువలె ఆవిష్ణువు వరకర్మలచేత నందఱిచేతను స్తుతింపఁబడుచున్నాఁడు. మఱియు నావిష్ణువుయొక్క విశాలమయిన మూఁడడుగులందు సమస్తలోకములు నిమిడియున్నవి.

౧౫౯౯. ప్రవిష్ణవే శూషమేతు మన్మగిరిక్షిత ఉరుగాయాయవృష్ణే ।

యఇదం దీర్ఘం ప్రయతం సధస్థమేకో విమమే త్రిభిరిత్పదేభిః ౩॥

టీ॥ బహుమందిచే స్తుతింపఁబడినట్టి మంత్రమందు; లేక ఉన్నత స్థలమందు నివసించునట్టి ఆవిష్ణువు కొఱకు గొప్పదియు మేము నిర్మించినదియు నగు స్తోత్రము చెందుఁగాక. మఱియు నావిష్ణువు ఈ కనంబడుచున్న విశాలమయిన ఏకరీతినున్న కలిసియున్న యీ లోకమును మూఁడుపాదములతోను ఒక్కఁడే ఆక్రమించెను.

౧౬౦౦. యస్యత్రీ పూర్ణా మధునా పదాన్యక్షీయమాణాస్వధయామదన్తి ।

యఉత్రిధాతు పృథివీముతద్యామేకో దాధార భువనానివిశ్వా॥ ౪॥

టీ॥ ఏ విష్ణువుయొక్క మధురమైన పూర్ణమయిన మూఁడు పాదములు ఎప్పుడును అన్నముచే క్షీణింపనివై (ఆశ్రితులను) మదింపఁజేయుచున్నవి. భూమిని మఱియు ద్యులోకమును ఎవఁడయితే సమస్త లోకములను ఒక్కఁడే మూఁడుధాతువులుకల వాటినిగా నుత్పత్తిచేసెను. (పృథివ్యప్తేజస్సులు మూఁడు ధాతువులు.)

౧౬౦౧. తదస్య ప్రియమభిపాథో అశ్యాంనరో యత్రదేవయవో మదన్తి ।

ఉరుక్రమస్య సహిబన్ధురిత్థా విష్ణోః పదే పరమే మధ్వఉత్సః॥ ౫॥

టీ॥ దేవునిగోరి యాగములుచేసిన నరులు ఏ స్థానమందుఁ దృప్తినొందియుందురో విస్తారపాదన్యాసముగల యే విష్ణుని ఉత్కృష్టస్థానమందు మధురమైన ప్రవాహము గలదో, ఆ విష్ణునకుఁ బ్రియమైన ఆ స్థానమును నేను జేరుదునుగాక. అతఁడే యీ విధముగ నెల్లఱకు బంధువు.

౧౬౦౨. తావాం వాస్తూన్యుశ్మసిగమధ్యై యత్రగావో భూరిశృఙ్గా అయాసః ।

అత్రాహత దురుగాయస్య వృష్ణః పరమం పదమవభాతి భూరి॥ ౬॥

టీ॥ ఏ స్థానములందుఁ గిరణములు మిక్కిలి పొడవయినవి అతివిస్తారమైనవి అగుచున్నవో ఆ నివాసయోగ్యస్థానములు మీరు చేయుటకు ఓ పత్నీయజమానులారా మీకై కోరుచున్నాము. అచ్చటనేకదా బహుమందిచే స్తుతింపఁబడునట్టి, వర్షించునట్టి ఉత్కృష్టమైనట్టి, విష్ణువుయొక్క ఆ స్థానము విశాలముగాఁ బ్రకాశించుచున్నది!

—:-౦-:—

## సూ క్త ము. ౧౫౫.

దీర్ఘతమ, జగతి, విష్ణు.

౧౬౦౩. ప్రవః పాన్త మన్ధసో ధియాయతే మహే శూరాయ విష్ణవే చార్చత ।

యాసానుని పర్వతానా మదాభ్యా మహస్తస్థతురర్వతేవ సాధునా॥ ౧॥

దం॥ స్తవములం గోరునట్టి, గొప్పవాఁడయినట్టి, శూరుఁడయినట్టి విష్ణువు కొఱకు నింద్రుని కొఱకును, ఓ అధ్వర్యుఁడు మొదలగు ఋత్విజులారా! మీరు పాలించు చున్న సోమరూపాన్నమును బాగుగ సంపాదింపుఁడు. ఇష్టమయిన చోటికి గమనింప గల వేగవంతమయిన గుఱ్ఱముంబోలి గొప్పవయి యితరులకు స్వాధీనము కాని మేఘోన్నతస్థానములను ఏయిద్దఱు నాక్రమించియున్నారో ఆ యిద్దఱకును అని యన్వయము. (ఇంద్ర, విష్ణువులిద్దఱని తా.)

౧౬౦౪. త్వేషమిత్థా సమరణం శిమీవతో రిన్ద్రావిష్ణూ సుతపా వా మురుష్యతి ।

యా మర్త్యాయ ప్రతిధీయమాన మిత్కృశానో రస్తు రసనా మురుష్యథః॥ ౨॥

దం॥ ఓ యింద్రావిష్ణులారా! కర్మలవంతులయిన మీ యిద్దఱి ప్రకాశవంత మయిన యీ చక్కనిగమనము యజమానుఁడు పూజించును. (ఇచట కర్మయన మేఘములఁ జీల్చుటనికూడ నర్థము వ్రాసిరి) ఓ యింద్రావిష్ణులార! యజమానున కివ్వవలసినట్టి ఫలరూపమయినట్టి, శత్రుతిరస్కారము లేనట్టి, చలనశీలమయినట్టి, హవిస్స్థానమును మీ యిద్దఱును అగ్నినుండి ప్రవర్తింపఁ జేయుచున్నారు. (సుత + పాః= సోమముత్రాగువాఁడనికూడ.)

౧౬౦౫. తా ఈం వర్ధన్తి మహ్యస్య పౌంస్యం ని మాతరా నయతి రేతసే భుజే ।

దధాతి పుత్రో ఽవరం పరం పితుర్నామ తృతీయ మధి రోచనే దివః॥ ౩॥

దం॥ ఆ సోమరూపహవిస్సులు ఈ యింద్రుని గొప్పపౌరుషమును వృద్ధిపఱచుచు న్నవి. ఆ యింద్రుఁడు తల్లులయిన ద్యావాపృథువులకు సోమపానమువల్లఁ గలిగిన సామర్థ్యమును, రేతస్సు కొఱకును భోగము కొఱకును ప్రకాశించునట్టి సూర్యమం

డలముమీఁది భాగమందుఁ జేర్చుచున్నాఁడు. నరుఁడు ఆ సామర్థ్యమె వేఱువేఱయి తాను మూఁడవవాఁడగు తండ్రిగాను, రెండవకొడుకుగాను ఒకటవమనుమఁడుగా నగుచున్నాఁడు.

౧౬౦౬. తత్తదిదస్య పౌంస్యంగృణీ మసీనస్య త్రాతురవృకస్య మీఢుషః।

యఃపార్థివాని త్రిభిరిద్విగామ భిరురుక్రమిష్టో రుగాయాయజీవసే॥ ౪॥

దం॥ సర్వమునకుఁ బ్రభువును బరిపాలకుఁడును హింసారహితుఁడును వర్షము కురిపించువాఁడును అగు నీ విష్ణుని పౌరుషమును స్తుతికర్తలమగు మేము రక్షణకుగా స్తుతించుచున్నాము. ఏ విష్ణువు పృథివ్యాదిలోకములను మూఁడుపాదన్యాసముల తోనే పూర్తిగా నాక్రమించినాఁడో యావిష్ణు పౌరుషమని పూర్వాన్వయము.

౧౬౦౭. ద్వేఇదస్య క్రమణే స్వర్దృశో భిఖ్యాయమర్త్యో భురణ్యతి।

తృతీయమస్య నకిరా దధర్షతి వయశ్చ నపతయన్తః పతత్రిణః॥ ౫॥

దం॥ స్వర్గమును జూచినట్టి యీ విష్ణుని రెండుపాదన్యాసములను మనుష్యుఁడు స్తుతించి సేవించుచున్నాఁడు. ఈ విష్ణుని మూఁడవపాదము (అనఁగా ద్యులోకము) ఎవఁడును మనసుతోఁ దెలియలేడు. సర్వత్రగమనము చేయువాయువులు పక్షులును దెలిసికొనఁజాలవు.

౧౬౦౮. చతుర్భిఃసాకంనవతిం చనామభి శ్చక్రంనవృత్తం వ్యతీరవీవిపత్।

బృహచ్ఛరీరో విమిమాన ఋక్వభిర్యువాకుమారః ప్రత్యేత్యా హవమ్॥ ౬॥

దం॥ (ఆదిత్యరూపుఁడగు) విష్ణువు తొంబదినాల్గు గమనములచేత వివిధగతులను వృత్తమువలెఁ ద్రిప్పుచున్నాఁడు. (అనఁగా సంవత్సరమొకటి రెండయనములు, ఆయిదఋతువులు, పండ్రెండుమాసములు, ఇరువదినాల్గు పక్షములు, ముప్పది యహోరాత్రములు, ఎనిమిదిజాములు ౧+౨+౫+౧౨+౨౪+౩౦+౮=౮౨ ౧౨ ద్వాదశరాశులు = ౯౪ మొత్తము తొంబదినాల్గు) ఇట్టి కాలాత్మకవిష్ణువు గొప్ప శరీరముకలవాఁడయి వివిధశరీరములుగాఁ గనంబడుచు నన్నిఁటిలో గలిసి యధికుఁడయి యాహ్వానమునుగూర్చి వచ్చుచున్నాఁడు. (సూర్యునే విష్ణువను పేరున నిందు వాడఁబడినది.)

## సూ క్త ము ౧౫౬.

పూర్వసూక్తవతు.

౧౬౧౯. భవామిత్రో నశేవ్యో ఘృతాసుతి ర్విభూతద్యుమ్న ఏవయా ఉసప్రథాః ।
అథాతే విష్ణో విదుషాచిదర్ధ్యః స్తోమో యజ్ఞశ్చ రాధ్యో హవిష్మతా॥ ౧॥

దం॥ ఓ విష్ణూ! మిత్రునివలె సుఖముగలిగించువాఁడవు ఉదకమును బుట్టించువాఁడవు విస్తారముగా నన్నము గలిగించువాఁడవు రక్షించువాఁడవునై అన్నివిధముల గొప్పవాఁడవును నీవయియుందువుగాక. ఇట్టివాఁడవు కనుకనే నీస్తోత్రము నీమాహాత్మ్యమెఱింగిన యజమానునిచేత మాటిమాటికి హెచ్చింపఁ బడుచున్నది. నీయజ్ఞముకూడ హవిస్సులనిచ్చు నాయజమానునిచేత నారాధింపఁదగినదయ్యెను.

౧౬౨౦. యఃపూర్వ్యాయ వేధసే నవీయసే సుమజ్జానయే విష్ణవేదదాశతి ।
యోజాతమస్య మహతోమహి బ్రవత్సేదు శ్రవోభిర్యుజ్యం చిదభ్యసత్ ॥ ౨॥

దం॥ నిత్యుఁడయి వివిధజగత్కర్తయై నిత్యనూతనుఁడగుచుఁ దనంతఁదానే పుట్టిన విష్ణువుకొఱకు నేమర్త్యుఁడు హవిస్సుల నిచ్చునో, మఱియు మహాత్ముఁడగు నీతని పూజ్యమయిన జన్మము నే మనుష్యుఁడు స్తుతించునో, ఆ హవిర్దాతయు స్తుతికర్తయు నన్నము కలిగి విష్ణుస్థానమునకే చేరును,

౧౬౨౧. తముస్తోతారః పూర్వ్యంయథావిద ఋతస్య గర్భంజనుషా పిపర్తన ।
ఆస్యజానన్తో నామచిద్వివక్తన మహస్తే విష్ణో సుమతిం భజామహే॥ ౩॥

దం॥ ఓ స్తుతికర్తలారా! ఆ విష్ణువునే అనాదిసిద్ధునిగాను యజ్ఞరూపమునఁ బుట్టినవానిగాను, లేక ఉదకములు కలిగించువానిగాను ఏవిధముగాఁ దెలిసికొంటిరో ఆవిధముగ స్వయముగానే స్తుతులను సంపాదింపుడు. ఈతని నామమునే తెలియుచు నంతటను జెప్పుడు. ఓవిష్ణూ! మహాత్ముఁడవైన నీశోభనమైన బుద్ధిని మేము సేవించుచున్నాము.

౧౬౧౨. తమస్య రాజా వరుణ స్త మశ్వినా క్రతుంస చన్త మారుతస్య వేధసః।

దాధారదక్షముత్త మమహర్విదం వ్రజంచ విష్ణు స్సఖివా అపోర్ణుతే॥ ౪॥

దం॥ ఋత్విజులసమూహముకలట్టి, మేధావియగునట్టి, యజమానుని ప్రసిద్ధయాగమును వరుణుఁడు సేవించుఁగాక. అశ్వినీదేవతలు సేవింతురుగాక. విష్ణువు స్నేహముకలవాఁడై యుత్కృష్టమైన స్వర్గమును బుట్టించునట్టి బలమును ధరించెను. మేఘమునుగూడ దెఱచును.

౧౬౧౩. ఆయోవివాయ సచథాయ దైవ్య ఇంద్రాయ విష్ణు స్సుకృతే సుకృత్తరః।

వేధా అజిన్వ త్త్రిషధస్థ ఆర్యమృతస్య భాగే యజమాన మాభజత్॥ ౫॥

దం॥ ఏ విష్ణువు ద్యులోకమందుఁ బుట్టినవాఁడై మంచిఫలములిచ్చువారిలో శ్రేష్ఠుఁడగుచు యాగసాహాయ్యము కొఱకుఁ జక్కని స్తుతిఁజేసెడు యజమానునిఁగూర్చి వచ్చుఁగాక. (వచ్చి) అభిమతఫలములఁ గలిగించువాఁడయి మూఁడులోకముల నావరించిన విష్ణువు ఆర్యుఁడైయున యజమానుని ప్రీతునింజేయును. యజ్ఞభాగమతనికి నిచ్చును, (హుతశేషము యజమానుఁడు భక్షించును)

ఇట్లు మొదటి మండలమున నిరువదొకటవ యనువాకము.

---

అనువాకము. ౨౨.

సూక్తము. ౧౫౭.

అశ్వినీదేవత - దీర్ఘతమ ఋషి.

౧౬౧౪. అబోధ్యగ్నిర్జ్మ ఉదేతి సూర్యోవ్యుషా శ్చన్ద్రా మహ్యావో అర్చిషా।

ఆయుక్షాతా మశ్వినాయాతవే రథంప్రాసా వీద్దేవ స్సవితా జగత్పృథక్॥ ౧॥

దం॥ ఈ యగ్ని భూమిసంబంధియని తెలియఁబడుచున్నాఁడు. సూర్యుఁడుదయించుచున్నాఁడు. గొప్పదగు నుష తేజస్సుతో లోకమును సంతోషపెట్టుచు రక్షించుచున్నది. కనుకనే ఓ యశ్వినులారా! మీరింథమును నడచుటకుఁ బూన్చుఁడు. సవిత్రు దేవుఁడు జగత్తును వేఱువేఱుపనులలో ననుమతించుఁగాక.

౧౬౧౫. యద్యుఞ్జాథే వృషణమశ్వినా రథం ఘృతేననో మధునాక్షత్ర ముక్షతమ్ ।

అస్మాకం బ్రహ్మపృతనా సుజిన్వతం వయంధనా శూరసాతా భజేమహి॥ ౨॥

దం॥ అశ్వినులారా! వర్షమును గురిపించురథమును మీరెప్పుడు పూన్చుచున్నారో అప్పుడు మాబలమును తేనెతోను, నేతితోను తడుపుఁడు. (అనఁగా వృద్ధిపొందింపుడని తా.) మామనుష్యులలో బ్రహ్మతేజస్సు ప్రకాశించుఁగాక. శూరులతోఁ గల్గిన యుద్ధములో వారి ధనము మేము పొందుదుముఁగాక.

౧౬౧౬. అర్వాజ్త్రిచక్రో మధువాహనో రథో జీరాశ్వో అశ్వినోర్యాతు సుష్టుతః ।

త్రివన్ధురో మఘవా విశ్వసౌభగః శంనఆవక్ష ద్విపదేచతుష్పదే॥ 3॥

దం॥ మూఁడు చక్రములుకలది తేనెకలది వడిగల గుఱ్ఱములుకలది స్తుతింపఁదగినది మూఁడు నొగదండెలు కలది సర్వసౌభాగ్యములు కలది యయి యశ్వినులరథము మాకభిముఖముగా వచ్చుఁగాక. ద్విపాద చతుష్పాదజంతువులకు సుఖము గలిగించుఁగాక.

౧౬౧౭. ఆనఊర్జం వహతమశ్వినాయువం మధుమత్యానఃకశయా మిమిక్షతం ।

ప్రాయుస్తారిష్టం నీరపాంసి మృక్షతం సేధతం ద్వేషోభవతం సచాభువా॥ ४॥

దం॥ అశ్వినులారా! మాయన్నమును గొనితెండు. తేనెతో గూడిన వాక్కుతో మమ్ము తడుపుఁడు. ఆయుస్సును వృద్ధిపొందింపుఁడు. పాపములను నశింపఁజేయుఁడు, శత్రువులను నశిపజేయుఁడు (మాతో) కూరు కలిసి మెలసి యుండుఁడు.

౧౬౧౮. యువం హ గర్భం జగతీషు ధత్థో యువం విశ్వేషు భువనేష్వన్తః ।

యువమగ్నించ వృషణావపశ్చ వనస్పతీ రశ్వినా వైరయేథామ్॥ ౫॥

దం॥ అశ్వినులారా! నడచుగోవులయందు గర్భమును మీరేకదా ధరింపఁజేయుచున్నారు! మఱియు సమస్తభువనములందు గర్భమును ధరింపఁజేయుచున్నారు. ఇతర ప్రాణులకని తా. అనఁగా వర్షముద్వారా అన్నము దానివల్ల రేతస్సు (అందువల్ల గర్భమునని తా.) ఓ వర్షకర్తలారా! అగ్నిని ఉదకములను చెట్లను ప్రవర్తింపఁ జేయుచున్నారు.

౧౬౧౯. యువం హ స్థో భిషజా భేషజేభిరథో హ స్థో రథ్యా౩ రాథ్యేభిః ।

అథో హ క్షత్రమధి ధత్థ ఉగ్రా యో వాం హవిష్మాన్మనసా దదాశ॥ ౬॥

దం॥ అశ్వినులారా! ఔషధములతో మీరుకదా వైద్యులయి యున్నారు మఱియు. గుఱ్ఱాలతో రథవంతులయియున్నారు. ఇంకను మీబలమధికముకదా! కనుకనే సమర్థులారా! (మీయందుంచిన) మనస్సుతో నేయజమానుఁడు మీకు హవిస్సులిచ్చునో (వాని హవిస్సుల నందుకొనుఁడని.)

# తృ తీ యా ధ్యా య ము.

—(•)—

## సూ క్త ము. ౧౫౮.

అశ్వినీదేవత - దీర్ఘతమఋషిః త్రిష్టుప్ఛః,

౧౬౨౦. వసూ రుద్రా పురుమన్తూ వృధన్తా దశస్యతంనో వృషణా వభిష్టౌ ।

దస్రాహయద్రేక్ణ ఔచథ్యోవాం ప్రయత్సస్రాథే అకవాభి రూతీ॥ ౧॥

ద౧॥ వర్షించునట్టి యశ్వినులారా! నివాసము నిచ్చువారును దుఃఖమును బాఱం దోలువారును అభిముఖముగాఁ బూజింపఁదగినవారును అగుమీరు ఇష్టము లివ్వఁ దలుపుఁడు. ఏమనఁగా దీర్ఘతముఁడు మీ ధనమును ప్రార్థించుచున్నాఁడు, కనుక కుత్సితముకాని రక్షణలతో వరముల మిక్కిలిగా నివ్వఁదలంపుఁడు.

౧౬౨౧. కోవాందాశ త్సుమతయే చిదస్యై వసూ యద్ధేథే నమసా పదేగోః ।

జిగృతమస్మే రేవతీః పురంధీః కామప్రేణే వమనసాచరన్తా॥ ౨॥

ద౦॥ నివాసము గలిగించునట్టి యశ్వినులారా! మీ సంబంధమయిన యీ (చెప్పఁబోవు) బుద్ధికొఱకు నెవఁడుతగినట్లుగా హవిస్సులనివ్వగలడు? ఏ హేతువువల్ల భూతలమందు (అనఁగా వేదికయందని తా॥) హవీరూపమయిన యన్నముతో మంచి బుద్ధిని ధరించుచున్నారో ఆహేతువుచేతఁ గోర్కెలనిచ్చు మనసుతోఁగలసి తిరుగుచు మీరిద్దఱును శరీరధారకమగు పాఁడి మొదవులనిండు.

౧౬౨౨. యుక్తోహ యద్వాంతౌగ్ర్యాయ పేరు ర్వి మధ్యే అర్ణసో ధాయిపజ్రః ।

ఉపవామవః శరణం గమేయం శూరో నాజ్మపత యద్భిరేవైః॥ ౩॥

ద౦॥ ఓ యశ్వినులారా! సముద్రమధ్యమందు తౌగ్ర్యుని (వానిపేరు) కొఱకు మీరథమున గుఱ్ఱములు కట్టబడెనుగదా! ఆతఁడు ఒడ్డునకుఁ దేఁబడినాఁడు. కనుక వేగముగల గుఱ్ఱాలతో యుద్ధముగెల్చిన శూరునివలె మేము మీరక్షణమును ఆశ్రయింతుము.

౧౬-౨౩. ఉపస్తుతిరౌచథ్య మురుష్యే న్మామామిమే పతత్రిణీ విదుగ్ధామ్ ।

మామామేధో దశతయశ్చితో ధాక్ప్రయ ద్వాంబద్ధస్త్మని ఖాదతిక్షామ్॥ ౪॥

దం॥ ఓ యశ్వినులారా ( మనసారమిమ్ము స్తుతించుస్తుతి ఉచథపుత్రుఁడగు నన్ను (దీర్ఘతముఁడు) రక్షించును. మాటిమాటికి మారుచు నీకనవచ్చుచున్న అహోరాత్రములు ప్రాణహీనునిం జేయకుండుఁగాక. ఏ కారణమువల్ల మీవాఁడనగు నేను దాస్త్రీల్తోఁ గట్టబడి భూమిపై దొర్లుచున్నానో ఆకారణమున నన్ను రక్షింపుడు.

౧౬-౨౪ నమాగరన్నద్యో మాతృతమాదా సాయదీం సుసముబ్ధమ వాధుః ।

శిరోయదస్య త్రైతనోవితక్షత్స్వ యందాస ఉరో అంసావపిగ్ధ॥ ౫॥

దం॥ తల్లులంబోలి జగమునుబోషించు నదులు నన్ను (దీర్ఘతముని) మునిఁగి పోకుండ నుంచుఁగాక. ఏమ టే దాసులు (అనఁగా గర్భదాసులు) ఈనన్ను గట్టిగా బన్ధించి బోరగిలఁ బడఁద్రోసిరి మరియు ఈనా శిరస్సును త్రైతనుఁడను దాసుఁడు గొట్టిపెట్టినాడు. వక్షస్థలమును బుజములనుగూడ గొట్టిపెట్టెను. (దీర్ఘతముని దాసులు అతనిసేవ సేయలేక యిట్లు చేయగా నశ్వినులు రక్షించిరట- పూర్వము పుట్టగానే మనుష్యులను వారి తలిదండ్రులనుండి కొనుక్కొని నౌకరుగా నుంచు కొందురట! వారే గర్భదాసులు జ్ఞానమువచ్చినతరువాత గొన్నవారు దాసులు. వీరు కుటుంబములోవారివలెనే ఒకరినొకరు విడువవీలులేదు. అందుచేత నౌకరీ చేయలేక వారియజమానుని నిట్లుచేసిరని కథ.)

౧౬-౨౫. దీర్ఘతమామామతే యోజుజుర్వాన్దశమే యుగే ।

అపామర్థం యతీనాం బ్రహ్మాభవతి సారథిః॥ ౬॥

దం॥ దీర్ఘతమర్షి మమతాపుత్రుఁడు పదియుగములవఱకు (సుఖముగాఁ బుత్ర పౌత్రులతోఁ దులదూగెను.) తరువాత ముసలివాఁడై జీర్ణించి పురుషులుకోరునట్టి ప్రజలకు బ్రహ్మసమానుడై యుండును. దేవత్వముగూడఁ బొందును.

## సూక్తము. ౧౫౯.

దీర్ఘతమ - జగతి ద్యావాపృథివి

౧౬.౨౬. ప్రద్యావా యజ్ఞైః పృథివీ ఋతావృధా మహీ స్తుషే విదథేషు ప్రచేతసా ।
దేవేభిర్యే దేవపుత్రే సుదంససేత్థా ధియా వార్యాణి ప్రభూషతః॥ ౧॥

డం॥ యజ్ఞములను వృద్ధిపొందించునట్టి, విశాలములునట్టి, యజ్ఞములందు మాకుఁగడలిక కలిగించునట్టి ద్యావాపృథువులను స్తుతించుచున్నాను. అవి యజమానులచేత సేవింపబడినవై శుభకర్మలుకలవై సత్యమయిన బుద్ధితోఁ గోర్కెలను మాకిచ్చుగాక.

౧౬.౨౭. ఉత మన్యే పితురద్రుహో మనో మాతుర్మహి స్వతవస్తద్ధవీమభిః ।
సురేతసా పితరా భూమ చక్రతురురు ప్రజాయా అమృతం వరీమభిః॥ ౨॥

డం॥ మరియు ద్రోహముచేయని తండ్రియగు ద్యులోకముయొక్క స్వంతబలమును ఆ మనస్సును ఆహ్వానములచేత ప్రార్థించుచున్నాను. తలిదండ్రులయిన (ద్యావాపృథువులు) శోభన సామర్థ్యముచేత శ్రేష్ఠమయిన రక్షణలచేత ప్రజకు విస్తారముగా నమృతమును (చావులేని తనమును) కలిగింతురుగాక.

౧౬.౨౮. తేసూనవః స్వపసః సుదంససో మహీజజ్ఞుర్మాతరా పూర్వచిత్తయే ।
స్థాతుశ్చ సత్యం జగతశ్చ ధర్మణి పుత్రస్య పాథః పదమద్వయావినః॥ ౩॥

డం॥ మీకొడుకులగు ఆప్రజలు మంచికర్మలు చేయువారు మంచి జ్ఞానవంతులును అయి మీ యనుగ్రహముకొఱకు మిమ్ముఁ దలిదండ్రులుగా నెఱుఁగుచున్నారు. (మిమ్ముఁదప్ప) రెండవదాని నెఱుఁగని స్థావరజంగమ రూపమయిన కొమారుల (అనఁగా జీవులనని తా॥) రక్షణనిమిత్తము ద్యావాపృథువులారా! సత్యస్థానము నిండు.

౧౬.౨౯. తేమాయినో మమిరే సుప్రచేతసోజామీసయోనీ మిథునాసమోకసా ।
నవ్యం నవ్యంతం తుమా తన్వతేదివి సముద్రే అన్తః కవయః సుదీతయః॥ ౪॥

దం॥ ఒకదానికొకటి అక్కసెల్లెండ్రయి యున్నట్టి ఒకే జన్మస్థానముగలట్టి ఒకదాని నొకటి విడువకుండునట్టి, ఒక్కచోటనున్నట్టి ఆ ద్యావాపృథువులను పర్యంతము లయిన మంచిపనులుచేయు కిరణములు ఆవరించుచున్నవి (కప్పుచున్నవి) మఱియు మేధావులును ప్రకాశస్వభావములును అగు కిరణములు అంతరిక్షము మధ్యను (సముద్ర=అంతరిక్షము) క్రొత్తక్రొత్తగా విస్తరించినవై క్రమ్ముచున్నవి.

౧౬౩౦. తద్రాధో అద్య సవితుర్వరేణ్యం వయం దేవస్య ప్రసవే మనామహే।

అస్మభ్యంద్యావాపృథివీ సుచేతునార యింధత్తం వసుమంతం శతగ్వినమ్.॥ ౭॥

దం॥ మేము (యజమానులు) సవితృదేవునియొక్క అనుజ్ఞచేత శ్రేష్ఠమయిన ఆ ధనమును ఇపుడిమ్మని కోరుచున్నాము. మా నివాసముకొఱకు యోగ్యమయిన నిన్నూరులది గోవులుకల ధనమును మాకిమ్మని ద్యావాపృథువులను యాచించు చున్నాము

---

సూక్తము. ౧౬౦.

దీర్ఘతమ - జగతి - ద్యావాపృథివు

౧౬౩౧. తేహిద్యావా పృథివీ విశ్వశంభువ ఋతావరీరజసో ధారయత్కవీ।

సుజన్మనీ ధిషణే అంతరీయతే దేవో దేవీధర్మణా సూర్యశ్శుచిః॥ ౧॥

దం॥ శుద్ధమయి ప్రకాశమును ఉదకమును ఇచ్చునట్టి సూర్యుడు; పోషణము లతోగూడి ప్రపంచమును సుఖింపజేయునట్టి విశేషముగా నుదకము ధరించు పాండిత్యముగలట్టి, ఉదకధారకుడైన సూర్యుడుగలిగినట్టి, శోభనజన్మ కలట్టి, తమ వ్యాపారములందు ప్రగల్భములయినట్టి, ప్రకాశించునట్టి, యీద్యావాపృథువుల మధ్యను; సర్వదా గమనించుచున్నాడు.

౧౬౩౨. ఉరువ్యచ సామహినీ అసశ్చతా పితామాతాచ భువనానిరక్షతః।

సువృష్టమేవపుష్యే౩ నరోదసీ పితాయత్సీమభిరూపైర వాసయత్।  ౨॥

దం॥ విశాలమయినవి కనుకనే పెద్దవి ఒకదానితోనొకటి కలయిక వేఱువేఱుగా నున్నవి అగు; తండ్రియయిన ద్యులోకము తల్లియయిన పృథివియు లోకములను రక్షించుచున్నవి. మిక్కిలి ప్రౌఢములయిన ద్యావాపృథువులు సర్వప్రాణుల శరీరములను తలిదండ్రులవలె రక్షించుచున్నవి. ఏమంటే అన్నివిషయములలోను దండ్రియగు ద్యులోకమును రూపములతో (వర్షాది సాధనములతోనని తా॥) వ్యాపించి యున్నది.

౧౬౩౩. సవహ్నిః పుత్రఃపిత్రోః పవిత్రవాన్పునాతి ధీరోభువనాని మాయయా।

ధేనుంచ పృశ్నింవృషభం సురేత సంవిశ్వాహాశుక్రంపయోఅస్యదుక్షత॥ ౩॥

దం॥ తలిదండ్రులయిన ద్యావాపృథువులకు బుత్రుడై బుద్ధిమంతుడై ఫలములను ధరించిన ఆసూర్యుడు తనప్రజ్ఞతో సమస్తభూతములను బవిత్రముచేయు చున్నాడు. అతడే తెల్లనియావును (అనగా భూమిని) మంచి రేతస్సు (అనగా వర్షము)గల వృషభమును (అనగా ద్యులోకము) సర్వదా తనప్రజ్ఞతో బవిత్రము చేయుచున్నాడు. ఈ ద్యులోకమునుండి యుదకమును బిదుకుచున్నాడు.

౧౬౩౪. అయందేవానా మపసామప స్తమో యోజజానరోదసీ విశ్వశంభువా।

వియోమమే రజసీ సుక్రతూయయా జరేభిః స్కంభనేభిః సమానృచే॥ ౪॥

దం॥ భూతములకు సుఖముగలిగించు ద్యావాపృథువులను ఏదేవుడు పుట్టించెనో, ఏదేవుడు ప్రాణుల సుఖముగలిగించు పనికోరి ఆరెండులోకములను స్పష్టమై కదల నివ్వని మేకులతో బిగించియుంచెనో అతడు దేవతలలో గొప్పదేవుడు పని వారలలో గొప్ప పనివాడు.

౧౬౩౫. తేనోగృణానే మహినీమహి శ్రవః క్షత్రంద్యావా పృథివీధాసథో బృహత్।

యేనాభి కృష్టీ స్తతనామ విశ్వహా పనాయ్యమోజో అస్మే సమిన్వతమ్॥ ౫॥

దం॥ ఆ ద్యావాపృథువులు మాచే స్తుతింపబడుచు నధికమయిన మా యన్నమును ధరించుచున్నవి. ఏబలముతో సర్వకాలము మేము పుత్రపౌత్రులతో వెలయుదుమో యట్టి యధికమయిన పౌరుషమును ధరించియున్నవి స్తుతింపదగిన శరీర బలమును మాయందు చక్కగా వృద్ధిపొందించుచున్నవి.

## సూక్తము. ౧౬౧.

ఋభుదే - దీర్ఘతమ. జగతు॥

౧౬౩౬. కిము శ్రేష్ఠః కింయవిష్ఠో న ఆజగన్ కిమీయతే దూత్యం౧ కద్యదూచిమ ।

నని న్దిమ చమసం యోమహాకులోఽగ్నే భ్రాతర్ద్రుణ ఇద్భూతి మూదిమ ॥ ౧॥

డం॥ ఇతడు మనకంటె గొప్పవాఁడా! మనకంటెను చిన్నవయసువాఁడా! మనవద్దకువచ్చినాడే!. దేవదూత యేమియితడు? మన యీ సందేహము తీరుటెట్లు? ఓ యగ్నీ! అన్నయ్యా! చమస (=పానపాత్ర)ను ఎంగిలిచేయకుము అది మహాకులమందుఁ బుట్టినది! కఱ్ఱతోఁ జేసిన చమస యెట్లువచ్చినదో చెప్పఁగుము. (సుధన్వుని కొడుకులు ఋభువులు ముగ్గురు వారు మొదట మనుష్యులే సత్కర్మచేత దేవతలయినారు. దేవతలతో సోమపానముచేయుటకు యజ్ఞస్థలమునకువచ్చిరి. అగ్ని వారిరూపమునుధరించి నాల్గవవాఁడుగా వారవద్ద నిలువఁబడెను. అప్పటి ఋభువుల మాటలివి.)

౧౬౩౭. ఏకంచమసం చతురః కృణోతన యద్వో దేవా అబ్రువ న్తద్వ ఆగమమ్ ।

సౌధన్వనా యద్యేవాకరిష్యథ సాకం దేవై ర్యజ్ఞియాసో భవిష్యథ॥ ౨॥

దం॥ ఓ సౌధన్వనులారా! మీరు ఒక్క చమసను నాలుగు చమసలుగాఁ జేయుడు. ఆపని దేవతలుచెప్పిరి. ఆమాటజెప్పుటకు నేనువచ్చితిని మీరట్లుచేసితిరా దేవతలతోఁగూడ యజ్ఞార్హులగుదురు. (అని అగ్నిపలికెను.)

౧౬౩౮. అగ్నిందూతం ప్రతి యద బ్రవీతనాశ్వః కర్త్వోరథ ఉతేహ కర్త్వః ।

ధేనుః కర్త్వా యువ శా కర్త్వా ద్వా తాని భ్రాతరనువః కృత్వ్యేమసి। ౩॥

దం॥ (ఋభువుల వాక్యములు) దూతవయిన నీతో దేవత లేకర్మచేయమన్నారో ఆ "ఒక యశ్వమునుండి యింకొక యశ్వమును జేయుమని, రథమునుండి యింకొక రథమును జేయుమని, (చర్మములేని) పాడియావును జేయుమని" అన్నా! అగ్నీ! యీపని చేసికొనివత్తుము.

౧౬౩౯. చకృవాంస ఋభవస్తదపృచ్ఛత క్వేదభూద్యః స్య దూతో న ఆజగన్ ।

యదావాఖ్యచ్చమసాఞ్చతురః కృతానాదిత్త్వష్టా గ్నాస్వన్తర్న్యానజే ॥౪॥

ద॥ ఆపని చేసి ఋభువులడుగుచున్నారు "ఏదూత మాయొద్దకువచ్చెనో ఆదూత యెక్కడనున్నాడు?" ఆ చేసిన నాల్గుచమసలను త్వష్ట యెపుడు చూచెనో ఆవెంటనే అతడు స్త్రీలలోనుంచబడెను. (తనను స్త్రీగా భావించెననగా పనిచేతగానివాడు ఆడదానితో సమానుడని భావము.)

౧౬౪౦. హనామైనా ఇతి త్వష్టా యదబ్రవీచ్చమసం యే దేవపానమనిన్దిషుః ।

అన్యా నామాని కృణ్వతే సుతే సచాఁ అన్యైరేనాన్కన్యా౩ నామభిః స్పరత్ ॥౫॥

ద॥ దేవతల సోమపానమునకై నేచేసిన చమసను జెఱిపినవారిని నేను జంపుదును అని త్వష్ట పలికినది మొదలు (మనుష్యులు) అభిషవించిన సోమపానము చేయవలసినపుడు మాఱుపేర్లు పెట్టుకొని పిలుచుకొనుచున్నారు. తమ్మును గన్నతల్లికూడ నాపేరులతోనే పిలచుచున్నది. (అదివఱకుం దమకున్నపేర్లు భయపడి దాచుకొని అధ్వర్యుడు - హోత - ఉద్గాత - అనుపేర్లతో బిలుచుకొనుచున్నారని తా॥)

౧౬౪౧. ఇన్ద్రో హరీ యుయుజే అశ్వినా రథం బృహస్పతిర్విశ్వరూపాముపాజత ।

ఋభుర్విభ్వా వాజో దేవాఁ అగచ్ఛత స్వపసో యజ్ఞియం భాగమైతన ॥ ౬॥

ద॥ ఇన్ద్రుడు హరియను పేర్లుగల రెండు గుఱ్ఱములను గొనిపోయి తన రథమునకు గట్టుకొనియెను. అశ్వినులు రథముంగొనిపోయిరి బృహస్పతి నానావర్ణగోవునుం గొనిపోయెను. ఋభువు విభ్వా వాజ అను నీ ముగ్గురు సౌధన్వులు దేవతలవద్దకు బోయిరి. మంచి (రథాది) పరికరములుకల దేవతలారా! యజ్ఞములోని సోమభాగమునను భవింపుడు. (ఈ ఋభువులకు దేవతలు దేవత్వమునిచ్చు సోమభాగము నిచ్చిరట!)

౧౬౪౨. నిశ్చర్మణో గామరిణీత ధీతిభిర్యా జరన్తా యువశా తాకృణోతన ।

సౌధన్వనా అశ్వాదశ్వమతక్షత యుక్త్వా రథముప దేవాఁ అయాతన ॥ ౭॥

దం॥ ఓ సౌధన్వులారా! చర్మములేని గోవునల్ల గ్రొత్తగోవును బుట్టించితిరి. (ఆచర్మముతో నింకొకావును చేసిరట) జీర్ణించిన యాయువ్వరిని చిన్నదియగువారిగా నొనర్చితిరి. (తమ తల్లిదండ్రులను యౌవనవంతులుగా నొనర్చిరట.) అశ్వమునుండి యశ్వమును నిర్మించితిరి. కనుక మీరథముంబూన్చి దేవతల సమీపమునకు గమనింపుడు.

౧౮౪౩. ఇదముదకం పిబతేత్య బ్రవీతనే దంవా ఘాపిబతా ముఞ్జనేజనమ్ ।

సౌధన్వనా యదిశన్నే వహార్య థతృదీయేఘూసవనే మాదయాధ్వై॥ ౮॥

దం॥ ఓ సుధన్వ పుత్రులారా! ముంజగడ్డితో శోధించిన యీ ఉదకమును (అనఁగా సోమమే) మీరు ద్రావుఁడు. అనిఅనుడు ఓ ఋభువులారా! ఆపనిని (సోమపానమును) కోరకుఁడు. మూడవసవనమందు మీరు తృప్తిగా సోమపానము సేయుఁడు.

౧౮౪౪. ఆపోభూయిష్ఠా ఇత్యేకో అబ్రవీదగ్నిర్భూయిష్ఠ ఇత్యన్యో అబ్రవీత్ ।

వధర్యన్తీం బహుభ్యః ప్రైకో అబ్రవీదృతావదన్తశ్చమసా అపింశత॥ ౯॥

దం॥ (ముగ్గురిలో) నొకఁడు ఉదకములు గొప్పవనెను. ఇంకొకఁడగ్ని శ్రేష్ఠుఁడనెను. అన్నిటికంటె వజ్రము గొప్పదని యొకడనెను (వధర్యన్తీ అను పదమునకు వజ్రము-భూమికూడ రెండర్థములు కలవు ఏదిచెప్పినను సరియె) యథార్థవాక్యములం బలుకుచు చమసలను (పానపాత్రలు) చేసిరి.

౧౮౪౫. శ్రోణామేక ఉదకం గామవాజతిమాంసమేకః పింశతిసూనయాభృతమ్।

ఆనిమ్రుచః శకృదేకో అపాభరత్కింస్విత్పుత్రేభ్యః పితరా ఉపావతుః॥ ౧౦॥

దం॥ ఎఱ్ఱని నీటికిఁగూర్చి (ఋభువులలో) నొకఁడు గోవును బయటనుంచెను. (శోణోదకమనగా రక్తము) ఒకఁడు మాంసమును కోతలతో సంపాదించుచున్నాఁడు. నిశ్శేషముగా మాంసము ఛేదించినతరువాత (దానికడుపులోనున్న) పేఁడను ఒకడు పాఱవేయుచున్నాడు. ఇట్లు కొమాళ్లు (ఋభువులు ఋత్విజుల రూపమునున్న వారని తా॥) చేసినతరువాత తలిదండ్రులు (అనఁగా యజమానదంపతులు) ఏమి పొందుదురు? (ఒకయావును నాల్గావులుగాఁ జేసినపని నిచట వర్ణించెను.)

౧౬౪౯. ఉద్వత్స్వస్మా అకృణోతనా తృణం నివత్స్వపః స్వపస్యయా నరః ।
అగోహ్యస్య యదసస్తనా గృహే తదద్యేదమృభవో నానుగచ్ఛథ॥ ౧౧॥

వ॥ (వర్షోదకమును) బయలువెట్టి మీరు (ఋభువులు) ఉన్నతప్రదేశములందుఁ దృణములను ప్రాణులకొఱకుఁ గలిగించితిరి. పల్లపునేలయందు ఈ ప్రాణిజాతముకై సత్కార్యమునితలఁచి యుదకమును జేసితిరి నిద్రయు దిగావు పట్టుకొన శక్యముకాని సూర్యునిగృహమందు నెంతకాలముందురో అంతకాలమును ఉండుడు. ఈపంక్తి ననుసరింపకుండు.

౧౬౫౦. సంమీల్య యద్భువనా పర్యసర్పత క్వస్విత్తాత్యా పితరావ ఆసతుః ।
అశపత యః కరస్నం వ ఆదదే యః ప్రాబ్రవీత్ప్రో తస్మా అబ్రవీతన॥ ౧౨॥

వ॥ ఋభువులారా! (ఇచటఁ గిరణములనే ఋభువులని వాడుచున్నాడు) ఎపుడు సమస్త భూతజాలమును మూఁతవేసి (అనఁగా మేఘముతోఁగప్పి యని తా॥) అంగటఁ బ్రసరించుచున్నారో అపుడు అప్పటి తలిదండ్రులు (అనఁగా సూర్య చంద్రులు) ఎక్కడనున్నారు? ఇట్టిపనిచేయుచున్న మీబాహువులు ఎవఁడు పట్టుకొనునో (అనఁగా వర్షప్రతిబంధము గలిగించునో) వానిని నశింపఁజేయుఁడు. ఎవఁ డెదిరించి మాట్లాడునో వానినిఁ గసరివేయుడు.

౧౬౫౧. సుషుప్వాంస ఋభవస్తదపృచ్ఛతాగోహ్య క ఇదం నో అబూబుధత్ ।
శ్వానం బస్తో బోధయితారమబ్రవీత్సంవత్సర ఇదమద్యావ్యఖ్యత॥ ౧౩॥

వ॥ ఋభువులారా! (కిరణములే) మీరు నిద్రించుచున్నవారై (అనఁగా సూర్య మండలమునుండి యని తా॥) ఆసూర్యు నొకమాట నడుగుడు. ఏమంటే ఎవరి చేతను దాఁచశక్యముకాని యో యాదిత్యా! మా యీ రక్షణకర్మ కెవరు సాయపడుదురు? అని వాయువు భయపడుచుని సూర్యుఁడు పలికెను. సంవత్సరము పూర్ణమయిన తరువాత నిపుడు జగత్తును వివిధముగా ప్రకాశింపఁజేసితిరి

౧౬౪౯. దివా యాంతి మరుతో భూమ్యాగ్నిరయం వాతో అంతరిక్షేణ యాతి।
అద్భిర్యాతి వరుణః సముద్రైర్యుష్మాఁ ఇచ్ఛంతః శవసో నపాతః॥ ౧౪॥

వ॥ వర్షానుకూలమును యిచ్ఛగలవారై సర్వదేవతలు; స్వబలమును వృద్ధికుండఁజేయు మిమ్ముగూర్చి యో ఋభువులారా! ద్యులోకమునుండి వత్తురు. భూమిమీద నుండి యగ్నివచ్చును. ఈవాయువంతరిక్షమునుండి వచ్చును. (ప్రతినస్తువును) తనవఫు వట్టి స్వభావముకల యుదకమునుండి వరుణుఁడు వచ్చును, (లేక మీకు సహాయులై వచ్చి వారివారివాట్లకుఁ బోసురనికూడ సర్గము చేయవచ్చునని.)

—(♦)—

## సూక్తము ౧౬౨.

దీర్ఘతమ - అశ్వదేవత - ౩-౬ జగతి - తక్కినవి త్రిష్టుప్.

౧౬౫౦. మా నో మిత్రో వరుణో అర్యమాయురింద్ర ఋభుక్షా మరుతః పరిఖ్యన్।
యద్వాజినో దేవజాతస్య సప్తేః ప్రవక్ష్యామో విదథే వీర్యాణి॥ ౧॥

వ॥ బహ్వన్నముకలట్టి దేవతలవల్ల బుట్టినట్టి సప్తియను గుఱ్ఱముయొక్క శీఘ్రకృత్యములను యజ్ఞమందు మేము వర్ణించుచున్నాము. కనుక (నీచమానవులు మా దేవాశ్వములను వర్ణించుఁగాకని) మిత్ర వరుణార్యమ వాయువులు ఇంద్ర ఋభుక్ష మరుత్తులు నిందింపకుందురుగాక.

౧౬౫౧. యన్నిర్ణిజా రేక్ణసా ప్రావృతస్య రాతిం గృభీతాం ముఖతో నయంతి।
సుప్రాఙజో మేమ్యద్విశ్వరూప ఇంద్రాపూష్ణోః ప్రియమప్యేతి పాథః॥ ౨॥

వ॥ రూపముకలిగి బంగరుటాభరణముచేతఁ గప్పబడిన యశ్వముముందు దానమునకై పట్టుకొన్న ఏమేకను ఋత్విజులు తీసికొనిపోవుచున్నారో ఆ మేక చక్కగా గమనించుచు మేమేఅని అఱచుచు ననేకరంగులుకలదై యింద్రాగ్నులకొరకుఁ బ్రియమయిన యన్నమై తృప్తినిగలిగించుచున్నది.

౧౬౫౨. ఏష చ్ఛాగః పురో అశ్వేన వాజినా పూష్ణో భాగో నీయతే విశ్వదేవ్యః ।
అభిప్రియం యత్పురోళాశ మర్వతా త్వష్టే దేనం సౌశ్రవసాయ జిన్వతి ॥ ౩॥

టీ॥ ఈమేక శీఘ్రముగానడచు గుఱ్ఱముతోఁగూడ నగ్నిభాగమై సర్వదేవతలకు నన్నమై ముందుగా నేకారణముచేతఁ దీసికొనిపోఁబడుచున్నదో ఆకారణముచేతఁ బ్రియమయినదిముందుగా నివ్వఁదగినదియగు మేకను గుఱ్ఱముతోఁగూడ శోభన మగు (దేవతల) యన్నముకొఱకుఁ బ్రియమగునట్లు త్వష్ట (అనఁగా నగ్నియే) చేయుచున్నాఁడు. (పంపుచున్నాఁడని తా॥)

౧౬౫౩. యద్ధవిష్యమృతుశో దేవయానం త్రిర్మానుషాః పర్యశ్వం నయన్తి ।
అత్రా పూష్ణః ప్రథమో భాగ ఏతి యజ్ఞం దేవేభ్యః ప్రతివేదయన్నజః ॥ ౪॥

టీ॥ హవిస్సునకర్హమయిన దేవతలకుఁ బ్రియమైన అశ్వమును ఋత్విజులు ప్రతి ఋతువునందు మూఁడుమార్లు అగ్నిచుట్టును ద్రిప్పునపుడు అగ్నికి మొదట నిచ్చిన మేక దేవతలకు యజ్ఞమునుజెప్ప ముందుగాఁ బోవుచున్నది.

౧౬౫౪. హోతాధ్వర్యురావయా అగ్నిమిన్ధో గ్రావగ్రాభ ఉత శంస్తా సువిప్రః ।
తేన యజ్ఞేన స్వరంకృతేన స్విష్టేన వక్షణా ఆపృణధ్వమ్ ॥ ౫॥

టీ॥ హోత (=దేవతలం బిలుచువాఁడు) అభిముఖముగా హవిస్సులఁ బ్రేల్చు అధ్వర్యుఁడు (=యజ్ఞమంతయుఁ జేసి నడిపించువాఁడు) అగ్నిమిన్ధుఁడు (అగ్నిని రవులుకొల్పువాఁడు) గ్రావగ్రాభుఁడు (అభిషవశిలను బట్టుకొన్నవాఁడు) మఱియు శంస్తయు (అనఁగాఁ బ్రశాస్తయనువాఁడు) మేధావియగు బ్రహ్మ (ఇతఁడన్నియు నెఱింగి పనులను సరిగాఁజూచువాఁడు) ఈ ఋత్విజులందఱును జక్కఁగాఁ జేసిన, బాగుగ సంపాదించిన ఆ యజ్ఞముతో నదులను బూరింతురుగాక. (నేతికాల్వలు పుట్టింతురని తాత్పర్యమట!)

౧౬౫౫. యూపవ్రస్కా ఉత యే యూపవాహాశ్చషాలం యే అశ్వయూపాయ తక్షతి ।
యే చార్వతే పచనం సంభరన్త్యుతో తేషా మభిగూర్తిర్న ఇన్వతు ॥ ౬॥

దం॥ యూపస్తంభమునకై (మేక మొదలయిన యజ్ఞపశువును గట్టునది) చెట్టు కొట్టినవారును కొట్టినదుంగను మోసికొనివచ్చినవారు అశ్వయూపమునకుఁ జషాలము (ఆ స్తంభముమీఁది తల) చెక్కినవారును గుఱ్ఱమునకై పాకసాధనము లమర్చువారు మఱియు మా యితరసహాయులునగు వారియొక్క సంకల్పము సఫలమగుగాక.

౧౬౨౭. ఉపప్రాగాత్సుమన్మేధాయి మన్మదేవానామాశా ఉపవీతపృష్ఠః।
అన్వేనం విప్రాఋషయో మదన్తి దేవానాం పుష్టే చకృమా సుబంధుమ్॥ ౭॥

దం॥ మెచ్చఁదగిన ఫలము (అనఁగా నశ్వము) నావద్దనున్నది. అది బలిసినదై దేవతల యాశను బూరించుటకు స్వయముగాఁ బోవుఁగాక. శోభనబంధనములుగల్గిన యీ యశ్వమును దేవతలతృప్తికొఱకు జేతుము. మేధావంతులయిన బ్రాహ్మణులు ఋషులును మెత్తురుగాక.

౧౬౨౮ యద్వాజినో దామసం దానమర్వతో యాశీర్షణ్యా రశనారజ్జురస్య।
యద్వాఘాస్య ప్రభృతమాస్యే 3 తృణం సర్వాతాతే అపిదేవేష్వస్తు॥ ౮॥

దం॥ వేగవంతమయిన గుఱ్ఱము కంఠమందలి త్రాడును పాదములందలి త్రాడును శిరసునందలి త్రాడును దీనినోటిలోనున్న తృణమును, ఓ యశ్వమా! యీ నీ వస్తువులు దేవతలకొఱకగుఁగాక. లేక దేవత్వముఁ బొందుగాక.

౧౬౨౯. యదశ్వస్యక్రవిషో మక్షికాశయద్వాస్వరౌ స్వధితౌ రిప్తమస్తి।
యద్ధస్తయోశ్శమితుర్యన్నఖేషు సర్వాతాతే అపిదేవేష్వస్తు॥ ౯॥

దం॥ అశ్వముయొక్క ఏ పచ్చిమాంసభాగమును ఈఁగతినినదో అథవా ఏ కాటుక పశువునకు పెట్టబడినదో; పశువును ఛేదించునపుడు దానికాళ్ల కేదిపూయఁబడెనో. దానిగోళ్ల కేదిపూయబడెనో; ఈ యన్నియును ఓ యశ్వమా! నీసంబంధమయినవి దేవతల సంతోషముకొఱకగుఁ గాక. లేదా దేవత్వము నొందుఁగాకనికూడ నర్థము;

౧౬౫౯. యదూవధ్య ముదరస్యాపవాతి య ఆమస్య క్రవిషో గన్ధో అస్తి।

సుకృతా తచ్ఛమితారః కృణ్వన్తూత మేధం శృతపాకం పచన్తు॥ ౧౦॥

దం॥ కడుపులో జీర్ణమయిన యే సగము తృణము (అసంగాంచేశ) బయటికి వచ్చుచున్నదో; పక్వంగాం బక్వముకాని మాంసభాగములోని యే లేశముకలదో; వాటిని గోంతగాండ్రు బాగుచేయుదురుగాక. మఱియు యజ్ఞార్హమయిన శృతపాకమగునట్లు వండుదురుగాక! (శృతపాకము=సమమయిన పాకము దేవప్రీతి అతిపాకము=అధికపాకము పితృప్రీతి. ఈషత్పాకము=కొంచెపు పాకము మనుష్యప్రీతి యట,)

౧౬౬౦. యత్తే గాత్రా దగ్నినా పచ్యమానా దభిశూలం నిహతస్యావధావతి।

మా తద్భూమ్యా మాశ్రిష న్మాతృణేషు దేవేభ్యస్త దుశద్భ్యో రాతమస్తు॥ ౧౧॥

దం॥ ఓ యశ్వమా! అగ్నిచే బచనముచేయంబడుచున్న నీశరీరమునుండి యే రసము కారుచున్నదో, నిశ్శేషముగా హతమయిన నీసంబంధమయిన యేరసము శూలమునం గారుచున్నదోం అయ్యవయవములు భూమియందు. బడిపోవకుండుగాక. ఆరసమును గోరుచున్న దేవతలకు దత్తమగుగాక.

౧౬౬౧. యే వాజినం పరిపశ్యన్తి పక్వం య ఈమాహుః సురభి ర్నిర్హరేతి।

యే చార్వతో మాంసభిక్షా ముపాసత ఉతో తేషా మభిగూర్తిర్న ఇన్వతు॥ ౧౨॥

దం॥ పక్వమయిన యశ్వావయవము నెవ్వరుచూతురో; మంచి వాసనగలదాని నెవ్వరికిమ్మని యందురో, మఱియు నెవ్వరు అశ్వమాంసభిక్షను గోరుదురో, అట్టివారియొక్క ఆ సంకల్పములు సఫలములగుంగాక. (అని దేవతలనుకొనుచున్నారు)

౧౬౬౨. యన్నీక్షణం మాంస్పచన్యా ఉఖాయా యా పాత్రాణి యూష్ణ ఆసేచనాని।

ఊష్మణ్యాపిధానా చరూణా మఙ్కాః సూనాః పరిభూషన్త్యశ్వమ్॥ ౧౩॥

దం॥ మాంసము వండునట్టి పాత్రయొక్క యేతెత్తునకలదో; ఉడికిన రసముయొక్క యేపాత్రలు కలవో; ఆరసమును జల్లార్చునట్టి యేపాత్రలుకలవో; చరువుల (హోమముచేయు మాంసము) పాత్రలేవికలవో; అంకము (హోమముచేయుటకు ముందు పశువు హృదయాది యవయవములు బలుసు కొమ్మమీద విప్పిపరతురు, ఆశాఖపేరు అంకము) లేవేవికలవో; సూనలేవేవికలవో (కత్తి); అవన్నియు గుఱ్ఱము నలంకరించుచున్నవి. (ఇవన్నియు నశ్వావయవములమీదఁ బలిజేయు చున్నవని తా॥)

౧౬౬౩. నిక్రమణం నిషదనం వివర్తనం యచ్చ పడ్బీశ మర్వతః।

యచ్చ పపౌ యచ్చ ఘాసింజ ఘాససర్వాతా తే అపి దేవేష్వస్తు॥ ౧౪॥

దం॥ ఇటునటు నడచుట, నిలువఁబడుట, నేలఁబడిదొరలుట యనునవేవికలవో పాద బంధనమేదికలదో, నీరుత్రాగుట, గడ్డిమేయుట లేవికలవో ఓయశ్వమా! ఆవియన్ని పనులును దేవతలలోనుండుఁగాక (అనగా దేవత్వమునొందుగాకయని తా.)

౧౬౬౪. మా త్వాగ్ని ర్ధ్వనయీ ద్ధూమగన్ధి ర్మోఖా భ్రాజ న్త్యభి విక్త జఘ్రిః।

ఇష్టంవీత మభిగూర్తం వషట్కృతం తం దేవాసః ప్రతిగృభ్ణన్త్య శ్వమ్॥ ౧౫॥

దం॥ ఓయశ్వమా! పొగతోఁగూడినయగ్ని నిన్ను ధ్వని చేయింప కుండుఁగాక. కాలుచువాసన క్రమ్ముచున్న వంటకుండ (వేడివలన) ముక్కలుముక్కలయి పోకుండుఁగాక. (అశ్వసంబంధమయిన) యాగమునకుద్దేశించిన భాగము, హోమము నకై తేఁబడినభాగము దేవతలకు నివ్వనెత్తినభాగము, దేవసంస్కారము చేయఁబడిన భాగము (గల) యిట్టియశ్వమును దేవతలు పుచ్చుకొందురుగాక.

౧౬౬౫. యదశ్వాయ వాస ఉపస్తృణన్త్యధీవాసం యాహిరణ్యాన్యస్మై।

సందాన మర్వన్తం పడ్బీశం ప్రియా దేవేష్వా యామయన్తి॥ ౧౬॥

దం॥ అశ్వమును (జంపునపుడు) మీఁదఁగప్పినబట్టయేదికలదో ఆయశ్వముకయి కల్పించిన బంగారు, వెండి మొదలగు పాత్రలేవికలవో దానిశిరసునఁగట్టిన త్రాఁడును పాదబంధనమును ఏదో ఇవన్నియును దేవతలకుప్రియములయి చెందుఁగాక.

౧౬౬౬. యత్తే సాదే మహసా శూకృతస్య పార్ష్ణ్యా వా కశయా వా తుతోద ।
స్రుచేవ తా హవిషో అధ్వరేషు సర్వా తా తే బ్రహ్మణా సూదయామి॥ ౧౭॥

ద॥ ఓయశ్వమా! నీవు హుస్సుహుస్సుమని నడచునపుడు కాలిమడమతోఁగాని కొరడాతోఁగాని (కమ్చీ) బాధపెట్టుట మొదలగుపనులు యజ్ఞములందు హవిస్సులు దేవతల కిచ్చునట్లు మంత్రములతో వాటినన్నిటిని హవిస్సులనుగా దేవతలకర్పింతును.

౧౬౬౭. చతుస్త్రింశద్వాజినో దేవబన్ధోర్వంక్రీరశ్వస్య స్వధితి స్సమేతి ।
అచ్ఛిద్రా గాత్రా వయునా కృణోత పరుష్పరురనుఘుష్యా విశస్త॥ ౧౮॥

ద॥ దేవతలకు బంధువయిన గుఱ్ఱముయొక్క ముప్పదినాలుగు పక్కటెముకలు స్వధితి (కత్తి) పొందుచున్నవి. (అనఁగాఁ గోయుచున్నదని తా.) యీయశ్వావయవములను అచ్ఛిద్రములగునట్లు ప్రజ్ఞానములు (గుర్తులు) (ఇదిహృదయము యిది జిహ్వ అని గుర్తులు) నిర్దేశించి కోతురుగాక.

౧౬౬౮. ఏకస్త్వష్టురశ్వస్యా విశస్తా ద్వా యన్తారా భవతస్తథ ఋతుః ।
యా తే గాత్రాణామృతుథా కృణోమి తాతా పిండానాం ప్రజుహోమ్యగ్నౌ॥ ౧౯॥

ద॥ ప్రకాశించుచున్న యశ్వము కోయువాఁడొకఁడు. (కాలపురుషుఁడు) అట్లు నియమించు వారిద్దఱు. (అహోరాత్రములు-లేక ద్యావాపృథువులు) కావుందు నీయేయేయవయవములను గోయుచున్నానో ఆయాముద్దల నగ్నియందు హోమము చేయుచున్నాను.

౧౬౬౯. మా త్వా తపత్ప్రియ ఆత్మాపియన్తం మా స్వధితిస్తన్వ ఆ తిష్ఠిపత్తే ।
మా తే గృధ్నురవిశస్తాతిహాయచ్ఛిద్రా గాత్రాణ్యసినా మిథూ కః॥ ౨౦॥

వం॥ అశ్వమా! దేవతలను గూర్చి పోవుచున్న నిన్ను ప్రియమయిన ఆత్మ (అనగా భోగశరీరము) బాధపడకుండుగాక. శస్త్రము నీ యవయవములను నీయందు చిరకాలముంచకుండుగాక. నీ మాంసమును గోరువాఁడు కొంత నెరుగక కేవలము కత్తితో హెచ్చుతగ్గుగా నడ్డదిడ్డముగా వ్యర్థముగాఁ గోయకుండుఁగాక.

౧౬౨౦. నవా ఉ ఏతన్మ్రియసే నరిష్యసి దేవాఁ ఇదేషి పథిభి స్సుగేభిః।
హరీ తే యుఞ్జా పృషతీ అభూతా ముపాస్థా ద్వాజీ ధురిరా సభస్య॥ ౨౧॥

వం॥ తక్కిన గుఱ్ఱాలవలె నిపుడు నీవు చావలేదు. కనుక హింసింపబడలేదు. (దేవత్వము వచ్చునని తా॥) శోభనమార్గముల ద్వారా దేవతలనే పొందుచున్నావు. హరియను పేర్లుగల యింద్రునిగుఱ్ఱాలు రెండును నీరథమునకుఁ బూన్చుకొనిపోఁబడుదువు. వాయువు గుఱ్ఱములుకూడ నిన్ను గొనిపోవును. అశ్వినుల వేసడమునకు ముందున్న గుఱ్ఱముకూడ నిన్ను మోసికొనిపోవును.

౧౬౨౨. సుగవ్యంనో వాజీస్వశ్వ్యం పుంసః పుత్రాఁ ఉతవిశ్వా పుషంరయిం।
అనాగా స్త్వంనో అదితిః కృణోతు క్షత్రంనో అశ్వోవనతాం హవిష్మాన్॥ ౨౨

వం॥ చంపఁబడుచున్న యశ్వము మాకు సకలమును బోషించునట్టి మంచి గోవులుగలట్టి ధనమును గలిగించుగాక. మఱియు దైన్యములేని యీ యశ్వము పాపములేకుండఁ జేయుగాక. హవిస్సుగా నయిన యీ యశ్వము మాకు క్షాత్ర తేజస్సును గలిగించుఁగాక. (దీనిబట్టి క్షత్రియులే అశ్వమేధాధికారులని అనవలె)

---

## సూక్తము, ౧౬౩.

దీర్ఘతమ త్రిష్టుభ్ఛం - అశ్వదేవత

౧౬౩౧. యదక్రన్దః ప్రథమం జాయమాన ఉద్య న్త్సముద్రా దుత వాపురీషాత్।
శ్యేనస్య పక్షా హరిణస్య బాహూ ఉపస్తుత్యం మహిజాతం తే అర్వన్॥ ౧॥

దం॥ ఓ యశ్వమా! గొప్పదగు నీజన్మము స్తుతింపఁదగినది, ఏమంటే అంతరిక్షమునుండి లేక సూర్యునుండి మొదటఁ బుట్టినదానవై అదికాక ఉదకమునుండి పుట్టినదానవై గొప్పధ్వనినొంరించితివి కావునను నీ ఱెక్కలు డేగఱెక్కలవంటివి నీ బాహువులు లేడి బాహువులవంటివి కనుకను నీజన్మ స్తవనీయము. (పూర్వ సూక్తములోఁ జెప్పిన యశ్వమే యిదియును.)

౧౬౨౩. యమేన దత్తం త్రిత ఏనమాయునగిన్ద్ర ఏణం ప్రథమో అధ్యతిష్ఠత్ ।

గన్ధర్వో అస్య రశనామగృభ్ణాత్సూరాదశ్వం వసవో నిరతష్ట॥ ౨॥

దం॥ అగ్నిచేత నివ్వఁబడిన యీ యశ్వమును భూమ్యంతరిక్ష ద్యులోకములందున్న వాయువు (రథమందు) బూన్చెను. మొట్టమొదట దీనిమీఁద నింద్రుఁడు కూర్చుండెను. గన్ధర్వుఁడయిన సోముఁడు దీనికళ్ళెమును బట్టుకొనెను. ఓ సూర్య కిరణములారా! మీరీ యశ్వమును సూర్యునుండి ధరించిరి.

౧౬౨౪. అసియమో అస్యాదిత్యో అర్వన్నసి త్రితో గుహ్యేన వ్రతేన ।

అసి సోమేన సమయా విపృక్త ఆహుస్తే త్రీణి దివి బన్ధనాని॥ ౩॥

దం॥ ఓయశ్వమా! నీవగ్నివి, సూర్యుఁడవునయియున్నావు. ఎవరికిని దెలియని కర్మచేత (వీఁచుట కనఁబడదని తా.) వాయువయియున్నావు. సోమునితోఁగలిసి యున్నావు. ద్యులోకమందున్నట్టి నీకు మూఁడు ఉత్పత్తికారణములు చెప్పుచున్నారు (కిరణములు, ఆదిత్యుఁడు, ద్యులోకము)

౧౬౨౫. త్రీణి త ఆహుర్దివి బన్ధనాని త్రీణ్యప్సు త్రీణ్యన్తస్సముద్రే ।

ఉతేవ మే వరుణశ్ఛన్త్స్యర్వన్యత్రా త ఆహుః పరమం జనిత్రం॥ ౪॥

దం॥ ఓయశ్వమా! నీకుద్యులోకమందు మూఁడుత్పత్తికారణములు కలవనియు భూమియందు మూఁడనియు నంతరిక్షమునందు మూఁడనియు పెద్దలు చెప్పుదురు. పాపమువారించునట్టి నీవు నాకుఁ జెప్పుచున్నావు. కనుక నీజన్మ యెక్కువదని యందఱు ననుచున్నారు. (భూమియందు ౧ అన్నము ౨ బీజము ౩. స్థానము అంతరిక్షమందు ౧ మేఘము ౨ విద్యుత్తు ౩ గర్జితము. ద్యులోకమందు ౧ కిరణములు ౨ సూర్యుడు ౩ వాయువు న )

౧౬౨౬. ఇమా తే వాజిన్నవమార్జనానీ మా శఫానాం సనితుర్నిధానా ।
అత్రా తే భద్రా రశనా అపశ్యమృతస్య యా అభిరక్షన్తి గోపాః ॥ ౫॥

డ॥ ఓ యశ్వమా ! నీశరీరముఁ దుడుచుచోట్ల ఇదివఱకుఁ జెప్పిన ద్యులోకా దులు యాగమునకుఁ జెందిన నీడెక్కలుంచుచోట్లు; కళ్యాణకరమయిన కట్టుత్రాళ్ళు ఇచ్చోటనే చూచితిని సత్యరక్షణ చేయువారాత్రాళ్ళనే రక్షించుచున్నారు.

౧౬౨౭. ఆత్మానం తే మనసారాదజానామవో దివా పతయన్తం పతఙ్గం ।
శిరో అపశ్యం పథిభిస్సుగేభిరరేణుభిర్జేహమానం పతత్రి ॥ ౬॥

డ॥ ఓ యశ్వమా ! నీశరీరమును మనసుతో సమీపమందున్న దానింగా భావించుచున్నాను. భూమినుండి అంతరిక్షమువఱకు గమనించు సూర్యుని వ్యాపించి యున్నట్లు భావింతును చక్కగా నడచుటకు వీలయిన పాపములేని మార్గముల ద్వారా మీఁదుమీఁదుగా వ్యాపించుచు నెగిరిపడుచున్న దానింగా నీశిరస్సును భావించుచున్నాను.

౧౬౨౮. అత్రా తే రూపముత్తమమపశ్యం జిగీషమాణమిష ఆ పదే గోః ।
యదా తే మర్తో అను భోగమానళాదిద్గ్రసిష్ఠ ఓషధీరజీగః ॥ ౭॥

డ॥ భూమియొక్క స్థానమందు నన్నములంగూర్చి సర్వత్ర గమనింపఁదలచిన ఉత్తమమయిన నీరూపమును ఈచోట జూచుచున్నాను. ఎప్పుడుమనుష్యుఁడు నీయను భవమునకుఁ దగినయన్నమును నీ సమీపమునకుఁ దెచ్చునో ఆవెంటనే ఆసక్తిగలిగి యాయన్నము నత్యంతముఁ దినుచున్నావు.

౧౬౨౯. అను త్వా రథో అను మర్యో అర్వన్ననుగావో ను భగః కనీనామ్ ।
అను వ్రాతాసస్తవ సఖ్యమీయురను దేవా మమిరే వీర్యం తే ॥ ౮॥

దం॥ అశ్వమా! నిన్ననుసరించి రథమునడచును. నిన్ననుసరించి మనుష్యులు నడతురు. నిన్ననుసరించి గోవులునడచును. కన్యలభాగ్యము నిన్ననుసరించియున్నది, గుంపులుగానుండిన (పశువులు మొదలగువారు) నీ సఖ్యమును బొందుచున్నారు. దేవతలు నీ వీరకృత్యములను స్తుతించుచున్నారు.

౧౬౮౦. హిరణ్యశృఙ్గో௨యో అస్య పాదా మనో జవా అవర ఇన్ద్ర ఆసీత్ ।

దేవా ఇదస్య హవిరద్య మాయన్యో అర్వన్తం ప్రథమో అధ్యతిష్ఠత్ ॥ ౯॥

దం॥ ఈయశ్వము మెడమీదజూలు (రోమముల సమూహము) బంగారువంటిది. ఇనుమువంటి డెక్కలు మనసుతో సమానమయినవేగము. హవిర్భక్షణముకోరి దేవతలు దీనినాశ్రయింతురు. ఏయింద్రుడు మొదటివాడై దీనిని స్వారి చేసెనో యా యింద్రుడు దీనికన్న తక్కువవాడే.

౧౬౮౧. ఈర్మాన్తాసః సిలికమధ్యమాసః సం శూరణాసో దివ్యాసో అత్యాః ।

హంసా ఇవ శ్రేణిశో యతన్తే యదాక్షిషుర్దివ్యమజ్మమశ్వాః॥ ౧౦॥

దం॥ అశ్వములు ముందువెనుక శరీరభాగము లధికముగా గలవి నడుము సన్నముగా గలవి పరాక్రమ స్వభావముగలవి. ద్యులోకమందుఁ బుట్టినవి ఎల్లపుడు నడచునవి; ఇవి పఙ్క్తిగాఁగూడి పరుగెత్తదలచినపుడు హంసలవలె ద్యులోక మార్గములను వ్యాపించుచున్నవి.

౧౬౮౨. తవ శరీరం పతయిష్ణ్వర్వన్తవ చిత్తం వాతఇవ ధ్రజీమాన్ ।

తవ శృఙ్గాణి విష్ఠితా పురుత్రారణ్యేషు జర్భురాణా చరన్తి॥ ౧౧॥

దం॥ ఓ యశ్వమా! నీశరీరము ఎగిరే స్వభావముకలది నీమనసు వాయువువలె శీఘ్రగమనముకలది. నీ మెడమీదవెంట్రుకలు బహువులుగా వివిధములుగాఁగలవు. ఆ వెంట్రుకలు అరణ్యములందు మనోహరములై చరించును. (కేశశబ్దమునకుఁ గిరణములనికూడ నర్థము వ్రాసిరి.)

౧౬౨౩. ఉప ప్రాగాచ్ఛసనం వాజ్యర్వా దేవద్రీచా మనసా దీధ్యానః।

అజః పురో నీయతే నాభిరస్యాను పశ్చాత్కవయో యన్తి రేభాః॥ ౧౨॥

టీ॥ ఈ నడచునట్టి యశ్వము చంపునట్టిచోటికి దేబడెను. దేవత్వము బొందెదనని తలంచుచు ధ్యానించుండెను. దీనిబంధువయిన మేక దీనికి ముందుగొనిపోబడు చున్నది. పిమ్మట మేధావంతులగు స్తుతికర్తలు దీని నాశ్రయించిరి.

౧౬౨౪. ఉప ప్రాగాత్పరమం యత్సధస్థమర్వా అచ్ఛా పితరం మాతరం చ।

అద్యా దేవాఞ్జుష్టతమో హి గమ్యా అథా శాస్తే దాశుషే వార్యాణి॥ ౧౩॥

టీ॥ తల్లిని తండ్రినిగూర్చి యీ యశ్వము అత్యంత పుణ్యవంతులందరు నివసించు స్వర్గముంగూర్చి పోవుచున్నదా యేమి? అశ్వమా! యిపుడు ప్రీతితో దేవతలం గూర్చి పోవుచున్నావు. తరువాత హవిర్దాతయగు (యజమానుడు) కోరదగిన ధనములను ప్రార్థించెను.

---

### సూక్తము. ౧౬౪.

దీర్ఘతమా ఋషి - విశ్వదేవ - వాగ్దేవత ఇత్యాది నానాదేవతలు - నానాఛందస్సులు.

౧౬౨౫. అస్య వామస్య పలితస్య హోతుస్తస్య భ్రాతా మధ్యమో అస్త్యశ్నః।

తృతీయో భ్రాతా ఘృతపృష్ఠో అస్యాత్రాపశ్యం విశ్పతిం సప్తపుత్రం॥ ౧॥

టీ॥ కోరదగినవాడును పాలకుడును, ఆహ్వానింపదగినవాడును, అగు (నాదిత్యుని) భ్రాతమధ్యముడు కలడు (అనగా వాయువు) అతడు సర్వవ్యాపి. నేయి తన వీపునందుగలవాడు. (అగ్ని సూర్య వాయువు లన్నదమ్ములు వర్షించుపనిలో ముగ్గురికిని వంతుకలదు.) వీరిలో ప్రజల పాలించు నేడుగురు పుత్రులనిటుల జూచితిని. (అదితికొడుకులు మిత్రవరుణాదులలో ఆదిత్యు డేడవవాడని యితిహాసము.)

([illegible]

౧౬౭౬. స ప్తయుఞ్జన్తి రథమేక చక్రమేకో అశ్వోవహాతి స ప్తనామా।
త్రినాభిచక్రమజరమ నర్వంయత్రేమా విశ్వాభువనాధితస్థుః॥ ౨॥

దం॥ ఒక్క చక్రముగల రథమును ఏడు (గుఱ్ఱములు) కట్టబడియున్నవి. సప్త యని పేరుగల ఒకేయశ్వము ఆరథము లాగుచున్నది. ఆ చక్రము మూఁడు కన్నములు కలది. దానియందు నీ సప్తలోకములు ఆధారపడియున్నవి? (ఇచట మండలమ్మే సూర్యరథము, రసమునుబీల్చు నేడు జాతుల కిరణములే గుఱ్ఱము, మూఁడు కాలములు మూఁడు చక్రరంధ్రములు, ఈ కాలచక్రమందన్ని లోకాలు తిరుగుచున్నవని భాష్యం.)

౧౬౭౭. ఇమంరథ మధియే స ప్తతస్థు స్స ప్తచక్రం స ప్తవహ న్త్యశ్వాః।
స ప్తస్వసారో అభిసంనవన్తే యత్రగవాం నిహితా స ప్తనామ॥ ౩॥

థం॥ ఈరథము నే యేడంటియున్నవో ఆయేడుగుఱ్ఱములు ఏడు చక్రములరథమును మోయుచున్నవి. ఆయేడుగురు అక్కా-చెల్లెండ్రు దానికభిముఖముగాఁ దిరుగుచున్నారు. దేనియందు వాక్కులలోని స ప్తస్వరములు ఇమిడియున్నవో; ఆయేడు (నని పూర్వాన్వయము) ఇచట గోశబ్దమునకు వాక్కులేకాక ఉదకములనియూ నర్థముకలదు. ఆ పక్షమున గంగాది స ప్తనదులని వ్యాఖ్యానించిరి.)

౧౬౭౮. కోదదర్శ ప్రథమం జాయమానమస్థన్వ న్తం యదనస్థాబిభర్తి।
భూమ్యా అసురసృగాత్మా క్వస్విత్కో విద్వాంస ముపగాత్ప్రష్టుమేతత్॥ ౪॥

దం॥ మొట్టమొదఁట (సృష్టియందు) పుట్టుచున్నదాని నెవఁడుచూచెను? ఎముకలు కలదానిని (ప్రపంచము) ఎముకలులేని (ప్రకృతి) భరించుచున్నది. కనుక భూమి సంబంధమయిన ప్రాణము ర క్తము ఆత్మ యెక్కడనున్నవి. (స్థూలశరీరము సూక్ష్మశరీరము జీవుడు ఎక్కడనున్నవనియు ర క్తప్రాణములు పృథివీత త్త్వములని తా॥) ఈవిషయముదెలిసిన వానిని నెవఁడు ప్రశ్నించుటకు సమీపించును? (అట్లుగాఁ జెప్పువాఁడును అడుగువాఁడును లేరని తా॥)

౧౬౯. పాకః పృచ్ఛామి మనసావి జాన న్దేవానా మేనానిహితా పదాని ।

వత్సే బష్కయే ధిస ప్తతన్తూ న్వితత్ని రేకవయ ఓతవాఉ॥ ౫॥

దం॥ పరిపక్వ బుద్ధికల్గి నేను మనసుతోఁ దెలియలేనివాడనై యడుగుచున్నాను. ఈ సంశయవిషయములు దేవతలకును గూఢములు. (అవేవంటే) సర్వమునకు నివాసభూతమయిన ఒక్క యేడాది వత్సయయిన (ఆదిత్యునందు)అధికముగా నేడు తంతువులను బుద్ధిశాలురు నేయుటకై (జగద్రూపకవస్త్రమని తా॥) పరిచిరి (ఏడు సోమయాగములు వి స్తరించిరనియు నొకవిధముగా వ్యాఖ్యానించిరి. ఉభయపక్షము లందున జగద్వ్యాపారముగాని యజ్ఞములుకాని సూర్యునివల్లనే నగుచున్నవనితా॥)

౧౭౦. అచికిత్వా చ్చికితుషశ్చిదత్ర కవీ న్పృచ్ఛామివిద్మనేనవిద్వాన్ ।

వియ స్తస్తమ్భ షళిమార జాంస్య జస్య రూపే కిమపిస్విదేకం॥ ౬॥

దం॥ తెలియనివాఁడనై (దేవతాతత్త్వము) తెలిసిన పండితులను దెలిసికొనుటకై ప్రశ్నించుచున్నాను. తెలిసి యడుగలేదు. "ఈమాఱు లోకములను ఎవఁడు నియమించెను? జన్మరహితుఁడయిన యాతని రూపమగు లోకమేదై యున్నది? (అనిప్రశ్న)

౧౭౧. ఇహబ్రవీతు యఈమఙ్గ వేదాస్య వామస్య నిహితం పదంవేః ।

శీర్ష్ణః క్షీరం దుహ్రతే గావో అస్యవవ్రిం వసానా ఉదకం పదాపుః॥ ౭॥

దం॥ దీనినెవఁడెఱుఁగునో శీఘ్రముగా వాఁడు ఇపుడు చెప్పునుగాక. ఈ యెదుట నడచుచున్న మనోహరమయిన ఆదిత్యుని స్థానము గూఢముగానున్నది. ఉన్నతమయిన యీతని కిరణములు ఉదకమునిచ్చుచున్నవి.(గావః=కిరణములు క్షీరం=నీరు) ఈతని తేజస్సును వహించుచుఁ గొన్నికిరణములు ప్రసారముతో నుదకమును బీల్చుచున్నవి.

౧౭౨. మాతా పితరమృత ఆబభాజ ధీత్యగ్రే మనసా సంహిజగ్మే ।

సాభీభత్సుర్గర్భరసాని విద్ధానమస్వ న్త ఇదుపవా కమీయుః॥ ౮।

దం॥ తల్లియయిన పృథివి తండ్రియయిన ద్యులోకమందున్న యాదిత్యుని; కర్మ చేత వర్షోదకముకొఱకు, పొందెను. అంతకుముందు (తండ్రియగు సూర్యుడు) మనసుతో (నామెయందుఁ బ్రేమగల్గి) కవుంగలించెను. తరువాత ఆతల్లి (భూమి) గర్భవతికాఁగోరి గర్భోత్పత్తి నిమిత్తమయిన రసమును ధరించెను. అన్నముగలవారే దగ్గఱమాటలాడుదురు. (అనఁగా నన్నముకలిగినపుడే మంత్రములతో స్తుతింతు రని తా॥)

౧౬౪౯. యుక్తామాతా సీద్ధురిదక్షిణాయా అతిష్ఠద్గర్భో వృజనీష్వన్తః ।
అమీమేద్వత్సో అనుగామపశ్యద్విశ్వరూప్యం త్రిషు యోజనేషు॥ ౯॥

దం॥ భూతములనిర్మించు తల్లియగు ద్యులోకము, కోర్కెల నీ సమర్థురాలయిన పృథివియొక్క నిర్వహణమందు సమర్థురాలయ్యెను (వర్షముతో భూమి నుద్ధరించెనని తా॥) ఎట్లంటే గర్భమయిన మేఘముల లోపలనుండెను. వత్సయగు వర్షోదకము మూఁడింటి కూర్పులలో (కిరణ - మేఘము - వాయువు) ధ్వనించును. (వర్షాన్తమున) జనులు భూమి నానారూపములుగలదానిగాఁ జూతురు. (సస్యములవల్ల నానా రూపత్వము)

౧౬౪౧౦. తిస్రో మాతౄస్త్రీన్పితౄన్బిభ్రదేక ఊర్ధ్వస్తస్థౌ నేమవగ్లాపయన్తి ।
మన్త్రయన్తే దివో అముష్య పృష్ఠే విశ్వవిదం వాచమవిశ్వమిన్వాం॥ ౧౦॥

దం॥ ప్రధాన (పుత్రుడయిన ఆదిత్యుఁడు) ముగ్గురు తల్లులను ముగ్గురు తండ్రులను భరించుచు నున్నతుఁడై యుండెను. ఈతనిని యెవ్వరును బరాభవింపలేరు. ద్యులోకము మీఁదనుండినవారు ఈతనియొక్క ఆ సర్వవ్యాపియయి సమస్తము నెఱింగిన వాక్కును (గర్జితము) ఒకరితోనొకరు రహస్యముగాఁ జెప్పుకొందురు.

౧౬౪౧౧. ద్వాదశారంనహి తజ్జరాయ వర్వర్తి చక్రం పరిద్యామృతస్య ।
ఆపుత్రా అగ్నే మిథునాసో అత్రసప్త శతాని వింశతిశ్చ తస్థుః॥ ౧౧॥

దం॥ ఉదకము పురీషమున (ఆదిత్యుని యొక్క) మండలము మారలపాలు ద్యులోకమున (మేఘములను తీసుకొనుచున్నది.) ఆ మండలము (చక్రము) పంచ్రాదిక లేకులు కలిగియున్నది. (మొదలు ఋతువులు) దానికి ముదికి లేదు. ఆదిత్యులే ... చక్రము ... ద్వాదశ మాసముల ... ఆత్మ ... (ఋతువులు ... పురుషులు)

౧౬౪-౧౨. పంచపాదం పితరం ద్వాదశాకృతిం దివ ఆహుః పరే అర్ధే పురీషిణం।

అథేమే అన్య ఉపరే విచక్షణం సప్తచక్రే షళర ఆహురర్పితం॥ ౧౨॥

దం॥ అయిదు పాదములు కలది పంచ్రెండాకారములు కలది వర్షోదకము గలది సర్వమును పాలించునట్టిదియగు నాక వస్తువును ద్యులోకమునయొక్క మీదిదగు భాగమందు ఉంచబడినదని కొందరు చెప్పుదురు. మరియు నితరులు ప్రాణుల కాధారమయినదియు నేడు చక్రములు గలదియు ఆరు రేకులు కలదియును వివిధదర్శనములు గలదియు నిలుపబడినదని చెప్పుదురు.

౧౬౪-౧౩. పంచారే చక్రే పరివర్తమానే తస్మిన్నాతస్థుర్భువనాని విశ్వా।

తస్య నాక్షస్తప్యతే భూరిభారః సనాదేవ నశీర్యతే సనాభిః॥ ౧౩॥

దం॥ అయిదు రేకులు గలిగి తిరుగుచున్న ఆ చక్రమందు సమస్త భువనములును నిలిచియున్నవి. అతిభారమున దాని యిరుసు తపింపదు. నాభితో (చక్రము మధ్యనున్న కన్నము — తూము అందురు) కూడి వయ్యాయిరుసు యెప్పుడును బద్ధలుకాదు. (...లోకముచే ఋతువుగా ... ఋతువులట.)

౧౬౪-౧౪. సనేమి చక్రమజరం వి వావృత ఉత్తానాయాం దశయుక్తా వహంతి ॥

సూర్యస్య చక్షూ రజసైత్యావృతం తస్మిన్నార్పితా భువనాని విశ్వా॥ ౧౪॥

దం॥ ఏకవిధమయిన ... చక్రము యెప్పుడును ... తిరుగుచున్నది. ఊర్ధ్వముగానున్న ఆయిరుసునందు బదిమంది (అనగా నింద్రాది లోకపాలుర ... నిషాదపంచములగు ... ) నిర్వహించుచున్నారు. (తమతమ వ్యాపారములు సేయుచున్నారని తా.) సూర్యుని మండలము ... పరివేష్టితమై ... గమించుచున్నది. ... సర్వలోకమును నిలిచియున్నది. (లోకముల జీవనాధారము సూర్యమండలమని.)

౧౧౯౯. సాకంజానాం సప్తథమాహురేకజం షళిద్యమా ఋషయో దేవజా ఇతి ।
తేషామిష్టాని విహితాని ధామశః స్థాత్రే రేజన్తే వికృతాని రూపశః ॥ ౧౫॥

దం॥ ఆదిత్యునిలోనుండి కలిసిపుట్టినవాటిలో నేడవది యగు నొకటి (అనగ నధిక మాస మొక ఋతువు క్రింద లెక్క.) యని పెద్దలందురు. అందా ఋతువులు గమన శీలములయి సూర్య దేవునివలనఁ బుట్టినవని యందురు. (సూర్యసంక్రమణమధి మాసములలోనుండదు. కనుక అదియు దేవజ మగును.) ఆ ఋతువులు, రూపములు (లోకో) ప్రేరకములు. వివిధ రూపములతో నాయా చోట్ల నుంచఁబడినవి. లోకస్థితికై ప్రతి మాటికిని చరించుచున్నవి. (ఉత్తరాయణ దక్షిణాయనములు, ఋతువులు పుట్టినవని తాత్పర్యము.)

౧౨౦౦. స్త్రియస్సతీస్తాఁ ఉ మే పుంస ఆహుః పశ్యదక్షణ్వాన్న విచేతదన్ధః ।
కవిర్యః పుత్రస్స ఈమా చికేత యస్తా విజానాత్స పితుష్పితాసత్ ॥ ౧౬॥

దం॥ నా కిరణములను పతివ్రతలగు స్త్రీలుగను, వాటినే పురుషులుగను జెప్పుదురు. (ఉదకరూపగర్భము ధరించుట స్త్రీధర్మము. ఉదకరూపవీర్యధారణ పురుష ధర్మమును) కన్నులు కలవాఁడు ఈవిషయముఁ దెలియును. అంధుఁడు దీనిఁ దెలియఁజాలఁడు. మేధావియయిన పుత్రుఁడెవఁడో వాఁడే (ఆదిత్యుఁడు తండ్రి, పర్జన్యుఁడు కొడుకు) దీనిం దెలియును. ఎవఁడు వాటిని దెలియునో వాఁడు తండ్రికిఁ దండ్రియై యుండును. (కిరణములు జగత్తునకుఁ దండ్రులు. వాటికిఁ దండ్రి యాదిత్యుఁడని తాత్పర్యము.)

౧౨౦౧. అవః పరేణ పర ఏనావరేణ పదా వత్సం బిభ్రతీ గౌరుదస్థాత్ ।
సా కద్రీచీ కం స్విదర్ధం పరాగాత్క్వ స్విత్సూతే నహి యూథే అన్తః ॥ ౧౭॥

దం॥ (సూర్యకిరణ సమూహమను) గోవు ముందు కాళ్ళతో నధఃప్రదేశమును వెనుక కాళ్లతో నూర్ధ్వప్రదేశమును (ఆవరించుచు) వత్సను (అగ్నిని) భరించుచు మీఁదికెగిరెను. (అగ్నిలో హోమమయిన పదార్థము గోరూపమున మీఁదికిఁ బోవునని కూడ గలదట.) అది యెక్కడను గమనించును? ఎవరిని గూర్చి పోవును? సగభాగములోనే పరలిపోయినది. ఎక్కడ ప్రసవించునో? ఆ [illegible] మందలో ప్రసవించలేదు. (లోకములో నావులు మందలోఁ బ్రసవించును.)
(శ్రీ ... [illegible])

౧౭౦౨. అవఃపరేణపితరంయో అస్యానువేద పరఏనావరేణ।

కవీయమానఃక ఇహప్రవోచద్దేవం మనఃకుతో ఽధిప్రజాతం। ౧౮।

దం॥ క్రిందనున్న యీ లోకమునకు దండ్రియగు నగ్నిని మీఁదనున్న యాదిత్యునితోఁగూడఁ గ్రమమున సంబంధము నెవఁడెఱుగునో, మీఁదనున్న యీలోకపితయగు నాదిత్యునకు క్రిందిలోకముననున్న యగ్నితో సంబంధము నెవఁడెఱుగునో అట్టి మేధావంతుడు ఈలోకమునందు నెవఁడుచెప్పగలడు? దేవునిం గూర్చి యాలోచించుమనసు ఏ యదృష్టమువల్ల నధికముగాఁ బుట్టునో?

౧౭౦౩ యే అర్వాఞ్చస్తా ఉపరాచ అహుర్యేపరాఞ్చస్తా ఉఅర్వాచ ఆహుః।

ఇంద్రశ్చయాచక్రథుః సోమతాని ధురానయుక్తా రజసోవహన్తి॥ ౧౯॥

దం॥ (సూర్యసోమ మండలములలోని) యేకిరణములు క్రిందనున్నవో అవే మీఁదనున్నవిగాను జెప్పుదురు. ఏవి మీఁదుగానున్నవో వాఁటినే క్రిందుగానున్నట్లు చెప్పుదురు. ఓ సోముఁడా! నీవును ఇంద్రుడును (ద్వాదశాదిత్యులలో నొకనిపేరు ఇంద్రుఁడు) సూర్యుఁడును ఏమండల పరిభ్రమణములను జేయుచున్నారో అవి గుఱ్ఱములు కాఁడిని ధరించినట్లు ఏలోకమును వహించుచున్నవి.

౧౭౦౪. ద్వాసుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే।

తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి॥ ౨౦॥

దం॥ రెండుపక్షులు కలిసియుండి యొకేజాతివి యొకేవృక్షమును ఆశ్రయించియున్నవి. ఆరెంటిలో నొకటి పండి రుచియగుదానిని దినుచున్నది. తినకుండనే రెండవది ప్రకాశించుచున్నది. (ఇచట జీవపరమాత్మలు పక్షులని జీవుఁడు కర్మఫలములనుభవించునని పరమాత్మకుఁ గర్మానుభవము లేదని తాత్పర్యము వ్రాసిరి. సూర్యచంద్రులనవచ్చునేమో?)

౧౭౦౫. యత్రా సుపర్ణా అమృతస్య భాగమనిమేషం విదథాభిస్వరన్తి ।
ఇనో విశ్వస్య భువనస్య గోపాః స మా ధీరః పాకమత్రా వివేశ॥ ౨౧॥

తా॥ సూర్యమండలమందుండి శోభనగమనము చేయు నేకిరణములు ఉదకభాగము (నాకర్షించి) యెల్లప్పుడు తెలివితో దీసికొనిపోవుచున్నవి సమస్తభువనమునకు బాలకుడును, (బహువునకువాడు ఆదిత్యుడు) అతడు ధీమంతుడు అపరిపక్వ బుద్ధిగలనన్ను ఆ సూర్యమండలములోనికి దీసికొనిపోవుగాక.

౧౭౦౬. యస్మిన్వృక్షే మధ్వదః సుపర్ణా నివిశన్తే సువతే చాధి విశ్వే ।
తస్యేదాహుః పిప్పలం స్వాద్వగ్రే తన్నోన్నశద్యః పితరం న వేద॥ ౨౨

తా॥ (ఆదిత్యుడనెడు) నే వృక్షమందు ఉదకమును బీల్చునట్టి కిరణములు ప్రవేశించుచున్నవి (రాత్రియందనితాత్పర్యము) ప్రకాశమును బుట్టించుచున్నవి (ఉదయమందనితా) ఈప్రపంచముమీందిభాగమున నావృక్షముయొక్క రుచికలఫలమున్నదనిపూర్వ తత్త్వవేత్తలనుచున్నారు. ఈవిషయము నెవ్వఁడెఱుఁగడో వాడాఫలమును బొందలేడు. జగత్పితనెఱుఁగనివాడు (అనఁగా నతనిని ఉపాసించనివాడనితా) ఆఫలమును బొందడు. (సూర్యకిరణములలో గొన్నిటికి సువర్ణనామము కలదు)

౧౭౦౭. యద్గాయత్రే అధి గాయత్రమాహితం త్రైష్టుభాద్వా త్రైష్టుభం నిరతక్షత
యద్వా జగజ్జగత్యాహితం పదం య ఇత్తద్విదుస్తే అమృతత్వమానశుః॥ ౨౩

తా॥ భూమిమీందనగ్ని మొదట సృజింపఁబడెనన్న విషయము; (గాయత్రి=భూమి గాయత్రం=అగ్ని॥) వర్షమేఘువిద్యుత్తులవల్ల (=త్రైష్టుభ) వాయువును దేవతలుసంపాదించిరన్న విషయము; (ఊర్ధ్వ - అధః - తిర్యగ్గమనములు త్రైష్టుభము) మఱియు ద్యులోకమందుసూర్యుని నిల్పిరన్న విషయమును; (జగత్ - ద్యులోకము - జగతి - సూర్యుడు॥ ఈమూఁటిని యెవరెఱుంగుదురో వారు మరణములేని స్థానమును బొందుదురు (జగతి గాయత్రి - త్రిష్టుప్ అను ఛందస్సులకేవు గూడ గలవు,

౧౭౦౮. గాయత్రేణ ప్రతిమిమీతే అర్కమర్కేణ సామ త్రైష్టుభేన వాకం ।
వాకేన వాకం ద్విపదా చతుష్పదాక్షరేణ మిమతే సప్త వాణీః॥ ౨౪॥

దం॥ మంత్రమును గాయత్రీఛందముతోఁ గొలుచుచున్నాఁడు. మంత్రముతో సామమునుగొలుచుచున్నాఁడు త్రైష్టుభముతో వాక్యమునుగొలుచుచున్నాఁడు. ద్విపద చతుష్పదములగు వాకము (=వాక్యములే) లతోననువాకమును గొలుచుచున్నాఁడు. ఇట్లేడువిధములయిన ఛందములునక్షరములతోనే నిర్మింపఁబడును (అక్షరమేమన్నిటికిని మూలమనియక్షరస్తుతి॥ ౮ అక్షరముల పాదము గాయత్రి॥ ౧౧అక్షరాలదిత్రిష్టుభము॥ ౧౨అక్షరాలదిజగతి॥ ఇత్యాది॥)

౧౭౦౯. జగతాసిన్ధుం దివ్యస్తభాయద్రథన్తరే సూర్యం పర్యపశ్యత్ ।
గాయత్రస్య సమిధస్తిస్ర ఆహుస్తతో మహ్నా ప్రరిరిచే మహిత్వా॥ ౨౫॥

దం॥ ఆజగతీఛందస్సుతో [బ్రహ్మ] ఆదిత్యునిద్యులోకమందు (సృష్టికాలమున) నిల్పెను. రథన్తరసామమందు సూర్యుఁడు నిల్చునట్లుచూచెను. గాయత్రసామమందు మూఁడుసమిధలు పుట్టెనని చెప్పుదురు. (సమిధలు=ఋక్కులు॥) అందువల్లబలముచే మహత్తుచే (నితరసామములను) నిర్మించెను.

౧౭౧౦. ఉపహ్వయే సుదుఘాం ధేనుమేతాం సుహస్తో గోధుగుత దోహదేనాం ।
శ్రేష్ఠం సవం సవితా సావిషన్నోఽభీద్ధో ఘర్మస్తదుషు ప్రవోచం॥ ౨౬॥

దం॥ ఈవచ్చుచున్న పాడిగలఆవును నేను (హోత) పిలుచుచున్నాను. మంచినేర్పుగల్గిపిదుకువాఁడు (అధ్వర్యుఁడు) దీనినిబాలుపిదుకును. సవితృదేవత మాయొక్క శ్రేష్ఠమయిన యజ్ఞమునను మతించుఁగాక. ఉడుకుచున్న ఘర్మమునిమిత్తము పాలుపిదుకఁదలఁచిపిలచితిని. (ఉడుకుచున్న సోమములోఁబాలుపోయుటకు ఘర్మమందురు. రెండవయర్థముక్షీరము = వర్షోదకము- ధేనువు = మేఘము॥ ఘర్మము = గ్రీష్మము॥ ఆదిత్యుఁడు పిదుకువాఁడు సవితృదేవుడువర్షమునను మతించుననికూడవ్యాఖ్యానించిరి.)

౧౭౧౧. హిఙ్కృణ్వతీ వసుపత్నీ వసూనాం వత్సమిచ్ఛన్తీ మనసాభ్యాగాత్ ।
దుహామశ్విభ్యాం పయో అఘ్న్యేయం సా వర్ధతాం మహతే సౌభగాయ॥ ౨౭॥

దం॥ వసువులకు వసుపత్నియగుచు (వసు = ధన, పత్ని = పాలక) ఆ పిలువఁబడిన యావు మనసున దూడనుగోరుచు హం అని అఱచుచువచ్చెను. ఆ గోవుపాలు అశ్వినీదేవతలకొఱకుఁ బితికిరి. ఈ గోవు గొప్పసౌభాగ్యము కొఱకు వృద్ధినందుఁగాక. (ఇచటంగూడ మేఘము పక్షమున నన్వయముకలదు. వర్షము, వత్స. అశ్వినులు ద్యావాపృథువులు, హంకారము, గర్జన ఇత్యాది)

౧౭౧౨. గౌరమీమే దనువత్సం మిషన్తం మూర్ధానం హిఙ్ఙకృణో న్మాతవాఉ।

సృక్వాణం ఘర్మ మభివావశానా మిమాతి మాయుంపయతే పయోభిః॥ ౨౮॥

దం! కన్నులుమూసికొన్న దూడసమీపమునకు గోవుచేరి ధ్వనించెను. దూడతలను నాల్కతో నాకుటకు హమ్మనిధ్వనించెను. దూడనవ్రుడలనుండి కారుచున్న పాలనురుగును (ఘర్మ) గోరుమన్నదై ధ్వనించెను. పాలతో (దూడను) దృప్తిపఱచెను. (వర్షములేనందునఁ గన్నులు మూసికొని దుఃఖించు లోకము వత్స. దానితల భూమి. పయస్సంటే ఉదకము. అని మేఘపక్షము వ్యాఖ్యానించినారు.)

౧౭౧౩. అయంసశిఙ్క్తే యేనగౌరభీ వృతామిమాతి మాయుం ధ్వసనావధిశ్రితా।

సాచిత్తిభిర్నిహిచకార మర్త్యం విద్యుద్భవన్తీ ప్రతివవ్రి మౌహత॥ ౨౯॥

దం॥ ఈదూడ బయటికి వినఁబడనియొక విధమయిన ధ్వనిని జేయుచున్నది. ఆ దూడ తల్లిచుట్టును దిరిగెను. ఆ యావు ఆవుల సాలలో నఱచెను. ఆ యావు తెలివిచేత మానవునిం దనకంటె దక్కువవానింగాఁ జేయుచున్నది. (మనుష్యులు పిల్లలమీఁదఁ జూపుప్రేమకంటె నావుకు దూడమీఁదఁ బ్రేమ అధికమని తా.) బహుక్షీరములతోఁ బ్రకాశించుచు దనరూపమును గోవు ప్రకాశింపఁజేసెను) (ఇచటంగూడ దూడ మేఘము. గోవు అనఁగా మాధ్యమివాక్కు. అంటే ఒకవిధమయిన ధ్వని బయటికి వినఁబడకుండ నాకాశమున నుండును. ఇత్యాదిగా నిరుక్తకారులు. ఈ ఋక్కును పలువిధములుగా వ్యాఖ్యానించిరి.)

౧౭౧౪. అనచ్ఛయేతు రగాతు జీవమేజద్ధ్రువం మధ్యఆపస్త్యానాం।

జీవోమృతస్య చరతిస్వధాభిరమర్త్యో మర్త్యేనా సయోనిః॥ ౩౦॥

దం॥ జీవుఁడు బ్రతికి యున్నపుడు కదలుచు వ్యాపారము చేయుచు నుండును. (చని పోయినతరువాత) నిశ్చలమై గృహములలో (ప్రాణువ్రాలె) నుండును. చచ్చినవాని జీవుఁడు మరణధర్మ లేనివాఁడయ్యు మరణధర్మయుకల శరీరముతో సమానోత్పత్తిగల వాఁడయ్యెను. ఆ జీవుఁడు స్వధలచేత (అనగా శ్రాద్ధములచేత) జరించును.

౧౭౧౫. అపశ్యంగోపా మనిపద్యమాన మాచపరాచ పథిభిశ్చరన్తం।

సనధ్రీచీః సవిషూచీర్వసాన ఆవరీవర్తి భువనేష్వన్తః॥ ౩౧॥

దం॥ (లోకములు) పాలించువాఁడును ఎప్పుడును దుఃఖమెఱుఁగనివాఁడును వివిధ మార్గములద్వారా పరాఙ్ముఖుఁడై తిరుగుచున్న యాదిత్యునిం జూచుచున్నాను. ఆ యాదిత్యుఁడు తనతోఁగూడ నడ్డుగాఁ దిరుగుచున్న కాన్తులను భరించుచున్న వాఁడై భువనముల మధ్యను మరల మరలఁ దిరుగుచున్నాఁడు. (ఉదయాస్తమయ ములఁ గలిగించునని తా.)

౧౭౧౬. య ఈంచకార నసో అస్య వేద య ఈం దదర్శ హిరుగిన్నుతస్మాత్ ।

సమాతుర్యోనా పరివీతో అన్తర్బహుప్రజానిర్‌ఋతి మావివేశ॥ ౩౨॥

దం॥ ఎవఁడీగర్భమును గలిగించెనో వాఁడుదాని నిజము నెఱుఁగఁడు. ఎవఁడు తల్లి (గర్భము) చూచెనో వాఁడంతర్హితుఁడైయే యున్నాఁడుగదా! తల్లిగర్భాశయమందుఁ జుట్టుకొని లోపలతిరుగుచు బహుజన్మము లెత్తుచు దుఃఖమును బొందెను. (ఇది విద్యారణ్యభాష్యము. యాస్కుఁడు నిరుక్తమున, అంతరిక్షముతల్లి, వర్ష వాయువు తండ్రి, లేక మేఘుఁడు. వర్షము కొమారుఁడు, నిఋతి, భూమి. ఇత్యాదిగా వ్రాసి నాఁడు.)

౧౭౧౭. ద్యౌర్మేపితా జనితానాభిరత్ర బన్ధుర్మేమాతా పృథివీ మహీయం ।

ఉత్తానయో శ్చమ్వో3 ర్యోనిరన్తరత్రా పితాదుహితు ర్గర్భమాధాత్॥ ౩౩॥

దం॥ (ఇపదీర్ఘతమునిపలుకు) నాయొక్క పాలకుఁడును బుట్టించువాఁడును ద్యులోకమయియున్నది. భూరసమిచటనున్నది. కనుకనే అది (ద్యులోకము) బన్ధువయి యున్నది. ఈ గొప్పదగుభూమి నాతల్లి. (ఇచట ద్యులోకమనగా నాదిత్యుఁడే భూరస

మువర్షమున్యెు దానివల్ల సస్యము, దానివల్ల నన్నము. అందువల్లఁ రేతస్సు, దానివల్లఁ బుత్రుఁడని తాత్పర్యు.) ఉత్తానములైయున్న సర్వజన్తువులకు భోగసాధనములైన పృథివీద్యులోకములు మధ్యను సర్వభూతనిర్మాణముచేయు నంతరిక్షముకలదు. ఈ యంతరిక్షమందు పిత (ఆదిత్యుఁడు) దుహితను (= కూతురని యర్థముకలదు కాని భూమికిచట తా.) గర్భము కలిగించెను. దుహితృశబ్దమునకు నింకొకయర్థము ఫలములను బూరించునదనియుఁగలదు)

౧౭౧౮. పృచ్ఛామిత్వా పరమన్తం పృథివ్యాః పృచ్ఛామియత్ర భువనస్య నాభిః ।

పృచ్ఛామిత్వా వృష్ణో అశ్వస్య రేతః పృచ్ఛామివాచః పరమం వ్యోమ॥ ౩౪॥

దం॥ (ఓ యజమానుఁడా!) భూమియొక్క చిట్టచివర యెక్కడనని నిన్నడుగుచున్నాను సమస్తభూతజాతమునకు ఆధారమెక్కడనున్నదని యడుగుచున్నాను వర్షమును గురిపించు నాదిత్యుని (అశ్వ = ఆదిత్యుఁడు గమనించువాఁడని తా.) రేతస్సు ఏది? అని అడుగుచున్నాను. అన్నివాక్కులకు నాధారమయిన ఆకాశమెచటనున్నదని అడుగుచున్నాను. (వాక్కు = ధ్వని ఇవి నాల్గుప్రశ్నలు.)

౧౭౧౯. ఇయంవేదిః పరో అన్తః పృథివ్యాఅయం యజ్ఞో భువనస్య నాభిః ।

అయంసోమో వృష్ణో అశ్వస్య రేతో బ్రహ్మాయం వాచః పరమం వ్యోమ॥ ౩౫॥

దం॥ (మీఁదిప్రశ్నములకు యజమానుని యుత్తరము) ఈవేదిభూమికి చిట్టచివర ఈ యజ్ఞము సర్వభూతజాతమునకును ఆధారము. ఈ సోమము వర్షించు నాదిత్యుని వీర్యము ఈ బ్రహ్మ (ఋత్విజునిపేరు) అన్నివాక్కులకును గొప్ప ఆధారమయినది యాకసము. (యజ్ఞము సర్వోత్తమమని స్తుతించు ఋక్కు.)

౧౭౨౦. సప్తార్ధగర్భా భువనస్య రేతో విష్ణోస్తిష్ఠన్తి ప్రదిశావిధర్మణి ।

తేధీతిభిర్మనసా తే విపశ్చితః పరిభువః పరిభవన్తి విశ్వతః॥ ౩౬॥

దం॥ గర్భకోశమున సగభాగమందు శిశువులుతిరుగునట్లు అంతరిక్షమునం బ్రసరించు నట్టి వ్యాపనశీలుఁడయిన యాదిత్యుని వ్యాపారములో నొకభాగమై లోకధారకమైన యేడుకిరణములు ఒకభాగమునకలవు. ఆకిరణములు సమప్రజ్ఞలచేతను మనసుచేతను వ్యాపించుచున్నవి. సర్వప్రపంచమును వ్యాపించుచున్నవి. అవియే సర్వవ్యాపులు జ్ఞానసన్తములు.

౧౭౨౧. నవిజానామి యదివేద మస్మినిణ్యస్సన్న ద్ధోమనసాచరామి।

యదామాగన్ప్రథమజా ఋతస్యా దిద్వావో అశ్నువే భాగమస్యాః॥ ౩౭॥

దం॥ ఈవిశ్వమంతయు నేనయియున్నానని నేనెఱుగను. ఏమంటే నేనులోపలనణగియుంటిని (తెలివిలేకయుంటిననితా) మనసుతో గట్టిగా బన్దింపఁ బడిసంచరించుచున్నాను. బ్రహ్మయొక్క మొదటఁబుట్టిన యనుభావము నన్నెప్పుడుచెందునో ఆవెంటనే యీవేదవాక్కుయొక్క పొందఁదగిన భాగమును అనుభవింతును.

౧౭౨౨. అపాఙ్ ప్రాఙేతి స్వధయా గృభీతో మర్త్యో మర్త్యేనా సయోనిః।

తాశశ్వన్తా విషూచీ నావియన్తాన్య న్యం చిక్యుర్నని చిక్యురన్యం॥ ౩౮॥

దం॥ మరణధర్మములేని ఆత్మమరణధర్మముకల శరీరముతోఁగూడుకొని (రెండును) సమానముగాఁబుట్టి ఊర్ధ్వాధోలోకములకుఁ బోవును. ఆరెండును ఈలోకమందు సర్వత్రవ్యాపించుచు నిత్యంలోకమందును దిరుగుచున్నవి. నరులొకదానిని జూచుచున్నారు. (అనఁగా శరీరము) రెండవదానిని (ఆత్మను) చూడలేదు.

౧౭౨౩. ఋచోఅక్షరే పరమే వ్యోమ న్యస్మిన్దేవా అధివిశ్వే నిషేదుః।

యస్తంనవేద కిమృచా కరిష్యతి యఇత్తద్విదుస్త ఇమే సమాసతే॥ ౩౯॥

దం॥ వేదములచే బూజింపఁదగిన యాదిత్యుఁడు నాశరహితమైన అన్నిఁటికిమీద నున్న ఆకాశమందుగలఁడు ఏయాదిత్యునందు సమస్తకిరణములు ఆశ్రయించుకొని యున్నవి. ఈవిషయము నెఱుంగనివానికి నెన్నివేదములు తెలిసిననేమిప్రయోజనము? ఎవరయితే దానిందెలియుదురో వారే సర్వసుఖముల నొందుదురు.

౧౬౪.౪౦. సూయవసా ద్భగవతీ హి భూయా అథో వ యం భగవ న్తః స్యామ ।

అద్ధి తృణమఘ్న్యే విశ్వదానీం పిబ శుద్ధ ముదక మాచర న్తీ॥ ౪౦॥

దం॥ ఓ గోవా! తవుడుపొట్టుతినుచున్నదానివై ధనవంతురాలవుకమ్ము. (క్షీరమేధ సమన్వితా) అటుపిమ్మట నీవల్లమేము భాగ్యవంతుల మవుదుముగాక. ఎల్లప్పుడునుగడ్డి నిమేయుము. అటునిటుసంచరించుచు శుద్ధమయిన యుదకమును ద్రావుము.

౧౬౪.౪౧. గౌరీర్మిమాయ సలిలాని తక్ష త్యే కపదీ ద్విపదీ సాచతుష్పదీ ।

అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమేవ్యోమన్॥ ౪౧॥

దం॥ వర్షోదకములను సమకూర్చుచున్నదై (వాయురూపమగు) నొకపాదముగల్గి (మేఘాన్తరిక్షములను) రెండుపాదములుగలదై (నాల్గుదిక్కులను) నాల్గుపదములు గల్గి (విదిక్కులను) నెనిమిదిపాదములుగల్గి, ఊర్ధ్వదిక్కును తొమ్మిదవ పాదముగల్గి యంతము లేనియాకాశమందు అపరిమిత వ్యాప్తి కలదిగాఁ దలఁచుచున్నదై యొకవిధమయినధ్వని (అనఁగా మాధ్యమికవాక్కు) ధ్వనించుచున్నది. (ఈయంతరిక్షవాక్కును గోవుగావర్ణించె)

౧౬౪.౪౨. తస్యా స్సముద్రాఅధి విక్షర న్తి తేనజీవ న్తి ప్రదిశశ్చతస్రః ।

తతః క్షరత్యక్షరం తద్విశ్వ ముప జీవతి॥ ౪౨॥

దం॥ (పూర్వోక్తమయిన) ఆగోవునుండి మేఘములధికముగా వర్షించుచున్నవి. ఆయుదకముచేత దిక్కులునాల్గు విదిక్కులు (నాల్గు) వీటియందున్న భూతములుఁ జీవించును. పిమ్మటనుదకము సస్యాదికమును బుట్టించును. ఆ సస్యము ప్రపంచము నంతటిని జీవింపఁ జేయును.

౧౬౪.౪౩. శకమయం ధూమ మారాదపశ్యం విషూవతా పరఏనావరేణ ।

ఉక్షాణం పృశ్ని మపచ న్త వీరాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్॥ ౪౩॥

దం॥ ఎండిన ఆవుపేడకాలిన పొగను దగ్గఱనే చూచితిని. వ్యాపించుచున్న యీ నికృష్టమయిన పొగవల్ల దానికారణమైన యగ్ని కనఁబడెను. ఫలమును వర్షించు తెల్లని సోమలతను వీరులు (ఋత్విజులు) అభిషవించిరి. ఆపనులు ప్రశస్తములైనవి.

౧౭౩౮. త్రయః కేశిన ఋతుథా విచక్షతే సంవత్సరే వపత ఏక ఏషాం।
విశ్వమేకో అభిచష్టే శచీభిర్ధ్రాజిరేకస్య దదృశే న రూపం॥ ౪౪॥

దం॥ కిరణములుగల మువ్వురు (అగ్ని - వాయు - ఆదిత్యుఁడు) ఋతువులననుసరించి వివిధలక్షణములగల భూమిని జూతురు. వారిలో నొకఁడు సంవత్సరముదాటగానే (ఓషధులు మొదలగువాటిని) ఛేదించును. (అగ్నియని తా) వేఱొకఁడు (ఆదిత్యుఁడు) తనకర్మచేతఁ బ్రపంచమునంతటిని జూచును. మూఁడవవాని గమనము తెలియునుగాని రూపమెవరికిని గానరాదు. (వాయువునకని తా)

౧౭౩౯. చత్వారి వాక్పరిమితా పదాని తాని విదుర్బ్రాహ్మణా యే మనీషిణః।
గుహా త్రీణి నిహితా నేఙ్గయన్తి తురీయం వాచో మనుష్యా వదన్తి॥ ౪౫॥

దం॥ నాలుగువిధముల వాక్కులు (అనఁగా ధ్వనులు) గలవు. మేధావులయిన బ్రాహ్మణులు వాటినెఱుంగుదురు. అందులో మూఁడు గుహలోనున్నవి. బయటికిం గనబడవు నాల్గవ వాక్కును మనుష్యులు పలుకుదురు. (దీనికిఁ బలువురు పలువిధముల వ్యాఖ్యాము చేసిరి. యాస్కుని వ్యాఖ్యానము ననుసరించిన వివరమిట్లు, సృష్టికాలమున నొకధ్వని పుట్టినది అది నాల్గువిధములయ్యెను. అగ్నిలో నొకటి వాయువులో నొకటి ఆదిత్యునిలో నొకటి నరులుచ్చరించునది నాల్గవది అగ్ని పృథివిలోను వాయువంతరిక్షమందు ఆదిత్యుఁడు ద్యులోకమందు ఆయాగోళములలో నాధ్వనులున్నవని తా. (వాయువులో ధ్వనికి మధ్యమ వాక్కని పేరు. ఇదే వర్ణాధారమట అంతరిక్షవాయువన్నను ఇదే)

౧౭౪౦. ఇన్ద్రం మిత్రం వరుణమగ్నిమాహురథో దివ్యః స సుపర్ణో గరుత్మాన్।
ఏకం సద్విప్రా బహుధా వదన్త్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః॥ ౪౬॥

దం॥ ఇతనినే (ఆదిత్యుని) ఇంద్రునిగాను, వరుణునిగాను. మిత్రునిగాను, అగ్నినిగాను, జెప్పుదురు. మఱియు ద్యులోకమందున్న సుపర్ణుఁడు (=గరుత్మంతుడు) నితఁడే. మేధావంతు లొక్క-వస్తువునే (ఆయాపనులంబట్టి) అనేకవిధములుగాఁ జెప్పుదురు. అగ్ని యముఁడు గాలి యని యందురు. (మిత్రుఁడు పగటికధిమానదేవత వరుణుడు రాత్ర్యభిమానదేవత, ఇంద్రుడు ఐశ్వర్యవంతుఁడు, అగ్ని విద్యుత్తు, యముఁడు నియామకుఁడు, మాతరిశ్వ = అంతరిక్షసంచారి వాయువు.)

౧౭౩౧. కృష్ణం నియానం హరయ స్సుపర్ణా అపో వసానా దివముత్పతన్తి ।

తఆవవృత్ర న్త్సదనా దృతస్యాదిద్ఘృతేన పృథివీవ్యుద్యతే॥ ౪౭॥

దం॥ ఉదకములను హరించునట్టి చక్కని ప్రసారముగలట్టి, సూర్యకిరణములు (సుపర్ణ) ఉదకములను నల్లని మేఘమందుఁ బూరించుచున్నవై ద్యులోకమును గూర్చి పోవుచున్నవి. ఉదకమునకుఁ జోటయిన యాదిత్యమండలమునుండి ఆ కిరణములు క్రిందికి వచ్చుచున్నవి ఆ వచ్చినవెంటనే ఉదకముతో భూమి విశేషముగాఁ దడియుచున్నది.

౧౭౩౨. ద్వాదశ ప్రధయశ్చక్రమేకం త్రీణినభ్యాని క ఉతచ్చికేత ।

తస్మిన్త్సాకం త్రిశతానశఙ్కవో ర్పితాః షష్టిర్నచలా చలాసః॥ ౪౮॥

దం॥ పండ్రెండుపరిధులు (పరిధి=చుట్టునున్న అంచు) నాభిత్రయాశ్రయించిన బల్లలుమూఁడు. ఒకటే చక్రము దీని నెవరెఱుఁగుదురు? ఆచక్రమందు మూఁడువందలఱువై కొయ్యలు మాటిమాటికిఁ దిరుగునవికలవు. (ఇది ఆదిత్యరూపకాలచక్రవర్ణన ౧౨ నెలలు. ౩౬౦ దినములు ౩ కాలములు, గ్రీష్మవర్ష హేమన్త అని తా.)

౧౭౩౩. య స్తేస్తన శ్శశయో యో మయోభూర్యేన విశ్వా పుష్యసివార్యాణి ।

యోరత్న ధావసువిద్య స్సుదత్ర స్సరస్వతి తమిహధాతవే కః॥ ౪౯.

దం॥ ఓ సరస్వతీ! నీ స్తనము (అనగా శిశుపోషణస్థానము) నీ దేహమునందుఁ సుఖమును (బిడ్డలకు) గలిగించుచున్నది. ఏ స్తనముచేత సమస్తధనములను గలిగించ

మన్నావో ఏ స్తనము రత్నములనుధరించుచున్నదో మంచిదానము చేయునది అగునో ఆ (సూక్తరూపమైన) స్తనము మేమీకర్మయందు ద్రావుటకునిమ్ము. సూక్తమునంగాం గొన్ని ఋక్కుల మొత్తము.

౧౭౩౪. యజ్ఞేనయజ్ఞ మయజన్త దేవా స్తానిధర్మాణి ప్రథమాన్యాసన్ ।

తేహనాకం మహిమానః సచన్త యత్రపూర్వే సాధ్యా సన్తిదేవాః॥ ౫౦॥

తా॥ యజమానులు అగ్నితో నగ్నిని సమకూర్చిరి. (అనగా మథించిన యగ్నితో నాహవనీయాగ్నిని గలుపుదురు)ఆ యగ్ని సాధనకర్మలు ప్రశస్తమయినవి. ఆ యజమానులు మహిమకలవారై స్వర్గమును బొందిరి. పూర్వులయిన సాధ్యులెచట నుండిరో ఆ స్వర్గమును బొందిరని పూర్వాన్వయము.

౧౭౩౫. సమానమేత దుదక ముచ్చైత్యవచాహభిః ।

భూమిం పర్జన్యాజిన్వన్తి దివంజిన్వన్త్యగ్నయః॥ ౫౧॥

తా॥ ఈ కనంబడుచున్న నీరు ఏకరూపమే. కొన్నిదినములలో మీందికిం బోవును. క్రిందికివచ్చును, మేఘములు భూమినిబోషించును. అగ్నులు ద్యులోకమును బోషించును. (యజ్ఞములందు దేవతలను దృప్తులం జేయునని తా.)

౧౭౩౬. దివ్యంసుపర్ణం వాయసం బృహన్త మపాంగర్భందర్శత మోషధీనాం ।

అభీపతో వృష్టిభి స్తర్పయన్తం సరస్వన్త మవసే జోహవీమి॥ ౫౨॥

తా॥ ద్యులోకమందున్నది చక్కని గమనముగలది ఎల్లపుడు నడచే స్వభావము కలది గొప్ప వర్షోదకమును గర్భమందు ధరించినది, ఓషధులను బయలుపఱచునది పూరించునది వర్షములచే దృప్తిగలిగించునది ఉదకములు కలదియగు (దేవతలను అనంగా నాదిత్యుని) మమ్ము రక్షించుటకు మాటిమాటికిం బిలుచుచున్నాను.

ఇట్లు ప్రథమ మండలమున యిరువదిరెండవ యనువాకము.

---

## అనువాకము. ౨౪.

### సూక్తము. ౧౬౫.

త్రిష్టుప్ఛంద - ఇంద్రమరుత్తులు దేవతలు ఏసెవని వాక్యము ఋతే వాడే ఋషి

౧౭౬౮. కయా శుభా సవయసః సనీళాః సమాన్యా మరుతః సం మిమిక్షుః ।

కయా మతీ కుత ఏతాస ఏతేఽర్చన్తి శుష్మం వృషణో వసూయా ॥ ౧ ॥

దం॥ (ఇంద్రుని వాక్యములు) సమాన వయసుకలవారును సమాననివాసములు కలవారును అగు మరుత్తులు ఎవరికిం దెలియని శోభనోన్నతికి నొకే రూపముతోం గనంబడువారై (లోకము నుదకముతో) తడుపుచున్నారు. నిశ్చయింపరాని బుద్ధితో లోకమునకు బలమును గలిగించుచున్నారు.

౧౭౬౯. కస్య బ్రహ్మాణి జుజుషుర్యువానః కో అధ్వరే మరుత ఆ వవర్త ।

శ్యేనాఁ ఇవ ధ్రజతో అన్తరిక్షే కేన మహా మనసా రీరమామ ॥ ౨ ॥

దం॥ నిత్యయౌవనులైన మరుత్తులు ఏ మహానుభావుని గొప్ప హవిస్సులను సేవించుచున్నారు. ఎవఁడు తనయాగమునందు, అంతరిక్షమం దెగురుచున్న డేగలను ద్రిప్పుకొన్నటు (మరుత్తుల) ద్రిప్పుకొనుచున్నాడు! ఎట్టి గొప్పమనసుతో నతనికిఁ బ్రీతిగలిగించి సంతోషపెట్టుదుము? (అని యింద్రవాక్యమే)

౧౭౭౦. కుతస్త్వమిన్ద్ర మాహినః సన్నేకో యాసి సత్పతే కిం త ఇత్థా ।

సం పృచ్ఛసే సమరాణః శుభానైర్వోచేస్తన్నో హరివో యత్తే అస్మే ॥ ౩ ॥

దం॥ ఓ యింద్రుఁడా! సత్పురుషులం బాలించువాఁడా! నీవు పూజనీయుఁడవు అయినను ఇతర సహాయమును లక్షింపనివాఁడవై యిక్లచటికిఁ బోవుచున్నావు? నీవు మాతోఁ గలిసి బాగుగ నడచుచున్నావు. హరియను గుఱ్ఱాలుకలవాఁడా! నీవు మాయందు నిష్టమయిన దానిని శుభవాక్కులతోఁ జెప్పుము.

౧౭౭౧. బ్రహ్మాణి మే మతయః శం సుతాసః శుష్మ ఇయర్తి ప్రభృతో మే అద్రిః ।

ఆ శాసతే ప్రతి హర్యన్త్యుక్థేమా హరీ వహతస్తా నో అచ్ఛ ॥ ౪ ॥

దం॥ మరుత్తులారా! అన్నికర్మలు (లేక) హవిస్సులునావి. స్తుతులన్నియు నాకే సుఖకరములు. అభిషవించిన సోమములన్నియునావే. బలముగల శత్రువులఁ జంపునావజ్రము విసరఁబడి తప్పక తగులును యజమానులందఱు నన్ను బ్రార్థింతురు. శస్త్రములు (స్తుతిమంత్ర) అన్నియు నన్ను గోరును ఈ నా గుఱ్ఱములు నేఁబోవు చోటికి మోపికొనిపోవును. (కనుక మీరు నాకు సహాయులైరండు.)

౧౭౪౧. అతో వయమన్తమేభిర్యుజానాః స్వక్షత్రేభిస్తన్వః శుమ్భమానాః ।
మహోభిరేతా ఉపయుజ్మహేన్విన్ద్ర స్వధామనుహినో బభూథ॥ ౫॥

దం॥ (మరుత్తులవాక్యము) కనుకనే యింద్ర! మేముకూడ మిగుల దగ్గఱనున్నట్టి మంచిబలముగలట్టి గుఱ్ఱములతోఁ గూడిన వారమై మాశరీరములను అలంకరించుచున్నాము. మహత్తులతోఁ గూడినమేము నీవు పోవుచున్న హవిస్సులనుకోరి అనుభవింతుము. నీవుకూడ మాసంబంధమయిన ఉదకము ననుభవించుచున్నావుగదా! (మేము కురిపించిన వర్షమువల్లఁ బుట్టిన సస్యములవల్ల నయిన హవిస్సులే నీవుతినున వని తా.)

౧౭౪౨. క్వస్యావో మరుతః స్వధాసీద్యన్మామేకం సమధత్తాహిహత్యే ।
అహంహ్యుగ్రస్తవిషస్తువిష్మాన్విశ్వస్యశత్రోరనమం వధస్నైః॥ ౬॥

దం॥ ఓ మరుత్తులారా! ఆయుదకముమీదెట్లగును? ఏయుదకమును నేనసహాయుడనైయే మేఘముఁజీల్చి సంపాదించితినిగదా! నేనుగదాఉగ్రుఁడను; బలవంతుఁడను కనుక శత్రువయిన మేఘమును వజ్రసాధనముల చేత లోఁగఁదీసితిని.

౧౭౪౩. భూరిచకర్థయుజ్యేభిరస్మే సమానేభిర్వృషభపౌంస్యేభిః ।
భూరీణి హికృణవామాశవిష్ఠేన్ద్ర క్రత్వా మరుతో యద్వశామ॥ ౭॥

దం॥ (మరుత్తులపల్కులు) ఓ యింద్రా! వర్షించువాఁడవునీవగుదువు. చాలపనిచేసితివి. (కావచ్చును) మాకున్నపౌరుషములతోనే నీవు చేసితివి. మేముపనులు చేసితిమి. పనిచేసి వర్షమునుగోరుదుము. మేము మరుత్తులము. మనముభయులముగలిసి వర్షముగోరుదుము.

౧౭౮౮. వధీంవృత్రం మరుత ఇంద్రియేణ స్వేనభామేనత విషోబభూవాన్ ।

అహమేతామనవే విశ్వశ్చంద్రాః సుగా అపశ్చకరవజ్రబాహుః॥ ౮॥

దం॥ (ఇంద్రవాక్యము, మరుత్తులారా! పరాక్రమము చేత తగినంతకోపముచేత బలవంతుఁడనగుచు నేను వృత్రుని (అనఁగా మేఘమును) జంపితిని ఇష్టముకొఱకు ప్రపంచమును ఆనందింపఁజేయునట్టి చక్కని గమనముకలట్టి యుదకములను జేసితిని॥ వజ్రముచేధరించితిని. కనుకనితరసహాయ్యముక్కఱలేకనే వర్షముకురిపింతును. (మీసహాయమేలయనితా)

౧౭౮౯. అనుత్తమాతే మఘవన్నకిర్నునత్వావాఁఅస్తి దేవతా విదానః ।

నజాయమానో నశతేనజాతోయాని కరిష్యా కృణుహిప్రవృద్ధ॥ ౯॥

దం॥ (మరుద్వాక్యము) ఇంద్రా! ఆఁ! జ్ఞాపకమువచ్చినది! నీవుచేయనిపనియేది? నీవంటితెలివిగల దేవతమఱెవఁడు? అతిబలుఁడా! నీవుచేసినపని చేయువాఁడిదివఱకుఁ బుట్టలేదు పుట్టుచుండలేదు. నీవేచేయుచున్నావు. నిజమే.

౧౭౯౦. ఏకస్యచిన్మేవిభ్వ౽స్త్వోజోయానుదధృష్వా న్కృణవైమనీషా ।

అహం హ్యు౽గ్రో మరుతో విదానోయానిచ్యవమింద్ర ఇదీశఏషామ్॥ ౧౦॥

దం॥ (ఇంద్రవాక్యము) నాయొక్కనికున్నట్టు సర్వత్రగమనశీలము. బలము మఱెవరికుండును? ఏయేపనులు నాలోచన చేయుదునో శీఘ్రముగాఁ జేయఁగలను. నేనతిబలుఁడను తెలివయినవాఁడను. ఏయేధనములిచ్చితినో వాటియన్నిటికిని నేనేయీశ్వరుఁడను.

౧౭౯౧. అమన్దన్మా మరుతః స్తోమోఅత్రయన్మేనరః శ్రుత్యం బ్రహ్మచక్ర ।

ఇంద్రాయ వృష్ణే సుమఖాయ మహ్యం సఖ్యేసఖాయస్తన్వేత నూభిః॥ ౧౧॥

దం॥ (ఇంద్రవాక్యము) ఓ మరుత్తులారా! ఈ విషయమున (అనఁగా నుదకోత్పత్తి విషయమున నని తా॥) స్తోత్రము నన్నాడంబ మరిపించినది. సఖులారా! అందఱు వినఁదగు గొప్పపని చేసితిరి. ఐశ్వర్యవంతుడనైన, వర్షముకురిపించు పనికలవాఁడనైన, శోభనయజ్ఞములుగలట్టి సఖుఁడనైన నాకొఱకు మీరుచేయు పనులన్నియు నగునుగాక. నాశరీరమేమీరు.

౧౭౩౮. ఏవేదేతే ప్రతిమారోచమానా అనేద్యః శ్రవఏషో దధానాః ।
సంచక్ష్యామరుత శ్చంద్రవర్ణా అచ్ఛాన్తమే ఛదయాథా చనూనమ్ ॥ ౧౨॥

దం॥ మరుత్తులారా! యీలాగే మీరు నన్ను సంతోషపెట్టుచు దూరముగానున్న కీర్తిని యన్నమును ధరించుచు సువర్ణవర్ణులరై నన్ను బక్కగాఁ బ్రశంసించుచు నిశ్చయముగాఁ గీర్తులతోఁ గూడికొనుచు (నన్ను గీర్తితో) గప్పివేయుఁడు.

౧౭౩౯. కోన్వత్ర మరుతో మామహే వః ప్రయాతన సఖీరచ్ఛా సఖాయః ।
మన్మానిచిత్రా అపివాతయన్త ఏషాంభూతన వేదామఋతానాం॥ ౧౩॥

దం॥ మరుత్తులారా! మిమ్ము నీ లోకమం దేమనుష్యుఁడు పూజించును? సఖులారా! సఖులయిన (యజమానులను) అభిముఖులుగాఁ జేసికొనఁబొండు॥ చిత్రవర్ణులారా! మీరు కోరఁదగిన ధనములనుగూడఁ బూర్ణముగాఁ గలిగింపుఁడు నా యీ ధనమును దెలియువారు కండు.

౧౭౪౦. ఆయద్దువస్యా ద్దువసే నకారురస్మాం చక్రేమాన్యస్య మేధా ।
ఓషువర్త మరుతో విప్రమచ్ఛేమా బ్రహ్మాణి జరితావో అర్చత్॥ ౧౩॥

దం॥ ఓ మరుత్తులారా! పరిచరింపఁదగిన స్తోత్రముచేతఁ బరిచర్యచేయుటకు నేర్పుగల మాన్యుఁడయిన; విద్వాంసునిబుద్ధి మనలనిపు డభిముఖులఁగా జేయదా యేమి? కనుక నో మరుత్తులారా! మీరు మేధావంతుడగు యజమానుని అభిముఖునిగా ద్రిప్పుఁడు ఏమంటే ఈ కర్మలనుగూర్చి స్తుతికర్త మిమ్ముబూజించును.

౧౭౪౧. ఏషవస్తోమో మరుత ఇయం గీర్మాన్దార్యస్య మాన్యస్య కారోః ।
ఏషాయాసీష్టతన్వే వయాం విద్యామేషం వృజనంజీరదానుం॥ ౧౫॥

దం॥ మరుత్తులారా! యిపుడుచేయుచున్న స్తుతివంటిస్తుతి మీ సంతోషమునకు నగుఁగాక. ఈ స్తుతివాక్కుకూడ మీకొరకు. కనుక స్తుతులతో మనమును గలిగించి మన్నింపదగినట్టి స్తుతికర్తయొక్క యిచ్ఛతో శరీరము పోషించుటకు రండు. మేము కూడ నన్నమును బలమును జయశీలమయిన దానమును బొందుదుము.

ఇది ద్వితీయాష్టకములోఁ దృతీయాధ్యాయము సమాప్తము.

| మంత్ర సంఖ్య | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 1 | యజ్జ | యజ్ఞ |
| 1 | పురోహితమ్ | పురోహితమ్ |
| 15 | ధియాసరా | ధియానరా |
| 198 | పిథరా | పితరా |
| 225 | సముూమహ్వా | సమూహ్వా |
| 231 | దివిస్పృ | దివిస్పృ |
| 238 | స్పృతిం | ష్పృతిం |
| 252 | గస్మహి | గన్మహి |
| 253 | దద్భ్రశే | దద్భశే |
| ·50 | గృహీత | గృహీత |
| 4·8 | అనాసత్యా | ఆనాసత్యా |
| 435 | ఊర్ధ్రో | ఊర్ధ్వో |
| 447 | సఘూను | సఘూను |
| 448 | దేవయాన | దేవయాస్త |
| 548 | తిష్మతీ | తిష్ఠతి |
| 596 | రసూర్య | సూర్య |
| 618 | ధ్యో | ధ్యో |
| 614 | ధాయస్న | ధాయస్వ |
| 617 | చన్ద్రి | చద్రి |
| 682 | జయస్త | జయస్త |
| 894 | సుప్రక్తి | సుప్రక్తి |
| 886 | యద్ధరీ | యద్ధరీ |
| 915 | సుందససః | సుదససః |
| 910 | పత్వానః | పత్వాసః |
| 980 | స్నభిఃయుధ్య | స్నభియుధ్య |
| 983 | సస్ఫాభర | సస్ఫార |
| 1024 | అస్య | అస్య |
| 1012 | మారిహీమా | సూరిషామా |
| 1042 | అగిం | అగ్నిం |
| 1066 | అంశేచి | అంధేచి |
| 1123 | సతత్ని | సకత్ని |
| 1133 | బృహాస్పతి | బృహస్పతి |
| 1162 | సూదయేధాం | సూదయేదాం |
| 1205 | రాత్రుష | రాత్ర్యుష |
| 1236 | అప్రాద్యా | అప్రాద్యో |
| 1240 | స్వాభి | స్యాభి |
| 1291 | రక్రాసో | ర్గ్రాసో |
| 138· | అస్తోద్వం | అస్తోస్వం |
| 1380 | యుస్మాకం | యుష్మాకం |
| 1384 | పప్రుం | పప్రుం |
| 1410 | సహీష్వా | సహీష్ఠ |
| 1434 | దాసేబి | దాసేభి |
| 1437 | సక్షను | సక్షను |
| 1465 | అనోగస్త | అనోగస్త |
| 1476 | అన్వి | అన్ని |
| 1477 | శిప్రా | శిప్రా |
| 1477 | ఇయే | ఇమే |
| 1490 | మహ్వా | మహ్రి |
| 1495 | విగఃపదే | వేదిషదే |
| 1497 | కృత్తపుత్రా | కృష్ణపుత్రా |
| 1508 | అనయాస్త | అనయాస్త |
| 1513 | దాయసే | ధాయసే |
| 1548 | దరశే | దశే |
| 1617 | సీరపాంస | సీరపాంసి |
| 1621 | మత్సుమత | మత్సుమత |
| 1623 | రాచద్య | రాచద్య |
| 1628 | క్రయుదాం | క్రయుద్వాం |
| 1642 | సోదస్వనా<br>శ్వాదస్వ | సోధస్వనా<br>అశ్వా[illegible] |
| 1643 | తృదీయే | తృతీయే |
| 1692 | ధీత్వగ్రే | ధీత్వగ్రే |

# పంచాధ్యాయాల తప్పొప్పుల పట్టిక.

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 3 | 18 | ద్రావుమని | ద్రావుడని |
| 8 | 13 | ములక్ష్వరు | ములీక్ష్వరు |
| 45 | 3 | నంరిక్ష | నంతరిక్ష |
| 77 | 8 | సూవజ్ర | అవజ్ర |
| 80 | 6 | జంతువులకుకు | వులను |
| 81 | 13 | లకై నెవడు | లకై యెవడు |
| 84 | 17 | జజ్రము | వజ్రము |
| 85 | 4 | శిత్రాపుత్రు | శ్విత్రాపుత్రు |
| 102 | 16 | సోమమంత్ర | సామమంత్ర |
| 106 | 16 | మంని | మంచి |
| 108 | 10 | నగరమున | నగరమును |
| 109 | 11 | పడవబుకు | పడువబుకు |
| 110 | 11 | సంహారి | సంహార |
| 133 | 4 | ఎవిని | ఎవని |
| 133 | 20 | ఇతరర్థులు | ఇతరస్థులు |
| 139 | 22 | ఊర్ధ్వ | ఊర్ధ్వి |
| 147 | 3 | హావిష్బు | హవిష్సు |
| 148 | 14 | చిరగాల | చిరకాల |
| 152 | 19 | నన్ను | నిన్ను |
| 156 | 17 | ప్రాతఃతాల | ప్రాతఃకాల |
| 163 | 4 | స్నుయిచ్చిన | స్నునిచ్చి |
| 164 | 18 | రథముల | రథముగల |
| 168 | 12 | నీహుబా | నీబాహు |
| 188 | 21 | కార్య | కావ్య |
| 196 | 16 | దానినిసేవింపుము | వానినిసేవింపుము |
| 200 | 9 | కలవాడు | తెలివికలవాడు |
| 209 | 2 | షష్టమాధ్యా | షష్ఠాధ్యా |
| 209 | 13 | మైనవధ | మైనధ |
| 219 | 14 | తెలికొన | తెలిసికొన |
| 228 | 4 | దానితో | దానిలోనిరు |
| 224 | 16 | దిశములు | దినములు |
| 240 | 6 | తవకాన్తి | తనకాన్తి |
| 244 | 4 | అజ్వా | అజ్యా |
| 244 | 17 | జ్యోతిస్యు | జ్యోతిస్సు |
| 250 | 6 | యంగళాల | యాగశాల |
| 251 | 11 | మంచిగల | మంచికాన్తిగల |
| 255 | 9 | ధనవాత | ధనదాత |
| 260 | 20 | వాదికంటె | వానికంటె |
| 267 | 22 | మంచితోర | మంచిమూర |
| 316 | 23 | నరికిరట | నదికిరట |
| 324 | 11 | అసత్యా | సత్యా |
| 335 | 3 | త్రేల్వ | త్రేల్వ |
| 342 | 9 | జేయుము | జేయుడు |
| 359 | 7 | సూర్యనివ | సూర్యునివలె |
| 360 | 14 | గూడి | గూడు |
| 370 | 24 | నినాస | నివాస |
| 376 | 17 | చున్నాడు | చున్నారు |
| 385 | 13 | దర్భ్భమూవి | దర్భమీఁదికి |
| 396 | 14 | హుమ్మ్త | కమ్మ్త |
| 420 | 8 | చున్నశై | చున్నవై |
| 423 | 18 | మునకుమేఘు | మునశేఘు |
| 423 | 20 | మరో | మర్తో |
| 427 | 16 | ప్రజ్ఞాల | ప్రజ్ఞల |
| 431 | 12-20 | వరకర్మ | వీరకర్మ |
| 436 | 14 | యాలమాన | యాజమాన |
| 443 | 11 | సమస | సమస్త |
| 450 | 3 | అశ్వగాప | అశ్వయూపు |
| 451 | 15 | దేతలకు | దేవతలకు |
| 455 | 12 | చిరి | చిత్రి |
| 460 | 13 | ఈమాయు | ఈయాయు |
| 457 | 9 | హారిగ్భత్కు | హావిర్భుక్కు |
| 464 | 19 | ఎండి | పండి |
| 464 | 20 | రంపవ | రెండవ |